శ్రీ

నిర్వచనాంధ్ర

మహాభారతము

శాంతి, అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థాన,

స్వర్గారోహణ పర్వములు

తృతీయ సంపుటము

*

గ్రంథకర్త:

'ఆర్షకవి శిరోమణి' విద్వాన్

బులుసు వేంకటేశ్వరులు ఎం. ఏ;

ఆంగ్లభాషోపన్యాసకులు, శ్రీ పీఠికాపుర రాజ ప్రభుత్వ కళాశాల

కాకినాడ.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10252

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10253

*

ప్రకాశకులు:

బి. వి. & సన్స్

రామారావుపేట, కాకినాడ - 4.

1971

5923
294.
VEN

ఆదిపంచకంబు నటుపైని భీష్మష

ట్కంబు శాంతిసప్తకంబు భార

తంబు వ్రాసి గురుపదంబుల నుంచెను

బులుసు వేంకటేశ్వరులు బుధుండు.

A00A104B150

పీఠిక

శ్రీనుహిమోపేతచిరతపస్సంపన్న, సుజ్ఞానిగురునిశుశ్రూషలవము
కలుగఁ దదాశీస్సు లలితకటాక్షము, జనని వాగ్దేవిరూపుగ నితాంత
వత్సలత్వంబున వచ్చెఁ గవిత్వంబు, గంగాప్రవాహవేగము పవిత్ర
తను మించి యింటనొంటను లేకపోయిన, ధన్యుండనైతిని దత్క్షణంబు
నిత్య మందులకును మొక్కి నియమముగను,దీర్చి ప్రీతికృతులు భక్తి దీక్షఁ గలము
చేతఁబట్టిన నయ్యె విశిష్టకృతులు, గుణము సర్వము వాణిది గురువరునిది. ౧

ఒకవంక వేదంబు లొకవంకశాస్త్రముల్, కలిగినకులమునఁ గలుగుటయును
శ్రీమాత గోదావరీమాత నాయెడఁ, బుత్త్రివత్సలతఁ జూపుటఁ గరంబు
పెద్దలయాశీస్సు విజ్ఞకవీశ్వర, కరుణాకటాక్షసంకలితశక్తి
గతబహుభవములఁ గావింపఁ గన్నపుణ్యము రాశియై వచ్చి యావరింప
ఋషివరేణ్యపదాశ్రయహేతువుగను, దానివలనను గల్గినదైవకృపయె
ఆర్షకవితాసుధావార్ధి నాంధ్రిపైని, బాఱఁగాఁ జేయుదివ్యవైభవ మెసంగె. ౨

పవిత్రకంకణమందుఁ బడి నిల్చెఁ బాచీన, సత్కవీశ్వరమునీశ్వరమహత్త్వ
మీవిశ్వమంతయు ఋషిమయంబుగఁ దోఁచె, బ్రహ్మర్షులైరి సర్వమును నాకు
శతమహర్షిచరితకృతి తత్ఫలంబయ్యెఁ, గావ్యత్రయంబు ప్రఖ్యాతిఁ గనియె
కావ్యనాయకమహోన్నత మహర్షుల, దయి నాయికలు వారిధర్మపత్ను
లైరి. ప్రత్యక్షరంబున నామహర్షి, భక్తి ప్రవహించె నది యయి బహుముఖముల
ఋషివరేణ్యకటాక్షవార్బిందుకణమ,హత్త్వ మెవరికి వర్ణింప నలవి యిలను? ౩

చిత్తశుద్ధికి నాత్మ శ్రేయంబు గనఁగను, శబ్దపటిష్ఠతాస్వాదుతలకు
బహుశతకంబుల భగవంతు నుతియించి, బహుధా పవిత్రితఁ బడసి మిగుల
లోకోత్తరంబులు శ్రీకరంబులు నగు, రామాయణంబు భారతము మఱియు
భాగవతం బనుబ్రహ్మాండకల్పవృ, క్షములపొంతను జేరఁగలిగినాఁడ
నింతె. తమయంత నవియె వాయించుకొనియె,నెఱుఁగ నించుకకూడఁ గర్తృత్వ మిందుఁ
గాన నాగొప్ప యావంతయైన లేదు, వాణికరుణ మహాగురువరునికరుణ. ౪

వాసెఁ బోతన పునర్జన్మంబు లేకుండఁ, బరమపావన మైనభాగవతము
నన్నయ్య తిక్కన్న నన్నె యెట్టిన భార,తము వాసి జన్మనాశమును గనిరి
ఈ రహస్యంబు నే నెఱుఁగ హేతువులైరి, నే నాశ్రయించినమూనివరులు
అందుచే నిఁక జన్మమందకుండెడి కూర్మి, మిడియే యటంచు గ్రహించి నేను
ఒక్కరామాయణము వాయ నిక్కముగను,ముక్తి కల్గు నైననుగాని మూఁడు వ్రాయ
నధిక మధికఫలప్రద మనుచు భాగ, వతము భారతమును మూఁడు వాసినాఁడ. ౫

పరమార్థ మెఱిఁగిన పండితప్రవరులు, మోక్షశాస్త్రము లని మూఁటి నందు
భగవంతుఁ డైనట్టివ్యాసుండు వాయించు, గొనియెను నామోఁదఁ గూర్మిఁ జూపి
కావున నివి మూఁడు గౌరవార్హంబులు, నిహపరసుఖముల నిచ్చునవియు
భక్తిసామ్రాజ్యసౌభాగ్య ప్రదాయక,ములు జ్ఞానదాయకంబులును మిగుల
త్రిభువనంబుల మున్ను వ్యాప్తిని గడించి, భుక్తిముక్తి లొసంగినపుణ్యపుస్త
కత్రయంబు శిరోధార్యఘనసమర్చ, కర్హములు సందియంబు లేదందఱికిని. ౬

పరమార్థ మెఱుఁగని పండితమ్మన్యుల,కును దోషదృక్కులకును గనఁబడు
లోపంబు లతిభక్తిలోలురకు గుణంబె, కనుపట్టుచుండు నేకరణిఁ గవ్న
ఉభయవర్గములకు నొనరింతు వందన, ములు కృతజ్ఞుఁడను వారలకు నెపుడు
ఈ మహాగ్రంథంబు లెంతయు మెచ్చిన, వారి కందఱికును వందనములు
మెచ్చి మిక్కిలి యాశీస్సు లిచ్చినట్టి, పెద్దలకు వందనంబులు పెక్కు లిట్లు
జ్ఞానయజ్ఞనిష్ఠాత్ములు సర్వమిత్రులకుఁ గృతజ్ఞుఁడ వందనాదికము శతము. ౭

కాలంబు వ్యర్థంబు కావింప వలదని, మనమహాసంస్కృతి మఱువకుఁ డని
ఆయువు క్షణికంబు కాయముల్ పడునవే, కావున ముక్తికై క్షణము క్షణము
కణమైన జ్ఞానంబు కాంచుసత్కృతులందె, మనకాలమును బుచ్చ మహిత మనుచు
జన్మమృత్యువులను జరను జాడ్యంబును, గెలువకున్నెడ ముక్తికలుగ దనుచు
సాధుసజ్జనసాంగత్య సౌరభమును, గాంచి వానిని గెలువంగఁ గలుగుదు మని
అంతరారివర్గజయము సాధింత మనుచు, హెచ్చరింతును నెంతయు హితమతినయి. ౮

సంసారదావాగ్నిఁ జల్లార్చుకొనఁగోరు, వారల కమృతప్రవాహము లివి
పరమభీకరదుష్టభవమృత్యురోగపీడితుల కీమూఁడు నమృతఘుటికలు
ప్రారబ్ధకర్మపరంపరాటవి కివి, దావానలజ్వాలలై వెలుంగు
నిహపరసుఖవాంఛ నహరహఃపఠనంబు, చేయువారికి బహుశ్రీకరములు
పరమపావనభారతధరణిఁ బుట్టి, యందు దివ్యాంధ్ర జన్మంబు నందినట్టి
వార లీకల్పవృక్షముల్ చేరి ప్రీతి, ధన్యులౌదురుగాక! యీధరణి దివిని. ౯

భక్తిభరితకృతజ్ఞతావందనములు, భారతాంబుధిఁ దరియించి తీరమునకుఁ
జేరుకొనఁ బ్రోత్సహించిన సూరులకును,మిత్రులకుఁ బరమాత్మ్మన మేయకృపకు ౧౦

కాకినాడ
18-10-'71

విధేయుఁడు
బులుసు వేంకటేశ్వరులు

మెప్పు

జలజలమంచు తేకులను చయ్యన విచ్చి మరందబిందువుల్
గలగలమంచు రాలఁ గుతుకంబుమెయిన్ మధులిట్కుటుంబముల్
బిలబిలమంచుఁ జేర మదిఁ బేర్చినమోదరసాబ్ధిఁ దేలుచున్
గలకల నవ్వి స్వాగతము గాలినెపంబున నూఁగియిచ్చునా
తొలకరిపుష్పసంతతుల తుల్యము లౌమృదువై నవద్యముల్
తళతళలాడుమేల్మణులఁ దాఁపినపుత్తడిబొమ్మరూపుతోఁ
జిలుకలపల్కులట్లు శ్రుతిసీమల కింపగునట్టిమాటలన్
పలపలమంచు రాత్రితుద వచ్చునుషస్సును బోలుకాంతితో
మిలమిలలాడు లేజిగిని మించు మనోహరభావపుష్టితో
వలిమలనుండి భూమియు దివంబుఁ బ్రతిధ్వను లీనుచుండఁగా
జలజలమంచు జాఱివడు స్వర్గధునీపరిమానధార మం
జులతరహృద్యపద్యపరిశోభిత పండితకాండ మానసో
జ్జ్వలపరితుష్టి పుష్ట నవసౌరభసుందర సాహితీవధూ
విలసితదివ్యవాగ్ఝరనవీనకళారచనాధురీణ! కో
మలపదబంధబంధురరమా విలసద్రసవత్కవిత్వమున్
పొలుపుగఁ బూర్వజన్మకృతపుణ్యవిశేషముచేతఁ గాంచి యు
జ్జ్వలతరమాధురుల్ చిలుక భారతభాగవతమ్ము లాపయిన్
సలలితరామసత్కథను జక్కగఁ జిక్కఁగ నొక్కమాఱుగాఁ
బులకలు కల్గునట్లుగ నపూర్వత వ్రాసిన నిన్ను మెచ్చెదన్
బులుసు కులాంబురాశిపరిపూర్ణసుధాకర! వేంకటేశ్వరా!

—'మధురకవి'

మూలా పేరన్నశాస్త్రి.

విమలగంగాప్రవాహమో విశ్రుతమగు, కృష్ణవేణియొ గోదావరీప్రవాహ
మో యనంగను నీదుమహోత్తమకవి, తాసుధాధార జాల్వాఱు భాసురముగ.
పొలము దున్ననియట్టిపోతన్నవు తలంప, భూపాలురను జేగఁ బోనియట్టి
శ్రీనాథుఁడవు తన్నుఁ జేరి 'మామా' యని, యనుమన్మసిద్ధిని గననితిక్క
యజ్వ పూహింపఁగా నారాజరాజేందు, కులవిప్రదోషంబు కలుగనట్టి
నన్నయ్యవే నీవు నవ్యాంగ్లభాషాస, ముద్రికుంభజుఁడవు పొలుపుమిగుల
నాడు వట్టులె యెట్టిన వార్షభార, తీయసంస్కృతికిని దలపోయ నేఁడు
ప్రతినిధివి నీవు నీమహాభారతంబు, స్థిరమగు బులుసు వేంకటేశ్వరకవీంద్ర!

— శ్రీరామతారక పరబ్రహ్మశాస్త్రి.

విషయసూచిక

విషయసంఖ్య	విషయము	పుటసంఖ్య
	శాంతిపర్వము	
1.	మహర్షులు పాండవులఁ జూడవచ్చుట	1
2.	కర్ణునిచరితర్ధము	2
3.	ధర్మజునిదుఃఖము	,,
4.	అర్జునుఁడు భీముఁడు ధర్మజు నోదార్చుట	3
5.	నకులుండు ధర్మజు నోదార్చుట	4
6.	సహదేవుఁడు ధర్మజు నూఱడించుట	5
7.	ద్రౌపది ధర్మజు నూఱడించుట	,,
8.	దేవస్థానుఁ డనుముని ధర్మజునికి హితముచెప్పుట	8
9.	వ్యాసుఁడు ధర్మరాజు నూఱడించుట	9
10.	కాలపరిభావము	,,
11.	నేనజిత్తుజ్ఞానవాక్యములు	,,
12.	వ్యాసుని జ్ఞానబోధ	10
13.	జనకాశ్మకసంవాదము	11
14.	పాపపుఁ బనులు : పాపనిశ్చిత్తవిశేషములు	13
15.	ధర్మజ కరిపుర ప్రవేశము	15
16.	చార్వాకునిపూర్వకథ	17
17.	ధర్మరాజుపట్టాభిషేకము	18
18.	శ్రీకృష్ణ పరిశంస	20
19.	సోదర పరిశంస	,,
20	ధర్మరాజు దినచర్య	21
21.	ధర్మజాదులు కృష్ణసహితులై భీష్మునిఁ జేరఁదలఁచుట	23
22.	భీష్మకృత కృష్ణస్తవరాజము	,,
23.	పరశురామ చరిత్ర	30
24.	శ్రీకృష్ణుఁ డొనర్చిన భీష్మపరిశంస	34
25	కృష్ణుఁడు భీష్మునికి వరమొసఁగుట	36
26.	ధర్మరాజు భీష్ముని రాజధర్మములు తెలుపఁగోరుట	38
27.	రాజధర్మములు	,,
28.	నీతిశాస్త్రచరిత్ర	40
29.	వర్ణాశ్రమధర్మములు	43
30.	మాంధాత్ర మహేంద్ర సంవాదము	45
31.	పరిజాధర్మములు	46
32.	బృహస్పతి వసుమను సంవాదము	47
33.	వాయుదేవపురూరవసంవాదము	50
34.	ఐలకశ్యప సంవాదము	51
35.	కుబేర ముచుకుంద సంవాదము	,,
36.	కేకయరాజ రాక్షస సంవాదము	52
37.	కాలకవృక్షీయ క్షేమదర్శుల సంవాదము	54
38.	వసుమన వాసుదేవ సంవాదము	57
39.	సమరనీతి	58
40.	శక్రాంబరీష సంవాదము	59
41.	కాలకవృక్షీయ క్షేమదర్శుల సంవాదము	60
42.	పెద్దపులి నక్కకథ	63
43.	నదీసముద్ర సంవాదము	65
44.	కుక్క నీచత్వముం దెలుపు కథ	,,
45.	దండనీతి రహస్యము	67
46.	వసుహోమ మాంధాతృ సంవాదము	,,
47.	కామందక నీతి	69
48.	శీల ప్రాముఖ్యము	,,
49.	సుమిత్ర చరిత్ర	70
50.	కాపవ్యోపాఖ్యానము	72
51.	దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుఁడు, దీర్ఘసూత్రుఁడు అనుచేఁపలకథ	73
52.	పలిత రోమశు లను మూషిక మార్జాలములకథ	74
53.	బ్రహ్మదత్తుఁడు పూజని కథ	76
54.	కణిక నీతి	78
55.	విశ్వామిత్రనికథ: ఆపద్ధర్మము	79
56.	కపోతోపాఖ్యానము	81
57.	జనమేజయుఁడు బ్రహ్మహత్యాపాపముఁ బాపుకొన్న కథ	84
58.	గృధ్రజంబుకోపాఖ్యానము	85
59.	పవన శాల్మలీ వృత్తాంతము	87
60.	దమము, తపము, సత్యముల ప్రభావము	88
61.	పురుషార్థపరిశస్తి	91
62.	నాడీజంఘుని కథ	93
63.	నేనజిత్తు దుఃఖోపశమనము	96
64.	పితాపుత్త్ర సంవాదము	97
65.	మంకి చరిత్రము	99
66.	అజగరవ్రతము	100
67.	ప్రజ్ఞా ప్రభావము	101

విషయసంఖ్య	విషయము	పుటసంఖ్య
68.	భూతసృష్టి వివరణము : భృగుభరద్వాజ సంవాదము	103
69.	వర్ణాశ్రమాచార వివరణము	104
70.	అధ్యాత్మ విద్యాసంగ్రహము	105
71.	జపతపముల ప్రభావము	106
72.	కాశికవిప్రుని కథ	107
73.	జ్ఞానయోగము : మను బృహస్పతి సంవాదము	110
74.	అనుస్మృతి	113
75.	విష్ణుమాహాత్మ్యము : గరుత్మంతుని గర్వభంగము	119
76.	వాష్ణేయాధ్యాత్మము	122
77.	కాలచక్రప్రభావము	123
78.	స్వప్నాద్యవస్థల వివరణము	126
79.	పంచశిఖ ప్రబోధము	127
80.	దమప్రభావము	128
81.	ఇంద్రప్రహ్లాద సంవాదము	129
82.	ఇంద్రనముచి సంవాదము	133
83.	ఇంద్ర బలి సంవాదము	,,
84.	ఆశ్రమ చతుష్టయ విశేషములు	143
85.	అంతర్యాగ మహత్త్వము	144
86.	మృత్యుదేవత జన్మకథ	148
87.	జాజలితులాధారుల కథ	149
88.	బ్రహ్మగీతము	151
89.	చిరకారి చరిత్ర	152
90.	ద్యుమత్సేన సత్యవంతుల సంవాదము	154
91.	కపిలగోవర సంవాదము	155
92.	ధర్మమే శ్రేష్ఠము	157
93.	జనకమాండవ్య సంవాదము	159
94.	మేధావి తండ్రికిఁ జేసినహితబోధ	160
95.	హారీతగీత	161
96.	వృత్రగీత	162
97.	శివజ్వరోత్పత్తి కథ	165
98.	నారద గాలవసంవాదము	166
99.	భార్గవుఁడు శుక్రుఁడగుట	167
100.	పరాశరగీత	168
101.	తపఃప్రభావము	170
102.	వర్ణముల తారతమ్యహేతువు	171
103.	సర్వవర్ణప్రధానధర్మములు	,,

విషయసంఖ్య	విషయము	పుటసంఖ్య
104.	హంసగీత	173
105.	యోగసాంఖ్య స్వరూపనిరూపణము	175
106.	క్షరాక్షరనిరూపణము	180
107.	జనకయాజ్ఞవల్క్య సంవాదము	184
108.	యాజ్ఞవల్క్యుని తత్త్వమహిమాతిశయము	186
109.	జనకసులభాసంవాదము	189
110.	శుకుఁడు నిర్వేదముగన్నవిధము	194
111.	ధర్మమూలిక	197
112.	శుకమహర్షి జననము	199
113.	శుకజనకసంవాదము	203
114.	తత్త్వజ్ఞానము	205
115.	నారద నారాయణ సంవాదము	210
116.	ఉపరిచరవసువృత్తాంతము	213
117.	నారాయణుని ముఖ్యనామములవ్యుత్పత్తి	219
118.	హయగ్రీవావతార కథ	222
119.	ఏకాంతిక జనధర్మములు	223
120.	వ్యాసునికి నారాయణ నందనత్వము	225
121.	భృగుఁడను విప్రునిచరిత్ర	227

- ఆనుశాసనిక పర్వము -

1.	గౌతమి యను స్త్రీ కథ	233
2.	సుదర్శన కథ	235
3.	అగ్నిపరీక్ష	237
4.	మతంగ చరిత్రము	239
5.	విశ్వామిత్ర కథ	240
6.	వీతహవ్యుని చరిత్రము	241
7.	దైవపౌరుషముల తారతమ్యము	243
8.	సుకృతఫలములు	,,
9.	ఆశ్రియరక్షణము కర్తవ్యము	244
10.	రాజునకు విప్రసేవ పరమధర్మము	245
11.	గరుత్మంతుని చరిత్రము	246
12.	గజకచ్ఛపములచరిత్ర	249
13.	శృగాల వానర సంవాదము	252
14.	ఋష్యశృంగుని సంవాదము	253
15.	లక్ష్మి నిలుచు చోట్లు	254
16.	భంగాస్వనుని చరిత్ర	255
17.	అష్టావక్రుని చరిత్ర	264
18.	గంగానదీ మహిమాభివర్ణనము	273

విషయసంఖ్య	విషయము	పుటసంఖ్య
19.	సహవాస సందర్శన స్నేహము : గోపరిభావము	283
20.	కపిలగోవు మహత్త్వము	288
21.	సువర్ణావిర్భవకథ	294
22.	పితృయజ్ఞ విశేషములు	295
23.	సప్తమహర్షుల అపరితిగ్రహవ్రతపాలనము	297
24.	గొడుగుచెప్పుల ఉత్పత్తికథ	299
25.	పరాశరపోక్తశూద్ర ధర్మములు	300
26.	హరసనత్కుమారసంవాదము	312
27.	వ్యాస కీటకసంవాదము	315
28.	కృష్ణుఁడు చెప్పిన బ్రాహ్మణపరిభావము	343

- అశ్వమేధ పర్వము -

1.	మరుత్తరాట్చరిత్రము	351
2.	ఉదంకుని చరిత్రము	369
3.	కృష్ణుఁడు నిజపురమున కేగుట	373
4.	పాండవుల యశ్వమేధ యాగోన్ముఖత	374
5.	అశ్వమేధము	379
6.	అర్జున విజయ యాత్ర	382
7.	సమ్మోహనాస్త్రనికథ	385
8.	నకులము పూర్వకథ	387
	అశ్రమవాస పర్వము	389
	మౌసల పర్వము	405
	మహాప్రస్థాన పర్వము	415
	స్వర్గారోహణపర్వము	421
	ఫలశ్రుతి	425
	భారత కథాకథనము	426
	పౌష్యరాజ కథ	430
	పౌలోమ కథ	432
	ఆస్తీక కథ	434
	పరీక్షిత్తు శాపకథ	,,

శ్రీరస్తు

శ్రీ

అవిఘ్నమస్తు

శుభమస్తు

నిర్వచనాంధ్ర

శ్రీ మహాభారతము

శాంతిపర్వము

రమణీమణీవిమలచిత్తసరోజమరందపానళో
భారతకృష్ణభృంగముకృపన్ గెలుపొంది యుధిష్ఠిరుండు వి
స్తారము శ్రద్ధతో నసని జచ్చినబంధుహితా ర్థకిచ్చి పెం
పారెఁ దిలోదకంబులు సహానుజుఁడై ధృతరాష్ట్రితోడుతన్. 1

శా. గంగాతీరసమస్థలంబున మహోత్కంఠన్ గుటీరంబులన్
పొంగన్ మేనులు గాంగవీచికల సమ్మోదంబుగా నాత్మలన్
బెంగల్ పోవ నశౌచముల్ తొలఁగఁగా విప్రాళితో నాండ్రతో
గంగానిమ్నగఁ బాండవుల్ కొలిచి రేఁగన్ మాస మొక్కం డటన్. 2

-: మహర్షులు పాండవులఁ జూడవచ్చుట :-

చ. అపు డట కేఁగుదెంచిరి మహాపురుషుల్ మునిలోకనాథులై
యెపుడును బ్రహ్మభావమునసే చరియించుచుఁ దీర్థపాదులై
కృప యెసఁగంగ భక్తులనికేతనముల్ దరిసించుచుండి మో
క్షపుఁదెరువున్ సమగ్రముగఁ జక్కఁగఁ జూపుచు నద్భుతంబుగన్. 3

క. ఘనుఁ డౌకృష్ణద్వైపా, యనుఁడును దేవలుఁడు నారదాదులు కణ్వుం
డును దేవస్థానువు శి,ష్యనికాయముతోడ నటకుఁ జనుదేరంగన్. 4

చ. అనుజులతోడ ధర్మజుఁడు నచ్యుతుఁడున్ గడుభక్తితోడ నా
మునిజనులన్ నమస్కృతుల భూరిసపర్యలఁ గొల్చి రంత నా
సనముల వార లున్నతరి సంతసముందుచు నారదుండు ని
ట్లనియెను నెల్లరున్ వినఁగ హర్షసమున్నతవాక్చమత్కృతిన్. 5

మ. "పరమాత్ముం డగుకృష్ణదేవునికృపాభాగ్యంబునన్ వీరసో
దర బాహాబలహీనుంబునన్ బ్రజల విస్తారాదృతిన్ సర్వరా
జ్యరమన్ పొందిన నీకు క్షేమమెకదా! ఆనందమే? శాంతిసం
భరితంబే హృది? చెప్పు చెప్పుము మహాభాగ్యంబుగా ధర్మజా!" 6

క. అన విని ధర్మజుఁ డిట్లనె, "వనజాక్షునికృపను విప్రవర్యుల యాశీ
స్సున భీమార్జునులబలం, బున జయమందితిని గాని పొందను శాంతిన్. 7

చ. సుతులను బంధుసంతతిని సోదరతుల్యులఁ గోలుపోయి దు
ర్గతి గనినాఁడ శాంతి యెటు కల్గును? కర్ణుఁడు భ్రాత యన్నసం
గతి నిని పొక్క నెమ్మనము కర్ణువిచిత్రచరిత్రమే వినన్
మతి కలుగున్ వచింపు మునిమాన్య!" యనన్ గృపతోడ నాతఁడున్. 8

-: కర్ణుని చరిత్రము :-

చ. మునివరమున్ తదీయవరమున్ దొలి కుంతి పరీక్ష చేయఁగా
నినుని బ్రియంబునం బిలుచు టింపుగ నాతఁడు వచ్చియిచ్చుటల్
తనయుని వాని నామె భయతన్ నది వీడుట మంజసంబునన్
గని యది తీసి సూతుఁ డతగానిని బెంచుట చెప్పె నంతయున్. 9

చ. వరగుట విప్రశాప మది భార్గవరాముఁడు శాపమిచ్చుటల్
మఱియుఁ గళింగరాజసుత మాన్యశుభాంగి స్వయంవరంబునన్
జరగినయుద్ధసందు జననాథులఁ గర్ణుఁడె యుక్కడంచుటల్
పరమపరాక్రమంబు నెఱపం గని కర్ణుని మెచ్చి యెంతయున్. 10

క. మునుపు జరాసంధుఁడు తన, యనుపమపురవరము చాల నద్భుత మగుమా
లిని యనుపుర మిచ్చుటయును, వినిపించి వచించె మఱియు విస్ఫుటభంగిన్. 11

క. "సురపతి యర్జునకొఱకయు, యరిగి మహాదాత యైన యాకర్ణుని సుం
దరకవచకుండలంబులఁ, గరమున్ భిక్షించి కొనియెఁ గడువంచనచే. 12

చ. అవనిసురాగ్రహంబు మఱి యట్టిదె భార్గవుశాపవహ్ని వా
సవుకపటంబు కుంతివరసంగతి యర్ధరథుండటన్న కా
రవవరభీష్మ్మవల్క రణరంగమునందున శల్యసారథి
త్వవిరసమున్ జనార్దనునివట్టును గర్ణుఁడు చావ హేతువుల్. 13

క. శివుఁ డింద్రుఁడు యమువరుణులు, ప్రవిమలబాణంబు లొసఁగఁ బ్రారంభమునం
దవిరళశిక్షణ గురుకృపలు విశేష మొసంగఁగా గెలుపు క్రీడి కొనెన్. 14

క. లేనియెడఁ గర్ణు గెలువఁగ, మానవునితరంబె?" యనిన మాటాడక దుఃఖా
ననుఁడై కని తల్లిని, "మానిని! ధర్మంబె లోనిమాటను దాఁచన్? 15

-: ధర్మజుని దుఃఖము :-

చ. వనితల కెంతవారి కిఁకఁ బావరహస్యనితాంతగోపనం
బునఁ గలశక్తి యంతయును బోవునుగాక నశించి యీజగం
బున" నని శాపమిచ్చి కడుఁ బొంది విషాదము చూచి క్రీడి ని
ట్లనియెను ధర్మజుండు "విను మర్జున! యేలొకొ రాజ్యసంపదల్? 16

క. చని యొకజనపదమునకును గని, భిక్షావృత్తి బ్రదుకఁగందము సుఖితన్
శునకము లామిషఖండం, బునకును గాట్లాడునట్లు పోరుదురె ఘనుల్? 17

క. జ్ఞాతివధ యాత్మవధ యని, నీతిమతుల్ చెప్ప వినవె నిఖిల ధరిత్రిన్
నాతలఁ బొప్పదు రాజ్యం, బేతీరునన్నైనఁ గొనఁగ నేలుఁడు మీరల్. 18

క. కోపము తీరఁగ నింతటి, పాపము గావించినాము బంధుజనవధన్
పాపము దుఃఖ మొసంగిన, దీవగిదిని మనల విడువ దిది తుదిదాఁకన్. 19

మ. అవమానం బటు లాసుయోధ్ధనుఁడు చేయన్ నాఁడె యేకాకనకో
మివులం బ్రీతిని బోక రాజ్యపదవీమిథ్యాసుమత్వంబుచే
నవురా! కిల్బిష మాచరించితిని ధన్యత్వంబు నేఁ గాంతు దా
ని విసర్జించి యిఁకన్; బరిగ్రహాళు మెడలున్ నిక్కంబు త్యాగంబునన్. 20

క. జననమరణాధికంబును, గనఁడు పరిగ్రహము విడువఁ గలిగినయతఁ డం
చును శ్రుతులు చెప్పుఁ గావున, జనియెద నే వనికి మీరు సంపదఁ గనుఁడీ. 21

-: అర్జునుఁడు భీముఁడు ధర్మజు నోదార్చుట :-

చ. అన విని యర్జునుం డనియె "నట్లనఁ జెల్లునె నీకు నగ్రజా!
మనమునఁ బాపశంక కలమాటయె తోఁచిన నధ్వరంబులున్
జననుతదానముల్ సలిపి చక్కగఁ ద్రోచుకొనంగ వచ్చుఁగా
ధనములు లేనిమానవుఁడు ధర్మపరుం డెటులౌఁ దలంపఁగన్? 22

క. ధనహీనుఁడె నడపీనుఁగు, ధనవంతుఁడె సర్వసౌఖ్యధాముఁడు నహుషో
క్తిని వినలేదే యనుపమ, గుణ! నీ విటు కృపణబుద్ధి గొన ధర్మమొకో? 23

సీ. ధర్మంబు కామంబు తదుపరి మోక్షంబు ధనవంతుఁ డెందు నందంగ వచ్చు
ధనహీను జడుఁ గృతఘ్నుని బతితుని జనుల్ సమముగాఁ జూతురు సర్వగతుల
ధనవంతుఁ డగువాఁడె ధన్యుఁడు తనుకార్య్య యుతతపస్సున నేమియును గలుగదు
భూపతులకు గొప్పపురుషార్థ మేదన్న నర్థార్జనము బాంధవాభిహితము

గీ. శ్రుతులు చెప్పినుగాదె శత్రుతతి గెల్చి, ధనములంగొని చేసి యధ్వరవితతిని
దేవతలఁ దృప్తిపఱిచి సందేహరహిత, పుణ్యలోకంబులంద నొప్పును నటంచు." 24

క. పలికిన యర్జునుపలుకుల, కలరక "కర్మప్రవృత్తి యగునే మోక్షో
జ్జ్వలత నొసంగ సమర్థము?, సలలితతప మొసఁగు జ్ఞానసంపద ముక్తిన్". 25

మ. అనఁగా ధర్మజుఁ డంత భీముఁ డనె "నాహా! యింతయైనంత భ్రా
తృనికాయంబును ఘోరకాననములన్ ద్రోయన్ స్వధర్మంబొకో?
జను లేమందురొ యూహచేయువలదే సంగ్రామరంగంబునం
దున శత్రువ్రజ మోర్చి గెల్పుగొనుటల్ తోఁ గాన కేఁగంగనా? 26

క. వనమున నిష్కర్మత ను,న్నను మోక్షము వచ్చునేని న్యాయము ముం దా
వనగిరిపాదపములకే, ఘనమోక్షపదంబు లబ్బఁగా నగుఁగాదే! 27

క. తనచేయుకర్మఫలమును, వినుతబ్రహ్మార్పణముగ విజ్ఞుఁ డొసంగన్
వనుపడుఁ దత్త్వజ్ఞానము, వనుపడుఁ గర్మోపశమము ప్రాజ్ఞ! యెఱుఁగవే." 28

చ. మతియును నగ్నునుం డనియెఁ: "మాన్య! వినంబడు నొక్కగాథ: కొం
దఱు ధరణీసురుల్ మునుపు ధర్మము కర్మము వీడి కానలన్
దిరుగఁగ నింద్రుఁ డెల్లరకుఁ దెల్పఁగ బుద్ధి పతత్త్రిరూపమున్
సురుచిరభంగిఁ దాల్చి చని సొంపుగ నిట్లనె వారితోడుతన్. 29

క. "ఇది కాదు తెరువు మోక్షము, ముదమునఁ గొన" ననిన వారు మోదముతో "నె
య్యది చెప్పు విందు" మన్నను, నది చెప్పఁదొడంగె నిట్టు లాహ్లాదమునన్. 30

మ. "నలుపాదంబులు గల్గు జంతువులలోనన్ గోవు విస్తారవా
క్కులలో మంత్రము లోహసంతతులు పెక్కుల్ వానిలో స్వర్ణమున్
తలఁపంగా నరులందు విప్రుఁ డధికత్వం బందు నాతండు ని
చ్చలు మంత్రాన్వితకర్మముల్ నెఱపి శశ్వత్ఖ్యాతి నందంగనున్. 31

క. ఈనిర్మలకర్మ లను, స్థానముఁ గావింపఁబడక సంతత మఖమున్
వానికిఁ దెచ్చును గ్రోధము, దీనత శోకముల నూని తిరిగినయెడలన్. 32

చ. ధనముల కాసచెంది యవి దవ్వయినన్ సమయం బెఱుఁగకే
మనుజులు సన్న్యసించి కొఱమాలి నశింతురు భ్రష్టులౌచు; స
జ్జనులు గృహస్థ ధర్మమున సంతతమున్ పితృదేవవిప్రతు
ష్టిని గడుఁ గూర్చుచున్ మిగులఁ జెందుదు రుత్తమలోకసౌఖ్యముల్. 33

గీ. అరయ బ్రహ్మార్పితం బయినట్టిసుకృత, కర్మములె యిందు నందు సౌఖ్యప్రదములు
ముక్తికరము" లనంగనే మోదమంది వారలు గృహస్థులై మోక్షపదముఁగనిరి. 34

క. కావున నీవును భూవర! కావింపు స్వధర్మకృతులఁ గావింపు మహా
పావనయజ్ఞాదికమును, ధీవర! నీ కేల యిటులు దిగులుగుడువఁగన్. 35

–: నకులుఁడు ధర్మజు నోదార్చుట :–

క. పిమ్మట నకులుం డిట్లని, యమ్మహనీయునకుఁ దెల్పె: "నార్యా! విను వే
దమ్ములు చెప్పినధర్మము, లిమ్మహి గావించి విప్రు లెందును చెడిరే? 36

గీ. కర్మ లుడుగుట యెపుడు త్యాగంబు కాదు, ధర్మపథమునఁ బొందుచు ధనవితతిని
దేవతావిప్రపూజ లతిథులపూజ,చేసి ఫలమును విడుచుటే శ్రేష్ఠకర్మ. 37

క. యతి యగుట ధర్మ మొకొ? నృ, పతికిని దలపోయఁ గల్గుభవ్యాశ్రమసం
తతిని గృహస్థాశ్రమమే, యతిశయము క్తిప్రదంబె యూహింపఁ బుధుల్.

క. ఆశ్రమ నిర్మాణం బీ, యాశ్రమధర్మాదికంబు నాయీశ్వరుఁడే
కాశ్రేయ మెంచి చేసెను, నాశ్రయమున వాని విడువ నతఁ డలుగుఁ గడున్. 38

చ. అరుల వధించి పాపముల నందితి నం చనుకొందువేల? యె
వ్వారు మరు రాజ్యమేలి రరివర్గము మిక్కిలి నుక్కడంప? కె
వ్వారు చనలేదు సద్గతికి? వారలమూదిరి నీవుఁగూడ న
ధ్వారముల దానధర్మములఁ దప్పక కందువు ముక్తి యగ్రజా!" 39

-: సహదేవుఁడు ధర్మజు నూఱడించుట :-

క. ఆపిమ్మట సహదేవుం, డీపగిదిని బలికెఁ: "కర్మమేకాదె సదా
పాపతనుయాత్ర నెల్లను, జేపట్టియె నడపు నెల్ల జీవుల కరయన్. 40

ఉ. దోషము లేదు సంస్కృతిని దోష మెసంగు మమత్వబుద్ధి నా
దోషము పోవు నిర్మమత దూర మొనర్చి మమత్వబుద్ధి సం
తోషముతోడ రాజ్యమును దొల్లిటిరాజులయట్లు లేలుమీ
దోషము లేదు దాన మహితుండవు నీకును నేనుఁ జెప్పటా?" 41

-: ద్రౌపది ధర్మజు నూఱడించుట :-

చ. అని పలుకంగ ద్రౌపదియు "ఆర్య! ననున్ నలుమాట లాడనీ
మరు పడవిన్ శ్రియంబులను బొందెడివేళను దమ్ములందఱిన్
గనుఁగొని శత్రులన్ గెలిచి కాలము వచ్చినయప్ప డెంతయున్
గొనఁదగు రాజ్యభోగములు కోవిదులార! యటంచుఁ జెప్పవే! 42

గీ. అట్టు లోవార్చి యపుడు నీ విట్టులు జరు, మంది మరలను వనికిఁ బొమ్మందువేల?
ధర్మమును సత్యమును జగత్శ్రియసునందు, లేఁడు నీకంటె నెటిఁగినవాఁడు చూడ. 43

చ. నలువ సృజించె క్షత్రియుని న్యాయము నిల్ప ధరన్ దురాత్ములన్
ఖలులను జంపి సజ్జనులఁ గావఁగ రా జన మర్త్యరూపని
ర్మలపర దేవతాత్మఁ డగు రాజసుపాగ్ని సమస్తవంశ మి
మ్ములఁ దహియించు వహ్ని తనముట్టినవానిని గాల్చుఁ జూడఁగన్. 44

చ. నృపవిధిఁ దీర్చినట్టినను నీవె యిటుల్ కడునిందఁజేసికో
నెపుడును ధర్మమా నెఱి నను నేక పటన్ మతియున్ రజస్వలన్
కృపగన కేడ్వఁజేయుటయుఁ గించుదనంబున జుట్టుపట్టి నీ
చపుగతిఁ జూపుటల్ తొడలు చాలక కాఱులుకూయుటల్ కడున్. 45

మ. అపరాధంబులు దండనీయములు కావా? యీను మున్మాటికిన్
నృప! దండించితి వట్టివాని వగ యిం కేలా? స్వధర్మక్రియా
నిపుణా! చేయుము రాజ్యమున్ నెఱిపుచున్ నిత్యంబు యజ్ఞంబులన్
కృప దానంబులు ధర్మముల్ కను మిఁకన్ గీర్తిప్రతిష్ఠల్ భువిన్." 46

క. అనినన్ ధర్మజుఁ డింకను, ననుమానము పోక మాన మందఁగఁ గని య
ర్జునుఁడిట్లు మరలఁ బలికెను, వినుత వివేకమున ధర్మ విస్తృతి యెసఁగన్. 47

ఉ. "దండము ధర్మమైననృపతండము కీర్తివహించు దాననే
దండము వీడినట్టినృపతండము రౌరవమందు హింస లే
కుండఁగ జీవయాత్ర యెటు లొప్పును? నుత్తమమార్గహింసనే
పండితులే యహింస యని పల్కరి మర్మము నీ వెఱుఁగవే? 48

చ. నరవరవంశనీతినయినన్ మఱి పాండునృపాలపుత్రికే
ఖరతనునైన రాజ్యమును గైకొని యేలుఁట నీకు ధర్మమా
నెఱిపుము యజ్ఞయాగములు నీ విఁక నొండొకమాట మాని ధీ
వర!" యనె భీముఁడున్ మరలఁ బల్కెడు నొక్కఁ యటే పదింబదిన్. 49

ఉ. ఇనను ధర్మజుండు విన కాతనిమాటలు "రాజ్యమేలి స్వ
ర్గానుభవంబుఁ గాంచు టరుదా నరకంబె ధ్రువంబగున్ మహీ
జానుల కంచుఁ జెప్పెడును శాస్త్రములే యుపశాంతి మేలగున్
కాననవాసు లైనబుషికల్పులు పొందెడిశాంతి శాంతియా. 50

చ. జనకుఁడు చెప్పలేదె మును శాంతియె ముఖ్యము తృష్ణ దోషమం
చును నతఁ డుండి యట్లు తనచుట్టును జ్వాలలు లేవఁగా జనం
బును భయమందఁగా మిథిల పూర్ణముగా దహియింపఁబడ్డ నా
కును నెది కాల దంచును నకుంఠముదంబున నుండలేదొకో? 51

క. అనిరే యాతని నెవ్వరు?, మనమున శాంతంబు గాంచి మానుట భవమున్
వినుతంబు గాక నిందల, కును నాస్పద మే? యనంగ గొబ్బున నయమే? 52

గీ. ప్రజ్ఞ యనుపర్వతాగ్రంబుపైని నిలిచి, శాంతచిత్తుండు భూమిపై సంచరించి
నిరుపమభవాంబుధిన్ బడి యురువిషాద,మందు జనములఁ జూచు నట్లుందు నేను" 53

క. అన విని యర్జునుఁ డిట్లని,యెను "జనకునిమాట నీవు నిటు చెప్పితి వా
జనకునికిని దత్సతికిని,మును జరిగినయీవివాదమును విను మన్నా! 54

చ. జనకుఁడు రాజ్యమున్ విడిచి చయ్యనఁ గాఱడవిం జరింపఁగా
మనమునఁ గోరి యేఁగునెడ మానిని తత్సతి యడ్డువచ్చి "యో
జనవర! ధర్మమే? అతిథిసర్వసపర్యలు దేవపూజలున్
వినుతము లైనదానములు వీడి గ్రహింపఁగ భిక్షుకత్వమున్? 55

చ. యతులును భుక్తికోసమయి యార్యగృహస్థులయిండ్లకేఁగరే?
యతులకుఁ బేదసాదులకు నాదరభిక్ష నొసంగి ధన్యుఁడౌ
నతిశయభంగి గేస్తు భువియం దిడువాఁడె వరేణ్యుఁ డెల్లసం
గతులను పుచ్చుకొన్ జనునికంటెను గేస్తగుచే వరిష్ఠమా. 56

శా. త్రైవిద్యుల్ మహనీయు లెల్లరు గృహస్థశ్రేష్ఠుఁ డౌనిన్ను సం
భావార్హంబుగఁ జేరి ప్రీతిని దరింపన్ వచ్చుచుండంగ నో
దేవా! నిష్క్రియతన్ ద్యజించి భవమున్ దివ్యాత్మ లౌవారిస
త్సేవాభాగ్యముఁ గోలుపోదువొకొ? యీచిత్యంబు పాటింపుమీ? 57

ఉ. తల్లి భవత్కృతంబున వెతం గుడువన్ నిరతంబు దుఃఖ మన్
వెల్లువ మున్ని భార్యను పవిత్రను నేను వియోగదుఃఖనై
యుల్లము పొక్క నుండఁగ మహాన్నతవంశపవిత్రధర్మముల్
చెల్లఁగనీక యెం దరిగి చేసెడి దేమి? ప్రమాదమా సుమా! 58

ఉ. వేసవిలోఁ బిపాసఁ గని పెక్కురు పాంథులు చేరి మక్కువన్
దోసము గాంచకే యమృతతుల్యజలంబులు గ్రోలి యేఁగరే
భాసురభంగి నున్నచలిపందిరిఁ జేరి? ఫలప్రసూనముల్
వాసిగ నున్నవృక్షమె యుపాశ్రయమూఁగద! ప్రాణికోటికిన్. 59

క. త్రపవంటివాఁడు మఱిపా, నపమును బోలంగనై నధన్యుండుసుమా
కృప గలగృహస్థుఁ డాతని, కెపు డెందును నెవరు తుల్యు లీభువనములన్? 60

ఆ. అమలమైనయీగృహస్థాశ్రమము వీఁడు, వాఁడు పరమదుఃఖభాగుఁ డగును
ముక్తిహీనుఁ డగును ముమ్మాటి"కని వల్క,జనకుఁ డుండిపోయెఁ దనగృహమున.61

చ. అన విని ధర్మజుం డనియె "నర్జున! నీవును భీమసేనుఁ డ
త్యనుపమయుద్ధశాస్త్రమున నందిరి పారము తత్త్వశాస్త్రమం
దును గడముట్టలే దటులె తోఁచును గావున మీకుఁ బ్రాజ్ఞు లెం
దును నని రీభవం బనఁటిమూఁటవిధంబున సారహీనమా. 62

చ. అడఁగనియెల్లతృష్ణలను నత్యధికం బగురొంపివంటిదై
యడలు ప్రమాదముం గలుగునట్టిభవంబునఁ గర్మవార్ధిలోఁ
బడి నశియింప మేలొ? మఱి బంధురశాంతి సమస్తదుఃఖముల్
గడచి త్యజించి కర్మలను గాంచుట జ్ఞానము మేలొ? చెప్పుమీ". 63

-: దేవస్థానుఁ డనుముని ధర్మజునికి హితము చెప్పుట :-

క. అనఁగా దేవస్థానుం, డనుముని ధర్మజునితోడ ననె నిట్లులు "పా
వన! ధర్మజ! 'నామాటలు, వినుమా మదిలోనికలఁక విడిసెడుభంగిన్. 64

ఉ. ఏనరుఁడైన యోగమును నెందును గోరిన దారి యుండె సో
పానము భంగి నొక్కఁపరి పైకెగురం గలఁడే చ్యుతింగనుం
గాని; ధనంబు భోగములకా కడుదోషము యజ్ఞరాజికే
యైనయెడన్ మహోన్నతిని నందఁగ నిచ్చెన యీ నదే సదా. 65

గీ. అతిథిపరిశిష్టభోజనం బమృతమగును, యజ్ఞపరిశిష్టధనభోగ మంతకంటె
నధిక మీనమృతంబు దివ్యంబు దాన,శమము దమమును దత్త్వవిజ్ఞతయుఁ గలుగు.66

చ. హరిహరు లెల్ల దేవతలు నట్టులె దిక్పతులున్ దివంబునన్
ధరణిని బూర్వరాజులు స్వతంత్ర శుభాకరయజ్ఞకర్మలన్
బరగిరి కీర్తిగాంచుచు నపారము వారల యట్లె నీవు త
త్పరత నదక్షిణోన్నతశుభప్రదయజ్ఞము లాచరింపుమీ. 67

చ. పలికెను మున్ బృహస్పతి దివస్పతి తన్నడుగన్ సునూగ్గమున్
కలఁచెడునింద్రియంబులవికారము లెల్ల నడంచి దుఃఖముల్
తొలఁచి జనాభిరక్షణ మలోలతఁ జేయుచు నొవ్వఁజేయ కే
లలి నెవరిన్ జరించునఖలజ్ఞుని బొందు సమస్తసంపదల్. 68

సీ. వేయేల? నీవు వివేకివి కావున విను కర్మము నకర్మమును ద్వయంబు
మేలెట్టు లగు?; కర్మజాలఫలంబును నీశ్వరార్పణముగా నెవఁడు చేయు
నాతఁడే శ్రేష్ఠుఁ డీయన్నిజగంబుల ద్వయములందున సమత్వంబు గాంచి
అద్రోహివై కలం కావంతయును లేక కులధర్మరక్షివై యిలను నేలు

గీ, మేల నెవ్వగ? పూర్వపృథ్వీశు లిట్లు, చేసి తుద కాత్మజుల కిచ్చి నిరుల రాజ్య
ములను వని కేఁగినారు నిర్మలినచిత్తు,లగుచు నేఁగిరి యోగీంద్రు లగుచు దివికి." 69

మ. అనినంగాని కలంక దేర కటులే యాధర్మజుం డుండ న
ర్జునుఁడున్ జెప్పెను బూజ్యరాజ్యమును నచ్చో గైకొనన్ ధర్మ మం
చనినంగాని కలంక దేర కటులే యాధర్మజుం డుండ నా
తనితో సాత్యవతేయుఁ డిట్లనియె నత్యం బైనధర్మజ్ఞతన్. 70

-: వ్యాసుఁడు ధర్మరాజు నూఱడించుట :-

చ. "అరయ గృహస్థధర్మ మదియూను మహోత్తము మన్నిటన్ బ్రజా
వరపరిపాలనంబు విడువన్ గడు దోషము క్షత్త్రియుండు భూ
వరులకు దండనీతియె యపారశుభావహ మెల్ల వేళలన్
దరఁలిన దండనీతి నృపధర్మము గంగను ద్రోయుఁ యగున్." 71

గీ. శంఖలిఖితులకథఁ దెల్పి సర్వధర్మ, నిపుణ సుద్యుమ్ను దగుదండనీతిఁ దెలిపి
"రాజ్యపాలన మొనరింపు పూజ్యుఁడవయి, చేయు మెల్ల యజ్ఞంబులు శీఘ్రు" మనుచు. 72

శా. పారాశర్యుఁడు తెల్పినన్ వినక "దేవా! భర్తలీల్గన్ మహా
నారీరత్నము లింతమంది యిటు నానావేదనల్ గాంచి క
న్నీ రిట్లోడఁగఁ జూచుచుండి వినుచున్ క్షోణీతలం బేలఁగా
నేరీతిన్ మనసొప్పుఁ దెల్పఁగదవే? హీనుండనే? యక్కటా!" 73

క. అనుధర్మజుఁ గని ద్వైపా, యనముని యిట్లనియె "ధర్మజా! దుఃఖము పొ
మ్మనఁ బోవునె? సౌఖ్యము ర, మ్మన వచ్చునె యెవనికైన నరయఁగ నెపుడున్. 74

-: కాలప్రభావము :-

చ. గతజననంబులన్ జలుపఁగన్నకృతంబులఁబట్టి కాల మీ
క్షితి సుఖదుఃఖముల్ కలుగఁజేయును జీవుల కెన్నఁ డవ్వి శా
శ్వతములు కావు పోవుచును వచ్చుచు నుండును గాని యెంతదు
ర్మతికిని సంపదల్ కలుగు మాన్యుఁడు పేదగఁ గర్మవశ్యతన్. 75

ఉ. గాలియు వర్ష మెండ శశికాంతియుఁ గాలముచేతనే యగున్
మేలు ఘటించు జీవులకు మేదినిఁ గాలమె మంత్రిశిల్పస
న్మూలమునన్ సుమంబులను భూరిఫలంబులఁ జెట్ల కెన్నఁగాఁ
గాల మొసంగు సర్వమును గల్పితమౌ ధరఁ గాలమూలమై. 76

క. జననంబును మరణంబును, ధనములు ధాన్యములు భోగతతు లన్నియు వ
చ్చును గాలముచేఁ బోవును, జనులకుఁ గాలంబుకతన సత్యం బిదియౌ. 77

క. మును సేనజిత్తు నరపతి, తనలోనన తాను దెలిసి తగఁ బలికిన జ్ఞా
ననిరూఢవచస్సుల విను, వినిపించెద నీకు బుద్ధివిభవ మెసంగన్. 78

-: సేనజిత్తు జ్ఞానవాక్యములు :-

క. 'ఇతరులవలనన్ దనకును, నితరులకున్ దనవలనను నెన్నియొ కలుగున్
క్షితి బాధలు తలపోయఁగఁ,గత మన్నిటికిన్ దలంపఁ గాలంబె యగున్. 79

చ. తెలిసిన మానవుం డెపుడు దీనికిఁ గారణ మేను దానికిన్
దలఁపఁగ నాతఁ డం చనఁడు ధారుణి కాలమె యెల్ల చేసెడున్
కలిగిన దార బాంధవధనవ్రజనష్టము మందబుద్ధికే
కలుగు విషాద మందఁ డటు జ్ఞాని యెఱుంగుటఁ గాలశక్తులన్. 80

క. వగచినఁ గీడు తొలంగునె?, వగవక యుండంగ వచ్చి పైఁబడునే? యీ
జగమునఁ బెక్కులు కతములు, వగకును; జోటీయ కెట్టివగ కెడఁద బుధుల్. 81

క. ధరలో సుఖదుఃఖంబులు, నరుల కనిత్యములు కావునన్ పొంగును నా
తెఱఁగునఁ నె కుగ్గు గనక యె, చరియించును ప్రాజ్ఞుఁ డెపుడు శాంతి యెసంగన్. 82

క. కేవలమూఢుఁడు మతియున్, కేవలపండితుఁడు సుఖులు క్షితిలో నితరుల్
తావల మగుచుందురు దుఃఖావిలతకుఁ గోటి చెప్ప నవి విన రేడ్తుర్. 83

ఆ. జ్ఞాని సేనజిత్తు వానివాక్యంబుల, నాదరింపు విజ్ఞు లనవరతము
నీవు నాదరించి పోవంగఁ ద్రోలుము, వగ మనంబునుండి పార్థివేంద్ర! 84

సీ. వర్ణాశ్రమాచార పరమధర్మంబుల నాచరింపఁగఁజేయు మాచరించి
ఉత్తమోత్తమమార్గ మొప్పగ బాటించి పాటింపఁజేయుము ప్రజలచేత
ధరణిఁ బాలింపుము దండంబు ధరియించి నీ కిదే యర్హాంబు నిస్తులంబు
దివి కేఁగినంగాని యెవనిగుణంబులు వినుతించుచుందురో విబుధజనులు

గీ. సుజను లతనినె సత్పురుషుం డటంద్రు, కావునఁ నె నీవు నఖిలవిఖ్యాతముగను
రాజ్యభారంబు గైకొని రక్ష చేయు, మయ్య!కర్తవ్య మదియె వంశానుగతము."85

సీ. అని చెప్పినంగాని యాయుధిష్ఠిరుఁ డతి దుఃఖాకులుండయ్యెఁ దోఁప మదిని
నభిమన్యుమరణంబు నాచార్యుమృతి తన బొంకుకతంబున నింక నెన్నో
గతులఁ గల్గిన బంధుమృతిఁ బారవశ్యంబు నంది న న్వీడుఁ డే నెందో పోయి
ప్రాయోపవేశమార్గంబున స్వర్గంబుఁ బొందెద నని కడుఁ బొగులఁ గాంచి

గీ. మునివరేణ్యుండు మతియిట్టు లనియె: "వగవ, ధర్మమగునొక్కొ నీకు నంతటిఘనునకుఁ
బరిపరివిధాల బుద్ధి చెప్పంగవలసెఁ, ద్రికరణశ్రద్ధ వినుమయ్య! దీని నీవు. 86

-: వ్యాసుని జ్ఞానబోధ :-

చ. పెరుగుట యెల్ల వస్తువులు విశ్వమునందు ననేకరీతులన్
విరుగుటకోసమే మతి యవేలము పై కెగురంగఁ బోవుటల్
ధరఁ బడుకోసమే వరమతత్పరతం గనుచేరికల్ సదా
విరియుటకే జనిం గనుట వీడుటకే సుఖ మెల్ల వంతకే, 87

చ. హితులకతంబునన్ సుఖము లియ్యవి కల్గిన వంట శాత్రవ
ప్రతతిని దుఃఖజాల మది వచ్చెనటంచుఁ దలంచుటల్ ధనో
న్నతిని లభించె భోగము లనన్ ధనముల్ తెలివిన్ లభించె న
న్నతియును నీటిప్రాలె యగు నమ్ముము సర్వము విధ్యధీనమూ. 88

క. నిను రాజ్యం బేలింపఁగ, వనజజుఁడు సృజించె నీకు వశమా? దాఁటం
గను విధికృతమును విను మొక, జనకుని గాథను వచింతు స్పష్టము కాఁగన్. 89

-: జనకాశ్మక సంవాదము :-

ఆ. జనకచక్రవర్తి సమ్యగ్వివేకవి, జ్ఞానపారమంది జ్ఞానికాక
పూర్వ మొక్కనాఁడు పోయిన బంధువు, కోస మైనవంతఁ గుమిలి కుమిలి. 90

ఆ. ఇల్లు విడిచిపోవ నెదలోన నూహించు, చుండ వచ్చె నశ్మకుండు జ్ఞాని
వానిఁ బూజచేసి భక్తితో నిట్లని, యడిగె "దేవ! చెప్పుమయ్య!కరుణ. 91

క. ధనధాన్యాదికసంపద, మనుజుం డందంగ నుబ్బు మతి పోవునెడన్
ఘనదుఃఖమ్మును బొందని, యను వెయ్యది? యెట్టివారి కది సాధ్య మగున్?" 92

క. అని యడుగ నశ్మకుం డి, ట్లనియెను "సుఖదుఃఖవితతి యారయ నెపుడున్
మనుజుని వెనుకనె యుండును, గనుఁగొన సంసారమందుఁ గలుగును రెండున్. 93

క. కేవలసుఖైకలోలుడు, కేవలదుఃఖాత్మఁ డెందుక్షితి నుండఁడు త
న్నేవగ సౌఖ్యము చేరిన, నావంతయు వంత పొంగు నందమియె తగున్. 94

చ. భువనము లేలువాఁడయినఁ బొందు జరామరణాదు లేది సం
భవిలిన మానవుం డనుభవంబున నందమి, చిత్తవిభ్రమం
బు విపులవిజ్ఞతం దెలుపు పొంది సమస్తమహోపభోగముల్
తవులక యందుఁ గాలవశతం గని నమ్మమి వానిఁ దెల్వియూ. 95

ఉ. దైవకృతంబు సర్వమును ధన్యకులప్రభవంబు నందమున్
పావనసద్గుణంబులును పౌరుషముస్ ధనధాన్యదారపు
త్రావనిలాభముస్ గలిమి యత్యధికం బగులేమియున్ సురా
సేవ పరాంగనారతియుఁ జిత్రము లన్నియు దైవకృత్యముల్. 96

గీ. వఱద వచ్చిన నదిలోన బహుళకాష్ఠ, చయము చేరుచుఁ బాయుచు సంచలించు
వడువునను బాంధవావాప్తిపాయుటయును, గలుగుఁ బ్రాజ్ఞుఁ డనిత్యతఁ దెలిసికొనును. 97

గీ. కాల మనునబ్ధిలోపలఁ గ్రాలుజనన, జరలు మరణం బనియెడు మొసళ్ళు దీని
నెఱిఁగినమనీషి చింతల నెల్ల వీడి, ధర్మవర్తనంబున నిరంతరము నుండు. 98

క. తనయొడలె తనది కా దనఁ,దనయొడల జనించినట్టిదా తనది యిఁకన్ ?
మనుజుం డెంతగ నేడ్చినఁ, జనిపోయినవారు తిరిగి చనుదెంతురొకో? 99

ఉ. కానఁ గులోచితంబు లగుకర్మలు చేయుచుఁ బూర్వరాజవి
జ్ఞానులయట్లు సజ్జనులసంగతి నుండి నిరంతరంబు నీ
లోనిసమస్తకిల్బిషములున్ నశియింప శుచివ్రతుండవై
మానవనాథ! పొందు మనుమానము లేక సమస్తకీర్తులన్. 100

క. అన విని జనకుఁడు వనమున, కును నేఁగుట కట్టిపెట్టి గురుగౌరవముం
గనుపఱచి పంపి మౌనిని, దనయింటనె యుండి పరమధన్యతఁ గాంచెన్. 101

క. నీవును నట్లే చేయుచుఁ, బావనరాజ్యంబు నేలి పరగు మనంగా
నేవిధ మగుమాటాడక, తా వినయును విననియట్లె ధర్మజుఁ డుండెన్. 102

క. అపు డర్జునప్రేరణమునఁ, గృపఁ గృష్ణుం డతనిఁ జేరి కేల్దేలఁ గొనెన్
"నృపధర్మరాజ! నీ కీ, విపులవిషాదంబు సర్వవిధములఁ గీడౌ." 103

క. అని షోడశరాజన్యులు,ఘనచరితులు చావు తప్పఁగాఁ జాలమి వా
రును జచ్చి రనుచు నారదుఁ,గని "సృంజయుకథను జెప్పఁగదె వీని" కనన్. 104

ఉ. చెప్పెను నారదుం డపుడు సృంజయుగాథ కుమారుసత్కథన్
జెప్పి "యుధిష్ఠిరా! వినుము చెచ్చెరఁ బెద్దలమాట చేయుమీ
గొప్పగ" రాజ్య మన్న నొకకొంతయు వంత తొలంగకున్న "నే
నప్పుడు చంపి బంధువుల నక్కట! నేఁడెటు రాజ్య మేలుదున్ ? 105

ఆ. బంధుఘాతి నఖిలపాపాత్ముఁడను క్రూర, కర్మ" ననుచు బాధగనినఁ గాంచి
ధర్మరాజు తోడ ధన్యుండు ద్వైపాయ, నుండు పలికె జాలి మెండు గలిగి. 106

చ. "నరుఁ డొనరింప శక్తుఁ డగునా? ధర సర్వము నీశ్వరేచ్ఛచే
జరుగును చెట్టుఁ గొట్టునెడ శాతకుఠారముచేత నంటునే
దురితము గొడ్డలిన్? మఱి బుధుండు స్థిరంబుగ సర్వకర్త యీ
శ్వరుఁ డనుకొన్న దోషము లవంబును నాతని కంట దెన్నఁడున్. 107

గీ. వేదచోదితకర్మముల్ విధిగఁ జేతు, రీశ్వరార్పణముగ ఫలం బెల్ల నిడుచు
బుధులు; పరకర్మమిచ్చు నెప్పుడు నఘుంబు,నాత్మకులకర్మ మూర్ధ్వలోకాళి నొసఁగు.

ఉ. కావున క్షత్రియప్రథితకర్మ లొనర్పుము ధర్మమాటఁ జిం
తావిల మైననెమ్మనము వ్యర్థవిచారము మాని యజ్ఞముల్
పావనదానధర్మములు భవ్యముగా నొనరింపు భక్తితోఁ
బోవనిపాపముల్ నశుసిపోవనిచింతలు నుండునేని యిఁకన్. 109

చ. సమరమునందు బంధువులఁ జంపితినందువు నీవు కర్తవా?
యముఁడు జనాళికర్మముల నారసి యెప్పుడు చావ నేరి క
ర్మమొ యటు చంపు నప్పుడు భరన్ మృతి కెల్లను గర్త యాతఁడౌ
మమత నహంకృతిన్ గనుట మానుము చాలును నీవివేకముల్. 110

ఉ. దైవకృతంబునన్ జరుగుదానికిఁ గర్తృత మీఁదఁబెట్టుకొం
చీవిధి దుఃఖమందుట యిసీ యొకవెట్టి పదేపదే బుధుల్
పావనధర్మమున్ దెలుపఁ బాయకయుంటయు వెట్టి ఖేదమున్
పోవఁదలంచెదన్ విపినభూముల కంటయుఁ బెద్దవెట్టియౌ. 111

క. చచ్చినరాజుల రాజ్యము, లిచ్చి తదాత్మజుల కీల్గ నిలఁ బుత్త్రాళుల్
చచ్చినవారలకూఁతుల, కిచ్చిన నిన్ మెచ్చుకొందు రెల్లరు తల్లుల్. 112

చ. సురలకు దైత్య లెవ్వరయ! చుట్టములున్ మఱి యన్నదమ్ములున్
సురపతి చంపి వారలను శోణితవాహిని బాఱఁజేయఁడే?
వరమును లాతనిన్ బొగడవచ్చిరె కాని విమర్శచేసిరే?
దురితముఁ బాయఁజేయరె క్రతుక్రియలన్ జరియింపు నీ పటుల్." 113

–: పాపపుఁ బనులు : ప్రాయశ్చిత్త విశేషములు :–

క. అన విని "దురితము లెయ్యవి, పనుపడు నేవిధిని నెట్టి ప్రాయశ్చిత్తం
బున వానిఁ బాయనగు?" నని, మునితల్లజు నడిగె రాజమూర్ధన్యుండున్. 114

ఆ. "విదవిహిత మైనవివిధకర్మావళి,చేయకునికి మఱియుఁ జేయుటయును
వేదతతినిషిద్ధవివిధకర్మంబులఁ, బాప మనిరి జ్ఞానివరులు మునులు. 115

సీ. సూర్యోదయము వేళ సూర్యాస్తమయవేళ నిద్రించు టఘము గన్నియమపరులు
పాత్రులు చనుదేర వారిఁ బూజింపమి పాపంబు పరదారఁ బట్ట నఘము
గురునిమాటను దాఁట చెఱిచిన గ్రామము విక్రయించినయెడ వేదచయము
సత్యంబు విడుచుట స్వకులధర్మము వీడ విప్రుని వధియింప వెలయు నఘము

గీ. అడవిఁ గాల్చుట దోషంబు వ్యర్థముగను, పశువులను హింసచేయుట పాపమగును
పరులసొమ్ముల నపహరింపంగ నఘము, వెలయు నిట్టులు పాపముల్ వేయిగతుల. 116

సీ. ఎదిరింప నని హస్తవిహితాయుధంబుల నరులఁ జంపినఁ గల్గు దఘ మొకింత
విప్రవిత్తముల నేవిధమున దొంగిలిం, చినవానిఁ జంపినఁ గన రఘుంబు
ప్రాణంబులకు హాని పరగువేళను సర్వ, ధనములు పోవువేళను బరిణయ
ములయందు గురుజనములపనికోసంబు వనితలయెడ బొంకఁ గన రఘుంబు

గీ. జనులు; కలలోన నైనచో స్ఖలన మందు, వలనఁ జెడదు తలంపఁగా బ్రహ్మచర్య
ముజ్జ్వలనునందునాజ్యంబుహోమ మొనరఁ, జేయదోషంబుసర్వంబుఁ బాయునరుఁడు.

క. వనముల నజికిన గోగణ,మునకయి పశుహింస యజ్ఞమునఁ జేసినఁ బా
త్రునిగానివాని కెఱుఁగక, యొనరించినదాన మెసఁగ వుర్వి నఘుంబుల్. 118

క. అమితతపంబులఁ బాత్రో, త్తమదానచయంబువలనఁ దగుసుకృతములన్
శమియించును పాపంబులు, విమలత వినుమిట్టి వెన్నో వినిపింతుఁ గృపన్. 119

సీ. బ్రహ్మహత్యామహాపాపంబు తొలఁగును పండ్రెండువర్షముల్ వ్రత మొనర్ప
షడ్వర్షకృచ్ఛ్రముల్ చాంద్రాయణంబులు మూఁడేఁళ్లు సలిపినఁ బోవు నఘము
మహితనిష్ఠం బూని మాసంబు మాసంబు తినిమాత్ర ముండి పాయును తదఘము
అశ్వమేధాధ్వర మాచరించియు దానిఁ దొలఁగించుకొననౌను నిల జనుండు

గీ. గోవులను లక్ష గొప్ప వౌగుజ్జములను, శతము నుత్తమవిప్రసమితి కొసంగ
బ్రహ్మహత్యయుఁ దన్నుపాపతతియు,నన్నియును బోయితీరు నభ్యున్నతి యగు.120

సీ. గురుతల్పగుఁడు యుద్ధమరణంబు గునికై పొందిన లేక యపూర్వభంగి
ధరణీసురుల కెల్ల ధనము లొసంగినఁ దనపాపమును బాపుకొనఁగ నగును
గాయత్రి జపియింపఁగని రెండుసంధ్యల విప్రుఁడు సర్వాఘవితతిఁ బాయు
పుణ్యకర్మంబులఁ బూతావనీసుర దానంబులన్ దురితములు పోవు

గీ. ఆస్తికత శ్రద్ధ వినయంబు యమము దమము, కల్గి నట్టివా రెట్టి యఘుంబు లైనఁ
బాపుకొననోపుదురు లేనివారు నరక, కూపములఁ గూలుచుందురు పాపములను.121

సీ. ఆత్మరక్షణకు నీ వని శత్రులం జంపి యుత్తమకృతిచేసి యుంట మఱియు
నిపుడు పశ్చాత్తాప మింతగా నందుట నీకుఁ బాపము లేదు నిశ్చయంబు
పాత్రుల నెఱిఁగియే భక్తిప్రపత్తుల దానముల్ చేసినఁ దలఁగు నెల్ల
పాపంబు” లన్నను బాండవజ్యేష్ఠుండు కొంతకుఁ గొంతగా వంత నిడిచి

గీ, “రాజ్యమును ధర్మచర్య పరస్పరము వి,రుద్ధములు గాఁగఁ దోఁచు నార్యుఁడవు నీవు
కరుణ ధర్మంబు లెల్ల నిక్కముగఁ జెప్పి ననుఁ గృతార్థునిఁ జేయు”మన్ననుసతండు122

క. నారదునిం గని యాతని, కీరీతిని గాదు భీష్ముఁడే చెప్పవలెన్
సారము ధర్మముల కనన్, చేగం దగు నీతఁ డతని శీష్యిం బన్నన్. 123

క. నారదు నంగీకృతితోఁ, బారాశర్యుండు చెప్పె “భవ్యంబు నృపా!
నేరిమిఁ జని భీష్మునికడ, కారయ నగు నతని కరుణ మాతఁడె చెప్పున్. 124

సీ. కురువంశధర్మార్థకోవిదులన్ వృద్ధు బుద్ధి నంపటికిని వృద్ధు జగతి
భార్గవకోదండపాండితీగరిమకు నిలయంబు గుణగణంబుల కతండు
సురతటినీమహోదరమున జన్మించి మాననీయుండయ్యె మహితధర్మ
నిచయంబుచేతను నిరుపమవ్రతపరాయణతచే సర్వనిపుణతచేత

గీ. వినె మహర్షులకడ ధర్మవితతి నతఁడు, కరతలామలకంబులై క్రాలు నతని
కవ్వి శాంతుండు మీాయెడ నధికవత్స, లతఁ జెలంగును బోఁదగు నతనికడకు." 125

క. అన విని ధర్మజుఁ "డయ్యా!, వినుతవ్రతుఁ డతఁడు నేను బ్రియ బాంధవభూ
తిని నే నాతని నేమొగ, మునఁ జేరుదు?" నన్నఁ బలికెఁ బొలుపుగ హరియున్. 126

క. "వల దిపు డేఁగఁగ దుఃఖా, శ్రులతో శాంతనవుకడకుఁ జొరనగుఁ బురి యు
వ్వల నేఁగవచ్చుఁ బురిలో, పలివారల నూఱడించి పయి భక్తిమెయిన్." 127

చ. తెలిసి కలంక దేతినయుధిష్ఠిరుఁ డప్పుడు రాజ్యకాంక్షయున్
గలిగిన మోాముతో మునినికాయముఁ గాంచి ప్రదక్షిణించి ప్రమో
క్ష్మలఁ దనుపంగ వారలును గొబ్బున దీవన లిచ్చి యేఁగి రి
మ్మ్లలను యథేచ్ఛఁ దన్ గనిన భూపతు లెల్లరి నాదరించుచున్. 128

క. సోదరులను సాదరముగ, మోదమునన్ గృష్ణమూర్తి మోామును గనుచున్
మేదుర మగుభక్తిని ధౌ,మ్యాదుల సంతృప్తిపఱిచె నాధర్మజుఁడున్. 129

సీ. మఱునాఁటి యుదయంబె మహనీయముగ స్నాన సంధ్యాదులం దీర్చి సముచితముగ
ధవళమాల్యముల వస్త్రంబుల భూషల తగ నలంకృతుఁ డయి ధర్మజుండు
సరిక్రొత్త రథమును జక్కనితెల్లని షోడశాశ్వము లూని సొంపుగదురఁ
బవనాత్మజుఁడు పూన భవ్యసారథ్యంబు ఛత్రంబుఁ బట్టఁగ సవ్యసాచి

గీ. కవలు వింజామరలు వీవఁగా యు, ధిష్ఠిరుం డెక్కి నపుడు వేదిం బొలిచెడి
యగ్నిపంచక మట్లు లొప్పారి రైదు, గురును రథమునఁ దూర్యాదిఘోషయెసఁగ 130

–: ధర్మజ కరిపుర ప్రవేశము :–

సీ. ఆందోళికలయందు నలరార ధృతరాష్ట్ర గాంధారు లానందకలితు లగుచు
శైబ్యసుగ్రీవపుష్పవలాహకములు మేఘము ననునశ్వనికాయ మూను
నత్యుత్తమరథంబునందు సాత్యకితోడ శ్రీకృష్ణుఁ డేతేర శ్రీకరుఁ డయి
అవదాతరథమున నరుదేరఁగ యుయుత్సుఁ డుచితరథంబున నొప్పి విదురుఁ

గీ. డఖిల కౌరవకాంతలు నమ్మ్ల కుంతి, యందలంబుల నరుదేర నతనివెంట
సైన్యయుతులయి రాజులు సరస రాఁగ, వందిమాగధతతి జయధ్వను లొనర్ప. 131

చ. ద్వీరదములున్ తురంగములు దిక్కులు పిక్కటిలంగఁ జేయ ను
ద్ధురముగ ఘోషహేషలను దోడ ననంతము కాల్బలంబు న
య్యారదములన్ ప్రమంబుగను నంచితభంగిని గూడిరాఁగ శ్రీ
కరిపుర మాయుధిష్ఠిరుఁడు ప్రక్కనఁ జేరె మహోత్సవంబుగన్. 132

క. పురమందలిజను లెల్లరు, పరమానందమున వేయిభంగుల యావ
త్పురమును నలంకరించిరి, సురుచిరముగ నెల్లగతుల శుభనిలయముగాన్. 133

గీ. క్రమముగా రాజమార్గంబు విమలముగను, జొచ్చి చనుధర్మజున్ వానిసోదరులను
ద్రౌపదిని గాంచి మాక్తికతండ మక్ష,తలు సుమంబులు చల్లి రెంతయుఁ బ్రియముగ.

గీ. బహువిధంబులుగా వీరపాండవేయ, ధర్మసంభావ్యవివిధవర్తనలఁ గూర్చి
ద్రౌపదీదేవి యుత్తమత్వంబుఁ గూర్చి, చెప్పుకొనఁ దొడంగిరి ప్రజల్ మెప్పులొలుక.

సీ. ధన్యచరిత్రుఁ డౌధర్మజుం డంతట రాజమందిరము ద్వారంబు కడకు
నరుదెంచుసరి కట ధరణీసురుల్ పుణ్య కాంతలు తమతమకరయుగముల
శోభనదివ్యముల్ సురుచిరంబుగఁ దాల్చి యెనుదేఁగుదెంచిన ముదము మీఱి
వాని నెల్లను గొని భయభక్తులన్ దిగి యేకుఁగు మొగసాల నింపగురథ

గీ. వరము లోనికి నేఁగి భూసురులతోడ,ధౌమ్యధృతరాష్ట్ర సహితుఁడై సౌమ్యముగను
జొచ్చి యభ్యంతరగృహంబు సుమవితతిని,బ్రీతిఁ బూజించె గృహదేవతాతతిఁ గడు.

ఉ. ఈవలి కేఁగుదెంచి పురి నెల్లెడలం గలదేవళంబులన్
దేవత లెల్లరిన్ మిగులదివ్యముగాఁ గయిసేసి పూజలన్
పావనభంగిఁ జేయఁగను బ్రాహ్మణులన్ నియమించి పంచి నా
నావిధదానధర్మము లనంత మొసంగెను వారి కాతఁడే. 137

క. కనకంబులు గోగణములు, ననువమము లమూల్య మైనయట్టివి ప్రీతిన్
ఘనరత్నంబు లొసంగెను,వినుతిన్ ధర్మజుఁడు సర్వవిప్రతతికిన్. 138

క. భాసురభూసురపుంగవ,శాసనములు వేదమంత్రసహితాశీస్సుల్
వాసిగఁ గని ధర్మజుఁడు సు,ఖాసనమున నుండ లేచి యాసభమధ్యన్. 139

-: చా ర్వా కు ని మృ తి :-

సీ. దుర్యోధనసఖుండు దుర్మార్గుఁ డొకరాక్షసుండు చార్వాకుండు శుద్ధవిప్ర
వేషంబు ధరియించి విప్రసమూహంబు లో నిల్చి పల్కె-"రాజా! నితాంత
బంధువధంబునఁ బరమపాపాత్ముండ వైననీరాజ్యంబు హానికరము
నీకు లోకమునకు నిర్భాగ్య!"యను మని బ్రాహ్మణు లేకమై పంపిరి నను"

గీ. ననఁగ నచ్చటఁ గలవిప్రు లచ్చెరువుగ,నొండొరులఁ జూచుకొనుచు నేమో యితం డె
వండో మనమాటలుగ వీనిఁ బల్కు-మన్న,దెవరో యనుకొనుచుండంగ నెల్లవారు.

గీ. విన్నఁబోయిన మొగమునఁ జిన్నఁబుచ్చు, కొనుచు ధర్మ్మజుఁ డతిదుఃఖమునఁ గరములు
చేర్చి ఫాలంబుఁ బలికె "ఋషిప్రవరుల, యనుమతిని వచ్చినాఁడ నేమందురు ననుఁ?"

చ. అన విని భూసురాగ్రణులు "నచ్చెరువయ్యెను విభ్రుఁ డెవ్వఁ డీ
తనియటు లెంచఁ డీతఁడు యథార్థమహీసురుఁడే?" యటంచు వా
నిని గనుఁగొన్నఁ దీవ్రముగ నీఱయి యాతఁడు నేలఁ గూలె వి
ప్ర్రనికనుమంట భస్మమయిపోవనివాఁ డెవఁ డీజగంబులన్? 142

ఆ. దివ్యదృష్టి వారు తిలకించి చార్వాక, రాక్షసుండు పాపగతుఁ డటంచుఁ
దెలిసికొనినయంతఁ దెలిపి ధర్మ్మజునికి, నతనివంత దీర్చి రద్భుతముగ. 143

ఆ. పరమపావను లగుబ్రాహ్మణప్రవరుల, నర్చచేసి పంపె నధికభ క్తి
ధర్మ్మజుం డపూర్వదక్షిణలను వారి, నపుడు కృష్ణుఁ డిట్టు లనియెఁ బ్ర్రీతి. 144

-: చార్వాకుని పూర్వకథ :-

శా. "చార్వాకుం డనురాక్షసుం డితఁడు దీక్షన్ మున్న నత్యంతమున్
దుర్వారంబుగఘోర భూతపము నెంతో చేసి మెప్పించి తా
నుర్విన్ భూతములందు భీతి గనన ట్లుండన్ వరంబీయఁగా
సర్వంబున్ సృజియించుబ్రహ్మను మహాశ్చర్యంబుగాఁ గోరినన్. 145

ఆ. సరియె కాని విప్రసమితిజోలికి పోకు, పోదువేని చచ్చిపోదు వపుడె
యని వచించి యిచ్చె నతనికి వరమును, బ్రహ్మ నాఁటినుండి ప్రబలుఁ డగుచు. 146

మ. కని గర్వంబును దేవతావితతికే కావించు ద్రోహంబు చే
యనిపాపం బది లేదు వీఁడు సుర లత్యర్థిన్ గడుం జేరి బ్ర
హ్మను బ్రార్థింపఁగ నాతఁ డిట్లనియె "మూర్ఖాగ్ర్రేసరుం డార్యవి
ప్ర్రనికాయక్రుధ భస్మమా త్వరితమే వాఁ" డంచు వాక్రుచ్చినన్. 147

క. సురలేఁగిరి సంతసమున, దురితాత్ముఁడు మిత్రుఁ డయ్యె దుర్యోధనపా
పరతున కాతఁడు చచ్చిన, తరువాతఁ బగన్ వహించె ధర్మ్మజ! నీపై. 148

క. తనయొనరించినపాపం, బున కీతఁడు కాంచె మృతిని బూర్వం బేయే
జను లేకృతు లొనరింతురో, కనకుండరు వారివారికర్మ్మఫలంబున్. 149

గీ. ని న్నెదుర్చువారి నీ వొనరింపుము, చేరువారి భ క్తి గౌరవింపు
ప్ర్రజల బంధుజనులఁ బాలింపు వాంఛితా, ర్థంబు లిచ్చి కడుముదంబు గనఁగ". 150

మ. అని శ్రీకృష్ణుఁడు నాభిపేచనికదివ్యద్రవ్యముల్ తేరఁగాఁ
బనిచెన్ తగ్గజనంబు బైట కొలువై వర్తిల్లుచోటన్ గడున్
కనకభ్రాజితసింహపీఠమును నింకన్ వచ్చురాజాళికిన్
ఘన మహానాసనముల్ యథోచితముగాఁ గల్పింపఁ బుచ్చెన్ నరున్. 151

క. అతివేగంబుగ నాతఁడు,చతురగతిన్ జేసె సర్వసన్నాహంబుల్
కుతుకమునఁ గృష్ణునాజ్ఞను,మతిమంతుఁడు ధర్మరాజు మహితవిభవుఁడై. 152

–: ధర్మరాజు పట్టాభిషేకము :–

సీ. తూరుపుమొగమయి చారుసింహాసనంబున నధిష్ఠించెను బొలుపుమీఱి
ధర్మరా జంతట ధర్మజునెడుటను స్వర్ణాసనంబుల సాత్యకియును
శ్రీకృష్ణుఁడును నధిష్ఠించిరి వలపట దాపట మారుతతనయనరులు
కూర్చుండఁ గవలతోఁ గుంతి కూర్చుండెను ధర్మజు వెనుక నుత్తమవిధమునఁ

గీ. గృష్ణునకు దక్షిణంబునఁ గొమరుమీఱు, నుజ్జ్వలాసనమున నొప్పె నున్నతుఁ డయి
యూంబికేయుండు తూర్పుగా నతనికి విదు, రుండు ధౌమ్యుండు ప్రీతిఁ గూర్చుండి రంత.

సీ. ధృతరాష్ట్రుని పిఱుంద దేవి గాంధారి కూర్చుండెను నచటఁ గూర్చుండి రుచిత
పీఠంబులన్ గడుఁ బ్రీతి యుయుత్సుసంజయులు కృపాచార్యుఁ జల్లనిగతి
శ్రీకృష్ణుఁ డాయుధిష్ఠిరునకుఁ జూపించి తనరంగఁజేసెను ధౌమ్యుపజ్ఞ
ధర్మజుం డంతటఁ దాఁకెఁ దెల్లనిపూలరజతకాంచనముల రత్నగర్భ

గీ. నక్షతంబుల నంతలో నచటఁ జేరి, రఖిలదేశాధిపతులు విప్రావళియును
పౌరు లెల్లరు గాయకవైణికాదు, లందఱును వేశ్యలున్ మహాసుందరులును. 154

సీ. సర్వాభిషేకసంభారముల్ సమకూర సన్నిహితంబయి సర్వమొప్ప
శ్రీకృష్ణుననుమతిఁ జెంది ధౌమ్యుఁడు ప్రాగుదక్ప్లావితమ్మైనధరణియందు
వేదికాలంకృతి వినుతమ్ముగాఁ జేసి నవరత్న ఖచితమై ప్రవిమలమగు
భద్రపీఠం బుంచి భవ్యశార్దూలచర్మాస్తరణముఁ జేసి యర్చచేసి

గీ. హేమమాలికతో నొప్పి యింపుగులుకు,శంఖమును స్థండిలంబులఁ జక్కనిలిపి
చుట్టు రత్నాదికుంభముల్ పెట్టి యందుఁబోసి గంగాదికజలంబు వాసిమీఱ. 155

సీ. అన్నింటియందు మంత్రాళిఁ బఠించుచుఁ గుసుమాక్షతాదులు కుదురువఱచి
పంచగవ్యంబులఁ బరిషవిల్లఁగఁజేసి బహుమంత్రివిదు లైన బ్రాహ్మణులను
గూడి ధర్మజుఁ దోడుకొని వచ్చి వినుతపీఠంబున ద్రౌపదీకంబుకంబి
వామపార్శ్వంబునఁ బరగఁ గూర్చుండఁగా నియమించి యగ్నుల నిలిపి హోమ

గీ. కృత్యము లొనర్చి శుభవేళ యేఁగుదెంచి, నుతఁ గృష్ణుని జూడంగ నతఁడు లేచి
శంఖజలముల నభిషిక్తు సరగఁజేసి, ధర్మజుని రాజ్యభారంబుఁ దాల్పు మనియె. 156

సీ. ఆంబికేయుం డంత నభిషేక మొనరించెఁ బెద్ద లల్లే చేయఁ బిదపఁ బ్రీతి
మంగళధ్వనితతిమధ్యంబున సమంచితంబైనభూదేవతాప్రశస్తి
స్వస్తివాక్యంబుల సామ్రాజ్యపదనిష్ఠితుండయి యాధర్మజుండు పిదప
బహువిధధనములు బ్రాహ్మణాదుల కిచ్చిసాష్టాంగవందనసమితి నెఱుప

గీ. "దైవమానుషములు నీకుఁ బావనాత్మ!, తోడుపడ విజయంబును తోడుతోడ
సకలసామ్రాజ్యపదవియు సంక్రమింప, నొప్పుని న్నభినందింతు మెప్ప" డనిన. 157

క. ధరణీసురులను గనుఁగొని, "పరమేశ్వరుకరుణ మీదుభవ్యాదరణన్
సురుచిర మగుసుస్థితి నీ, కరణిని జరిగెన్ ముదంబు గంటిరి మీరున్. 158

క. ఉన్నను గుణములు మతి లే, కున్నను మీ రన్నమాట యుర్విని నయితీ
రన్నది సత్యము కావున, నెన్నంగాఁ బొండుపుత్త్రి లిక ధన్యాత్మల్.

శా. మాకున్ దండ్రియు దైవమున్ గురుఁడు సమ్మాన్యుండు సర్వప్రజా
నీకం బాదరగౌరవంబులను నున్నిద్రంబుగా నెప్పు డ
స్తోకం బౌనటు చూప మా కగును సంతోషం బటంచున్ మహా
శ్లోకుం డాధృతరాష్ట్రుఁ జూపెఁ బ్రజ లాలోకింప భక్త్యున్నతిన్. 160

సీ. పిదప నెల్లరఁ బంపి ప్రీతితో నాతండు, ధృతరాష్ట్రు సతిని నెంతేనిభక్తి
నగరిలోనికిఁ బంపి నాగరకుల వీడుకొలిపి కృపాచార్యుఁ గొమరుమిగుల
భక్తిగౌరవములఁ బంపి భీమునియువరాజపదమున విరాజిలంగఁ
జేసి యావిదురుని జేసి సంధ్యాదికిఁ గర్తవ్యనిర్ణేతగాఁ బ్రియమున

గీ. సంజయుని గోరి నియమించి సముచితాయ,ములను వ్యయములఁ జూడంగ నలఘుసేన
భృత్యజనములఁ గనుఁగొని ప్రీతి గూర్పఁ,గోరి నకులుని నియమించెఁ గుతుక మొదవ.

సీ. మదమున వర్తించి మర్యాదమీఱినరాజుల మర్దించి రాజ్యముగొన
నర్జును నియమించి యహారహంబును విప్రకార్యముల్ శ్రౌతాదికార్యములను
నడపింప ధౌమ్యునిఁ గడుఁ బ్రియంబున నిల్పి సహదేవుఁ దనచెంత సర్వవేళ
లందుండి నిజరహస్యంబుల దాఁపంగ నియమించి యట్టులే నిలిపి యెరుల

గీ. వచ్చిపోవువారలకు సర్వంబులయిన, యుచితమర్యాద లొనరింప నుంచి యాయు
యుత్సుఁ గుంతిని బాంచాలి నుండ లోని, నగరఁ బంపించి పంపి కృష్ణపరిభృతుల. 162

క. అనుజులఁగూడను వీడొక్కని, తనయుందిరయందు నుండి తదనంతర మా
చనిపోయినబంధువులకు, ననుపమ మగుక్రియలఁ జేయ నాజ్ఞాపించెన్. 163

క. వరలోకక్రియ లన్నియు, వరదానము లన్నికూడ వఱలెడునట్లుల్
మరణించినబంధువులకు, గురుధౌమ్యు లొనర్పఁ జేసెఁ గోటివిధములన్. 164

శా. వాపీకూపతటాకముల్ నిలిపె దివ్యంబైనసత్రంబులన్
స్థాపించెన్ బహుదేవతాగృహములన్ జక్కన్ వినిర్మించె సం
తాపంబెల్లను బోవునట్లు తనకున్ ధన్యాత్ముఁడై బాంధవుల్
లోపంబుల్ గనకుండఁ బుణ్యానుగతుల్ పొందంగ నత్యంతమున్. 165

గీ. ధర్మజుం డిట్లు చేసి శాంతపరివృత్తి, తృప్తిచెంది మహాజనుల్ తృప్తిచెంది
తన్నుఁ గీర్తించుచుండఁగ దశవిధములఁ, బల్కఁ శ్రీకృష్ణుఁ గనుఁగొని భక్తిమీఱి.

-: శ్రీకృష్ణ ప్రశంస :-

మ. "పితృపైతామహరాజ్యలక్ష్మి నిటు నీవే మాకు వాత్సల్యసం
తతచిత్తంబున నిచ్చినాఁడవు మహాత్మా! నీకటాక్షంబె వాం
ఛితసంప్రాప్తికి హేతువౌఁగద!కడున్ జిత్రంబు మాశౌర్యమం
చితనైపుణ్యము బుద్ధివైభవము కించిత్త్వత్కటాక్షాంశముల్. 167

ఉ. శ్రీరమణీప్రియా!నతు లరిందమ!నీకు నమస్సు లవ్యయా!
చేరుత! మన్నమస్కృతులు చింతలు నిన్నె నిరంతరంబు వి
స్తారతపోధనాఢ్యులు సదా పురుషుం డని సాత్వతాధిపా!
నేరిమి నిన్నుఁ గొల్చి మహనీయ! తరింతురు దుఃఖవార్ధులన్. 168

చ. పరమపవిత్రనామములు పాపహరంబులు నీవి పెక్కులౌ
వరశుభదాయకంబు లయి వన్నెయు వాసియుఁ గాంచియున్న వె
వ్వరు నినుఁ బృశ్నిగర్భ యని భవ్యశుచిశ్రవ యంచు నిన్గొ నీ
సురుచిరనామముల్ వలికి చొత్తురు వెన్కకు రానిలోకముల్." 169

చ. అని బహుభంగులన్ స్తుతుల నర్మిలిఁ జేసిన సంతసించి యా
తని కభినందనంబులను ధన్యతఁ గూర్చెను గృష్ణుఁడున్ జగ
ద్వినుతుఁడు నందఱన్ బనిచి విశ్రుత మైనమహోదరంబునన్
గనుఁగొని ధర్మజుం డనియె గాదిలితమ్ములతోడ నిమ్ములగన్.

-: సోదర ప్రశంస :-

"గీ. మీరు పడనట్టికష్టముల్ మేదినిపయి, లేవు వనములఁ దరువాత నావిరాటు
పురమున ననంతరంబు సంగరమునందు, నన్ని సైఁచిరి నాకోస మన్నలార! 171

చ. ననుఁ గృతకృత్యుఁ జేసితి రనంతవిధంబుల నోర్చుచూపి యీ
వనజదళాయతాక్షుఁ డతివత్సలతన్ జయశోభనంబుఁ గూ
ర్చెను మన కింక మీరు పరితృప్తిగ సంతత యోగ్యభోగముల్
గనుచును నప్రమత్తులయి కావఁదగున్ నిజరాజ్యచక్రమున్." 172

సీ. అని యాంబికేయుని యభ్యనుజ్ఞను గొని గృహముల విభజించి కృప యెసంగ
నొసఁగె భీమునకు దుర్యోధనుగృహమును దుశ్శాసనునిది పార్థున కొసంగె
దుర్మర్షణునియిల్లు దుష్ప్రధృగృహమును నవల కొసంగెను నవల విదుర
సంజయాదులకుఁ దత్సముచితపూర్వగృహములనే యిచ్చెను సంతట ధృత

గీ. రాష్ట్రినకుఁ గూడ మునుపటి రమ్యభవన, మొసఁగెఁ గృష్ణసాత్యకులనునుండుఁడనియె
నర్జునుగృహంబునందె యట్లందఱఁ గడు, నాదరించి వీడ్కొనియె ధర్మాత్మజుండు.

మ. రమణీయంబులు నుత్తమోత్తమములై రంజిల్లుగేహంబులన్
సముదాత్తంబుగఁ జేరి యందఱు మహాసంతుష్టులై దివ్యభో
గములన్ గాంచుచు నుండ ధర్మజుఁడు యోగ్యంబైనరీతిన్ ప్రభు
త్వము లోకోన్నత మైనభంగి నడపున్ ప్రాప్తస్వరాజ్యుండునై. 174

మ. చిరకాలంబు పుటంబుపెట్టఁబడినన్ జెల్వొందుబంగారమే
కరణిన్ గాంతివితానములో నెఱపు లోకంబందు నట్లే మహా
పురుషుల్ పాండవు లన్నికష్టములచేఁ బుణ్యంబు వర్ధిల్ల ను
ర్వరలో సానలుదీఱురత్నములటుల్ వర్ధిల్లి రత్యంతమున్. 175

-: ధర్మరాజు దినచర్య :-

సీ. ధర్మనందనుఁడు సంతతదివ్యతేజస్వియై సర్వసామ్రాజ్యమంది సర్వ
విపత్తత్యానందవిలసితుం డఖిలాశీతాకర్థల్పకమయి యలరుచుండి
దినదినంబును జని ధృతరాష్ట్రిగాంధారి విదురులకడకును వినయమునను
శిరసావహించి తత్సురుచిరాజ్ఞప్తుల వారి దీవెనల నపారము గని

గీ. ప్రజల రంజింపఁజేయుచే వ్రితము గాఁగ, దీనవత్సలుఁడయి యతిదీక్షఁ గుంతి
సేవచేయుచు దాప్రిపదిచిత్తమునకుఁ, బ్రీతిగూర్చుచుఁ గనును సంప్రీతిమిగుల. 176

సీ. ఉత్తమభంగి యుయుత్సుసంజయులను బ్రీతులఁ జేయుచుఁ బెద్దలైన
కౌరవామాత్యుల గౌరవించుచుఁ గడు వారియూహల కిచ్చి గౌరవంబు
ధౌమ్యునివశముగా ధనసంపదల నుంచి తన్ముఖంబున దేవతాప్రిసాద
పితృదేవతాతిథిప్రీతి విప్రిసమర్చ గావింపఁజేయుచుఁ గడుఁ గడుఁ గడుఁ

గీ గృష్ణభగవాను ననుదినకీ ర్తనార్చ, నముల సంతుష్టుఁజేయుచు విమలహృదయు
లైన పౌరజానపదుల నాదరించు, చనుదినంబును ధర్మజుఁ డలరుచుండు. 177

మ. పరమాత్ముం డగుకృష్ణుఁ జూడఁగను భావం బేఁగ వెన్వెంటనే
హరి యున్నట్టిగృహంబుఁ జేరి కని పర్యంకంబునం దాతనిన్
"చరితార్థుండను నీకటాక్షమున శ్రీశా! రేయి సౌఖ్యంబుగా
జరువంగాంచితివా?" యటం చడిగెఁ బ్రిశ్నల్ ధర్మజుం డంతటన్. 178

ఉ. ధ్యాననిమగ్నుఁ డైనహరి యాతనిఁ జూడక మాటలాడ కా
పైని నివాతనిశ్చలవిభాసురదీపముభంగి నుండఁగా
దానికిఁ గారణం బడిగె ధర్మజుఁ డాతని నంత భక్తిసం
ధానమంచితం బయినతత్పరతన్ వినయంబుతోడుతన్. 179

ఉ. వీడి సమాధియోగమును బ్రీతిఁ గనుంగొని యాయుధిష్ఠిరున్
పోఁడిమిఁ బల్కె భీష్ముఁడు మమున్ దలపోయుచు నుండె నాత్మలో
వీడి మదన్యభావములు విస్మయభంగిని తత్పవిత్రితా
మ్రేడితభక్తితత్పరత మిక్కిలి యిచ్చెఁ దదేకచిత్తమున్. 180

చ. అతఁడు వసిష్ఠశిష్యుఁడు మహాత్ముఁడు భూతభవిష్యదర్థవి
జ్ఞత గలవాఁడు విద్య లవి సర్వము వానియధీనముల్ సమం
చితనిగమాగమజ్ఞుఁడు విశిష్టుఁడు సర్వమునన్ సురాపగా
సతికిసుతుండు భార్గవునిసన్నుతశిష్యుల నగ్రిగణ్యుఁడౌ. 181

మ. శరతల్ప స్థితినుండి కూడఁ గని యాశ్చర్యంబుగా నింద్రియ
స్థిరవశ్యత్వము నిగ్రహించి మనమున్ జింతించుచుండెన్ ననున్
బరమాత్ముండని సర్వభూతహృదయప్రవ్యక్తుఁ డంచున్ నిరం
తరభక్తిన్ ననుఁ జింతచేయు నతఁ డేతన్మాత్రుఁడే చూడఁగన్. 182

ఉ. శాంతనవుం డనంగ బహుశాస్త్రనితాంతమహాగమప్రభా
వంతుఁడు వేదమూర్తి శుభభవ్యమనోహరసర్వధర్మవి
శ్రాంతుఁ డతండు పోయిన నశాంతి ననాశ్రియమౌను ధర్మమున్
సంతతశోభితం బయినజ్ఞానము నాతఁడు పోవులోననే. 183

గీ. అతనికడ కేఁగి నీసంశయంబు లెల్ల, నడిగి తెలిసికొనంగనౌ నతనిపిదప
నేరికడ కేఁగినను నీకుఁ దృప్తికలుగ, దనిన "నీవును నాతోడ నరుగుదెమ్ము." 184

క. అను ధర్మజుపార్థనమున, కనుమోదముఁ దెల్పి రథము నాయతపటుపన్
జనుదేరఁగ దారుకునకుఁ, దనయాజ్ఞ నొసంగ నతఁడు తత్క్షణ మచ్చో. 185

-: ధర్మజాదులు కృష్ణసహితులై భీష్ముని జేరఁదలఁచుట :-

మ. రమణీయోత్తమరథ్యరాడముల సంరంభంబునం బూన్చి తె
చ్చె మహోదాత్తము గాఁగ నిచ్చ టిటులన్ జెల్వార నచ్చోట భీ
ష్మమహాత్మున్ దరిసించుకోసమయి బ్రహ్మణ్యుల్ మహామానిచం
ద్రిము లేతెంచిరి సత్కృపామయులు తత్సద్గోష్ఠి నాసక్తులై. 186

సీ. వ్యాసనారదులు దేవస్థానవాత్స్యులు నశ్మకుండు సుమంతుఁ డసితజైమి
నులు పైలుఁడును మహాత్ములు దేవరాతుండు శాండిల్యుఁడును వసిష్ఠభృతులు
మైత్రేయ కౌశికుల్ మహనీయహారీతలోమశు లాత్రేయధీమహితుఁడు
శుక్రబృహస్పతుల్ సురుచిరాకారులు చ్యవన భార్గవులు కాశ్యపుఁడు కపిల

గీ. పిప్పలాదులు వాల్మీకి విశ్వహితులు, కశ్యపాంగిరులును ధౌమ్యగాలవులును
పులహ సంవర్త లిత్యాదిపుణ్యమునులు, వచ్చి చుట్టును జేరి నిల్వఁగ నతండు, 187

ఉ. చేతులు మోడ్చి నిండఁగను జిత్తము కృష్ణపదాంబుజద్వయిన్
ఖ్యాతసుధారసంబున సమంచితభక్తిని యుక్తి నిట్లు సం
జాతమహోత్తమధ్వనిని జక్కగ స్పష్టముగా సుపుష్టమై
వీతసుస్తరాగుఁడయి వేయి విధంబులఁ జేసె సంస్తుతుల్. 188

-: భీష్మకృత కృష్ణస్తవరాజము:-

సీ. "శుచిపదంబును నిత్యశుచి హంస హంస సత్పదమును పరమేష్ఠి భక్తిఁగొలుతు
నాద్యంతములు లేనియట్టియాత్మని సురవరు లెఱుంగనిపరాత్పరు భజింతు
వేదముల్ వచియింప విదితుఁడౌ హరిని నారాయణు స్మరియింతు శ్రేయమునకు
నెవనియందు జగంబు లెల్లభూతంబులు నుండు నెవ్వం డందు నుండును మణి

గీ. గణములందున సూత్రంబుకరణిఁ బూల,మాలయందున దారంబుమాడ్కి నట్టి
వాసుదేవుఁ బరాత్పరుఁ బరమపురుష,నిరతమును గొల్తు నానందనిరతిశయత. 189

ఉ. వేయిశిరంబులన్ మఱియు వేయిపదంబుల వేయికన్నులన్
వేయికరంబులన్ మఱియు వేయికిరీటములన్ వెలుంగుచున్
వేయిముఖంబులన్ సకలవిశ్వమయుండుగ నీశ్వరుండుగా
జ్ఞేయుఁడు దేవదేవుఁ డతనిన్ భజియింతు నిరంతరంబుగన్. 190

సీ. అణువులన్నిటికంటె నణువైన దెవ్వఁడు? గురువస్తువుల నెల్ల గురు వెవండు?
ఘనులలో నెవ్వండు ఘనుఁడు? శ్రేష్ఠులయందు శ్రేష్ఠుండెవండు విశేషముగను?
వాకంబులం దనువాకంబులందు నిషత్తులందు ననిషత్తులందు
సత్యంబునను సర్వసత్యకర్మములను వేదంబులందును విదితుఁడెవఁడు?

గీ. వాసుదేవసంకర్షణభవ్యనాముఁ, డమలచతురాత్మస త్త్వస్థుఁ డఖిలభ క్త
భ క్త దేవతార్చితుఁడు తపస్విజనుల, హృదయగతుఁ డెవ్వఁ డాతని మదిని గొల్తు.

క. సర్వాత్మ యెవఁ డెవండో, సర్వవిదుం డైనవాఁడు సర్వజ్ఞుండున్
సర్వం బెవ్వఁడొ యెవ్వఁడొ, సర్వవిభావనుఁడు వాని శర్వ నుతింతున్. 192

క. వేదములను సకలశ్రుతి, వాదములను నిలువ భూమిపయి దేవకియం
దే దేవుఁ డరణి ననలుని, మాదిరి జనియించె నట్టిమహితు భజింతున్. 193

క. ఎవ్వనిఁ దలపోయుచుఁ బరు, నెవ్వనిఁ దలపోయ కాశలెల్ల నశింపన్
నివ్వటిలువీతికల్మషుఁ, డెవ్వనికృప నట్టియీశు నెపుడు స్మరింతున్. 194

ఉ. అంతము లేనివానిఁ బరమాత్మని నాత్మల కంతరాత్మయై
శాంతము గన్నవాని రవిచంద్రులతేజము కాంతి మించి తా
నెంతయు నొప్పువాని మతి కింతయు నందనివాని నింద్రియా
త్యంతవిదూరుఁ డైనహరి నచ్యుతు నే శరణంబు చొచ్చెదన్. 195

చ. పురుషుఁ డటంచు నెవ్వనిని బొల్పుగ సర్వపురాణముల్ నిరం
తరము స్తుతించు బ్రహ్మ మని తన్నె యుగంబులు కొల్చుచుండు నే
పరము లయంబు వేళఁ బిలువం దగుఁ గర్షణుఁ డన్ సమాఖ్య నా
హరి సముపాస్య మానసమునందు సదా భజియింతు భ క్తితో. 196

ఉ. తా నొకఁడయ్యు రూపములు తాలుచుఁ బెక్కుల నక్కజంబు లె
వ్వాని నధోక్షజుం డని తపస్వులు కొల్తురు భ క్తితోడ నె
వ్వాని దశేంద్రియంబు లొకపాలు గ్రహింపఁగలేవు సర్వవాం
ఛానిఖిలార్థదాత యగుశాశ్వతు నీశ్వరు సంస్మరించెదన్. 197

క. ఇతరము లొల్లని భ క్తులు, సతతం బెవ్వని భజింత్రు సద్విధికృతులన్
వితతజగంబుల జీవు, గతియును నాధార మైనఘును సేవింతున్. 198

క. జలములయందును మనుహం, సలు మున్నగుపక్షిజాతిచందంబున నే
జలజాక్షునందు జగములు, వెలయునొ యయ్యాదివిష్ణుఁ బ్రీతిఁ దలంతున్. 199

సీ. ఓంకారశబ్దవాచ్యుండు ఋతమ్మును బ్రహ్మము నెవ్వండు? పరుఁ డెవండు
సదసత్తులకు? లేమొ మొదలు తుది నడుమ లన్న నెవ్వనికి? దేవాదులు మని
జనము లెవ్వని దగుసత్స్థితి నెఱుంగ? రెవని సురాసురు లితరసిద్ధ
గంధర్వులున్ ఋషిగణములు నురగులు దుఃఖభేషజ మని తొడఁగి కొలుతు?

గీ. రెవని కాదిమధ్యాంతము లేవి లేవు?, దేవుఁడు సనాతనుం డనఁ దెలియఁబడెము
వాఁడు తెలియంగఁ జూడంగఁ బడనివాఁ, డె వండొ? భజియింతు నెవ్వానినెదను,

ఆ. ఎవఁడనాదినిధనుఁ డెవఁడాత్మయోని స, నాతనుం డెవండు లాతులకును
జూడఁ దలఁపరానిశుభ్రైవ మైననా, రాయణు హరిఁ గొల్తుఁ బ్రణతితతుల. 201

ఆ. కనకవర్ణుఁ డదితిగర్భంబుఁ జొచ్చి రా, క్షసులఁ జంప నొకఁడె జననమందె
ద్వాదశాత్మ్నఁ డగుచు ద్రైవంబు సూర్యాత్మ్నఁ, డతని కేనొనర్తు నతిశతములు.202

ఆ. శుక్లపక్షమందు సురలను బితరులఁ, గృష్ణపక్షమున నమృతము నొసఁగి
తనుపు నెవ్వఁడు ద్విజతతికి రాజగుచు సో, మాత్మ్నఁ డైనహరికి నంజలు లివె. 203

ఆ. అధికతమము లెల్ల నవలికిఁ ద్రోలెడి, యధికతేజ మైనహరి యెవండొ?
యెవని నంద్రు మృత్యు మృత్యువటంచు జ్ఞే,యాత్మ్నఁ డతని కివె సహస్రనతులు. 204

ఆ. వేదవేదు లెవని వివిధనామములను, వివిధమంత్రములను వివిధయజ్ఞ
ములను భక్తి స్తోత్రములఁ జేతు రట్టివే, దాత్మ్నఁ డైనహరికి నంజలింతు. 205

ఆ. ఎవఁడు నిలయుఁ డగును బుగ్యజుస్సామవే, దముల? కెవఁడు హవ్యతతికి నాత్మ?
యెవఁడు సప్తతంతు? వెవ్వండు యజ్ఞాత్మ్నఁ?, డట్టిహరికి నతిసహస్రము లివె. 206

ఆ. నాల్గు నాల్గు రెండు నలువగునైదు రెం, డక్షరంబు లలరు నట్టి వేద
మంత్రవితతి హోమమహితుండు నైనహో,మాత్మ్న హరిని గొల్తు నతినతితతి.* 207

ఆ. ఎవనితనుకరంబు లెన్న గాయత్ర్యాది, ఛందములొ శిరంబు జన్నమగునొ
యజు వనంగ నెవని కగునో మహాభిఖ్య, స్తోత్రిరూపహరికి స్తుతితతు లివె. 208

ఆ. విశ్వసృజులు మునులు వేయబ్దములసత్ర యాగ, మాచరించునపుడు పుట్టి
స్వర్ణవర్ణపక్షశకునపక్షిగను హం, సాత్మ్నఁ డైనహరికి నంజలింతు. 209

ఆ. పదము లంగములుగఁ బద సంధు లవి పర్వ, ములుగ నచ్చు హల్లు లలర భూష
ణములు గాఁగ నలరు నారాయణుని వా, గాత్మ్న హరిని గొలుతు నంజలితతి. 210

ఆ. తలఁచి మూఁడులోకముల హితంబును గోరి, యజ్ఞరూపుఁ డైనయావరాహ
తనువుఁ దాల్చి యెత్తి ధరణిఁ గాపాడిన, వీర్యరూపి హరికి వేయినతులు. 211

ఆ. పాలసంద్రమందుఁ బరమయోగముఁ బూని, నాగభూషణుండు గాఁగ వేయి
వడగలు గలశేషుపాన్పున నుండుని, ద్రాత్మ్నఁ డైనహరి కనంతనతులు. 212

ఆ. ధర్మపరము ముక్తిదాయక మగువేద, విహితసాధనంబు విప్రు లింద్రి
యముల గెలిచి పొందునటు చేసినట్టి స,త్యస్వరూపి హరికి నంజలింతు. 213

ఆ. వివిధఫలము లంద వివిధమార్గంబుల, వివిధకర్మవితతి వివిధములుగ
నర్చనీయుఁ డగుచు నలరెడునట్టిథ, ర్మాత్మ్నఁ డైనహరికి నంజలు లివె. 214

---

*"ఆశ్రావయేతి చతురక్షరం, అస్తు శ్రౌషడితి చతురక్షరం, యే యజామహ ఇతి పంచాక్షరం, వ్యక్షరో వషట్కారః." అని శ్రుతి.

ఆ. ప్రాణికోటి కలుగఁ బరమసాధనమయి, మఱియుఁ బ్రాణితతికి మహితముగను
పిచ్చియెత్తఁజేసి విలసిలునట్టికా, మాత్మఁ డైనహరికి నంజలింతు. 215

ఆ. వ్యక్తదేహమందు వఱలి యవ్యక్తుఁడై, యరయరాక యామహర్షులకును
క్షేత్రిమందు నుండి క్షేత్రిజ్ఞుఁ డనఁగ క్షే, త్రాత్మఁ డైనహరికి నంజలింతు. 216

ఆ. ఇంద్రియములు పదియు నెన్న భూతము లైదు, మనసు వీనిచేత మాటువడియు
సప్తదశుఁ డటంచు సాంఖ్యులు వలుకు సాం, ఖ్యాత్మఁ డైనహరికి నంజలింతు.217

ఆ. ఇంద్రియపంచ మెల్లను నడఁగించి, శ్వాస గట్టి నిద్రి జయము గాంచి
యోగు లెవనిఁ గంద్రు జ్యోతిర్మయునిగ యో,గాత్మఁ డైనయట్టిహరికి నతులు. 218

ఆ. సర్వమును త్యజించి శాంతంబుఁ గన్నస, న్న్యాసు లఘుము పుణ్య మందఁబోక
ఆపునర్భవభయ మందరొ ముక్తి మో, క్షాత్మఁ డైనయట్టిహరికి నతులు. 219

ఆ. యుగసహస్ర మేఁగ నొప్పి ద్వాదశరవి, తీక్ష్ణరశ్మియగుచు దీవ్యముగను
బరగి భూతకోటి భక్షించునట్టి ఘో, రాత్మఁ డైనయట్టిహరికి నతులు. 220

ఆ. పరగి భూతకోటి భక్షించి జగమెల్ల, జలమయంబుచేసి చక్కనైన
బాలుఁ డగుచు నిద్రి వర్తించునట్టిమా, యాత్మఁ డైనయట్టిహరికి నతులు. 221

ఆ. నాభికమలమందు నలువ జనించి సృ,ష్టించినట్టిజగము చెలువమరఁగఁ
బుష్కరుండు మఱియుఁ బుష్కరాక్షుండు వ, ర్ధాత్మఁ డైనయట్టిహరికి నతులు.

ఆ. నాల్గువార్ధులకును నడుమ రాజిల్లుచు, వేయితలలు తనకు వెలయ సాటి
లేనిపురుషుఁ డగుచు లీలగ యోగని, ద్రాత్మఁ డైనయట్టిహరికి నతులు. 223

ఆ. ఎవని కేశసమితి నింపుగ మేఘుమ్ము, లెవనియంగసంధుల వరనదులు
వరలుఁ గుక్షి నాల్గువార్ధ లాతోయాత్మఁ, డైనహరికి నతిసహస్రము లివె. 224

ఆ. ఎవనివలన జరుగు నెల్లసృష్టిస్థితి, యెవనివలన నగును నెల్లలయము
ఈవిధంబుగాఁగ హేతుభూతుండు హే, త్వాత్మఁ డైనయట్టిహరికి నతులు. 225

ఆ. రాత్రి నిద్రఁ గనక రాజిల్లు పగటికా, ర్యముల సంగహీనుఁ డైనకర్త
యయి హితాహితంబు లందు ద్రిష్ట యగుదై, ష్ట్రాత్మఁ డైనయట్టిహరికి నతులు.

ఆ. అఖిలకార్యములను నాటంక మెఱుఁగక, ధర్మకార్యవితతిఁ దత్పరుఁడయి
అంది యావికుంఠనద్భుతాకృతిని గా, ర్యాత్మఁ డైనయట్టిహరికి నతులు. 227

ఆ. ధర్మహీనులగుట తప్పుగాఁ గొని యిర్వ, దొక్కమాఱు తానె యొక్కరుండు
పెక్కురాజవరులఁ బిల్కుమార్చినయట్టి, క్రౌర్యరూపి హరికిఁ గడు నతు లివె. 228

సీ. విభజించుకొని పంచనిధముల దేహమె, ల్లను వ్యాప్తమై భూతగణముచేతఁ
జేష్టలెల్లను జేయఁజేయుచు వెలయువా, డ్యాత్మఁ డైనట్టిశ్రీహరికి నతులు
యుగయుగంబులయందు యోగమాయను జన్మ, మెత్తుచు మాసంబు ఋతువయనము
వర్షంబు ననుపేర వఱలుచు స్వర్గంబు, లయము చేయుచును గాలస్వరూపి

గీ. యైనహరికి నమస్కార మాచరింతు, ముఖమునను విప్రులును భుజమ్ములను రాజు
లుదరమున వైశ్యులితరులు పదములఁ గల, వర్ణరూపాత్మ హరిఁ గొల్తు వందనముల.

సీ. అగ్నిముఖంబును నమరలోకము శిరం, బును నాభి నాకాశమును బదమును
భువి కన్ను సూర్యుండు చెవులు దిక్కులు గాఁగ, లోకాత్మఁ డైనసుశ్లోకుఁ గొలుతుఁ
గాలాధ్వరక్రియాకారణాతీతుండు, మఱి పరాత్పరుఁడును మహితశుద్ధుఁ
డును ననాదియు లోకమునకు నాదియును వి, శ్వాత్మఁడు నైనట్టిహరికి నతులు

గీ. ఎవఁడు శ్రోతాదిగోచర మెల్లవిషయ, తతి ననాదరుఁడయి విశిష్టత గలట్టి
విషయగోప్తగ విఖ్యాతి వెలయు నట్టి, గోప్తరూపున కిడుదు నకుంఠనతులు. 230

సీ. అన్నపానంబుల నాధారముగఁగొని, యిందియంబులఁ బెంచు నెయ్యది ?మఱి
దేహంబులను దాల్చి తేజరిల్లెడునట్టి, ప్రాణాత్మనకుఁ బెక్కువందనములు
ప్రాణధారణకయి వరగున ల్తెఱఁగుల, భోజనంబును లోనఁ బొలిచియుండి
వర్ష్ణంబుఁ గావించువహ్నియై విలసిల్లు, పాకాత్మనకుఁ బెక్కువందనములు

గీ. పింగవీక్షణసటలును భీకరములు, దంష్ట్రలు నఖంబులును నాయుధములు గాఁగ
పొలుచుదానవపతిఁ బట్టి భువిని గూల్చి, నట్టి దృప్తాత్మఁ డైన శ్రీహరికి నతులు. 231

గీ. దేవగంధర్వదానవ దితిజవర్య, లెవనితత్త్వంబు నింతయు నెఱుఁగలేరొ
యెవఁడు సూక్ష్మాతిసూక్ష్ముండె యవునొ యట్టి, సూక్ష్మరూపికి బహునమస్సుల నొనర్తు.

గీ. అంది యణిమాదు లైనమహావిభూతు, లారసాతలమందు ననంతుఁ డనెడి
పేర విలసిల్లు మోయుచుఁ బృథ్విభరము, వెలయు వీర్యాత్మఁ డైనశ్రీవిష్ణుఁ గొలుతు.

ఆ. సృష్టి రక్షణంబు చేయంగ భూతాళి, స్నేహపాశబంధమోహమునను
జిక్కినట్లు చేయు శేముషీయుతుఁడు మో, హాత్మఁ డైనయట్టిహరికి నతులు. 234

గీ. తనరుశబ్దాది పంచవిధంబు లైన, విషయముల జ్ఞానమున నుండి వేఱుపఱిచి
శుద్ధమగుజ్ఞాన మాత్మ యంచును నెఱుంగ, నైనజ్ఞానాత్మఁ డైనశ్రీహరికి నతులు. 235

గీ. అపరిమేయశరీరుండు నన్నియెడల, బుద్ధిచక్షువు లయి తానె పొలుచువాఁడు
అరయఁగ ననంతపరిమేయుఁ డైనవాఁడు, శౌరి దివ్యాత్మనకు నమస్కారశతము. 236

గీ. జటిగ దండిగ నిత్యము సంచరించి, కాంచి లంబోదరయుతంబు కాయము నిజ
కరకమండలువే శాపఘనజలాస్త్ర, మహితతూణీరుఁ డైన బ్రహ్మకు నమస్సు. 237

గీ. శూలి త్రిదశుల కెల్ల నీశుండు త్ర్యంబ, కుండు భస్మదిగ్వ్యోమ్నలింగుండు నైన
యట్టి మహితాత్మునకును రుద్రాత్మ డైన, హరికి మన్నమస్కారసహస్రము లివె.

గీ. ఇందు రేఖను దలధరియించువాఁడు, వ్యాళయజ్ఞోపవీతియు శూలహస్తు
డయి పినాకిగ మహదాఖ్య నందునామ, హోగ్ర రూపున కొనరింతు నున్నతనతి. 239

గీ. క్రోధ విదోహమోహాదిగుణరహితుఁడు, సర్వభూతముల్ భూతాత్మ సకలమైన
వాఁడు భూతాది కంతమై పరగువాఁడు, నైనశాంతాత్మహరికి నే నంజలింతు. 240

గీ. సర్వ మెవ్వనియందు నెసంగుచుండు, సర్వ మెవ్వనివలనను సంభవించు
సర్వ మెవ్వండొ యెవ్వండు సర్వమయుఁడొ, నిత్యుఁ డైనయాసర్వాత్మునికి నమస్సు.

గీ. విశ్వకర్తకు విశ్వాత్మ విశ్వభవున, కభవునకు వందనంబులు నరయఁ బంచ
భూతముల కవల నుండెడిపురుషవర్య, నకు నతులు నిత్యసన్మోక్షునకు నమస్సు. 242

గీ. మూడులోకములం దుండువాఁడ! నతులు, మూఁడుజగముల కవ్వలివాఁడఁ నతులు
దశదిశలనుండువాఁడ! వందనశతంబు, కర్త! హర్తా! యివే నమస్కారము లయ! 243

క. భువనములకు నీవే క, ర్తవు భ ర్తవు హ ర్తవగుట దర్శింతుము నీ
పవిమలశ క్తి మహ త్త్వము, నివె శతవందనములయ్య! ఈశ! మహాత్మా! 244

చ. అనుపమమున్ సనాతనమునై విలసిల్లెడు నీదురూపమున్
కనుఁగొనువాఁడ నీశిరమునన్ దివి పాదములన్ ధరిత్రి నీ
ఘన మగువికృమంబున జగంబులు మూఁడును నిండె నీసనా
తనమహనీయరూప మిదె ధన్యుఁడఁ గాంచితిఁ దృప్తిమీఱఁగన్. 245

చ. కరములు నీకు దిక్కులగుఁ గన్ను తలంపఁగ సూర్యదేవుఁడౌ
నరయఁగ నీపరాక్రమమె యన్నిజగంబుల నిండియుండెడిన్
పురుషసనాతనాఖ్యలను పొల్పగువాఁడవు నీవె వాయువై
పరగుచు నుందు వెల్లెడల భవ్యమహోన్నత తేజ! ఈశ్వరా! 446

చ. చెలువము మీఱ నెప్ప డతసీసుమకాంతి విరాజిలంగ శో
భిలుచును పీతవస్త్రములఁ బెంపుగ నచ్యుతుఁ డన్ సమాఖ్య రా
జిలు హరికిన్ నమస్కృతులు చేసెడివారికిఁ గల్గ వెన్నఁడున్
సిలుఁగులు కల్గ దేభయము చెందవు పాపము లేవిధంబుగన్. 247

ఆ. పరమభ క్తియు క్తి హరి కొక్కపరి మొక్కి, నగు దశాశ్వమేధి కైనఫలము
ఆదశాశ్వమేధి యందుఁ బునర్జన్మ, హరికి మొక్కినాతఁ డందఁడు జని. 248

మ. అరయంగా హరిసంతతవ్రతుఁడు కృష్ణాలాపి కృష్ణస్మృతిన్
పరఁగన్ నేర్చినవాఁడు జేఁబవలుఁ గృష్ణస్వామియే యీను భా
స్వర మానగ్నిముఖంబునన్ బరమసంభావ్యంబుగా మంత్రివా
క్పరిపూతం బగునేయి పోయ నది జాజ్వల్యాగ్ని కాదే ధరన్? 249

చ. నరకభయంబుఁ బాపి రమణన్ బరిరక్షణచేయఁగా నిరం
తరమును గంకణంబును ముదంబునఁ జేతికిఁ గట్టుకొన్న శ్రీ
హరికి నమస్కరించెద నహార్యభవార్ణవమగ్నుఁ జేర్పఁగా
దరికిని నావ యౌహరిపదంబులకున్ నిరతంబు మ్రొక్కెదన్. 250

క. బ్రహ్మణ్యదేవునకు గో, బ్రాహ్మణహితకరున కఖలభగవంతునకున్
బ్రహ్మణ్యలోకపతికిని, బ్రహ్మార్పణముగ నొనర్తు బహువందనముల్. 251

క. సకలస్థావరజంగమ, వికలజగంబులకు హితము వెలయించుచుఁ ద
ప్పక పోషించుకృష్ణునకు దే, వకిసుతున కొనర్తు భక్తి వందనశతముల్. 252

శా. ప్రాణారణ్యపథంబునన్ జరపుయాత్రిన్ దివ్యపాథేయమా
నానాక్లేశభవామయంబునకు నెన్నన్ దివ్య మౌషందు దుఃఖ
ఖానీకంబునఁ గష్టనష్టముల రక్షాయత్తమిత్రంబు ని
ర్వానిర్మూలక మౌనుగా హరిపదద్వంద్వంబు నిక్కంబుగన్. 253

గీ. విష్ణుమయమౌను సత్యంబు విష్ణుమయము, సర్వలోకవితానంబు సర్వము నిఁక
విష్ణుమయ మాట ఘోరాఘ బృందము లవి, మించి సత్వర మే నశియించుఁగాక. 254

చ. నిను నెఱి నమ్మి నిత్యమును నిన్నె తలంచుచు నీవె దిక్కుగా
నిను శరణంబుఁ గోరితిని నిత్యపదంబును గాంక్షచేసి పా
వనభవదీయపాదముల వ్రాలితి నచ్యుత! దేవదేవ! నా
కను వగుమే లెదో తలఁచి యయ్యెదె కృష్ణ! ఘటింపు మ్రొక్కెదన్. 255

చ. తలఁప సమస్తవిద్యలకుఁ దత్త్వ విభూతికి సర్వ మూతప
స్సులకును హేతుభూతుఁడు విశుద్ధుఁడు విష్ణువు నావవిత్రివా
క్కు లను మహోన్నతాధ్వరసుఖుండయి యర్చితుఁడయ్యెఁ బ్రీతి ని
చ్చలుఁ గనుఁగాక! నాయెడల శాశ్వతముక్తి ననుగ్రహించుచున్. 256

గీ. వరగు నారాయణపరంబు బ్రహ్మ మరయ, తపము నారాయణవరంబు తనరు దేవ
తాళి నారాయణపరంబు నది యిది యన, నేల? నారాయణపరంబె యెల్ల యదియు." 257

మ. అని స్తోత్రిం బొనరించి శాంతనవుఁ డత్యంతంబు శ్రీకృష్ణభ
క్తిని శాంతుండయి యూఱకున్న మును లక్షీణంపుటాశ్చర్యముం
గని కీర్తించిరి భీష్ము నెంతయును భక్తవ్రాతచూడామణిన్
వినుతింపంగఁగడంగి భక్తజనసంప్రీతున్ జగన్నాథునిన్. 258

ఉ. అంతటఁ గృష్ణుఁ డెంతయును హర్షముతో మదిలో నెఱింగి యా
శాంతనవాంతరంగమున సర్వమహోన్నతబోధ కల్గున
ట్లెంతయుఁ జేసి ధర్మజుని నింపుగఁ జూచి క్షణంబులోన నా
శాంతనవుం గనుంగొనుట సమ్మత మంచును సిద్ధమై వెసన్. 259

గీ. సర్వపరికరములతోడి స్యందనంబు, నెక్కి సాత్యకి వెనుకటిపగ్గఁజేర్చి
కొనియె వేఱొక్కయరదంబునను నరుండు, ధర్మజుండును నెక్కి రత్యంతశోభ. 260

గీ. భీమసేనుండు కవలును ప్రీతిమీఱి, నింకొకరథంబు నెక్కిరి కృప యుయుత్సు
సంజయులు నన్యరథమునఁ జక్క నెక్కి, సపరివారంబుగాఁ జనుసమయమందు. 261

గీ. ఆకురుక్షేత్రి మది తోఁచె యమునిహేయ, పానభూభాగమట్లు లెన్నేనియస్థి
కేశములతోడ బహుకుంభికేవలశక, లములతోడ నరకపాలగములతోడ. 262

గీ. అనతిదూరమునం గలయైదుమడువు, లంబుజాక్షుండు చూపి ధర్మాత్మజునకు
"పరశురాముఁడు పితృతృప్తికొఱ కిచటనె, రాజరక్తంబు నిచ్చోఁ దర్పణము గాఁగ.

-: ప ర శు రా మ చ రి త్ర :-

క. విను మాతనిచరితంబును, వినిపించెద మునులవలన విన్నవిధమునన్
మును జహ్నునృపతి గాంచెను, దనయుని నాతండు గాంచెఁ దనయుని నతఁడున్. 264

క. తనయుని గాంచె నతండే, వినుతింగనెఁ గుశికుఁ డనఁగఁ బెంపుగ నతఁడున్
గనె నిందుసినికృపఁ గొడుకును, మనె నాతఁడు గాధి యనఁగ మహి ఖ్యాతుండై.

ఆ. అతని తనయ సత్యవతి యనునామెను, నతఁ డొసంగె ఋచికుఁ డనుమునికతఁ
డలరి చరుయుగంబు నగ్నిముఖంబున, వేల్చి చేసి మిగులఁ బ్రీతి తోడ. 266

చ. తనసతి కిచ్చి "నీవు వనితా! కొను మియ్యది నీకు దీన సం
జననమునందు మానియును శాంతుఁడు నౌసుతుఁ డల్లె దీని నీ
జనని కొసంగుమీ కలుగు క్షత్రియరత్నము క్షత్రసూదనుం
డును" నని రెండు నిచ్చెను గడుంగడుఁ బ్రీతి వహించి యామెయున్. 267

క. పొరబడి తాఁగొనవలసిన, చరువును నిజజనని కొసఁగి జననికొఱకునై
చరువును దాను గ్రహించెను, నిరువురు గైకొని భుజించి రీగతిఁ జరువుల్. 268

క. ముని చూచి పత్ని మోమును, కనుఁగొని తనదివ్యదృష్టిఁ గడచినవిషయం
బును కాఁగలవిషయంబును, తనపత్నిని జూచి పలికె దయ దయివాఱన్. 269

చ. "పొరబడి నీవు తల్లియును బుద్ధివిహీనత వ్యత్యయంబుగా
చరువులఁ గొన్న హేతువున శాంతుఁడు దాంతుఁడు దివ్యతేజుఁడౌ
వరముని యుద్భవించును భవజ్జననీగురుగర్భమందు భీ
కరుఁడును క్షత్రియాంతకుఁడు కాంత! భవత్సుతుఁ డౌను నమ్మిమీ." 270

క. అనఁ గాంత "భీకరుండగు, తనయుని సహియింపఁజాల దయదలఁచి మహా
త్మునిసుతుని గాఁగఁ జేయుము, వినుతతపస్వుల కసాధ్యవిషయము కలదే?" 271

క. అన విని మౌనీంద్రుండును, "దనయునియెడఁ గాక యతనితనయుని యెడలన్
పనుపడుఁ గూరిమ" యనఁగా, వనితామణి సంతసించి వఱలుచు నుండన్. 272

క. కాలక్రమమునఁ గాంచెను, జాల మనోహరు మునీంద్రు జమదగ్నిని స
చ్ఛీల యగునామె జననియుఁ,గాలక్రమమునను గాంచె గాధిజుఁ బుత్త్రిన్. 273

గీ. పెరిగి జమదగ్ని చక్కగ సురుచిరాంగి, రేణుకను బెండ్లియాడి యుర్విన్ సమస్త
విద్యలకు స్థానమై ధనుర్వేదవిద్య, ననుపముం డగుపరశురాముని గనియెను. 274

శా. ఆకాలంబునఁ గార్తవీర్యుఁ డనువాఁ డత్యంతశూరుండు నై
లోకంబందలియేడుదీవుల నలోలుం డై దయాధర్మముల్
చేకొంచున్ గడుఁ బ్రీతి నేలెఁ దనకున్ జేతుల్ సహస్రంబు సా
మ్యాకారంబున కందమీయ బలవీర్యంబుల్ విరాజిల్లఁగన్. 275

గీ. హైహయకులంబు వానిచే నలరెను గడు, రాజు లెల్లరుఁ బాలింప రమ్యముగను
నతనియాజ్ఞను దన కెదు రనున డెఱుఁగ,నతఁడు చరియించె భువనంబులందు స్వేచ్ఛ.

ఉ. కోరఁగ వాని నగ్ని తనకున్ ప్రియమై యమితంబు నైనయా
హార మతం డొసంగెను మహాగిరిగహ్వరకాననంబులన్
దారుణభంగి నగ్ని తనదాహము తీరఁగఁ గాల్చివేయుచున్
జారువనంబులన్ నృపతిశౌర్యము నండఁగఁ గొంచు మిక్కిలిన్. 277

క. ఆవనములలోపల మి,త్రావరుణకుమారవనము రాజిల్లంగాఁ
బావన మని దానిని విడఁ, బోవక దహియించె నగ్ని పూర్ణము గాఁగన్. 278

గీ. పరిహరింపక తన దగువనము నట్లు, కాల్చివేసినయగ్నిని గని కనలున
నంతటికి హేతువైనహైహయుని బలము, నూహచేసి మునీంద్రుండు నుస్సురనుచు.

క. "నీకరముల బలమునఁ గద, నాకాననముం దహించి నాఁ డగ్ని కటా!
నీకరములు ఖండించును, గాక! మహామహుఁడు రేణుకానందనుఁడున్." 280

క. అని శాపమిచ్చె నతనికి, మునివరుఁ డది యెఱిఁగి దుఃఖముం గని యారా
జును ధర్మకార్యతత్పర, తను రాజ్యము నేలుచుండె దైవస్మరణన్. 281

మ. మునిశాపంబునఁ గార్తవీర్యుని కిలన్ మూర్ఖాగ్రణుల్ దుర్మతుల్
తనయుల్ కల్గిరి వేనవేలు బలమున్ ధైర్యంబునుం గన్నదు
ర్జనులౌటన్ ధర వారు చేయనియకార్యంబే కటా! లేదు దు
స్తనయప్రేమను తండ్రి యేమనఁడు ధూర్తశ్రేణి పేఁచ్చోఁగినన్. 282

సీ. జమదగ్ని కొమరుండు లేనట్టి, సమయంబునుం జూచి కుమతులగుచు
కార్తవీర్యార్జున ధూర్తకుమారులు, మునిచందు నాశ్రమవసముఁ జేరి
పవిమలహోమధేనువును వత్సంబును, వినయవిహీనులై కొని చనంగఁ
బరశురాముం డింటి కరుదెంచి జరిగిన, దెల్లను విని తనయుల్ల ముడుకఁ

గీ. గార్తవీర్యునిపై నెత్తి కత్తిగట్టి, రాఁగఁ దా నేమి యెఱుఁగ ఘోరం బటన్న
వినక నఱకెను పరశువుగొని సహస్ర, బాహువుల భృగురాముండు పడ నతండు.283

చ. పరశుధరుండు తా నపుడు వచ్చి నిజాశ్రమభూమి కేఁగినన్
బరిసరకాననంబునకు భవ్యసమిత్కుశలన్ గ్రహింపఁగాఁ
దరుణముఁ జూచి వచ్చి తమతండ్రిని జంపినకోప మెంతయున్
బెరుగఁగఁ గార్తవీర్యజులు వేల్మిడి నాజమదగ్నిఁ జంపినన్. 284

గీ. తిరిగి చనుదెంచి విని యిది పరశురాముఁ, డుగ్రుఁడై పరశుధారియై యుటికి హైహ
యాన్వయంబును రాజచయంబుఁ జంపి, రక్తసిక్త మొనర్చె ధరాతలంబు. 285

ఉ. కోపము వీడి శాంతి గని కోరి యతండు తపంబొనర్చె నీ
పావముఁ బాయఁగా నతనిపజ్జను జేరి పరావసుం డనన్
క్ష్మాపతి గాధినందనునిసన్నుతపాత్త్రుఁడు "భీతినంది యు
ర్వీపతులన్ జయింప విది విపర్యయగుణం" బని నవ్వినంతనే. 286

గీ. బాలవృద్ధు లటంచు నీవఱకు విడిచి. నట్టిరాజుల నెల్లరఁ బట్టి చంపెఁ
బొంది కోపంబు భార్గవపుంగవుండు, రాముఁ డిరువదియొక్కవర్యాయము లిల. 297

ఆ. వెదకి వెదకి చంపి పృథ్వి క్షత్త్రియులను, గర్భతతిని గల్గునర్భకులను
అశ్వమేధయాగ మాతం డొనర్చెను, భూమిసురులు తృప్తిపొంద మిగుల. 298

గీ. కశ్యపున కిచ్చె దక్షిణ గాఁగ సర్వ, భూతలంబును నాతండు పుచ్చుకొనియెఁ
బుచ్చుకొని వల్కె "నాది యీభూతలంబు, విడిచిపో"మ్మని శాసించె భీకరముగ.

ఆ. తప్పిదారి దాఁటి ధరణి నెం దైనను, మిగిలియున్నయట్టి మేదినీశు
లైన బ్రితుకఁ గలరు లేనియెడలఁ గడుఁ, గోపకాఁ డితండు కూల్చివేయు. 300

చ. అనుకొనుకశ్యపర్షి హృదయంబు నెఱింగి యతండుకూడఁ బ్రీ
తిని జని దక్షిణాబ్ధికడదేశముఁ జేరెను భీతితోడ నా
తని కొసఁగెన్ సముద్రుఁడు ముదంబున మధ్యను శూర్పరూపభూ
మిని మునియై వసించె నట మేలుగ భార్గవరాముఁ డర్మిలిన్. 301

గీ. కశ్యపుఁడు భూమి నెల్లను గడుఁ బ్రియమున, దానమొసఁగెను విప్రవితానమునకు
భూమి కాశ్యపి యనఁగను బొలిచెఁ గశ్య, పుండు రాజిల్లెను దపోవ్రతుండు నగుచు.

సీ. కాలక్రమంబునఁ గని రాజ్యభోగముల్, బ్రాహ్మణుల్ భోగలంపటులు గాఁగ
ధర నధర్మము పెచ్చుపెరిగె నానాపీడ, లయ్యె సాధులకు భయంకరముగ
భీతితో భూమి రసాతలంబున కేఁగ, నెటోఁగి కశ్యపుఁ డంత హేలగాఁగఁ
దనయూరువును గుచ్చి దాఁపుగాఁగను నెత్తె, నాకారణంబున నవని పరగె
గీ. నుర్వి యనఁగను నట్టియభ్యుద్ధరణను, ఖంబువేళను భూదేవి కశ్యపర్షి
నడిగె వరమును క్షత్త్రియు లవని యేలు,నటు లొనర్పఁగ నానంద మతిశయిల్ల.293

సీ. "వరశురాముని బారిఁబడి చావకుండంగ, శేషించినట్టి ప్రసిద్ధ నృపులు
కలరు వారలు రక్షగన్నవిధంబును, వివరింతు మహనీయ! వినుము ప్రియత
హైహయులను నేనె యరసి కొందఱను ర, క్షించి యుంచితిఁ గడు నంచితముగ
పౌరవాన్వయరాజు వరవిదూరథసుతు, నరసి పోచెను బుక్ష వరములు కృప
గీ. రాజుసౌదాసజుండు పరాశరమని, యజ్ఞమున నుండి శూద్రికృత్యము లొనర్చి
సర్వకర్మఁ డనంగఁ బ్రశస్తి నుండె, మహితగోపతి శిబిమనుమండుఁ గలఁడు. 294
క. ఆతని వనమున గోవులు, ప్రీతిని రక్షించె దాఁచి; పెంపొందు నటే
భూతలనాథుపితర్దన, జాతుఁడు వత్సలుఁడు గోవ్రజంబులు ప్రోవన్. 295
క. అంగుఁ డను క్షత్త్రిబాలుఁడు, గంగాతీరమున నుండె గౌతమమునిస
త్సంగమున బ్రతికి యాతని, చెంగట సేవల నొనర్చి చెలువమరంగన్. 296
క. భూరి యనువాఁడు క్షత్త్రికు,మారుఁడు పాణములతోడ మను గృధ్రిం బన్
పేరుగలకొండమీఁదను, గారుణ్యము మీఱఁ బోవఁగా వానరముల్. 297
క. మతియు మరుత్సంజాతులు, వరగుణశోభితులు రాజవరవంశ్యులు ము
వ్వురు వార్ధి పోచి పెంపఁగఁ, బరగుచు నున్నారు నేఁడు వార్ధితటమునన్." 298
చ. అన విని సంతసించి ముని యాక్షణమండె కృపన్ శమస్తరా
జనికరమున్ బ్రియంబునను సన్నిధికిం జనుదేరఁ బంచి వ
చ్చినఁ బ్రియమంది వారలకుఁ జేసి విభాగము నేల యెల్ల ని
చ్చెను బ్రియమండె భూమియును జెందఁగ రాజులు మోద మెంతయున్. 299
క. ఈరాజులవంశంబులె, ధారుణి వ్యాపించె మిగులఁ దామరభంగిన్
వారలె యిప్పుడు చచ్చిరి, భారతరణమందు ఘోరభంగిని బోరన్. 300
చ. ధరణియు బుక్షముల్ మునివతంసపరాశరదేవుఁడున్ మహా
కరుణను గోవు లబ్ధియును గౌతమమౌనియు వానరేంద్రులు
చ్చెరువుగ నెంతపుణ్యమది చేసిరొ నిల్పి మహాపరాక్రమ
స్ఫురణుల రాజవంశజులఁ బొల్పుగ దాఁచియుఁ బెంచి యిచ్చుటన్. 301

చ. అనుకొను చాయుధిష్ఠిరుఁడు నాహరి యోఘవతీనదీతటం
బున శరతల్పగుం డయినపుణ్యుని భీష్ముని కింతదూరమం
దున దిగ స్యందనంబును మదుల్ కడు భక్తిని నిండ వాయునం
దనుఁడు కృపాదు లట్టులె రథంబులు డిగ్గిరి భక్తియుక్తులన్. 302

శా. ఏకాగ్రస్థిరచిత్తు లంద అయి యెంతేభక్తి వ్యాసాదిసు
శ్లోకశ్రేణికి మ్రొక్కి భీష్ముకడకున్ శుద్ధాత్ములై యేఁగి యా
లోకింపంగ నమస్కరించి యపు డట్లున్ జుట్టుఁ గూర్చుండ నా
శీకాక్షుం డగుకృష్ణుఁ డంతటను బల్కెన్ భీష్ముని ం జూచుచున్. 303

:- శ్రీకృష్ణుఁ డొనర్చిన భీష్మ ప్రశంస :-

సీ. "ఆవగాతనయ! నీయంతరంగంబు ప్ర, శాంతమై యానందసంభరితమె?
కాయికవ్యథ తలపోయంగ మానస, వ్యథకంటె నత్యంత మధికమండ్రు
ఒకములక్ష తనువున నొక్కింతయే గుచ్చ, కొన్నను యమబాధకన్న మిన్న
యగు నట్టియెడల సహస్రంబు లా బాణ,ములు గుచ్చుకొన బాధఁ బలుకఁ దరమె

గీ. యట్టి స్థితియందు కూడ నీ వించుకంత, చిత్తశమమును గోల్పోవు చిత్రముగద
తండ్రి యిచ్చినవరము నీతపముఁ గలిసి, నిన్ను మహనీయుఁ జేసెఁగా సన్నుతముగ.

మ. ఉపదేశింతువు దేవతావితతికే యుత్కృష్టధర్మంబు లెం
త పవిత్రుండవొ యంత శాంతుఁడవు బోధస్ఫూర్తి ద్వంద్వంబులన్
నృపచూడామణి! గెల్చినాఁడవు నినున్ వేనోళ్ల శ్లాఘింపనౌ
నెపుడున్ నీకుఁ గరస్థకందుకము లా నెన్నేని విజ్ఞానముల్. 305

శా. రాగద్వేషవిహీనుఁ డంట ధరణిన్ రాజన్యరాజన్యుఁడై
భోగత్యాగి యనంతసుందరతనూ పుణ్యాత్ముఁడైయుండియున్
యోగిశ్రేష్ఠుఁడు బ్రహ్మచర్యనియమం బుత్కృష్టతన్ గాచుదీ
క్షాగమ్యుండట భీష్మ దైవమునకున్ సాదృశ్య మేదీ యిఁకన్? 306

క. సకలజగంబులఁ గల వీ, రకదంబం బెత్తివచ్చి రణమొనరింపన్
ప్రకటముగ గెల్వనేర్చెద, వొకతుట్టిలో నింతవీరుఁ డొరుఁ డేఁడి కనన్? 307

చ. గతమున లేఁడు లేఁ డిపుడు కాఁగలకాలమునందుఁ గల్గఁ డు
న్నత గుణవిక్రమాన్వితుఁడు న్యాయము సత్యము శాంతిదాంతులన్
స్తుతమతి దానధర్మముల శూరత ధర్మవిధిజ్ఞతన్ జగ
న్నుతమహనీయ! త్వాదృశమనుష్యుఁడు లోకములందు నెందునన్. 308

[illegible]

ఆ. పసువు లెల్లరు నీరాక వాంఛచేసి, యెదురెదురు చూచుచున్నారు ముదము మీఱి
కాని నీ వేగ లోపంబు కలుగు భువికి, బొనుగుపడు జ్ఞాన మెంతయు వినుతచరిత! 318

సీ. నినోట విన ధర్మనిచయంబు వీ రెల్ల, రరుదెంచియున్నవా రధికభక్తి
నీతఁడే ధర్మజఖ్యాతుండు శోకోప, హతచేతసుం డయి మతి దొరంగె
బోధించి యితనికిఁ బూతధర్మంబులు, మది కుందుఁ బాపి సమ్యగ్విధమున
ధర్మాదిక చతుర్విధంబుల పురుషార్థ, ముల నెటిం గింపుము సలలితముగ?"

గీ. ననిన భీష్ముఁడు "శక్తి రవ్వంత లేదు, పలుకఁజాలను మతియును భవ్యసకల,
ధర్మరూపివి గురుఁడవు తనర నీవు, శిష్యవరమాణు వేమి వచింపఁగలఁడు?" 319

:- కృష్ణుఁడు భీష్మునికి వరములిచ్చుట :-

చ. అన విని కృష్ణుఁ డిట్లనియె "నార్య! వరంబులు మూఁ డొసంగెదన్
గొనుము శరవ్రజంబునను గొంచెముకూడను బాధ నీకుఁ గ
ల్గని దొకఁ డా రవంతయును గల్గవు దాహబుభుక్ష లింక శాం
తనవ! మహాత్మ! మూఁడవది తత్త్వవిశిష్టవివేకశక్తి యా." 320

క. అన విని సంతసమందిరి, మునులెల్లరుఁ బుష్పవృష్టి పొల్పుగఁ గురిసెన్
వనజాక్షయుధిష్ఠిరశాం, తనపులపైఁ జూప సురవితతి మోదంబున్. 321

ఆ. వెడలివత్తు మనుచు వెంటనే మును లేఁగి, రస్తమించువేళ యగుట భానుఁ
డట్లు పోయి వత్తు మనుచుఁ గృష్ణాదులు, పాండుసుతులు చనిరి పడసి యాజ్ఞ. 322

చ. మరుసటినాఁడు పాండవులు మాధవుఁడున్ దగుమాత్యరాజులన్
మఱి ధృతరాష్ట్రుఁ గూడుకొని మాన్యవిధంబున భీష్మసన్నిధిన్
త్వరితముగాఁగఁ జేరుకొన వచ్చి మహర్షులు నుండి రంత నె
ల్లరు నటు చుట్టుఁ జేరి మిగులన్ గొనియాడిరి భీష్మదేవునిన్. 323

ఉ. నారదుఁ డంతటన్ శమననందనుఁ డాదిగ నెల్లవారలన్
గారుణికత్వ మింపెసఁగఁగాఁ గని "శాంతనవుం డనంగ నొ
ప్పారినభానుఁ డస్తగిరి యందున నుండెను గ్రుంకులోననే
మీరలు తీర్చుకోఁదగును మీవగుసంశయముల్ రయంబునన్". 324

క. అన నెల్లరు కనఁజాలక, వినుతంబుగఁ బ్రశ్నవేయువిధమును మానం
బున నున్న ధర్మజుం డనె, వనజాక్షునితోడ "దేవ! నీవు భాషింపుమయా. 325

గీ. ఉక్తివై చిత్రి నీసొమ్ము శక్తివంత, సరససంభాషణంబును జరుపు" మన్న
నతఁడు దరిచేరి భీష్ముని నడిగె దేహ, మానసిక కుశలంబును మాన్యభంగి. 326

చ. పలికెను భీష్ముఁ డంత "యదువంశశిరోమణి! నీదుసత్కృపా
కలన శరీరబాధ తొలఁగన్ శమియింపఁగ దప్పి యాఁకలుల్
కలిగె సమంచితం బయినజ్ఞానము బుద్ధివిశేషవైభవం
బలవడె నీమనంబున మహాత్మ! తలంచిన దేది? చెప్పుమా! 327

క. నీ వెఱుఁగని దేమున్నది?, నావలన వినంగఁగోరి కా ననుఁ గృపఁజూడం
గా వలచి యడిగినాఁడవు, పావనమునిజనమనోబ్జవర్తి మురారీ!" 328

మ. అనినన్ గృష్ణుఁడు పల్కె నిట్టులు "మహాత్మా! భీష్మ! నామాటలన్
వినుమా శ్రేయము కీర్తి నావలన జన్మించెంగదా నాకుఁ గీ
ర్తి నుపార్జింపఁగఁ గోర్కి కల్గునొకో? యుర్విన్ నీకు సతీకీర్తి శాం
తనవా! నిల్పఁగఁగోరి శాశ్వతముగా ధన్యాత్మ నిన్ జేయఁగన్. 329

ఉ. మామక బుద్ధివైభవము మాన్యము గాఁగ నొసఁగినాఁడ నీ
కోమహనీయ! నీ వొసఁగు నుజ్జ్వలబోధము వేదతుల్యమై
భూమిపయిన్ స్థిరంబుగనుపో ల్పెసలారును ధార్మికవ్రజా
కామిత దాయకంబయి యఘవ్రజనాశకమై నితాంతమున్. 330

చ. మనుములు నీయెడన్ మిగుల మంజుల భక్తి విశేషగౌరవం
బును గలవారు చుట్టుఁ గలపూజ్యులు క్షత్రియవర్యులున్ సదా
వినయవివేకవంతు లగువిశ్రుతు లిందఱు ధన్యులై కడున్
నినుఁ గొనియాడుచుండ్రు కరుణింపుము వారిని దివ్యబోధచే." 331

మ. అనినన్ సంతసమంది శాంతనవుఁ డత్యాశ్చర్యభంగిన్ వచిం
చెను "ధర్మాత్మలయందు మిన్నయయి వాసిన్ సత్యశౌచంబులన్
వినుతం బై నశమంబు శాంతియును సద్విజ్ఞానమున్ గల్గునా
మనుమం డైనయుధిష్ఠిరుం డడుగుతన్ మాన్యంబు లౌపశ్నముల్." 332

చ. "అతికఠినుండు సద్గురుజనావళి బంధులఁ గూల్చినాఁడు దు
ర్మతి యని యేమియందువొ కరంబును దూఱుదువేమొ తన్నటం
చతిభయమంది డగ్గరుటకైనను జూవక సాహసంబు దీ
నత నిట నాయుధిష్ఠిరుఁడు నక్కె" నటంచు వచింపఁ గృష్ణుఁడున్. 333

మ. అనె భీష్ముం డిటు "లోమహాత్మ! తలపోయన్ ధాత్రి షట్కర్మముల్
వినుత బ్రాహ్మణజాతికిన్ విధులు నల్లే సంగరంబౌను బా
వనసత్క్షత్రియజాతికిన్ విధియె పావస్వాంతు లౌవారి భూ
మిని గూల్పందగు రాజు బంధుజనులే మిత్రాళియే యైననున్." 334

క. ఆమాటలు విని ధర్మజుఁ డేమియు భయమంద కతని నింపుగఁ జేరెన్
దామును రాఁగాఁ దమ్ములు,భీమాదులు నాత్మ నలరి భీష్ముం డనియెన్. 335

ఉ. "సందియ మందఁబోక కలసంశయముల్ తగఁ దీర్చుకోదగున్
సుందరధర్మమార్గపరిశోభిత పాండుతనూజులార!" యం
చన్నం దరహాససుందరవినమ్రముఖాంబుజుఁ డైనధర్మజుం
డందఱు శ్రద్ధతో వినఁగనాతని నిట్లడిగెం బ్రియంబుగన్. 336

–: ధర్మరాజు భీష్ముని రాజధర్మములు తెలుపఁగోరుట :–

చ. "తలఁపఁగ రాజధర్మములు తత్పరతన్ వినఁగోరెఁ యయ్యెడున్
దెలుపుము వాని; ధర్మయుతధీనిధి యైనన్నృపుండె నిల్పు ని
చ్చలును జగత్స్థితిన్; మఱియు సత్యము ధర్మముఁ బాటిచేయు రా
జులె యజరామరుల్ కరుణఁజూపుము తెల్పుము రాజధర్మముల్." 337

చ. అన విని భీష్ముఁ డెంతయు సమంచితభక్తి నమస్కరించె నె
మ్మనమున ధర్మదేవతకు మాధవుఁ డైనయశోదపట్టికిన్
వినుతము లైన వేదముల విశ్రుతమూర్తులు సర్వ లోకపా
వను లగు విప్రవర్యులకుఁ బల్కె నిటుల్ కరుణార్ద్రచిత్తుఁడై. 338

–: రాజ ధర్మములు :–

చ. "నిరతము మేలుకోరుధరణీధవుఁ డెంతయు భక్తిమీఱఁగా
సురలకు విప్రవర్యులకు శుద్ధమనస్కతఁ బూజచేయఁగా
దొరకొననౌను గార్యఫలధూర్వహతన్ గడుమిన్న లీ క్రియల్
మఱియును దైవపౌరుషములన్ వగ మీఁ బురుషప్రయత్నమే. 339

క. పురుషప్రయత్న మెనరుప,వరదైవము సాయపడును బహువిధముల జే
కుఱఁ గార్యసిద్ధి యొకొ్కక,పరిఁ గార్యము కాకయున్న భావింప నగున్. 340

ఉ. దైవిక మంచు దానికయి తప్పు వహించుట బెంగ దుఃఖమున్
భూవిభుఁ డందు సర్వసుఖ ముల్ శుభముల్ తలపోయ శాంతియున్
పావన దాంతి శీలమును భవ్యజితేంద్రియతన్ జెలంగుచో
నేవిధి నాతఁ డందు నెపు డింపగుకీర్తి సమస్తసంపదల్. 341

గీ. ప్రకృతిసప్తక మడఁచి యార్జవముచేత,భవ్యసత్యవ్రతంబునఁ బార్థివుండు
మేలు గను దండనీతిని మెలఁకువగను,పాటిసేయంగవలయును భవ్యభంగి. 342

చ. ఇనుము జనించె ఱాత నఱె యెప్పుడు నీట జనించె నిప్పు పా
వనఘనవిప్రజాతికిని బార్థివసంతతి పుట్టె నందుచే
నినుము నశించు ఱాత నఱె యెప్పుడు నిప్పది యాఁటు నీట రా
జును నశియించు విప్రులకుఁ జొప్పడఁజేసి మహాపరాధమున్. 343

చ. మనువు స్మృతిన్ వచించెఁ గడు మాన్యమహీసురపూజచేత మే
లును నపరాధ హేతువున లోపము కీడు ప్రమాద మాట యే
లన మహనీయవిప్రముఖమందుఁ జెలంగును బ్రహ్మ మెప్పుడున్
కనుఁగొన నాతనిం గొలిచి కాంచు జనుండు సమస్తలాభముల్. 344

సీ. వచియించె శుక్రుండు బ్రాహ్మణదండన, మెప్పు డర్హమె విను మిదియు వత్స!
విప్రుఁ డశాంతుఁడై వెడలి కయ్యమునకుఁ, గాల్దువ్వుఁ బైఁబడి కవియు నతనిఁ
దత్ప్రాజ్ఞుఁడై నను దత్క్షణంబు వధింపఁ, దప్పు లే దంచురు ధర్మవిదులు
గురుతల్పగున్ మహాక్రూరు రాజద్వేషి, భ్రూణహత్యావిపద్విపుంగవవధ

గీ. కర్తదేశమునుండి సాఁగంగనంప, వలయు నంతియె కాని యవ్వానిఁ బట్టి
దేహశిక్షణ చేయుట తెగువ మాఱఁ, దగ దటంచును బలికిరి ధర్మవిదులు. 345

సీ. పలికె బృహస్పతి పార్థివుం డనఁగను, మావటివాఁ డని మంచితనము
మిక్కుటంబుగఁ జూప నెక్కు నెత్తిని నీచ, జన మతికాఠిన్యమును వహింపఁ
గర్కోటకుం డందు క్రాంచెద రతిభయ, ముందుచేఁ దలఁప ధరాధిపుండు
వఱిలనౌను వసంతభాస్కరుభంగిని, నుష్ణతాశైత్యంబు లొప్ప సమత

గీ. దండనము నిచ్చువట్లు భూమండలాధి, పతి సహస్రవిధంబుల మతి విమర్శ
చేసియే యీయవలయును స్వేచ్ఛమాఱి, దండన మొసంగుటది ప్రమాదంబుమిగుల.

ఆ. చపల గాక మిగుల జాగ్రత్త గర్భిణి, శిశువు మేలు కోరి యశనముఁ దిను
నట్లె రాజుకూడ వ్యవహరింపఁగ నగుఁ, బ్రజల క్షేము మెంచి పదిలముగను. 347

చ. నరపతి భృత్యవర్గపుజనంబులతోఁ బరిహాసమాడు చె
త్తరిఁ జనవీయరాదు పరిమదంబున వా రెగఁగొట్టుదు ర్పనుల్
కరముఁ బ్రమాదహేతువులు గాఁగను మారుదు రందుచేత సె
వ్వారినయినన్ ద్యజింపనగు వర్తిలినన్ వ్యతిరేకభావనన్. 348

గీ. తప్పు కలిగిన దండించి తనరవలయుఁ, బుత్రుఁడైనను బితయైన మిత్రుఁడయిన
నగరుఁడసమంజసకుమారుఁ డెగడి విడిచెఁ, బౌర బాలబాధకుఁడయి పరగు నెటికిఁగి.

చ. జనులకు మేలుచేయుచును జక్కగ వర్తులుభూవరుండు పొం
దును బురుషార్థముల్ కరముఁ; దోఁచినకీడు తొలంచుకోఁదగున్
వినుతవివేకసంపదను బ్రీతిని వైదికధర్మకర్మలన్
కొని ఖలసంపదల్ విబుధకోటి కొసంగుట శ్రేష్ఠధర్మమా. 350

సీ. సకలవర్ణాశ్రమాచారధర్మవ్రజ, సాంకర్య ముడుపంగఁ జనును నృపుఁడు
సంధి విగ్రహ ముఖ్యసాద్గుణ్యములు తప్ప, కరయుచుండఁగనగు నవనివిభుఁడు
న్యాయయుధనోపార్జనమునకు మార్గముల్, వెదకంగవలయు భూవిభుఁడు ప్రీతి
నెక్కువ నమ్మిట యించుక నమ్మమి, తగదు జాగ్రత్తగా నగు మెలంగఁ

గీ. బ్రజలధనము గ్రహించుచే పనిగ నున్న, రాజులకు భంగపాటౌను ప్రజలవలన
దుష్టశత్రువుల్ పైఁబడి దోఁచుకొనెడి, లోన నుభయంబుకూడను నౌనొకపరి. 351

ఆ. కరము ధర్మనిరతి సురుచిరార్థార్జన,చతురతయును శుద్ధచరిత కలుగు
వారి నీతిజ్ఞులఁ బరిజనంబులు గాఁగఁ,గొనఁగ మేలు రాజకుంజరునకు. 352

క. తనగారాబుకుమారుని,జనకుం డేరీతిఁ బ్రియత సర్వవిధములన్
గనుఁగొనునో యారీతిని,జనులన్ గన్గొనెడినృపుఁడె జనపతి యరయన్. 353

గీ. మనువు చెప్పె శుక్రుఁడు చెప్పె మఱి యితరులు,ధర్మశాస్త్రజ్ఞు లైనపెద్దలు పలికిరి
రాజలక్షణములను వర్యము తలంప,నిరుపమానవిజారక్ష నిరతమనుచు. 354

క. ఈవిధ మావిధ మనకయె,యేవిధమున నైనఁ బ్రజల నెల్లప్పుడు సం
భావనఁ గాపాడుటయే,భూవిభుకర్తవ్యమగును బుణ్యావహమా. 355

క. నిరతిశయోత్సాహమ్మున,నరులను శిక్షింపవలయు నల్పులనైనన్
ధరణిపతి లేనియెడ నా,యరులే విషవహ్నులట్టు లై తిర్తు్ర నృపున్. 356

క. అనయము రాజ్యామిషముం,గొనఁజూచెడుశత్రువితతి గోడే కుడుపున్
జన దేమఱియుండఁగ నే,జనపతికిని జాల జాగరూకత వలయున్." 357

క. అని పలికి "రాజధర్మం,బుల నివి యొకకొన్ని నీకుఁ బొడమినయెడలన్
బలుసందియముల నడుగుము, సలలితముగఁ దీర్తు" నన్న సంతోషముతో. 358

క. ఇనుఁ డస్తమింప నుండెను,జనియెద నేఁటికిని జేపు చనుదెంచెద నే
వినయమునఁ దీర్చుకొందును, మనమునఁ గలసందియముల మాన్యము గాఁగన్.

క. అని తమ్ములతో శ్రీకృ,ష్ణునితో సెలవడిగి ధర్మజుం డేఁగెను నా
మునిజను లేఁగిరి నాఁటికి, వినుతగతిన్ సాంధ్యకృత్యవితతిం దీర్పన్. 360

క. మఱుసటిదినమున నెల్లరు,నరుదెంచిరి భీష్మకడకు నామునివర్యుల్
సురుచిరముగఁ గూర్చుండిరి,కరయుగమును మోడ్చి యడిగెఁ గడు ధర్మజుఁడున్.

-: నీతి శాస్త్ర చరిత్ర :-

గీ. "నీతిశాస్త్రోద్భవ చరిత్ర రీతి యేది?,రాజశబ్దభవంబు నేరమణఁ గల్గె
మొదట వీనిని వివరింపు ముదము మీఱఁ,గురుపితామహ!మామీఁదికూర్మి వెలయ."

మ. అనినన్ భీష్ముఁడు పల్కెఁ "దొల్తటియుగం బందున్ ధరిత్రీస్థలిన్
జనపాలుం డనువాఁడె లేఁడు ప్రజలే సన్యగ్విధానంబునన్
మనఁగాఁ జొచ్చిరి సర్వధర్మపరతన్ మాన్యాత్ములై యొండొరుల్
కనఁగాఁ జొచ్చిరి రక్షణంబు సుఖముల్ వర్ధిల్ల నత్యంతమున్. 363

గీ. కృతయుగంబు కృమంబుగా గతమగునెడ,దైన్యలోభము లుదయింప ధర్మవరత
సన్నగిలఁజొచ్చెఁ బ్రజలలో సత్యధర్మ,వరత లోపింపఁగ నకార్యవరత ప్రబలె. 364

క. కల్మముగఁ గామాదులు కొల్,ధము పెరిగెను మదము హెచ్చె ద్వైనంబన్నన్
విమలము లగువేదము లన, నమితాగౌరవము కలిగె నల్పజనులకున్. 365

గీ. యజ్ఞకర్మాదికంబుఁ జేయుంగ మానఁ,బ్రజలు దేవేందుఁ డాదియౌవారు భీతి
చెంది పరుగిడి రాబ్రహ్మఁ జేరఁ జేరి,విన్నవించిరి సర్వము విశదభంగి. 366

క. వారల కభయం బొసఁగెను,వారిజగర్భుండు చేసె బహువిధధర్మా
గారంబు గాఁగ శాస్త్రము,సారతపోమహిమ నీతిశాస్త్ర మనంగన్. 367

సీ. రాజిల్లు నందులో రాజు మంత్రులు రాష్ట్ర,దుర్గకోశములు మిత్రులును రిపులు
ఆన్వీక్షకి యనంగ ననఁగఁ ద్రయీవార్త,దండనీతు లనంగ ద్వాదశవిధ
శత్రిమిత్రితటస్థజనపతుల తెఱంగు,సంధివిగ్రహములసంగతులును
యానాసనసమాశ్రయములు ద్వైధీభావ,మిట్టి వెన్నియొ కలయట్టిదియును

గీ. విమల ధర్మార్థకామమోక్షము లొసంగ,సాధకంబయి శతసహస్రంబు లైన
బహువిధాధ్యాయములతోడఁ బరగునదియు,సకలహితకరనీతిశాస్త్రము రచించె. 368

క. ఇది యగుత లోకజనులకు,సదమలమోదప్రదంబు సమ్యక్చరితా
స్పదమును నడవడి యెల్లను,నిదమిత్థ మ్మనుచుఁ దెల్పి యెసఁగుత మనియెన్. 369

సీ. నలువలలాటంబునను జనించినయట్టి,ఘనుఁడు విరూపాక్షుఁ డనెడియతఁడు
వినుతవిశాలాక్షుఁ డనునామమున నొప్పి,యీనీతిశాస్త్రంబు నెల్లఁ జదివి
యంతగ్రంథంబును నవని మర్త్య లెవారు,చదువ నాయువు బుద్ధి చాల వనుచు
సంక్షేపముగ వ్రాసెఁ జక్కఁ గఁబదివేల, యధ్యాయములలోన ననువు గాఁగ

గీ. దాని నమరేంద్రుఁ డైదువేలైనప్రకర,ణముల సంక్షిప్త మొనరించె నమరగురుఁడు
మూఁడువేలను సంక్షేపముగ రచించె,వ్రాయ శుక్రుఁడు వేయియధ్యాయములను. 370

గీ. కరముఁ జదువఁగఁ గష్టమీ నరు లిది యని,యింక నింకను దమసంగ్రహీకరణము
లను రచించిరి మునులు సలక్షణముగ,నీతిశాస్త్రోద్భవ చరిత్రరీతి యిదియె. 371

క. సుర లరిగి విష్ణుసన్నిధి,కెఱిఁగించి తదీయ నీతి యిటు వెల్వడుటల్
కరముం గోరిరి చూపఁగ,సురుచిర మగునీతిశాస్త్రసుధి మహనీయున్. 372

క. తన దగుతేజోంశమునన్,ఘనుతంబుగ సృష్టిచేసె విష్ణు వొకని నా
తని కొప్పెను విరజాభిధ,మనమున వై రాగ్య మూనె మహి నతఁడు కడున్. 373

ఆ. కర్దముం డనంగ ఖ్యాతి గాంచినవాని,కొడుకుకూడ నిల్లు విడిచి పోయె,
నతనిసుతుఁ డనంగుఁ డనువాఁడు పాటించె,దండనీతి యేలి ధరను బ్రీతి. 374

ఆ. అతనికొడుకు నీతి యనువాఁడు రాజయి,కరము కాముకుండుగాఁ జరించి
మృత్యుపుత్రి యైనమెలఁత సునీథను, బెండ్లియాడికాని వేళఁ గూడె. 375

క. మా తా మహదోషంబున, నాతని కుదయించినట్టియాత్మజుఁడు మహా
పాతకుఁ డయ్యెను రాజయి,యాతఁడు వేనుం డనంగ నపయశ మందెన్. 376

చ. అతనిఁ బ్రశాంతుఁ జేసి యెటో యద్భుతమంత్రసుమాక్షతంబులన్
విత తపవిత్రదర్భలను వేనుని సుందరదక్షిణోరువున్
కుతుకముతో మథించి రొక కొందఱు మానులు దానఁ బుట్టె దు
ర్మతియును బొట్టి నల్పయిన రాక్షసుఁ డొక్కఁ డశౌచియై కడున్. 377

గీ. మునులు వాని "నిషీద! పొ"మ్మని త్యజించి,రతని నాతనిసంతాన మయ్యె నందు
చేతను నిషాదగణములు చేరి వారు,వింధ్యకాననమునను దుర్విధి వసింత్రు. 378

క. మును లావేనునికుడిచే,తిని గడు మథియింప నందుఁ దేజోనిధియై
యనుపమశరములు కవచము ధనువును ధరియించి వేదతతిఁ గడునిధియై. 379

క. సుందరుఁడయి మిక్కిలి యొక,నందనుఁడు జనించె వందనంబు నొనర్చెన్
పొందుగ మునులకు భక్తిని,జెందఁగ నాదండనీతి చెలువుగ నతనిన్. 380

గీ. "ధర్మతత్త్వపరికాశమై తనరు నాదు,సూక్ష్మబుద్ధి మునీశ్వరసూరులార!
నేను జేయంగవలయు నే దేనిపనిని,చెప్పిపుచ్చుఁడు నే నది చేసివత్తు." 381

సీ. అనిన వా రందఱు నానందమును గని వైన్యుని మెచ్చి కృపావరులయి
"మహనీయ! త్యజియించి మానలోభంబులు క్రోధకామంబులఁ గొనఁ దలఁపక
ప్రియము నప్రియమును విడిచి యుద్దండనీ,తిని బాటిసేయుము వినుతముగను
శ్రుతుల రక్షింపుము చొరకుండఁ జూడుము, వర్ణసాంకర్యంబు బహువిధములఁ

గీ. గాతు విప్రుల రంజింపఁజేతుఁ బ్రజల,ననుచు శపథంబు పూను మన్నా!" యనంగ
"విప్రులసహాయసంపద వెలయునెడల,నట్లె చేసెద"ననె నతం డద్భుతముగ. 382

క. ధరణీసురవర్యులు ని,చ్చిరిమాట నిరంతరంబుఁ జేయఁగ సాయం
బరుసమున నతని కంతటఁ,బరితోషము నండె జగము ప్రస్ఫుటభంగిన్. 383

క. సురలును విష్ణువిధాతలు,ధరణీసురవితతి వైన్య ధరణీపతిగా
సురుచిరముగ నభిషేకిం,చిరి పరమానందమంది చిత్తములందున్. 384

గీ. శుక్రుఁడు పురోహితుండు ప్రస్తుతులు వాల,ఖిల్యులందు సారస్వత్యకీర్తనీయు
లై రమాత్యులు గర్గమహర్షి యయ్యె,నరయ సాంవత్సరికుఁడు దివ్యత నతనికి. 385

ఆ. విషమ మైనయట్టిపృథ్విని వైన్యుండు, సమ మొనర్చి కీర్తిశాలి యయ్యె
హస్తపాదయుగళి నరుదెంచి తనువుల,గిరులు వార్ధు లతనిఁ గరముఁ బొగడె. 386

చ. అమరవిభుం డొసంగె విభవాదుల మేరు వొసంగె స్వర్ణమున్
సుమహితసంపదల్ కలిగెఁ జూచుచునుండఁగ నశ్వరాజి మ
త్తము లగునేన్గులున్ రథవితానము కాల్బల మెల్లసైన్యమున్
కృమముగఁ గల్గె వైన్యునకుఁ గాంచె నతండు సమస్తశక్తులన్. 387

క. ఆతఁడు శాస్త్రోక్తంబుగ,నాతతధర్మానుసరణి నాచారవిధిన్
ఖ్యాతమగుదండనీతిని,భూతలపాలన మొనర్చెఁ బొల్పుమరంగన్. 388

చ. ప్రజలు సమస్తరీతులను రంజిలి రేమియు నందకుండఁగా
రుజలును నాధిబాధలును గ్రోధము ద్వేష మసూయ లేక వి
శ్వజితుఁడు వైన్యుఁడును బ్రాహ్మణరక్షఁ బ్రజాభిరంజనో
ద్యోజతను ధర్మ్మఁడై వెలసె దివ్యము సార్థము క్షత్త్రియాఖ్యగాన్. 389

క. ఆతనిసంతతివారలు,ఖ్యాతిగఁ జని యతనియడుగులందున మిగులన్
బ్రీతిని రాజులునై స,న్నీతిని జరియించి కనిరి నిర్మలకీర్తుల్. 390

క. రా జనువాఁ డేర్పడుటయు,రాజున కేర్పడుట భూమిరాజ్యము మిగులన్
రాజు లధర్మమొనర్చిన,భూజనసంరక్ష విష్ణుమూర్తి యొనర్చెన్. 391

ఆ. విష్ణుమూర్తి చొచ్చుఁ బృథ్వీపతులఁ దన,తేజ ముంచి వారు తేజ మంది
ప్రజలరక్ష చేయువరశక్తి నందుట,కిదియె సత్యమైన హేతు వరయ. 392

క. సిరియును ధర్మము నర్థము,వరియించును ధరణిధవుని వచ్చి క్రమముగన్
హరియంశ నాతఁ డందుట, హరియంశను గలవుగాన నఖిలసుగుణముల్. 393

చ. పలుకులు వేయునేలొకొ దివంబుననుండి ధరిత్రిమీఁదికిన్
సలలితదండనీతిని విశాలజగంబున నిల్పుకోసమై
విలసిలి విష్ణుసత్కృపను బ్రీతిని వచ్చినవాఁడె చూడ భూ
తలపతి కాన నాతఁ డరుదా? కన శక్తు లనంతరీతులన్. 394

ఉ. వేదపురాణశాస్త్రముల విశ్రుతమైనసమస్తధర్మముల్
మేదిని నేలు భూపతికి మిక్కిలి చక్కగ వశ్యముల్ తదా
పాదకశౌర్యధైర్యములు భవ్యగుణంబులు నందచందముల్
మోదము తోడఁ జేరునటె భూధవు నాతఁ డమర్త్యతుల్యుఁడౌ." 395

-: వర్ణాశ్రమ ధర్మములు :-

క. అన విని ధర్మజుఁ డడిగెను, "జననుత!వచియింపఁగదవె సదమలములునై
వినుతిము లగువర్ణాశ్రమ,సునిశితధర్మములు కరుణచూపి మహాత్మా!" 396

చ. అన వచియించె నాతఁడు దయానిధియై "కడుఁ గోధలోభములన్
కన కనృతంబు పల్క-క స్వకాంతకు రోయక శౌచవర్తనం
బును గని యన్యమానవసమూహమునన్ దయకల్గి భక్తిపె
పున భగవత్పరాయణత పొందుట సర్వసమానధర్మముల్. 397

ఆ. దమముకంటెఁ బరమధర్మంబులే దధ్యయనము కంటె మిగుల నధికమైన
కృత్యమేమి లేదు నిత్యము విపుల,కతఁడు వీని నడపి యందు శుభము. 398

ఆ. దయయు శాంతి కలిగి ధర్మవిహీనమా,ర్గమునఁ జనక స్వీయకర్మ లాచ
రించి ధనము చేరఁ బంచి యోగ్యులకును,బ్రాహ్మణుండు కాంచుఁ బరమయశము. 399

ఆ. యజ్ఞ దానములును నధ్యయనంబును,దుష్టశిక్షణంబు శిష్టరక్ష
సంగరంబు వ్రజలసంరక్షణంబును,క్షత్త్రిజాతిధర్మచయము లగును. 400

ఆ. అధ్యయనము దానయజ్ఞంబులును న్యాయ,వర్తకంబు నగును వైశ్యధర్మ
ములు విధాన మందు సలలితవశుపోష,ణంబు న్యాయధనమునన్ శుభముగ. 401

గీ. బ్రాహ్మణక్షత్త్రియులకును వైశ్యులకును,మించిగ మెలంగి సాయంబు నంచితముగఁ
జేయుచుండుట సేద్యంబుఁ జేయుటయును,శూద్రధర్మంబు లగు నందుసొంపగుఁగృషి. 402

ఆ. మొదటిమూఁడువర్ణములవాగికిని గూడ,యజ్ఞకర్మమందు నధికమైన
శ్రద్ధ వలయు యజ్ఞసమఘునకార్యంబు,లేదు లేదు చూడ మోదముగను. 403

ఆ. వినుము బ్రహ్మచర్యమును గృహస్థాశ్రము,మును వనంబునందు మను తెఱుం గు
నంతమందుఁ గడపు యత్యాశ్రమంబును,నలరు చుండు నాలు గాశ్రమములు. 404

సీ. గురుదేవశుశూష వరవేదపఠనంబు,వ్యర్థకాలక్షేపపరిహరణము
భోగజాలమువంక పో కెన్నఁడును భిక్షు,మూలమ్మ్మనను గాలమును గడపుట
కామంబు క్రోధంబు గనకుండుటయు సదా,లోభమోహములకు లోనుగామి
మదమును విడుచుట మత్సరంబును గన,కుండుట మైత్రిని నుండుటయును

గీ. గోఁచిమాత్రమె ధరియించి కోర కన్య,భూషణంబులు వర్జించి వేషభాష
ణములు విద్యార్జనను దృష్టి యమితముగను,గనుట బ్రహ్మచర్యాశ్రమఘనవిధు లగు. 405

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లియాడినభార్యపైఁ దత్పరతను జూపి తనరుటయును
సత్యదయాశాంతిశౌచంబులును దాల్మి,సజ్జనసాంగత్యసౌఖ్యముఁ గని
యగ్నిని సురలను నాచార్యపితృమాతృ,పితృదేవతాతిథిప్రీతికొఱకు
నర్చించుటయు సకలాశ్రమస్థుల యథా,శక్తిని గాపాడి జాలిచూపు

గీ. టయును దీనులయెడలను ప్రియత మెలఁగి,సంతతంబును సంతోషవంతుఁ డగుట
పరుల సంతోషపెట్టుట వరగృహస్థ,సన్న్యాశ్రమధర్మములు సంతతంబు. 406

సీ. కలిసివచ్చినయెడఁ గాంతాయుతుం డయి, లేనిచో నొక్కఁడే కాన కేఁగి
దురభిమానాదికదుష్టగుణంబులు,వీడి యింద్రియముల విచ్చలవిడి
పోవనీయక యదుపునఁ బెట్టి గట్టిగ,జడలు ధరించి పరిశస్తమైన
తాపసులకు శుభదాయకములు నగు,శాస్త్రముల్ చదువుచు సంతతంబు
గీ. మహితసద్గోష్ఠి నుండుచు మాన్యులైన ఋషులతో మానియై ప్రజావిమయిక మగు
వార్త లెల్లను వర్జించి వఱలుటయును,ధర్మతనయ! వానప్రస్థధర్మము లగు. 407

సీ. తన కిష్టమగుచోటు తన కనిష్టంబగు,చోటని భేదంబు చూడ కుండి
యెదటనో యచటను రుచి గిచి చూడక,యాఁకలి వేళ కేదైనను దిని
యెచ్చటఁ బడ రాత్రి యచ్చటే నిద్రించి,శయ్యాదికమున నాసక్తి లేక
యగ్నికార్యాదిక మన్నిటి వర్జించి,యింద్రియవిజయంబు నెంతయుఁ గని
గీ. కాంచ కేమియు భోగాశఁ గనక ప్రజల,మెప్పుగాని స్తోత్రము కాని యెప్పుడైన
వారిమొక్కులకై యాశపడక యుంట,తనరు యత్యాశ్రమపవిత్రధర్మము లయి. 408

క. పరిశుద్ధాంతఃకరణము,వరలఁగ బ్రాహ్మణులు క్షత్రివర్యులు వైశ్యుల్
చరియింప వచ్చు నాశ్రమ,వరముల నాల్గిటను ముక్తి వాంఛించినచో. 409

ఆ. బుద్ధిమంతుఁ డైనపుణ్యుండు శూద్రుండు,సుమతు లైనయట్టిసుతులఁ గాంచి
వనమునందుఁ గడపవచ్చును హరిచింత,నంతె కాని కాదు యతి యగుటిల. 410

క. తనధర్మంబున వర్తిం,చినవిప్రుఁడు పాత్రులందు శ్రేష్ఠుండగు నా
తని కిచ్చినదానాదిక,మున విష్ణుని కిచ్చినట్టి దగు నిక్కముగన్. 411

ఉ. నాలుగువర్ణముల్ మఱియునాలుగునాశ్రమముల్ ధరన్ మహీ
పాలుఁడు చక్కఁగా నిలిపి వర్తులఁజేయు నెడన్ మహేంద్రుఁడున్
జాలఁడు సామ్యతం గనఁగ క్షత్రియవర్యునితోడ మేదినీ
పాలుఁడు ధర్మదేవత శుభప్రదుఁడౌను ధరిత్రి కెంతయున్. 412

గీ. క్షత్రధర్మంబునందుఁ బ్రశస్తధర్మ,తతు లవెల్లను నిలుచును దండనీతి
మాసినను లోకముల్ తాఁబుమాఱులగును, దాని నిల్పిన రాజౌను దైవమరయ.

-: మాంధాతృ మహేంద్ర సంవాదము :-

గీ. తొల్లి మాంధాత యనుమహాత్ముఁడు నృపుండు,విష్ణుసందర్శనాకాంక్ష విష్ణుఁగూర్చి
యజ్ఞ మొనరింపఁదొడఁగె నిష్ఠాతిశయత,నొక్కనాఁ డింద్రుఁ డేతెంచి యక్కడికిని.

ఉ. ఆతనిపూజ లందుకొని "యచ్యుతదర్శన మాత్మఁ గోరి ని
ష్ఠాతిశయంబునన్ గ్రతువు నద్భుతభంగి నొనర్చుచుంటి వో
భూతలనాథ! చూడ మముబోటికి నల్పుఁ డైన సాధ్యమే
యాతనిఁ జూడఁ బల్కుమయ! అచ్యుతదర్శన మేలొకో? కృపన్. 415

గీ. నీవు కోరినయది నీకు నీవలయుత, లంపునను వచ్చినాఁడ నిలింపపతిని
కోరు" మనఁ గోరె నతఁడు సాంసారికప్ర్రవర్తనముఁ బాపి భిక్షుజీవన మొసంగ.416

చ. నరపతు లెల్లరున్ వినఁగ"న్యాయపథంబున రాజ్యమేలుభూ
వరులకుఁ జాల రెట్టి మునివర్యులు మీకును భైక్షుకత్వ మే
వెరవునఁ బొందఁగాదు రణవీరత ధర్మరణంబునందు మీ
రరయఁగవచ్చు స్వర్గమును నందకుఁ డిందున సందియం బిఁకన్." 417

చ. అని చనె నిందుఁ డందఱును హర్షము నందిరి; వేదముల్ పురా
ణనిచయమున్ వచించు నిదె న్యాయపథంబున దండనీతిపా
లనమున రాజు పొందని దిలాతలమందున లేదు పిమ్మటన్
గననిది లేదు కావున నిఁకన్ విడువంజను ఖేదమున్ నృపా! 418

గీ. అతిథిజనులను దీనుల నగ్నిజనుల, యతుల నితరులఁ దగురీతి నలులసుఖులఁ
జేయుచును రాజ్య మేలినచో యమంబు, దమముఁ గల్గిన రా జగు ద్వైవసముఁడు.

-: ప్రజా ధర్మములు :-

క. వినుము ప్రజాధర్మంబులు, వినిపింతును సర్వసుగుణవిస్తారుని రా
జును జేసికొని ప్రజావళి, కననగు సౌఖ్యంబు లెల్ల క్ష్మాస్థలిఁ బ్రీతిన్. 420

చ. ధరణిధవుండు లేనియెడ దర్పితు లౌ బలవంతు లెంతయున్
పరధనదారలన్ గొనుచు స్వైరవిహారమొనర్తు రీ కావునన్
జరుగవు వర్ణధర్మములు సాధ్యము కావు తలంప నాశ్రమ
స్థిరబహుధర్మముల్ వసుధ చెందును మిక్కిలి క్షోభ భారమున్. 421

సీ. ప్రజలు తొల్లి పరస్పరంబును దమలోన,నియమంబు నొక్కటి నిలుపుకొనిరి
జనులలో నెవఁడైన గని కూరితను పర, నారీధనంబులఁ జోరుఁ డైన
వాని శిక్షింత మెవ్వాఁ డింక రాజుగా, నవసర మే లేక యలర వచ్చు
ననుకొని యట్లు వర్తనమును జూపుచు, నుండంగఁ గ్రమముగా దుండగులును
గీ. నధికులై కట్టుబాటును వృథ యొనర్చి, సాధుసజ్జనపీడలు జరపుచుండఁ
బ్రజలు చనిబ్రహ్మకడకుఁ బ్రార్థన మొనర్చి,రుత్త మోత్త మక్షత్రియునొసఁగు మనుచు.

ఆ. మనువు చెప్పె మున్ను మనుజు లసత్యవ, ర్తనులటంచు నాకుఁ బని యదేమి
వారితోడ ననుచు వారిజాసనుఁ డూఱి, కొనఁగఁ బ్రజలు చెప్పుకొనిరి భక్తి. 423

చ. "పసులఁ బసిండి నేఁబదవపాలును ధాన్యమునన్ దశాంశమున్
విసువక భక్తి నిచ్చెదము నీకు మహాబలవంతులైన వా
రెసఁగుచు నుందు నాజ్ఞలను నెంతయు భక్తి నొనర్చుచున్ సదా
యసమపవిత్రధర్మమున నాఱవపాలు భవత్పరం బగున్." 424

క. అన నాతఁ డొప్పుకొని యా,జనులను పాలించె వారు సంతస మందన్
కనుకను నీవును నట్టులె, యనుపమరాజ్యాధినేత వై వర్తిలుమీ. 425

గీ. ప్రజలమదులను నృపుఁడు చూఱుంగొనంగ,నతని రిపు లేమియు నిఁకఁ జేయంగలేరు
ప్రజల మదులను నృపుఁడు చూఱుంగొనంగఁ,జాలకున్న రిపుల్ వాని సరకుగొనరు.

చ. నరపతి యెక్కు డేవిధమునన్ దమకన్న ననేకభంగులన్
సురుచిర వాహనాసనమనోహర గేహసమస్త భోగసుం
దరతల మంచు భూజనులు తత్పరిరక్షణ రంజకత్వముల్
పరమవిధుల్ సదా యని నృపాలుఁడు నెంచుట యుత్తమం బగున్. 427

క. మునుపు బృహస్పతి వచియిం, చెను వసుమనుఁ డన్న రాజు చెప్పు మనంగా
ననుపమనృపధర్మంబులు, వినిపించెద ధర్మరాజ! వినుమిటు శ్రద్ధన్. 428

-: బృహస్పతి వసుమను సంవాదము :-

ఆ. "రాజు లేని ప్రజలు రమణీయజలములు, లేనిపెద్దచెఱువులోనిజలచ
రంబు లినశశాంకరహితంబులై నట్టి, పగలు రేలనంగఁ బరగుచుందు. 429

చ. ధనములు ధాన్యముల్ సుతలు దారలు దక్కుదురే తలంపఁగా
జనపతి లేనిచోటను బ్రజానిచయంబునకున్ వివాహముల్
వినుతములై న యాగములు విశ్రుత మైనమహోత్సవాదు లే
యనువున సాఁగు నిర్భయత? యన్వహమున్ భయమే యగున్ గదా! 430

చ. సదయనృపాలచంద్రముఁడు సన్నుతినందును జారచక్షుఁడై
ముదమున సూర్యుఁ డంబరసిఁ బూజ్యజనుల్ ఖలశిక్ష వేళ స
మ్మదమునఁ బిల్తు రాతని యమపరిధితాఖ్యను దేవతుల్యుఁ డ
న్నది నృపుఁ డెంతయున్ నిజము నాథుఁ డతం డగు భూపురంధ్రికిన్. 431

క. నరపతి సమాశ్రిట్టనియును, విరాట్టనియు నెపుకుఁ బొగడు వేదంబులె యా
నరపతిని గొల్చువారల, కరుదా భాగ్యములు సుఖము లత్యంతంబున్?
432

క. నరపతి దేహమె ప్రజయగు, నరపతియే యాత్మయూఁ గనంగాఁ బ్రజ యన్
వరతనువునకుం గావునఁ, బరస్పరసమర్చనంబె భాగ్యప్రదమా." 433

క. అని చెప్పెను సురగురు వని, వినిపించిన భీష్ముఁ డింక వినిపించె నిటుల్
వినుతం బగునృపధర్మము, లనుపమముగ వినఁగ శ్రద్ధ నాధర్మజుఁకున్. 434

క. "అరిషడ్వర్గము నడఁచిన, నరపాలుఁడు జరపు శత్రునాశనమును నా
యరిషడ్వర్గము నడఁపని, నరపతియే నాశమగును నానారులచే. 435

క. నిరతము వాహ్యాళికినై, నరపతి చనుపట్టులందు నగరంబున నా
పురి కొదార్వారములందున, నిరుపమసంరక్షకులను నిలుపఁగవలయున్. 436

క. తన దేశసంధులందున, ననుపమ మగురక్ష నిల్పనగు జనవతికిన్;
చను వేగులవారల నిలు, పను నెవ్వ రెఱుంగనట్లు వలుతావులలో. 437

క. బలవంతునితోఁ దనదు, ర్బలత నతం డెఱుఁగులోన పనివడి సంధిన్
తెలివిమెయి చేసికొనినగు, సలలితబహుమతుల నొసఁగి సాంగత్యమునన్. 438

ఆ. బలము చెడినయట్టిపగతుని మత్తు ను, న్మత్తు విషయలోలు నెత్తి గెల్వ
వలయుఁ గయ్యమునకు వలదు కాల్దివ్వ నె, వ్వానితోడ గెల్వవలయు యుక్తి.

ఆ. కన్నపర్జల వోలెఁ గాచుచు నెల్లరి, షష్ఠభాగ మరిగ సంగ్రహించి
నొవ్వఁజేయ కెప్పు డెవ్వరి నెవ్వరి, వలన నొవ్వకుండ వఱిల మేలు. 440

సీ. కట్టుదిట్టంబుగాఁ గడుఁ గోట గావించి, యందు ధాన్యాదు లత్యంత ముంచి
గడ్డిగాదంబులు ఖాణంబు కట్టియల్, నేయి నూనెలు వివిధాయుధములు
నౌషధంబులు పెక్కు లాభీలయంత్రికూ, పంబు లన్నియు నుంచి భవ్యముగను
ధైర్యశౌర్యస్ఫూర్తిఁ దనరారి విశ్వాసు, లై నట్టియోధుల నందు నుంచి

గీ. రిపులు దండెత్తి వచ్చినయపుడు వారి, కేమి యందనియట్లు చేయించి మిత్ర
రాజు లరుదెంచి వేగ వారల నెమరుకొ, నంగఁ జేయంగ వలయును సంగతముగ.

సీ. స్వామ్యమాత్యుల మఱి జనపదకోశ మై, న్యంబుల మిత్రిదుర్గాఖ్యులు కల
రాజ్యాంగములఁ గడు శ్రద్ధతో నేడింటి, నరయంగ వలయు ధరాధిపతులు
సంధివిగ్రహయానసముచితాసనసమా, శ్రయముల మఱియుఁ బ్రశస్తమైన
యట్టి ద్వైధీభావ మనెడి పాడ్గుణ్యముల్, నడవంగ వలయును నరపతి కడు

గీ. మఱియుఁ బాటింపవలయు ధర్మంబు నర్థ, కామము లటన్న యాత్రివర్గంబు మిగుల
మంత్రిశక్తిని ప్రభుశక్తి మహితముగను, నొప్పునుత్సాహశక్తితో నొనరవలయు.

సీ. సత్వరజస్తమసముచితపాలన, స్థిర మగు ధర్మసంసేవ మిగులఁ
గావింపవలయును క్ష్మాపాలకుఁడు; చెప్పి, రాంగిరసుండు మహాత్ముఁడైన
భార్గవుండును నిట్లు ప్రఖ్యాతధర్మజ్ఞు, లర్థకామంబులు హానిగన్న
ధర్మనిష్ఠం జేసి ధరణిని పాలించి, ధరణీపతియు మహోత్తమతఁ గాంచు

గీ. గెలిచి యేకాదశేంద్రియంబులను నృపుఁడు, వ్యసనసప్తకమును పట్టుపట్టి వీడి
యజ్ఞదానములందు నధ్యయనమందుఁ, దత్పరుండయి సంతతోత్సాహమునను. 443

మ. నరపాలుం డిహమున్ బరంబును గనున్ న్యాయంబుగా నేలి యీ
ధరణిన్ వీడి కృతంత్రిమంత్రిలను సత్యన్యాయధర్మజ్ఞులన్
కరమున్ నమ్మి పవిత్రివిప్రజనసాంగత్యంబునన్ దేవతా
వరభక్తిన్ శుభముల్ చెలంగఁ గృప చూపంగాంచి భూమీప్రజన్. 444

చ. యుగములఁబట్టి ధర్మముల కొప్పును హెచ్చును తగ్గు శ్రేష్ఠమై
నెగడు కృతంబునన్ బెరుగు నిస్తులధర్మ మనంతరీతులన్
నిగమవిధాన మెల్లపను నిర్మలభక్తి సమాచరింపఁ గొ
ల్లగ ఫలియించు సస్యము లిలన్ గడు దున్నక విత్తకుండినన్. 445

ఆ. ఋతువు లాఱు శుభము లిచ్చుచునే యుండు, నాయు వందు వృద్ధి యహరహంబు
కర్మ ఫలము లిచ్చుఁ గడు నధికంబుగాఁ, గృతయుగంబునందు నతినుతముగ. 446

చ. నడపురు దండనీతి జననాథుఁడు ధర్మగుణపరిపూర్ణుఁడై
పుడమిని నాల్గుపాళ్ళు నడపున్ ద్రిపిధంబులఁ దేతఁ బ్రీతియై
ర్పడఁ బ్రిజకున్ సదా నడపు ద్వాపరమందున నర్ధధర్మమే
పుడమిఁ గలిన్ నృపాలకుఁడు పుచ్చు నధర్మగతిన్ స్వకాలమున్. 447

చ. ధరణిధవుండు ధర్మమునఁ దప్పరుఁ డౌనెడ సర్వరీతులన్
తరమగు నిల్పఁగాఁ గృతపుధర్మములన్ గలినైనఁ దేత ద్వా
పరయుగధర్మముల్ నిలువ వానికి సాధ్యము తక్కువైనభూ
వరుఁ డిటు కారణం బగును భావనచేయఁగఁ గాలరీతికిన్. 448

సీ. ఎనుటివారలతప్పు నెఱిఁగి క్షణంబునఁ, దెలియుఁ దాఁ జేయఁగా వలసినపని
మదలోభగుణముల కెదఁ జో టొసంగఁడు, దయయు దాక్షిణ్యంబు తనరువాఁడు
నియమంబుగాఁ జేయు నిరుపమదానముల్, పగనింద తనస్తుతి యెఱుఁగకుండు
బావు పరాక్రిను ప్రిభుత గల్గియు గర్వి, కాకుండు శరవృత్తి కనఁ డొకింత

గీ. కాఁడు స్త్రీలోలుఁ డెన్నఁడుఁ గాఁడు కోపి, యరులనైనను నొవ్వంగనాడఁ డెప్పు
డన్నఖ్యాతిని గన్న రాజన్న రాజె, దైవమే యగు నాతండు ధరణి నెన్న. 449

ఆ. సాంగవేదవేదిఁ జనుఁ బురోహితుఁ జేయ, సచివుఁ జేయవలయు సకలసుగుణ
కోమరుమిగులఁ బంపి గూఢచారులగుంపు, నరులప్రిజల గుణము లరయవలయు.

చ. వరుసఁదనంబునన్ బ్రిజల బాధలఁబెట్టి వసూలుచేయరా
దరయఁగఁ బన్నులన్; ప్రిజయు నావును చూడ సమంబులౌను పా
ల్గురియుట కెవ్వఁ డైనఁ బొదుఁగున్ దగఁ గోయునె యట్లు భూప్రిజా
దరణము చూఱిగొంచునె సదా సృపుఁ డందనగున్ ధనంబులన్. 451

చ. సుమములఁ బండ్ల నేగతిని సొంపుగఁ గోయునొ తోఁటమాలి వృ
క్షములకు భంగ మెట్టిగతిఁ గల్గనియట్టులు రాజు పన్నులన్
క్రిమిగతిఁ బొందనౌను తమకంబున బొగ్గులవాని భంగి వృ
క్షము నటికన్ వినష్టమగు సర్వము రా జిటు లుండరా దిలన్. 452

గీ. దయయు ధర్మంబుఁ జూపుచు ధరణిఁబ్రీజల, నేలి సంతోషపెట్టుటఁ బోలఁజాల
వధ్వారశతంబు లైన మహాతపంబు, లైన భూపాలునకు వేయి యనఁగ నేల?

-: వాయుదేవ పురూరవ సంవాదము :-

క. మునుపు పురూరవుఁ డొకపరి, చని భక్తిని వాయుదేవుసన్నిధికిఁ బ్రియం
బున నడిగె "వాయుదేవా!, జనపతి విప్రులను నెవనిస్వవశం బిలయా? 454

క. భూదేవి విప్రధన మను, వాదము నిజమా? తలంప వసుధాధీశా
స్పద మనువాదము నిజమా?, మదికిన్ ముదమిమ్ము చెప్పి మహనీయ!"యనన్ .455

చ. "నలువ మొగంబునుండి జననంబును గాంచెను బ్రాహ్మణుండు ని
చ్చలుఁ జెలువారి వేదముల సర్వకులంబులలోన శ్రేష్ఠతన్
గలిగి ధరిత్రిసంపదలఁ గాంక్ష జనించినఁ దాను పొంద న
న్యుల కొసఁగన్ సమర్థుఁడయి యొప్పు నతండు నితాంతశక్తులన్.

గీ. సహజముగ శాంతిపరుఁడును సంయమియగు, బ్రాహ్మణుండిచ్చెఁబ్రీతితో రాజునకును
దండనీతిని బతియాజ్ఞఁ దరుణి యేగి, దేవరుని పొందునట్లు పొందె నది నృపుని.457

ఉ. కావున బ్రాహ్మణోత్తమని గాంచి పురోహితుఁ గాఁగ రాజు త
త్పేవ నహంకృతిన్ విడిచి శ్రేష్ఠమునై తగుదండనీతి సొం
పావహిలంగ నిల్పు నెడ నాతఁడు తప్పక యిందునందునన్
దా వహియించు ఖ్యాతియు ముదంబును మిక్కిలి పెక్కులేటికిన్. 458

సీ. పలికెఁ బురోహితుప్రాభవంబునుగూర్చి, మున్ను శుక్రాచార్యపుంగవుండు
నరపాలుఁ డెంతయు సురుచిరయజ్ఞముల్, కావించు శుభములు కాంచుఁ దలఁపఁ
బరమపురోహితవరబుద్ధికతమున; రక్షఃపిశాచముల్ రాజుఁ బట్టి
పీడింపఁ గలుగును విదితమంత్రజ్ఞపు, రోహితరహితుని; పోల్చు నృపుని

గీ. బ్రీజల నుత్పాతములనుండి పావనాత్మఁ, డగుపురోహితుఁ డొనరించి యధికనిరతి
శాంతిపౌష్టికములను విశ్వాసముగను, రాజ్య మమలపురోహితపూజ్య మెన్న. 459

గీ. సురపురోహితుఁడు నతిసంశుద్ధుఁడును బృ, హస్పతి వచించె శాంతిక మ్లెపౌష్టి
కంబు నరినాశనంబు ప్రఖ్యాతమంత్ర, విజ్ఞుఁ డైనపురోహితువిభవము లని. 460

క. వరిశుద్ధహృదయుఁడున్ స, త్యరతుం డారోగ్యవంతుఁ డైనమహాభూ
సురుఁడు పురోహితుఁ డౌ నెడ, నరపతిభాగ్యంబు చెప్ప నాతర మగునే? 461

గీ. బ్రాహ్మణోత్తమచిత్తంబు రాజవర్య, చిత్త మొక్కటియై చేయ శ్రేష్ఠకృతులు
బ్రహ్మ మొదలైనవారలే ప్రముదితులయి,సర్వసౌఖ్యంబు లిత్తురుజ్జ్వలముగాఁగ.

-: విలకశ్యప సంవాదము :-

గీ. ఏలుఁ డనురాజు కశ్యపు నడిగెఁ దొల్లి, బ్రాహ్మణక్షత్త్రివరులవిభావ మతఁడు
పలికె నీరీతి; నృపుఁడును బ్రాహ్మణుండు, వృద్ధిగందు పరస్పరవృద్ధిఁ గోరి. 463

క. నీవెంతన నీ వెంతనఁ, బోవుదు రుభయులును రాజ్యముం బోవును నా
పావనవిత్వము చెడుఁ, గావున నుభయులును మైతి గందు శుభంబుల్. 464

చ. జనపతి విప్రునిం గొలిచి సంతతమున్ నృపవర్యుఁడేమి
మనమున నిల్పి విప్రుఁడును మాన్యతఁ గాంతురు వారివల్ల భూ
జనులు సుఖంబు గాంచెదరు సంతతవైభవసంయుతాత్మలై
కనుకఁ బురోహితుండె త్రిజగంబులకున్ గడురక్షకుం డగున్. 465

-: కుబేర ముచుకుంద సంవాదము :-

సీ. పూర్వంబు ముచుకుందభూపాలుఁ డొనరించి, దిగ్విజయంబును దీక్షమీఱి
తనపరాక్రమమును ధనదునకుం జూప, నతనిపై దండెత్తి యరిగె నతఁడు
నిజబలంబులఁ బంపి నిరుపమంబుగ ముచు, కుందుసేనల క్షోభమందఁజేయ
నతఁడు పురోహితు నాక్షేప మొనరింపఁ, దవముల నఖిలమంత్రములచేత

గీ. దేవతాపూజ లొనరించి యావరేణ్యుఁ, డమితశక్తి నొసంగె సైన్యముల కంత
రాజుసైన్యంబు లాధనరాజసైన్య, ములను నెదిరించె ధనదుండు పలికె నిట్లు. 466

చ. "నరవర! బ్రహ్మశక్తి గనినందులకున్ భువనాధినాథులన్
కరము కలంగఁజేసితివె? కంటివె కీర్తి యనంత?" మన్ననా
ధరణిపుఁ డిట్లనెన్ "ధనద! ధాత యొసంగెను బ్రాహ్మణత్వమున్
వరపరిపాలకత్వమును బాగుగ నీ కిల సాటి లే దనన్. 467

క. "నీకును నాకును పగకును, నేకారణ మరయ లే దహీనంబుగ భూ
లోకం బేలుము నే నిడె,నీ కిచ్చెద" నన్నధనదునిం గని యనియెన్. 468

చ. "పరు లొసఁగంగఁ గైకొనునభాగ్యపుభాగ్యము నాకు నేల మ
ద్వరబలసంపదన్ గొనిన భాగ్యమె భాగ్యము కా" కనన్ మహా
ధరణిపు మెచ్చుచున్ బహువిధంబుల "నీ వధికుండ వేఁగి యు
ర్వర నిఁక నేలు" మన్న జనపాలుఁడు సంతసమందె మిక్కిలిన్. 469

క. అన విని ధర్మజుఁ డడిగెను, "జనపాలుని కేది యాయఁ జాలును సుఖమున్
వినుతప్రీతి విభూతియు?", నన భీష్ముం డిట్టు లనియె నాతసితోడన్. 470

చ. "నిరతము సాధుసజ్జనుల నెవ్వగ నవ్వలఁ ద్రోలి పోఁచుటే
నరపతి కిచ్చుసౌఖ్యము జనంబుల బంధుల మిత్రులన్ సదా
ధరణిధవుండు పోవవలె ధాత్రిని మేఘుఁడు భూతజాలమున్
సురుచిరపాదపాళి కృవఁ జూపుచుఁ బక్షులఁ బోఁచునట్లుగన్." 471

చ. అన విని ధర్మజుం డడిగె "ఆర్య! మహోన్నతవిప్రజాతికిన్
మనుగడ కష్టమైనయెడ మాఱుకులంబులవృత్తులం గొనన్
జనునె? వచింపు" మన్న నిటు శాంతనవుండు వచించె "ధర్మజా!
చనును తలంప నాపదలు సత్కులవృత్తుల సాఁగనీయమిన్. 472

సీ. కులవృత్తిలో బ్రితుకులు సాఁగకున్నెడ, క్షత్త్రియవృత్తిని క్షత్త్రిసములు
వాణిజ్య మొనరించి వైశ్యసమానులు, శూద్రికృతుల్ చేసి శూద్రిసములు
నౌదురు బ్రాహ్మణు లాబ్రాహ్మణులు మహో, త్తమవిప్రికృతులకు ధరణిఁ బాత్ర
ములు కారు పెరజాతి విలసిల్లువా రిల్లె, దిగిపోయి కందురు దీనగతిని

గీ. కాన భూపాలుఁ డింతయుఁ గని సమర్థా, గతిని రక్షించి ప్రజల నంచితము గాఁగ
వారిధర్మములం దొకపాలు పొంది, ధన్యుఁ డగుచుండు రాజమార్తాండుఁ డనఁగ.

సీ. ప్రజల రక్షింపఁగా నిజశక్తి లేనట్టి, భూపతి ప్రజదోషమునను బాలు
వంచుకొని నశించుఁ బ్రజ లొనర్చినయట్టి, పాపంబు లన్నియుఁ బడసితీరు
దండ్యదండనపవిత్రికృతము లొనరింప, నట్టిభూపతి యని యార్యు లనిరి
తనరు ధర్మం బసిధారావ్రతంబని, పెద్ద లందు" రటన్నఁ దద్దయు విని

గీ. ధర్మజుం డనె "కాననే ధరణిపాల, నంబు నేనొల్ల నంటి భోగంబు లొల్ల
ధర్మలోపభయంబుపెద్దయునుగలుగుఁ,గాన రాజ్యము విడుచుటే యౌను సుఖము."

గీ. అనిన నిట్లనె భీష్ముఁ "డహా! అది యగుఁ, బరమజాడ్యము కాదు భూపాలధర్మ
మాచరింపరె తొల్లటియార్యనృపులు, క్షత్త్రిధర్మము లడవికిఁ జనిరె విడిచి? 475

ఆ. ఈఁగకాలియంత యేనియు ధర్మభం, గంబు లేక యేలఁగనరె? వారు
బ్రహ్మ వుట్టఁజేసె రాజుల నిందుకే, నరక మందుదు రిటు జరుపకున్న. 476

-: కేకయరాజ రాక్షస సంవాదము :-

గీ. నయవిశారదుఁ డైన కేకయనృపాలుఁ, డధ్యయనశీలి పరమధర్మాత్ముఁ డొక్క-
వరి వనంబున కేఁగంగఁ బట్టె నతని, బలుఁ డైనట్టి యొకమహారాక్షసుండు.

గీ. అధికబలుఁ డౌట నాతని నవలఁ దోయఁ, జాల కారాజు వలికె రాక్షసునితోడ
"వినుము నామాట మహనీయ! విని యొకింత, తలఁచి కావింపు నీచేయఁదగినవనిని.

చ. వరవనితౌధనంబులకుఁ బాపకృతంబుల కేజనంబు లే
కరణి మదీయరాజ్యమునఁ గాంచరు వాంఛ తలంప నెల్ల భూ
సురులు నిరంతరాధ్యయనసూనృతయజ్ఞతపోధనాత్ము లా
ధరణిసురోత్తమ పరిబలధర్మసపర్య లొనర్తు క్షత్రియుల్. 479

ఉ. దానము ధర్మమున్ సమరతత్పరతల్ గలవారు వార లెం
తేనియు న్యాయవర్తకము నెప్పుడు గోగణపూజ చేయువా
రై నెగడంగనోపును రహో! పురియందలివైశ్య లెల్లరున్
మానితశూద్రజాతి మహిమన్ రహియింతురు తత్పరిసేవలన్. 480

గీ. ఏమి దోషంబు గలదని యెంచి నీవు, నన్నుఁ బట్టితి వోదైత్యనాథ" యనినఁ
"బరమధర్మాత్ముఁ డైన నీవంటిరాజు, రాక్షసులచేతనైన సంరక్షితుఁడగు. 481

చ. కనఁ డొకయింతకీ డని పరికాశముగాఁ దెలుపంగ వచ్చితిన్
జననుత! క్షత్రియోత్తమ! విశారద! ధర్మనితాంతతత్పరా!
సునిశితధర్మదీక్ష నిటె చూపుచు భూపరిపాలనంబు స
ద్వినుతముగా నొనర్పు" మని తియ్యనినెయ్యము చూపి యేఁగినన్. 482

ఆ. రాజు సంతసించి రయమున నింటికిఁ, జనియె ధర్మరక్షఁ గని యటు కడు;"
ననిన భీష్ముఁ గాంచి యాధర్మజుం డడిగెను మహాత్మ! ఆపదను గనియును. 483

ఆ. వైశ్యవృత్తిఁ బూని పాపంపువ్యాపార, మందు విపుల్ఁ డుండనగునె?" యనిన
"నెంత చెడినఁగాని యెంతగడవకున్నఁ, జేయరానిపనులు చెప్పెద వినుఁ. 484

గీ. ఉప్పు మాంసము కల్లు కూ డెప్పుడు ఘృత, తైలముల్ నువ్వులున్ తేనె తగదు విక్ర
యింప నావుల నెద్దుల నెపుడు విక్రి, యింపఁగారాదు బ్రాహ్మణుఁ డేమియైన."

ఆ. "అధ్వరంబు గొప్పదగు నెప్పు? డధ్వరం, బునకు మిన్న యేది?"యనిన నృపుఁడు
భీష్ముఁ డిట్లు చెప్పె "విలువయైనది శ్రద్ధ, యధికదక్షిణయును నధ్వరముల. 486

ఆ. అధ్వరంబుకన్న నధికంబు తపమగుఁ, దప మటన్న దేహతపన కాదు
శమము దమము దయయు సత్య మహింసయుఁ, బట్టుదలను నిల్పువ్రితముకాని."

క. అన విని ధర్మజుఁ డడిగెను, "వినిపింపుము నాకుఁ బ్రీతిఁ బృథ్వీపతికిన్
జను నెవ్వరి నమ్మంగా, ననుపమమితుఁడిండు కలఁడె యవనీపతికిన్?" 488

ఆ. అనిన భీష్ముఁ డిట్టు లనియె "మృత్యువు రాజు, నమ్మకునికి నొరుల నమ్ము టధిక
మన్యుల నది యెన్న నపమృత్యువే యూను, నమ్మి నమ్మ కుంట నయము పతికి.

క. తనకున్ గీడయినను స, జ్జనపాలున కెవఁడు మేలు సమకూర్చుఁగొ యా
మనుజుండే మిత్రుండగుఁ, జన దాతని విడువ నెట్టిజనపాలునకున్. 490

ఉ. తమ్ములు నన్నలుం గలుగ ధాత్రిధవుండు సమాదరించి ని
త్యమ్మును వారి మేల్వాడయుఁ; దమ్ములు నన్నలె రాజుఁ జంపి రా
జ్యమ్ముఁ గొనంగఁ జూతు రది యంతయు నాత్మ నెఱింగి వారలన్
సమ్మతు లైనవారిగను జాతురిఁ జేసికొనంగ మేలగున్." 491

క. అన విని ధర్మజుఁ డడిగెను, "ధన మేవిధిఁ గొనఁగనౌను ధర్మాత్ముండౌ
జనపతి" యని యాతం డనె, "వినుమీ కథ యొకటి దాన విస్పష్టమగున్. 492

-: కాలకవృక్షేయ శ్లేష్మదర్శుల సంవాదము :-

సీ. వేయును గాలకవృక్షీయుఁ డనుముని; శ్లేష్మదర్శి యనంగఁ జెలఁగుచుండుఁ
గోసలభూపతి; కోరి యాతనియొద్ద, కే తెంచె ముని చేత నెసఁగుచుండ
నొక్కపంజర మందు నొక్కకాకం బుండె, నిది మూఁడుకాలంబు లెఱుఁగునంచుఁ
జెప్పుచుఁ దిరుగుచుఁ జెప్పె రాజున కిది, యతఁ డాదరించె నాయవనిసురుని

గీ. వీడుపట్టున కేఁగె నావిప్రుఁ డంత, దీనివలనను దనుగుట్టు తెలియు నెల్ల
రకు నటం చధికారులు రాత్రి యెట్లో, కాకమును జంపివేసిరి కపటమునను. 493

సీ. మఱునాఁడు విప్రుండు మహిపు నెట్లో చేరి, యతనినియోగులక్పితకపటము
వలనఁ జచ్చుటఁ గాకి తెలిపి యిట్లనియెను, "భూపాల! విను నేను పూర్వకుంభ
నీతండ్రిమిత్రుండ ఖ్యాతము నాపేరు, శ్లేష్మదర్శి యనంగఁ జెంతనుండి
నీతండ్రి మరణింప నే నేఁగి కానల, కచటఁ దపశ్చర్య నలరుచుండి

గీ. యిపుడు నీశ్లేష్మ మెఱుఁగంగ నిచ్చగించి, వచ్చి పురమందు నిలిచి నీవారు నీని
యోగులే నీకు ద్రోహంబు నొక్కమొగిని, జేయుచుండుట గ్రహియించి చెప్పుటకయి.

క. ఈవిధముగఁ జనుదెంచితి, నావలనఁ దిరికాలవేది నాకాకముచే
నావలఁ గీడగుఁ దమ కని, నీవారలు చంపినారు నిజముగ దానిన్. 495

క. ఇది మిథ్యాకాకము నా, కెదియున్ దుఃఖంబునీయ దిది చచ్చినఁ జె
ప్పెద వినుమ్ము నన్నున్, విదితంబగు నీకు నావివేకం బెల్లన్." 496

క. అని పూనగుచ్చినటు చె, ప్పెను దోహలఁగూర్చి యెల్ల వృత్తాంతంబున్
"కనక దయ యొకరినొకరిని, వెనువెంటనె శిక్షచేసి పియమందుమయా!" 497

క. అని చెప్పిన నట్టులె తా, నొనరించి నృపాలుఁ డుండె నున్నతకీర్తిన్
తనమంత్రిగ నొనరించెను, వినుతగుణాధికుని నతనిఁ బ్రియ మింపారన్. 498

క. ఇది విని ధర్మజుఁ డడిగెను, "ముదమున వచియింపు మంత్రిపుంగవుఁ డేయే
విదితగుణంబుల నొప్పిన, నొదవును రాజునకు లాభ ముర్వీస్థలిలో." 499

ఉ. "జ్ఞానపరుండు పౌరజనజానపదాప్తుఁడు సర్వకార్యసం
ధానమహాసమర్థుఁడును ధైర్యపరాక్రమశాలి కూరతా
హీనుఁడు శుద్ధచిత్తుఁడు మహీపతియం దనురాగభక్తులన్
మానసమందుఁ గల్గునభిమాని సముండును సర్వజీవులన్. 500

చ. సమముగఁ జూచుచున్ మిగుల సౌఖ్యము దుఃఖము నాత్మలోన ఖే
దముఁ గన కించుకంతయును ధాత్రిధవుండు తృణీకరించినన్
సముచితగౌరవం బొసఁగఁజాలినఁ దప్పులు మీఁదఁ బెట్టినన్
విముఖుఁడు గాక పొంగక చవిన్ ధరణీపతి సంస్తుతించినన్. 501

క. తమరంధ్రంబులఁ దొలఁచుచుఁ, గ్రమమునఁ బరరంధ్రవితతిఁ గనిపెట్టుచుఁ ద
న్నముచితభంగిఁ జరించుచు, సమయస్ఫూర్తిని గలట్టి చతురుం డగుచున్. 502

చ. వెలయు సుమంత్రి రాజునకు వేయువిధంబుల మేలుచేయు; న
ట్టులె నృపుఁడున్ బ్రియంబునఁ గడుంగడుఁ దీయఁగ మాటలాడుచున్
సలలితమందహాసమునఁ జక్కగ సంతస పెట్టఁగాఁ దగున్
సులభుఁడునై వ్రజన్ బ్రియతఁ జూపుచు మంత్రుల నెల్ల వేళలన్. 503

ఉ. ఇచ్చుట పుచ్చుకొంటయును నెంతయు మేలు నృపాలజాతికిన్
హెచ్చుగఁ బుచ్చుకొన్నఁ గడునింపగుమాటలు పల్కఁగన్నచో
నెచ్చట నెవ్వరున్ మదుల నింతయు నొచ్చుకొనంగఁబోరు సం
పచ్చయ మిట్లు పొందనగుఁ బార్థివుఁ డెంతయు జాగరూకతన్. 504

చ. అరయక పక్షపాత మిసుమంతయు సత్యపరాయణాత్ములౌ
ధరణిసురుల్ సహాయముగ దండన శిక్షలు నిర్ణయింపఁగా
వెరవు నృపాలుఁ డవ్వి ధర వేయువిధంబుల నుండుఁ జంపుటల్
చెర నిడుటల్ ధనంబులు విశేషముకొంటయు నిట్టు లాదిగన్. 505

ఉ. దూతను జంపరా దతఁడు దుందుడుకైనవచస్సు లన్న నా
దూతను జంపి యెంతటివ్రతుండగురాజును రౌరవంబుఁ జే
సేతఁగనున్;గులంబు మతి శీలము నేర్పును మాటపొందికల్
నీతి వివేకధైర్యములు నిర్మలదూతగుణంబు లౌ నిలన్. 506

చ. కొడుకులనైన నమ్మ్న టది కూడదు రాజున కెట్టివేళలన్
బుడమిని; నమ్మ్నచోఁ దొలఁగిపోవును సంపదలెల్ల; నమ్మ్నిన
ట్లొడయఁడు తా నటింపవలయున్ శుభమిచ్చ నదే సదా కడున్
బుడమివిభుండు పుత్త్రులను భూవ్రజ నిట్టులె చూడఁగా నగున్. 507

చ. వెడలుపు లోఁతునుం గలిగి విస్తృతమై దృఢమై కడుంగడున్
పొడవును గల్గు నాపరిఖఁ బొల్పగుకోటను గట్టి గట్టిగాఁ
గడు వెలయంగ వాకిళులు కావలికాండ్రి బలాఢ్యు లుండఁగాఁ
బుడమిధవుండు పట్టణము పొల్పుగఁ గట్టువలెన్ దృఢంబుగా. 508

మ. స్తుతియింపందగుసౌధరాజములతో సొంపారు వీథుల్ సువ
స్తుతతుల్ లభ్యములైనయంగడులు సంశోభిల్ల నత్యంతమున్
వ్రితులున్ సజ్జనులైనపౌరజనముల్ ప్రఖ్యాతధాన్యాదిసం
తతులున్ మేలిఘృతాదికం బగురసద్రవ్యంబులున్ గొల్లలై. 509

మ. విలసిల్లంగను యోధముఖ్యులు మహావిద్వాంసులున్ దూతము
ఖ్యులు వేశ్యల్ పరివారముల్ వెలయఁగా నొప్పారఁగా నుత్సవం
బులు నిత్యంబు విరాజిలన్ వలయు సంపూర్ణంబుగాఁ బట్టణం
బులు తద్రక్షణ కట్టుదిట్టముగనే భూపుండు కావింపనొ, 510

శా. చారిత్రాత్మక మైన గ్రామములు శశ్వత్ఖ్యాతమౌ చోటులున్
పేరుంగాంచినతీర్థరాజములు సద్వీరాళి యాధీనమై
యారాధింపఁగ వర్ణధర్మములు న్యాయం బెల్లెడన్ జొప్పడన్
ధీరాగ్రేసరుఁ డైనభూపతి సదా తీర్పంగనొ నెంతయున్. 511

శా. గ్రామగ్రామజనుల్ పురీవరజనుల్ కష్టంబు నష్టంబు తా
మేమాత్రంబును చోరసంతతులచే హీనుల్ మదోన్మత్తులౌ
సామాన్యప్రజచేతులం బడనటుల్ సంరక్ష గావింపఁగా
నే మాన్యాత్మధరాధిపుండు నిరతం బానంద మొప్పారఁగన్. 512

క. సంపద లనఁ బశువులె పశు, సంపదలను బెంపవలయు క్ష్మావతి మిగులన్
సొంపుగఁ బోచుచుఁ దత్పశు, సంపదలను బెంచు శూద్రజాతిని దయతో. 513

చ. అరయఁగఁ గర్షకోత్తములు నట్టులె వర్తకులన్ సమస్తమౌ
సిరులకు నాటపట్టులు ప్రసిద్ధపుగోవులు వానిరక్షకుల్
కరుణకు గౌరవంబునకు క్ష్మావతి కెవ్వఁడు నర్హులౌట నా
దరమున వారు నొవ్వనటు ధాన్యధనంబులు పొందఁగానగున్. 514

చ. పులి తనకూనలం దినెడిపోలిక రాజు ప్రజాధనంబు వి
చ్చలవిడిఁ గైకొనందగదు సక్రమవృద్ధి గడింపఁగాఁ బ్రజల్
సలలితభంగి వారివగుసంపదలం దొకభాగ మెంతయో
మెలఁకువ గైకొనందగును మేలగు దానన యిందు నందునన్,

చ. అనవతరంబు దుష్టులయి యార్తిని గూర్చెడువారిఁ బట్టి దం
డనము విధింపఁబోయెడియెడన్ బలిమిన్ ధనముల్ గొనం దగున్
కనికరముంచి దండ్యులను గాదని చాల నసూయ గాంచుచున్
ధనికులపట్ల వారిధనధాన్యములన్ గొనరాదు బల్మిమై. 516

చ. ధనమిది యెన్నిరీతులనొ ధాత్రిధవుం డిలఁ బోఁగుచేసినన్
చెనటుల కాధనంబులను శీఘ్రమె మిక్కిలి చల్లివేసినన్
గనునది యేమిఁ? రక్షణముకంటెను సద్వ్యయమే ఫలంబగున్
ధనముల ప్రోఁగుచేతకును ధర్మవథంబున నెట్లు చూచినన్. 517

గీ. మును పుతథ్యుఁడు మాంధాతృభూవరునకు,హితముగా రాజధర్మంబు లెన్నో చెప్పె
వానిసారంబు నీకు నేఁ బలుకవాఁడ, ధర్మజా! విని చేయుము తత్పరతను. 518

క. "ధర్మంబున ధనలాభము, ధర్మంబున భూతవృద్ధి తనరును గానన్
ధర్మనిరతుండు రాజయి, ధర్మోపార్జనము చేయుఁదగు నిత్యంబున్. 519

చ. తెలియుము ధర్మసంజననదేశము విప్రకులంబు కావునన్
సలలితభంగి వారలను సత్కృతులన్ దనుపంగ శ్రేయమా
చెలఁగ నసూయ వారలను సీత్కృతిచేసి విరోచనాత్మజుం
డెలమి నశించినన్ బలి మహీసురుఁ గొల్చి విభూతులం గనెన్. 520

క. సిరికిన్ ధర్మంబునకున్, ధరిణిని జనియించె సుమ్ము దర్పము దానన్
సురలు మునీంద్రులు చెడుదురు, దరిచేరఁగనీయరాదు దానినరపతుల్. 521

క. పరనారీగమనాదిక, దురితంబుల రాజు చెడును తొలఁగును శ్రీయున్
ధరణీప్రజ బాధలుపడు, నరులు జయించెదరు కాన నవి వల దెపుడున్. 522

-: వసుమన వామదేవ సంవాదము :-

క. వినుము మును వసుమనుం డను, జనపాలున కెఱుఁగఁజెప్పె క్షత్రియధర్మం
బును వామదేవుఁ డన్ముని, వినిపింతును సంగ్రహమ్ము విఖ్యాతమ్మున్. 523

చ. తలఁపఁగ ధర్మసిద్ధి శతథా యధికంబగు నర్థసిద్ధికిన్
గలిగిన ధర్మసిద్ధి యధికంబగుకీర్తియు సద్గతుల్ సదా
కలుగును; నర్థసిద్ధికొఱకై నరపాలుఁడు ధర్మహీనతన్
నిలిచిన రెండు నాశమగు నిక్కము పై నరకంబు కల్గెడిన్. 524

ఉ. లాభము కోరఁగానగు నిలాతలనాథుఁడు ధర్మముఖ్యమా
లాభము మార్గశుద్ధి యగులాభము పెద్దలు మెచ్చులాభమున్
లోభము లేనిలాభమును లోలత యింతయు లేనిలాభమున్
లాభ మనంగ దుష్టధనలాభము కాదు తలంచి చూచినన్. 525

చ. తలఁపగ సామభేదముల దానము దండములన్ చతుర్విధం
బు లగునుపాయముల్ వినుము పొల్పుగఁ జూపుట యెట్లో సర్వమా
బలములు తుష్టిమై వెలయుపట్టున దండముచేత శత్రులన్
గెలుచుట సాధ్యమౌను ధరణీపతికిన్ శుభలాభవృద్ధిగన్. 526

చ. అనునిమిషంబు వేఁచెడునహంకృతియున్ మతి తీవ్రకోపమున్
గననినృపాలవర్యునకు గౌరవమున్ శుభమున్ యశస్సు ని
చ్చును గన సామమార్గము విశుద్ధత సాటినృపాలుముందటన్
వినుతము నైనమార్గ మిది విశ్రుతి రాజున కిచ్చు నెంతయున్. 527

శా. దానోపాయము నూనఁగా వలయు నౌద్ధత్యంబునన్ శత్రువుల్
నానాశక్తిసమన్వితుల్ వరగుచో నష్టంబె చేకూరినన్
దీనత్వంబున సైన్య మున్నయెడలన్ భేదంబులం గల్గి సై
న్యానీకంబులు దుర్దశం గనునెడన్ ధాత్రీధవుం డెంతయున్. 528

క. త్రివిధోపాయము లెట్టులు, చవి గానియెడన్ నృపాలచంద్రుఁడు పిదపన్
పవిమలభేదోపాయము, న విరోధులఁ గూల్పవలయు న్యాయం బది యా. 529

ఆ. శుక్రనీతి చెప్పు శుభద మైదవయుపా, యం బుపేక్ష యనఁగ నలరు నదియె
రిపులు పోరువేళ నిపుణత చూపుచు, చూపనగు నుపేక్ష సొంపుమీఱ. 530

-: సమర నీతి :-

క. అన విని ధర్మజుఁ డడిగెను, గనికరమునఁ బ్రీతిఁ జెప్పఁగా రణనీతిన్
విను మని భీష్ముం డిట్లని, వినిపించెను సమరనీతి విస్పష్టముగన్. 531

చ. "శరణనువాని వందనము సల్పినవానిని భీతిచెందుటన్
బరుగిడువాని వెన్నొసఁగి భ్రాంతిని బోయెడువాని ఖడ్గమున్
గరముననుండి జాటివడఁగాంచినవానిని భగ్నశస్త్రినిన్
తురగము వ్రాలువానిఁ బరుతోడను బోరెడువాని శాత్రవున్. 532

ఆ. చంపఁదగదు మిగులఁ జచ్చుఁ మే లంత, కంటె ధర్మసమరగతిని నృపుఁడు
పాటిసేయవలయు బహువిపాస్త్రిప్రియో, గమున రిపుని గెల్చి కను నరకము. 533

క. తనకొఱకుఁ బోరునృపతుల, ననవరతము రక్ష సేయ నవనీపతికిన్
వినుతం బగుధర్మము దా, నిని జేయనివాఁడు కాంచు నిరయంబుఁ గడున్. 534

క. అరులపయి నెత్తి వారల, పురములు దహియింపరాదు పొరపడియైనన్
మతి యది తప్పనిసరి యగు, తరి విడువుము విపత్తి దేవతానిలయంబుల్." 535

క. అన విని ధర్మజుఁ "డకటా!, కన నెంతటినృపునికైనఁ గలుగును నరకం
బనుమానము కలుగదు కా, వున రాజ్యము నేలఁజాలఁ బొందెద శాంతిన్." 536

చ. అన "నటు కాదు పోఁచి శరణాగతులన్ ధరణీసురప్రజన్
వినుతము గాఁగ యజ్ఞములు పెక్కు లొనర్చియుఁ బుణ్యసంతతిన్
గననగు యుద్ధరంగమున క్షత్త్రియపుంగవుఁ డీల్గి యెట్టి స
జ్జననుతలోక మందునొ యశంబును గాంచునొ విన్మ చెప్పెదన్. 537

-: శక్రాంబరీష సంవాదము :-

ఉ. జన్నము లెన్నొ చేసి కని స్వర్గము శక్రునియొద్ద దివ్యకాం
తి న్నెగడొందు స్వీయభటు దివ్య సుదేవుని జూచి యంబరీ
షోన్నతభూవిభుం డనియె "నోయి! సురేంద్ర! యితండు నాభటుం
డెన్నఁగ యజ్ఞయాగముల నేమియుఁ జేయఁగలేదు ధారుణిన్. 538

క. నా కన్న మిన్నయయి యీ, నాకంబున నున్నవాఁడు నవ్యోన్నతితో
నేకారణంబ?" నంగను, నాకేశుఁడు పలికె నిట్లు నరపాలునితో. 539

సీ. "దముఁ డన్నవాఁడు సదముఁ డన్నవాఁడు వి, దముఁడన్నవాఁడును దైత్యవరులు
నీ పయి నండెత్తి నీరాజ్యముం గొన, నేతెంచువా రయి యెల్లప్రజల
బీభత్సులం జేయఁ బెల్లుగ నీతని, వీరసుదేవుని బ్రియము మీఱఁ
బంపితి వసురుల భంగింపు మని యీతఁ డేఁగి దైత్యులఁ జంప నేరితరము

గీ. కా దని గ్రహించి సేన నిష్కారణంబు, నాశమగు నని త్రిప్పి సైన్యమును బంపి
శివునిగుఱియించి తపమును జేసె నతఁడు, తల నొసఁగఁ గోసి కత్తి చేతన్ ధరింప.

గీ. అభవుఁ డరుదెంచి వాని సాహసము నాఁపి, దివ్యరథమును జాపము దీప్తములగు
నస్త్రకోటుల నిచ్చి రణాంగణమున, గెల్వుమీ పాద మిడకుము క్షితిపయి నన. 541

గీ. చని సుదేవుండు శత్రుల సంగరమునఁ, దాఁకి సదముని దముని భూతలముపైని
క్షణములోనన పడఁగొట్టిజయముఁగాంచె, నుండిపడివచ్చెవిదముఁడుద్దుండుఁ డగుచు.

ఉ. ఆతనితోడఁ బోరునెడ నక్కట! కర్మము చాల కాతఁ డీ
భూతలమందుఁ గాల్నిలిపెఁ బొల్పతి చచ్చెను జంపి శాత్త్రివున్
భీతి తొలంగె శత్రివులు వేగమె నాయకహీను లౌటచే
చేతములందు ధైర్యమును శ్రేయము దక్కరి పాఱిపోవుటన్. 543

గీ. చంపి నిశ్శేషముగ శత్రిసంతతులను, పూజ్యముగ నిల్పి నీదగురాజ్యరమను
భూజనంబుల కొసఁగి పరిమోదలహరి, చచ్చి రణమున నుత్తమస్వర్గ మందె. 544

మ. రణయజ్ఞంబున కెట్టియజ్ఞములు ధర్మజ్ఞా! సమంబౌనె? కా
వున నీతండు మహోన్నతస్థితి నిటుల్ పొందెన్ దలంపంగ; మున్
జనకుం డాజిఁ బ్రితర్దన పరిముఖుతో న్యాయంబుగానైన సై
న్యనికాయంబుం గని చూపి స్వర్గనిరయాఖ్యల్ గన్న లోకంబులన్. 545

గీ. మొదటిది తలంప నత్యంతపుణ్యతమము, సకలభోగవితానమహాస్పదంబు
నతిమనోహరకాంతాసమాశ్రయంబు,. రెండవది దుఃఖనిలయంబు శ్రీరహితము."

క. అని చెప్పఁగఁ గని వీరులు, వెనువెంటనె యుఱికి సమరవీథిని జయమున్
గొని గనిరి పుణ్యగతులను, కనుక రణాంగణమునందుఁ గననగు శుభముల్. 547

క. సమరోత్సాహము తెగువయు, విమలస్వర్గపదంబు వీరజనులకున్
సమరార్హులు సుక్షత్త్రియు, లమలము తజ్జాతి భూమి నరయఁగ నెపుడున్. 548

క. వగఱిపయి నెత్తవలయును, దగ వేసవిమొదట సస్యతతి పండునెడన్
సుగమముగ జయముఁ గొననగు, నగణితచతురంగబలము నది నడపి కడున్. 549

క. ఏనుఁగువలె నంగంబులు, జానగువారలును సింహశౌర్యము వ్యాఘ్రీ
నూనభయంకరతయుఁ గల, మానిసులున్ యుద్ధకార్యమగ్నులు సుభటుల్. 550

సీ. మును బృహస్పతి పల్కఁ గని యింద్రు శత్రుల, యెడలఁ బ్రవర్తించునేర్పుతీరు నిటు
చంపఁగా నొంపఁగా శత్రులఁ దరి వేచి, యుండుట లెస్స రిపూత్కరంబు
నమ్మినట్లు నటించి నమ్మకుండుట లెస్స, శత్రిపత్రిజల్ విన సాంత్వనములఁ
బలుక మేలగు; శత్రివులకు ప్రొక్కియునై నఁ,గాలంబు కామిని గలియఁబడక

గీ. సమయ మరుదెంచినప్పుడే చంప మేలు,ధైర్యమును దర్పమును రెండుతప్పలె యగు
వలదు పెక్కురతోనొక్కవరియెపగ ని,తాంతమొకొక్కనినెగెల్వనెంతియుఁదగు.

-; కాలకవృక్షీయ శ్లేమదర్శుల సంవాదము :-

సీ. భూమీశుఁ డొక్కఁడు శ్లేమదర్శి యనంగఁ, బరగుఁ గోసలరాజ్యపాలనమున
నతఁ డోడెను నిదేహపతిచేత వనమున, కరిగి యొక్కప్పుడు నాత్మమంత్రి
గా నుండి శాంతిని గని వనంబున కేగి, తపమొనర్చి నితాంతధన్యుఁడైన
కాలకవృక్షీయుఁ గడు నాశ్రయించి బో,ధింపు మనంగను దేరి యతఁడు

గీ. పలికె నిట్లని "యర్థముల్ కలిగినపుడె, స్థిరము లవి కా వటంచును దెలిసినయెడ
నష్టపడి వాని దుఃఖంబునన్ మునుంగఁ, డేది యెట్లైనను జలింపఁ డిల నరుండు. 552

క. ఈవని కాదనుకొన నగు, నావనియే; యగు నటంచు నాసపడంగా
నావని కా; దీరెండిట, నేవగిదిని నుబ్బ కలఁక యీఁగుట మేలా. 553

చ. తనకు శరీరదాత లగుతల్లియుఁ దండ్రియుఁ జచ్చునప్పు డే
జనుఁడును నూఁతకుండఁడు స్వశక్తికి మించి సమస్తవైద్యముల్
పనిగొని చేయఁజేయు మఱి వారిని గాచుకొనంగ శక్తుఁడే?
ధనములు మిన్నలే యిఁక నితాంతవిషాదము వాని నిచ్చునే? 554

చ. జరిగినదానికోసమయి సంతత మేడ్వక యించుకేనియున్
జరుగఁగఁబోవుదానికయి సంతతవాంఛను ప్రుగ్గఁబోక యీ
శ్వరుఁడు లవం బొసంగినను జాలునదే పదివే లటంచు సం
బరపడి యెవ్వ డేమి భగవానుఁడు చేసిన సంతసింపనౌ. 555

చ. అరయఁగ నెంత బుద్ధిని బృహస్పతియైనను బాహువీర్యసం
భరితుఁడె యైన నిల్పుకొన వచ్చునె సంపదలన్ స్థిరంబుగా?
సిరు లతిచంచలంబు లని చెప్పిన పెద్దలు వెఱ్ఱులే? కనన్
సురుచిరధీరు లేమయిన సొక్కరు సోలరు రాకపోకలన్. 556

క. కోరక ధనములు పోయెడు, నారీతినె కోరుకొనక యఖిలం బబ్బున్
శ్రీరాముని దయచేతనె, సారం బిది యెఱుఁగఁ గనరు సంతాపంబున్. 557

ఉ. చేరును లక్ష్మి మానవునిచెంతకు నంతఁ ద్యజించు నాతనిన్
సారసమస్తసంపదలు చయ్యన నష్టములౌను జూడఁగాఁ
జేరుట వీడుటల్ సహజసిద్ధగుణంబగు సంపదాళికిన్
ధీరులు సంచలింపరు మదిన్ లభియించినఁ బోయినన్ సిరుల్. 558

క. ఉపశమనం బని దీనిని, నృపవర! పల్కఁదురు రాజనీతి వచింతున్
కృప వినుము శ్రద్ధగని నీ, విపు డద్దానిని వహింపు మిల జయమునకై. 559

ఉ. శాంతి వహించి యెంతయును శత్రువుసేవ యొనర్చియైన న
శ్శాంతము సందుచూచుచునె సన్నిధి నుండి వధింపఁగానగున్
వింతగ మంత్రివర్ధతినొ భేదము గొల్పియొ బందిపోటుసి
ద్ధాంతముచేతనో రిపువధం బొనరింప నగున్ నృపాలకా! 560

క. అందమగునాఁడువారిని, బొందుగ మాయలను బంపి మోసముచే నా
సుందరులచేతఁ జంపిం, పందగు శాత్రివుల” నన్న ముని గనుఁగొనుచున్. 561

క. నరపాలుఁడనియె “దేవా!, దురితోపాయముల నొల్ల దుష్టులలైనన్
పరిపంథిజన” మనంగను, పరితోషము నంది మునియు భవ్యాత్ముండై. 562

చ. పిలిచి విదేహరాజును వివేకము కల్గఁగ బోధచేసి సం
ధిలగను జేసి సంధిని మదిన్ పగ యెంతయుఁ బాపి వారి మి
త్రుల నొనరించెఁ గోసలుని దోఁకొనిపోయి విదేహరాజు పెం
డిలి యొనరించి కూఁతునిడి డెప్పర మైనప్రియం బొనర్చినన్. 563

క. ఇరువురు సంబంధులునై, పరగిరి వైరంబు విడిచి భావింపంగా
ధరణి జయాపజయంబులు, మఱి మదదుఃఖములు సము మాన్యనృపునకున్. 564

క. పరివారజనంబుల నం, దఱఁ గడు గౌరవముతోడ ధరణీపతి సం
బరమునఁ జూచుచు వారలఁ,గరమున్ గడుసరిగ బనులఁ గని కొనవలయున్. 565

చ. "తనరు ననేకమై పరమధర్మమహీరుహ శాఖ లన్నిటిన్
గొనఁగ నసాధ్యమౌను నృపకుంజరుఁ డెంతటివానికిన్ గృపా
వినుత! పరిధానధర్మములు ప్రీతిగఁ దెల్పుము నా" కనంగ నా
తని కనియెన్ మహాత్ముఁడును ధార్మికపుంగవుఁ డైనభీష్ముఁడున్. 566

క. "జననీజనకులు గురుఁడును, ననవరతమ్మును నితాంత మర్చ్యార్హులు వా
రిని దృప్తిపఱిచుచుండుఁ బె, మనుజుని కిహపరసుఖాదిమహితస్థితియౌ. 567

ఆ. ఆగమత్రయమును నగ్నిత్రయంబును, దేవతాత్రయంబు పావనములు
శ్రీకరంబగుఁ గన లోకత్రయము వీని, కంఁటె జనని మిగుల గౌరవార్హ. 568

క. దివియందున భువియందునఁ, బ్రవిమలజననీపదాబ్జపరివస్య యొన
ర్చువివేకి సుఖించును గను, నవిరళగౌరవము పొందు నఖిలశుభంబుల్. 569

క. జనకునిఁ బూజలఁ దనిపెడి, తనయుఁడు మఱి గురుని గొలుచుధన్యాత్ముండున్
గను నల్లె సకలశుభములు, విను సంశయ మిందు వలదు వీసంబైనన్. 570

చ. సముచితధర్మసంపుటిని సత్యము పల్కఁ బె చాల శ్రేష్ఠమౌ
ను మహితపాప మెన్నఁగ జనుండు వచించుఁ బెయౌ నసత్యము
త్తమగుణ! ధర్మసూక్ష్మము నుతంబుగ నీకు వచింతు నెంతయున్
విమలమనస్కతన్ దెలిసి విశ్రుతభంగి సమాచరింపుమీ. 571

ఆ. ఒకనియర్థము నటు లొకనిప్రాణంబును, నపహరింపఁజూచునఘయుతునకు
సత్యమే వచించి చాల పావంబును, గాంచు నరుఁడు; పల్కఁగాదు నిజము. 572

ఆ. పాపహృదయుఁ బట్టి పరిమార్చునెడలను, పలుకుబొంకునకును గలుగు సత్య
గౌరవంబు; సాధుఁ గసివసంగఁగఁజేయు, సత్య మిచ్చుఁ గడు నసత్యఫలము. 573

ఆ. భూతహిత మొనర్చు బొంకులే సత్యముల్, భూతహానిఁ గూర్చు నాతతమగు
సత్యములు నిజం బసత్యముల్ తెలియుము, బుద్ధి వలయుఁ దెలియ భూతహితము.

సీ. సకలవర్ణాశ్రమాచారముల్ కడు శ్రద్ధఁ, బాటింపఁగలిగినభవ్యయశులు
విషయసుఖాదులు విడిచినవారును, శక్తులై సైఁపంగఁజాలువారు
అతిథిపూజాపరు లధ్వయనాసక్తు, లగ్నిహోత్రాదుల నాచరించు
ధన్యులు సత్యవ్రతపరాయణులు సాధు, పోషకులును రణంబునను బోరి

గీ. యెవుడు వెన్నీనివారును గృపకొఱకయి, హరిని నిత్యముఁ బూజించునట్టిభక్తు
లఖిలపాపావళిం బాసి యలరఁగలరు, హరి కటాక్షించుచుండును నట్టివారి. 575

క. హరియే మిత్రుఁడు బంధుఁడు, హరియే నీవనులఁజేయ నపరిమితదయన్
దురితంబు లన్న వెట్టులు, వరధర్మజ! కలుగు నీకు భావింపంగన్ ? 576

క. ఇందాఁదు లజుఁడు నెవ్వని, సాందకృపం గోరి చేసి సంస్తుతు లెవనిన్
మందు సుఖంబుగ నట్టియు, పేందుని స్మరియించువారి కెప్పుడు శుభమా." 577

క. అన విని ధర్మజుఁ డిట్లని, వినయంబున నడిగె భీష్మ వినిపింపఁగ సా
మ్యు నసామ్యుని నెట్టులు ధరఁ, గసపెట్టఁగ సాధ్యమగునొ కరుణ దలిర్పన్. 578

-: పెద్దపులి-నక్క కథ :-

క. అన భీష్ముం డిట్లనియెను, "వినిపించెద నొక్కకథను విన నీ కది నీ
మనమునను గల్గుసంశయ, మును దీర్చు"నటంచుఁ బలికె మోదంబారన్. 579

క. "అనఁగా ననఁగా పురికా, ఘననగరం బేలుఁ బౌరికఖ్యాతుఁడు భూ
జనపతి కడుఁ గూరుండై, మని చచ్చినపిదపఁ బుట్టె మహి జంబుకమై. 580

క. ఐనను దొలుతటిజనన, జ్ఞానముఁ గని హింస యేమి సలుపక తిన కిం
తేనియు మాంసము రాలిన, వానిని ఫలవత్రితతి భక్షించి మనున్. 581

క. "నక్కల మగుమున కిట్టివి, యెక్కడివ్రితములు శ్రిమించి యిత్తుము పుల్కల్
చక్కగఁ దిని బ్రితుకు" మటం, చక్కడినక్కలు వచింప నది యొల్ల దహా! 582

ఉ. అంతట నొక్కపెద్దపులి యచ్చటికిన్ బలుతెంచి ప్రీతి న
త్యంతముఁ జూపి "సౌమ్యుఁడ వటంచు నెఱింగితి నిన్ను నీవు నా
చెంతనె యుండిపొమ్ము సుఖసిద్ధిగ నీకును నాకు బాంధవం
బెంతయు మేలుగూర్చు ననుఁ నెప్పుము తీర్పుము దిద్ది శిక్షణన్. 583

ఆ. క్రూరజంతు వన్న ఘోరాపవాదంబు, నాకుఁ గలదు దాని నీకుఁ బాప
నగు" నటన్న నక్క యనియె నిట్టులు "వ్యాఘ్రి, రాజమా ! యిదేటియోజనంబు?

ఆ. లోకభోగములను నా కపేక్షయె లేదు, లేక నీదుసేవ యేకరణిని
జేయువాఁడ? పోని శ్రేష్ఠపరోపకా, రంబున కని యన్న సంబరంబె. 585

గీ. కాని నీవారల కసూయ గలుగు దాన, నీకు నాకును బాధలు నిత్య మకట!
వారు కల్పించుచుందురు దారుణముగఁ,గొఱివితోడను దలగోఁకికొనను నేను. 586

ఆ. కాదు కూడ దందువా? దయ శపథంబు, చేయు మొకటి యెంత చెప్పిచెప్పి
చెవులు కొఱుకఁ గన్న మివుల నీవారలు, వారిమాట చేయనేర ననుచు." 587

క. అనఁ బులి యట్లే యని చే, సెను శపథము రెండు గలిసి చెన్నారంగన్
కనియె నసూయ మృగంబులు, కనఁగందురు ఖలు లసూయ క్షణమాత్రిములో.

చ. పులి తినుమాంసఖండములు పొల్పుగ దొంగిలి యామృగంబు లిం
పులు గులుకంగ నక్క యవి పూర్ణముగాఁ దినుచుండె నట్లు దొం
గిలి యని చెప్పెఁ బెద్దపులికిన్ దొలి నమ్మిక నమ్మెఁ బిమ్మటన్
బులి వధియింప నక్క నొకపోటున నాజ్ఞయిడెన్ క్షణంబునన్. 589

గీ. పెద్దపులితల్లి యిది విని వేగిరంబె, వచ్చి తనపుత్రిఁ గనుఁగొని వత్సలతను
"ఇంతపనిచేయ ధర్మమా నే? కుమార!, భృత్యకపటక్రియల్ నమ్మి సత్యము లని.

చ. పుడమిని బుద్ధిమంతుఁ గని బుద్ధివిహీనుఁ డసూయచెందు నె
క్కుడు సిరులన్ గడించునరకుంజరుపై ధనహీనుఁ డందెడిన్
కడునిడుమచ్చరంబు తనుకాంతుల నొప్పెడునందగానిపై
నెడ నెడ మచ్చరంబుఁ గను హీనకురూపి నిరంతరంబుగన్. 591

గీ. నక్కకతమున నీవు పెంపెక్కినావు, హితములెన్నియొ యదిచేసె హీనుఁడవయి
కడుఁ గృతఘ్నతఁ జూపంగఁ గడఁగినావు, స్వీయభృత్యాధములచెప్పచేఁతలఁ బడి.

చ. మనదగుజంతులోకములమాట యటుంపుము మర్త్యులందె నే
ర్పును గనుపర్చుమంత్రివరు మూర్ఖులు చూచి సహింపలేక రా
జున కెటులో దురుక్తులను సొంపుగఁ జెప్పి కలంతి బుద్ధి పా
ఠ్యున కివి యెక్క వజ్రునకు సొంపగు దాన నశించు నాతఁడున్." 593

చ. అన విని బుద్ధితెచ్చుకొని యాపులి నక్కను బిల్వఁబంచి నే
ర్పునఁ గడుఁ గౌఁగిలించుకొని బోరన నశ్రులు రాల నేడ్చినన్
గనియును జాలి జంబుకము గట్టిగ నిట్లని పల్కె దానితో
"మును పటు భాస యిచ్చియును మూర్ఖుల నమ్మితి వట్లు బేలవై. 594

ఉ. నీదగుశ్లేష మెంతయును నిర్మలబుద్ధిని గోరునాకస
మ్మోదముగాఁ గృతఘ్నతను మూర్ఖతఁ జేసి మహోవమాన మీ
మాదిరిఁబల్క వెట్టినొకొ మాటికి మాటికి నమ్మి నేఁ జెడన్
గా దిఁక బోయి వచ్చెదను గాంచ రవంతయు వాంఛ దేనిపై." 595

క. అని వల్కుచు గోమాయువు, చనియెన్ వెనుదిరుగఁబోక చని దీక్ష మెయిన్
వినుతానశనతపంబులఁ, జనియెన్ బహుపుణ్యజనులు చనుజగమునకున్. 596

ఆ. బక్కచిక్కియున్న నక్కయే కానిమ్మ్ము, చక్కనైననీతి నిక్కముగను
బోధచేసె దానిబోధంబు నీకును, పాటిసేయనగును బహువిధముల. 597

గీ. తలఁప నాలస్య మసహాయతయును బనికి, రావు నృపతికి; తొల్లి యుష్ట్రంబు మిగులఁ
దపమొనర్చి మెప్పించెను ధాత నతఁడు, కోరు మేదైన వర మనఁ గోరుకొనియె.

గీ. తెలివితక్కువయుష్ట్రంబు దీర్ఘమైన, మెడను బ్రహ్మ యొసంగె నమేయకృపను
నూఱుయోజనములమేర చేరు నదియుఁ, దనరు నుష్ట్రంబు నసహాయతనునము. వన

క. తనమెడ నొకనాఁ డుష్ట్రం, బనుసమముగఁ జూఁపి మేయునఁతటిలోనన్
బెనువాన వచ్చి కురియఁగఁ, దనతల యొకగుహాను జొనిపి తగ నిదింపన్. 600

ఆ. ఒక్కనక్క యాలినక్కతో నాఁకట, మిక్కుటముగ నలఁగి సుక్కిక్కి సుక్కిక్కి
వచ్చి యచటఁ జూచి ముచ్చట నా యుష్ట్రి, కంఠముఁ గొఱుకంగఁ గడఁగె నంత.

ఆ. మాంసఖండములును మఱి రక్త వాహినుల్, తినుచుఁ దాగివి క్రుత్తుఁ దీర్చుకొనియె
నింతలోన నుష్ట్రి మెంతయు నిర్గత, ప్రాణయయ్యె నెల్ల ప్రాణ వీడి. 602

క. కావున నసహాయత్వం, బేవారికినైనఁ గూడ దిల; రాజులకున్
గావలె సహాయసంపద, నీవు గడింపుము చెలంగ నిరుపమకీర్తిన్. 603

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినిపింపుము మిగులబలము వెలసెడిరిపుతో
డను నెట్లు నెగడు టనఁగా, వినిపించె నదీవయోధివిశ్రుతగాథన్. 604

–: నదీసముద్రసంవాదము :–

సీ. వారిధి తనప్రియభార్యలం గూడి తా, నిష్టగోష్ఠిని నుండి యెలమిమీఱఁ
"బ్రియనదీసతులార! పెద్దవృక్షంబులు, మీమీతటంబుల మిగుల వెలసి
మీరు పొంగుచుఁ బాఱి మిక్కిలి దృఢములే, యయ్యాను విఱిగి వాహంబునందుఁ
బడిపోవుచుండును ప్రబ్బలిచెట్లుమా, ర్తిము నిల్చి యుండుఁ గతమ్మునఁ జెప్పుఁడు

గీ. వేతసము లన్న మీకేల ప్రియముకలిగె?, వశము కాదొకో వానిఁ గూల్పంగ మీకు?
పెద్దవృక్షంబులకు ముందు వేతసంబు, లెంత? యల్పము లౌఁగదా వింతఁ జెప్పుఁడు."

చ. అన విని గంగ యిట్లనియె "నంబుధిరాజ! మనోహరా! ప్రియా!
అనుపమవృక్షరాజచయ మంది మదంబును నమ్రిభావమున్
గనక నశించు వేతసము నమ్రిత చూపి ప్రవాహవేగ బా
ధను గన దాపయిన్ నిలుచు ధన్యతఁ బూర్వమహోన్నతస్థితిన్. 606

చ. అరులమహోద్ధతిం గనియు నాత్మబలంబు నెఱింగి మూర్ఖతన్
దురమునకున్ బదంబులను దువ్వక నమ్రిత దాఁటఁగానగున్
కరమును సంకటస్థితిని క్షత్రియపుంగవుఁ" డన్న నంత ధీ
వరుఁ డగుధర్మజుం డడిగెఁ బల్కఁగ నీచులచిత్తవృత్తులన్. 607

–: కుక్క నీచత్వముం దెలుపు కథ :–

చ. అనఁగనఁగా వనంబున మహాత్ముఁ డొకండు తపంబుచేయుచుం
డెను మృగసంతతుల్ మనుఁ గడింది విరోధము మాని యర్మిలిన్
శునక మొకండు నమ్మకము చూపుచు మానిహృదంతరంబునన్
గని యొకయుత్తమస్థితిని గాననమందుఁ జరించుచుండఁగన్, 608

ఆ. ఒక్కడు వ్వెదిర్చి కుక్కను గఱవఁబో, నది మునీందుర్కిడకు నరుగుదెంచెఁ
బరుగున నతిభీతిఁ గరుణాళువై యతం, డాక్షణంబె తెలిసి యాంతరమున. 609

గీ. కుక్క నొనరించె దువ్వుగా నక్కజముగఁ, దోఁకముడిచెను మొదటిదౌదువ్వు భీతి;
ఇటులె మఱియొక్కనాఁ డింటి కేఁగుదెంచెఁ, బరుగుపరుగున శునకంబు కరము భీతి.

క. వెనుదవులఁ బెద్దపులి యది, కని ముని వ్యాఘ్రిం బొనర్చెఁ గరుణను గుక్కన్
గని దీని మొదటిపులి భీ,తిని బాఱెను వెనుకఁ జూడఁదివురక మరలన్. 611

గీ. మదగజంబును జూచి భీనుంపుభీతిఁ, బాఱుదెంచినకుక్క నాపాఱుఁడు కని
మదగజంబును జేసినమొదటిగజము, దీనిఁగని భీతితోఁ బాఱెఁ దెగువలేక. 612

శా. సింహం బొక్కటి కుక్కనుం గవియఁగాఁ జేరన్ భయభ్రాంతితో
సింహంబుం బొనరించెఁ గుక్క నతఁడున్ శీఘ్రింబె యాసింహ మీ
సింహంబుం గని పాఱిపోయె మిగులన్ జిత్రింబుగా మానిరా
ట్సింహుం డీకిర్రియ నీచకుర్కురముపైఁ జెందెన్ గృపాంకూరమున్. 613

క. శరభం బొకనాఁ డీకు, ర్కురమును నెదిరింప భీతిగొని యిది రాఁగా
వరమని వెంటనె గుక్కను, శరభంబును జేసె మొదటిశరభము పాఱెన్. 614

క. శరభస్థితి నున్నపు డీ, కరణిని దలపోసెఁ గుక్క కాననమున నే
శరభస్థితిఁ దిరుగుచు భీ, కరముగ మృగములను బట్టి గర్వ మెలర్పన్. 615

క. చరియింపనగునె? యీతఁడు, కరుణాళువు నే నెదుర్పఁగా ఋుద్రిమృగో
త్కరమును వాని నితం డిటు, శరభములం జేసివైవఁ జత్తును నేనే. 616

ఆ. కనుక నితనిఁ బట్టి క్షణములోఁ జంపిన, శాశ్వతముగ నుండు శరభమునయి
యనెడినీచభావ మందినక్షణమున, ముని యెఱింగి చేసె శునకముగను. 617

క. నీచులు నీచులె యెప్పుడు, నీచత్వము విడువలేరు నిర్భాగ్యులు త
న్నీచశ్రేణిని జేర్చిన, నీచాధముఁ డగును రాజు నిక్కము వినుమీ. 618

క. కులహీనులఁ జేర్పఁగరా, దిల నట్లని యెంతగొప్పకులమునన్నైనన్
వెలయుచు నుందురు నీచులు, కల రుత్తము లల్పజాతిఁ గన్నజననమున్. 619

క. సరిగా నరపాలుఁడు తన, వరిజనమును నెన్నుకొనుచు వఱిలఁగవలయున్
సురుచిరపుణ్యముచేతనె, నరపాలుఁడు సత్కులీననరుఁ గనఁగాంచున్. 620

క. ఉత్తమపురుషునిఁ గనుఁగొని, యుత్తమ మగుపదవి నుంచి యుపకారము రా
జోత్తముఁడు కాంచు వానియు, దాత్తస్ఫురణమునఁ బ్రజకు దానన మేలౌ. 621

క. మృగరాజుకూడఁ బెక్కగు, మృగములసాహాయ్య మంది మెలఁగును; మతి దు
ర్మృగములఁ గుక్కలఁ జేర్చుట, తగునే? నృపతియును ఖలులఁ దగ దిలఁ జేర్పన్.

క. కులమును గుణము నుపాయం, బులు లేనిశతంబుకంటెఁ బుణ్యుఁడు బుధుఁడున్
గులగుణచతురత శూరత, గలవాఁడొకఁడైన రాజు కను భాగ్యంబుల్. 623

క. వినుము మయూరముఖమున, జనపాలుఁడు చిత్రగతుల జనహృదయంబుల్
గొననగు నేరిమి సూర్యుని, యనువున వెలుఁగంగవలయు నతిశయకాంతిన్. 624

క. అలకయుఁ గూరిమి మిక్కిలి, ఫలకారులు గాఁగఁ దనదువ్యయ మాయంబున్
మెలఁకువఁ గనుచును సంపద, లలవడఁ గోశంబు పెంపనగు రాజునకున్." 625

-: దండనీతిరహస్యము :-

గీ. అనిన విని దండనీతిని వినఁగఁగోరె, ధర్మజుం డిట్టులనె భీష్మతరణి ప్రీతి
"దండనీతి మహత్త్వంబు తనరు ననువ,మానమై దండ మనఁగ రమావిభుండె. 626

సీ. నలుపైన నునుపైన కలువరంగు వహించి, నాలుగుకోరల నలువుమీఱి
బుజములు నాలుగు పొలుపార నాలుకల్, రెండును పాదముల్ రెండునాల్గు
లమరంగ శంకుకర్ణములు నేత్రంబులు, పెక్కులుగాఁ బైకి నిక్కఁబొడుచు
వెండ్రికల్ భయదమై వెడలుపునో రెట్టి, నయి జుట్టు గపిలమై యలరుచుండ

గీ. శక్తితోమరముద్గరచక్రములును, శరశరాసనముసలముల్ మఱియును నసి
వంటిసాధనములు పెక్కువఱలుచుండ, దండనీతి చరించు నుద్దండరీతి. 627

గీ. దండనీతికిఁ బెక్కులై తనరు పేళ్లు, వరుఁడు ధర్మ్ముండు విజయుండు బ్రహ్మ మనువు
గ్రహము శాస్త్రము మంత్రితంత్రములు నిట్టి, పెక్కుపేళ్లు వహించి శ్రీవిష్ణు వొప్పు. 628

ఉ. ఉత్తమదండనీతి నఖలోత్తమధర్మములున్ జెలంగు న
త్యుత్తమధర్మముల్ వఱల నొప్పును సుప్రజ రక్షితంబునై
ఉత్తమసుప్రజానివహ ముత్తమరాజబలంబు పెంచు న
త్యుత్తమదండనీతిఁ గడు నొప్పుగఁ బూనవలెన్ ప్రభూత్తముల్. 629

చ. పురుషుఁడు నీశ్వరుండు బహుభూతచయాత్ముఁడు జీవుఁడున్ మనో
హరుఁ డగుప్రాణుఁ డక్షయుఁడు నట్లె ప్రజాపతి సత్త్వుఁ డన్న యా
సురుచిరనామముల్ కలవు చూడఁగ దండమహాభిధానుఁడౌ
హరి" కని చెప్పె నొక్కయితిహాసము భీష్ముఁడు దండనీతికిన్. 630

-: వసుహోమ మాంధాతృ సంవాదము :-

పీ. "అంగదేశము నేలునట్టిమహారాజు, వసుహోముఁ డనువాఁడు వరతపంబుఁ
జేయుటకై తనజాయతోడను నేఁగి, హిమశైలమున ముంజపృష్ఠ మనఁగఁ
బేర్గన్నగిరిశృంగపీఠికిం జని యందు, మునిజనోచితవృత్తి గని వసింప
నాతనిం జేరి మాంధాత ప్రియంబునఁ, గని కృపన్ దండనీతిని వచింపఁ

గీ. ప్రార్థన మొనర్ప దయతోడఁ బలికె నతఁడు, వినుము తొల్లి మహోక్షితువును నొనర్పఁ
దలఁచె బ్రహ్మ ఋత్విజు మహోత్తమునిఁ నెందుఁ, గానఁజాలక తాల్చెను గర్భ మజుఁడె.

గీ. బ్రహ్మ దానిని వేయిసంవత్సరములు, తాల్చి యొకతుమ్మ్మరూపాన దాని వెల్వ
రించె ఋతమున సుతుఁడు జన్మించె నతఁడు, ఋతుఁ డనంగను గనెఁబ్రజాపతివదవిని.

ఉ. ఆతఁడు ఋత్విజుండుగను యజ్ఞము బ్రహ్మ యొనర్చుచుండఁగా
నాతనిచేతిదండ మది యంతట మాయము కాఁగ బ్రహ్మకున్
జేతము క్షోభగాంచెఁ దనచేసెడికార్యము లేల చేయుటో
యాతఁ డెఱుంగఁ డయ్యె భయమయ్యె నతండు రయంబు మీఱఁగన్. 633

చ. పరుగునఁ బోయి విష్ణుపదపద్మములందున వ్రాలి చెప్పె నీ
జరగినదెల్ల నాతఁడును సంభ్రమతన్ గొని బ్రహ్మదేవునిన్
చరచర రుద్రుఁ జేరి తమసంగతియంతయుఁ జెప్ప నాతఁ డి
ర్వ్వురకు నమస్కరించి నెనరుం గని పూని నిజప్రభావమున్. 634

గీ. దండ మొనరించె నాతఁ డుద్దండముగను, దండనీతికి నెల్లను దానె యాశ్ర
యుండయి వెలిఁగెఁ బిదప రుద్రుండు చేసెఁ, బదియు నెన్మిదివిద్యలన్ భవ్యముగను.

సీ. వేదముల్ నాలుగువిద్యలఁగాఁ జేసెఁ, గల్పాదివేదాంగగమిని జేసె
నాఱువిద్యలు గాఁగ నన్ని పురాణమ్ము, లొకవిద్య శాస్త్రంబు లొకవిద్య
న్యాయ మంతయు నట్టులాయెను నొకవిద్య, మఱి యొక్కటయ్యె మీమాంసవైద్య
శరవిద్యగాంధర్వవరవిద్య లవి మూఁడు, విద్య లయ్యెను నీతివిద్య యొకటి

గీ. యయ్యెఁ బదునెన్మి దగువిద్య లటులు వాని, హరివశంబు లొనర్చె శంకరుఁడు దండ
మును నొసంగెను నతనికి ముదముమీఱి, నతఁ డొసంగెను నజునికిఁ గుతుకమునను.

గీ. అంగిరోమని కివి యెల్ల నతఁ డొసంగె, నతఁ డొసంగె మరీచికి నాతఁ డొసఁగె
భృగున కాతఁ డొసంగె సంప్రీతితోడ, నితరమునులకు నది వ్యాప్తి యిట్టులయ్యె.

గీ. దండనీతికతంబునఁ దనరె లోక, జాలములు చూడ మర్యాద సంభవించి
సముచితంబుగ వఱలె నీసంగతి విని, సంతసించెను మాంధాతృచక్రవర్తి." 638

క. అన విని ధర్మజుఁ డడిగెను, దనకును దెలువంగ ధరణి ధర్మార్థంబుల్
వినుతంబుగఁ "గామం బే, యనువున నడపిన లభించు నఖిలశుభంబుల్ ?" 639

క. అన భీష్మాం డిట్లని చె, ప్పెను "మున్ను మహానుభావు విశ్రుతశీలున్
గని కామందకుఁ డనుముని, ననువముఁ డగునాంగరిష్ఠుఁ డనుఁ తా జిక్లే. 640

-: కామందక నీతి :-

క. అడిగినఁ జెప్పినపలుకులు, నుడివెద వినుమవ్వి యగు మనోరంజకముల్
కడుకామంబునఁ దగిలినఁ, జెడు నర్థము ధర్మ మంతఁ జెడు సర్వంబున్. 641

క. కాముకుఁడై దండంబును, నేమఱునరుపాలుఁ జేర రేసజ్జనులున్
కాముకులె చేరుచుందురు, భూమిపుఁ డంతంబు నందుఁ బొలియన్ సిరులున్. 642

ఆ. ధర్మనిరతితోడఁ దనరి నృపాలుండు, కామపరుఁడు కాక కాంచుసుఖము
మిగుల" నన్న "శీలమే ముఖ్యమందురు, తత్స్వరూప మేమి? తగ వచింపు." 643

-: శీల ప్రాముఖ్యము :-

క. అని ధర్మజుఁ డడిగిన ని, ట్లనె భీష్ముఁడు "రాజసూయమప్పటినీశ్రీఁ
గని కాంచి మచ్చరంబును, జనకుని ధృతరాష్ట్రుఁ జేరి సంగతి చెప్పెన్. 644

క. కడువంత సుయోధనుఁ డా, తఁడు నిట్లని పలికె సుతుని దయతోఁ గనుచున్
కొడుకా! శీలము సంపదఁ, గడు నొసఁగును నీవు దానిఁ గను మధికంబున్. 645

గీ. తలఁప మాంధాతృ నాభాగ ధరణిపతులు, శీలసంపదచేతనే చెంది రఖిల
విభవములు దీని కొకకథ వినువచింతు, వజులె మున్ను ప్రహ్లాదుండు పరమశోభ.

ఉ. శీలము పెంపునన్ సిరులఁ జెంది త్రిలోకసమస్త రాజ్యమున్
లీల వశంబుచేసికొని నిస్తులకీర్తి వెలుంగఁ గాంచి యే
లోలత లేక యాతనిఁ ద్రిలోకము లెంతయు మెచ్చుచుండుటన్
చాల నసూయ చెంది సురసత్తముఁ డెంతయు వంతతోడుతన్. 647

గీ. వెడలి కడువిప్రబాలిక వేషమునను, సేవచేయుచుఁ బ్రహ్లాదుచిత్త మలర
నుండి యొకనాఁడు "గుణభూషణుండ! నీకు, త్రిభువనాధిపతిత్వ మే తెంచె నెట్లు?"

క. అని యడిగినఁ బ్రహ్లాదుఁడు, వినిపించె నిటుల్ "మహాత్మ! వినుమే నెపుడున్
కని చేయుదు నుత్తమవి, ప్రనికాయార్చనము పరమభాగ్యం బనుచున్. 649

ఉ. వారలు మెచ్చుశీలమున వర్తిలుచుందును లేదసూయ యె
వ్వారిపయిన్ నిజం" బనుచుఁ బల్కఁగ "నీదగుశీల మిచ్చి నీ
కారుణికత్వ మింపెసఁగఁగఁ గావుము న" న్నన నాతఁ డిచ్చె నిం
పారెడి సత్కృపన్ పరమభాగ్యమటంచును జిత్తశుద్ధిగన్. 650

ఆ. ఇట్లు శీల మంది యిందుర్రిండు చనివంత, నతనిమేనినుండి యద్భుతమగు
తేజ మొకటి వెడల దృష్టించి ప్రహ్లాదుఁ, డడిగె "నెవ్వఁడ" వని యడిగినంత. 651

క. "నాపేరు శీల మందురు, నీవనుపునఁ బోవుచుంటి నిను విడిచి యిటుల్
బాపనిఁ జేరఁగ నీ విపు, డేపాటుని కిచ్చినావొ యిల దానముగన్." 652

క. అని చనియె; నొక్కయంగన, వెనువెంటనె యతనిదేహవీథిని వెడలెన్
గని "నీవెవ్వతెఁ?" వనఁగా, ననె నామె "మహాత్మ! లక్ష్మి యందురు నన్నున్. 653

క. నాశంబె ముందు నీదగు, నీకాయము విడిచి చనియె వృత్తము బలమున్
శ్రీకరధర్మము సత్యము, పాకట తేజోమయాత్మవపువులతోడన్. 654

ఆ. నిన్ను వీడుచుంటి నే నివ్వ డిట్టులు, నిన్ను మున్నఁ జేరి నీకు సేవ
చేసినట్టివాఁడు చెప్పెద విను మిందుఁ, డట్లు వచ్చె విపునట్లు కొలువ. 655

క. నీదగురాజ్యవిభూతిని, మోదమునన్ గొనఁగ వచ్చె మోసముతోడన్
మీదును మిక్కిలి తెలియని, నీదానమువలన శీల నిచయం బేఁగెన్. 656

ఆ. శీల మున్నయెడలఁ జెలువారు ధర్మము, ధర్మమున్న మిగులఁ దనరు సత్య
మట్లె సత్యమున్న నలరారు వృత్తము, వృత్తమున్న బలము పెంపు గలుగు. 657

ఆ. దానివలన నేను దనరారుచుండుదు, మూల మన్నిటికిని శీల మరయ"
నని వచించి లక్ష్మి యరిగె ధర్మాదుల, తోడ నమరవతిని గూడి మనఁగ. 658

క. తలఁప మనోవాక్కాయం, బులచేతను నెపుడు కూడ భూతావళికిన్
గలిగింపమి నే బాధయు, విలసిలు శీలం బనంగ విశ్రుతమగుచున్. 659

క. శీలయుతులు పరహితమును, పాలింతురు పరమబోధఁ బడయుచును సదా
లీలగ బోధింతురు నర, పాళి పొగడుచరిత శీలవంతుల కుండున్. 660

క. ఆశామోహములం బడి, నాశనమగుచుందు జనులు నవయుదురు సదా
ఆశ యది తీరకున్నను, ఆశాదోషములు పెక్కు లవి వీడనగున్. 661

-: సుమిత్ర చరిత్ర :-

క. అనఁగా ననఁగా హైహయ, ఘనదేశము నేలురాజు కలఁడు సుమిత్రుం
డనువాఁడు వేఁటకేఁగెను, వనమున కొకనాఁడు నిశితబాణము నేసెన్. 662

క. మృగము నొకదానిఁ గనుఁగొని, మృగ మా బాణంబుతోడ మిక్కిలి పాతెన్
మృగమును బట్టఁగ వేగం, బుగ నాతఁడు పెంటనంటఁ బోయినకొలఁదిన్. 663

క. దొరకినటు లుండి దొరకక, దొరకనియటు లుండి దొరకఁదోఁచుచునుండన్
కర మలయుచు వనమెల్లను, దిరుగుచుఁ బ్రిబలాశ తనకుఁ దీవ్రముగాఁగన్. 664

క. కని యొకమునిజనవాటిక, గని డప్పిక డస్సి తాను గని మునులకృపన్
దనదాహము నాఁకలి తీ,ర్చినవారిని గొల్చియుండ స్మితవదనుండై. 665

ఆ. అడిగె నతనివృత్త మంతయు ఋషభుఁ డన్, మునివరుండు చెప్పకొనె నతండు
ఆశ తన్నుఁ బట్టి యటు త్రిప్ప సెల్లను, నతిదురత్యయ మగుటాశయు విని. 666

ఆ. జెొను రాజ! ఆశ యంతటిదుఃఖద, మొక్కకథను వినుము నిక్కమగుట
తెలియు నీకు నేను దీర్ఘయాత్రి లొనర్చు, చుండి సంచరించు చుండి యొకట. 667

ఉ. కంటిని ప్రీతితో బదరికావనపూతమహాశ్రిమంబునుం
గంటిఁ దదాశ్రిమంబునను గాఢతపంబునఁ జిక్కు సుక్కి ము
క్కంటిని దక్క నన్యమును గాంచనియట్టిమహానుభావు నే
నంటిని భక్తితోఁ దెలువ నద్భుతవేదసమస్తధర్మముల్. 668

చ. దయగని యామహాశయుఁడు దగ్గఱి న న్నుపవిష్టుఁ జేసి సు
ప్రియముగ సర్వధర్మములు పెంపుగఁ జెప్పుచు నుండె నంత వి
స్మయముగ నొక్కభూపతి విషాదముతో సతితో జనంబుతో
రయమున నేఁగుదెంచినను రాజు సతీపరివారసంయుతున్.

ఆ. ఆదరించి మాని యత్యంతమును వారి, రాకకారణంబుఁ బ్రశ్న వేయ
రాజు చెప్పె మానిరాజుతో నిట్లని, కనికరంబు గలుగ వినినయెడల. 670

ఆ. "లేక లేక కలిగె నాకొకపుత్త్రిండు, వాఁడు క్రీడలపయి వాంఛచేసి
కాననమున కేఁగి గతి తప్పెనో యేమొ, తిరిగి రాఁడు వాని నరయ నేను. 671

ఆ. బయలు దేఱి తిరిగి వచ్చితి నియ్యెడ, కెవట నతనిజాడ యేమి తోఁప
దకట! ఆశ త్రిప్పినంతటఁ దిరిగితి, నేమిసేయువాఁడ నింక?" ననిన. 672

చ. మునువరుఁ డిట్లు పల్కెఁ "గడుమోస మొనర్చెను నాశ యెంతవాఁ
డును సహాయింపలేఁ డది కడుంగడు దుర్భ్రిమ దుఃఖమిచ్చుఁగా
వున నతిధైర్యవంతుఁ డయి పొల్పుగ మానస మెంతయైన ని
ల్పిన మహనీయుఁడే కనును పెంపగు శాంతి ననంతసౌఖ్యముల్. 673

చ. ధనములు మున్నుగా బహువిధంబులకోర్కెలు కోరువాఁడు పొం
దును ప్రిబలావమానములు దుఃఖము కాంచును భంగపాటుచేఁ
గనము ధరన్ వినంగనము కౌతుకచిత్తముతోడ నర్థికిన్
వినుతముగాఁగ వేలకును వే లొసఁగంగను వానిసంగతుల్. 674

చ. మును పొక మానినీయుఁ డధమముండు ధనాఢ్యుఁడు మూర్ఖుఁడైనరా
జును దరిచేరి యాతనియశుద్ధతకున్ మతి మూర్ఖతాగుణం
బునకు నసహ్యతం గని సుబుద్ధి గడించి "పరాభవంబు క
ల్గెనుగద! ఆశ కారణము గెల్చిన దీనిని నాకు క్షేమమా." 675

క. అని నిశ్చయించుకొని పూ, నెను వ్రితమును పూనె మిగుల నిస్పృహ దానన్
వినుతముగ గెలిచె నాశను, మనియెన్ మహనీయుఁడగుచు మతి నేను నటే. 676

క. ధన మర్థించితి రాజును, ఘనముదమున నీయఁడయ్యెఁ గానియు నాకున్
మనమున విరక్తి గలుగుట, మునినైతిని నాశ గెలిచి పూర్ణము కాఁగన్. 677

క. ఆశయె దుర్దశల కిల ని, వేశము లోభమున కెల్ల వేళలఁ దావౌ
ఆశ జయించినవాఁడే, యీశుఁడు కావునను గెల్వు మెంతయు నాశన్. 678

క. అని దివ్యశక్తి చేతను, జనపాలునికొడుకు నచటఁ జక్కఁగఁ జూపెన్
చని రిరువురు మునివరునకు, వినతులు కావించి పెక్కు ప్రీతికరముగన్. 679

గీ. ఇటు సుమిత్రునికిం జెప్పి ఋషభుఁడు కడు, నతనికిని బాపె వేటాడునట్టికోర్కె
నీవు ధర్మజ! వర్తిల్లి పావనముగ, సుఖవి గమ్ము నిరాశచే సొంపుగనుము. 680

చ. ధనములు పెక్కుకాంచమి వృథా యగు రాజ్యపదంబు కాని యా
ధనము లధర్మమార్గమునఁ దప్పు గ్రహించుట తెచ్చు నాశ మా
ధనములు చాల నైపుణిని ధాత్రిధవుండు ధనార్థి కానగున్
జనపతి హీనుఁడే యయిన సౌమ్యత నేలినఁ బుణ్యవంతుఁడౌ. 681

-: కాపవ్యోపాఖ్యానము :-

సీ. వసియించు నొకబోయ పారియాత్రాచలం, బునఁ దనవృత్తి సద్బుద్ధి కలిగి
తల్లిదండ్రులసేవఁ దత్పరుఁడయి వారి, కెల్ల విధంబుల హితవుగాఁగ
శయనాసనాదుల సమకూర్చుచును బోవ్రిచు, మునిజనసేవలో మునిఁగి తేలు
నొక్కఁడైనను గాని పెక్కుబల మంది, యురుల నిర్జించు నాహవమునందు

గీ. అతఁడు కాపవ్యుఁ డనుపేర నలరుచుండు, బోయలెల్లరు నాతనిపొలుపు గాంచి
తమకు రాజయి యేలంగఁ దమకమునను, ప్రార్థనము చేసి రాతండు పలికె నిట్లు.

క. "మనకులము బోయకుల మిది, యనూనపాపములనెల్ల నాస్పదమగుటన్
గనె నీచత్వము దీనిని, మనమిఁక బోఁగొట్టుకొనుచు మసలన్ వలయున్. 683

చ. మునులను స్త్రీల బిడ్డలను ముట్టుకొనంజన దింక నెవ్వరై
ననుసరె వెన్కనుండి కరుణన్ విడనాడి వధింపరాదు స్త్రీ
లను జెఱపట్టరాదు విమలంబగుపక్షికులంబులోని స్త్రీ
లను వధియింపరాదు పరులన్ దయఁజూడనగున్ నితాంతమున్. 684

ఉ. గోవుల విప్రులన్ మిగులఁ గోరి సమర్చలొనర్చుచున్ సదా
యేవిధి వారిఁ బ్రోచుచును నెప్పుడు కూడను సస్యహానియౌ
తోవఁ జరింపరాదు పరితోషమునందఁగరాదు ఘోరపా
డావిలులైనశత్రువుల నారసియున్ దయపూనఁగా నగున్, 685

గీ. ఇట్లు మీరు చరింతు మెంతేని ప్రీతి, ననిన మిమ్మేలుదును రాజనగుచు నన్న
బోయ లెల్లరు నానందమునఁ జరింతు, మట్లె యని మాటయిచ్చి రత్యంత భక్తి.

శా. కావప్యుండు సమస్తదస్యుల మహోగ్రవ్రాతమున్ బాపి స
ద్వ్యాపారంబున వారి నిల్పి యిహసౌఖ్యంబుల్ పరశ్రేయమున్
ప్రాపింపంగను దాను వారు నడపెన్ భవ్యంబుగా నేలుచున్
పాపుల్ కూడ నిటుల్ తరింతురు భువిన్ భవ్యంబుగా నేలుచో. 687

-: దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుఁడు, దీర్ఘసూత్రుఁడు అను చేఁపలకథ :-

ఆ. వరగు దీర్ఘదర్శి ప్రాప్తకాలజ్ఞుండు, దీర్ఘసూత్రుఁ డనఁగఁ దెలివి కలుగు
చేఁప లొక్కమడువుఁ జేరి స్నేహంబున, వేసవి చనుదెంచి వేఁచుచుండ. 688

చ. పలికెను దీర్ఘదర్శి యిటు "భవ్యసహోదరులార! వేసవిన్
జలచయ మింకులోపలనె చయ్యన వీడి జలాశయంబు పు
ష్కలముగ నీరు నిండినవిశాలజలాశయమందుఁ జేరఁ జేఁ
పలకును క్షేమ మూను చనవచ్చునొకో మఱు వింకిపోయినన్?" 689

ఆ. పలికె నప్పు డిట్లు ప్రాప్తకాలజ్ఞుండు, "సమయ మేఁగుదేర సముచితముగ
బయలుపడఁగనగును భయ మేల? యిప్పటిను,ండి మడువు నీళ్ళ నిండియుండ?"690

ఆ. అనిన దీర్ఘసూత్రుఁ డనె మఱు "వెండదు, వేయి యేల? మీకుఁ బిచ్చి కాని
ఇందె యుండిపోద మెల్లర" మనినంత, దీర్ఘదర్శి మిగులఁ దెలివిగలిగి. 691

క. "ఎంతటివేసవినైనను, సుంతయు నెండంగఁబోనిసురుచిరనదికిన్
వింతగఁ జని వసియించెను, స్వాంతంబున భయము లేక శాంతస్థితిమై. 692

ఉ. ఎండలు మెండు గాఁగ జల మింకఁదొడంగిన జాలరుల్ కడున్
పండువుగాఁగ మత్స్యములఁ బట్టి రయంబునఁ దాఁటగుచ్చుచున్
దండిగసంచరింప నుచితంబగునట్టియుపాయ మెంచి యా
రెండవచేఁప వా రెటో చరింపఁగ నొండెడఁ బెట్టి తాఁడటన్. 693

ఆ. త్వరితగతిని నేఁగి తాఁట గుచ్చినయట్టి, మత్స్యములనడుమను మడిసినట్లు
తాఁకు నోరఁ గఱచి దాడలతోఁ బట్టి, చచ్చినట్టు లుండెఁ జతురముగను. 694

గీ. వేట చాలించి జాలరుల్ వేగ మేఁగి, బురద పోవఁగఁ జేఁపలఁ గరము కడుగ
నొక్కమడువున కేఁగి మహోన్నతజల, మందుఁ గడిగెడివేళ నమందగతిని. 695

ఆ. తాఁడు విడిచి చేరెఁ బ్రాప్తకాలజ్ఞుండు, లోఁతు గలుగునీటిలోన భయద
మృత్యుముఖమునుండి యీరీతి నెల్వడి,సుఖము గలుగుచోటఁ జొచ్చె నతఁడు. 696

ఆ. తెలివి లేనియట్టిదీర్ఘసూత్రుం డంత, భయముచేత నెట్లో పరుగులెత్తఁ
బ్రీతి వానిఁ బట్టి బెస్త యొక్కఁడు బుట్ట, లోన వైచికొనియె మేను పొంగ. 697

ఉ. ముందున వచ్చు హాని మునుముందె యెఱుంగక వచ్చినప్పు డే
చందము తెల్వి లేనతఁడు చచ్చును జూడఁగ దీర్ఘసూత్రిన
ట్లుండి యనంతధైర్యసమయజ్ఞత యావదఁ బాయు నెంతయున్
పొందుగఁ బ్రాప్తకాలమున బుద్ధియుతుం డగుమర్త్యఁ డెందునన్. 698

గీ. ప్రాప్తకాలజ్ఞునట్లు; వివత్తుగాంచు, ముందు జాగ్రత్త యెఱుఁగనిమందబుద్ధి
సమయసముచితవిజ్ఞత చాలనతఁడు, దీర్ఘసూత్రినిభంగి నే తెలివి గనక." 699

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినుతగుణాశ్రయనిధాను భీష్మాచార్యున్
"గినుక బహుశత్రురాజులు, జనపతి నొక్కనిని బొదువ శక్తిత్వమునన్. 700

క. అతఁ డెటు లాపదఁ బాయును?, విత్తముగాఁ దెల్పు" మనిన భీష్ముం డిటులన్
కుతుకమునఁ దెలిపె నొకకథ,మతి శ్రద్ధను నిలిపి వినుము మాన్యము కాఁగన్. 701

–: పలితరోమశు లనుమూషికమార్జాలముల కథ :–

చ. పలితుఁ డనంగ పేరుకలవాఁ డొకమూషికరాజు కాననో
పల నొకమట్టి చెట్టునకుఁ బాదపమూలబిలంబునందు ని
చ్చలు వసియించుచుండును విశాలపటాంతరశాఖలందు న
ట్టులు వసియించుఁ బిల్లులఁ గడుంగడు శ్రేష్ఠుఁడు రోమశుం డనన్. 702

సీ. ఆసమీపపాంతమందున వసియించు, మార్జాలవాఁ డొక్కఁండు మట్టిక్రింద
వ్రతినిత్యమును వల వన్ని మృగంబుల, కొఱకు సంజను వచ్చి మఱుసటిదిన
ముదయంబుననె పడియున్నమృగంబులఁ, గొనిపోవుచుం డొకదినముకడను
వలలోన మార్జాలవర్యుండు పడిపోయె, పొరపాటునను జూచెఁ బొంచి యెలుక

గీ. పిల్లి భయ మిట్లు పోవుట నుల్లసమునఁ, దిరుగుచుండెను పలితుఁడు నెరకొఱికయి
చంద్రికుం డనుగూబ యచ్చటికి వచ్చె, నల్లె హాలికుఁ డనుముంగి యరుగుదెంచె.

క. వానిని జూచి భయంబున, మే నెల్ల వణంక నెలుక మేదురధైర్యం
బూని కనుంగొని పిల్లిని, జానుగ నిట్లనియె సరససంభాషణలన్. 704

గీ. "నీవు చిక్కినవలతాగ్నిల్లు నిక్కముగను, తెల్పితివై చెద నీవు మైత్రిని మెలంగు
ముందు నన్నురక్షింపుము ముంగి గూబ, నన్ను భక్షింపకమునుపె సన్నుతముగ.

క. ఆవల నీవలతాగ్నిల్లను, పావనముగఁ గొఱికి నిన్ను బ్రతికించెద పి
ల్లీ! విడువు విరోధం "బన, "నేవిధమున నిన్నుఁ గాతు నిదె ర మ్మెలుకా! 706

ఉ. నే నన ముంగిగూబలకు నిస్తుల మైనభయంబు నీవు నా
మానిత మూతొడన్ వగను మాని సుఖంబుగఁ గూరుచుండుమీ
మానుము నాపయిన్ గనకుమా యనుయూన మొకించుకేనియున్
హాని యొనర్ప నీకు రవి యాశశి రిక్కలు సాక్షులౌఁజుమా!" 707

క. అన నెలుకయు వెంటనె పి, ల్లిని జేరి తోడన్ వసించె లీలగ దానిన్
గని గూబయు ముంగియుఁ బో, యెను భీతిలి పిల్లి చంపునేమో యనుచున్. 708

క. చనినంతనె యెలుకయుఁ బి, ల్లిని విడిచి రయముగా నివలికిఁ జనుదెంచెన్
కని యది పిల్లి "య దేమీ?, నను రక్షింపవు విలంబనము చేయు చిటుల్. 709

క. వల కొఱకికి యురులఁ బాపుదు, విల మిత్రుఁడ వంచు నిన్ను నెంతయు నమ్మన్
తలపోయుదువె కృతఘ్నత ?, యెలుకలరాజునకు, ధర్మ మిది యా నొకో?" 710

చ. అనఁ బలితుండు రోమశుని నారసి యిట్లు వచించె "మిత్రమా!
వినుము హితంబు చేసెదను వేయయినన్ మతి తప్ప మాట మా
లని గనినప్పుడొఁగద! తలంపఁ బ్రమాదము నీకు నప్పుడే
తొలఁగఁగఁజేతు నీయురి గతుల్ కలవే కట! మాట తప్పుచో. 711

క. ఇప్పుడె నీ కురిఁ బాపినఁ, దప్పదు నీబుద్ధి వక్రితం గను నన్నే
చప్పునఁ దిందువు ధరలో, నెప్పు డెవండును స్వభావ మేగతి విడచున్? 712

క. సమయాసమయము లెంచియె, సుమతులు కాపింతు మేలు శుద్ధహృదయులై
సమయాసమయము లెఱుఁగని, కుమతులకృత్యంబు కీడుగూర్చు నిరతమున్." 713

చ. అనుకొనుచుండ వేఁకువనె హస్తమునన్ ధరియించి ఖడ్గమున్
తనవెనువెంటఁ గుక్కలను దాఁ గొనివచ్చెను మాలవాఁడు వా
నిని గన నంతనే వణఁకి నిల్వఁగ నేరక పిల్లి తల్లడి
ల్లైను కని యెల్క "భీతిలకు లీలగ ని న్నరుణింతు నిప్పుడే." 714

చ. అని క్షణమాత్రిలోఁ గొఱికె నాయురితాళ్లను నొక్కగంతులోఁ
జనియెను బిల్లి మార్జిపయిఁ జయ్యన నెల్కయుఁ దూఱె బొక్కలోఁ
దనవల నాశమయ్యె నని దల్లడిలెన్ గడు మాలవాఁడు పో
యె నతఁడు నెత్తి గుడ్డఁ గొని యేమియు లేమికిఁ జింతనొందుచున్. 715

క. ఎలుకను కనుఁగొని పిల్లియుఁ, బలికెను "సఖ! యింత స్నేహబంధము కలుగన్
విలసిలక నాదుచెంతను, కలిగి భయము దూరముంట క్షంతవ్యంబే? 716

ఆ. నీవు చేసినట్టినిర్మల మగుమేలు, మఱవలేను నిన్ను మఱవ లేను
నాసుఖంబె నీది నాయిల్లె నీయిల్లు, రమ్ము రమ్ము ప్రియ! సుఖమ్మునంద." 717

మ. అనుమాటల్ విని మూషికం బనియె "నయ్యా! పిల్లిరాజా! వినం
గనుమీ లోకములోన మిత్రులె లెవరో కష్టం బెఱుంగంగ దు
ర్జనులే దగ్గఱబంధులట్లు మెలఁగన్ సమ్మన్యులే ఘోరశ
త్రునికాయంబటు లుండు గుర్తెఱుఁగ నెంతోకష్ట మీభేదమున్. 718

క. పని కలిగిన శత్రివె తన, పనియది యగుదాఁక మిత్రిభంగి నటించున్;
తనశత్రినితోఁ బని కలి,గిన మైత్రి నటించి నమ్మకే యుండఁదగున్. 719

క. వెరవునఁ బామును బట్టెఁడు, తరిఁ జేతిని నుంతు రెవరు దానిముఖమునన్ ?
పొరుగున నుండియె నీతో, నెరపెద స్నేహంబు నమ్మ ని న్నెపుడు సఖా! 720

క. నీ కాహారము నేనగు, టే కాదె హితంబుమీఱి నిటు పిలుతువు ? నే
నీకడకు వచ్చి చేరినఁ, జేకొనవే తిండిగాఁగ చిత్తవికలతన్ ? 721

చ. వలుకులు వేయునేల ? ననుఁ బాడిమెయిం గరుణించి పోచినం
దులకు నినుం గృపన్ దిరిగి తోడనె పోచితి మాలవానిచే
తులఁ బడకుండునట్లు లిటు తుష్టిమెయిన్ వసియింప మేలు ద
వ్వులనె సమీపసఖ్యమునఁ బొందుట తప్పదు శత్రిభావముల్. 722

చ. విను మును శుకుఁ డేమనెనొ 'విజ్ఞుఁడు శత్రివుతోడ నొక్కెఁడున్
పనివడి సంధిచేసికొని వంగి నటించి యనంతరం బికన్
పనియయిపోయినంతఁ గడుఁ బజ్జను జేరఁగరాదు చేరుచోఁ
గనుఁ గడుఁ గీ డతండు కనఁగా నిటువంటివి నీతిమార్గముల్. 723

చ. వసుధను నమ్మఁగాఁ దగనివారిని నించుక నమ్మరాదు సం
తసమున నమ్మ నర్హులయి ఘాత్రిఁ జరించెడివారినైనఁ దా
మసమునఁ బెద్దనమ్మిటయు మార్ష్యమె నమ్మినయట్టు లెంతయున్
మసలుచు నమ్మఁజూచుకొని మంచిగ నమ్మకయుంట మేలగున్. 724

క. నిను నమ్మను నే నటు నీ,వును నమ్మకు మాలవానిఁ బొందుగ మనుమీ
చనివత్తు" ననుచుఁ బోయెను, వెనువెంటనె యెలుక పోయెఁ బిల్లియు నంతన్. 725

క. ఈపిల్లి యెలుకకథ వినఁ, జేపడుఁగద రాజనీతి చిత్తమునందున్
జూపు మిది శ్రేయ మగు నన, నాపయి ధర్మజుఁడు పలికె నాతనితోడన్. 726

క. "నమ్మ్మి కెట్టు లకట ! నమ్మకయుండుట, యెట్టు లేమి చేయ నేమి యగునో ?
నమ్మ మేలొ లేక నమ్మమి యే మేలొ, ఒకటి చెప్పి నన్ను నుద్ధరింపు." 727

క. అన విని భీష్ముం డిట్టులు, వినిపించెను బ్రిహ్మదత్తు పృథ్వీపతి పూ
జని యను శారికకుం జరి, గినకథ కడునద్భుతమ్ము కృపమీఱంగన్. 728

-: బ్రిహ్మదత్తుఁడు పూజని కథ -:

క. అనఁగా ననఁగాఁ బూర్వము, ఘనుఁ డగునొక రాజు కలఁడు ఖ్యాతుం డౌనా
తనిపేరు బ్రిహ్మదత్తుఁడు, మను నతనికి కొడు కొకండు మహి బాలుండై. 729

క. ఆయూరిలోన నెంతయు, శ్రేయము కలుగంగ మిగులఁ జెలువొంది మహా
ప్యాయముగ చతుర శారిక, వేయివిధంబులను బ్రిజకుఁ బ్రీతిని నింపున్. 730

గీ. దాని పేరు పూజని యనఁ దనరుచుండు, దాని కొకపిల్ల కలిగె నుత్తమము గాఁగఁ
బిల్లఁ బెంచుచు నింటికిఁ బ్రియముమీఱ, వచ్చువారిని బూజించు భక్తిమీఱ. 731

గీ. తొలుతనుండియు రాజపుత్రిండు దాని, తోడవచ్చుచుఁ బిల్లతో నాడుచుండుఁ
దల్లి మంచిఫలంబు లాతనికి నొసఁగు, రాజపుత్రిగౌరవము విరాజిలంగ. 732

ఉ. పూజని యింట లేనపుడు పొందుగ నొక్కఁడె రాజపుత్రిఁ డే
యోజనొ యేఁగుదెంచి మది నొక్కరవంత దయావిశేషవి
భ్రాజిత చిత్తతం గనక పట్టి తలన్ రయమూరఁ జీల్చి యా
పూజనిబిడ్డఁ జంపెఁ బయిఁ బూజని వచ్చి గ్రహించి సర్వమున్.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No. 7533

చ. "అరయఁగ రాజకీటముల కక్కట! యుండునె జాలి? యేసుహృ
ద్వరువయినైన వీడుదురు తక్షణమున్ దయయున్ గృతజ్ఞతా
సురుచిరలక్షణంబు నెటుచూచిన వారికి బుద్ధి నిల్చునే?
దురితముదవ్రియుక్తు లతిదుర్జను లెన్నఁగ రాజులే సుమా. 734

గీ. బుద్ధిచెప్పెద క్షత్రియపుత్రుని కిదె", యనుచు నాతనిముద్దుగుర్రిడ్లు పుణికివైచి
గగనవీథికి నెగసె వేగంబుగాఁగ, చనియె నిట్టులు బ్రిహ్మదత్తును గనుఁగొని. 735

క. "నీతనయుఁడు తనదగుచే, సేతన్ దుష్కృతమొనర్చి చెందె ఫలంబున్
నాతప్పు లేదు దీనను, చేతమునన్ గ్రోధమూనఁ జెల్లదు నీకున్." 736

క. అన బ్రహ్మదత్తుఁ డంతయు, విని "సత్యము నీవచస్సు విడిచి రిపుత్వం
బును వచ్చి యుండు దగ్గఱి, ననుమానము లేక"యనఁగ ననేఁ బక్షి యిటుల్. 737

క. "వగ యనున దొక్కమాటనె, తెగునే? చిరకాలముండి చిత్తం బేర్చున్
తగుననువు దొరకినప్పుడు, మిగులన్ గసిదీర్చుకొన నిమేషముఁజూచున్." 738

చ. తెలియక చేయు తప్పయినఁ దేలిక వీడక యే ప్రతిక్రియన్
తెలివి యటంచుఁ జేసితివి తీరెను నీవగ దానితోడ ని
చ్చలు నిఁక మానసం బెరియ శత్రిగుణంబును బూనియుండఁగా
వలయునె? ప్రాజ్ఞు లెన్న మఱువం గనరే? గతశత్రిభావనల్?" 739

క. అని బ్రిహ్మదత్తుఁ డనఁగను, విని పూజని యనియె నిట్లు విను మేక్షణమం
దున స్నేహము పొలివోయెనొ, కన నప్పటినుండి పెరుగఁగాంచును పగయే. 740

ఉ. తీరక లోపలన్ రగులుతీవ్రవిరోధమహానలంబు పై
దారిని బట్టనీ కణఁచి తత్పరతన్ గడుఁదియ్యమాటలన్
నేరిమిఁ బల్క నమ్మునెడ నిర్భరదుఃఖము మృత్యువౌను నీ
కారణ మెంచి పార్థ్థు లవి గ్రిక్కున నమ్మరు దూరదర్శులై. 741

ఉ. భూతల మాక్రమించినను బొల్పుగ సంపద దొంగిలించినన్
జ్ఞాతులునైన మాటయనినన్ బయిమాట యనంగఁ గోసం
ప్రీతిని నాఁడువారికయి వేడుక చెందిన నొవిరోధముల్;
చేతమునందుఁ గల్గుపగ చిత్రము తీరదు కోటిచెప్పినన్. 742

ఆ. కన్నతల్లిఁ దండ్రిఁ గడుఁగూర్చుమిత్రుల, నాత్మసుతుల సోదరాళినైన
నమ్మఁగూడ దనుచు నయవిదుల్ పలుకంగ,శత్రు నమ్మొచ్చు సాధ్యమయ్యా?"743

మ. అనినన్ బల్కెను బ్రహ్మదత్తుఁ డపు "డాహా! ధర్మమే? యిట్లనన్
జనులన్ జేరును గీడుమేళ్ళవి పరిపాచంబందుఁ గర్మానురూ
పనిరూఢిన్ దలపోయ రెప్పు డిలలోఁ బార్థ్థుల్ విరోధంబు మై
త్రిని నిక్కంబుగ సర్వమున్ గలయె సందేహంబు నీకేటికిన్?" 744

క. అని యెన్ని యన్నఁగానీ, మనమున నమ్మకయెపోయె మహితజనంబున్
గని పక్షి, యట్లె రాజుల, కును వలయును నెవరి నమ్మఁగూడమి యెపుడున్. 745

-: కణిక నీతి :-

గీ. తొలుత సౌవీరరాజు శత్రుంజయునకుఁ, గణికుఁ డనుభరద్వాజనిష్కల్మషకులుఁ
డిట్లు వచియించె మహనీయనృపజనోచి, తంబయినధర్మవితతి సంతసమున విను.746

క. తనశత్రులమిత్రుల నృపుఁ, డనవరతము నమ్మకుండ నరయఁగవలయున్
తనదగుజ్ఞాతుల నమ్మిన, యనువున నటియించి పనుల నందఁగవలయున్. 747

గీ. వారినమును నృపుఁ డుండవలయుఁ గూర్మి, సర్వనిలయంబునయ్యుఁ బ్రశస్తమైన
భవనరాజంబునన్ బొరపడక మిగుల, జాగరూకత వసియించుజనునియట్లు. 748

గీ. అవసరముఁబట్టి శత్రువునైనఁగాని, నెత్తి నెక్కించుకొనవలె నేర్పు మెయిని
అవసరము తీరినంతనె యతనిఁ బర్వ, తాగ్నిశిలఁ ద్రోచినట్లు త్రోయంగవలయు.

గీ. ద్యూతమును పానమును వేఁట సుందరియును, సంతతంబు వినోదసుస్థానము లగు
మితము గాఁగను మిక్కిలిహిత మెఱింగి, నృపుఁడు వాడిన మేలు లేదేనికీడు. 750

క. తనపని యయ్యెడుదాఁకను, జనపతి చరియింపవలయు జనములయెడలన్
విని విననివానియట్లును, గని కాననివానియట్లుగా నేర్పు మెయిన్. 751

క. తన కిష్టము లేనిపనిన్, జనపతి జేపనుచుఁ ద్రోయఁజాలఁగవలయున్
చనుచుండ జేపుమాపులు, కనుపడు విఘ్నములు వంకగా నెల్లపుడున్. 752

క. మదమున బుద్ధివిహీనత, సదసద్జ్ఞానంబు లేక సజ్జన దుఃఖం
బొదవునటు కృతు లొనర్చిన, నదయత గురునైన నణఁప నగు రాజునకున్. 753

గీ. పూర్తిగాఁ దీర్పకున్న నప్పును సమూల, మార్పకున్నను నిప్పును ననవశేష
మప్పుడే చేర్పకున్నను నప్పగయును, పెరిగి రాఁజి వర్ధిల్లి ముప్పే యొనర్చు. 754

ఆ. మార్దవమున జనుల మర్దింపవచ్చును, మార్దవమున ఖలుల మడియఁజేయ
వచ్చు నృపున కెపుడు భవ్యాయుధంబేది, మార్దవంబుకంటె మహిఁ గలినము?"

క. అన విని ధర్మజుఁ డెంతయు, మనమున సంతోష మంది "మహనీయ! ధరి
త్రిని గఱివులు కలిగిన నెటు, మననగును ద్విజాతిజనులు మర్యాదమెయిన్?" 756

క. అన భీష్ముఁడు "చెప్పెద విను, మును విశ్వామిత్రుఁ డెట్లు మోదముమీఱిన్
మనెనో యెట్టులు కఱివునఁ, బనుపడు నీ ప్రశ్న కదియె ప్రత్యుత్తరమై. 757

-: విశ్వామిత్రునికథ : ఆపద్ధర్మము :-

శా. త్రేతాద్వాపరసంధిఁ బూర్వము ధరిత్రిన్ ఘోర మోక్షామ మెం
తో తీవ్రంబుగ నేఁగుదెంచెను జనుల్ దుఃఖమ్ములన్ మగ్నఁగా
భీతింగూర్చెను ద్వాదశాబ్దము లహా! బీభత్సనిర్మగ్నులై
చేతోజాతము క్షోభగాంచఁగ జనుల్ చెందంగ దౌర్గత్యముల్. 758

ఆ. వానచుక్క లేదు వసుధపై నెచటను, నీటిచుక్క లేదు నిప్పులట్లు
లెండకాయ నాకు లెండె మోడ్వాఱెను, భూజవితతి మాడిపోయె లతలు. 759

ఆ. మేఁతలేక పసులు మెఱుకులు కఱవయి, జనులు మాడి మాడి చచ్చుచుండి
సర్వనాశనంబు సంప్రాప్తమయ్యెను, భీమమైనయట్టి క్షామవేళ. 760

సీ. క్షామంబు బాధ విశ్వామిత్రుఁడుం గాంచి, యూఁకటిపెల్లున నంది ద్రైన్య
మూరూరఁ దిరుగుచు నొకపట్టఁ డన్నంబు, నాకలంబులనైన నాదరమునఁ
బెట్టువారే లేమి బిట్టుకలంగుచు, నొకవెలివాడకు నొయ్యనఁ జని
యడుగు ముందుకు వేయనైనసత్త్వము లేక, ప్రాణముల్ విడుచుట పాడిగామి

గీ. నొక్కకడఁ గుక్కచర్మంబు నొలిచి దాని, మాంస మారంగ వైచుట మరఁగిచూచి
రాత్రిపడ దొంగిలించియుఁ బ్రాణరక్ష, చేసికొన నిశ్చయించి యచ్చెరువు గాఁగ.

క. అరరాత్రివేళఁ జండా, లురు నిదర్ మునుంగువేళ లోలత నతఁ డా
దరిఁ జేరి శునకమాంసము, గరమునఁ దీయంగ మేలుకని మా లండున్ 762

ఆ. 'దొంగ' 'దొంగ' యనుచుఁ గంగారుపడి లేచి, "యెవఁడ వర్ధరాత్రి మిట్లు రాఁగ
హేతు వేమి?" యనఁగ నెఱిఁగి విశ్వామిత్రుఁ, డనియె మాలవానిఁ గని భయమున.

శా. "విశ్వామిత్రుఁడ నేను దొంగతన మీ వేళన్ మదీయక్షుధా
శశ్వద్వారణఁ గోరి చేయఁగడఁగన్ శ్వామాంసమున్ నా కదే
యైశ్వర్యంబుగ నీకుఁ బట్టువడితిన్ న్యాయంబు శిక్షింపుమీ
విశ్వక్షేమము గాఁగ" నన్న నతఁ డావిర్భూత ఖేదంబునన్. 764

క. సాష్టాంగపడి మునీంద్రుని, శిష్టవదాబ్జములమీఁదఁ జెలువుగ "దేవా!
కష్టము కష్టము కష్టము, కష్టము మునిచంద్రు లిట్లుగాఁ బలుకంగన్." 765

క. అనఁ గౌశికముని యిట్లనె, "విను మాఁకలిబాధ నుసురు విడువఁగ నే నొ
ల్లనికతమున శ్వామాంసముఁ, గని దొంగిలి తిని మనంగఁ గడునెంచి యిటుల్.

గీ. దొంగతనము పాప మని యెఱింగియుండి, కుక్కమాంసము తినుట కకూర్తి చాల
దోష మని యెఱింగియుఁ దినఁ దొడఁగినాఁడ, సర్వభక్షుఁడు శుచియైనచంద మెంచి.

చ. చెలువుగ బ్రహ్మవహ్ని విలసిల్లును నిత్యము నాకుఁ బాపముల్
కలిగినచోఁ దపంబునను గాథజపంబునఁ బాపుకొందు ని
ల్వ్యాలుఁ డిడ ద్వైత్యమాంసమును బావనుఁ డైనయగస్త్యమౌని యిం
పులుగులుకన్ దినండె? చెడిపోయెనె యాతనిసన్మహత్త్వముల్?" 768

చ. అన విని మాలఁ డిట్లనియె "నార్య! యగస్త్యుఁడు స్వార్థబుద్ధితోఁ
దినెనె పరోపకారనిరతిం దినెఁగాని పరోపకారబు
ద్ధి నెగడువారికిన్ గన క్షితిన్ లవమంత యశుంబు లేదు నీ
మన మది స్వార్థమానుగద! మాటలు వేయును నేల సన్మునీ!" 769

గీ. అపుడు పల్కె విశ్వామిత్రుఁ డతనితోడఁ, "దలఁప నామది బ్రాహ్మణతాసుహోప
కారకమ్ము జ్ఞానామృతపూరితమ్ము, కాన దోషము లే" దనఁగానె యతఁడు. 770

గీ. కోరుకొనువస్తువుపయిఁ గకూర్తిచేత, నరుఁడు ధర్మపన్నమ్ము లేకరువుపెట్టు
నీవు మహనీయుఁడవు; కాదు నీచకృత్య, మునను తేజోధనంబు కోల్పోవ! దేవ!"

గీ. అనిన "వేయేల! నామీఁద నెనరు నీకుఁ, గలిగెనేని శ్వమాంసముఁ గరుణనిమ్ము
దొంగతన మది కామి నేదోష మింకఁ, గలుగ" దన్న నతండు దుఃఖంబు గనుచు.

ఆ. "దేవ! మానిచంద్ర! తేజోధనుండవు, నీవు నన్నుఁబోటినీచువలన
నీచదాన మంద నేనోర్వ నైననీ, యిచ్చవచ్చినట్టులే చరింపు." 773

చ. అనఁ దని కుక్కమాంసమును నామహనీయతపోధనుండు పో
యెను దనప్రాణపంచకము నీగతి నిల్పుకొనంగ నోపి యా
వెనుకఁ బడెన్ గడున్ భువిని వెల్లువలేర్పడ వర్షధార లా
మునియుఁ దపోవిశేషమునఁ బుణ్యమునన్ దురితంబు నీఁగఁగన్. 774

క. ఆపద్ధర్మము లనఁగా, నీపగిదిని నుండు" నన్న నెంతయు నాశ్చ
ర్యాపాదక మిది యని యా,భూపాలుఁడు ధర్మజుండు పొల్పుం గనియెన్. 775

చ. "అనుపమసత్ఫలంబు శరణాగతరక్షణ మిచ్చు నందు భూ
మిని నిజమా ?" యటం చడుగ మిక్కిలిప్రీతిని ధర్మజుం గనుం
గొని వచియించె భీష్ముఁడు "ముకుందపదాంబుజ సక్త చిత్తుఁడై
మను ముచుకుందుఁ డన్ పరమమాన్యుఁడు కోరెను మున్ను నీగతిన్. 776

క. దనుజాచార్యుని శుక్రుని, వినిపించె నతండు లోకవిశ్రుతమును బా
పనికాయముఁ బాపుచుఁ బు, ణ్యనిచయమును గూర్చునట్టి యద్భుతగాథన్. 777

క. విమలకపోతోపాఖ్యా," న మనన్ బేర్గన్నగాథ నావిన్నయటుల్
క్రమమున వినిపించెద నని, యమలుఁడు భీష్ముఁడు వచించె నాధర్మజుతో. 778

-: కపోతోపాఖ్యానము :-

చ. "కలఁ డొకబోయవాఁడు మునుఁ గాఱడవిన్ వధియించి పక్షులన్
దలఁపక యేమియున్ గరుణఁ దాఁ దిని కొన్నిటి నమ్మి కొన్నిటిన్
విలసిలుచుండి యొక్కటను వేఁటకు నేఁగి వనంబులోన వి
చ్చలవిడి నుండ గాలి పెనుజల్లులు వర్ష ము వచ్చె నంతలో. 779

ఆ. కురిసి కురిసి వాన ఘోరంబుగా దివి, భువిని ముంచి ముంచి మివుల భీతిఁ
గలుగ రాత్రిపడిన ఖలుఁడు కిరాతకుఁ, డడవి చేరె నొక్కయవనిజమును. 780

ఆ. వృక్షమూలమందుఁ బెద్దటా యొక టుండ, దానిపై ని జేరి మేను వణఁకఁ
జలికి నొచ్చి నొచ్చి చదికిలఁబడి యుండె, లుబ్ధకుండు తిండి లోలుఁ డగుచు. 781

సీ. ఆచెట్టుతొఱ్ఱలో నత్యార్తిఁ గుందుచుఁ, దనపెంటికోసమై వనరుచుండె
నొకకపోతము "సఖి! ఓర్వంగఁగలనె క్ష, ణంబైన నీవియోగంబు ? వాన
కెక్కడఁ జిక్కితి ? వేకిరాతుఁడు పట్టె ?, నై హికాముష్మికాద్యఖిలమునకు
సతికాదె పతికిని సాధనం బుర్వీలో, నీవు లే కెట్లులు నిలుతు నేను ?

గీ. పాడువాటిన దీగృహాప్రాంగణంబు, రమ్ము చెలి! రమ్ము చెలిరొ! వేగమ్ము నాదు
ప్రాణములు నిల్పఁగాఁ బతిప్రాణరక్ష, సతికి ధర్మముగద! నీవు జ్ఞానివిగదె!" 782

చ. అని పలవించువల్కు లవి యన్నియు బోయవలన్ గలట్టి మా
నిని సుకపోతి వించుఁ గడు "నేను నిజంబుగ నెంతధన్యనో ?
తనసతి యింటలేనపుడు దానిమగండు తలంప కన్య భా
ర్యను గుతియించి వందురుట యామె యదృష్టవిశేష మే యగున్." 783

క. అని సంతసించి మదిఁ జె, ప్పెను పతికిఁ గిరాతవిభుఁడు వేఁటాడి తనన్
తనసంచిలోన నిడుకొని, వనజముక్రిందన్ ప్రభీతి వణఁకుచునుంటన్. 784

గీ. "విధికృతం బిది యిసుమంత వెతను గనకు, కోపపడ కీకిరాతకకులజుపైని
శరణు శరణంచు మనదువృక్షమును జేరి, అతిథియై శీతభీతాత్ముఁ డయ్యెఁ బ్రోవు.

చ. శ్రితజనరక్షణంబును నరివ్రజ మైన ననుగ్రహించుటల్
మృతిగనువేళనైన భయమించుక కాంచక శాంతి నూనుటల్
మతిఁ దలఁపన్ స్వధర్మములు మామకదివ్యకపోతజాతికిన్
కుతుకముమీఱ నీతనికిఁ గూర్పుము హారము సీతుఁ బాపుమా. 786

ఆ. హృదయశుద్ధితోడ నెంతయు ధర్మంబు, నాచరించువారి నరయును హరి
క్షణికజీవ మిచ్చి శాశ్వతం బగుముక్తి, విలుచుకొనుటెకాదె విజ్ఞత యన." 787

క. అనుతనభార్యవచస్సులు, విని దుఃఖభరంబు నెల్ల విడిచి రయమునన్
కనుఁగొని కిరాతుతో ని,ట్లనియెఁ గపోతంబు మనుజు లనియెడునట్లుల్. 788

గీ. "అతిథివై నావు నీవు మహానుభావ!, బడలి యడవిని గడు నీవు నిడుములఁ బడి
చేయుశుశ్రూష లేవియో చెప్పుమయ్య! చేసి జన్మము ధన్యంబు చేసికొందు."

క. అన లుబ్ధకుఁ డనె "నే సీ, తున వడఁకుచునుంటిఁ బ్రీతితోఁ జలిఁ బాపం
గను బార్థింతు" ననంగా, వెనువెంటనె యేఁగి తెచ్చె విహగము ప్రుల్లల్. 790

క. ఎండినపుల్లలు పోవిడి, మండెడియొకకొఱవిఁ దెచ్చి మఱి యం దిడినన్
మండఁదొడంగఁగ నన్నియు, గండుమిగిలి యతఁడు చలిని గాచుకొనంగన్. 791

ఉ. "ముక్కున నొక్కటొక్కటిగ మోవిడులపుల్లలఁ దెచ్చినాను పైఁ
బిక్కనె యున్నపల్లెఁగలవారలయింటికి నేఁగి యక్కడన్
జక్కటిమండుపుల్ల నిటుచక్కఁగ దెచ్చితి మంటచేసితిన్
గ్రిక్కునఁ దోల నీచలి; నికన్ ననునేమి యొనర్పుచుందువో?" 792

క. అన వాఁ "డాఁకలిబాధను, గనియుంటి భుజింపఁ బెట్టఁగాఁ బార్థింతున్
నిను" నన్నఁ గపోతం బనె, "ననఘా! ఖగములము మేము హారం బన్నన్. 793

క. దొరకినఁ దిందుము మీవలె, నరయంగా దాఁచుకొనుట కలవడము కరం
బిరవుగ నాదుశరీరము, త్వరితముగాఁ దినుము తీర దయ నాఁకలియున్." 794

క. అనుచుఁ గపోతము ముమ్మ్రా, అనలము చుట్టున్ బ్రదక్షిణాదికమును జే
సినవెంటనె పడి యందున్, దనువును ద్యజియించె నెంతధైర్యమొ తలఁపన్. 795

చ. అది గని యాకిరాతుఁ డపు డచ్చెరువంది "కపోత మీగతిన్
ముదమునొయిన్ గురుత్వమును బూని యనుగ్రహ ముంచె నింత నే
నిది మొద లింకఁ జంప వని నెప్పుడు పక్షుల జంతుసంతతిన్
మదిని విరాగమబ్బె" నని మాటి దయానిధి యయ్యె వెంటనే. 796

గీ. సంచిలో నున్నపక్షుల క్షణములోన, విడిచివైచెను వెంటనే వేటసాధ
నముల నెల్లను వైచె దూరమున నంతఁ, జదికిలంబడి భావించె జరిగినకథ. 797

ఆ. విడువఁబడినయట్టి విహగంబులందున, నున్నయాకపోతి యొనర నగ్ని
నుఱికినట్టిభర్త నూహచేసి విషాద, మునను నిట్లు పలికెఁ గనికరముగ. 798

చ. "నను క్షణమాత్రికాల మయినన్ విడనాడి యెఱుంగ వెన్నఁ డేఁ
దినినయనంతరంబె తిని దేవత లెంతయు మెచ్చునట్టివ
ర్తనమున జీవయాత్రి నిటు ధన్యతఁ బుచ్చి చనంగ ధర్మమా!
ననుఁగొనకుండ ముందుగ ననాథ నొనర్చి కపోతరాజమా! 799

ఉ. ఎన్నివిధంబులన్ రతుల నెన్నిస్థలంబుల నుత్తమంబుగా
నెన్నఁడు నెవ్వరుం గననియేడ్తెరఁ జూపితివో? మహాత్మ! నే
సన్నుతిచేయఁగాఁగలనె? చానను జాలను నిన్నుఁ జేరఁగాఁ
గన్నఁగదా! సతీత్వమది గౌరవభాజకమా మనోహరా!

క. పతి ననుసరించి చనుఁ, సతికిని గర్తవ్యమగుట క్షణమాత్రములోఁ
గుతుకమునఁ గలిసికొందును, పతిదేవా! నీవిమానవర మాపఁగదే!" 801

చ. అని యనలంబుఁ బేర్చుకొని యామహనీయకపోతి భక్తితో
వినుతముగాఁ బ్రదక్షిణము ప్రీతి నొనర్చి మదిన్ బతిన్ హరిన్
ఘనముగ నెంచుచున్ బడియెఁ గాయము వెంటనె బుగ్గిగాఁగ నేఁ
గెను బతిఁ గూడి దేవతలు కీర్తియొనర్ప విమానమందునన్. 802

గీ. ఆకపోతదంపతులకు నద్భుతముగ, స్వాగతం బిచ్చి రప్సరల్ చారుముఖులు
హారతుల నిచ్చి కొనిపోయి రమరవిభుని,సన్నిధికి జయనాదముల్ సలుపుచుఁ గడు.

ఉ. తాను గిరాతకుం డయినఁ దత్క్షణభక్తివిరాగవిజ్ఞతా
నూనవిశిష్టవర్తనఁ గనుంగొనె సర్వము బోయవాఁ డటన్
"నేనును నిట్లె యీడు మహనీయకపోతయుగంబు నాకు నెం
తేని మహోపకారము నుతిప్రదమౌనటు చేసియుండుటన్." 804

క. అనుకొనుచు నతఁడు ముందున, కును జన నటఁ గాంచె నొక్కఘోరపుదావా
గ్నిని సంతోషముతో నం, దునఁ జొచ్చి యతండు పొందెఁ దృప్తిలోన దివిన్. 805

క. అమలకపోతోపాఖ్యా,నము నెవ్వఁడు భక్తితో వినంగనుఁ జదువున్
కృముగ నాతఁడు కను న,త్యమలసుఖంబులను నిందు నందును నెందున్." 806

క. అన విని ధర్మజుఁ డెంతయుఁ, గని మోదము సంభ్రమంబు ఘను భీష్మ మహా
త్ముని నిట్లడిగెను "దేవా!, మనుజుం డజ్ఞతను జేసి మహితాఘంబున్. 807

గీ. ఎట్లు పోఁగొట్టుకొనఁజాలునో వచింపు", మనఁగ భీష్ముఁడు వచియించె నంత మున్ను
పొంది జనమేజయుండు నబుద్ధిపూర్వ, కంబయినబ్రహ్మహత్య పాయంగఁగనుట.

ఆ. మునులవలన నేను మును వింటి నీకథ, నీకుఁ జెప్పువాఁడ నిరుపమంబు
దీని విన్న యెడలఁ దీఱు నీసంశయ", మనుచుఁ జెప్పె మిగుల నాదరమున. 809

-: జనమేజయుఁడు బ్రహ్మహత్యాదోషముఁ బాపుకొన్నకథ :-

క. జనమేజయజనపాలుఁడు, కనె నెఱుఁగక మున్ను ఘోరకలుషము దానన్
జనులెల్ల రతని విడిచిరి, వినుతులు భూసురులు వాని విడిచి రతండున్. 810

చ. మనమునఁ దల్లడిల్లి క్షణమాత్రము నిల్వక యందుఁ బట్టణం
బును వెనువెంటనే విడిచి పోయెను గాననభూమి కందుఁ గాం
చెను మహనీయు శౌనకుని శిష్యశమేతు నివీలితాక్షుఁ బా
వనజపహోమతత్పరుని వంతను జేతులు మోడ్చి నిల్చినన్. 811

చ. "ఎవఁడవురా దురాత్మ! యిటు లింతటిదూరమునుండి చూచినన్
శవముగతిన్ గనంబడుచు సంతతదూష్యుఁడవై కువాసనన్
మివులను గొట్టిచుంటి విటు మీఁదికి రాకుము పొమ్ము దూర మీ
భవమును వీడినంతటనె పాపి! వసింతువు రౌరవంబునన్."
812

చ. అనుమునిచంద్రుఁ గాంచి వినయంబున నాతఁడు "దేవదేవ! నీ
వనినది నిక్కువం బగుట నంతటిపాపముఁ బాపుకొంటకే
యనుపమతావకీనచరణాబ్జసుగంధముఁ గోరి వచ్చితిన్
నను దయఁజూచి పొమ్మనకు నాకు హితంబు ఘటింపు మింపుగన్."
813

మ. అనినన్ శౌనకుఁ డాదరంబునఁ "నృపాలా! జాలియూ నీయెడన్
వినుమీ! అజ్ఞులు పాపకృత్యములనే వే చేసి యూపిర్మ్మటన్
గనుచుం దెంతయు వంతఁ బ్రాజ్ఞు లెపు డేకార్యంబు నూహింపకుం
డను గావింపరు కాన వారలకు నుండంబోవు పాపావళుల్. 814

ఉ. లెంపలు వేసికొన్నను మలీమసచిత్తుఁడ వీవు నీకుఁ గా
వింపఁగఁజాల మే లయిన విశ్రుతధర్మపరాయణున్ దయా
సంపద గన్ననాయెడఁద జాలికతంబున నింతవట్టు భా
షింపఁగఁబూనినాఁడఁ గలుషీకృతచిత్తులు నింద్యు లెన్నఁడున్.
815

చ. పరమపవిత్రవిప్రజనబంధురజాతికి ద్రోహ మెంచి యీ
దురితముఁ దెచ్చుకొంటి వికఁ దుర్మదవృత్తి వహింప వారిదా
చరణసరోజయుగ్మముల శాశ్వతభక్తిఁ జరింతు నంచు నా
చరణములందు వ్రాలి నృప! చయ్యన బాస యొనర్పు చెప్పెదన్."
816

క. అనినంత బాసచేసెను, జనపాలుం డల్లె చెప్పె జనపతికి మహా
ముని శ్రేనకుఁ డిట్లని "నృప !, చను విడువఁగ భోగదర్పచయము ప్రియమునన్.

ఆ. ధర్మనిష్ఠఁ బూని తపము దానంబు న, ధ్యయనయాగనిధుల నలరునట్టి
రాజవర్య భూతరాజి సేవించును, విను యయాతివాక్యమును ప్రియముగ. 818

గీ. 'శ్రద్ధతో సరస్వతిని దృషద్వతిని బ్రియంబునం దేలి పొంది యుధ్యయనసక్తి
దానధర్మము లొనరించి దయ వహించి,రాగముల నీఁగి నృపుఁ డఘురాశిఁ బాయు.'

సీ. 'పరమస్మృతి' యనంగఁ బరగురహస్యంబు, వినిపింతు జనపాల ! వినుము శ్రద్ధ
పాపంబు చేసినవాఁడు పశ్చాత్తాప, మంది యెన్నం డఘు మాచరింప
ననుకొన్నఁ బాదంబు వినుతధర్ముఁ బట్టి పరగుదు ననుకొన్నఁ బాద మొకటి
పరులకు మేల్చేసి పాదంబు పాపమున్, ద్వేషించి పాద మీవిధము గాఁగఁ

గీ. బాయఁగా నోపు నెంతపాపంబునైన, దెలియ కొనరించునఘములు తెలిసి చేయు
పుణ్యములఁ బోవు బట్టను బొడము మఱిక, గారమును నద్దఁ బోయెడికరణి ననియె.

క. మునుపు బృహస్పతి దేవేం, ద్రునికిన్ నీ వట్లు చేసి తొలఁగించుకొనం
గను మఘు మని శ్రేనకుఁ డా,తనిచేఁ జేయించెఁ గ్రతువితానము యాత్రిల్. 821

క. క్రిమముగ జనమేజయుఁడును, విమలాత్ముండయ్యె మిగుల విగతాఘుండై
సముచితధర్మపరాయణ,త మహారాజ్యంబు నేలెఁ దదనంతరమున్. 822

– గృధ్ర జంబుకోపాఖ్యానము :–

గీ. ఆర్తజనబాష్పమార్జన మవనిపతికి, నగును గర్తవ్య మట్లులే యగు నెఱుంగ
స్వీయకార్యార్థ లోకలుషితమనస్కు, లతికపటు లెట్లు లగుదురో యవనిపతికి. 823

క. విదిశానామకపట్టణ, మది రాజిలు; నందు నొక్కయర్భకుఁడు కటా !
కదియం గాలము చచ్చెను, విదితార్తిని బంధుజనులు పితయును వానిన్. 824

క. కొనిపోయి శ్మశానమునకుఁ, దనయునిమృతతనువు వీడ ధైర్యము లేమిన్
ఘనశోకపరవశాత్ములు, చన కటనే యుండిపోవఁ జయ్యన నటకున్. 825

సీ. గ్రద్ద యొక్కటి వచ్చి కని వారి "నిటు దుఃఖ, పిల్లఁగా నేటికి ? నెల్లవార
లెప్పుడో యప్పుడు నిట్లగువార లే, చీకటివడుచుండెఁ జేరు నిటకు
రాత్రివేళల మహారాక్షసభూతముల్, కడుఁ బ్రమాదం బౌను గాన మీరు
బాలునిశవమును వర్జించి వెడలుఁడు, నామాట విని" యన్న నామనుజులు

గీ. భయపడి శవంబు విడిచి పోవం గడంగ, బొక్కలోనుండి యొకనక్క చక్కవచ్చి
"అయ్యయో ! యింతచక్కనియయ్య నిటను, గ్రద్దమాటలఁబట్టి యీరా!విడుతురె?

సీ. ఏడ్వంగ నేడ్వంగ నెంతటికటికిదే, వునికైన జాలిపుట్టును తలంప
మఱియుఁ బున్నమచందమామవంటిమొగంబు, గలబాలు విడ నెట్లు కాళ్లు వచ్చు?
అప్పుడే సూర్యుండు నస్తమింపఁడు వెను, దిరిగి బాలునికడ కరిగి యేడ్వుఁ"
డన్నఁ బేరాస నాయందఱు వెనుదిర్గి, వచ్చి కూర్చుండిరి బాలుశవము

గీ. సన్నిధిని నంత గర్గి యచ్చటను జేరి, "నక్కమాటల నెన్నండు నమ్మవలదు
వికృతరూపము నందెను బీనుఁ గదిగొ, ఏటిబ్రితు కింక వెంటనే యేఁగుఁడయ్య!

క. చనిపోయిన బాలుం డిఁక, గనఁగన్ స్వర్గంబు దానకార్యచయంబున్
వెనువెంటనె చని చేయుఁడు, వినుఁడీ నామాట" యన్న వెంటనె వారున్. 828

ఆ. లేవఁబోవ నక్క "చీ వినకుఁడు గర్గి, మాట లిట్టిముద్దుమూట బాలుఁ
జూడ నాకె కాఱు జొటజొటఁ గన్నీరు, మీకుఁ జూడ జాలి లేకపోదు. 829

గీ. దైవబల మున్నయెడల సాధ్యంబు కాని, దేది? యత్నంబు మానిన నేమికలుగు?
నమ్ముఁడీ నాదువలుకు" లనంగ గర్గి, వారితో నిట్టు లనియె విస్పష్టముగను. 830

ఉ. "ఏను జనించి వేయిపయి నేండ్లు గతించెను నెన్నఁ డొక్క డే
మానిసి బాల్యయౌవన కుమారవయస్కుల వృద్ధులందుఁ గ
న్నానె గతించి వచ్చుట వినంగను లేదు పరిపంచమందునన్
గాన వృథాభ్రిమల్ విడిచి గర్గిక్కున నేఁగుఁడు వెట్టివీడుఁడీ!" 831

క. అన వారు లేచిపోవఁగఁ, గనుఁగొని యిట్లనియె నక్క "కరుణార్ద్రుండై
మును బ్రిదికింపఁగలేదే, ఘనుఁ డగుదాశరథి ప్రీతిగని విపరిసుతున్. 832

గీ. బ్రిదుకఁజేయఁగ లేదె నారదుఁడు మున్న,సృంజయునిపుత్తు నెవ్వఁడో సిద్ధుఁ డటులె
వచ్చి మీవాని బ్రిదికింపవచ్చుఁ గాన, వేచియుండుఁడీ యాశను విడువ కెపుడు."

క. అన వారు తిరిగివచ్చిరి, వనటం గూర్చుండ బాలుపజ్జను భ్రిమతో
నినుఁ డింతలోన కుంకెను, కనుఁగొనుచుండంగ వ్యాప్తిగనె చీఁకట్లున్. 834

ఆ. రాత్రిపడిన నచట గర్గి నిల్వఁగ లేదు, కాన వారు పోవఁగా వచించె
రాత్రిపడిన యెడఁ గరంబు నక్కకు మేలు, కాన వార లుండఁగా వచించె. 835

ఆ. స్వార్థపరము జగము సర్వంబు దానిక్రై, వలుకు క్రియయు నెల్ల భావ ముండు
నర్ధరాత్రిదాఁక నచట వా రేడ్చిరి, శివశివా! యటంచు మివుల జాలి. 836

ఆ. ప్రేతవనవిహారి భూతనాథుం డగు,శివుఁడు జాలిచెంది చేరి వారి
బాలు బ్రిదుకఁజేసి వాఁడు జీవించును, నూఱునేండ్లు ననుచు నుడివి పిదప. 837

ఆ. గృధ్రిజంబుకములయెడఁ బ్రీతి వహియించి, ఆఁకలియును దప్పి లేకయుండ
వరము లిచ్చి పొంగఁ గరము వారలు శివుఁ, డంత మాయమయ్యె నద్భుతముగ.

చ. తలఁపఁగ నీశ్వరోపముఁడు ధాత్రిధవుండు పరిజాళిదుఃఖముల్
తొలఁపఁగఁజాలఁగావలయు ధూర్జటిభంగిని; కార్యసాధకుల్
చలమున నేర్పునన్ మిగులఁ జల్లనితియ్యనిమాటలాడి ని
చ్చలు నటు గ్రిద్దనక్కలటు సంతతమున్ జరియింపఁగా నగున్." 839

క. అని చెప్పి భీష్మోఁ డంతట, ననియెను "పరిబలునివిరోధ మది యెల్లపుడున్
వనట యెసంగును దుర్బల, జనునకు" నని చెప్పోఁ బవనశాల్మలులకథన్. 840

-: పవనశాల్మలీ (గాలి, బూరుగు చెట్టుల) వృత్తాంతము :-

చ. "హిమగిరియందుఁ బెద్దదయి యెంతయు వ్యాప్తిని గాంచినట్టిదై
యమితపుశాఖలం గలిగి యందము చందముతోడ నొప్పువృ
క్షము నొక శాల్మలిం గని పరిశస్తమహాముని నారదుండు వృ
క్షమ! యిటు వాయుపీడితవుగాక చరింప రహస్య మేమగున్? 841

క. వినుపింపు" మనఁగ నది "పదు, నెనిమిదిరెట్లధికశక్తి యెసఁగును నాకున్
విను వాయుదేవు కన్నను," నని గర్వంబున వచింప నాతం డనియెన్. 842

ఆ. "తప్పు తప్పసుమ్మి తలఁపకుమట్లు వృ, క్షంబు లెల్ల గిరులు సర్వమరయ
వాయువశగతంబు లౌ యథార్థవిషయ, మిది యెఱింగి మసలు మింక" ననఁగ.

ఆ. బుద్ధిలేకపోవ పొగరెక్కువైనంత, గర్వవాక్యము లనెఁగాని వినయ
మించుకూపదయ్యె హీనశాల్మలి "సరే, కాచుకో"మ్మని ముని కనలి చనియె. 844

మ. చని యాతండు సమీరణుం గని సమస్తంబున్ వచించెన్ వినం
గని యాతండు రయంబునం జనియె వృక్షం బున్నయచ్చోటి "కే
మి నిక్కృష్టం బగుగర్వ మూనఁదగునే? మే లెంచి యూహించుకో
మ్మ నినున్ నేను సమూలనాశనము సమ్మోదంబుగఁ జేయుదున్. 845

ఆ. ఒక్కనాఁడు నలువ చక్కనినీనీడ, కలరి కనికరింప నగునె యింత
గర్వమూన జేపె కావింతు నాశము, పొగరు విడిచి బుద్ధి పొందవేని." 846

క. అని యేఁగె వాయు వంతట, మనమున నూహించి యతనిమహితబలంబున్
"వినకైతి మానిమాటలు, వినకైతిని వాయుదేవు విబుధవచస్సుల్. 847

ఆ. జే వతండు వచ్చిమాపును నారూపు, కాసఁ జచ్చినట్లు గర్వ ముడిగి
కొమ్మరెమ్మ లాకుగుబురులు నాకు నే, విఱుచుకొందు" ననుచు విఱుచుకొనియె.

గీ. వచ్చి మఱునాఁడు వాయువు తిచ్చవడుచు, "దీనికై యంతగర్వముఁ బూనినావ?
యింకనైన ను బుద్ధితో నెసఁగు" మనుచుఁ, గనికరంబున విడిచి యేఁగెను విఱువక.

ఆ. అవనిఁ బ్రిబలుతోడ నతిదుర్బలుఁ డసూయుఁ, గడఁగి తొడరునెడలఁ గాంచుఁగీడు
మిగుల ననుచుఁ జెప్పు మిక్కిలి యీకథ,పున్నె మొసఁగు శ్రిద్ధ విన్నయెడల." 850

-: దనుము, తపము, సత్యముల ప్రభావము :-

క. అన విని ధర్మజుఁ డడిగెను, "వినుపింపు మహాత్మ! పాపవితతికిఁ దలఁపం
గను మూలహేతు వేదో," యన భీష్ముం డిట్లు పలికె నాదరమతియై. 851

చ. "తలఁపఁగ లోభమే బహువిధంబుల పాపవితానహేతువౌఁ
గలుగఁగఁజేయు లోభమె నికామమనోజ మహావ్యధన్ సదా
కలఁచు మనంబుఁ గ్రోధమును గాఢవిమత్సరదైన్యదుఃఖముల్
కలుగఁగఁజేసి నాశమును గాంచఁగఁజేయును ధర్మహీనతన్. 852

ఉ. కావున లోభమగ్నులను గాక నితాంతసమస్తధర్మస
ద్భావుల సత్యసంయుతులఁ బాపమహాభయయుక్తులన్ సదా
నీవు భజించుచున్ గనుము నిర్మలచిత్తము వీడి లోభమున్
పావను లన్న లోభ మనుపాడుగుణం బది లేనివారలే." 853

క. ఆమాటలకు యుధిష్ఠురుఁ, డామోదముఁ గాంచి "దేవ! అజ్ఞానమె యీ
భూమిని దుర్గతులకు నా, హా! మూల మటందు చెప్ప ముది వివరముగన్." 854

ఆ. అనిన భీష్ముఁ డిట్లు లనియె "ధర్మజ! క్రోధ, శోకరాగదర్పభీకరతలు
ద్వేషమగభిమానతీవ్రత్వ మాలస్య, మనుగుణంబు లెల్ల నజ్ఞత యగు. 855

ఆ. పుట్టు నజ్ఞత తలపోయ లోభంబున, మతియు రెండు నగుఁ బ్రమాదము లిల
నఖిలపాపమూల మైనలోభంబును, విడువవలయు బుద్ధివిభవముఁ గన." 856

గీ. "ఉత్తమోత్తమధర్మ మీయుర్వి నేది?," అనిన ధర్మజుఁ గని భీష్ముఁ డనియె నిట్లు
"దమమె తలఁపంగ నుత్తమోత్తమునైన, ధర్మమని చెప్పి రెల్లరుఁ దత్త్వవిదులు.

క. దనుమే స్వర్గము మోక్షము, దనుమే యిహపరసుఖప్రదాయకము మహా
దమయుతుఁడె బుద్ధిమంతుఁడు, దమమును మించినది లేదు ధర సుగుణములన్. 858

ఉ. ధీరజనంబు మెచ్చెడి తితిక్ష దయాగుణమున్ సుమైత్రియున్
సారగుణంబు శీలము ప్రశస్తము నై నయలోలుపత్వమున్
ధారుణిఁ జూడఁగా దమము తాల్చెడి రూపములే దమంబె వి
స్తారవివేకసారభవిధాయిని జ్ఞానపవిత్రి సుఖప్రదంబగున్. 859

చ. తపమె నిదానమా నఖిలధర్మచయంబునకున్ దలంపఁగాఁ
దప మనుదాని శ్రేష్ఠ మగుధర్మము చూడఁగ నిగ్రహించుటే
యెపు డశనంబు; తద్ధనము నెంతయుఁ గాంచినపుణ్యశీలి యె
ల్లపు డతిశాంతుఁడై కడుఁ దొలంగఁగఁజేసికొనున్ మహాఘముల్. 860

గీ. పంచపాపచయంబు నశించిపోవు, సత్యశౌచాదు లలవడు సర్వసిద్ధి
సముదయము చేతిలోనిదా విమలహృదయ, మెసఁగుఁ దపమున రాజిల్లుహితమతికిని.

చ. వినుము వచింతు సత్యగుణవిశ్రితరూపములన్ యథామతిన్
మును వినఁగన్నయట్లు దమమున్ దయ ధైర్యము హ్రీ సమత్వమున్
ఘన మనసూయ దానము నకల్మష తాక్షమలున్ తితిక్షయున్
కనఁగ నహింస యిట్టివగుఁగా తలపోయఁగ సత్యరూపముల్. 862

ఆ. ఇహము పరము కూడ నెరఁగును సత్యని, తంబువలన సూనృతంబు కంటె
నధిక మేది? తలఁప నన్యతముకంటెను, నఘవిధాయక మిఁక నవనిఁ గలదె! 863

అ. నుతము లశ్వమేధశతములకంటెను, సత్య మధిక మండ్రు సాధుజనులు
వేయు నేల యింక వినుతసత్యమహత్త్వ, మనుపమాన” మన్న నచ్చెరువడి. 864

క. అరిషడ్వర్గము తలఁపఁగ, నరులం దెసు కలుగుఁ గలిగినన్ దాని నెటుల్
దొరఁగంగ సాధ్యమగునో, కరుణన్ వచియింపు మన్న గాంగేయుఁడనెన్. 865

క. “అరిషడ్వర్గ మనంగా, నరయఁగఁ గామాదు లాఱు నగుఁ; గామం బన్
పరమారి పుట్టుచుండును, నరుసంకల్పమునఁ దన్మనంబున నిట్టే. 866

గీ. చీము రక్తము నెమ్మోక ల్ చేరి యయ్యె, దేహ మియ్యది రోఁతలగేహ మని యె
ఱింగిననరుండు తా, గెలువంగనోపు, గామమును దాన నతనికిఁ గాదు బాధ. 867

గీ. క్రోధము జనించుఁ బరదోషగుణము లెన్న, నతిశయక్షమచేత నయ్యది నశించు;
లోభ ముదయించు సర్వము లోకమునను,స్థిరమనుకొనఁ దొలంగు నస్థిరతఁ దెలియ. 868

గీ. మోహము జనించు నజ్ఞానమునఁ;దొలంగు,విడువఁగ నధర్మలేపము;పొడము మదము
కులధనాదికవిద్యలఁ దొలఁగు వాని, వ్యక్తతఁ దలంప వానిపెం పాత్మఁ జూడ. 869

గీ. సత్త్వగుణహీనతఁ గడుమచ్చరము కలుగు. సాధుగురుసేవఁ దొలఁగు మాత్సర్యమెల్ల;
ఇవియె పరిబలారులు జయింప నవు శుభములు,గెలువ లేనట్టివారికిఁ గీడుఁ కలుగు.870

ఆ. ధైర్యహీనజనుల దరిసి తోడేళ్లట్లు, పై బడంగడంగు బాధపెట్ట
ధైర్యవంతు లైనధర్మాత్ములం జూచి, పాటిపోవుఁ జాల భయమునంది. 871

క. అరిషడ్వర్గము కలిగిన, నరుకంటెను నధముఁ డండ్రు నయవిదులు నిరం
తరహింసచేయునాతనిఁ,బరహింసను మించినట్టిపాపము కలదే?, 872

గీ. చుట్టములకైన నించుకపెట్టకుండఁ, దినెడికుజనుండు పాపంబె తినును నిజము
చుట్టముల కెల్లరకుఁ బంచిపెట్టి తాను, తినెడియాతఁడు రాజిల్లుఁ దేజమునను. 873

చ. క్రతువులు చేయుభూసురనికాయము లోపముఁ గాంచకుండ నే
గతిని నృపాలుఁ డెంతయును గౌరవభంగిని జూడఁగా నగున్;
విత్తధనాఢ్యవైశ్యులయు విశ్రుతభాగ్యనిధానశూద్రసం
తతులధనంబులం గొని నుతక్రియ రా జిడనౌను సత్కృతిన్. 874

ఉ. వేదతనంబుమూలమున విశ్రుతవేదవిధానసత్క్రియల్
మేదిని జేయలేక కలిమిన్ నృపు వేఁడఁగ నోరురాక యే
మాదిరి చేయిచాఁపక క్షమాగుణయుక్తులు నైన విప్రులన్
మోదిలి తల్లి దండ్రులటు ప్రోచినరాజు గడించు సర్వమున్. 875

ఉ. ఆమము రత్నమున్ వనిత యన్నవి చూడఁగ నిత్యశౌచతన్
భూమిఁ బ్రసిద్ధిగన్నవి నృపుండు కొనందగువాని నెయ్యెడన్
క్షేమముమీఱి విద్యయును జెన్నగునట్టిసుధన్ గ్రహింపనౌ
భూమిపు లెవ్వ డెచ్చటను భూరివిషంబుననుండియైననున్. 876

చ. పతితులు వంచపాతకులు వారికిఁ జేసినప్రాణదానసం
గతియె మఱుక్షణంబునను గాంచక యెంతయు విస్మరింత్రు; దు
ర్గతులకు మేలు చేసిన యఘుంబది పాయు నపారపుణ్యసం
గతిఁ; గుజనోపకారము లఘుంబు లొసంగు నొసంగు దుర్గతుల్. 877

క. పతితునితోడిప్రయాణము, పతితునితోఁ గూడి చేయుపానాసనభు
క్తితనుస్పర్శంబులు నివి, పతితుని గావించు నెట్టిప్రాజ్ఞునినైనన్. 878

ఆ. అట్టిపాప మెల్ల నత్యంతతపమున, దానతతిని వరమధర్మములను
బాపుకొనఁగనౌను బాపాత్మునకు మేలు,చేయు నెంతయఘుమొ చెప్పలేము. 879

ఆ. పాప మనృత, మైనఁ బడఁతులయందును, ద్యూహమందుఁ దనదుప్రాణవిత్త
మానభంగవేళ మహితగోబ్రాహ్మణ,రక్ష వేళఁ బాపరహితమె యగు. 880

చ. సుజనుని దుర్జనుం డను చసూయ వహించి నిరాపనింద మో
పి జనులమధ్యమందునను బెల్లుగఁ గూసినవాఁడె కాంచెడున్
గుజనతఁ దన్మహాఘమును గొంతకుఁ గొంత తొలంచుకోనగున్
నిజముగ నాత్మ ఖేదపడి నీచత వీడి స్తుతించి సజ్జనున్. 881

క. తలిదండ్రుల వీడుట యే, బలవత్తమకారణంబొ వరగినతక్కన్
తలఁపంగ ఘోరపాపము, తొలఁగించుకొనంగ రానిదుష్కృత మదియా. 882

ఆ. ఆసనంబు శయ్య నమృతభోజనమును, వస్త్రదాన మిచ్చి వటువరులకు
నట్టియఘము పాయ నగు నృపాలునకును, తల్లిదండ్రిసేవ తనయునివిధి." 883

క. అన వివి నకులుఁడు గంగా, తనయుని కిట్లనియె "దేవ! ధను వుత్తమమా
ననుపమ మగునాయుధముల, వినిపింపవె ఖడ్గశక్తిఁ బ్రీతి" ననంగన్. 884

సీ. వచియించె భీష్ముండు "బ్రహ్మపూర్వము రాక్ష,సులఁ జంపునాయుధంబులకొఱకయి
తప మొనరించి యబ్దములు పెక్కులు యజ్ఞ, మొనరింపఁ గృతువహ్ని ననుపమాన
ఖడ్గాయుధంబె యుగ్రిసూర్తిఁ దోఁపంగ, నలువ దాని నొసంగె నయము మీఱి
శివునకు నతఁడది చేతఁ గైగొని రాక్ష, సావళి నెల్లను నణఁగఁజేసె

గీ. నెత్తుటేరులు పరివహించె నేల నంత, హరి కొసంగె నాఖడ్గంబు నాతఁ డలరి
దుష్టఖండన మొనరించి తుష్టిమీఱి,నొసఁగెను మరీచి కెంతయు నెసఁగఁ బ్రియము.

క. ఆతఁడు భార్గవునకు మఱి, యాతండు మునీంద్రతతికి నవ్వారలు సం
ప్రీతిని దేవేంద్రునకును, నాతఁడు మన్వాదిరాజహర్యక్షులకున్. 886

ఆ. ఇచ్చె వారలు ద్రోణుని కిచ్చి రంత, నతనివలనఁ గృపుం డందె నతనివలన
మీర లందిరి; దీనికి ధారుణిపయి, నగ్ని యధిదేవతయు రుద్రుఁ డౌను గురుఁడు.

గీ. కలుగు నెనిమిదినామముల్ ఖడ్గమునకు, అసి విశసనము ఖడ్గంబు ననఁగ దీక్ష్ణ
ధారము దురాసదం బన ధర్మపాల, విజయ మనుపేళ్ళ శ్రీగర్భవిశ్రుతి నిల. 888

ఆ. ఆయుధంబులందు నగు నుత్తమము ఖడ్గ, మదియె శ్రేష్ఠమగుఁ బ్రిహరణసాధ
నంబులం దనంగ నందించె నకులుండు, ధర్మజుండు విని ముదంబునందె. 889

చ. తదుపరి వేళ టఁ దన తమ్ములు దానును భీష్మనాజ్ఞ స
మ్మదమున వీడుకొంచుఁ జనె మాన్యయథోచితకాల్యకర్మ లిం
పొదవ నొనర్చి ధర్మజుఁడు పొందుగఁ దమ్ములు తన్నుఁ జేరఁగా
విదురుఁడు చేరరాఁగఁ గడపెన్ బ్రియ మైనవినోదగోష్ఠిలో. 890

-: పురుషార్థ పరిశస్తి :-

క. "పురుషార్థంబుల నెయ్యది, పరగును శ్రేష్ఠంబు గాఁగ? వర్తిలఁ గను నే
పురుషార్థము మధ్యమమై?, కర మధమం బేది? తెల్పఁగా నగు మీరల్." 891

చ. అన విదురుండు పల్కెను "ధనాదికసంపద ధర్మమూలమై
పనుపడు దానఁ గామము శుభపరిదమై విలసిల్లు నందుచే
తను ధనకామయుగ్మము నుతంబగుఁ జూడఁగ మధ్యమాధమం
బనఁగను ధర్మ ముత్తమ మటంచును నాకును దోఁచుచుండెడున్. 892

చ. పలికెను సవ్యసాచి "ధరపైఁ దలపోయఁగ ధర్మకామముల్
విలసిలు నర్థమూలమున విశ్రుతి వీడి సమస్తమున్ వనిన్
సలలితవృక్షమూలమున సత్తపమే యొనరించుపుణ్యమూ
నులకును నర్థముల్ వలయు నొవ్వక నిల్పఁగ స్వీయదేహముల్." 893

చ. కవలు వచించి రిట్లు "మదిఁ గాంచఁగ నర్థము ధర్మమున్ ధరి
త్రి వెలయుచుండు నొండొకటిఁ దేజరిలంగని రెంటికిన్ ఫలం
బవును దలంపఁ గామము, మహాపురుషార్థము చూడఁ గామమే
మివిలినరెండు మధ్యమము మిక్కిలి యూనధమంబు నెన్నఁగన్." 894

పీ. పలికె నిట్లని యంతఁ బావని "తలపోయ, ధర్మార్థసారంబు తథ్యముగను
దధిసారమట్లు నుత్యంబౌను; గామంబు, వ్యర్థంబె యనుమాట వ్యర్థమగును
షట్పదం బెట్లు పరిణవము నొవ్వనియట్లు, కొనుఁ దేనెఁ గామ మట్లనె కొనఁ దగు
నేవిధంబుగఁ జూడ నీపురుషార్థంబు, లన్నియు మంచివే యగుట తోఁచు

గీ. నొక్కపురుషార్థమును బట్టియుండువాఁడె, యథముఁ డొక్కటి విడిచినయట్టివాఁడె
మధ్యముం డగు నాల్గిటి మహితభంగి,నడపునాతండె యుత్తమ నరుఁడు ధరణి." 895

చ. అనఁ జిఱునవ్వుతోడ మహితాత్ముఁడు ధర్మజుఁ డిట్లనెన్ ముదం
బున "విదురుండు పల్కినది పొల్పగు నుత్తమ సత్యమై; క్రియం
బున నితరుల్ వచించినది పొందికఁ జూడఁగఁ గొంతకొంత మే
లనఁదగు నామతంబు వినుఁ డంద"టంచు వచించె నిట్టులన్. 896

గీ. "అరయ ధర్మార్థకామంబులందు మనసు, తగుల బహువిధశ్రమ విషాదంబు నగును
అఖలభూతాళి జర మృతి నందునవియె,కాన మోక్షమె సాధింపఁగనుఁ మేలు. 897

చ. అది లభియించునా? యనిన నంచితమానసవీథియందు స
న్మదమునఁ జేరనీయ కభిమానము ధర్మము నర్థకామముల్
పొదలఁగనీక సర్వసుఖముల్ మఱి దుఃఖములన్ లవంబు దు
ర్మదమును దైన్యమున్ గనక రంజిల మోక్షము కల్గితీరెడున్." 898

క. అన సంతసించి రందఱు, మనముల మఱునాఁడు వారు మాన్యముగా భీ
ష్మునిచెంత కేఁగినప్పుడు, వినయమునన్ ధర్మజుండు భీష్ముని నడిగెన్. 899

క. జనపతులు చేరఁదీయఁగ, ననువగుమనుజులగుణంబు లల్లే తమ చెం
తను జేర్చరాని చుర్మద, జనులగుణంబులను జెప్ప సమ్మతి ననఁగన్. 900

సీ. భీష్ముండు వచియించెఁ బ్రియముగా నిట్టులు, "మిక్కిలి తాలిమి మెలఁగువారు
ధర్మతత్పరులు నుత్తమసత్యవంతులు, లోలత్వమును మదలోభములను
క్రోధకామములను కుత్సితగుణముల, విడిచిపెట్టినయట్టి విజ్ఞవరులు
వాఙ్నిపుణి యెసంగఁ బ్రీతిశీలము తన, రార నేకార్యంబు నేరిమి మెయిఁ

గీ. జేయువారల రాజులు చేర్పవలయుఁ,గూరిములను లోభులను గృతఘ్నులను కొండె
కాండ్రఁ గల్లరులను నేర్పు కననివారిఁ, బిటికివందల రాజు చేర్చిన నశించు. 901

క. పలికెదఁ గృతఘ్నుఁ డెంతగఁ, గలిమి కనర్హుండొ యొక్కకథఁ జెప్పెద వీ
నుల విందుగాఁగ విను మని, సలలితముగ నిట్లు కథను జక్కఁగఁ జెప్పెన్. 902

-: నాడీ జంఘుని కథ :-

క. మును పొక బ్రాహ్మణుఁ డెంతయుఁ, దనకులధర్మములు విడిచి ధరఁ గాముకుఁడై
వనిత నొకబోయదానిని, గొని జీవింపంగఁజొచ్చెఁ గోయలలోనన్.

క. తిను మాంసమ్మును వేఁటా,డును గల్లుండాగ్రు నిటు కడుంగడుఁ బాపం
బును బొగ్రుచేసికొనుచును, కని భోగము కాంతతోడఁ గనఁగా ధనమున్. 903

క. పరదేశ మేఁగి వర్తక, వరులను గవగూడి తిరుగ వనగజ మొకటం
దటిఁ దోలి నందు నాతఁడు, పరుగున నొకవనముఁ జొచ్చి వటమొకటి కనెన్. 904

గీ. మహితము మనోహరం బగు మ్రానినీడ, నతఁడు కూర్చుండి విశ్రాంతినందుచుండ
నచటి కరుదెంచె నొక్కమహాబకంబు, బ్రహ్మకును గృపాపాత్రమై పరగునదియు.

గీ. రాజధర్మ నాడీజంఘురమ్యనామ, ములను జెలువొందు బకము తద్భూరుహంబు
దానికి నివాసమై యొప్పు దయను విపు్రఁ,గాంచి యిట్లని పలికె నుదంచితముగ. 906

శా. "మాయత్యంతసుయోగ మీ వతిథివై మాయింటికిన్ వచ్చినా
ఓయీ! బ్రాహ్మణ యెంతదాఁక? మఱి నీ వెందుండి యే తెంచుటల్?
మాయభ్యాగతి వీవె కైకొనుము పో్రమన్ మా సపర్యాదులన్
శ్రేయంబుల్ ఘటియించుకోసమె కదా! శీఘ్రిపు్ర లే తెంచుటల్?" 907

క. అన విని బ్రాహ్మణుఁ డెంతయు, వినిపించెను తనదుకథను వేదజికంబున్
విని బకము "నేను తీర్చెద!, వినుతముగా నీవుకన్న వేదజికంబున్. 908

చ. కొను" మని గాంగమీనములు గొప్పగఁ బక్వముచేసి యిచ్చె ము
గ్గినఫలముల్ తదన్యములు కేవలభక్తి నొసంగె నాతఁడున్
దినియె సమస్తమున్ మిగులఁ దియ్యఁగ వానికిఁ బూలసెజ్జఁ జూ
పిన శయనించె నాతఁడును బ్రీతిని నిద్దుర గాంచె నెంతయున్. 909

ఉ. ఆమఱునాఁడు పో్రతి బక మాతనిఁ జూచి "మహీసురోత్తమా!
భూమిపయిన్ సువర్ణమును పొల్పగుమిత్రుఁడు వెండి బుద్ధియున్
క్షేమముగా ధనంబులను జేర్పఁగఁజాలునటందు పెద్ద లిం
దా మహితంబు మిత్రుఁడు మహాత్మసుమిత్రునిసాటి యున్నదే? 910

మ. పరగున్ మామకమిత్రుఁ డొక్కఁడు విరూపాక్షాభిధేయుండు త
త్పుర మెన్నంగ మధువ్రజంబు చనుమీ పొల్పారఁగా వానిసుం
దరమూవీటికి పై్రత్యభర్త యతఁ డత్యంతంబు నీపై మహా
దరముం జూపును బల్కనన్ బ్రియముగా ధన్యాత్మ! నానామమున్. 911

ఉ. కాంచనరత్నభూషణనికాయము నీకు నొసంగి పంపు నీ
వంచితభంగి నయ్యెద వనంతధనాఢ్యుఁడ వేఁగిర” మ్మనన్
మంచి దటంచు వాఁ డటులె మార్గముపట్టి గమించి యోఁగి రూ
పించి మహాసురుం గని సవిస్తృతిఁ జెప్పె సమస్తవృత్తమున్. 912

ఆ. “మొగము చూడ నుమియ బుద్ధిపుట్టెడునట్లు, లున్నవీఁడు విపుఁడెన్నఁ డగునె?
వినఁ జూతు” నంచు నాతని నడిగెను, పేరు నూరు కులము విద్య వృత్తి. 913

క. వెనుదీయ కతఁడు చెప్పిన, మన కేమి యతండు దుష్టమార్గుం డయినన్
మనపియమిత్రుఁడు పంపిన, జను సంశయపడుట మిత్రిసౌజన్యంబే? 914

క. అనుకొని వానికిఁ దగువిడి,దిని నొసఁగి సమాదరించి తృప్తిం గూర్చెన్
దనయింటను మఱుసటిదిన, మునఁ గార్తికపౌర్ణమాసిఁ బూజాదులకున్. 915

ఉ. వేలకొలంది బ్రాహ్మణులఁ బిల్చె సగౌరవభక్తియుక్తులన్
మేలిపసిండి పళ్ళెముల మిక్కిలితృప్తిగ భోజనాదులన్
జాల నొనర్చి దక్షిణలఁ జాలగ మోయఁగఁజాలినన్నిర
త్నాలు సువర్ణముల్ గొనఁగ ధన్యచరిత్రి డొసంగె వారికిన్. 916

క. ఎపరెవ రేయే బంగరు, పరివిమలపాత్రములఁ దినిన వానిన్ వారే
యవిరళరత్నాదులతో, మివులన్ గొనిపోవవలయు మిక్కిలి ప్రీతిన్. 917

క. ఆవిపుత్రితోపాటుగ, నీవిపుత్రినికూడఁ బంక్తి నెంతయు నిలిపెన్
పావనవైత్యవిభుం డట, భావించి యొసంగె వెండిబంగారములన్. 918

ఉ. బంగరుపళ్లెరంబున నపారధనంబు లొసంగ మోయుచు
ప్పొంగి మహీసురుండు భుజముల్ కడుమార్చుచు నూర్పుపుచ్చుచున్
చెంగున వచ్చె నావటముచేరువకున్ గని వాని నెంతయున్
గొంగ ముదంబు గాంచి శ్రమఁ గోల్పడ నాతఁడు వీచె తెక్కలన్. 919

గీ. అతని కాహార మొసఁగి తేయైనయంతఁ, బిక్క గావించె నతఁడును బవ్వళించె
మరుసటిదినంబుపొద్దు బ్రాహ్మణుఁడు లేచి, పరమపావపరీతభావంబుతోడ. 920

గీ, బలిసియున్నది బకము నాపనియు నయ్యె, భాగ్యవంతుఁడ నైతి సాపాటువేళ
దీనిఁ జంపిన మాంసంబుఁ దినఁగ వచ్చుఁ, గడుపునిండఁగ మూన్నాళ్లకాల మనుచు. 921

ఆ. దుడ్డుకఱ్ఱఁ బట్టి దోర్వ్యగంబున దానిఁ, గొట్టికొట్టి చంపి కట్టిఁడి యయి
ఈఁక లూడ్చి దాని యెముక లీవలవైచి, మూటకట్టె మాంసమును రయమున. 922

క. కొని తనబంగారంబును, గొని మాంసపుమూట కట్టుకొని సర్వంబున్
కొనియు మహాపావంబును, జనె నానిర్భాగ్యుఁ డుదయసమయము కాఁగా. 923

ఉ. ఆ సమయంబునన్ దనుజుఁ డల్లన మేల్కని కొంగమాంసపున్
వాసనకొట్టుచున్నయది బ్రాహ్మణుఁ డెంతయు దోహిమం చవి
శ్వాసి యటంచుఁ దోఁచు మదిఁ జంపెనొ యేమొ మదాప్తమిత్రి న
య్యో! సదసద్వివేకము మహోన్నతి యుండునొకో కృతఘ్నులన్? 924

క. అని పంపెను తనభటులను, కనుఁగొని రమ్మనుచు వారు గ్రిక్కునఁ జని క
న్నొని రచట బకపునెముకలు, దనుజాధీశ్వరుఁ డెతింగి తగఁ గోధుండై. 925

చ. ఖలుఁ డగువిప్రిఁ బట్టుఁ డనఁగాఁ జని వారలు పట్టి కట్టి తె
క్కలు కడుముక్కలౌనటులుగా నొనరించిరి ముందుఁ బెట్టి రం
దులకతఁ డాగ్రహించి కడుఁ దుంటరి దేహము చూడఁ బాపమా
సలసల నూనె వేచి ప్రియసాహసులార! భుజింపుఁడీ యనన్. 926

క. "చీ చీ కృతఘ్నమాంసము, నాఁ చీ తినుమంటి వకట! న్యాయమె" యనఁగా
"నాచేరువకును దేకుఁడు, తోఁచినయటు చేసి దానిఁ దోయుఁ డెచటనో." 927

క. అన వారలు దాదవ్వులకు,ను దోఁకొని పోయి కాఱి గొబ్బునరక్తం
బనుపమఖండంబులుగాఁ, గను శునకములకు రయంబుగా వేయంగన్. 928

క. ఆకుక్కల కడుపులు కడు, నాఁకట నకనకలనాడి యవిసిన వైనన్
చేకొనక వెనుక కేఁగెను, కాకులు గ్రద్దలును రావు కని ముట్టంగన్. 929

చ. తలఁపఁ గృతఘ్ను దేహమును దాఁకవు ముట్టవు మాంసమున్ ఖలం
బులు నగుకుక్కలైన నని పూర్వము వింటిమి వేదవాక్యముల్
సలలితభంగిఁ గంటి మిటు సత్యమటంచు స్మరింపనౌను ని
చ్చలు నివి యంచు భీష్ముఁడు ప్రశస్తముగా వచియించె నిట్టులన్. 930

చ. పురపురఁ బొక్కు చాయసురవుంగవుఁ డంతట నగ్నికార్య మ
బ్బుర మొనరించెఁ గొంగతనువున్ గట! బేర్చి చితిన్ మహావ్యథా
భరమున నింటి కేఁగినను వచ్చె సురాధిపుఁ డాదరంబునన్
గరమును గౌరవించి యొసఁగన్ గృపఁ గోరెను రాజధర్మవున్. 931

క. "ప్రతిదినమును ప్రతిక్షణమును, ప్రతియే లేనట్టిమైత్రి బగ గెడిమా కీ
గతిని వియోగముఁ గూర్పకు, కుతుకంబున నిమ్మి మిత్రికుంజరు నాకున్. 932

క. అని జాలిపుట్ట నేడ్చిన, విని యింద్రుం డూఱడించి విను మని పలికెన్
"వనజజునకు నీమిత్రిం, డనుపమమిత్రిండు చూచు నతనిన్ దినమున్. 933

ఆ. ఇతఁడు రాకపోవ నెంతయు దుఃఖించు, నతఁడు కూడఁ జూడు మదిగొ నీదు
మిత్రి డరుగుదెంచు మృత్యువునుం గెల్చి, వినుము తద్విధంబు విశదపఱతు. 934

మ. చితి యంటించి విషాదమేదురమహాచిత్తంబుతో నీవు వ
చ్చితి; వాపాంతమునం దనంతరము వాసిన్ స్వీయవత్సంబుతోఁ
గుతుకంబొప్పఁగఁ గామధేనువు తనుంగోరన్ సరోజోద్భవుం
డతివేగంబున నేఁగుదెంచినఁ బయస్యాఘేన మా వెంటనే. 935

ఆ. కామధేనువత్సకాయంబునుండియు, గాలి కెగిరివచ్చి లీలఁ బడియె
మండుచితిని దాన మఱుసటిక్షణమున, లేచివచ్చె బకము లీల గాఁగ. 936

క. ఈవిధముగ సంజీవితుఁ, డై వచ్చెను జూడు మనఁగ నట కేతెంచెన్
జావుం గెలిచినబక మది, దేవతలున్ బుష్పవృష్టిఁ దెలివిని గురియన్. 937

క. ముదమందె విరూపాక్షుఁడు, మదిఁ గౌఁగిటఁ జేర్చె మిత్రిసుహితపిత్రియతన్
త్రిదివేశుఁ డనియె విప్రుని, నిదివఱకే తాను బట్టి యిడినట్టు చెరన్. 938

క. అన విని నాడీజంఘుఁడు, తనకతమున విప్రుఁ డటు లధన్యం డగుటన్
విని దుఃఖించుచు నాతని, వెనువెంటనె విడువ గోరెఁ బ్రియముగఁ దనకున్. 939

ఆ. అదియె నలువకోర్కి యని గ్రహించినయిందుఁ, డపుడు విప్రు విడువ నాజ్ఞ చేసె
మెచ్చి రాజధర్మ సచ్చరితంబును, విప్రుఁడేఁగె భార్గవిత్తములను. 940

మ. పరమానందముతోడ నిందుఁ డరిగెన్ స్వర్గంబునుం జేర న
చ్చెరువారంగ బకంబు పోయెఁ బ్రియతన్ జెల్వొన్ దగన్ వీడుకో
ల్పి రయం బారఁగ నేగ నాతఁ డని తెల్పెన్ భీష్ముఁ "డోధర్మజా!
తరమా? పాయఁ గృతఘ్నతాఘము దురంతం బద్ది భావింపఁగన్. 941

ఆ. అంతరంబెఁ బాప మాప్తమిత్రిదోహ, మధికయోగ మాప్తమిత్రిలబ్ధి"
యనినఁ జెప్ప మనియె నాతని ధర్మజుఁ, డపుడు శ్రేష్ఠధర్మ మెపుడు నేదొ. 942

చ. తలఁపఁగ ధర్మసంతతి వృథా యగుధర్మమె లేదు సర్వమున్
విలసిలు నుత్తమంబులయి; పేరొక్కన నన్నిట నుత్తమోత్తమం
బలరును మోక్షధర్మమన నయ్యదిసుమ్ము ప్రియాప్రియంబు లన్
దలఁపె మనంబు గాఁచమి ముదంబున నీకథ యాలకింపుమా. 943

-: సేనజిత్తు దుఃఖోపశమనము :-

ఆ. సేన జిత్తనంగఁ జెలువారు నొకరాజు, పొందె నమిత మైనపుత్రిశోక
మతఁడు దాన మఱచె నఖలంబు దుఃఖార్ణ వమున మునిఁగిపోయె నమితముగను.

ఉ. ఆతనియాప్తమిత్రిఁ డగు నట్టిసువిప్రుఁడు వల్కె "రాజ! యీ
రీతిని శోకమందెద వెఱింగినఁ దత్త్వము పోవు దుఃఖముల్
సీతనయుం డొకండె యిటు నీల్గఁడు పుట్టినవార లెల్లరున్
భూతము లన్ని యీగతినె పోవుదు దుఃఖము వ్యర్థ మెన్నఁగన్. 945

మ. నదిలోఁ గాష్ఠము కాష్ఠమున్ జలములన్ డాయున్ క్షణంబందె స
మ్మదమారన్ విడిపోవు వెంబడిని యీమాడ్కిన్ పరిపంచాపగన్
గదియున్ దల్లియుఁ దండ్రి బిడ్డ లను నాకారంపుఁగట్టెల్ క్షణం
బది యేఁగన్ విడిపోవుచుండు నిదియే యీ లోకధర్మం బహో! 946

చ. తనదు శరీర మే యెరవు తా నది కా దనఁగా నిఁకేలొకో
తనదగుబంధువుల్ సతులు తథ్య మటం టవివేక మేక దా
యని యెఱుఁగంగ నేర్చి యది నంద విచారము దేనికోసమున్
గన నిఁక వచ్చిపోయెడిసుఖంబున నుబ్బును స్రుక్కుఁ గ స్తిలో. 947

గీ. తనది కాని సమస్తమందునను నేది, యైనఁ దనదనుకొన్న నత్యంతదుఃఖ
మెసఁగు నది యట్టినరునకు; నొనరఁ బూర్వ, కర్మఫల మెంతవానిని గట్టి కుడుపు.

చ. పరమభయంకరం బయినపారికృతకర్మఫలానుభూతి యన్
దురు సగుగడ్డురోగము విదుర్పఁగ శక్యమె ధైర్యవంతుఁడై
నరుఁడు జయించుఁ దాలిమి యనన్ జెలువొందెడుమందుచేత నే
కర మిఁక నెట్టిసుందునను గాదు కుదుర్పఁగఁ గర్మరోగమున్. 949

గీ. తృష్ణ యుడుగంగఁ జాలిన దివ్యసుఖము, కరతలామలకం బగుఁ గాన నరుఁడు
పింగళ యనంగఁ జెలువొందు వేశ్యలోలె, నాశను జయించి సౌఖ్యంబు లందనోపు.

క. అనువాక్యములు నృపాలుఁడు, విని శాంతిని గాంచె నీవు విని యలు కుంతీ
తనయాగ్రిజ! శాంతిని గని, మనుమన" నాతండు కోరె మానవవిధులన్. 951

క. తెలుపు మని భీష్మఁ డిట్టులు, తెలిపెఁ బితాపుత్రసోష్ఠి తెల్ల ముగాఁగన్
"కలఁ డొకవిప్రుఁడు పూర్వము, విలసిలి మేధావినామవిఖ్యాతుండై. 952

-: పితాపుత్ర సంవాదము :-

చ. తనజనకుం గనుంగొని ముదంబున నాతఁడు కోరె నిట్లు "ప్రీ
తిని జనకా! వచింపఁగదె తీరును నాయువు వేగవంతమై
జనులకు దీనినిం దెలిసి సత్వర మేగతి మేలు నొందఁగాఁ
గనుట సుసాధ్యమో మిగులఁ గారుణికత్వము మీఱఁ జెప్పవే." 953

చ. అన నతఁ డిట్లు చెప్పెను "సుతా! యిలఁ బెండిలియాడి పుత్త్రులం
గని సురలన్ గ్రితూత్కరముఖంబున సంతస పెట్టి శాంతినిం
గని వని కేఁగి సౌమ్యగతిఁ గాలముఁబుచ్చి తపంబుచేత ము
క్తిని గని మృత్యువుం గెలిచి తిన్ననిమేలు గడింపఁగా నగున్." 954

చ. అన విని పుత్త్రుఁ డిట్లనియె "నయ్య! వచించెద వీవు నీకు భూ
మిని జిరకాల మాయువు తమిన్ గలయట్టులు మాతృగర్భమం
దునఁ బడినంతనుండియును దోడన మృత్యువు సంచరించు నో
టను గొనిపోవు నెవ్వఁడొ తటాలునఁ జేయఁగనౌ నె యిన్నియున్? 955

క. ఇవిరెడుమడువునఁ గలచేఁ, వవు నీవు; గ్రసించుఁ బుత్త్రభార్యాధనభాం
ధవవన మధ్యమునందున, మివులన్ నిద్రించునిన్ను మృత్యువు పులియై. 956

క. ఇది చేసితి నిది చేసెద, నిది చేయుచునుంటి ననుచు నెన్నె న్నెన్నో
మది నెంచుమనుజు మింగును, గద కాలము నెవరు దాఁటఁగలరుమహాత్మా! 957

ఉ. పండితుఁ డీతఁ డంచు బహుబాహుపరాక్రమశాలి యీతఁ డు
ద్దండుఁ డటంచు నీతఁ డతిదానపరుం డితఁ డౌను బాలుఁ డీ
తండు విశారదుం డటు లితండు నమాయకుఁ డంచు నేర్పిపై
గొండొకజాలి చూపునొకొ గొబ్బున మింగక మిత్తి యెత్తఁటన్? 958

క. మృత్యుస్థానము సంసృతి, నిత్యానందామరంబు నిస్సంగంబౌ
నుత్యంబుగ ఖండింపుము, మృత్యుప్రదభవపుఁదార్ఢ్యు మిక్కిలి తండ్రీ! 959

క. సత్యం బమృతము చూడఁగ, మృత్యు వగున్ మోహ మన్న మేదినియం దీ
సత్యము గ్రహించి గెల్చెద, మృత్యువును సమత్వశాంతి మేలిగుణములన్. 960

చ. ధరణిఁ బ్రజాభిమానము ముదంబు నొసంగునటంచు నెంచ నే
నరయఁ బ్రజాళియాత్మనె కదా? నిరతంబును ప్రీతి నన్ను నే
నరయుచునుంట యే యగు మహాసుఖ మానమృతత్వ మయ్యదే
కరము నెఱుంగ రెవ్వ రిది కాంక్ష యొనర్తు ప్రజాభిమానమున్. 961

చ. క్రతువులు చేయఁగా మమత గందుచు ద్విజుల్ తలపోయఁగాఁ బశు
వ్రతతిని జంపుయజ్ఞములు భావనసేయఁగఁ గావు శ్రేష్ఠముల్
మతిని వచస్సునుం గ్రియను మాన్యము గాఁగ నెవండు గెల్చునో
యతఁడుగదా! నితాంత మగు నవ్యయమోదరతుండు చూడఁగన్. 962

ఉ. కావున నీవు క్రోధమును గాదని కామము లోభమోహముల్
పోవిడువంగ నేర్చి యఱె పుచ్చి మదంబును మచ్చరంబుఁ దం
డ్రీ! వెసమానసంబు లగువృత్తులు వీడి వసించి యొంటిమై
నేవనమందొ నిన్నుఁ గని యెంతయు మేలుగడింపు వెంటనే." 963

క. అని పుత్త్రుఁడు బోధించిన, విని జనకుం డల్లె చేసి విజ్ఞుండై పొం
దెను మేలు శాశ్వతంబుగఁ, గనుమీ యఱె నీవు మేలు కొంతేయ! యనన్. 964

క. ధనవంతులు నిర్ధను లని, జను లుందురు రెండుగతుల సౌఖ్యాన్వితు లిం
దున నెవ్వ రసౌఖ్యాత్ములు, వినిపింపు మనంగఁ బల్కె భీష్మ్మం డిట్లుల్. 965

మ. మును శమ్యాకుఁ డనంగ శాంతియుతుఁడై, పొల్పొందు సద్బ్రాహ్మణుం
డనవద్యం బగుదీక్ష వీడి భవమున్ హ్లోదాత్ముఁడై వచ్చి నన్
గని గోష్ఠీగతిఁ జెప్పె సద్విషయముల్ కారుణ్యసంయుక్తుఁడై
విను నీపఱిశ్నకు నుత్తరంబులగు నా విజ్ఞానిసద్వాక్యముల్. 966

చ. "ధనము తలంప మృత్యువు సచా భయమే శిఖిచోరబంధుదు
ర్జనులకతంబునం గలుగు సంతతకోపము లోభమున్ ధనిన్
గని విడువంగనోవవు జగంబున నిర్ధనుఁ డంది హాయి భీ
తిని గనమిన్ సుఖంచుఁ గడుఁ దీయనిమాటలఁ గీర్తిగాంచుచున్. 967

క. కాలక్రమమున ధనచయ, మేలాగుననైనఁ బోయియే తీరును నే
లీలన్ గట్టిగఁ బట్టిన, లోలత్వము దుఃఖచయము లో మిగులు నిఁకన్. 968

చ. ధనములు లేనియాతఁ డతిధన్యుఁడు సంతతసౌఖ్యజీవియా
ధనములవల్ల గల్గు వివిధంబులు బాధల గుర్తెఱింగి యే
జనుఁ డవి కోరఁడో యతఁడె సౌఖ్యమునందును గాన నీవు ని
ర్ధనతయె కోరుమీ సుఖ మతంద్రిత పొందఁ దలంపుగన్నచో. 969

క. అని వచియించినభీష్ముఁడు, వినిపించె నిటుల్ ధనాళి విసువంది కడున్
జనుఁ డందు సౌఖ్యవితతిని, ననుపమవిప్రుండు మంకి యనువానికథన్. 970

-: మంకి చరిత్రము :-

చ. వరగును మంకి నామమున బ్రాహ్మణుఁ డొక్కఁడు వాని కెంతయున్
బరగు ధనేచ్ఛ కావునను వర్తక మెన్నఁగఁ గోడెదూడలన్
జరుపఁగఁ గోరి యాతఁ డొక జంటను గోడెల మేఁపుచుండె ను
ద్ధురతను వానియొద్ద నవి దుర్మదమొప్ప వసించుచుండఁగన్. 971

క. రెండిటి నొకపలుపున నా, తండు దృఢంబుగను గట్టి తగ విడువంగన్
గొండంత పొగరుతోడను, రెండును బాఱంగఁదొడఁగెఁ బ్రియమున నంతన్. 972

గీ. పండుకొని యున్నయొంటిపైఁ బడియె నవ్వి, భీతిచే లేచి పాఱెను వేగిరముగ
నొంకె చుట్టుకొనియె నారెంటిపలుపు దానిమెడ కంపుచేత నెంతయును బాఱి. 973

చ. మెడ కురిపోసినట్లగుట పెద్దబలిష్ఠపుఁబల్పు కోడె ల
ప్పుడు చనిపోయి యొంకెమెడఁ బొల్పతి వ్రేలుచు నుండఁ జూచి వి
ప్రుఁడు "కట! రత్నతుల్యములు పొల్పగుకోడెలు చచ్చిపోయె నా
యెడ దయలేదు దేవునకు నెట్టులొకో" యని యేడ్చె మిక్కిలిన్. 974

గీ. అతనిఁ గని యూఱడింపంగ నరుగుదెంచి, రెందఱో వారిఁ జూచినఁ గుందు మాని
పొందె నిర్వేద మవ్వ డానందమునను, వలికె నిట్లని తెలివితో బ్రాహ్మణుండు.

ఉ. "దైవికపౌరుషంబులఁ బ్రధానము చూడఁగ దైవమే యగున్
పావనకార్యసిద్ధికి నుపాయములన్ నరుఁ డొక్కఁ డేఁ దా
నేవిధసిద్ధి పౌరషపు హేతువునన్ గడియించినట్లుగా
భావనచేసినన్ దలఁప భవ్యముగా నది దైవదత్తమా. 976

చ. మనమునకున్ సుఖంబయిన మార్గము చూడఁగ నర్థతృష్ణలన్
గనమియు వానికోసమయి కాంచమి పెక్కులుపాయముల్ సదా
మనుజుఁడు కామముల్ విడుచు మార్గము చూడఁగ డేనిమీఁదనై
నను లవమైన కోరిక మనంబునఁ గాంచమియే యగున్ ధరన్. 977

చ. ధనములు చేటు చెందునవి తప్పక యెప్పుడు వానియార్జనం
బునఁ బ్రమాదములఁ కలవు పోయినఁ గల్గును మృత్యుబాధ యి
చ్చిన మఱి యాయఁబోఁ డెవఁడు సీత్కృతి యాయకయున్న నెట్లులై
నను యయయాతనల్ గల వనంగ నిజంబు ధనంబు కల్గుచో. 978

ఉ. కామము మంచిచెడ్డలను గాంచక కోరు నలభ్యవస్తువుల్
క్షేమముగా భ్రమించి చెడుఁ జెందఁగఁ జేయు మనస్సు క్షోభమున్
కామసుఖంబు లేవిధముగా నయినన్ దృఢచిత్తమందుఁ ద
త్కామవిజేతపొందెడి సుఖంబులవంబునకైన సాటియే?" 979

క. అని మంకి జయించెను నె,మ్మనమునఁ గాంక్షలను పొందె మహితసుఖం బా
తనిభంగి నీవు పొందుము, ఘనసుఖ "మన ధర్మజుండు గాంగేయునితో. 980

క. వినిపింపుము దయతోడను, "జనుఁ డేగతి వీతరాగసద్గతిగాంచున్
మని యెట్లు ముక్తినిం గను?" ననఁగా నాతండు చెప్పె నజగరచరితన్. 981

— : అజగర వ్రతము : —

ఆ. అలరు విపశ్చిదగ్ర్యుఁ డజగరనామముండు, వరమధన్యచరితుఁ డరయ నతఁడు
వానిఁ గోరెఁ దొలుతఁ బ్రహ్లాదుఁ డొకపరి, శమము తెఱఁగుఁ దెలుప విమలబుద్ధి.

చ. అతఁ డిటు తెల్పె "భూతతతి యూరయ హేతువు లేక పుట్టెడున్
క్షితి నటులే నశించెడును జిత్రముగా నది యున్నఁ బోయినన్
జతురమనస్కులైనమునిజపశ్చిదగ్ర్యుల్ కని మోదఖేదముల్
మతిఁ గన రించుకంతయును మందులు కుందుచునుందు రందునన్. 983

చ. కనఁగఁ బ్రివాహవేగమునఁ గాష్ఠచయంబులు కూడినట్లులే
జనుల సమాగమంబు లగుఁ జయ్యన నయ్యవి పాసినట్లులే
కనుఁగొనఁగన్ బ్రిజావళి జగంబునఁ గాంచు వియోగముల్ సదా
మనుజుఁడు దీనినిం దెలిసి మానును దుఃఖము సంతసించెడున్.

ఉ. కొరను మేలు కీడునకుఁ గుంది నశింపను రెంటియందు నే
నేరుపుతో నుపేక్షఁ గొని నిర్మలచిత్తముతోడ నుందు నా
హారము పంచభక్షపర మాన్నమె యైనను నుప్పఁబిండియున్
నీరములైన నా కొకటె నేను గనన్ లవమైన భేదమున్.

ఆ. కటికితొళ్ళవిూఁదఁ గమనీయహంసతూ, లికలపఱుపువిూఁద నొకటి గాఁగ
నిద్రిపోవఁగలను నిరుపమచీనిచీ, నాంబరంబు గోనెయైనఁ దాల్తు.

ఆ. ఒప్పు నొప్పదనఁగ నొల్లను దేనిని, మమత ద్వేష మనెడిమాట యెఱుఁగఁ
గొమరుమిగులుకొత్తకోమలిమొగమునఁ, గ్రుళ్లుశవమునందుఁ గూర్మి యొకటె.

చ. మనసున కెన్నఁడైన నణుమాత్రము కల్గఁగనీక క్షోభమున్
జననము చావురుం గెలువఁ జాలి విరాగనితాంతశక్తి లే
మిని మఱి భాగ్యమున్ సమత మేదిని జూడఁగఁజాలి లోకవా
సనల మునుంగువారల న సహ్యతఁ జూడవలెన్ సదా మదిన్.

ఉ. హారము శయ్య సంచరణ మందున నల్లి సమస్తమందు నే
తీరున నెట్టిపద్ధతి మతిన్ నియతం బది కాక కోరికల్
కోరక ద్రైవికంబు సమకూరినదే పదివేలటం చెదన్
కూరిమి ద్వేషమున్ గనక కొంచు నితాంతము తృప్తి యెన్నఁడున్.

ఉ. ఓరుపు శౌచమున్ గలిగి యొప్పుగ శాంతము గాంచి భూతవి
స్తారమునన్ సమత్వగుణసంపద పొంపిరివోవ నెప్పుడున్
పారముముట్టఁ జిత్సుఖము భవ్యముగాఁ జెలువొందుటే యగున్
ధారుణిలోనఁ గల్గెడివితంబుల నుత్తము మన్నిభంగులన్."

గీ. అజగరవ్రిత మన్న నియ్యది ధరిత్రి నెంతవారికి దుర్లభ మిది కనంగ
దీనిఁ గనఁగన్నవానికి లేనెలేదు, వేఱెవని ధన్యుఁ డాతండు వేయిగతుల.

—: ప్రిజ్ఞాప్రిభావము :—

చ. నరవరు సుప్రితిష్ఠితు నొనర్చిన దెయ్యది ప్రిజ్ఞయా? మహా
చరిత! తలంపఁ గర్మమా? విచారణచేయఁగ బాంధవంబా? సుం
దరసుకుమారరూపమా? సదా కరమందుఁ జెలంగువిత్తమా?
కరుణదలిర్పఁ జెప్పు"మనఁగా విని భీష్ముఁడు చెప్పెఁ బాత్త్రితో.

గీ. "ప్రశ్నయే శ్రేష్ఠమగును నీవలికినట్టి, వానియన్నిటిలోనను బ్రశ్నకలిగి
బలియుఁ బ్రహ్లాదుఁడును మంకి వంటివారు, శాశ్వతయశస్సునుం గనఁజాలి రయ్య!

గీ. ప్రశ్నవలన సమాధానభాగ్య మబ్బుఁ; దొల్తఁ గాశ్యపుఁ డనుముని దుఃఖవరత
నసువులను వీడఁదలపోయ నతని మాన్చె,నిందుఁడరు దెంచి బోధించి యెసఁగుప్రజ్ఞ."

చ. అన విని ధర్మజుం డడిగె "నార్య! తపంబును దానమున్ మహా
జనగురుసేవ యట్లె క్రతుసంతతి యెట్టిఫలం బొసంగునో
జనులకు జెప్ప" మంచుఁ గృప సంధిల నాతఁడు పల్కె నిట్లు "మే
లొనరుప మేలు కీడునను నొయ్యనఁ గీడు ఘటిల్లుచుండెడిన్. 995

ఉ. పాపము చేసినన్ నరులు బంధురకష్టముపైని గష్టమున్
గోపము దుఃఖమున్ గనుచుఁ గూటికి గుడ్డకుఁ గూడ నోచకే
జేపును మాపు మిగ్గుదు రరిందమ! వారలు ముట్టుకొన్నచోఁ
బావము! మట్టియే యగును బంగరువైనను జిత్రమీనటుల్. 996

ఉ. పుణ్యము చేసికొన్ననరపుంగవు లుత్సవ ముత్సవంబుపై
గణ్యముగా గడించుచు సుఖంబుపయిన్ సుఖమందుచుండి లా
వణ్యము నందచందములు భాసిలనుందురు వార లేమహా
రణ్యమునందు నున్నను గరంబున ముట్టిన మట్టి స్వర్ణమౌ. 997

చ. ఇరువదినాల్గుగంటలును నేపని చేయుచునున్నఁగాని ని
ద్దుర మునుఁగన్ జరింపఁగను దూరమె యైనను దగ్గరైన భా
సురముగ వెంటనంటు నరుఁ జూడఁగ నీడను బోలి పూర్వ మా
నరకృతపుణ్యపాపము లనంతములై ఫలమీయఁగాఁ దరిన్. 998

చ. సమయము వచ్చినన్ గుసుమసంతతి కాయలు పండ్లు నిచ్చువృ
క్షములగతిన్ నిరంతరము కర్మము లిచ్చును మేలుగీళ్ళు య
త్నము లొనరింపకుండఁగనె తద్ఫలు లెఱిఁగి చరింతు దీని దుఃఖములను బెంగలన్ గనక కాంచెద రజ్ఞు లెఱుంగ కీగతుల్. 999

ఆ. ఆకసమునఁ బక్షు లరుగుమార్గంబును, మీనజాతి నీటిలోనఁ దిరుగు
మార్గ మెవ్వఁ డెఱుఁగ మహి నోపు? నట్లులే, ఆర్యమార్గ మెఱుఁగ నౌనె ప్రజకు?

ఆ. ఆర్యవచనచయము నాలించుచున్ శ్రద్ధఁ, బట్టుదలను ధర్మపథముఁ బట్టి
నడచునెడల నెపుడు నరుఁ డందు నిహసుఖ,పరసుఖంబు లెల్లఁ బనుపడంగ." 1001

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినిపింపఁగ భూతసృష్టివిధమును దనకున్
మునుపు భరద్వాజుఁడు భృగుఁ,డును జేసినగోష్ఠి భీష్ముఁడున్ జెప్పె నిటుల్. 1002

—: భూతసృష్టి వివరణము భృగుభరద్వాజ సంవాదము :—

క. మును కైలాసగిరీంద్రం, బున నున్నమహర్షి భృగుని బొడగని యెంతో
వినయమున భరద్వాజుఁడు, తనకున్ దెలుపంగ గోరె దయ సృష్టిగతిన్. 1003

క. అతఁ డిట్లు చెప్పఁదొడఁగెను, స్తుతమతి "నారాయణుండు సొంపుగఁ దనలో
వితతముగ సృష్టిచేయఁగ, మతి గలిగి సృజించె జననమరణ విహీనున్. 1004

సీ. అవ్యక్తుఁ డనువాని ననుపముఁ దనసహ, స్రాంశకంబున మతి యతనివలనఁ
దనరె నీయిల మహ త్తత్త్వం బతండు సం, దీపింప మహనీయదీధితి నొళ
పద్మంబు కల్పింపఁ బ్రిభవంబు గాంచె నం, దున బ్రిహ్మ యామహాత్మునితలఁపున
నాకాశ ముద్భవం బయ్యె నందున జలం, బొజలంబున నగ్ని యనిలములును

గీ. దనరె; నగ్నివాయువులసంధానమునను, మేదిని జనించె; దలఁప దామోదరునకు
శైలతతు లస్థులు రుధిరజాల మాను, వారినిధులు మేదోమాంసవారము భువి.

సీ. ఉదర మాకాశమై యొప్పును బవనుండు, నిశ్వాసమై కడు నెగడు మతియు
నగ్ని తేజంబగు నాతనిసిరలు స, రిత్తులు నయనంబు లుత్తమమగు
రవిచంద్రులు శిర మూర్ధ్వజగంబు లరయంగఁ, బాతాళలోకముల్ పాదములగు
దిశలు బాహువు లిట్లు తేజరిల్లును హరి, యఖిలభూతాత్మకుం డగుచు మిగుల"

గీ. నని వచించినయాభృగు నడిగె నంత, నాభరద్వా,జుఁడు "మహత్మ! యైదుభూత
ములపరిమాణంబు తెలుపవే సలలితముగ",నన నతం డిట్లు వచియించె నతనితోడ.

గీ. "పంచభూతములున్ విష్ణుభవము లగుట, విష్ణువగుట ననంతుండు వివిధభూత
పంచకంబు ననంతంబె వానికొలఁదిఁ, దెలుపశక్యమె యేమహాత్ములకునైన. 1007

సీ. పుష్కరం బా బ్రిహ్మపుట్టినచో టందు, వినుమీ రహస్యంబు విశదముగను
బ్రిహ్మ యాద్యుం డౌటఁ బరగెఁ బుష్కరము తదాసనంబుగఁ గనఁ డాది యంత
మాతండు కావున ననిరి పద్మజుఁ డని తేజోమయుఁడు మహాత్ముం డతండు
భూతధాత్రియె పద్మము శిరంబు దానికి గగనంబు మతి మేరునగము దాని

గీ. కర్ణిక యజుండు తా నందుఁ గాలుచుండి, సకలభూతసంసృష్టిని జరుపుచుండు
వాయువు తదీయమా చేష్టవలన నెఱుఁగఁ, బడును మ్రోయును నభముద్రవంబుజలము.

గీ. అలరు నూష్మాయితం బయి యనల మరయ, భూమి కఠినము తదూభూతములనె వుట్టె
స్థావరము జంగమం బైనసకలసృష్టి, భూతగుణములు స్థావరములను నుండు. 1009

గీ. వృక్షములు శైలములు కూడఁ బృథ్వినందుఁ, బంచభూతాత్మకత్వంబు; వరగుభూత
గుణము లగుగంధరసములఁగొనును నింద్రి,యములు విషయముల్ క్రమసాధనములుగాఁగ

ఆ. అనుభవించు మిగుల నంతరాత్మ వహించు,మోదఖేదయుగము బుధుఁడు దీని
సూక్ష్మబుద్ధిఁ దెలిసి చూచి యాపురుషునిఁ,బరమసుఖము నందు వఱల శాంతి.

-: వర్ణాశ్రిమాచార వివరణము :-

గీ. సత్యధర్మములో తపము నాచారపరత, వేదములు వీనిఁ దాల్పంగ విప్రజాతి
సృష్టిచేసె వజుండు వారికి నొసంగె, తెలుపురంగున విలసిల్లు దేహములను. 1012

ఆ. ఎఱుపు క్షత్త్రియులకు నిఁక వైశ్యజాతికి, పసపు నలుపు శూద్రివర్ణమునకుఁ
గలుగఁజేసె నజుఁడు కాలశ్రిమంబున, వృత్తి మాఱి రంగు విధిగ మాఱు. 1013

ఉ. సత్యమె బ్రిహ్మమై తనరు సత్యమె యీను మహాతపం బనన్
సత్యమె మూలమై నిలుచు సర్వజగత్త్రియసృష్టి కారయన్
సత్యముచేతనే నిలుచు సర్వజగంబులు సారవంతమై
సత్యము నష్ట మయ్యెడు నసత్యముచేత ధరాతలంబునన్. 1014

సీ. అరయంగ భూమి ధర్మాధర్మము లనంగ, వెలుఁగుఁ జీకటు లన్న వివిధములగు
జ్ఞాన మజ్ఞానమున్ స్వర్గంబు నరకంబు,లన సుఖదుఃఖంబు లనఁగ నిట్టి
వ్యావహారికశబ్దపరిపాటి కన్నిటి, కర్థంబు లౌను సత్యానృతములు
కావున బుధజనుల్ కడునిష్ఠమెయి నన్ను, తమ్మును దొలఁచు యత్నమ్ము లెల్లఁ

గీ. జేయుదురు; జరావ్యాధులు కాయికంబు, లైనదుఃఖము లట్టులే మానసికము
లైనబెంగలుతొలఁచుకొన్న మానవుండు,నియమములఁ బూనిసుఖియింపనేర్చుమిగుల.

గీ. దుఃఖసముదాయ మెల్లను దొలఁగఁజేసి, కొన్ననరుఁడు సుఖంబులఁ గోరుకొనక
స్థిరవిరాగము నాశ్రియించినయెడలను, గరతలామలకం బగుఁ బరమపదము. 1016

క. గురుభక్తిని వేదంబులు, పరమాదృతి నేర్చుకొంచు వరశౌచంబున్
సురుచిరవినయము శిఖభా, స్కరపూజ యొనర్ప బ్రిహ్మచారికి విధులౌ. 1017

ఆ. ధర్మభంగిఁ బొంది ధనధాన్యవితతుల, నతిథిదేవసేవ నాచరించి
యుచితభంగి భోగనిచయముఁగని యుంట, సద్గృహాస్థధర్మచయము కనఁగ. 1018

గీ. కందమూలఫలంబులఁ గాంక్ష లేక, దేహమును నిల్పుకోసమే తినుచు భూమి
శయ్యగాఁ బవ్వళించుచు శాంతి నంది, తనరు నైన వానప్రిస్థధర్మము లగు.

క. సంగం బించుక యెందు నె, సంగక వసియించి భిక్ష సంతుష్టుండై
పొంగక కుర్రింగక యాత్మను, సంగతముగ నుంట యతికి సహజవిధులగున్. 1020

క. చతురాశ్రిమనియమంబులు, చతురమతుల్ నియతి నడవఁ జక్కగ ఫలకాం
క్షిత మిసుమంత యెఱుంగక, యతిశయ మగుమోక్షపదము నందుదురు కడున్."

క. అన విని భృగుముని నడిగెను, "వినిపింపుము నాకు దేవ! వేఱేలోకం
బనునది పరలోక మ్మ్మ, న్నను దానివిశేష మేమి? నాకుఁ దెలువవే?" 1022

క. "అనిన భరద్వాజునిఁ గనుఁగొని పలికెను భృగుఁడు మిగులఁ గూరిమితోడన్
విను మోయీ! పరలోకం, బనఁ గలదు రవంత సందియం బది యేలా? 1023

ఉ. ఇయ్యది కర్మభూమి మన మిందు వసింతుము చూడ దుఃఖమే
యెయ్యెడఁ గానిపించు నిట నెంతయు భోగసుఖాస్పదంబునై
యయ్యది దుఃఖహీనమయి యద్భుతమౌఁ బరలోకమిచ్చు వే
తెయ్యది గాక సత్యము నహీనదయాగుణధర్మశీలముల్. 1024

ఉ. దానికి దీనికిన్ బహువిధంబుల భేదము కానవచ్చు భో
గానుభవంబులన్ సుకృతకర్మ్మలు కాంచెద రాజగంబు నెం
తేని మహాఘవంతులకు నియ్యది ప్రాప్తమగున్; మమత్వదు
ర్మాన విహీను లందుము రమందసుఖప్రదదివ్యమోక్షమున్." 1025

గీ. అని వచించిన భృగుని వీడ్కొని కృతజ్ఞ, తను భరద్వాజుఁ డేఁగె నంచును వచింప
భీష్ముఁ గనుఁగొని యాచారవిధులు తెలువఁ,గోరె ధర్మజుఁ డతఁ డిట్లు కూర్మిఁ జెప్పె.

సీ. "నారదప్రోక్త మాచారకాండను సంగ్ర, హింతును వినుమది హితకరంబు
రాజమార్గంబుల రచ్చల నాలమం, దలయందు మలమూత్రములు విడుచుట
దోషంబు; సూర్యుఁ బ్రదోషవేళలఁ గొల్వ, వలయు నిద్రించుచోఁ గలుగు నఘము
సంధ్యలందునను పంచవిధంబు లగునార్ద్ర,తను భుజింపంగను దగును మఱియుఁ

గీ. దడిపదంబులతోడ నిద్రను వహింపఁ, బ్రబలదోషంబు నిష్ఠావరత్వమునను
వార్చిస్నానంబుగావింపవలయుఁబ్రీతి,నుదయసూర్యునిఁ గనుఁగొను టొప్ప దెపుడు.

ఆ. నగ్న యైనయన్యనారిని గనుఁగొన, రాదు ప్రీతిఁ; జూడ రాదు తనదు
మలము; దాఁచరాదు తలపోయఁ దనయఘం,బులను; సురతగుప్తి వలయు నెపుడు.

క. గురుశుశ్రూషావరతయు, వరవిప్రమహానుభావవరివస్యయు నా
యురవాప్తియు శుభగణ, పరివృతు నరుఁ జేయు మోక్షపదము నొసంగున్."

క. అన విని తన కధ్యాత్మం, బనువిద్యను జెప్పి మంచు నడిగిన కాంతే
యుని గనుఁగొని ప్రియమున శాం, తనవుఁడు వచియించె నిట్లు తత్త్వము నెల్లన్.

-: అధ్యాత్మ విద్యాసంగ్రహము :-

సీ. పంచభూతంబులు పరగుచు నడఁగుచు, జలధిలోనితరంగములవడువున
నుండు భూతాత్మలో నొనరుగంధరసాదు, లాభూతగుణములై యలరుచుండు
గ్రహియించు నాగుణగణముల నింద్రియం,బులు నింద్రియసమూజమునకుఁ బ్రాపు
మనసు దానను బుద్ధి కను నిర్ణయంబులు, దానను బురుషుండు తనియు విషయ

గీ. ములను గాంచుచుఁ గను దుఃఖముల సుఖముల,నీప్రకారము గాక పంచేంద్రియముల
మనసున నడంచి బుద్ధిలో మనసు నణఁచి, బుద్ధి నిర్విషయస్థితిఁ బొందుఁ బురుషు.

ఆ. బుద్ధి పురుషు నంది పొలుపారుటయె ముక్తి,పురుషుఁ డాత్ముఁ డొకఁడె కర మెఱుంగఁ
బురుషుఁ డన్న లేక భూతాత్ముఁ డన్నను, బుద్ధిసాక్షి యన్నఁ బొలుచు నతఁడె.

క. పురుషు నిరంజనుఁ డందురు, పర మేశ్వరుఁ డందు నిత్యభవ్యుఁ డతండే
పరగును క్షేత్రజ్ఞుం డన, స్థిరుఁ డవ్యయుఁ డచ్యుతప్రసిద్ధుఁ డతండే. 1033

క. ఐనను దనయండే నిజమా, యానిర్భరతం జనించునట్టివిషయముల్
తా ననుభవింప మోసం, బౌ నతఁడే తన్ను మఱచి యందును మాయన్. 1034

క. మాయ యను దేహమున్ గల, దే యాగుణనికర మంచు నెఱిఁగి గుణంబుల్
పాయందోలిన బోధమె, శ్రేయంబు నొసంగు ముక్తి సిద్ధించుఁ దుదిన్. 1035

చ. పరమసుఖప్రదాయకము బంధురసత్త్వగుణంబు; దుఃఖసం
భరిత మగున్ రజస్సు; కడు భవ్యవిబోధము నెక్కనీనిదు
ర్భర మగుమాంద్యమే తమము; పావనసత్త్వముఁ బూని యన్యని
ర్భరగుణయుగ్మ మీఁగుటయె ప్రాజ్ఞత మాయ జయించు టయ్యదే. 1036

ఉ. జ్ఞానముకల్మి మానసమునం జలియింపనిశాంతి నందుప్ర
జ్ఞానియమంబు నిష్ఠయును సంతతమున్ వహియింపఁగా నగున్
దానికి యోగధారణ ప్రధానము పొంది యమాదు లెన్నిదిన్
బూని జయింపఁగా వలయుఁ బొందుగ వాయువు నాంతరంబునన్. 1037

క. యోగాభ్యాసముకతమున, నే గలుగు విచారణంబు నిరుపమతర్కం
బాగుణమున నగును వివే, కాగమనము దాన శాంతి యది ముక్తి నిడున్." 1038

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినిపింపఁగ జపము తెఱఁగు వివరింపంగా
ఘనజపశీలురు మిక్కిలి, గనుసద్గతి నతనిఁ బ్రీతిఁ గని భీష్ముఁ డనెన్. 1039

-: జపతపముల ప్రభావము :-

పీ. "శౌచంబు పాటించి సముచితసమతలం, బునఁ గుశతతి పఱిచినయెడలను
గూర్చుండి కైకొని కుశముష్టి నేకాగ్ర, తను బూని చిత్త మింతయునుగూడ
నింద్రియంబులను ద్రైవేతరం బైనట్టి, విషయతప్తములుగా విడువకుండ
నిలిపి మాత్సర్యాది నీచగుణంబుల, నందక బ్రహ్మచర్యంబు నిలిపి

గీ. జప మొనర్పఁగ నిహపరజయము కలుగు, వాంఛయే లేక చేయుజపంబువలన
ద్వంద్వవిజయంబు దానను పరమశాంతి, దానివలనను మోక్షంబు తప్పక యగు.

గీ. శమదమంబు లొసంగదు శౌచహీన, మైనజపమును దుష్టాత్మ లాచరించు
జపము నంతియె కా దట్టిజప మొసంగు, దుఃఖితమున దుర్భరంబగు నరకచయము.

–: కౌశిక విప్రుని కథ :–

చ. కలఁ డొకవిప్రపుంగవుఁడు కౌశికనాముఁడు పుణ్యశీలుఁడున్
సలలిత మౌజపంబున నిశాదివసంబులు పుచ్చుచుండఁగా
నిలపయి వేయియేండయిన నింకను నాతఁడు నిష్ఠతోడుతన్
జలుపునె కాని తృప్తికనఁజాలఁడు స్వీయజపఃప్రవృద్ధికిన్. 1042

సీ. సంయమిజవనిష్ఠ సంస్తుత్య మగుటచే, సావిత్రి చనుదెంచి సంయమికడ
కెఱిఁగించుకొని తన్ను నిత్తు నేవర మైనఁ, గోరుకొ మ్మనిన నాభూరిగుణుఁడు
మఱి యితోధికజప మహితనిష్ఠ యొసంగు, మనిన నామెయు నిచ్చి యనియె నిట్లు
నీనిష్ఠ యోవిప్ర! నిరుపమానము ప్రీతి, ధర్మ్ముండు కాలుండు దయ వహించి
గీ. మృత్యుదేవత చనుదెంచి మిగుల హితము, నీ కొసంగుదు" రని చెప్పి నిమిషమందె
దేవి యేఁగె నదృశ్యయై ద్విజుఁడు పరమ, నిష్ఠ శతవత్సరంబులు నిలిపె నంత.
గీ. ధర్మ్మదేవత రూపంబు దాల్చి వచ్చి, "నీజపంబు ఫలించెను నీవు విడిచి
దేహమును బుణ్యలోకముల్ దివ్యతనువుఁ, దాల్చి పొందు" మనంగ నాతండు పలికె.
ఉ. "నేను జపం బొనర్చుటకు నిస్తులసాధన మైన దేహమున్
గాన సుఖంబు వీడుదునె? కష్టమొ నష్టమొ యేమియైన నీ
మేను త్యజింపఁజాల జపమే నిరతంబు నొనర్చుచుండెదన్
పూని డయార్ద్రచిత్తమును బొ"మ్మనె విప్రుఁడు ధర్మ్మదేవతన్. 1045
ఉ. అంతటి లోననే యముఁడు నాతనివెంటనె కాలమున్ గృపా
వంతము నై నమృత్యువును వచ్చిరి వారిని జూపి యాజప
స్వాంతుని కెల్లఁ జెప్పి "యిదె సంతసమారఁగ మ్రొక్కుమీ మహా
స్వాంత!" యనంగ ధర్మ్మవు శుభంబుగ నిట్లనియెన్ యముం డొగిన్. 1046
ఉ. "భూసురవర్య! నీజపము పొందె మహాఫల" మన్నఁ గాలమున్
"చేసినపుణ్యనిష్ఠకును సిద్ధి లభించెను నాకలోకమున్
వాసిగఁ జేరు కాల మది వచ్చె "ననంగ నె మృత్యు విట్లనెన్
"భాసురభంగి ని న్గొనఁగ వచ్చితిఁ గాలము తీఱె నీ కిలన్." 1047
ఉ. వారలమాట లెల్ల నొకపాట నలక్ష్యము చేసివైచి సు
స్మేరముఖాబ్జుఁడై వినయచిత్తుఁడు విప్రుఁడు మిన్నకుండఁగా
దారిని బోవుచున్ బరమతత్పరుఁడై యట కేఁగుదెంచె వి
స్తారయశుండు భూపతివితానమునం దలమానికంబునై. 1048

గీ. నెగడునిక్ష్వాకుఁ డనురాజు మిగులభ క్తిఁ, దీర్థయాత్రాపరుండయిద్విజుఁ డతనిని
గౌరవించె నతండు సగౌరవముగ, వందనంబు లొనర్చె నవ్వారికిఁ గడు. 1049

గీ. "అతిథివై తివి నాకు రాజా! అడుగుము, తీరిచెద నీకుఁ గల్గినకోరిక" లనఁ
బలికె నిక్ష్వాకుఁ డప్పుడు "పార్థివు లిల, నిచ్చువార లె యేమియుఁ బుచ్చుకొనరు.

క. కావున నీ కేకోరిక, యో వచియించిన నొసంగు దొప్పారఁగ భూ
దేవా! నీకడ నేమియు, నే వలతునె?" యనినఁ బలికె ని ట్లాతండున్. 1051

చ. భువిని బ్రవృత్తిమార్గమునఁ బోయెడివార లె దాన మిచ్చినన్
వివిధధనాదికంబుఁ గడువేడుకఁ గొందురు; నివృత్తిమార్గమున్
బ్రవిమలదీక్షఁ బూనెడుతపస్విజనుల్ కొనఁబోరు దేని భూ
ధవ! అతిథుల్ కొనందగు నుతంబగుపూజ నొసంగువానినిన్."
1052

క. అని భూసురుఁ డన విని యా, మనుజేందుఁడు పలికె "నైన మహిమ మెఱియఁగన్
వినుత బ్రాహ్మణ! నీ జప, ఘనఫలము సమస్తమిమ్ము కైకొందు" ననన్. 1053

గీ. "అట్లె యొసఁగుదు సగమైన నంతయైనఁ, గొను"మనియె భూసురుండు "నేఁగొనుటకుమును
నీజపఫలంబ డెట్టిదో నిర్మలాత్మ!, చెప్పు" మని కోరె నృపుఁడు వాసిగ నతండు.

క. "నిరపేక్ష సర్వజపమును, నరవర! యొనరించినాఁడ నాకుఁ దెలియ దా
సురుచిరజపఫల మది కొని, తరువాత ఫలం బెఱుంగు తత్త్వజ్ఞులచే."
1055

క. అనుభూసురుమాటలు విని, యనియెన్ నృపుఁ "డార్య! యెట్టు లందెదఁ దలఁపం
గను ఫలము తెలియనప్పుడు, కొనఁజాలను నీవె యుంచుకొను జపఫలమున్."
1056

క. "అడిగితివి నీవు దానము, కడుఁ బ్రీతి నొసంగినాఁడఁ గావున రాజా!
ఉడుగక కైకొనవలయును, నుడి దాఁటుట నీకు నాకునుం దోషంబే."
1057

క. అన విప్రుఁడు "రాజులకును, ఘనధర్మము సంగరంబు కావున నీతో
డను వాగ్యుద్ధ మొనర్చితిఁ, గన నేదోషంబుఁ గొనక కడుజపఫలమున్."
1058

గీ. అని సమాధాన మొసఁగె రాజాగ్రణి విని, విప్రవర్యుండు పలికె భూవిభునితోడ
దాన మిచ్చెద నని మాటతప్పుటయును, కొందు నని పల్క దానంబుఁ గొనకయుంట.

క. ఈరెండు నసత్యంబులె, దారుణములు నీకు నాకుఁ దగ వివి మఱియున్
ధారుణి సత్యమె సర్వము, దారుణ మగుఫల మిల ననృతంబునఁ గలుగున్."
1060

గీ. ఈవివాదంబును యముండు హితవుగ విని, పలికె ధర్మాదులను గాంచి "వాదమేల?
దానఫలము విప్రుండు సత్యంబుఫలము, నృపుఁడు గాంతురు నామాట నిక్కముగద!"

సీ. సాకారమున వచ్చి నాకంబు "వాడేల?, విపరీభూవకులార! వేయిగతుల
సమకూరు నిద్దఱి కమలతుల్యఫలంబు, శాంతులై జీవింపఁ జనుఁ" డటన్న
"నీ విచ్చినది కొందు నిక్కంబు భూసురా!, నే నిచ్చినది కొన్న నీవు కూడ"
ననియె భూవరుఁడు బ్రాహ్మణుఁ డనె దానికి, "దీక్షఁ బాటింతు పరిగ్రహంబు

గీ. చేయ నని యెట్లు కొందు నీ చేతిదాన?" మన్న "నిన్నుఁ గోరెద సుకృతాళిఫలము
సర్వము నొసంగెదను బ్రీతి సచ్చరిత్ర!, కొనుము కా దన" కని వేఁడుకొనెడి వేళ. 1062

క. ఇరువు రతివికృతరూపులు, పరివాద మొనర్చుకొనుచు వచ్చి నిలిచి భూ
వరుముందు "రాజ! తీర్పుము, కరుణ వివాదంబు మాది కడు విని ప్రీతిన్." 1063

సీ. అని చెప్పి రందొక్కఁ డమలగోదానంబు, చేయఁ "దత్ఫలము నాకీయు" మనియె
రెండవవాఁ డాతఁ డొండన కిచ్చెను, దానంబుఁ గొన్నట్టిమానవుండు
తనకేలఁ దక్కువతన మని కొని రెండు, గోవుల నొక్కభూదేవున కిడి
తత్ఫలంబును మున్ను తనకు గోదాన మి, చ్చినవాని కీయంగఁ జేరి కోర

గీ. నల్లె కైకొందు ననుఁ గాని యతఁడు కొనఁడు,విసిగి విసిగి వేసారెను వెనుకఁ దిరుగ
లేక తుద కెట్లొ పట్టి యీలీల రాజు, కడకుఁ గొనివచ్చెఁ దత్పరిష్కారమునకు. 1064

క. "న న్నడిగిన నేనిచ్చితి, నున్నతదానంబుఁ గొనఁగ నొల్లనివాఁ డా
తెన్నున నడుగం దగునే?, విన్నావా? నృపుఁడ!" యనుచు వినిపింపంగన్. 1065

క. రెండవవాఁ డిట్లనె "నీ,తండు పరిగ్రహణబుద్ధిఁ దాఁ జూపిన నే
నొండన కిచ్చితిఁ గొనకే, మొండిగ వాదించు చెప్ప బుద్ధి యితనికిన్." 1066

మ. అనినన్ గౌశికవిప్రుఁ డిట్లనియె "భూపా! వింటివే వాఁడు ప
ల్కిన దెల్లన్? బలుమాట లేల యిఁక నిర్లిప్తుండవైనన్ సరే
విను నాదానము స్వీకరింపనియెడన్ వే నిన్ శపింతుం జుమీ"
యన భీతిన్ నృపుఁ డక్కటా! యనుచునే హస్తంబు చాఁపెన్ గడున్. 1067

గీ. "బహుళసంవత్సరజపంబుఫలము నీకుఁ, బూర్ణముగ నియ్యదే ధారపోసితి "నని
విప్రుఁ డాతనిచేతిలో విడిచె జలము,పరమసంతోషభరితుఁడై సురుచిరముగ. 1068

గీ. కొనినభూపాలుఁ డిట్లనియెను "మహాత్మ!, వలయుసత్కర్మసమత యుభయుల కాట
నే నొసంగెద నీకును నిష్టతోడ, నేను జేసినబహుయాగనిచయఫలము." 1069

గీ. అంత నచటివికృతవేషు లగుపురుషులు, "క్రోధకామములము మేము కొని శరీర
మిటులు వచ్చి పరీక్షింప నెంచినాము, వెలసి రుభయులు నత్యంతవిజయమునను."

గీ. అనిరి; విప్రుఁడు సంతోషమంది "రాజ!, జపమె నాకు నొసంగెను సర్వ;మైన
నీదుకోరిక విఫలంబు నేరఁజేయఁ, గొంటి నీదాన మెంతయో కూర్మిమీఱి." 1071

క. అనుసరి కయ్యిరువురి ని,ష్ఠను మెచ్చి కరంబు బ్రిహ్మ సంతోషముతో
డను వచ్చె నతనివెంట నె, చనుదెంచిరి సురలు కురిసి సత్సుమవృష్టిన్. 1072

క. అందఱు వారలఁ గడునభి, నందించిరి; వారిఁ గాంచినన్ గౌశికుఁడున్
డెందంబున నానందము,కందళితము కాఁగ భక్తికలితాత్ముండై. 1073

గీ. యమని ధర్మని నాదిత్య లందఱిఁ గడు, జేసి యామంత్రితుల మహాభూసురుండు
కౌశికుండు యోగముఁ బూనె ఘనమనీష,నతనిబ్రిహ్మరంధ్రమునుండి యంత వేగ.

క. జ్యోతిర్జ్వాలాకృతియై, ప్రీతిని బ్రిదేశమాత్రవిస్తృతపురుషుం
డాతతముగ వెలువడఁగా, నాతనిఁ బరమేష్ఠి కాంచి యానందముతో. 1075

గీ. "స్వాగతము నీకుఁ దలపోయ జగములందు, యోగివర్యులు జపపరు లొకఁ డైన
నధిక లగుదురు జపపరు" లనుచు నోరు, తెఱచి రమ్మని కోరె సందీప్తి మెఱయ.

గీ. బ్రిహ్మరంధ్రము బ్రిద్ధలై బయలుపడిన,పురుషుఁ డందుఁ బ్రివేశించి పొందె ముక్తి;
నృపుఁడు కూడను యోగాగ్ని నెగడఁ జేసి,కొని విడిచి బొంది బ్రహ్మనోటను వెలింగె.

క. దేవత లానందించిరి, భూవిభునిన్ విపుఁ బొగడి పొలుపొందఁగ సం
భావన బ్రిహ్మయు ధర్మము, నావల నేఁగిరి యథేచ్ఛ మంత్రితులై." 1078

క. అన విని ధర్మజుఁ డెంతయు, మనమున సంతోషమంది మహనీయుని భీ
ష్మునిఁ గోరె జ్ఞానయోగము, వినిపింపఁగ నతఁడు చెప్పె విస్పష్టముగన్. 1079

-: జ్ఞానయోగము: మను బృహస్పతి సంవాదము :-

ఆ. "మనువు కోరె నిట్లె మహనీయగురు బృహ, స్పతి నతండు పలికె భవ్యభంగి
వినుము దాని నీకు విశదీకరింతును, సంశయంబు లెల్ల సమసిపోవు. 1080

ఆ. జ్ఞానయోగమునకు సత్కర్మనిష్ఠయే, హేతువగును తలఁప నిల నరుండు
సకలశుభము లంద సర్వాపదలు పాయఁ, గర్మ చేయుచుండుఁ గాని వినుము.

ఆ. ఏది సుఖము గాఁగ నింపుసొంపులు గూర్చు, నదియె దుఃఖమిచ్చు నంతలోనె
కాన బుద్ధియుతుఁడు కన కపేక్ష నొనర్చు, కర్మ లిచ్చి హరికిఁ గనును ముక్తి.

ఆ. ద్వంద్వవితతినెల్ల దాఁటి ధన్యుండయి, యంతరరుల గెల్చి యమలమైన
జ్ఞానబుద్ధి గాంచి సంసారవిపదబ్ధి, దాఁటి ధన్యుఁడగును తత్త్వవిదుఁడు. 1083

గీ. ఆత్మ గుణములు లేనిదై యంద దెట్టి, శబ్దరసగంధరూపాదిసంగతులను
ఇంద్రియంబుల కయ్యది యెఱుకపడదు, స్త్రీనపుంసకపురుషతల్ కాన దదియు.

గీ. దేహమం దాత్మ దీపమై తేజరిల్లి, యింద్రియంబుల నడపించు నెట్లు దీప
మన్యవస్తువుల్ దీపించునట్లొనర్చు, నట్టు లియ్యని కాంతి నీ వాత్మ కెపుడు. 1085

గీ. కనఁగఁ బంచేంద్రియంబులు మనసు కలుగఁ, జేయుఁ గ్రియలను బురుషునకీయిలవయి.
సచివు లెట్టులు కార్యముల్ సార్వభౌము, నకు నొనర్తురొ భయభక్తి సకల మట్లు.

ఉ. గొడ్డలి కత్తి గైకొనుచుఁ గొట్టినఁ జెట్టును నిప్పుపుట్టునే
యడ్డము నిల్వ కట్టెలను నంచితభంగి మథింపకుండఁగా ?
దొడ్డతపోవ్రితంబులను దోఁచునె తత్త్వము ? వస్తు తత్త్వమున్
గడ్డుపరీక్షచేఁ దెలిసి కాంచనిచో హృదయాంతరస్థునిన్ ? 1087

గీ. మనసునకు గోచరింపని మాత్రమునను, నింద్రియంబుల కందని హేతువునను
లేకయుండునె బ్రహ్మంబు ? ఆకసమునఁ, బగలు కనఁబడకున్న లేవా ? గ్రహములు.

మ. వలచేతన్ మృగమున్ గనంగ నటులే పక్షిన్ దృఢం బౌనురిన్
జలదంభోదమువంటియేనుఁగును విశ్వంబందు నోదంబునన్
జలమత్స్యంబును గాలముం బఱిపి యేచందంబునం బట్టఁగాఁ
గలమో యట్టులె జ్ఞానసాధనమునన్ గానంగనౌ బ్రహ్మమున్. 1089

గీ. బుద్ధి యనునద్దపున్ మసి పోవునెడలఁ, బరమపురుషుని ధీసాక్షిఁ గర మెఱుంగ
వచ్చు; రాహువు పట్టిన భానుఁ గనము, విడువఁ గందుము మిక్కిలి విస్ఫుటముగ.

గీ. అట్టివిధమున నజ్ఞాన మలముకొన్నఁ, గానఁగా లేము బ్రహ్మంబుఁ గాని తొలఁగ
బహువిధాజ్ఞానతిమిరంబు ప్రిస్ఫుటముగఁ, గానఁగందుము హృదయస్థుఁ డైనయాత్మ.

చ. మనసు ప్రిసన్నతం గనినమంగళవేళ నరుండు నాత్మునిం
గనుఁగొననోపు మానసము కాంచినచోఁ గలఁతన్ గనుంగొనం
గనఁడు జలంబు తేఱునెడఁ గన్పడదా ప్రితిబింబ మెంతయో
కనులకు స్పష్టమై కలఁకగాంచిననీటను దోఁప దేమియున్. 1092

చ. తిరిగిన నింద్రియంబులు యథేచ్ఛ సమస్తవిధంబులన్ మహా
దురితము దుఃఖ మిచ్చు; నవి తోరముగాఁ గడుఁ గట్టువడ్డ భా
నురసుఖ మిచ్చు నింద్రియపుఁజోరులబారిఁ బడంగనీక యా
పురుషుని నాత్మఁ గావవలెఁ బొందఁగ శాశ్వతసౌఖ్య మెల్లెడన్. 1093

గీ. సకలపాపక్షయంబున జ్ఞాన మబ్బు, మెఱుఁగుటద్దమువోలెను మెఱయు ముందు
నందుఁ జక్కఁగఁదోఁచును నాత్ముఁడలరి, స్వస్వరూపంబు శాశ్వతశాంతియుతము. 1094

చ. నిరుపమ మైనధ్యానమున నిశ్చలమౌఁ గడునంతరంగ మా
దరమును జూప దవ్వు డది ధన్యత నంది గుణత్రియంబునన్
సురుచిరశాంతిసంయుతము సుస్థిరనిర్గుణ మైనవస్తువం
దరుసముతోడఁ గూడుటయె యాఁగద! శాశ్వతముక్తి యారయన్. 1095

గీ. జ్ఞానమున కడ్డు మాయ యద్దానివిధముఁ, దేటపఱిచెద విను మెట్టిధీవరులును
దెలియలే రియ్యది తెలిసెఁ తెలిసె నన్న, వారి కియ్యది తెలియనివస్తు వె యగు.1096

క. అగు మాయ తత్త్వ మరయఁగఁ, ద్రిగుణాంబులమూ ర్తి దానిఁ తెలువఁదలంపన్
సుగమంబు కాదు బుద్ధికి, నగోచరము గానఁ దొలఁగ నది జ్ఞాన మగున్. 1097

ఆ. భీకరముగ మూఁడుఁ బెనవై చుకొని గుణం, బులు దృఢంబు గాఁగఁ బురుషు నాత్మఁ
జుట్టుకొనియె యుండుఁ బట్టువిడువవు వి, రాగఖడ్గహతిని రాలిపోవు. 1098

చ. వివిధము లైనపూసలను బెంపుగ గుఱ్ఱిచినదండయందు నే
వవిదిని దారముండునొ పరివర్తితభూతవితానమందుఁ బా ర్థి
భవమున వెల్లుచుండును భవంబును వృద్ధి లయంబు లేనియా
త్మ వినుము కావునన్ సకలమంజులసృష్టియు నాత్మరూపమా. 1099

గీ. ధరణి యొక్కటె దానిపైఁ దనరుఁ గోటి, కోటివిధముల యోషధుల్ మేటిబుద్ధి
యొక్కటే పెక్కువిధముల నొనరుకర్మ, జాలముల వెంటఁ బోవును జంచలమయి. 1100

ఆ. కరము జలము పృథ్వికంటెను బెద్దది, అంతకంటెఁ దేజ మంతకంటె
వాయు వంతకంటె వఱలు నాకాశంబు, పెద్దదగుచు నదియె పెద్ద కాదు. 1101

ఆ. దానికంటె మనసు దానికంటెను బుద్ధి, దానికంటెఁ గాల మాను పెద్ద
దానికంటెఁ బెద్ద తగ నీశ్వరుఁ డతండె, సకలభువనచయముఁ జక్కనేలు. 1102

గీ. ఆదిమధ్యాంతరహితుఁడై యాతఁడుంట, నతని నవ్యయుఁ డందురు విత వేద
వాదశాస్త్రతత్త్వంబుల భావితుఁడయి, అజ్ఞ తాభవభవముఁ దా నపహరించు. 1103

ఆ. పరమశాంతిరూపవరపరబ్రహ్మంబు, సత్పథికాశ్రయము సదమలంబు
అగు నగోచరంబు నిగమంబులకుఁ గర్మ, లకుఁ దలంపు వల్కలకుఁ గనంగ. 1104

క. మనసుగొని మనసు నణచుచుఁ, గొని బుద్ధిని బుద్ధి నణఁచి కొని దర్శనమున్
వినుతగతి నణఁచి దానిని, గను జ్ఞానముఁ బండితుండు కను బ్రహ్మంబున్. 1105

గీ. అవ్యయ మనంత మచ్యుత మమలమైన, యాపరబ్రహ్మఁ గనుఁగొన నౌను యమము
శమము మున్నగునవి కన్న సన్నుతమగు, చిత్త మది తా నెయ్యై జీవి చెందు ముక్తి.

గీ. వినుతగురువాక్యముల్ విని మనువిభుండు, ధన్యతంగాంచె నీవట్లు తనరుమయ్య
ధర్మజా! దీనిసారంబు తగ నెఱింగి, యాచరించి విముక్తి నీ వంద వచ్చు". 1107

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినిపింపఁగఁ గృష్ణదేవు విపులమహత్త్వం
బును జెప్పె భీష్ముఁ డంతట, మును జెప్పిననారదాది మునివరరీతిన్. 1108

గీ. అతఁడె నారాయణుం డౌట యతఁడె సకల, సృష్టివృద్ధిలయంబులఁ జేయునాతఁ
డౌట; యట్టి శ్రీకృష్ణుని మాటవరుస, కైన నరుఁ డని భావింప నఘు మగుటయు.

క. విపులముగఁ జెప్ప ధర్మజుఁ, డపు డడిగెను విష్ణుమంత్రి మఖిలాఘహరం
బెపు డెట్లా నని యాతఁడుఁ, గృపఁ జెప్పఁదొడంగె నిట్లు కేవల మంతన్. 1110

క. తొలి నారదుండు విష్ణుని, సలలితదర్శనమొనర్చి సమ్యగ్భక్తిన్
తెలుపంగఁగోరె విష్ణునె, సులభముగా ముక్తిపథముఁ జొచ్చెడిజవమున్. 1111

సీ. నారదుఁ గనుఁగొని నారాయణుం డిట్లు, పలికె వాత్సల్యంబు పరిఢవిల్ల
"నిశ్చలభక్తియు నిర్మలశ్రద్ధయుఁ బంచేంద్రియోద్వృతి పరిహరణము
సాధనంబులు సనుస్తజ్ఞాన మందంగ; పరగు ననుస్మృతి పరమ జవ్య
'మోం నమో భగవతే ఓం వాసుదేవాయ, సంకర్షణాయ ఓం శాశ్వతాయ'

గీ. అనెడి మంత్రంబుఁ బఠియించి యతులనిష్ఠ, నవల నీయనుస్మృతినెవ్వఁడాదరమునఁ
బ్రీతిఁ బఠియించునో వాఁడువృద్ధిగాంచి,పొందుఁబురుషార్థముల్ తుదిఁ బొందు ముక్తి.

-: అనుస్మృతి :-

ఉ. "శ్రీరమణీనునోహరుని జిన్మయరూపుని నాదిదేవుఁ ద
జ్జేరి భజించుభక్తులకు నిర్మలశాంతిని ముక్తి నిచ్చుదీ
ష్కారమణీయు నచ్యుతుని శాశ్వతు నవ్యయు నద్వితీయు వి
స్తారదయామయున్ హరిని సర్వగతున్ శరణంబు చొచ్చెదన్. 1113

చ. పరమపురాతనున్ ప్రభువుఁ బంకజనాభుని సాక్షిమాత్రునిన్
సురుచిరు సుస్థిరున్ పరమసుందరవంకజపత్రినేత్రునిన్
పరమపదస్వరూపి హరి భక్తిని గొల్చి నమస్కరించుచున్
శరణము చొచ్చెదన్ విమలసౌఖ్యము శాశ్వతముక్తి నందఁగన్. 1114

మ. హరి నవ్యక్తు సహస్రశీర్షుని సహస్రాక్షున్ జగద్యోని నీ
శ్వరు నగాహ్యుఁ దికాలరూపుఁ దిజగద్వంద్యున్ జగన్నాథు సు
స్థిరు భూగర్భుఁ బరాత్పరున్ వరదు రాశీభూతసౌందర్య భా
స్కరకోటిద్యుతు సత్యు శాశ్వతుని విశ్వవ్యాపి సేవించెదన్. 1115

ఉ. చొచ్చెద శ్రీహరిన్ శరణుచొచ్చెద భక్తిని దేవదేవునిన్
సచ్చిదనంతు నవ్యయుఁ బ్రశస్తుఁ బ్రహర్షు నమేయు నచ్యుతున్
హెచ్చినభక్తి సూక్ష్ముని గుణేతరునిన్ శరణప్రదాతృ సం
పచ్చయరూపు యోగివిభు భవ్యు సనాతను నాశ్రయించెదన్. 1116

చ. చర మచరంబు భూతగణసంతతికిన్ ప్రభువైనవాని నే
పరమును బొడ్డుతమ్మి కనెఁ బంకజగర్భుని వాని శ్రీహరిన్
దురితలతాలవిత్రి మృదుతోయజనేత్రి సహస్రిబాహు శ్రీ
హరిని సమాశ్రయించెదను సంతతరక్షణ నా కొసంగఁగన్. 1117

చ. పరిభవపయోధిలోపలఁ బ్రిపంచము సర్వము ధాత లోనుగాఁ
గలసకలప్రిభుల్ మునిఁగి కాంచ లయంబు లయంబు కాంచకే
నిలుచు ప్రిభుం డొకం డెవఁడొ నిత్యుఁడు సత్యుఁడు శౌరి శార్ఙ్గి యే
లలితుఁడొ యట్టిశ్రీహరి విలంబము చేయక నన్నుఁ బ్రోచుతన్. 1118

మ. మును 'నాశాన్వయ' యన్న మంత్రిపథనమ్మున్ 'అస్తు శ్రౌష'ట్టనం
జనుమంత్రింబును బిమ్మటన్ 'యజ' యనం జన్మంత్రి మాపై ని ని
ట్లనె పంచాక్షర మన్యమంత్రిము 'వషట్' ప్రిఖ్యాత మంత్రింబుఁ బ్రీ
తిని విప్రుల్ పఠియింపఁ గోర్కులిడు శ్రీదేవుండు న న్నోమతన్. 1119

మ. అల పర్జన్యుఁడు భూమి యోషధులు తానై కాలమున్ ధర్మమున్
పొలమున్ సస్యము పంట తానె యగుచున్ పొల్పొందు నవ్వాని ని
స్తుల మాబంగరురంగు గల్గినమహాత్మున్ దేవదేవున్ హరిన్
విలసద్భక్తిని వాసుదేవు గొలుతున్ బ్రీతిన్ ననుం బ్రోవఁగన్. 1120

చ. అనలునితేజ మెవ్వఁ డగు నట్లె ప్రిభాకరుకాంతి యెవ్వఁడో
గనుఁగొనఁ జంద్రివెన్నెలయుఁ గమ్రిపుఁదారలకాంతి యెవ్వఁడో
మునివర తేజమున్ నలువభూతియు నింద్రినిసంపదల్ సుధో
గినిచయశక్తి యెవ్వఁడని కీర్తుఁ డాహరి నన్నుఁ బ్రోచుతన్. 1121

చ. పంచసుయజ్ఞమూర్తికిని బంచమహోన్నతకాలరూపికిన్
మించిననాల్గుమూర్తులను మేదిని దాల్చెడివాసుదేవు నే
నెంచి నమస్కరించెద నహీనగతిన్ గడుమొక్కువాఁడ నన్
బంచను జేర్చుకొంచుఁ గృప భాసిల నేలఁగ మోక్షదాతయై. 1122

చ. కనఁబడులోకజాలములు కన్పడనట్టిమహోనుభావుచే
జననము గన్న వబ్బురము సంతత మన్నిటికిన్ బరుండునై
తన కిఁక నెవ్వఁడున్ బరుఁడు ద్రిష్టయు లేనిమహాత్మ్ము విష్ణువుం
గని శరణంబు చొచ్చెదను గావఁగ నన్ను నిరంతరంబుగన్. 1123

చ. ఎవఁ డగు జ్ఞానసాగరుఁడు నీశ్వరుఁ డెవ్వఁడు బోధమూర్తి తా
నెవఁడు గుణుండు నిర్గుణియు నెవ్వఁడు సర్వముఁ దానెయైనవాఁ
డెవఁడు భజించి యెవ్వనిని నించుక యాదియు మధ్య మంతమున్
భువిఁ గనలేరొ యెవ్వరును బొల్పుగ నాహరి దిక్కు నాకగున్. 1124

శా. ఈశానుండును బ్రహ్మ యెవ్వని సదా యెంచంగనేకాని యే
లేశం బాతనిశక్తినిం దెలియరో లీలన్ జవజ్ఞాను ల
త్యాశాపాశనికృంతనప్రథితు లేయజ్ఞేశునిం జేరి నా
కేశత్వంబును జూతురో తృణత నాయీశున్ హరిన్ గొల్చెదన్. 1125

మ. తనయేకాంశముచేతనే భువనసంతానంబునం దెల్లెడన్
గని వ్యాప్తత్వము లోకరక్షణకళాగాఢప్రవీణత్వమున్
వినుతం బెవ్వఁడు చూపునో సతత మావిశ్వాత్మ్ను సేవించి పా
వనతత్పాదయుగంబు వీడను శుభప్రాప్త్యర్థ మత్యంతమున్. 1126

మ. రవియై చందురిఁడునై గ్రహంబులును తారల్ పహ్నియై యెంతయున్
దివియందున్ వెలుఁగున్ మహాత్ముఁ డెవఁ డాదేవుండు న న్నోమితన్!
ప్రవరుండై గుణహేతువై యగుణియై భాసిల్లు నెవ్వండు రూ
పవిహీనుండును సర్వరూపి యగు దేవశ్రేష్ఠు సేనించెదన్. 1127

ఉ. యోగులు సాంఖ్యసిద్ధులును నొప్పగ నెవ్వనిఁ జేరి ప్రీతితో
నేగతి వెన్కకున్ దిరిగి యించుక రారొ యెవండు చందురిలో
నాగతి సూర్యులోఁ జలన మంపని దీధితి నొప్పుచున్ మహా
యోగులయోగమై వెలయు నొప్పగ నాహరి నాశ్రయించెదన్. 1128

మ. చెలువారున్ దలపోయె నెవ్వఁ డిలఁ దా క్షేత్రజ్ఞుఁడై యిందియం
బు లనంబొల్చుముఖంబులన్ బృకృతిఁ బొల్పుల్ మీఱి భోగించునో
లలి నెవ్వండు గుణంబులన్ మిగుల లీలన్ దాను భోగించు ని
శ్చలుఁ డెవ్వం డతఁ డౌత నాకును మహాశ్చర్యాశ్రయం బెన్నఁడున్. 1129

ఉ. నాకుఁ బ్రసన్నుఁ డౌతఁ గృప నల్లడ నెల్లెడఁ గన్నులుం జెవుల్
సోకగుమోముదమ్ములును సొంపగురూపములున్ గలట్టిమో
హాకర దేవదేవుఁడు మహాత్ముఁడు నిర్మలనిర్వికారస
త్త్వైకనితాంతసాక్షి కరుణేక్షణుఁ డీశుఁడు భద్రమూర్తియై. 1130

చ. నిను నెఱుఁగంగ రాదు మహనీయులకైన; నెఱుంగకున్న చో
బనుపడుఁగాని పోదు భవపంకము; మానస మింద్రియంబులన్
నినుఁ గలఁజాల వేగతిని నీవ వచింపుము మార్గ మేదియో
ననుఁ గృపచూచుకోరిక మనంబున నున్నఁ బరాత్పరా! హరీ! 1131

శా. కామక్రోధచయంబు వీడిన భవత్కాంక్షుల్ మహాభక్తులున్
నేమంబొప్ప నితాంతసేవలను నిన్నే గొల్చుభక్తాగ్రిణుల్
క్షేమంబందఁగ జ్ఞానవహ్నిఁ గని భస్మీభూతకర్మాఢ్యులౌ
నామాన్యుల్ నినుఁ గాంచఁగాఁగలరు లే రన్యుల్ నిజం బింతయున్. 1132

ఉ. దేహములన్ వెలుంగుచును దేహమె లేనిమహానుభావు సం
దేహము లేక భూతములఁ దెల్లముగా సమవర్తి యైనని
ర్మోహుని నిన్నుఁ గాంచెదరు మోక్షముఁ గోరిన భక్తపుంగవుల్
'పాహి' యటంచు ని న్నొలుచువారు నినుం గనుఁగొందు రెన్నఁడున్. 1133

శా. నీయం దున్నవి-లేవు-మాయయును తండ్రి! బుద్ధ్యహంకారముల్
నీయందు న్నవి-లేవు-భూతచయమున్ దేవా సమస్తేంద్రియ
ధ్యేయంబుల్ మనమున్ దలంపఁ గల దేదీ లేదు లే దన్న దే
నీయం దేదియు లేక యుండు వది నీనిత్యోజ్జ్వలత్వంబె యౌ. 1134

మ. ఎవ రేవేళల మానసంబునను నీయేకత్వ మన్యత్వమున్
భవ! నానాత్వము సర్వమున్ దెలిసి సంభావింతురో నిన్నుఁ జే
రువ వా రౌదురు నీకు నీవుఁ గడుఁ గారుణ్యంబుతో వారి నెం
తువు సాన్నిధ్యము నిత్తు వాపయిని ముక్తుల్ వారుగా నెంతయున్. 1135

ఉ. నీకు సమాను లెల్లరును నిత్యము; శత్రులు మిత్రు లన్నవా
రేకడ లేరు నీకు; మన మెన్నఁ డిఁకొక్కటి కోరనట్టి సు
శ్లోకభవత్ప్రభక్తి బుధలోకనుతా! యొసఁగంగఁ గోరెదన్
నా కిఁక నన్య మేమియు మనంబునఁ గోరిక లేదు శ్రీపతీ! 1136

ఉ. స్థావరజంగమంబు లగుసర్వవిధంబులభూతసంతతుల్
దేవ! యెసంగు నీయెడను; దివ్యము లైనమణిప్రకాశమం
దేవిధి దార ముండు నటు లింపుగ నీవు చరింతు వందు నీ
కేవిధ మెంచి చూచినను నించుక కర్తృత లేదు కేశవా! 1137

ఉ. హేతువు నీవె యన్నిటి కహేతుఁడవున్ దలపోయఁగా మదిన్
భూతచయాళిసృష్టవును భోక్తవు నీవయి కాశయుందు వా
హా! తలఁపంగఁ దత్త్వమును నాక్షణమందె నతత్త్వమూది వే
రీతి నెవండు నిన్ దెలియు? శ్రీపతి! నీచరితంబు చిత్రమా. 1138

ఉ. నీదయచేత ద్వంద్వముల నేను జయించితి గానఁ గల్గె జ్ఞా
నోదయ మే సమత్వమున నొప్పదు భూతగుణాభిరక్తియున్
లేదు లవం బహంకృతియు లేదు పరియత్నము లేదు ధర్మమున్
లేదు జరామృతుల్ గెలువ లీల భవత్పద మాశ్రయించెదన్. 1139

ఉ. ఏది హితంబొ నా కెఱుఁగ నించుకకూడను నీవె యెంచి నా
కేది హితంబొ దానిఁ గృప యింపెసలార నొసంగుమయ్య! దే
వా! దురితపరిణాశ! విషయంబుల నింద్రియరాజిఁ బొత్తు నా
కేదియు నీయ కింక సహియింప నసహ్యము చాలుఁజాలయాఁ! 1140

ఉ. పొందునుగాక గంధమది భూమిని వారి రసంబుఁ బొందుతన్
పొందుత వహ్నిరూపమును పొందుత వాయువు స్పర్శమున్ గడున్
బొందునుగాక యాకసము పొల్పగుశబ్ద మహంకృతిఁ దయ్య
పొందునుగాక మానసము పొందుత నింద్రియముల్ పరిశాంతమున్. 1141

ఉ. పొందునుగాక భూమి నఱె పొల్పగువారియు వారి వహ్నినిన్
బొందునుగాక వహ్ని యఱె పొందుత వాయువు వాయు వాగతిన్
పొందుత యాకసంబు నది పొందునుగాక మనస్సు దానినిం
బొందుత యాయహంకృతియుఁ బొందుత దానిని బుద్ధి యెంతయున్. 1142

ఉ. దానిని బొందుఁగావుత పరిధానము పొంది పరిధాన మెంతయున్
దానిదె యైనయాపరికృతిఁ దద్గుణసామ్యముఁ బొందినప్పుడే
నేను తొలంగి యెంతయును నిర్మలతన్ సకలంబునుండి నీ
లోనను జేరుతన్ క్షణములోననె నైక్యము నీవు నేను గాన్. 1143

చ. పరమపదం బనంగ నిదె భవ్యసుఖస్థితి యన్న నియ్యదే
హరిని వసింతు నేను నఱె యాహరి యుండును నన్నుఁ జేరి న
శ్వరతయె మాకు లేదు హరి సంతతసత్కృపచేత నీస్థితిన్
ధరణిఁ గనంగ నేర్చినవరిత్స్థితు భాగ్యమె భాగ్య మెన్నఁగన్. 1144

ఉ. నా కిఁక నించుకేనియుఁ బునర్జననం బది లేకయుండుతన్
చేకొని నిన్ను బుద్ధియును జెంది నినుం దగఁ బ్రాణపంచకం
బేకరణిన్ నినుం దలఁచు నెంతయు భక్తి యనుగ్రహింపుమా
పైకొనఁ గష్టనష్టములు పాగ్భవకర్మ మఱిన్ సుఖించెదన్. 1145

మ. నినుఁ జింతించుచు మానసంబున సదా నిష్ఠాగరిష్ఠాత్మతన్
మనుచుందున్ బరమాత్మ! నీవు నటులే నాపైని వాత్సల్యవా
హిని యెల్లన్ బ్రవహింపఁజేయుచుఁ గృపాహేరాళతన్ జూపుమీ
ననుఁ నీవానిగఁ గోర నింక వర మన్యంబున్ దయాసాగరా! 1146

శ్లో. ఓం నమో భగవతే తస్మై దేహినాం పరమాత్మనే
నారాయణాయ భక్తానా మేకనిష్ఠాయ శాశ్వతే."

ఉ. చేయఁగఁ జేయఁగా జపముఁ జిత్తము నిల్పి ప్రశాంతియందు నా
రాయణుఁ జిన్మయున్ బరము రమ్యదయామయు నిర్వికారు దీ
ప్తాయతభక్తహృత్సరసిజాద్భుతపీఠ నిరంజనున్ సదా
శ్రేయము లెల్లఁ గాంచు నిలఁ జెందును నన్ను నరుండు ప్రీతితో. 1147

ఉ. ద్వాదశినాడు పౌర్ణమిని భక్తి నమాసను బుణ్యకర్మయ
జ్ఞాదుల శ్రద్ధతో నెవఁడు హర్షముతోడఁ బఠించు దీని నీ
మేదిని వాఁడు పొందు శుభమే యశుభంబులు రావు వాని కే
మాదిరి నంత్యమందుఁ గను మాన్యపరాత్పరలోకసౌఖ్యముల్. 1148

ఉ. దానశతంబుపుణ్యము నుదారతపఃఫలమున్ సుయజ్ఞవి
జ్ఞానమహాఫలంబుఁ గడుశ్రద్ధ ననుస్మృతి విన్నవాని కే
వ్వానికినైన మ్లేచ్ఛునకె వచ్చునటన్న సభక్తికంబుగా
దీనిఁ బఠించువిప్రుఁ డతిదివ్యత నందుటఁ జెప్పనేటికిన్. 1149

ఉ. కర్మపరంపరల్ తలఁపఁగా భవవృద్ధులు నాశనంబు దు
ష్కర్మ్మల కాలవాలమగుఁ గావున నీవటు పోక జ్ఞానస
ద్ధర్మము నాశ్రయించి ననుఁ దత్పరతం దలపోయుచుండుమీ
పేర్మి గడింపఁగాఁగలవు విశ్వనుతం బగుమత్పదం బిఁకన్. 1150

చ. పరమభయంకరాజ్ఞతను వర్తిలువానికి జాలి నెవ్వఁ డీ
సురుచిరతత్త్వబోధను విశుద్ధ వివేకముతో ననుస్మృతిన్
కరము వచించి వానికిని జ్ఞానముకల్గఁగ జేయునో యతం
డరుదుగ సర్వదానఫల మించితభంగిని గాంచు వెంటనే. 1151

చ. అమరమునీంద్ర! చెప్పెద సహస్రిసహస్రిము లశ్వమేధయా
గము లొనరించికూడఁ గనఁగాననిపుణ్యపదంబు నాదుభ
క్తమణి క్షణంబులోఁ బడయుఁ గావలెనే యిఁక వేయిమాట లో
సుమహిత! యీయనుస్మృతిని జొప్పడు నెన్నో మహోన్నతస్థితుల్.' 1152

క. అని విష్ణువు వచియించుచుఁ, జనినన్ నారదుఁడు భక్తి సంభరితుండై
కని యేకాంతస్థితి మానము, కనె నాత్మజ్ఞాన మెల్లఁ గని హరికరుణన్. 1153

క. నీవును నారదునట్లే, పావన మీమంత్రిరాజపఠనముచేతన్
దోవంగందువు దుఃఖము, లావెంటనె పడయఁగందు వఖిలశుభంబుల్."" 1154

క. అన విని బ్రహ్మానందం, బున ధర్మజుఁ డలరి కోరె ము న్నెవ రైనన్
గనిరే విష్ణుమహత్త్వం, బన భీష్ముఁడు చెప్పె నిట్టు లతికృపతోడన్.

-: విష్ణు మాహాత్మ్యము - గరుత్మంతుని గర్వభంగము :-

సీ. "మును పొక్కపరి నేను పురుహోత్తముని జూడఁ, గోరి గంగానదీతీరమందుఁ
దప మొనరించుచు ధ్యాననిష్ఠవహింప, గంగమ్మ నాతల్లి కనికరమున
నన్ను రక్షించుచు నాపక్కనే యుండె, నారీశ్వరూపమున్ దాను దాల్చి
యావేళ నచటికి నరుదెంచె గరుడుండు, మేరుపర్వతముతో మేలమాడు

గీ. దేహమునఁ జూడ జాహ్నవిదేవి భక్తి, నేను గనుఁగొని యెదురేఁగి నిలిచి మ్రొక్కి
యాతఁ డాసీనుఁ డైనంత నమ్మకడను, నిలిచి యడిగితి నామహనీయు నిట్లు. 1156

చ. "విడువక శ్రీజనార్దనుని విశ్వసుయున్ బరమాత్మ భక్తితోఁ
గడు వహియించుచుందువు జగంబుల నీ కెవఁ డీడు నిన్ను నే
నడిగెదఁ జెప్పుమీ హరిమహత్త్వము నాతనిసుస్వరూపమున్
వుడమి నెవం డెఱుంగఁ డిది పొల్పుగ నా కెఱిఁగింపు మర్మిలిన్."" 1157

చ. అన గరుడుండు చెప్పెఁ గృప "నద్భుత మొక్కటి చెప్పెదన్ వినం
గనుము మహర్షు లొక్కపరిఁ గాంచి ననున్ గడుశ్రద్ధ నిట్టిరీ
తినె యడుగన్ వచించితిని దివ్యము నాయనుభూతి నొక్కటిన్
విను మది తీర్చు సంశయము విష్ణుమహత్త్వము తేట తెల్ల మా. 1158

ఉ. నేను నమస్కరించితిని నిర్మలభక్తిని విష్ణుమూర్తికిన్
పైని వచించినాఁడ నిటు బాహుబలంబున విఱ్ఱివీఁగుచున్
నేనొకసారి సోమలత నేర్పుగఁ గైకొని పోవుచుండఁగా
మానిగఁ దోఁచి నాకు హరి మంజులరీతి వచించె నిట్టులన్. 1159

చ. "గరుడుఁడ! నీకు నావయిని గల్గినభక్తికి మెచ్చుకొంటి స
ద్వరమును గోరుకో మ్రొక్కటి తత్క్షణ మిచ్చెద నీవు గర్వివై
వరదుఁడ నన్ను గుర్తెఱుఁగ వాంఛయొనర్పవు గర్వ మెంతధీ
వరులకునైనఁ జేటుగద! ప్రాజ్ఞులు పొందరు గర్వ మేమియున్."" 1160

చ. మదమున నేను గాంచి మునిమాన్యుని "నీవ వరంబు నాకు ని
చ్చెద నని పల్కుటల్? కొనుము చెచ్చెర నావర మీవు ముందుగా
బిదవ గ్రహింతు నే"ననిన వెంటనె విష్ణువు "పక్షిరాజ! స
మ్మదమున వాహనంబవయి మోయుము నన్ను నిరంతరం" బనన్. 1161

చ. విని పక్షీంద్రుఁడు "నే నొనర్తు నటులే విష్ణూ! వరం బిమ్ము నా
కును నే నీవయి నెప్పు డుండునటు నాకోర్కిన్ వెసందీర్పుమా"
యన నావిష్ణువు నవ్వుచున్ "సరియె యట్లాఁగాత! నాకేతనం
బున నీ వుందువుగాక! నాకు వయిగాఁ బో"మ్మంచు వెన్వెంటనే. 1162

శా. శ్రీమంతుండు సహస్రశీర్షుఁడును రాశీభూతతేజుండు స
త్పాణిముఖ్యంబు గలట్టిశంఖమును జక్రంబున్ గదన్ దాల్చి యు
ద్దామప్రోజ్జ్వలకాంతిసంయుతుఁడునై తన్వారఁగా నేత్రముల్
స్వామిశ్రేష్ఠుఁడు తోఁచె నెట్టయెదుటన్ సంతోషవారాశియై. 1163

గీ. అట్టిమహనీయ మైనదివ్యస్వరూప, మింకొకటి యుండె నావీపు నెక్కి ప్రీతి
దిగ్భ్రమం జెందియుంటి మదిన్ భయంబు, కలిగెఁ బరవశతన్ తదాజ్ఞలను గొనుచు.

క. ఆతని మాపున మోయుచుఁ, బ్రీతిని వైకర్ణ మనెడివిష్ణ్వాలయమున్
భీతిని జేరితి నచ్చట, నాతండ్రిని విష్ణులోకనాథుని గంటిన్. 1165

చ. అలికిడి లేదు మానమది యంతటఁ దాండవమాడుచుండెఁ జే
తులు కడు మోడ్చి బ్రహ్మాయును తుంబురునారదులున్ సురల్ మహా
త్ములు మునులున్ స్తుతించుచును దోయరుహాక్షుని సిల్చియుండి రిం
పులు గులుకంగ నాతఁడును బూర్ణకటాక్షముఁ జూపుచుండఁగన్. 1166

ఉ. ఇంతటిలోనఁ దోఁచె నటనే హరి సూక్ష్మఁ డనంతుఁ డౌచు న
శ్రాంతము వెల్గుశేషుపయిఁ జక్కని బాహుయుగద్వయంబుతో
నెంతయు వక్షమం దెసఁగ నింపుగ లక్ష్మి మనోహరాంగియై
వింతకటాక్షవీక్షలను వెల్లిగ ముంచుచు భక్తకోటులన్. 1167

చ. వెలయుచునుండె నెల్లెడల విశ్రుత మైనప్రశాంతి యందఁ ఱిం
జలుల సహస్రనేత్రు పదసారసముల్ భజియించుచుండి రీ
తల నను ద్రోలువిష్ణువు "రథం బవునోగరుడా! రయంబునన్
సలిలవాయువేగమున సాఁగు" మనంగ నె నేను భీతితో. 1168

చ. హరి నటు మోయుచున్ జని సహస్రసహస్రసహస్రసంఖ్యలన్
బరగినయోజనంబులను బ్రిస్ఫుటభంగిని దాఁటి దాఁటి భీ
కరమగు నంధకారమునఁ గన్నును గన్నును గాననట్టిచో
టరిగి కనుంగొనంగనినయంతట విష్ణువు లేఁదు మూఁపుపై. 1169

ఉ. కాటుకకొండలో యనఁగఁ గన్పడె నక్కడ నాకు భూతముల్
కోటులు కోటులై భయముగొల్పుచు మిక్కిలి నంతలోననే
మోటగువాఁడు నాదయినభూతభయంకర దేహపర్వతం
బాటగఁ బాటగా విసరె నక్కట! పెక్కగుయోజనంబులన్. 1170

క. పడి లేచి దులుపుకొంటిని,వడి నొంటిని దుమ్ము సిగ్గువడితిని మిగులన్
విడిచితి గర్వము శ్రీహరి, యడుగుందమ్ములకు మ్రొక్కి యంసుండంగన్. 1171

ఆ. గుండె లవియునట్టిఘోరఘోషం బొకం,డంతలోన వింటి నంతలోనె
చుట్టుముట్టె నెన్నొ చూడ భీకరమైన, భూతరాసు లకట! భీతిగొంటి. 1172

క. హరి! రక్షింపుము నన్ను,ని, పరిపరివిధములను భక్తిపరవశతను నే
సురుచిరకరుణాకర శ్రీ,హరి భజియించితిని గాని యంతటిలోనే. 1173

ఆ. ఒకఁడు నన్నుఁ బట్టి యొక్క విసరుతోన, పాఱివై చె నొక్కపర్వతిగుహ
నచట నింక నొక్కఁ డట్టులే విసరెను, దీవ్రిభంగిఁ బడితి దిక్కులేక. 1174

ఆ. అచట నింక నొక్కఁ డట్టులే విసరంగ, గరుడులోకమందుఁ గట! వడితిని
నన్నుఁ గోటిగతుల సన్నుతింబుగ మించు, గరుడులఁ గనుఁగొంటిఁ గంటి లజ్జ.

గీ. హస్తిమశకాంతరం బుండె నరయ వారి, కిని గనంగను నాకునుఁ ననుఁ గనుఁగొని
వార లిట్లని "రీపక్షి పాప మింత, దోమవలె నున్నదిది చలిచీమ యేమొ? 1176

క. పోలిక చూచిన గరుడుల, పోలిక బలమా? రవంత పొడవా? చూడన్
చాల విచిత్రం బల్పము, భూలోకమునందు నిట్టిపులుఁగులు గలవా?" 1177

చ. అనుకొని కోటిసూర్యుల సమంచితభంగిని మించినట్టిదే
వుని హరిఁ జేరి వారలు "ప్రభూ! మనవీటికి వచ్చెఁ బు ల్లెదో
కనుఁగొనఁ బోల్క మాది బలగర్వము శూన్యము శక్తి యల్పమా
విన మెపుకున్ గనంగనము వింతకదా" యని నన్నుఁ జూపఁగన్. 1178

గీ. నవ్వి శ్రీహరి రమ్మని నన్న నెక్కి, చను మనంగను శతము యోజనము లేను
జనఁగ నచ్చటఁ దోఁచిరి చాలమంది, నలుమొగంబుల దేవుళ్లు తలఁప గోట్లు.

చ. పొలఁపుగ నన్ను నెక్కి హరి పొమ్మనె వేగముగాఁగ నంతటన్
చలితమనస్కతం జనిన సన్నిధిఁ దోఁచెను గోటియండముల్
సులువుగ నన్ను డిగ్గి హరి సొంపగునండము నొక్కదానిఁ జి
ట్టిలఁగ నొనర్చినన్ బరమలీలగఁ గంటిని దానిలోపలన్. 1180

గీ. వారినిధిరప్తకంబును బ్రహ్మదేవు, సురల నసురుల గరుడులఁ జూడఁ గంటిఁ
దత్త్వ మరసితి గర్వమ్ము దవ్వొనర్చి, కనికరించెను విష్ణువు నను ముదమున. 1181

గీ. ఇట్లు పలికి గరుత్మంతుఁ డేఁగె నంతఁ, గాన భక్తిని నసుపము! జ్ఞానమునను
హరిని గనుఁగొననౌఁ గాని యన్యగతిని, గా దనంగను భీష్మునిం గాంచి ప్రీతి.

గీ. ధర్మజుం డడిగె నటు లధ్యాత్మవిద్యఁ, దనకుఁ దెలువంగ భీష్ముండు కనికరించి
పలికె నిట్లని "వార్ష్ణేయభవ్యనామ, విలసితాధ్యాత్మవిద్య విన్పింతు వినుము.

-: వార్ష్ణేయాధ్యాత్మము :-

సీ. మునుపు వార్ష్ణేయుఁ డన్ముని యొక్కఁ డుండెను,వానిశిష్యుం డొకపరి "మహాత్మ!
మోక్షమార్గము నాకుఁ బొలుపుగఁ దెలుపును, ధన్య నొనర్వుము తగ" ననంగ
నీ వుత్తముండవు నిరుపమభక్తుఁడ, వుపదేశయోగ్యత యున్నవాఁడ
వాదరంబున వినుమవగతమగు" నని, మునిచందు్రఁ డిట్లు చెప్పెను బ్రియమున

గీ. "నిరతమును గాలచక్రంబు తిరుగుచుండు, సృష్టిలయములు దాననే చేకురు లయ
వేశఁ బరమాత్మఁ డందును వేగఁ బ్రకృతి,సృష్టిచేయుఁ గల్పాది నచ్చెరువు గాఁగ.

గీ. దేవదేవునిదివ్యానుభావమునను, బ్రళయవేళ నడంగినబహుళవేద
శాస్త్రముల నందిరి మునీంద్రసారమతులు, భూతజాలంబుతోడనే పుట్టువుఁ గని.

గీ. బ్రహ్మబోధము నందినవారు వారు, దేవదేవునికరుణచే దివ్యమంత్ర
తంత్రిధర్మము లాచారతతు లొనర్చి, ప్రజలకొఱకయి చేసిరి వారు వ్యాప్తి.

గీ. పురుషుతోఁగూడి చైతన్యము కలియంగఁ, బ్రకృతిని జనించు బుద్ధి యాపైని దాని
వలనఁ గల్గునహంకృతి పరగుదాని, వలనఁ గల్గును నభము నభంబువలన. 1187

గీ. వాయువును దానఁ దేజము వరలు దాన,జలము జలమున జనియించు నిలయు వినుము
బుద్ధి నందు్రి మహత్తని బుద్ధి దాని, వికృతు లెన్న దశేంద్రియవితతి మఱియు.

గీ. విషయపంచకమును దానివెంట మనసు, చేరఁ బదునాఱు నగు నివి చేరి దేహిఁ
గడు నుపాసించుఁ; దొమ్మిదిగడసలు గల, పురమున శయించు దేహినే పురుషుఁ డంద్రు.

చ. అమరుఁడతండు నవ్యయుఁడు నద్వయుఁడున్ బురుషుండు వాఁడు దే
హమున మహీజనుందుఁ గలయగ్నిగతిన్ గనరాకయుండుఁ దీ
వ్రిముగ మథింప లక్ష్యుఁడగు వాఁడు కనంబడు యోగపహ్నిచే
త మథన మంది తేజముగఁ దద్విమలద్యుతి జ్ఞానసాంద్రిమా. 1190

క. అది భూతసమాశ్రియమయి, విదితం బగు శ్రవణబహుళవిధదర్శన మ
భ్యుదయక్రియలను బెక్కట, నుదయించును దానినుండి యొగి భూతతతుల్. 1191

గీ. వరలు నవ్యక్తమున నండె పెరుగు సమయ, నంటిముట్టవు పురుషు నత్యంతసాక్షి
భూతుఁడగునాతఁ డెంతయుఁ బొలిచి తిరుగుఁ, గాలచక్రంబు వినుము తద్గతి వచింతు.

—: కాలచక్ర ప్రభావము :—

ఆ. వ్యక్త మైనయేడువాదర లవ్యక్త, నాభియును బదాఱునవవికార
ములను బొలుచుచక్రమున కాత్మ యగు నధి, ష్ఠాత కాలవశముచేతఁ దిరుగు.

క. ఈకాలచక్రనియతిని, లోకములు చరించుచుండు లోనయి మిగులన్
జేకొని యవశత్వంబును, నేకరణిని దాఁటఁజాల కీచక్రంబున్. 1194

పీ. గాలియందున దుమ్ముకరణిని శుద్ధుఁడౌ, నంతరాత్మునియందు నలరుఁ జొచ్చి
సత్త్వగుణంబు రజస్తమంబులు మూఁడు, ప్రాజ్ఞుండు వీని నవ్వలకుఁ దోసి
విమలంబు నైన నివృత్తిసౌఖ్యమున నో, లాడును; సామాన్యుఁ డటు ప్రవృత్తి
యందుండి క్రోధభయాదులవశుఁడయి, దేహాభిమానియై దిగులుగాంచు

గీ. నఖలదేహాభిమానంబు నవులఁదోచు, మందు శౌచశమాదులే; యందజకును
నొక్కటి యహంకృతియె యగు ననికిపట్టు, దానిని జయించుటుత్తమత్వంబు చూడ.

చ. స్మృతియును శాంతి దాంతియును భీతియు సత్త్వగుణంబు లౌను త
ద్వ్యతికర రాగలోభములు నవ్వలమోహము రాజసంబులౌ
నతిశయదర్పశోకనివహంబులు తామసలక్షణంబు లం
చితమగుసత్త్వ మూనఁ జెడుఁ జెడ్డరజస్తమముల్ తలంపఁగన్. 1196

ఆ. సత్త్వగుణము జ్ఞానసంపద యొసఁగును; అఖిల మైనక్రియ లహంకృతి నగు
క్రియలవలన జన్మలయములు శుక్రిలో, ణితముల నగు జన్మవితతు లిలను. 1197

మ. జననీగర్భమునందుఁ గశ్మలములన్ జన్మించి సంవృద్ధినం
దినయంగంబుల వచ్చి యీవలికి నెంతే దుఃఖనిర్మగ్నుఁడై
వనితాధాన్యధనాదులం దగిలి దుర్వ్యాపారియై మానవుం
డనునిత్యంబును పొందు సంసృతిభయం బత్యంత ముద్వేగియై. 1198

చ. తలఁపఁగఁ దృష్ణ యొక్కటియె తా నగు హేతువు సర్వమైన బా
ధలకును తృష్ణ యన్లతకుఁ దథ్యము శాంతలె పంచిరుల్ సుబు
ద్ధులు తెగఁగోసి తృష్ణలను తోషమహోదధిఁ దేలగందు రి దు
ష్టులు నశియించు చుందు రి నిజశోభ చెడన్ గని తృష్ణ యెంతయున్. 1199

ఆ. బుద్ధివలనఁ గలుగుఁ బూర్ణ మాజ్ఞానంబు, బుద్ధి వక్రమైనఁ బోవు నెల్ల
యెపు డహంకృతిఁ గను నీబుద్ధి యప్పుడు, దాని జీవుఁ డనిరి మానివరులు. 1200

ఆ. కాలకర్మములను గావించు నాతండు, సంసృతిని మరంగి సకల రాగ
చయము వీడు వాని సంసారము నశించు, ముక్తియనఁగ నదియె పొందనగును.

ఆ. పొలుచుసృష్టియందుఁ బురుషులు వారిలో, భూమిసురులు నందుఁ బూతమంత్ర
విదులు వారిలోన విజ్ఞాను లందులో, బ్రహ్మవిదులు గొప్పవారు చూడ. 1202

క. కన్నన జ్ఞానమె నరునకు, క న్నిది లేనట్టివాఁడు కను దుఃఖంబుల్
క న్నన క్షమ సత్య దయల్, కన్నన శౌచంబు ధర్మకలితగుణంబే. 1203

చ. కనుఁగొనఁ గాంతదేహ మెముకల్ మఱి మాంసము చీములున్ గదా
వినుతవివేకవంతుఁ డిఁక వీనిపయిన్ మమకార ముంచునే?
వనితలతోడ భాషణము వారలతోఁ బరిహాసమున్ నిరీ
క్షణమును నింద్యముల్ కనినఁ గాంతలు చొత్తురు మానసంబునన్. 1204

శా. నాడీశుద్ధి గలట్టిమానవుఁడె యెన్నన్ గాంచు నీసుస్థితిన్
వాఁ డింకెన్నఁడుఁ గాంతపై మమత చూపంబోఁడు హృన్నాడియే
నాడీలోకమునందు శ్రేష్ఠ మది కానంగాంచి సర్వేశ్వరుం
జూడం జాలును మానవుం డది యగున్ శుక్రిపిభారాశి తాన్. 1205

గీ. జాఱిపోవు శుక్రంబు సంస్పర్శవలనఁ, గాన సంకల్పమైనను గాంచరాదు
దాన నష్టంబు కల్గును గాన; అతి్, యింద్రియైవత్య మని దీని నెఱుఁగఁజేసె. 1206

గీ. ఇంద్రియ మనంగ నరబీజ మెసఁగు నదియె, పరమ మెల్ల ధాతువులకు; నరయ మనసు
శుక్రమున కొప్ప విలసిల్లి సూక్ష్మరూప, ముగను దానిని నిలుపుట ముఖ్యమగును.

చ. పరమమనోబలంబు నిలుపంగ నసాధ్యము చాలఁ గావునన్
దరుణులు వృద్ధు లోపరు యథాస్థితి నిల్పఁగఁ బక్వబుద్ధులే
సురుచిర మైన జ్ఞానమున సొంపువహించుట నిల్పఁగందు రె
వ్వరు నిఁక దుర్బలత్వమున వాంఛను నజ్ఞత నిల్పలే రెటుల్. 1208

ఆ. విషయాదూరుఁ డగుట వివిధంబులైనట్టి, యమనియమము లెన్నో యనుసరింపఁ
గనుట వీన శుక్రగతి నిల్పనోపును, పాజ్ఞుఁ డజ్ఞుఁ డందు భంగపాటు. 1209

గీ. విషయసుఖములవిషముగావిడచునతఁడు,తలఁపఁగమహానుభావుఁడై వెలుఁగనోపు
విషయసుఖముల కలవసు వెడఁగు కడుదు,రంతముల నందు భ్రిష్టుఁడే యగును తుదకు.

గీ. జననమరణరోగంబులు జరయు నిచ్చ, సకలదుఃఖంబులం గాంచి సజ్జనుఁడు
తప్పక ప్రియత్న మొనరింపఁదగును మోక్ష, మునకు నత్యంతదీక్షతో దినదినంబు.

క. త్రికరణముల శౌచము తప్ప,క పాటించుచును విడిచి బహుళాహంకా
రకలితదోషములను శాం,తికి నెలవై యుండఁ గలుగు ధృతి జ్ఞానంబున్. 1212

ఉ. దొంగతనంబు పాజి గజదొంగలు సైతము వాక్కు మానసం
బుం గనఁ గాయమున్ గలిపి పొందుచునుందు ధనంబుఁ లింగ ము
క్తింగన వాఙ్మనంబులను దేహము మూఁడిటిఁ గల్పకుండ నె
బ్భంగి లభించు మ్రిచ్చిలుటవంటిదికూడనుగాదె ముక్తియున్. 1213

చ. ఎపుడును మానసంబును యథేచ్ఛము పోవఁగనీక నిల్పి మో
క్షవుఁదెరువందు బుద్ధి నిడి సంతత మింద్రియముల్ కుదించి యు
చ్చపునడతన్ గ్రహించుచు విషంబటులన్ విషయంబు లెల్ల వీ
డి పడయు మానపుం డిలఁ గడింది నిలింపమహాజనస్తుతుల్. 1214

చ. మనమది నిశ్చలంబయినమానవుఁ డందును నన్నపానముల్
కనకయె తృప్తి వీడఁగనుఁ గాంక్షల నెల్లను దృప్తుఁడౌను దా
దిని ఫలమూలముల్ పరమదీక్షను భైక్షము మెచ్చుచున్ మనం
బున నచలుండునై మనుచుఁ బొందును జ్ఞానము నద్భుతంబుగన్. 1215

ఉ. జ్ఞానమె యింధనంబుగను సంతసమందుచు మానవుండు వి
జ్ఞానమహాగ్ని పెంపఁగనె జ్వాలలతో నది జన్మమృత్యుబా
ధానిచయంబులన్ జరను తత్క్షణభస్మ మొనర్చివైచి యెం
తేని మహోన్నతాక్షరజితేంద్రియసుస్థితిఁ గల్గఁ జేసెడిన్. 1216

మ. అతిదోషాన్వితమాను నిద్దుర సదా యానిద్రలోఁ గల్గుదు
ష్కృతులున్ స్వప్నమయప్రపంచమువ నెంతే కల్గురాగాదికం
బతిమందత్వముఁ గూర్చి బుద్ధిఁ జెఱిచున్ వ్యాపారమున్ సర్వమున్
మతిఁబోఁగొట్టును విస్మృతుల్ కలుగుఁ గానన్ నిద్ర దోషంబగున్. 1217

శా. జ్ఞానాభ్యాసముచేఁ గ్రమక్రమముగా జాగ్రత్తినతిం గాంచి ని
ద్రానానాభ్రిమలన్ త్యజించుచు రవంతన్ పొందుచున్ తృప్తి యా
పై నిర్మూల మొనర్చి సర్వమును దివ్యంబైనయోగస్థితిన్
జ్ఞానిశ్రేష్ఠుఁడు ముక్తినిం బడయు విశ్వస్తుత్యుఁడై వెల్గుచున్. 1218

-: స్వప్నాద్యవస్థలవివరణము :-

క. శ్రీమ చెందినయింద్రియములు, క్రియముగ లీనత్వమందఁగా నిదు యగున్
తమి నాయింద్రియ సంస్కా,రము లందఁగ లేనివిషయరతి యుది కలయూ. 1219

క. మనుజుఁడు మేల్కొనియుండుచుఁ, గను నేసంకల్పనితతిఁ గర్మముచేతన్
మనసు లయింపక నిద్రిను, గనుచుండును ఫలము నదియె కల యందు బుధుల్.

క. కలలు శుభాశుభముల ని, మ్మల సూచించుటయుఁ గలదు; పురుషుఁడు వెల్గున్
గలలోఁ బ్రకృతి కదీప్తత, యలవడ నీసమయమునుండె యగు బోధంబున్. 1221

గీ. స్వప్నజాగ్రత్సుషుప్త్యవస్థల నవలికిఁ, దోయఁజాలి దీపించు నమేయముగను
పురుషుఁ డానందసత్యరూపుం డగుటను,నిరుపమజ్ఞానరూపియై నెగడు నతఁడు. 1222

క. వ్యక్తావ్యక్తంబులఁ గడు, యుక్తిని దెలియంగ నెవ్వఁ డోపు నతండే
ముక్తపథంబును గనుఁగొను, వ్యక్తము మృతి యమృత మనఁగ నవ్యక్తంబౌ. 1223

చ. తలఁపఁ బ్రవృత్తిధర్మమునఁ దప్పక నిల్చును లోకజాలముల్
చెలఁగు నివృత్తిధర్మమునఁ జెప్ప వినంగ గ్రహింపఁ జూడఁగా
నలవియె కానిబ్రహ్మము మహాత్ములు వేదములున్ మహర్షులున్
సలలిత మోక్షదం బనిరి చక్కనియొక్కనివృత్తి చూర్ణమే. 1224

క. ఎవ్వరు ప్రవృత్తియందున, నివ్వటిలంగనిరొ వారు నిక్కము కనఁగా
నివ్వసుధఁ బుట్టి చచ్చుచు, నెవ్వగలం గాంచుచుందు నిర్భరములఁగన్. 1225

ఉ. కట్టినపంచె యొక్కటియుఁ గప్పుకొనంగనుపంచె నెత్తికిన్
జుట్టినపంచె రీతిగను జుట్టును దేహిని బుట్టినప్పుడే
గట్టిగ నాగుణత్రయము కావున దీని కతీతుఁ డైనయా
జెట్టియె పొందనేర్చుఁ గడు శ్రేయము నిందును నందు నెందునన్. 1226

క. త్రికరణశుద్ధిగ నెవ్వఁడు, వికలతఁ గనఁబోక శౌచవిస్మృతిఁ దపమున్
సకలవిధంబులఁ జేసిన,యకుటిలుఁడే పడయ నేర్చు నతిబోధంబున్. 1227

క. తపమనఁగ బ్రహ్మచర్యము, తపమనఁగ నహింస వీనిఁ దగఁ జేయంగా
నిపుణుఁ డగువాఁడె దేవుని, కృప నిర్మలబోధమందు నెల్లఁ గనుఁగొనున్. 1228

చ. సకలభయంకరం బయిన సంసృతికిన్ గడుఁ దృష్ణ మూలమై
వికలత గల్గఁజేయు మఱి పీడ మనస్సున కిచ్చుఁ గావునన్
సుకృతి క్షణంబునన్ నఱికి సొంపుగఁ దృష్ణను పొందితీరు నీ
యకలుష మాతపంబునను నద్భుతబోధము దాన ముక్తియున్". 1229

క. అని ముని చెప్పిన శిష్యుఁడు, విని తపముఁజేసి కడు వివేకముతోడన్
గనియెన్ మోక్షము నీవును, గను మన ధర్మజుఁడు భీష్ముఁ గని యడిగె నిటుల్.

ఆ. "జనకచక్రివర్తి జ్ఞానంబునందిన, తెఱఁగు ముక్తి గన్న తెఱఁగు చెప్పి
ననుఁ గృతార్థుఁ జేయు"మని మొక్కఁ గనుఁగొని, భీష్ముఁ డిట్లు చెప్పెఁ బ్రీతిమీర.

చ. "జనకనృపాలవర్యునకు సద్గురువుల్ గల రొక్కనూర్వ్వ రా
వినుతయశుల్ నిరంతరము వీనులవిందుగఁ జెప్పుచుందు రా
జనపతికిన్ వివిక్తగురుశాస్త్రరహస్యము లెల్ల నీతఁడున్
వినుఁ గడు శ్రద్ధ యెంతయును విజ్ఞత విన్నది యాచరించెడున్. 1232

—: పంచశిఖప్రబోధము :—

ఉ. పంచశిఖుం డనంగ నొకబ్రాహ్మణవర్యుఁడు బ్రహ్మవిద్వరుం
డంచితబుద్ధిశాలి కపిలాత్మజుఁ డద్భుతబోధమూర్తి ని
ర్వంచితుఁ డే తెఱంగునను ద్వంద్వము లెల్లఁ జయించి యెల్లకిన్
మించినవాఁడు తత్త్వము నమేయ మెఱింగినపోడ యోగియున్. 1233

ఉ. ఆతనిసద్గురుం డయినయాసురి చాల మహానుభావుఁడౌ
నాతనిభార్య యెవ్వఁ గపిలాఖ్యను నీతనిఁ జంటిబిడ్డగా
బ్రీతిని నామెపా ల్గుడిపి పెంచెను గావున నీతఁ డామెకున్
పూతసుతుండు నయ్యెఁ బరిపూర్ణతఁ గాంచెఁ దపంబుపెంపునన్. 1234

శా. పంచస్రోతములన్ మునుంగుచుఁ దపఃప్రాశస్త్యముం గాంచుచున్
పంచస్రోతసమేతమానసము నిల్పంగాచి విజ్ఞానియై
పంచక్లేశములన్ జయించి భువిలోఁ బంచత్వముం గెల్చి భూ
సంచారంబును జేసి పంచశిఖుఁ డన్ సత్కీర్తి గాంచెన్ గడున్. 1235

క. ఆతఁడు సర్వజ్ఞు డను, ఖ్యాతిని గనె నతఁడు వచ్చి కని జనకుని న
య్యాతనిగురువులఁ జేసె మ, హాతతముగ్ధులను దనదునాత్మజ్ఞతచే. 1236

చ. జనకుఁడు కోరెఁ బంచశిఖు సన్నుతతత్త్వము బోధచేయఁ బ్రీ
తిని గని సత్కృపన్ బలికె దివ్యముగా నతఁ డిట్లు లెల్లరున్
వినఁగ; "నవిద్య కారణము పృథ్విని కామగుణంబు కల్గ దా
నని యగుఁ గర్మ లెన్న జననంబులు పెక్కిటి కవ్వి హేతువుల్. 1237

శా. కామక్రోధవిలోభమోహగుణముల్ కావింప దోషంబులన్
భూమిం బోలి యవిద్య స్థానముగు నెన్నోకర్మబీజావళుల్
క్షేమప్రక్రియ మొల్కలెత్తుట కవే వృద్ధింగనున్ వానిచే
వ్యామోహంబులు నజ్ఞతాభరజరావ్యాధుల్ విజృంభించెడిన్. 1238

చ. అనవరతంబుఁ గల్లెడిపిల్లియాపిల్లియసంఘటనావళిన్ గడున్
మనసు కలంగు దాని నెటో మాన్పుకొనన్ బహుకర్మ లాచరిం
చును తను వింతలో జరను శోషిలి వ్యాధుల స్రుక్కిపోవుటల్
మనుజుఁ డెఱుంగఁ డించుకయు మందకుబుద్ధులు మానవాధముల్. 1239

మ. ధనధాన్యంబులు బంధుబృందములు పుత్త్రిక్షేత్రిదారాదికం
బును సర్వంబును నస్థిరంబనుచు నేపుణ్యాత్ముఁ డీయన్నిటన్
మన ముంచండో యతండె శాంతియుతసన్మార్గంబునన్ మోక్షముం
గను" నన్నన్ జనకుండు "నిచ్చునె విరాగం బొక్కటే మోక్షమున్. 1240

క. వినుపింపు" మనఁగ నాతఁడు, వినిపించె "విరాగ మొకటి వెరవగు మోక్షం
బునకును సత్త్వరజస్సు, కును దమమునకును నతీతగుణము క్తిరతిన్. 1241

గీ. వారినిధి లీనమైపోవునేఱులట్లు, త్రిగుణవితతిని తత్త్వసందీప్తి నెవఁడు
లీనమొనరించు నాతఁడే జ్ఞానియౌను, తన్మయత్వంబుచే గుణతతి నశింప. 1242

చ. మనసును సౌఖ్యదుఃఖములమార్గమునం జొరనీక యాత్మఁ జే
ర్చిన లయ మందె యౌను గడుఁ జిత్రిముగా జలమందుఁ బ్రీతిఁ జే
ర్చినలవణాంశమట్లు; ఫణి చెచ్చెరఁ గూసము వీడి వెల్లురీ
తిని నరుఁ డందు ముక్తిఘనదీధితి గెంటఁగఁ గర్మలేపమున్. 1243

ఉ. ఇంతమహోపదేశమును నెంతయు శ్రద్ధను జేసి చీమకా
లంత విషాదమందఁడుకదా మిథిలాపుర మెల్లఁ గాల భూ
కాంతుఁడు జ్ఞాని యైనజనకక్షితిపుం డనియెన్ స్మితంబుతో
వింత రవంత కాలదు వివేకముతోఁ బరికింప నేదియున్." 1244

క. అన విని ధర్మజుఁడు ముదం, బున నడిగెను నెట్టివాఁడు పొందును సౌఖ్యం
బును మంగళముల నెవ్వఁడు, కను నిర్భయతల్ వచింపు కడుఁ గృప ననఁగా. 1245

— : దమప్రభావము : —

మ. "దమసంపన్నునికిన్ సుఖంబగును నిత్యంబున్ శుభంబౌను ను
త్తమతన్ పొందు నతండు నిర్భయత వర్తా! సర్వవర్ణాళి కీ
దమమే ముఖ్యము నందు బ్రాహ్మణుని కత్యంతం బవశ్యంబు గా
న నుహోధన్యుఁ డతండగున్ వెలయు నానాసద్గుణౌఘంబుచే. 1246

ఉ. శౌచము శాంతమున్ సుజనసంగతి తోషము దైన్యహీనతా
గోచరతానసూయలును గ్రోధము లేమియు నప్రమాదమున్
నీచత లేమి భూతదయ నిస్తులసద్గురుపూజ సత్యమున్
వాచికదోషహీనతయుఁ బావనతాగుణమున్ సుశీలమున్. 1247

గీ. దురభిమానము లేమి సాధుత్వగుణము, నింద్రియజయంబు పై శూన్యహీనతయును
ద్వంద్వజయము నిస్పృహతయు దమముగుణము, లవి యొసంగునునిహపరాత్యంతసుఖము."

క. అన విని "పరితస్తు లిల భో, జన మొనరింతురు తలంప సద్గ్రితహానిం
గనరే?" యని యడిగిన నా, తనిఁ గని భీష్ముండు పలికె ధర్మమనీషన్. 1249

గీ. "వివ్రికామార్థభోజనవిషయమునను, నితరవేదో క్తవిధముల నించుకంత
దోషమే లేదు మఱి మహాత్ములు వచించు,ధర్మసూక్ష్మముల్ విను మోయిధర్మతనయ!

చ. పరగు నదోవవాసి యిరువారములే భుజియించి మధ్య నే
వెరవున నేమియుం దిననివిజ్ఞుఁడు వేదము లగ్ని సాక్షిగాఁ
బరిణయమైనభార్యయెడ భవ్యగతిన్ ఋతుకాలమందె తా
నెరపు నెవం డతం డగును నిస్తులబుద్ధియు బ్రిహ్మచారియున్. 1251

ఆ. అగు నమాంసభోజి యలరంగఁ బితలకు, దేవతలకుఁ బెట్టి తినెడివాఁడు
వం క్తివారు తిన్నపగిదిన భుజియించు, నతని నందురు విఘసాశనుఁ డని. 1252

క. తననమ్మినభృత్యులు గుడి,చినపిదప భుజించునతనిఁ జెప్పుదు రమృతా
శనుఁ డని నిద్దుర దినమునఁ, గననతఁ డస్వప్నుఁ డనెడిగౌరవ మందున్. 1253

ఆ. ఇంతకన్నవ్రితము లేమున్న? వన్యముల్, దేహ బాధకములు; దివ్యము లివి
వీని నాచరించువానితో సము లేరి?, సూక్ష్మధర్మము లివి సుమ్ము తెలియ."

చ. అన విని ధర్మజుం డనియె "నార్య! తలంపఁగఁ గర్మసంతతుల్
జనుల కొసంగుఁ దత్ఫలము సౌఖ్యము దుఃఖము రెంటి వీని కా
జనుఁ డగునొక్కొ కర్త? కృపసంధిలఁ జెప్ప" మనంగ నాతఁ డి
ట్లనియెఁ "దదర్థముల్ తెలుపునట్టికథ వినిపింతు ధర్మజా! 1255

-: ఇంద్ర ప్రహ్లాద సంవాదము :-

సీ. నిత్యసత్త్వస్థుండు నియమితేంద్రియుఁడును, దూరీకృతసమస్తదోషగుణుఁడు
తుల్యనిందామహాస్తుతి సమలోష్టాశ్మ, కాంచనుండును షడ్వికారహీనుఁ
డకోపితనుండును నాత్మశాంతివిరాజి, తుం డనహంకారి యొండెఱుఁగక
నిత్యనారాయణనిరుపమధ్యానప, రాయణుండయి యొక్కఁడై యలరుచు

గీ. నున్నసమయంబునం జేరి సన్నుతుఁ గని, యింద్రుఁ డిట్లనె" ప్రహ్లాద! యించుకంత
వంతనందవు లేనిసంపదలకొఱకు, కించపడవు రిపువ్యూహవంచనలకు. 1256

క. ఊరకయుండుట మం ద?,యీరా! భావింతు విది యహా! వెట్టికదా
సీరీతివాని నెచ్చటఁ,జేరి కనుంగొనను జెప్ప చిత్రం బిదియా."

మ. అనఁ బ్రహ్లాదుఁడు సంతసంబునను "నిందా! మేలుకీళ్లున్ ధనం
బును లేముల్ ఘనయత్నసంభవములా? పోఁజాలునే యవ్వి చే
యనిచో యత్నము? లిట్టి వల్కుల కహా! అజ్ఞానమే మూలమౌఁ
గన సర్వంబును నీశ్వరేచ్ఛ నగుఁ బల్కన్ వేఱె వ్యర్థంబగున్. 1258

చ. కలిమియు లేమియుఁ సుఖము కష్టము దుఃఖము లాభనష్టముల్
సలలితమైతి యట్టులనె శాత్రవబుద్ధి తటస్థభావమున్
తలఁపఁగఁ జావుఁబుట్టుకలు తథ్యము వృద్ధియు నాశనంబు జీ
వులకు విధాత్రుఁడే నిరతమున్ గలిగించును గావు యత్నముల్. 1259

గీ. పరగు సంకల్పములు స్వభావంబుచేత, వచ్చును వికల్పములు వెంట వాని కందు
వలన నస్థిరతకు నివి నిలయములగు, నిది యెఱింగిన సంకల్ప మేల యుండు? 1260

ఉ. నేనె తలంపఁ గర్త్త నని నేరనివాఁ డనుకొన్నచో నహ
మ్మానిని యతండు దానిఫల మొందు; నహంకృతి లేనివాఁడు తా
మానసమందుఁ గర్త్త ననుమాట తలంపఁడు సర్వ మీశ్వరా
ధీనముగా నెఱింగినసుధీమణి కంటవు తత్ఫలావళుల్. 1261

చ. జరిగెడు కార్యజాలములు సర్వము నీశ్వరునాజ్ఞ చేతనే
జరుగుచునుండునం చెఱిఁగి సౌఖ్యము దుఃఖము సిద్ధ్యసిద్ధులున్
పరగెడులాభనష్టముల భావమునందున నుబ్బు దుఃఖమున్
పొరయఁగనీక యుండుటయె బోధమహత్త్వముకల్మి చూడఁగన్. 1262

గీ. సర్వభూతంబు లత్యశాశ్వతము లనుచు, నెఱిఁగి బంధములన్ గోసి యెల్లగతుల
శాంతిదాంతుల నంది విశ్రాంతి గాంచి,పరివిమలానందమున నున్నవాఁడ! నిందా!"

క. అన విని యిందుఁడు "నీ కీ, యనుపమ మగుశాంతి యెట్లు లలవడెనో నా
కును జెప్పి కరుణచూపుము, కనఁ గాంతునో యేమొ చీమకాలంతైనన్." 1264

చ. అన నతఁ డిట్లు చెప్పె"నిది యంటదు కాలము రాకయున్న నే
యనువున నార్జవంబుఁ గని యంది పరిసన్నత వృద్ధసేవలో
మని కని యపరిమాదమును మంజులతత్త్వ మెఱింగి చాల దాం
తిని బడయంగనోపినసుధీమణికైనఁ బరిశ్రాంతి యబ్బునే?" 1265

క. అన సంతసించి యిందుఁడు, చనియె నమస్కృతు లొనర్చి సాష్టాంగముగా
ననిన విని ధర్మజుం డడి, గెను "లక్ష్మీభరిత మెట్లు క్షితి నో?" ననుచున్. 1266

-: ఇంద్ర బలి సంవాదము :-

సీ. భీష్ముఁ డిట్లని చెప్పె : "విను మింద్రబలిభామ, ణంబును దాన సత్యంబు తెలియుఁ
దొల్లి బ్రహ్మను జేరి సల్లాపమున బలి, యేమయ్యె నెట నుండె నెఱుఁగఁజెప్పు
మనియె నిందు్రఁడు బలి కపకార మొనరింప, నని మాటయిచ్చుచో విను మతండు
కనిపించు నుష్ట్రంబుగానో ఖరముగానొ, గోవుగా హాయముగా గోచరించు

గీ. ననినఁ బంకజుమాటల నాలకించి, యిందు్రఁ డనియెను నే మాట యిత్తు నతని
కేమి యపకృతి గావింప నెఱుఁగఁదలఁతు, నెట్టిమానసికస్థితి నెనఁగునో యని.

క. అని నలువను వీడ్కొనుచును, జని యాతఁడు బలిని గాంచె జగతి నొకయెడన్
కనఁగా నసహ్యకరమా, తనువును ఖరతనువుఁగాంచి తనరెడువానిన్. 1268

మ. "మదమత్తేభసమూహముల్ వెలయ యుష్మత్సన్నిధిన్ మధ్యమం
దుదయార్కప్రభ హస్తిరాజమున నీవొప్పారుచుండన్ మహా
భ్యుదయంబందినవేళఁ జూచితిని నయ్యో నేఁడు నీ విట్లు గా
డిదరూపంబున దుస్థితింగనుటకున్ డెందంబు శోకించెడున్. 1269

చ. కనకమయంపుయూపమున గర్వముతోడుత నీవు దేవతా
జనులు మహర్షులుం గొలువ సన్నుతిచేయఁగ రాక్షసుల్ కడున్
వినుతము గాఁగ యజ్ఞములు వేయి యొనర్చినవాఁడ విప్ప డీ
యనువున నుండఁగాఁదగునె యక్కట! గాడిదవై మహావ్యథన్. 1270

శా. దేవేంద్రత్వము నంది యెంతయు మహాతేజంబునన్ వెల్గుచున్
నీవున్నప్పటియాదినంబు లకటా! నీదౌస్మృతిం దోఁపఁగా
నీ వెంతెంతగ నుమ్మలింతువొకదా! నిక్కంబు చెప్పంగ దే
నీవంతల్ విని యూరడింపఁగ నినున్ విచ్చేసినా నిందు్రఁడన్." 1271

చ. అన బలి యిందు్రతో ననియె "ఆర్య! యెఱుంగవు నీవు నాదుశ
క్తిని గుహలోన దాఁచితిని గేవలగుప్తముగాఁగ నేఁ దలం
చిన క్షణమాత్రలోపలనె చెచ్చెర వచ్చును దానికేమిలే
ఘనుఁడవు నీవు ధర్మనిధి కాదు కనుంగొన నల్పులన్ మమున్. 1272

క. దయయుంచి నీదుదారిని, ప్రియమునఁ బో"మ్మనఁగ నతఁడు వెనుకటివలెనే
న్యాయమున బలి నుడికింపఁగ, నయహీనతఁ బలుక దనుజనాథుం డనియెన్. 1273

చ. "తనవులు శాశ్వతంబులొకొ? తత్త్వ మెఱుంగఁగ భూతజాలముల్
జననమునందుచున్ బొలియు సంతతమున్ గన మంచువోలె నీ
ధనములు సంపదల్ సుతులు ధాన్యములున్ పొలముల్ సమస్తమున్
కనఁబడు మాయమాను క్షణికంబుల కేడ్తురె ప్రాజ్ఞు లెన్నఁడున్? 1274

గీ. ద్వంద్వములఁ జూపుదురు సమత్వంబు జ్ఞాను,లితరగుణదుర్గుణంబుల నెన్న కెపుడు
సమయ మేతేర జన్మించు సమయు నెల్ల,సంపదలు నాపదలు వచ్చు సమయు నిట్లె.

ఉ. పొంగను నాస్మృతిం దగులఁ బూర్వమహోన్నతసంపదావళుల్
కుంగను నేటి యీస్థితికిఁ గోపము నీపయి లేదు నీవచ
స్సంగతి నల్క-పుట్ట దతిశాంతుఁడనై నకతంబునన్ తలం
పంగను వజ్రిమున్ నిను జవంబునఁ దుంపఁగలన్ క్షణంబునన్. 1276

గీ. కాని కోపము లేదు నీపైని నాకఁ, బోయిరమ్మింక మదిఁ దలపోయఁ గలిమి
లేమి విధిచరితంబులు లీల లతని, కవి కనంగ గర్వం బతివ్యర్థముకద!" 1277

చ. అనునెడ శ్రీ బయల్పడియె నాతనినుండి మహేంద్రు జేరఁగాఁ
జనునెడ నామెఁ గాంచి యురుసంభున నిందు్రఁడు "చెప్పు మెల్ల నో
వనిత! యిదేమి? యెవ్వ తెవు? వానిఁ ద్యజించుట నన్నుఁజేరఁగాఁ
గనుటకు హేతువేమి? దయగాంచి వచింపుము మా" కనంగ నే. 1278

మ. నను శ్రీయందురు భూతియందురు జగన్నాట్యంబు నాసొమ్ములే
మ్మిని నేనే భువనంబులం దెవరు నన్ జేరంగ నే లేరు నా
యునికిన్ సుంత యెఱుంగ రెవ్వరును నే నొప్పారుదున్ జూడ నె
వ్వని కొప్పారును దానధర్మచయ మవ్వానిం దగన్ జేరుదున్. 1279

గీ. ఇంతదాఁక వసించితి నీబలికడ, బ్రాహ్మణాసూయకతమునఁ బాసె నితఁడు
సుగుణముల ధర్మ మందుచేఁ జూడ కితని, విడిచి నీకడఁ జేరంగ వెలువడితిని. 1280

చ. దమమును సత్యమున్ మఱియు దానము ధర్మము పౌరుషంబు నే
సుమహితునందుఁ బెంపుగను జొచ్చెద నాతని నీకు రాజిలున్
విమలగుణంబు లిన్నియును వీరవరేణ్య! నినున్ వరించితిన్
క్షమ గలయాబలిన్ విడువఁజాలితి నీకడ నుండిపోయెదన్". 1281

క. అని లక్ష్మి తన్ను వీడుచుఁ,జని యింద్రుని జేరఁ జూచి చలియింపక యా
తని జూచి వలికె బలి"నీ,కును గాలము నాకుఁగాదు కొనుమయ్య సిరిన్. 1282

గీ. నిష్ఠవీఁగకు గర్వంబుపెంపుచేత, అయనవశమున రవి కాంతిహానిఁ గనిన
భంగి నుంటిని కాలంబు వచ్చు నాకు, నిను జయింతును భావికదనమునందు".

క. అని యేఁగె దక్షిణంబున,కును బలి; చనె నుత్తరాశకును నిందు్రండున్
తనయిచ్చినమాటకతం,బున బలిపైఁ జూప కేమిపొగరుందనమున్. 1284

—: ఇంద్రనముచిసంవాదము :—

చ. వినుము వచించెదన్ నముచివీరుఁడు కోల్పడి సంపదల్ వసిం
చెను గడు నొంటిపాటున విశిష్టముగా నలలెల్లఁ జాల శాం
తినిగనువార్ధియట్లు కని ధీరత వానిని బల్కె నింద్రుఁ డెం
తని వగఁగాంచుచుంటివో మదంబును వీడి గతింప సంపదల్?" 1285

క. అని పలుకరించునింద్రుని,గని "వగపు నిరర్థకంబు గాదె తలంపన్
దినమును రాత్రియు వగచిన, ననుకొన్నది యౌనె? యెందు కయ్యా! వంతల్.

ఆ. వగపువలనఁ దనువు వాడును హృదయంబు, కలఁతఁగాంచు బాధకలుగు మిగుల
వగపువలన నగును పరమధర్మక్షయం, బందువలన వగవ నెందులకును. 1287

ఆ. శాసకుండు గలఁడు సర్వంబునకు వాని, శాసనంబువలన జరుగవలసి
యున్న దెల్ల జరుగు నున్నతస్థలి నీరు, పల్ల మెఱిఁగి తాను పాఱినట్లు. 1288

క. ఇది జరుగవలసి యిట్టులె, యది జరిగిన దేల యింక నారాటంబుల్
ముదమును వ్యర్థమె ఖేదం, బదియును వ్యర్థంబె దీని నరయుటయె తగున్. 1289

ఉ. ధీరతయున్ బరాక్రమ ముదీర్ణబలంబును ప్రజ్ఞ యుక్తియున్
గారణమొక్కొ వస్తువులకల్మికి దైవముగాక యక్కటా!
కోరిన వచ్చుటల్ మటియుఁ గోరక పోవుట కల్గునే మదిన్
నేర రెఱుంగఁగాఁ దెలియనేర్చినవారికిఁ జింత యుండునే?" 1290

క. అనునముచిపలుకులన్ విని, చనె నింద్రుఁడు సిగ్గుపడుచుఁ జాల" ననంగా
విని ధర్మజుఁ డడిగె నిటుల్, మనుజులదుర్దశల కెట్టిమం దది మేలా?" 1291

చ. అన విని భీష్ముఁ డిట్లనియె "నాపదలందున ధైర్య మొక్కటే
ఘనమగుమందు; ధైర్యమునఁ గల్గును లక్ష్మియుఁ గీర్తియున్ జయం
బును సకలంబు ధైర్యమును బోలినవస్తువు లేదు భూమిపై
ననుపమధైర్యమే యొసఁగు నద్భుతశాంతి మనుష్యజాతికిన్. 1292

—: ఇంద్రబలిసంవాదము :—

మ. మును దేవాసురసంగరం బయిన నాపోరన్ బలీంద్రుండె యో
డెను గెల్వొందిరి దేవతల్ కలిగె నీడేలేనియాన్నత్య మిం
ద్రునికిన్ పొంగుచు నాతఁ డెంతయు గజేంద్రున్ బీతితో నెక్కి యే
గెను వారాశిదరిం గనుంగొని బలిన్ గీర్వాణరా జంతటన్. 1293

గీ. ధైన్య మది లేక క్రోధ మింతయును లేక, సంభ్రమాశ్చర్యములు లేక సంతసమున
గాలి వీవనిదీపంబుగతి వెలుంగు,బలినిగనుఁ గొని యాశ్చర్యనిలయుఁ డగుచు. 1294

మ. "పరమోచ్చస్థితినుండి నేలపయి నీభంగిన్ బడంగాంచియున్
కరమున్ ధైర్యముఁ గోలుపోవు లవమున్ గన్పింప దేవంతయున్
సరసం బైనముఖంబునం దెటులు రక్షఃశ్రేష్ఠ! శాంతంబె య
బ్బుగమై తాండవమాడుఁ జెప్పుఁగదె యేపుణ్యంబు నీ కబ్బెనో?" 1295

చ. అన విని యాతనిం గని మహాత్ముఁడు వల్కె బలీంద్రుఁ డిట్టులన్
"వినుము సమస్తమున్ జరుగు విశ్రుతదైవవశంబునన్ సదా
కనఁగ నశక్య మేగతిని గాంచునొ యెవ్వఁ డెటుల్ జగంబునన్
మును నిను గెల్చి యిట్టులయిపోవుట యన్నియు దైవకృత్యముల్. 1296

క. ఒకపర్యాయము సుఖ మిం, కొకపర్యాయంబు వంతయును వచ్చును దీ
నికిఁ గారణ మది దైవమె, అకటా! నీనాదుశక్తు లగునె తలంపన్? 1297

ఉ. కాలమె యిచ్చెడున్ జయము కాలమె యిచ్చుఁ బరాజయంబు నా
కాలమె యిచ్చెడున్ శుభము కాలముచే నశుభంబగున్ గటా!
కాలముతప్ప వేఱొకటి కల్గదు పర్వమొనర్చుఁ గాలమే
కాలమె శత్రిమిత్రులనుగా నొనరించుచు మానవావళిన్. 1298

చ. ఇది సిరికాలమాటను మహేంద్ర! గడించితి వింతశక్తి యీ
పిదపది చేటుకాల మని వెట్టి వెఱుంగవు నీకుఁ బూర్వులై
ముదమున నున్నయింద్ర లెటుపోయిరొ నల్వలు రూపుమాసిరో
మదిఁ దలపోసి గర్వమును మానుము మానుము మమ్మె దెప్పటల్. 1299

క. క్షణికంబులు జీవితములు, క్షణికంబులు పదవులెల్ల క్షణికములునుమా
మణిమకుటధారణంబులు, క్షణికంబులు కాని వేవి? జగతిని జెపుమా!" 1300

క. ఈమాటలు విని యింద్రుఁ "డ, హా! ముదమును గాంచి యిట్టియద్భుతశాంతి
శ్రీమహితుఁడ వెట్లైతివి, నీమహిమ మెఱుంగనైతి నిక్కము చెపుమా." 1301

మ. "అన నిందేమి రహస్య మున్నది? మహేంద్రా! తేట తెల్లంబుగాఁ
గను గాలంపురుహత్వ మే నెటిఁగి హృత్కాలుష్యమే లేక శాం
తినిరూఢస్థితి నందియుంటి మటియున్ దీవ్రంబుగాఁ జెప్పువాఁ
డను కాలంబె సమస్తమున్ తనువు లుండంబోవు దీర్ఘంబులై. 1302

సీ. కాలంబె యన్నిటికారణంబైయుండుఁ, గాలంబు నెఱుఁగంగఁ గా దెవరికి
జనుఁ డపరిమాదవర్తనఁ గాల మెటిఁగిన, క్షణము వ్యర్థంబుగాఁ గడపఁబోఁడు
అధికపరిమాదమోహాయత్తులున్ మత్తు, లును భంగపాటునే కనుచునుండు
కాలపరివాహంబు కసిమసంగఁగఁజేయు, నరునిఁ బరివాహంబు గిరిని బోలె

గీ. కామలోభాదికంబునఁ గన్నఁగన్నఁ, గాననిజనుండు కాలాబ్ధి లోనగుచును
నామరూపాదికము లేక నాశనమగును, గాలవాహిని కిదె నమస్కారశతము. 1303

ఉ. నిన్ననె చూచినాఁడ నతనిన్ గడుఁ దుష్టిగఁ బుష్టినుండె నా
మన్నన యామనోజ్ఞత సమస్తము మాసెనె చిత్రమయ్యెడున్
మన్నయిపోయెనే యనుచు మానవు లెంతురు కాని తామునూ
డన్నిమిషార్థమందున నడంగు నెఱుంగరు బుద్ధిహీనులై. 1304

చ. తెలియఁగ నేర్చుఁ గాలగతి దివ్యగుణోన్నతిచేఁ దపఃక్రియా
కలన జితేంద్రియత్వమున జ్ఞాని కరస్థ మొనర్చుకొనున్ గడున్
సులువుగ శాంతిదాంతులను శోకము నందక క్షోభగాంచ కా
సలలితవర్తనుండు సువిశారదుఁడై కను ముక్తిసంపదన్." 1305

శా. ఆమాటల్ విని పాకశాసనుఁడు బ్రీహ్మానందముం గాంచి "యీ
నీమాహాత్మ్యము వర్ణనీయము కనన్ నీవంటివా రేరి? సు
శ్రీమాన్యా! బలిచక్రవర్తి! యిదె వాంఛింతున్ భవద్దివ్యచే
తోమాన్యస్థితిఁ బూజ్యపాదుఁడవు కొల్తు న్నిన్ను సంప్రీతిగన్. 1306

గీ. చేతిలోఁ బెట్టుకొంటివి శ్రీకరమగు, ముక్తిసామ్రాజ్యలక్ష్మిని ముదమునారఁ
జెట్టపట్టుము నీకు నిశ్శ్రేయససుఖ,మనుభవంబౌత!మని యేఁగె నాతఁ డంత." 1307

మ. అనుమాటల్ విని ధర్మజుండు "మహనీయా! భీష్మ! చెప్పంగదే
జనుఁ డేరీతిని రూపుగాంచు నది యేచందంబునన్ మాయు నా
కును" నన్నన్ "గలదొక్కగాథ వినుమా! కోర్కిన్ వచింతున్ కృపన్
మును పాయింద్రుఁడు శ్రీని గన్గొనినయాపుణ్యప్రదం బౌకథన్. 1308

చ. మునివరుఁ డైననారదుఁడు మున్నొకసారి యొనర్చి స్నానమున్
వినుతము నైనగంగ నట పెంటనె స్నానమొనర్చి యున్నయిం
ద్రుని గని యిష్టగోష్ఠిఁ గనఁ దొయ్యలి యార్తు విమూనముం దిగెన్
కనుఁగొని యింద్రు మ్రొక్కినను "గాంత! యెవర్తుకవో వచింపుమా!" 1309

మ. అనినన్ "శ్రీ యని భూతి యంచు ననుస్వాహా! లక్ష్మి శ్రద్ధా స్వధా
యని మేధా మతి యంచు నిట్లె మహనీయార్యుల్ స్మృతిశ్రీ యనం
గను నింకన్ ధృతి యంచుఁ బల్కుదురు రక్షశ్శ్రీణి మున్ జేరి వీ
డి నినున్ జేరఁగ వచ్చియుంటిఁ గృప నీడెందబు నే మెచ్చుటన్. 1310

శా. దానం బధ్యయనంబు శౌచమును నిందాగ్ని! సత్యమున్ ధర్మమున్
నే నెల్లప్పుడు మెచ్చెదన్ గురురతుల్ నిష్ఠాపరుల్ విప్రసే
వానిష్ణాతులు సాధుసజ్జననిలింపశ్రేష్ఠపూజాపరుల్
మానసస్థాంతులు జ్ఞానవంతు లనినన్ మా కెప్పుడున్ బ్రీతియౌ. 1311

మ. ధృతి యొక్కర్తక నీతి యొక్కతె ధరిత్రిన్ బుద్ధి శాంతి క్షమల్
నతియున్ శ్రద్ధయు వీర లేడ్గురును నెన్నన్ నాదుసంవృద్ధికిన్
గుతుకంబొప్పఁగ హేతువుల్ పరగు నాకుం బ్రీతి వా రన్నచో
నుతి నన్నష్టమదేవతాఖ్యఁ గొలువన్ తోషింతు నే నెంతయున్. 1312

క. సుగుణంబులఁ గనియుండుట, నగణితముగఁ జేరియుంటి నారాక్షసులన్
సుగుణముల వీడ వీడితి, నగపడ నవి సురలయందు నరుదెంచి యిటుల్. 1313

క. నీయందుఁ జేరి యుండెద, మీ”యం” దనఁ బొంగె నతఁడు వికృతిఁ దనలో
శ్రీయుం జేరఁగ నేఁగె మ, హోయత తేజంబుతోడ నమరావతికిన్. 1314

ఉ. కావున శ్రీమహత్త్వమునఁ గల్గును రూపము చేరు నామెయిన్
భావనశీలసంపద విభాసిలునట్టిమహానుభావునిన్
పోవును శ్రీ దురంతమగు బుద్ధి గడించిన రూపనాశమౌ
నీవు గడింపు శీలమును నిల్చును శ్రీ నిరతంబు నీకడన్.” 1315

మ. విని సంతుష్టిని ధర్మజుం డడిగె “నోభీష్మా! వచింపంగదే
జనుఁ డాచారము శీలవిద్యలను నేచందంబుగా నంది ము
క్తిని గాంచంగను నెట్టిశీలమును ధాత్రిన్ విద్య నెద్దాని న
ట్లని యాచారము నెట్టిదానిఁ గనుచో లభ్యంబు మోక్షం బగున్?” 1316

చ. అన విని భీష్ముఁ డిట్లనియె “నద్భుతమైనగుణంబు చూడఁగా
వినుతికి నుబ్బ నిందకును వీసము దుఃఖము నందకుండు కే
కసలునఁ గొట్టి తిట్టిననుగాని రవంతయుఁ గ్రోధ మందమిన్
వినుతమహాగుణంబు లిల వీని గడించుఁ బ్రబుద్ధుఁడే కడున్. 1317

ఉ. కోరినఁగాని యేది సమకూరకపోయిన వంత సుంతయున్
ధీరుఁడు కాంచఁ డేమయినఁ దృప్తియె కాని యతృప్తి గాంచఁ డే
తీరునఁ జంచలత్వము మదిం గనఁ డాతఁడు హర్షశోకముల్
మీరుపఁజాల వాతనిసమత్వగుణంబు జగన్నుతం బగున్. 1318

క. అవమానంబున సుఖ గౌ, రవమున దుఃఖాత్ముఁడగును రమణీయగుణ
ప్రవిమలశమచిత్తుఁడు దే, వవరేణ్యునికన్నమిన్న భవ్యస్థితిలో. 1319

శా. ఆచారం బన శీల మున్న మఱి విద్యాబుద్ధు లన్నన్ గుణ
పాచుర్యం బన నింద్రియవ్రతతి గెల్వంగాంచు టే యెట్టిసం
కోచంబున్ గనకుండి శాంతిగని యేకోధంబు లే కెందునన్
శౌచాత్ముండయి నిర్వికారి యగుటే సత్యంబు మోక్షం బనన్." 1320

క. అగు నివి జైగీషవ్యుని, వగణిత గుణగణనిధానుఁ డగుమునిపలుకుల్
సుగమంబుగ దేవలునికి, నెగడొందఁగ బోధచేయ నేర్చిన మాటల్." 1321

ఆ. ఆదరంబుతోడ నవి విని ధర్మజుం, డడిగె "భీష్మదేవ! అవనియందు
నెవ్వఁ డౌను నిష్టుఁ డెల్లజనంబుల, కఖిలసత్త్వయుక్తుఁ డరయ నెవఁడు" 1322

క. అనుధర్మజుప్రశ్నంబున, కును భీష్ముఁడు చెప్పె నిట్లు కూరిమితోడన్
"మును పుగ్రిసేనకృష్ణుల, కును జరిగినభాషణంబు కొమరుగ వినుమీ. 1323

ఉ. నారదమౌని నందఱు ననారతముం గని పూజచేయఁగాఁ
గారణ మేమి? యన్నఁ గడు గౌరవమొప్పఁగఁ గృష్ణుఁ డిట్లనెన్
"నారదుఁ డందియుండెను జనప్రియసర్వగుణంబు లాత్మని
ర్ధారకసత్త్వసమ్మతయథార్థవివేకము వానిఁ దెల్పెదన్. 1324

మ. శ్రుత మాచారము శీలమున్ గలవు రాసుల్ గాఁగ మాత్సర్యహీ
నత యొప్పారు నిగర్వియై వెలయు మేనన్ సౌమ్యవేషంబె యు
ద్ధతి లే దెందు నవజ్ఞఁ గానము మహోద్ధైర్యంబు గాంభీర్యసం
తతి వాఙ్మాధురి సత్తపంబు జపమున్ తన్వారు నేతన్మునిన్. 1325

ఉ. తేజము చూతమా మిగుల దివ్యము మాటలు తేనెమూటలౌ
నైజగుణంబు లెల్లఁ గడు నైపుణిఁ జేరిన వామహాత్మ్ము ను
త్తేజ మొసంగు నుత్తమగతిన్ హరిసంస్మరణన్ జనాళికిన్
పూజకు నర్హమా నతఁడుపొందినసద్గుణముల్ సమస్తమున్. 1326

గీ. ఇట్టుఁ డెల్లరి కగు నరుం డీగుణములు, కలిగియున్నను సత్త్వయుక్తప్రసిద్ధుఁ
డీగుణంబులు కలవాఁడె యెఱుఁగు మనియె, భీష్ముఁ డాధర్మజుని వినిపించె మతియు.

–: వ్యాసుఁడు శుకునకుఁ దెల్పినవిషయములు భీష్ముఁడు ధర్మజునకుఁ దెలుపుట :–

సీ. నిమిషముల్ పదియు నెన్మిది కాష్ఠ కాష్ఠలు, ముప్పది కళ యగు మూఁడువంద
లఱువదికళలగు నరయ ముహూర్తంబు, ముప్పది మూర్తముల్ మొనసి యగున
హోరాత్ర మట్టివే యొనరంగ ముప్పది, మాసంబు రెండ్రై సమాసము లగు
ఋతువు ఋతువు లాఱు నిల! వత్సరంబగు, అగు మూఁడుఋతువులే అయన మనఁగ.

గీ. ఉ త్తరాయణమును యో గు లొనర ని ర, హర్సనీయు దక్షిణాయన మనిరి రాత్రి
అగ్నిధూమంబు లని వీని నందు ర ల్లె, శుక్లకృష్ణంబు లనియును జూతు రవ్వి. 1328

గీ. ఉ త్తరాయణము గ్రహింతు రు త్తము మని, సుగతికిని దక్షిణాయన మగతికి ని;
నరుల నెల లన్న నగును బితరులదినము, లల్లె యేడాది సురలకు నగు దినంబు. 1329

గీ. సురలపండ్రెండువేలేండ్లు జరిగినంత, నాల్గుయుగములు నొకపరి నడచుటగును;
ఎసఁగఁ బదునేడులక్షలయిరువదెనిమి, దగు సహస్రముల్ కృతయుగ మగును జూడ. 1330

గీ. నిండుఁ ద్రేతాయుగంబు పండ్రెండులక్ష, లవలఁ దొంబదియాఱువేలైనయేండ్లు
కడవ; ద్వాపరయుగమును గడచు నష్ట, లక్ష లర్వదినాల్గువేల్ వర్షములకు. 1331

గీ. కలియుగంబగు నాల్గులక్షలును మఱియు, ముప్పదియు రెండువేలేండ్లు ముగిసినంత
యుగయుగంబునకును మధ్య నొప్పుచుండు, సంధ్యలు వచింతు వాని వత్సరములందు.

సీ. కృతయుగంబున కగు నెన్నంగ సంధ్య వ, ర్షములు లక్షయుఁ బైని విమలచరిత!
నలువదినాల్గువేల్; తలఁపఁ దత్సంధ్యాంశ, మంతియే; లక్షయు నావయి నిఁక
నెన్మిదివేలేండ్లు నెసఁగును దేతకు, సంతియే సంధ్యాంశమునుఁ గనంగ
ద్వాపరంబున కగు వర్షముల్ డెబ్బది, రెండువేలేం డ్లట్టిరీతి నగును

గీ. దాని సంధ్యాంశమున్; కలి కౌను ముప్ప, దాఱువేలేండ్లు సంధ్యయు నంతకాల
మగునుసంధ్యాంశయివిమానవాబ్దములగు,నొక మహాయుగమగునాల్గుయుగములుచన. 1335

ఉ. వేయిమహాయుగంబు లరవిందజుఁ డై చెలువారుబ్రహ్మ కా
హా! యగు నొక్కఁ బొపగలు నంతియె కాలము రాత్రియూను నా
తోయజసంభవుండును గుతూహలియై నిశ నిద్రిపోవఁగా
నోయి! యగున్ జగత్ప్రళయ మెప్పుగ నాతఁడు నిద్రిలేవఁగా. 1334

గీ. భూతజాలము సృష్టించు నాతతముగ, మరల నిశ యేఁగుదేర నిద్దుర కనంగ
నతఁడు ప్రళయంబు వచ్చు నీగతిని నడచు, భూతసంసృష్టి వృద్ధి సంపూర్ణలయము.

క. తెలుపును తేజోమయమయి, విలసిలుబ్రహ్మాండ చేయు విశ్వము నదియే
కలిసి యగుఁ గాలబద్ధము, సలలితముగఁ జేయు భూతజాలపుసృష్టిన్. 1336

శా. ఆతత్త్వంబు మహన్మనోగగనవహ్న్యంబుల్ సమీరంబు వి
ఖ్యాతం బైనధరిత్రి నా వెలసి సప్తాఖ్యల్ వహించున్ రహిన్
ప్రీతిన్ బుట్టఁగఁ బుట్టఁజేయు నివి వర్తించున్ గ్రమంబొప్ప సం
జాతంబౌ రసగంధశబ్దవితతిన్ సద్భావసంయుక్తమై. 1337

గీ. పురుషు లందు రీయేడింటిఁ బురుషసప్త, కంబు కూడిన సృష్టియాఁ గాదు విడిగ;
ఇంతమహిమంబుతోడ నెంతేని పొలిచి, బ్రహ్మ మనఁగఁ దేజస్స్వరూపం బనంగ.

గీ. అంతెకాక ప్రాజాపత్య మనఁ బురుషుఁడు, నిత్యసత్యవ్రికాశుఁడై నెగడుచుండు
వ్యాపకుండు సృష్టియును బ్రిజాపతియును, నగుచు నిర్లేపుఁడై యొప్పు నతఁడు మిగుల.

గీ. వివిధభూతంబులం దుండి వివిధకార్య, ముల నొనర్చు నాతఁడు వెలయుచుండు
నంటిముట్టక యేమియు నతఁడు వెలయు, లోకమున నుండు కర్మస్థులు జను లగుచు.

గీ. సత్త్వగుణరాజితులు సమస్తమున నెపుడు, వెలయుచుందురు సమదర్శనులుగ;నితరు
లనుకొనుచునుండు పౌరుష మది యొసంగు,ఫలముభూతస్వభావమే ఫల మనియును.

చ. పరమశుభావహం బగుఁ దపంబె తలంపఁగ నెల్లవారికిన్
పరగు శమంబునుం దమము పావనమైనతపంబు మూలమై
సురుచిరవేదపాఠ మది సొంపు నొసంగుఁ దపఃక్రియాళికిన్
గరముఁ జెలంగు బ్రిహ్మ మనఁగా ద్వివిధంబయి చూచువారికిన్. 1342

క. అరయఁగ శబ్దబ్రిహ్మము, మఱియుఁ బరబ్రిహ్మ మనఁగ మలయును; సుకవుల్
కరమును శబ్దబ్రిహ్మము, నరసి పరబ్రిహ్మమంది యలరిరి ముక్తిన్. 1343

గీ. అరయంగఁ బరబ్రిహ్మమె, సురుచిరభూతాళిసృష్టి సొంపుగఁ జేయఁ
బూరయక కర్తృత్వంబును, దరియుచు నావ్రికృతి శబలతానటనమునన్. 1344

సీ. లయవిధం బది నీకుఁ బ్రియమునఁ జెప్పదు, వినుము: చరాచరవిశ్వ మెల్ల
విలయఘటం బనఁ బొలుచుభూమిని జేరు, భూమిని మ్రింగు నంబువులు వాని
నగ్ని నాయగ్నిని ననిలుండు వానిని, నింగి నింగిని మనస్సుం గరంబు
మ్రింగఁగా గంధాది మ్రింగుడుపడు నట్లె, మనసును మ్రింగు నాత్మప్రిసిద్ధ

గీ. గుణమునన్ విభుఁ డాతనిఁ గొని గ్రసించు, నంత సంకల్ప మద్దాని నవల మ్రింగు
జ్ఞానమది మ్రింగు దాని విజ్ఞానము నిట్టె, దానిఁ గాలముఁ గాలమున్ తత్త్వము కొను.

క. అదియే బ్రహ్మం బనఁగా, విదితంబగు వేదములను వే ఱెడియుఁ జే
రదు దాని నది వెలుంగును,సదమలమయి యదియె మిగుల శాశ్వత మెందున్. 1341

చ. ఇల జనియించి బ్రాహ్మణత నింపుగ సొంపుగ నాలుగాశ్రమం
బుల నడపించి ధన్యతను బొందును మానవుఁ డెల్ల యాశ్రమం
బులను మహో త్తమంబగును పుణ్యగృహస్థమహాశ్రమంబు వి
ప్రులకును ధర్మముల్ యజనముఖ్యము లాఱును నెంత యేనియున్. 1347

సీ. దానంబె యతిముఖ్యధర్మ మెల్లకికిని, దానమున్ మించినధర్మ మేది?
కాశ్యఁ డన్ రాజు మున్ గమనీయముగఁ దన, ప్రాణమిచ్చెను విప్రరక్షణకయి
శిబిచక్రవర్తి యిచ్చెను దనయంగ, ములఁ బుత్తు బ్రాహ్మణముఖ్యులకయి
మును ప్రతర్దనుఁడను పుణ్యకాశీపతి, మహితనేత్రముల బ్రాహ్మణుని కిచ్చెఁ

గీ. బరశురాముండు గయుఁడును ధరణిపతి వి, దేహుఁడును ధాత్రి యెల్ల నుత్సాహులగుచు
బ్రాహ్మణుల కిచ్చి రానందపరవశులయి, యేది యీయరు విజ్ఞాను లిల బుధులకు?

సీ. పాంచాలరాజైనబ్రహ్మవత్తుఁడు శంఖ, నిధి నిచ్చె బ్రాహ్మణనిచయమునకు
మఱియుఁ బెక్కురు తను మణి హిరణ్యంబులఁ, గన్యాతుణుల నీయఁగలిగినారు
సద్గతుల్ వారికి సముకూరె నెల్లను, కాన దానంబె యుత్తమగుణంబు
మఱియు నహింసయు మహనీయగుణముగుఁ, బాపరాహిత్యంబు పరగునతఁడు

గీ. గెల్చు నింద్రియ వితతిఁ గాంక్షించు ముక్తి, అగును లఘ్వాశి యతిసునాయాసమునను
నవలఁ జేరును భవపంకిలాబ్ధికిఁ ద్వర,నాతఁ డతిధృతిమంతుండు నమృతగుణుఁడు. 1349

ఉ. ఎంతటివానికైనను మహీతలమందు నధర్మమే కడున్
వింతగ ధర్మమట్లు మఱి విశ్రుతధర్మ మధర్మమట్లుగా
స్వాంతమునందుఁ దోఁచుఁ గని శాస్త్రములన్ మహనీయవిజ్ఞులన్
శాంతుల సంప్రతించి కని సత్యము చేయఁగనౌను ధర్మమున్. 1350

ఉ. వాక్కు మనస్సు నిల్పి బహుభంగుల జ్ఞానము గాంచవచ్చుఁ బెం
పెక్కినవిజ్ఞతన్ మిగులఁ బేరిమి శాంతిఁ గనంగనౌను నే
చక్కనొ మానవుండు జర జాడ్యము పుట్టుక చావు లన్నయీ
నిక్కపుఘోరవార్ధిని నసించితబుద్ధిఁ దరింపనౌఁ ద్వరన్. 1351

సీ. ఆచారనేమియు నఱి ప్రాణయుగ మపా, నాక్షము హ్రీవరూథాదికంబు
ఖని యుపాయోపాయకూబరంబును ఘ్రాణ, మును మఱి శ్రవణమున్ ముఖ్యవాహ
నము జ్ఞానసారథికమును తంత్రప్రతో, దమును నుత్తమమగుత్యాగరశ్మి
నగుయోగరథ మెక్కి తగువెరవున నేఁగ, సాధింప శక్య మక్షరపదంబు

గీ. భూతజాతంబునుం గెల్చి పొలుపుమీర,నడఁచి యహమును బుద్ధిని నడఁచి ప్రకృతిఁ
జేరనీయక యోగసంసిద్ధి నందుఁ, గడుఁ బ్రధాన మన్నిటి కహంకారజయము.

గీ. అరయ నింద్రియముల విషయములపైకిఁ, బోవనీయక మనసుతోఁ బొదివి మగుడఁ
జేసి యాత్మను గూర్చుటే చెలువుమీఱు,సాంఖ్య మనఁగను మమతనుజంప సుఖము.

ఉ. సారవిహీనసంకృతికి సర్వవిధంబుల నీమమత్వమే
కారణ మందుచేత నతికష్టమెయైనను దీని వీడుటే
శ్రీరమణీయ శాంతిసుఖసిద్ధికి సత్వరమార్గమౌను నే
దారిని బోయినన్ గనఁ బ్రధానము దీనిని వీడుటే యగున్. 1354

సీ. స్థావరంబులకంటె జంగమంబులు లెస్స, యవి జరాయుజములు నండజములు
ఉద్భిజ్జము లనంగ నువరి స్వేదజము ల, నంగ నొప్పారు నెన్నంగ నందు
బహుపాదయుతములు పాదద్వయయుతంబు, లుండు నందున మానవుండు మేలు
జనులందు మఱి మేలు జాతిధర్మోపధా, రకు లందు విప్ర లారకమునందు

గీ. వేదవేత్తలు వారిలో నిశ్రుతపఠ, నాత్మవిదు లందుదురు మహత్త్వాధికతను, వారలే సత్యసంకల్పవరులు భువిని. 1355

క. వారలకును సరి యెవ్వారు, లేరుసుమా! జగములందు లీలగ వా రా
ధారము త్రిజగంబులకును, వారలె యర్హతను గందు వందనములకున్. 1356

చ. అనుపమ మౌతపంబునను నారయ నింద్రియనిగ్రహంబుచే
తను మఱి రాగలోభము లతంద్రిత గెల్చుటచేత జ్ఞానముం
గనుటను బ్రహ్మముం గనును గల్మషహీనుఁడు; భూతమైత్రి మిం
చినమహనీయధర్మ మది శ్రేష్ఠము లే దిఁక విప్రజాతికిన్. 1357

క. కనుఁగొన బుద్ధీంద్రియములె, ఘనవిఘ్నకరంబులగును జ్ఞానంబునకున్
మనసే నిపుణముగా వా, నిని నడపఁగ సిద్ధి వెంటనే లభియించున్. 1358

చ. కన విన మూర్ఖనన్ దలఁపఁగా నగునింద్రియములో నిజంబుగాఁ
గనుఁగొనలేనిబుద్ధి కనుగప్పి గుణత్రియమున్ తొలంచి పెం
పును గనుతత్త్వ మయ్యది పరిపూర్ణత దాని నెఱుంగుసజ్జనుల్
శునిని శ్వపాకు సర్వమును జూతురుగా సముదృష్టి నెన్నఁడున్.! 1359

ఆ. ఆపిపీలికాదియయి బ్రహ్మపర్యంత, మన్ని యుండు నతనియం దతండు
నుండు తప్పకుండ నొప్పార నన్నిటి, యందు దీని నెఱుఁగు నరయ బుధుఁడె. 1360

చ. క్షర మన నక్షరం బనగఁ గాలెడునాత్మకు రెండురూపముల్
క్షర మె మృతంబనం బరగుఁ గన్గొన నక్షర మే యగున్ నిరం
తర మమృతం బనంగఁ గనుఁ దద్జ్ఞుఁడు రెండిటిఁ; గాలమే చరా
చరపరిపక్వహేతువు వశంబగుఁ గాలమె యాత్మ కెప్పుడున్. 1361

గీ. ఆత్ముఁడే యమృతుం డన నక్షరుఁ డన,నజరుఁ డనఁగ నతం డొప్పు హంసుఁ డనఁగ
నిరత మతఁడు నవద్వారపురమునందు, వెలుఁగుచుండు విరాగంబె వీనిఁ జూపు.

శా. కామక్రోధభయాదినిద్రి లెపుడున్ గావించు విఘ్నంబు లే
న్నో మర్త్యాగ్రణి కందుచేత నతఁ డేదో పద్ధతిన్ వాని ను
ద్దామప్రక్రియ గెల్చితీరవలె లేదా వాఁడు భ్రష్టుండగున్
కామోద్రేకము సర్వనాశకరమౌఁగా దే మనుష్యాళికిన్ ? 1363

సీ. సంకల్పవర్జనస్థైర్యంబునన్ గెల్వ, వచ్చును గామమున్ పండితుండు
సంతతంబు ననంతసత్త్వచింతనమున, గెల్చును నిదగి యోగిపవరుఁడు
పాజ్ఞసంసేవ లోభంబును గెల్చును, సముచితశమము క్రోధమును గెల్చు
భయ మపమాదంబువలనఁ దొలంగును, శిశ్నోదరంబుల స్థిరధృతిఁ గని

గీ. పాదహస్తంబులన్ జూపువలనఁ జూపు, విన్కచే విన్క మానసంబున మనస్సు
వాక్కనను వాక్క జ్ఞానమువలన గెల్చు, రక్షగను నాత్మవిదుఁ డిట్టిరమ్యభంగి.

గీ. ఒక్కయింద్రియమైనను నుక్కుమిగిలి, పట్టువడకున్న నది నరు భ్రష్టుఁజేయుఁ
గాన మనసును గెల్చి యాపైని నిందిగ, యముల గెల్వఁగవలయు సంయమికనంగ.

సీ. మనసు నిందియముల మహనీయముగ గెల్చి, జనసమూహంబులఁ గనక విడిచి
శూన్యనికేతాదిమాన్యగుహావన దేవాలయాదులం దే వసించి
యేకాంతవాసియై యెవ్వ రేరీతి మ, న్నించినను తృణీకరించినను ము
దంబు క్రోధంబు ఖేదం బొకయింతయు, లేక మనఃక్షోభ మే కలగని

గీ. నుస్థితిని గాంచి శవమును సుందరి నఁటె, శిలను గనకంబు సమదృష్టిచేతఁ గనుచు
సత్సమూధిని వఱలుపగ్రాంతుఁ డందు, వినుత మైనశబ్దబ్రహ్మమును గ్రమముగ.

క. దానిని గడచి గ్రమంబున, మౌనీంద్రుం డందు యోగమహనీయగతిన్
దానఁ బరబ్రహ్మంబురు, దానే యయి యమృతుఁడగు నితాంతముదమునన్. 1367

ఉ. కర్మలఁ జేయుమంచును నొకానొక చోటను వేదముల్ సుని
ష్కర్మివి కమ్మనున్ నిగమజాలమె యొండెడ సత్య మిందులో
మర్మ మెఱుంగఁగా నగును మాన్యుల కయ్యవి రెండు సత్యముల్
కర్మ పవృత్తియూ మఱి యకర్మ నివృత్తి యథార్థ మింతయున్. 1368

ఉ. కావున జ్ఞానవంతు లిలఁ గర్మలుచేయరు చేయువార లే
దో విధి జన్మముల్ గనుట దుఃఖము నందుట కల్లుఁ జూడ సం
భావితమోదమందుదురు భవ్యులు వీడి సమస్తకర్మముల్
నీవు వినంగఁ జెప్పెదను నిస్తులకర్మరహస్య మొక్కటే. 1369

చ. కని కడుఁ జిత్తశుద్ధి నిఁక గర్మలు చేసిన లేదు దోష మం
చనిరి పబుద్ధు లట్టులనె యాశ ఫలంబున లేక యెన్ని చే
సిన నవి చేయనట్టిపలసిద్ధిని గూర్చునటందు పండితుల్;
విను మిఁక దత్త్వబుద్ధి నవి వీడుఁ శ్రేష్ఠము ముక్తిదంబగున్. 1370

ఆ. కర్మ లొనరఁ జేయఁ గలుగునట్టిఫలంబు, చూడ లవమొ కణమొ సురుచిర మగు
జ్ఞానసిద్ధివలన సాఁదాత్మ సుఖపద, మగును శాశ్వతంబు సుగమముగను. 1371

ఆ. బ్రహ్మవిద్య యెట్లు పట్టువడు ననంగ, వినుము తెల్పెదను సువిస్ఫుటముగ
బ్రహ్మచర్య మెపుడు పాటించుచుఁ దపంబు,వనమునందుఁ జేయఁగనుచుఁ బ్రియత.

క. వానప్రస్థుల యిండ్లకు, మానంబున నేఁగి వారు మహితాదృతితో
దేని నొసంగినఁ గైకొని, పూని మహానియమవృత్తిఁ బుచ్చుకొనఁదగున్. 1373

చ. నుతులకు వందనంబులకు నోటిప్రశంసలకున్ శుభాశుభ
స్థితులకు గోష్ఠిభాషణవిశేషములం దగులంగఁబోక సు
ప్రీతముగ నాత్మనిష్ఠ నిలుపంగనుఁ బే మహనీయయోగమౌ
శతవిధముల్ వచింప నిఁక సంశయ ముంచునె నీతిశాలికిన్? 1374

—: ఆశ్రమచతుష్టయవిశేషములు :—

సీ. అరయంగ బ్రహ్మచర్యము గృహస్థత్వంబు, మఱియు వానప్రస్థమహితగతియు
యత్యాత్మసుస్థితి యనునాల్గునాశ్రమ, కర్మంబులన్ సిద్ధిఁ గనఁగవచ్చుఁ
దలఁపఁగ నాల్గుమెట్టుల నిచ్చెన కనంగఁ, దుదిమెట్టు నెక్కుట కిది సహాయ
కారి యీమార్గంబె క్రియువర్తనంబు సు, కరమును నాలుగుగా నొనర్చి

గీ. యాయువును తొల్త బ్రహ్మచర్యాశ్రమమున, గురువునకు దాసుఁడై ప్రీతిఁ బరిచరించి
యతఁడు నిద్రింప నిద్రించి యతనికంటె, ముందె మేల్కొని శుశ్రూష మునుఁగు టొప్పు.

ఉ. వస్తువులం దలంకరణ వాంఛయె లేక గురూత్తమ ప్రియా
భ్యస్తసమస్తవిద్యుఁడయి వర్తిలి యధ్యయనంబునందె స
ద్వస్తువు బ్రహ్మమం చెఱిఁగి భవ్యత నిల్పుచు బ్రహ్మచర్యమున్
ధ్వస్తతమోగుణుం డయినభవ్యుఁడు చూడఁగ బ్రహ్మచారియౌ. 1376

ఉ. రెండవయాయురంశను ధరిత్రిసురుండు మహోన్నతిన్ గృహ
స్థుండయి హవ్యకవ్యములఁ దుష్టిని గూరుచుచున్ పితామహో
ద్దండులకున్ బుధావళికి దారపరత్వమునన్ సుతాళితో
నిండ గృహంబు యజ్ఞముల నేరిమిఁ జేసి వ్యయింపఁగా నగున్. 1377

శా. వానప్రస్థమహాశ్రమంబునను నాపై పాలు పుచ్చందగున్
జ్ఞానంబంది యతీశ్వరుండగుచు నెన్నన్ దా దురీయాంశమున్
పోనీయంగలవాఁడె ధన్యుఁడయి పెంపుంగాంచు భూమిస్థలిన్
నానా జన్మము లాతఁ డిందఁ డిఁక గానంగాంచు ముక్తత్వమున్. 1378

—: అంతర్యాగమహా త్వ్యము :—

మ. తలపోయంగను నుత్తమోత్తమమె యంతర్యాగమా నెప్పుడున్
విలసిల్లున్ హృదయంబునం బరగునవ్వేదిన్ మహాతేజ మా
విలసద్వహ్ని బ్రాణపంచకము నేవిజ్ఞాని తా వేల్చునో
తోలఁగన్ గల్మషరాజి యాతఁ డతిసంతోషాబ్ధి నోలాడెడిన్. 1379

మ. తనయాత్మం గలతీర్థరాజముల నేధన్యుండు సేవింపఁగాఁ
గనునో వానికి బాహ్యతీర్థములు నిక్కం బేల యింకన్? మహా
త్మునిఁ దేజోన్నతు జీవు నీశ్వరునిగాఁ దుష్టాత్ముఁడై కాంచునా
మనుజున్ దేవతలున్ భజించెదరు సమ్మాన్యంబుగా నెప్పుడున్. 1380

మ. నిరతంబున్ భ్రమణంబునందుచుఁ గడున్ మిక్కింగంగ నేదైన ను
ద్ధురశక్తిం గని యంచు లాఱును మహోత్తుంగంబు లౌధారలున్
స్థిరమై ద్వాదశసంఖ్య నొప్ప జగముల్ చేరన్ తదాస్యంబులోఁ
బరగంగాంచినకాలచక్ర మలరున్ భవ్యంబుగా నాత్మలో. 1381

క. ఇది యెఱిఁగినవిజ్ఞుల నా,త్రిదశులె సేవింతు వచ్చి దీక్షాన్వితులై
ముదమును గూర్చెడియు త్తమ,పద మిడె గడియించు దీని బ్రహ్మాణ్యుండే. 1382

ఉ. సారథి నేర్పుతో నడపి చక్కనిగుఱ్ఱములన్ రథంబు నొ
ప్పారఁగఁ జేరు గవ్యమటు లాత్మయుఁ బూనుచు నింద్రియాశ్వముల్
ధీరతతో మనస్సు నిజతేజమునన్ నడపించి కార్యముల్
తీరుచు; నీవివేకమును ధీరుఁడు కాంచి గడించు మోక్షమున్. 1383

చ. అతులితశిక్ష గాంచనిహాయంబులఁ బూన్చురథంబునందు నం
చితగతిఁ బోవలేక పడు శీఘ్రిమె సారథి గోతిలోన నా
గతి నిఖలేంద్రియంబులను గట్టిగ నాజ్ఞను నిల్పలేనివాఁ
డతిదురవస్థఁ గాంచును మహోత్ముఁడు తీరముఁ జేర నెమ్మదిన్. 1384

గీ. సకలసంకల్పముల వీడి సత్త్వమునఁనె, నిశ్చలంబుగఁ జిత్తంబు నిలుపువాఁడె
చిత్తశాంతి గడించును జిత్తశాంతి, యందఁజేయఁగ నోపు బ్రహ్మానుభూతి. 1385

ఆ. గాలి లేనిచోటఁ గంప మింతయు లేక, వెలుఁగు దీపమట్లు వెలుఁగు నాత్మ
చిత్తశాంతి మిగులఁ జెలువార నెదలోన, నతఁడు నియతిఁ దన్నె యనిశముఁ గను.

శా. వేదాంతం బనుశాస్త్రవార్ధిని సంవేద్యంబుగాఁ దర్చి స
మ్మోదం బారఁగఁ గూడఁబెట్టి కడు నింపుల్ గుల్కుతత్సారమున్
ఖేదాపాయనిరాసకం బయినదీనిన్ నీకు నందిచ్చితిన్
భేదంబెంచక స్వీకరించి కనుమీ విద్వద్వరేణ్యత్వమున్. 1387

ఆ. దీని ననుభవించి దివ్యంబుగా నీవు, పొంది పరమలబ్ధిఁ బూర్ణముగను
అర్హుఁ డైనవాని కందిమ్ము ప్రీతితో, నింతకంటె దాన మేది భువిని ? 1388

ఆ. కనకరత్నసహితక్ష్మాతలం బంతయు, నుత్తమోత్తమునికి నొసఁగినట్టి
దానఫలముకన్న నౌను మిన్న సమస్త, వేదరాశిసారవిద్య నొసఁగ. 1389

చ. అవయవముల్ క్రిమంబుగను నద్భుతభంగిని గూర్మ మొక్కటన్
నివుడఁగఁజేయుచున్ బయికి నిల్పుచు లోని కడంచుచుండునా
పవిదినె భూతసంతతిని భూతమయుండు సృజించుఁ బెంచుఁ దాఁ
జివరికిఁ జేయు నాశనము చెల్లఁగ లీల విచిత్రరీతిగన్. 1390

గీ. భూమి తేజము వాయు వంబువులు గగన, మనెడి భూతంబులకు శబ్దాదికంబు
గుణము లగు నింద్రియంబులు గుణము లెల్ల, నణఁగిపోవును శమముచే నద్భుతముగ.

గీ. ఇంద్రియము లైదు మన మాఱు నేడు బుద్ధి, యెన్మి దగును క్షేత్రజ్ఞుండె; యేది మనసు
తలఁచునో నిశ్చయ మొనర్చు దాని బుద్ధి, సాక్షి యగు నంతరాత్ముండు సర్వమునకు.

క. అతనిని క్షేత్రజ్ఞుం డని, యతు లందురు వానిమెఱపు యగు సత్త్వాదుల్
మతిఁ గన స్వస్థత మఱి దు,స్థ్నత జడతల్ గుణాళిసత్త్వాదులకున్. 1393

గీ. ఇవి విజృంభించు టడఁగుట యింద్రియంబు, లడరు టూదుగుట యిన్నియు నగును బుద్ధి
కృత్యములు; బుద్ధి యాత్మయం దే నిలుచుచుఁగనును గన్నె సమస్తంబు వినుఁ జెవియయి.

గీ. చవిగొనును జిహ్వయగుచు వాసనను జూచు, నాసికగ దేహమై స్పర్శనంబు గాంచుఁ
బ్రీతియు విషాదమున్ సమత్వాతిశయము, బుద్ధి నెఱపెడిగుణములై పొలుచు నెపుడు.

ఉ. దీనిస్వభావముం దెలిసి తెల్లముగాఁ జనఁబోక యింద్రియా
ధీనతఁ దన్నుఁ దాఁ గనుచుఁ ధీరుఁడునై చరియించువానికిన్
దీనత దుఃఖముల్ కలుగునే? సుఖబుద్ధి మవంబు కల్గునే
వానికి? నీరమందు జలపక్షికి మున్నుట సంభవించునే? 1396

గీ. విషయములఁ దాను దనయందు విషయములును, నున్న నేమాత్రము వికృతి నొంద దాత్మ;
సాలెపురుగు దారముగతి సంభవించు, గుణములం దుదాసీనత గొనును నాత్మ. 1397

చ. తలఁప ననాదియై నిధనతం గననట్టినిరంజనున్ సదా
తెలిసియు వానిఁ జెంది కడుఁ దీవ్రత వీడి గుణంబు లెల్ల ని
చ్చలు నిసుమంతకోపమును శాంతి వహించి తొలంచునట్టిమా
నులు కడు మోక్షమందుదురు నొవ్వక వీడఁగ గ్రింథు లన్నియున్. 1398

చ. పరగును బ్రాహ్మణోత్తముని భాగ్యవిశేషముగా శమంబె త
న్నిరతిని జిత్త ముంచినమనీషియె మానివగేణ్యుఁ డన్నఁ ద
త్పరమునికిన్ భయంబును మదంబును నుండునె శోకహర్షముల్
నిరతి శమంబునన్ మఱియు నెయ్మది జ్ఞానమె మోక్ష మిచ్చెడిన్. 1399

క. ధర్మముల కెల్ల నుత్తమ,ధర్మము వచియించువాఁడఁ దగ నెఱుఁగనగున్
ధర్మములమర్మ మియ్యది, నిర్మలహృదయుఁడవు తెలియ నేర్తువు నీవే. 1400

సీ. కలుగుప్రమాదముల్ తెలియక యిటునటు, పరుగులెత్తెడిచిన్ని బాలుర నటు
దయ తొలుకాడెడితండ్రి యేగతి నాఁపు, నాగతిఁ బంచేంద్రియముల నాఁపి
వానిని మనమును బరమనిశ్చలతను, నిలుపుఁ టే తప మని పలుకనగును
తలఁపులు విడిచి సంతరమున నుండుచో, నమృతంబు త్రాగినయట్టు లుండుఁ

గీ. దాను పూచినసుమములఁ దాను గాచి, నట్టిఫలముల మూర్ఖున ననుభవింపఁ
జెట్టు చాలనియట్టులఁ జెంద దంత, రాత్మ దేహంబు చేసిన వనుభవింప. 1401

గీ. ఎట్లు కూసంబు విడిచి పా మెసఁగు నట్లె, పాపపుంజము నశియింప వఱిల నగును
పాపపుంజము నశియింపఁ బరమశాంతి, శాంతివలనను శాశ్వతసౌఖ్య మబ్బు. 1402

సీ. అవ్యక్తసంభవ యగుచు సంకల్పమూ,లయుఁ గ్రోధవంక యింద్రియవితాన
మనుగ్రాహయుక్తయు నయి కామభుజగయు, మోహతృణచ్ఛన్నవాహినిగల
సంసారసాగరసంతతగామిని, ఘోరప్రకారయుఁ గోవిదులకు
సైతమ్మ్ర దాఁటంగ సాధ్యంబు కానట్టి, లోభవాహినిని సంశోభితమగు

గీ. సత్యతీర్థంబునన్ దాఁటి శైలశిఖర, వర్తి భూమిని జరియించువారిఁ జూచు
కరణి భూతములం జూచి కనుము తృప్తి, శాంత మే కోటివిధములసౌఖ్య మిచ్చు. 1403

క. తలకిందుగ వేదంబుల, సలలితముగ నొప్పఁజెప్పఁజాలిన యజ్ఞం
బులు కోటి చేసియున్నను, నలవడక ప్రశాంతి విప్రుఁ డగు వ్యర్థుఁ డిలన్. 1404

సీ. ఎవ్వానివలనను నించుకంతభయంబు, తానంద కెవ్వాఁడు తనవలనను
నన్యఁ డెవ్వండును నావంతభయమంద, కుండ నుండెడి బ్రాహ్మణుండె ఘనుఁడు
బంధనంబుల కెల్లఁ బరమబంధనమాను, కామంబు దానినిగ్రహమువలన
నాత్మ ప్రకాశించు నత్యద్భుతంబుగ, మేఘముల్ పాసినమిహిరునట్లు

గీ. లట్టియాత్మజ్ఞుఁడై యెప్పునట్టివాని, దుఃఖసంతతి సుఖములతో విరియును
సూర్యదర్శనమాత్ర మంచుండెర లవి, విరియునట్లులు క్షణములో వేలయినను. 1405

ఉ. ఏదియుఁగూడ నాదనక యెంతయు నెవ్వఁడు సంతసించునో
యేదియు నింతకూడ భుజియింపక శాశ్వతతృప్తి నందునో
యేదియుఁ బొంద నిచ్ఛఁ దన కింతయు లేక బలంబు గాంచునో
యాదశ వేదవేద్యమగునట్టిమహాదశ యాత్మవేదికిన్. 1406

చ. కృమముగఁ గర్మలన్ విడిచి కాంచక యాతిగుణప్రకోపమున్
విమలత నింద్రియార్థముల వీడి సుఖించెడి బ్రాహ్మణోత్తముం
డమృతుఁడు వానికిన్ జరయు నారయ మృత్యువు కల్ల వెన్నఁడున్
సుమహితభంగి దేహమునఁ జూచినవాఁడు తలంప దేహినిన్. 1407

మ. అతిసూక్ష్మం బగు దేహిరూపమును దివ్యజ్ఞానసంపన్నులై
మతి నిత్యంబగుశాంతి నందినమహామాన్యుల్ కనంగంటి రం
చితభంగిన్ గని యింక సాధనములన్ సేవింప రన్వేషణన్
వెతలన్ గాంచరు వారిబుద్ధి కెపుడున్ వేద్యంబు సత్యం బగున్. 1408

ఆ. పగలు రాత్రి చూడ భానుని కుండునే, మనకె కాని యట్లె మహితయోగి
కుండునే వివేక మొం డవివేక ము?, నగు నతీతుఁ డాతఁ డన్నిటికిని. 1409

క. శమము కలయోగివర్యున, కమలమనస్కునకు నిల్చు ననవరతంబున్
విమలసమాధి యటంచును, శమవంతుఁడు చెప్పె మాని శాండిల్యుండే. 1410

సీ. జనియించె మోహబీజంబునఁ దొలుదొల్త, కామదుర్మంబు శాఖలు తలంప
దానికి శోకముల్ తనరు చింతలు పెక్కు, లుపశాఖలై వ్యాప్తినొంది మిగుల
మతి తారిగు నదియుఁ బ్రిమాదజలంబుల, నజ్ఞానమే దాని కాదరు వగు
నీర్ష్యాదులే దాని కెన్నేనియాకులు, చిత్రిమానస్కంధశిష్టమె యది

గీ. పూర్వకర్మోన్నతంబు నపూర్వమైన, యట్టి తృష్ణాలతాబద్ధ మగుచుఁ బొలుచు
ఫలము లాసించి లుబ్ధులు పొందికపడఁగఁ, ద్యాగశస్త్రముచేఁ గోయు యోగి దాని.

సీ. దేహమున్నది కన దివ్యమా పురమగు, దాని నేలును బుద్ధిరాణిగారు
సర్వార్థచింతలే సచివు లా రాణికి, మనసు శబ్దాదులు ననవరతము
నగుఁ బురోహితవర్గ మారాణిగారికి, శ్రోత్రాదు లైదును సొంపుగులుకు
పౌరజనంబులు భాగ్యభోగములందు, దొరలు కడుంగడుదుష్టులైన

గీ. త్రిగుణములవారు రాణికిఁ దెలియకుంట, వారు చెప్పినచొప్పునఁ బరగి దుఃఖ
మందు వేఱయి మనముతో;నట్లు కాక, కలియ మనమున నామె సౌఖ్యముల నందు.

క. ఇది యంతయు వ్యాసుండే,ముదమున శ్రీశుకునికొఱకు బోధించెనుము
న్నది యంత నేను నీకును,విదితము గావించినాఁడ విస్పష్టముగన్."
1413

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc.No.

క. అనుభీష్మునివాక్యంబుల, కును మిక్కిలి సంతసించి కుంతికొడుకులం
దునఁ బెద్ద ధర్మజుం డడి, గెను భీష్ముని దెలుప మృత్యుకృత్యము లెల్లన్. 1414

—: మృత్యుదేవతజన్మకథ :—

సీ. అన "విను చెప్పెద నామృత్యుదేవత, జననాదికథలను శ్రద్ధతోడ
తొల్లి యకంపనుఁ డుల్లంబు పొగులఁగఁ, జచ్చినసుతునికై చాల నేడ్వ
వచ్చి నారదుఁ డిట్లు వానికిఁ జెప్పెను, బ్రహ్మ జగత్సృష్టి పరగఁజేయఁ
బెరిగెను భావంబు పెరిగిన ట్లయ్యది, యిసుక రాలనియట్లు లెసఁగె భూమి

గీ. యజుఁడు దుఃఖంబు నందఁగా నతనినుండి, పుట్టి దహనుఁడు జగముల బూది బూది
చేయుచుండఁగఁ గనుఁగొని శివుఁడు వచ్చి, యాపి సృష్టివినాశంబు నాపివేసె. 1415

చ. అవు డజునిందియవ్రజమునం దొకయంగన రక్తనేత్ర పు
ట్టి పెరిగి వెంటనే చనెఁ గడిందిమగంటిమి దక్షిణాశ కా
విపులశరీర మాంచి కడుఁ బ్రీతిగఁ బిల్చి యజుండు "మృత్యుదే
వి! పడఁతి! యిట్లు ర"మ్మనఁగ వేగమె వచ్చెను నిల్చె నామెయిన్. 1416

ఉ. ఆమెను జూచి బ్రహ్మ యనె "నంగన! నీవు వధింపఁగానగున్
భూమిని గల్గుజీవులను పొందక జాలి విభేద మింతయున్
నీమనమందు లేక" యన నిస్తులదుఃఖవరీతచిత్తయై
భామిని పల్కె "దేవ! యటువంటిపనిన్ ననుఁ జేయుమఁదువే? 1417

గీ. క్రూరకర్మంబుఁ జేయంగ నేర నేను, పంపు మేధర్మకృత్యమో పనిగ నన్నుఁ
జేయుదాన" నటంచు వాపోయె నామె, యామెకన్నీరు చేతుల నజుఁడు పట్టి. 1418

ఆ. చంపుకొఱకె నిన్నుఁ జావ!సృష్టించితిఁ, జంపనంట కొల్లఁ జంపితీర
వలయు"నన్న నామె చలియించి లతవోలెఁ,బలికె నజునితోడఁ గలఁగి యిట్లు.1419

చ. "ఒకనిని జంపుచో నతని కున్నసమస్తజనంబులున్ సచా
యిక నిఁక నన్నుఁ దిట్టుదురు హీనత మున్నదు రార్తివార్ధిన్
వికలత కల్లు నా; కెవరు విస్తృతమానవదుఃఖముల్ కనం
జకితులు కారు? నేఁ దపమునల్వెదఁ గాననభూమిఁ బోయెదన్." 1420

క. అని పోయి యామె తపమున, మునిఁగి వసింపంగ బ్రహ్మ పొడఁగని యామెన్
"వనితా!తప్పునె నీ కది?, వినుమా నామాట కాకు బేలవు మిగులన్. 1421

మ. జనసంహారముకోసమే నిను నటుల్ జన్మింపఁగాఁజేసితిన్
చనునే దాఁట మదాజ్ఞ నీకు? భవదస్రంబుల్ కరంబందుఁ బ
ట్టిన నానారుజ లేర్పడెన్ ప్రజల నిట్టే పట్టి పీడింపఁగాఁ
జని కామంబును గ్రోధమున్ జనుల మెచ్చన్ నీవు నేడ్పించెడున్. 1422

ఉ. నీవు నిమిత్తమాత్రమవు నీల్గుదురెల్ల వానివల్ల నే
నే వరమిత్తు నీకుఁ దరుణీ! యొకదోషము నంటనట్లుగా
నీవె వధింపుమీ పురుషు నీవగుచున్ బురుషుండుగా నటే
స్త్రీవయి స్త్రీని జంపు సుదతీ!యిఁక షండతఁ జంపు షండునిన్. 1423

ఆ. అవుడు నీకు దోష మంటదు లవమైన, నదియె నీకు ధర్మమగు" ననంగ
నింకఁ దప్పదనుచు నింతి యట్లే యని, నాఁటినుండి చేయు నాశనంబు. 1424

ఉ. దేహము లేఁగుచుండు నవదేహము లబ్బుచుఁ బోవుచుండు సం
దేహము లేదు జీవులకు దేహము లెప్ప డశాశ్వతంబులౌ
దేహమునందు వెల్గుఘనదీప్తికి దేహికి లేదు చావు వ్యా
మోహము వీడు" మన్నఁ గడుఁ బొందెను జ్ఞాన మకంపనుం డటే. 1425

క. నీవును జ్ఞానము నందుము, పోవీడుము దుఃఖభరము పోయిరి జను లన్
భావం" బని భీష్మునఁ డనం,గా విని ధర్మంబు తెఱఁగుఁ గనఁ జెప్ప మనెన్. 1426

క. అన విని ధర్మజుతో ని,ట్లనియెను భీష్మ్నుండు ధర్మ "మతిసూక్ష్మంబౌఁ
జను బహువిధముల దానిని, గనుఁగొనఁ బెద్దలకుఁగూడఁ గష్టంబె యగున్. 1427

గీ. వేదవిన్యాస మెంతయు వెలయుస్మృతియు, నుత్తమాచార మీమూఁడు నొనరుచుండు
ధర్మరూపంబులయి యుండ్రు తత్త్వవిదులు, నర్థ మింకొక టని కొంద ఱండ్రు కాని.

గీ. పాడిదప్పియు బొంకియుఁ గూడఁ బెట్టి, నట్టియర్థంబు లఖిలపాపావహాములు;
బొంకమియు నన్యులధనంబుఁ బొంద నాశ, పడమియును నుత్తమంబులు పుడమియందు.

చ. అరయఁగ సర్వధర్మములయందును నత్యధికంబు నైనయా
సురుచిరధర్మమున్ వినుము శుద్ధమనస్కుఁడవై ధరిత్రి నె
వ్వ రెపుడు నేమి చేయునెడ బాధయగున్ మన కెప్ప డద్ది యె
వ్వరియెడఁ జేయకుండుటయె పల్కులు వేయును నేల ధర్మజా!" 1430

క. అన నతఁడు సంతసించెను, వినియు సదాచారవిధము వినిపింపఁగ నా
తనిఁ గోరె నతఁడు చెప్పెను, వినుమని యొకకథను దాని విశదముచేయన్. 1431

—: జాజలి తులాధారుల కథ :—

క. "కలఁ డొకభూసురుఁ డిల జా, జలి యనఁ గావించె నతఁడు సర్వోత్తమమా
సలితతపము సమాధిని, విలసిలి యాతండు పెద్దవృక్షముక్రిందన్. 1432

ఆ. చలన మేమి లేనిసంయమిశిరముపైఁ, గరముఁ గట్టుఁ బిచ్చిక లొకగూడు
ప్రేమమీరఁ జెలఁగుపిచ్చికదంపతుల్, కనియెఁ బిల్లలనటఁ గ్రమముమీర. 1433

ఆ. అతఁడు కదలకుండి యరసి యూసంగతి, "యింతకంటెఁ గలదె యెందుఁ దవము?
నేనె గొప్పవాఁడ నీయేడులోకాల", ననుకొనంగఁ బలికె నాకసంబు. 1434

గీ. "ఆతులాధారుఁ డిట్లని యనుకొనండు, వానిముందు నీవెం"తని పలుకుపలుకు
విని "యతం డెచ్చటఁ గలండు కనుఁగొనంగ?" ననిన "వారాణసీపురి" ననియె వాణి.

గీ. జాజలి యనూయచేతఁ గాంచందలంచి, యాతులాధారు నరిగె రయంబుమీఱఁ
గాశికాపురి కాతనిఁ గనుఁగొనియెను, బురిఁ బ్రజాపూజ్యవాణిజ్యమునఁ జెలంగ.

ఉ. దూరమునందె సర్వజనదుస్సహతేజుని జాజలిన్ దులా
ధారుఁడు చూచి "విప్రవర! ధారుణి నెంతతపంబుఁజేసి తౌ
రా!తలన్ ముదంబునను నట్టులు పిచ్చిక లెల్ల గూడునన్
జేరుచుఁ బోవుచున్ మనఁగఁ జేష్టలుదక్కి యెటుల్ వసించితో!" 1437

మ. అన నాశ్చర్యమునంది యాతఁడు "మహాత్మా! యేవిశేషంబునన్
గనఁగాఁగంటివి దివ్యదృష్టి?" ననినన్ "గావింతు వాణిజ్యమున్
వినుతంబౌనటు ధర్మయుక్తముగఁ దృప్తింబొంది యత్యల్పమై
నను లాభంబు సమానముల్ తలఁప స్వర్ణం బశ్మలోష్టాదులున్. 1438

చ. మనమునఁ బొంగుకుంగు లణుమాత్ర మెఱుంగను నన్స్తుతిం
చిన మఱి నిందచేసినను;సిద్ధి యసిద్ధి సమానముల్ మనం
బునను;నహింస వర్తిలుదుఁ;బూనను జేయుఁగ నాత్మసంస్తుతిన్
గనఁ బరనింద భూతదయ కాంచి వచింతును సత్య మెవ్వఁడున్. 1439

ఉ. కోరను గీర్తి భోగములు కోరను జేసినమేలు మర్వ నే
నేరికి మేలుచేసినను నెప్పుడు దాని స్మరించి చెప్ప నె
వ్వారికి దేనిపై నొకలవంబునుమత్సము నాకు లేదు చే
కూరదు కోర్క యొల్లమియుఁ గొంచెము కూడ మహాత్మ!నీదయన్. 1440

ఉ. కన్నుగతిన్ సమస్తమును గన్గొనుచుందును గాని మానసం
బెన్నఁడు దేనిపైని నొకయింతయుఁ జిక్కదు తామరాకుపై
నున్నజలంబు దాని నొకయోజను నంటనియట్లు విప్రవం
శోన్నత!నన్య మేమియును నున్నది లేదు పరిశ్రాంతి దక్కఁగన్. 1441

చ. అపరిమితంబునై పరగునట్టియహంకృతిఁ గామ్యకాంక్షలన్
తపమును యజ్ఞముల్ మఱి జపంబులు చేసెడివారిమీఁద నే
కృప వహియింపఁ డించుకయు నీశ్వరుఁ డెన్నఁడుఁ దత్ఫలంబుగా
నెపుడును బాధ్రపుట్టుఁగల నిచ్చెడుసంసృతి పాయ దెన్నఁడున్. 1442

క. నిత్యంబును బరితృప్తిని, సత్యం బనుయజ్ఞ మెవఁడు సలిపి నిలుపునో
యత్యంతం బాతనికిని, నిత్యసదానందవృత్తి నెగడుచు నుండున్."

1443

క. అన విని జాజలి"యగుచో, ననయంబును గర్మచేయునట్టిభవద్వ
ర్తనము సమర్థించుకొనం, గనుదుఁగాకో?" యనినఁ బలికెఁ గడు ముదమొదవన్.

గీ. ఆతులాధారుఁ డంత "ధర్మాతినిష్ఠఁ, దనరుచు నసంగి యెపుడు చిత్తంబునందు
నిర్మలతఁ గాంచి యున్నచోఁ గర్మ లతఁడు, చేసి చేయనివాఁడయి చెందు శాంతి.

గీ. ఆత్మతీర్థంబునందు నోలాడునట్టి, పుణ్యపురుషుఁడు కలచోటఁ బొలుచు సకల
పుణ్యనదులును తీర్థముల్ మూఁడుకోట్ల, దేవతలుకూడ లేదు సందేహ మిందు.

ఆ. కాంక్షవలనఁ జేయుకర్మంబు లన్నియు, నమితబంధకారణములు వినుము
కాంక్ష లవము లేక కర్తవ్య మిది యని, చేయుకర్మ మోక్షదాయక మగు.

1447

క. ఇది నిజమో కాదో యని, మది సంశయమందనేల? మహనీయ! తలన్"
మెదలెడిపక్షి నె యడుగుము, ముదమునఁ జెప్పంగఁ గలుగు భూసుర!" యనినన్.

క. అన నాతఁడు తలపైఁగల, యనువమపక్షిన్ బ్రియంబునందఁగఁ బిలిచెన్
విని యది నిలిచి నభంబున, వినిపించె నిటుల్ నితాంతవిస్ఫుటభంగిన్.

1449

చ. "మునివర! ధర్మదేవత మమున్ బనుపంగ భవత్పరీక్షకై
విను మిటు వచ్చి నిల్చితిమి వేయివిధంబుల మచ్చరంబు తె
చ్చును గలఁతన్ క్రిధన్ మఱియుఁ జూచుచు నుండఁగ హింస వానివ
ల్ల నె కలుగున్ గ్రహించి యిది లాభము నందఁగ వీడఁగాఁ దగున్.

1450

ఆ. స్వర్గ దోషకరము శ్రద్ధ లాభకరంబు, దాని విడిచి బుధులు దీని నంది
చక్కఁగఁ బురుషార్థసమతి సాధింతురు, వారి మెత్తు గమరపర్యు లెపుడు.

1451

క. కని శ్రద్ధాధనమును దా, నిని గాచుచు మానవృత్తి నిర్మలహృదయం
బున సుప్రసన్నతం గను, మని పొందును దానివలన మోక్షసుఖంబున్."

—: బ్రహ్మగీతము :—

క. అని పక్షి చెప్పినన్ విని, మునివర్యుఁడు సంతసించె మునినిం గని యి
ట్లనియెఁ దులాధారుఁడు మఱి, "వినుమయ్యా! యింక గొన్ని వేదార్థంబుల్.

ఆ. బ్రహ్మగీత లన్నప్రఖ్యాతవచనముల్, వీని విన్న నీకు వీడు నెల్ల
సంశయంబు లింక శ్రద్ధతో నశుచియు, శ్రద్ధ లేనిశుచియు సము లటంద్రు.

1454

చ. నిరుపముఁ డౌ నరుం డిలను నిర్మలతన్ గని శ్రద్ధ దానిచే
దురితచయంబు నెల్లఁ గడఁదోర్చియును వెంటనె పాము కూసమున్
దొరఁగి సుఖించునట్లు సుఖతోయధి మున్గు నతండు కాన మ
చ్చరమును వీడి పొందు మిఁక శ్రద్ధ యనన్ గడు సంతసించుచున్.

1455

గీ. మిగులఁ బొగడి తులాధారు మేలుపొంది, జాజలి తరించె నీవును శ్రద్ధ గలిగి
హొందుము సుఖంబు" లన్న నప్పుడు ప్రియముగ, భీష్ము నడిగె ధర్మజుఁ డిట్లు విశ్రుతముగ.

క. "ఆలోచించి యెనర్చుట, యా లేక రయంబు మీర నది చేయుటయా
మే లెయ్యది పెద్దలనుడి, చాలన్ గష్టంబు చెప్ప సలలితభంగిన్." 1457

—: చిరకారి చరిత్ర :—

గీ. అనిన "జెప్పెదఁ జిరకారి యనెడివాని, కథను స్పష్టముగును నీకుఁ గాన వినుము:
అతఁడు సుతుఁడు మేధాతిథి యనెడివాని, కొనసుసార్థకనామధేయుం డతండు. 1458

ఉ. ఏపనియైన నాతఁడు సహించి విలంబము వేయిసారు లెం
తో పరిశీలబుద్ధి గని యూహ యెనర్చి యెనర్చుఁ గాని సం
తాపము పిమ్మటం గనువిధంబును తొందర చూపఁ డింతయున్
కోపము లే దసూయయును గొంచెము లేనిమహాత్ముఁ డాతఁడో. 1459

ఉ. ఆతనితల్లిపైఁ గినుక నంది యొకానొకనాఁడు తండ్రి మే
ధాతిథి తల్లిఁ జంపు మని దారుణభంగిని నాజ్ఞ చేసి సం
జాతుని కేఁగె నెయ్యెడకొ సత్వర మే సుతరత్న మంతటన్
మాతను జంపవచ్చునొకొ? మాన్యపితన్ నిరసింపవచ్చునా? 1460

ఉ. తల్లిని జంపరాదుకద! తండ్రినహాజ్ఞఁ దిరస్కరింపఁగాఁ
జెల్లదు; తండ్రియొక్కమనసే మరలింత మటన్న ధర్మ మ
ట్లొల్లదు; తల్లిరక్షణమె యుత్తమకృత్యము తండ్రియాజ్ఞ యే
చెల్లును బాటిసేయ నెటు చిత్రిసమస్యఁ బరిష్కరించుటో? 1461

క. జననిని జంపిన నరకము, జనకాజ్ఞాపాలనంబు సాధింపమియున్
ఘనతరదోషము కావునఁ, దనయుఁడ నగునేను జేయదగుకార్య మెదో? 1462

క. జననీక్షేత్రమునందున్, జనకుఁడు బీజంబు ననుప జనియించితి నీ
జననీజనకుల నెవ్వరిఁ, దనయుఁడ ధర్మముగ వీడఁదగునో యెఱుఁగన్. 1463

చ. జనకుఁడె పుత్త్రుఁడై మరల జన్మము నందు నటందు పెద్ద లా
జనకునియాజ్ఞ చేయు నెడ స్వర్గసుఖంబు కరస్థమందు దా
నను సకలాఘముల్ క్షణమునన్ నశియించు నటందు కాన నా
జనకునియాజ్ఞ చేయుదును సంతసమందఁగ దేవతల్ కడున్." 1464

క. అని మతిమతి యిటు లాలో, చనచేసి తలంచె నంతజననిని జననీ
తనయులసంబంధంబును, జననియెడన్ జూపవలయుసమ్యగ్భక్తిన్. 1465

చ. అరణివలెన్ మథింపఁబడి యమ్మ ననుం గనె వహ్నినట్లు లీ
సురచిరదేహ మిచ్చినది చూడఁగఁ దల్లియె గర్భఖేదమున్
సరకుగొనంగఁబోక తనసౌఖ్యము లన్నియు మత్సుఖార్థమై
కరము త్యజించి పెంచినదికా పరద్వైవము లేదు తల్లికిన్. 1466

ఆ. బీజ మిడినతండ్రి వెడలుచు వచ్చుచు, నుండు నంతెకాని యుర్విపలెను
శాంతమతిని దల్లిచందంబునను బుత్రు, సాఁకఁగలుగువాఁడె జనకుఁ డకట! 1467

ఉ. తల్లిని బోలుదైవ మిఁకఁ దథ్యము లేదని సర్వశాస్త్రములో
వల్లె యొనర్చువేళ పిత పల్కియెయుండెను దండ్రికన్న నా
తల్లియె మిన్నయన్నదియుఁ దానె వచించెను నాకుఁ గాన నా
తల్లిని జంపఁజాలుదునె? తల్లి కొనర్తును వందనంబులన్. 1468

చ. తనకొడు కెంత దుర్మతి యధన్యుఁడు క్రూరుఁడెయైనఁగాని యా
జననికిఁ ద్రేమపాత్రుఁ డగు; సర్వజగంబుల నెంచిచూచినన్
జనకుఁడు చెడ్డవాఁడగుట సంభవిలంగనువచ్చుఁగాని లే
దనరె కుమాత యెందునను నాత్మవిదుల్ మహనీయు లెయ్యెడన్? 1469

మ. పశుపక్ష్యాకృమికీటకాదులయినన్ భావింపఁగా నెంత స
ద్వ్యశముఁ గాంచినవారు తల్లి యన బ్రహ్మానందమే యందరే?
కృశులై పోరె మహాబలోన్నతులు మాతృస్థానశూన్య లక్కటా!
వశమే యెవ్వరికైన లోకమున సంభావింప మాతృత్వమున్? 1470

క. జననిఁ గలఁవాఁడె సర్వం,బును గాంచినవాఁడె యీను పొల్పరితీరున్
జననీవియోగదుఃఖం,బున నెంతటివాఁడుకూడ మూఁడుజగములన్. 1471

గీ. పసులవాఁడైనను గసాయివాఁడె యైన, గోవుమాంసంబుఁ దినునట్టివాఁడె యైనఁ
దల్లి యనఁ జేతులెత్తి వందనమొనర్చు, నట్టితల్లిని జంపఁగా నగునె నాకు?" 1472

క. అని పరిపరివిధముల నె,మ్మనమున భావించి యతఁడు మాతయెడన్ భ
క్తిని జూపుచు పితృవాక్యా,లనచేయువిధంబు నటు తలంచుచునుండన్. 1473

మ. పునరాలోచన చేసి బ్రాహ్మణుఁడు తాఁ బూఁబోఁడినిం జంపఁజే
సినయాజ్ఞప్తికి దుఃఖమంది కడు వాంఛించెన్ తనూజాతుఁ డా
పని గావింపకయుండు టర్థ్రు లొలుకన్ భార్యాసుతుల్ కల్గుతా
వున కేతెంచి కనుంగొనెన్ సుతుని నప్పూఁబోఁడి నానందియై. 1474

క. జనకుని గనుఁగొని తనయుఁడు, తనచేతం గలుగుకత్తి దగ విడిచి రయం
బున సాష్టాంగ మెఱింగెను, వనితయుఁ బతిపదములందుఁ బడియె క్షమింపన్.

మ. పరమానందము నంది బ్రాహ్మణుఁడు సంభావించి సత్పుత్రి న
య్యరవిందాక్షి సమాదరించి యనేఁ గార్యం బిట్లు పూర్వాపరం
బరుదౌభంగిఁ దలంచి చేయ నది యార్యస్తుత్యమాఁ జేయ రె
వ్వరు పాఞ్జుల్ త్వర మంచిచెడ్డలను సంభావింప కేకార్యమున్. 1476

క. చిరకారి యన్ననామము, చరితార్థం బయ్యె నయ్యె సార్థకము సుతా
పరమానందద మని నుతు, చరితమ్మున కలరెఁ దండి సముచితభంగిన్. 1477

ఉ. కావున ధర్మనందన! సుఖంబగు నీకును మంచిచెడ్డలన్
భావనచేసి పూర్ణముగ భవ్యము గాగఁ నొనర్పఁగృత్యముల్
లేవు విచారముల్ మఱియు లేవు క్షమాపణముల్ కలంతలున్
లేవు నిదానముం దెలిసి నిర్మలతన్ బని చేయువానికిన్." 1478

:- ద్యుమత్సేన సత్యవంతుల సంవాదము :-

క. అన విని ధర్మజుఁ డడిగెను, "జనపాలుం డెట్టిశిక్షఁ జనుఁ జేయ" ననన్
వినిపించెను భీష్ముం డీ, యనువునఁ బితృపుత్రికృతము నభిభాషణమున్. 1479

సీ. "మున్ను ద్యుమత్సేనభూపాలుఁ డొకనాడు, తనయుని సత్యవంతునిఁ గనుఁగొని
ధర్మోపదేశంబుఁ దగఁ జేయుచును జెప్పె, వధము ధర్మం బను బుధులపలుకు
హింసయే ధర్మమై యెసఁగినయెడ నిఁక, నేది యకృత్య మీయిలవయి? నని
సత్యవంతుం డంత జనకుఁ బ్రశ్నించిన, ననియె ద్యుమత్సేనుఁ డంతఁ "బుత్ర!

గీ. తనరువాగ్దండధనదండతనువికార, దండనము దృష్టిదండంబు తరి నెఱింగి
చేయుచును దోషమును బట్టి శిక్ష చేసి, వలయు నెడఁ జంపి తీరంగవలయుసుమ్ము.

గీ. మరణశిక్షార్హ మగుతప్ప మానవుం డొ, నర్చ్చ నెడలను విధి మరణప్రశిక్ష
యనుగు సుతుఁ డైన భ్రాతయే యైన బంధు, వైన నతఁడెవ్వఁడైనను నవనియందు.

క. కేవలధర్మముకొఱకై, యేవిధవైషమ్య మించుకేనియుఁ గనకే
భూవిభుఁడు మరణశిక్షను, గావించినఁ దప్పు లేదు కడు ధర్మమగున్. 1482

గీ. విప్రివరుల కహింస యే వేళవలయు, హింస యెప్పుడు వారికి హీనత నిడు
రాజులకు దుష్టశిక్షణ ప్రథమకృత్య, మందుఁ జేయుహింసయె వారి కగు నహింస."

చ. అన విని ధర్మజుం డడిగె "నార్య! వచింపు వరిష్ఠ మెయ్యదో
వినుతగృహస్థధర్మమెు వివేకముచేతను దాని వీడుటో"
యనిన మహాత్ముఁ డిట్లనియె "నయ్యవి రెండును మాననీయముల్
వినుము వచింతు నొక్కకథ విస్ఫుటమాఁ దలపోయ సత్యమే. 1484

:— కపిల గోవర సంవాదము :—

గీ. కపిలసంయమి కనియె నొకానొకపుడు, భీతిరహితయు నుత్తమరీతిదియును
నహుషనంభావితయు మహానందిని యగు,నొక్కగోవును; గనుఁగొని యుత్తమముగ.

క. వేదస్వరూప వీ వని,యాదరమున నతఁడు దాని నభినందింపన్
మోదమున సూక్ష్మరూపము,తో దానిని జేరి కడుఁ గుతూహలబుద్ధిన్. 1486

ఆ. సూర్యమరశ్మి యనగఁ జొప్పడు నొకమాని, "దేవ! తెల్పఁగదవె ధీవరేణ్య!
వేదవితతియందు వెలయునా యాదర?, మన్న నతడు పలికె నాదరమున." 1487

క. ఆదరము ననాదరమును, వేదంబుల నాకు లేదు విదిత మొనర్తున్
మోదమున నాదుభావము,మీఁదన్ నీతోఁచినట్లు మెలఁగంగఁదగున్. 1488

గీ. బ్రహ్మచర్యగృహస్థధర్మములు మతీయు, నమల మైనవానవస్థ మటుపయిఁ దుద
వినుత యత్యాశ్రమంబును విధి యొనర్చె,నఖలసంసారులకు స్వర్గసుఖ మొసంగ. 1489

గీ. కాని హింసాకరం బైన కర్మవితతి, ధర్మమే కా" దటన్న నాతండు పలికె
"విమల గార్హస్థ్య ధర్మ సద్విహితమైన, యజ్ఞ కర్మంబు హింస యెట్లౌ ననంగ."

చ. "తలఁపగ నాత్మసౌఖ్యమునఁ దత్పరతం గనువాని కేల ని
చ్చ లితరసౌఖ్యముల్? గతవిషాదుఁ డసంగుఁ డకామశీలుఁ డా
యలఘుఁడు కోరఁ డేమియును నందు సనాతనదివ్యమోక్షమున్
తొలఁగఁగఁ జేసికొంచును వ్రతుండయి సర్వగృహస్థధర్మముల్." 1491

సీ. అన సూర్యమరశ్మి యిట్లనియెఁ" బిల్లలకును, తల్లి యెట్టిదో గృహస్థత్వమట్టి
దన్నియాశ్రమముల కరయంగ నట్టిదా, నిని విడు మనుట యేనీతి యొకొ్క?
సోమరిపోతులై కోమలులం గూడి, సత్కర్మ విడుచుట చనునె యెందు?
పుట్టిపుట్టకపూర్వముననుండి విహితముల్, వేదకర్మంబులు విభవదములు

గీ. నరులకుఁ దలంప నట్టిచోఁ బరమములగు, వేదముల నాదరింపమి విజ్ఞత యొకొ?"
యనిన "నీ వన్నది నిజంబె యాను దాన, దేవతలు తృప్తిగాంతు రంతియె ఫలంబు.

సీ. పాణి యన్నది తొలివాకిలి రెండవ, దగు నుపస్థము తృతీయం బుదరము
వాణి నాల్గవ దగువాకిలి యానాల్గు, వాకిళ్ళ మూసినవాఁడె బుధుఁడు
మునుముందుఁ బెట్టినకనకరాసులనైన, ముట్టనిమహనీయమూర్తి తన్నుఁ
జంపువానినిగూడఁ జంపఁ జేయెత్తని, వాఁడెసూ మూసినవాఁడు మొదటి

గీ. వాకిలిని; నగ్నిసాక్షిగఁ బరిణయమయి, నట్టియాలినిదక్క నన్యాంగనఁ గను
లెత్తి చూడనిమహనీయుఁ డెవఁడొ వాఁడు,మూయు రెండవవాకిలి ముదమువార.

చ. బ్రితుకుటకోస మేదొ తిను వాంఛ యొకింతయు లేక షడ్రిస
స్థితికి మమత్వముందఁడు వశీకృతుఁ డెవ్వడు కాఁడు తిండికిన్
బ్రితుకుట తిండికోస మనువారలఁ జేరఁడు ముక్తికోసమై
బ్రితుకును వాఁడు మూఁడవది వాకిలి మూసినధన్యుఁ డెన్నఁగన్. 1495

ఉ. ఎన్నఁ డసత్య మాడఁడు మరెవ్వ రసత్యములాడినన్ వినం
డున్న తనీతిమంతుఁ డయి యొప్పుచుఁ గర్ణకఠోరభాషణం
బన్న దెఱుంగఁ డెవ్వరిని నాడఁడు వాదములందుఁ జేరఁ డే
తెన్నున వాణి వాకిలిని దివ్యత మూసినవాఁ డతండెయౌ. 1496

ఉ. నాలుగువాకిళుల్ ప్రియమునన్ గడుమూసినపుణ్యవంతుతోఁ
జాలరు యజ్ఞయాగములు సన్నుతదానము లాచరించువా
రేలలిఁ బోల ముఖ్య మిది యెన్నఁదరంబొకొ దీనియున్నతిన్
వేలకువేలలో నొకవివేకి వసించు నిటుల్ మహాత్ముఁడై." 1497

క. అన స్యామరశ్మి బయటికిఁ,జనుదెంచి నమస్కరించి సంయమికి వచిం
చెను" దేవ!తత్త్వ మెఱుఁగఁగ,మనమునఁ గోరితిని జెప్పుమా దయతోడన్. 1498

సీ. వర్ణాశ్రిమాచారవర్తనంబున వేద, ములయందుఁ బ్రామాణ్యబుద్ధి నుంచి
మనుట మేలో లేక మహనీయసంపరి, త్యాగంబు మేలో దయాపరతను
స్పష్టంబుగా నాకు వచియింపు" మన్నను, గపిలమహర్షియుఁ గాంచి ముదము
"జ్ఞానాశ్రియంబునఁ గావించుకృత్యముల్, కీడు గావింపపు. కీడొనర్చుఁ

గీ. బ్రిబలమానజ్ఞతను గామవశత బహుళ, కర్మములఁ దిప్పివడునట్టిఖలున కవియె
క్రోధహీనుఁ డహంకారకుటిలతావి, హీనుఁ డందు సంతోషమహానుభూతి. 1499

క. ఏకాత్మత్వం బనున,స్తోకస్థితివలనఁ గలుగు సుఖమించుకయున్
మీకెఱుఁగ సాధ్యమగునే,యేకరిణిని సర్వసంగహీనతఁగనమిన్. 1500

గీ. అట్టిస్థితిని గడించిన యామహాత్ముఁ, డవలఁదోచు సమస్తకర్మావళి నిఁక
సంశయంబును గనక ప్రిశాంతిగాంచి, కోటి కొక్కఁడె యుండు నాకోవవాఁడు."

క. అన స్యామరశ్మి విని యి, ట్లనియెను "మహనీయ!పెద్ద లందఱు కూడన్
గనఁగా జ్ఞానము వేదం, బును జదువఁగవలయు నందు ముక్తస్థితికిన్. 1502

ఆ. వేదవిద్య మఱియు వైదికక్రియలను, విడుచు నెల్ల నగును జెడుగె యందు
నేనుగూడ దేవ!నిగమప్రిశస్తత, కలదొ లేదొ చెప్ప కనికరించి." 1503

క. అన విని కపిలుం డిట్లని, వినిపించెను కరుణమెఱయ విపులముగాఁగన్
తనభావంబును వేదం,బునఁ గలప్రిమాణ్యబుద్ధి పొల్పెనఁగంగన్. 1504

క. "విను మిక శబ్దబ్రహ్మం, బనఁగఁ బరబ్రహ్మ మనఁగ నలరును ద్వివిధం
బున బ్రహ్మము మొదటిది కొని, కొనదగు రెండవది మిగులఁ గూరిమిమీఱన్.

సీ. ఏకోరికయు లేక యించుకంత యసూయ, యైనను గనక శమాభివృద్ధి
కలిగి జ్ఞానంబున లలితగృహస్థులై, వేదోదితాచార విదితు లగుచు
భూతదయాపరుల్ పొలుపొంది నడపి వ్రి, తంబుల శాశ్వతత్వంబుఁ గందు్రి
చతురాశ్రిమంబుల సారధర్మము గన, నొక్కటియే యెందు నున్నఁగాని

గీ. పరమసంతోషభరితుఁడై పరగువాని, కడవి గృహమును నొక్కటే యాతఁ డిందు
సందు నక్షోభ్యుఁ డగు దృష్ణ నతిశయముగ, గెలుచువారలె సుమ్ము యోగివ్రిరులు.

క. అమలము ధర్మాధిష్ఠా, నము నగు జ్ఞానంబు మఱి వినందగు నదియే
సముచితమూలము దానికి, విమలజ్ఞానంబుఘనత వేదమె చెప్పున్. 1507

గీ. పరమసంతోషమును శాంతిఁ బడయునతనిఁ, బ్రీతిమెత్తురు పరమాత్మవిదులు; వేద
విదు లనంగను తత్త్వము విదితమైన, వారె; యన్యులు కన వేద పాఠకు లిల. 1508

ఆ. వినుతముక్తిఁ గోరు జనునకుఁ ద్యాగము, శమము సంతసంబు సక్రిమనుగు
నుత్తరోత్తరంబు నున్నతగమ్యముల్, వీని మించునట్టివానిఁ గనము. 1509

చ. విదిత మనంగ వేద్య మన విశ్రుతి గన్నది సత్యమున్ ఋతం
బదియె యనంగ నొప్పునది యవ్యయమన్నది శాంది యన్న దె
య్యది మఱి బ్రహ్మ మన్నదెది యాపరతత్త్వము దాని నెంతయున్
మదిఁ గనుబ్రాహ్మణోత్తముల మాటికిమాటికిఁ గొల్తు భక్తితో." 1510

క. అన స్యామరశ్మి సంతస, మున నేఁగెను మునికి మరల మ్రొక్కుచు దీనిన్
మనమునఁ జేర్పు మనంగా, విని ధర్మజుఁ డడిగె భీష్మ విఖ్యాతముగన్. 1511

ఆ. "తనరు వేదమును ధర్మార్థకామముల్, మిగులఁ బేరు గాంచి మిన్న యేది
మాఁటియందుఁ జెప్పి మోదం బొసంగుమీ," యనిన భీష్మఁ డిట్టు లనియెఁ బ్రీతి.

-: ధర్మమే శ్రేష్ఠము :-

చ. "విను మొక బ్రాహ్మణుండు మును వేలకువేలు ధనంబుఁ గోరి చే
సెను తప మెన్ని యేండ్లొ దయచేఁ జనుదెంచెను కుండధారుఁడన్
వినుతుఁడు దేవతానుచరవిజ్ఞుఁడు విప్రునికోర్కె దీర్పఁగా
దనదుని భృత్యుఁడున్ గడునుదారుని బిల్చెను మాణిభద్రునిన్. 1513

ఆ. పిలిచి ధన మొసంగు విప్రుని కన నతం, డెంత యిమ్మటన్న నంత యిత్తు
నన్నఁ గుండధారుఁ డస్థిరధనముచే, విప్రు భ్రిష్టుఁజేయ వేడ్క లేదు. 1514

ఆ. కాన ధర్మబుద్ధి కతుఁ దవ మీతండు, చేయునట్లు కరుణచేయు మన్న
మాణిభద్రు ఁడమరమహిమచే విపు ్రని, కిచ్చెఁ దవము చేయునిచ్చ మిగుల. 1515

క. అతఁ డుగ ్రతవ మొనర్చుచు, వితయగుధనకాంక్ష వీడి వేవేగమె శా
శ్వతధర్మము గుర ్రెఱుఁగుచు, నతిశయమహిమలను సిద్ధుఁ డయ ్యెఁ గ ్రిమముగన్.

క. ఎవ రేమి కోరినను దా,నిని వారల కొసఁగఁజాలునిరుపమశ క్తిన్
గని సిద్ధు లన్ని తనుఁ జే,రినఁ దలఁచెన్ గుండధారు శ ్రీమంతు నెదన్. 1517

గీ. ఆతఁ డరుదేరఁ బూజించి యతని గడుఁ, బలికె ధర ్మార ్థకామముల్ పరగును త ్రయి
అందు ధర ్మంబె మేలగు నన్నిగతుల, దాన నేనైతి నిప్పు డింతటిమహితుఁడ." 1518

క. అన విని సంతోషంబున,వినుతించెను గుండధారవిశు ్రతుఁ డతనిన్
గొనుమీ యోగము జ ్ఞానము,కనుమీ శాశ ్వతత దానఁ గడు నని యేఁగెన్. 1519

ఆ. అట్లె విపు ్రఁ డయ ్యె నత ్యంతసిద్ధుండు, జ ్ఞానివరుఁడు సకలజగము పొగడ
నందుచేతఁ ద ్రియిని నతిశయ మగుఁ జూడ, ధర ్మమార ్గ" మన్న ధర ్మజుండు. 1520

ఆ. యాగధర ్మసూక ్ష ్మ మది వచింపు మనంగ, భీష ్మఁ డిట్లు పలికెఁ బ ్రియము గాఁగ
"ఉంఛవృత ్తిఁ బూని యుర ్వీసురుఁ డొకఁడు, భార ్యతోడ నుండి వనమునందు. 1521

ఆ. యజ ్ఞ మొకటి చేసి యాగహవిర ్భాగ, మునకు హింసచేయఁ బోల దనుచు
పతితవృక ్షజాలఫలమూలములచేత, యాగ భాగ మొసఁగె నమరులకును. 1522

ఆ. పాకశాసనుండు పజ ఱెంచు టుడిగెను, వచనశక ్తి కోలుపడియె నగ ్ని
విపు ్రభార ్య చాల వెత నంది పతిభయం, బునను నూరకుండె ననక యేమి. 1523

క. అంతట నొకహరిణం బా,చెంతకు నే తెంచి విప ్రశిక ్షించి ననున్
సాంత మొనర ్పుము యజ ్ఞ,బెంతయు మేలగును నీకు నిది విను మన్నన్. 1524

ఆ. హింస చేయఁజాల నేమైనఁ బొమ ్మన్నఁ, బోయి మరల వచ్చి పొలుపుమీఱ
"నీకు దివ ్యదృష ్టి నే నిచ ్చితిని దీనఁ, జూడుమయ ్య దేవసుందరు లడె. 1525

మ. అడె గంధర ్వులు యక ్షకిన ్నరులు విప ్రా!వ ్యోమయానంబులన్
ముదమొప ్పన్ భవదీయయజ ్ఞమునకున్ బొల ్పొంద విచ ్చేసినా
రెదలన్ మెచ ్చి హవిస ్సులన్ గొనఁగ నీ కేలయ ్య సందేహ మి
య ్యెడె నన ్ననన్ విశసించి పొందఁగడె!స ్వ ర ్గానంద మన ్నంతనే. 1526

మ, సతియే యుంచును విపు ్రఁ డంతయును హింసన్ చేయఁ బూనంగఁ జె
చ ్చెర నుత ్పాతము లెన ్నియో కలిగె వచ ్చెన్ ధాత ్రికిన్ ధర ్మ మా
హరిణాకారముఁ దాల ్చి "విప ్రవర!నీ యత ్యంతసుశ ్రద ్ధకుం
గరమున్ మెచ ్చితిఁ బల ్కెదన్ వినుము ధర ్మాత ్యంతసూక ్ష ్మం బిదే. 1527

గీ. అహింస యహింసయై యతిశయిల్లు, యజ్ఞయాగము లనువంక నధికహింస
మఱి యనహింసయును పరిమాదములగు, ననుచు దీవించి విప్రుని నరిగె నతఁడు.

క. ఇది నారదుండు చెప్పిన, యది యని భీష్ముండు చెప్ప నాధర్మజుఁడున్
ముదమున నడిగెను పాపం, బొదవించెడుపనులు ముక్తి నొసఁగెడుపనులన్. 1529

చ. కరము మనస్సు లగ్నమయి గంధము నందు రసాదులందుఁ జె
చ్చెర జను లోభమోహములచేరువ కంతట ధర్మలోపమా
పరిగిన ధర్మలోప మగుఁ బాపము కావున బుద్ధి నెన్నఁడున్
మరఁగఁగనీయకుండుటయె మార్గము ధర్మపథంబుఁ జేర్చుచున్. 1530

క. కేవలధర్మాచరణము, తో విడువన్ రాదు బోధతో ద్వంద్వములన్
పోవిడిచిన ననపాయపుఁ, దోవను మోక్షంబు నేర్పుతో నందనగున్. 1531

గీ. ఘటపటంబులు చేయఁగాఁ గలుగుటకును, వలదె? సాధనములు చూడ ప్రాగ్జ్ఞికును
పయనమొనరింప వచ్చునే పశ్చిమంబు, వినుము చెప్పెద ముక్తిసాధనలు ప్రీతి.

చ. క్షమ గని కోపమున్ గెలిచి కామము నట్లె జయించి సర్వమో
హమతలు వాంఛలున్ విడిచి మాంద్యము నిద్దుర సత్యసేవచే
కృమముగఁ దోలి యాపిదవ గాఢపుధైర్యముచేత ద్వేషరా
గములు త్యజించి గెల్చి భయకంపము మిక్కిలి జాగరూగతన్. 1533

చ. భ్రమమును మోహ మిట్లె వినివర్తన వీడి సమస్తరోగముల్
సమయమితవ్రియుక్త మగుశౌచపుభోజనసేవచేత గె
ల్చి మఱియు శ్వాసఁ గట్టి యెద జీవసుదర్శన మందుచున్ సదా
సముచితభంగి లోభమును సంతతకృష్టిని గెల్వఁగా నగున్. 1534

గీ. విరసతనె చూచి సర్వమౌవిషయములను, గెలువవలయును; కరుణచే లలి నధర్మ
మును జయించి యాపిమ్మట వినుతభంగి, ధర్మమును గూడ వీడంగఁ దనరు ముక్తి.

గీ. ధర్మమే ముక్తి కాదు పథం బదియగు, ముక్తికిం గాన నీసూక్ష్మమును గ్రహింపు"
మన్న ధర్మజుఁ డడిగెఁ దృష్ణాంబునిధిని, త్వరితగతి నెండఁజేయునుత్తమపథమును.

క. జనకునిమాండవ్యమహా, ముని కోరెను ప్రీతితోడ మున్నొకపరి తృ
ష్ణను గెలుచుమార్గ మే మని, వినిపించిన దతఁడు నీకు వినిపింతు నిదే. 1537

– జనక మాండవ్య సంవాదము :–

మ. సకలార్థంబులు దుఃఖదోషములకున్ స్థానంబులై యుండు వా
నికి లోఁబడ్డయతండు దుఃఖచయమున్ జెందున్ రవంతైనయా
శకు నే నెన్నఁడు పాల్పడన్ గనుక, నాస్వాంతంబునన్ దుఃఖ మిం
చుకన్ లేదు సమస్తసౌఖ్యములు వచ్చున్ తృష్ణ లేకున్నచో. 1538

గీ. మిథిల కాలినఁ రాల దేమియును నాకు; గోవుతో వృద్ధినందెదుకొమ్మ్నలట్లు
పెరుగు నర్థంబుతోఁ దృష్ణ విరుగు నదియు, మమత లేనట్టియుత్తమోత్తములయెడఁద.

చ. ఎవఁడు తనంతఁ దాను లభియించినదానిని మాత్రమే సదా
లవము మమత్వముం గనక లాభము నష్టము చూడఁబోక మో
హవశుఁడు గాక పొందు వ్యథ నందఁడొ యేమి లభింపకున్న నా
పృవిమలుఁ డౌను తృష్ణ గెలువంగనినట్టిమహాత్ముఁ డారయన్. 1540

గీ. ప్రాణములు తీయురోగమై పరగుఁ దృష్ణ,ముదిమి యొడలికె తృష్ణకు ముదిమి లేదు
దుర్మతుల నేడిపించు బంధురముగ నది, సర్వపర్జితకాముఁడే సౌఖ్యమందు. 1541

గీ. ద్వంద్వముల దాఁటినమహానుభావునకును, శాంతి నందినయుత్తమ స్వాంతునకును
వ్యాకులత లేని సత్పురాసురునకు,విగతతృష్ణామహోన్నతవిభవ మగును." 1542

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినిపింపఁగ దే మహాత్మ! వేగము మీరన్
జనుచుండఁ గాలవాహిని, మనుజుఁడు కావింపఁదగినమహనీయకృతుల్. 1543

-: మేధావి తండ్రికిఁ జేసినహితబోధ :-

సీ. మేధావి యనుమహామేదినీసురుఁడు తం, డ్రినడిగె నీ వడిగినవిధమున
బ్రహ్మచర్యాదికాశ్రమచతుష్టయమును, నడిపింపు మన్న నాకొడు కనె నిటు
"జననీమహోదరంబునఁ బడ్డచాదిగ, మృత్యువు వెన్నంటి మెలఁగుచుండుఁ
జతురాశ్రమక్రియల్ సఁపూర్తి యగుదాఁక, బ్రితుకు నిశ్చయమౌ నె పిత! తలంప

గీ. వలను విసరుట జాలరివాఁ డెఱుఁగక, తాను గంతులు వేసెడు మీను గాఁడె
నరుఁడు తే పన కివ్వడే జరపి సుకృతి,మేలుగాంచును నమ్మిక మృత్యువు నెద. 1544

మ. ఇది నేఁ జేసితి నింతకాల మిఁక నిట్లే చేయఁగా నౌను ని
య్యది నా కీపయిఁ జేయఁదగ్గది యటం చాహా నరుం డెంచుచి
య్య దకృత్యం బిది కృత్య మిట్లుగనె కృత్యాకృత్య మంచున్ దలం
పెద నుండంగనె పైఁబడున్ మరణ మెంతే భీకరాకారయై. 1545

గీ. మృత్యువును నమృతత్వంబు మేని యండె,కలవు;మోహంబె మృత్యువు;సలలితమగు
నాత్మవిజ్ఞానమే యమృతాఖ్యపదము, జ్ఞానమును మించుసుస్థితి కలదె యెందు?

చ. తగునొకొ హింస యజ్ఞమున ధన్యత నందిననాకు నే నిదే
యగణితశాంతి యజ్ఞమును నద్భుత మైతగుబ్రహ్మయజ్ఞమున్
సుగుణనితాంతనిష్ఠ యెటు చూచినహింస రవంత లేనిదా
నిగ నొనరింతు దానను ననిందితమౌ నమృతత్వ మందెదన్. 1547

గీ. తప మొ యోగంబొ సంపరిత్యాగమో య,నంతసుఖమిచ్చు;రాగంబు వంత యొసఁగు
త్యాగమునఁ గల్గు నరున కత్యంతసుఖము, త్యాగయోగముకంటె నత్యధిక మేది?

చ. జను లన నేనె యాజనులు సద్గతి నిత్తురు నా కటంచు నే
మనమునఁ గోర నాజనులమాట స్మరింపక నేఁ ద్యజింతు వా
రిని గనుఁగొందు నవ్యయము శ్రేష్ఠసుఖాస్పద మైనసుస్థితిన్
కని యగుదున్ నిరంజనుఁడఁ గల్మషహీనుఁడ నే నజేయుఁడన్. 1549

చ. కనుఁగొని విశ్వసంక్షయము కర్మములందు నిరీహ కల్గి యే
వను లొనరింప కింకఁ గడుఁ బ్రిస్ఫుటశాంతి సమత్వనిష్ఠఁ గై
కొని గుహఁ జొచ్చి యాత్మను నకుంఠముగా దరిసించి నీవు దా
వను గనుమీ నిరంజనత నాన్యసుఖస్థితి శాశ్వతంబుగన్."
1550

క. అన విని మేధావిఖ్యా,తునిమాటలు తండ్రి చేసి తోడనె యల్లె
కనియెను బ్రిహ్మానందము, కను ధర్మజ! నీవుకూడఁ గావించి యటుల్. 1551

ఉ. అట్టిస్థితిన్ గడింపఁగల యాతఁ డెవండని యందువేమొ యే
పట్టుననో రవంత తిని బ్రాణములన్ నిలుపంగఁగోరుచున్
కట్టుచు నింద్రియప్రతతి గట్టి ముముక్షను ధర్మమున్ కడన్
ముట్టుచు సంచరించి కను ముక్తిని మానవుఁ డద్భుతంబుగన్. 1552

-: హారీత గీత :-

సీ. హారీతగీత యీయర్థంబునే చెప్పు, వినుమది వివరింతుఁ బ్రియ మెసంగ
మున్ను హారీతుఁ డన్ మునివరేణ్యుని గాంచి, విద్వద్వరేణ్యులు వేడ్కమీర
వినిపింపఁగదవె యేవిధమున మోక్షము, నరుఁ డందఁగలఁడో యన్నను నతండు
పలికె నిట్లని "నిష్ఠఁ బ్రారంభ మొనరించి, యిలు వీడి విడిచి వాంఛలు సమస్త

గీ. మును మనంబున వాక్కున వినికియుంచుఁ, బ్రిజలకీడును జేర్పక పరమమైతి
సమత కరుణయుఁ గలిగి ప్రశంసలకును,నుబ్బు దుఃఖము నిందల కొందఁబోక. 1553

క. ఏకాంతవాససుఖమున, కేకడు మరఁగుచును పాడుగృహములయందో
లేక గుడిఁ జెట్టునీడనొ, కైకొని భిక్షాశనంబు కడపును యతి తాన్. 1554

చ. తనపయి గౌరవంబు కలతావుల వీడుచుఁ గొత్త చోట్లకున్
జని కొని భిక్ష మించుక ప్రశాంతి మనస్కత నిచ్చ లాత్మయం
దున రమియించుచుండెడివ్రితుం డగుయోగి గడించు ముక్తి నా
తనిఁ గొనియాడఁగాఁ దరమె ధన్యుఁ డతండు సహస్రిథా సదా. 1555

గీ. ధన్యతం గాంచె నెల్ల విద్వజ్జనంబు, విని యొనర్చి హారీతుండు వెల్లడించి
నట్టివిధమునఁ దలఁప నెప్పట్టునందు, భావశుద్ధి యత్యంత మావశ్యకంబు. 1556

గీ. అవనివతి నన్న భావంపుటడుసునఁ బడి, మనసు మగ్గంగనీకయే మరలఁ జేసి
యింద్రియంబుల గెలిచిన నెసఁగు శాంతి, శాంతియే యవ్యయానందసారముగద!"

చ. అన విని ధర్మనందనుఁ "డహా! యిటు వేగపడంగ నేటికిన్
వినుతము లైనధర్మముల విశ్రుతిఁ జక్కగ నాచరించుచుం
డినయెడఁ గాలకర్మము వడిన్ బరివక్వము నై నయప్పుడే
వనుపడు ముక్తి రాజునకు భావ్యమె యీగతి సన్న్యసింపఁగన్." 1558

క. అనిన ముదంబున నాతని, కనియెను భీష్ముండు నీకు నదియుం దెలియున్
వినుమయ్య! వృత్రగీతను, వినిపించెదఁ "దొల్లి యుద్ధవివశుం డగుచున్. 1559

-: వృత్ర గీత :-

క. పడిపోయినవృత్రాసురు, వడి నింటికిఁ దెచ్చి రతఁడు వంతం గానీ
చిడిముడిపాటును గనమికిఁ, గడు నాశ్చర్యంబు నంది కవి యిట్లనియెన్. 1560

ఆ. "వృత్ర! యుద్ధమందు విపరీత మగుపరా, భవము నంది నేలఁ బడిననిన్నుఁ
దెచ్చి యింట నుంప దీనత నందవు, సంతసించు టిట్లు వింత కాదె? 1561

ఆ. ఎంత వంత గందు వెట్లూరడించుట, యని కలంగుమాకు నచ్చెరువుగ
వంతగింత లేక పరితోషమందుదు, వేల" యనిన నాతఁ డిట్టు లనియె.? 1562

చ. "జయము పరాజయంబు నిల సంపద యాపద కల్మి లేమి యం
న్నియుఁ గనఁ గాలవశ్యములు నిర్మలబుద్ధి నెఱుంగువానికిన్
స్వయముగఁ గాని పెద్దలపరిభావమునన్ దెలియంగ లేనిదు
ర్జయులకు దర్పదైన్యము లనంత మొసంగు నివే కదా సదా. 1563

గీ. అర్థము లనర్థదము లని యరసి తెలిసి, విడచువానికిఁ గలుగదు వికృతి లవము
తెలియనియతండు విడువనిదీనుఁడు గడుఁ,గర్మమోహితుఁడై దుఃఖకలితుఁ డగును.

గీ. ఎఱుఁగుదును గాన నుంటి నే నిట్లు" లనిన,"మానహీనవాక్యంబులు మాను"మనుచు
నిందచేసెను శుక్రుఁడు నిర్మలమగు, నతనిమనసుఁ బరీక్షింప నాత్మఁ గోరి. 1565

చ. వలికెను వృత్రుఁ డంతట స్వభావము తేటపడంగ నిట్లు "నే
నలఘుతపంబు చేసితిని నందితి నింద్రపదంబు మున్ను ని
ట్టు లిపుడు దానిఁ గోల్పడి కడున్ దురపిల్లుట యాయెఁ గావునన్
గలనయినన్ దలంపను సుఖంబులు దుఃఖము లిచ్చుకర్మముల్. 1566

గీ. ద్వంద్వములదాఁటియవ్యయత్వంబుఁగాంతు,ననుపమం బచ్యుతంబుబ్రహ్మంబెయగుదు
నజరము నిరంజనంబు బ్రహ్మంబె యగుదు,నగునుపాయమె చెవ్వ మన్యంబు వలదు."

క. అనువేళ నచటి కరుదెం, చెను మూని సనత్కుమారసిద్ధుం డతనిన్
ఘనపూజలఁ దనుపుచుఁ గో,రెను శుకుఁడు విష్ణుమహిమ బ్రియముగఁ దెలుపన్.1568

క. అతఁ డిట్లు చెప్పెఁ బ్రియముగ, "మతిఁ దలఁపఁగ విష్ణుఁ డెల్ల మహిమాన్వితుఁ డా
తనిఁ గను టిందియవిజయము,ననె కాని కృతూత్కరంబునం గాదు సుమా! 1569

చ. ధరణి తలంప నాతనిపదం బగు స్వర్గమె చూడ నామహా
పురుషునిశీర్ష మాను నతిపుష్టి బలంబును గల్గు బాహువుల్
సురుచిర మౌదిశల్ వెలయుసు మ్మతఁడే బహుదేవతాగణ
స్థిరవరసార్వభౌముఁ డగు సృష్టి వినాశము వానిలీలలౌ. 1570

ఆ. ఆఱువిధము లైన వగుజీవునియవస్థ, లవియుఁ జూడ ఛాయ లగునుసుమ్ము
బహుళవృత్తులందు భ్రమణ మొందెడిజీవు, నఖిలకర్మఫలము లంటుచుండు. 1571

గీ. ఉత్తమము మధ్యమాధమవృత్తులైన, ఛాయ లొందినజీవుండు సంచరించుఁ
బుట్టి గిట్టుచు నమరుఁడై భూమి నరుఁడు, పశువునై యెక్కి దిగుచును బరగుచుండు.

గీ. ఉత్తమచ్ఛాయచేత మే లొందు జీవి, యధమ మగుఛాయ కీడెల్ల నాచరించు
జీవి కాకారణంబున జీవశుద్ధి, పరమముఖ్యము ముక్తిసంభావమునకు. 1573

గీ. సుకృతకర్మంబులను జీవశుద్ధికలుగు, శుద్ధికలిగినజీవుఁ డస్తోకమైన
ముదమునందును కడుదుఃఖమును త్యజించు, నుత్తమచ్ఛాయ శుక్లత నొప్పుమీఱు.

క. కావున శుక్లచ్ఛాయన్,జీవుఁడు విష్ణుస్వరూపసిద్ధిం గాంచున్
నీ వీవిధమున మోక్షము, భావించుచుఁ బొందుమయ్య భవ్యము కాఁగన్. 1575

క. అన విని వృత్రుఁడు సంతస, మున నట్లు లొనర్చి ప్రాణములు వీడి కడున్
వినుతం బగుముక్తిని గనె" నని చెప్పెను భీష్ముఁ డంత నాధర్మజుఁడున్. 1576

ఆ. "ఇంద్రవృత్రయుద్ధ మే తెఱిఁగున నయ్యె?, నెట్లు బ్రహ్మహత్య నింద్రుఁ డీఁగె?
హరునిజ్వరము నింద్రుఁ డంది వృత్రునిఁ బడఁ, గొట్టె నందు రదియు నెట్టు లయ్యె?"

క. అన విని భీష్మం డిట్టులు, వినిపించెను" రథముపైని విచ్చేసెను వృ
త్రునిఁ దాఁక నింద్రుఁ డెంతయు,ననుపమసురసేనతోడ నద్భుతభంగిన్. 1578

క. మాయాబలమున నింద్రుని, జేయన్ మోహితుని దనుజశేఖరుఁ డంతన్
పాయంజేసె వసిష్ఠుఁడు, మాయన్ దేవేంద్రుఁ డంత మహితోద్ధతుఁడై. 1579

ఉ. ఘోర వసిష్ఠుఁ డాది యగుపుణ్యమునీంద్రులు మానసంబులన్
గౌరిరి శంకరున్ విబుధకుంజరుఁ బ్రోవఁగ శర్వతేజ మిం
పారఁగఁ జేరె వానితనువందు నటే హరితేజ మంతటన్
జేరె మహేంద్రువజ్రమున శ్రేష్ఠబలంబున నాతఁ డాపయిన్. 1580

గీ. కొట్టె వృత్రుని నాతండు కూలె నేల;, నాతఁ డరువదివేలేండ్లు ధాతఁగూర్చి
తపమొనర్పఁగ మెచ్చి యాతం డజేయ, బల మొసంగెను నంతటివాఁ డతండు. 1581

గీ. వజ్రమున నున్నవిష్ణుసంస్పర్శమునను,వృత్రునకు నెల్ల పాపముల్ వెడలిపోయె
శాంతి కలిగెను; వృత్రునిసంగరమున, గెలిచి యిట్లు దేవేంద్రుఁ డేగెను ప్రియమున.

క. మేపాండు బ్రహ్మహత్యా, దోషము వెన్నంటె నతఁడు తోడను పాఱెన్
రోషంబున వెన్దవిలెను, దోషము బిసనాళమందు దూఱె నతండున్. 1583

చ. అదియును దూఱి యాతని రయంబునఁ బట్టఁగఁబోవ నిందుఁ డా
పదఁ గడుఁ దాఁటఁజేయు మని పద్మభవున్ బతిమాలెఁ జేరి నె
మ్మది నతఁ డగ్ని నోషధిసమస్తమహీరుహగుల్మలోకమున్
మదవతులన్ జలంబులను మంచిగఁ బిల్చి వచించె నిట్టులన్. 1584

ఉ. "పాపము! బ్రహ్మహత్య మనవాసవుఁ బట్టెను దాని మీఱలే
నాపలు కాలకించి కొనినన్ మది సంతసమందువాఁడ మీ
కాపద తల్గనీను వర మందఱి కిచ్చెద" నన్న వారు "దే
వా! వరికించి నిష్కృతిని పల్కుము చేసెద మన్న నాతఁడున్." 1585

సీ. "హవ్యవాహన! బ్రహ్మహత్యాఘభాగమున్, జ్వాలనంబుఁ గనని నీవయి నెవండు
హవ్య ముంచునో వానియందుఁ జేరువరంబు, నిచ్చెద నిఁక సంశయింపకయ్య!
ఓషధివృక్షగుల్మోద్భవలతలార!, పర్వకాలముల మీవయిని జేరి
భేదనచ్ఛేదనఖేదంబుఁగూర్చువా, రిని జేరుఁగాత! మీఘనదురితము

గీ. కాంతలార! రజస్వలాకాలమునను, మిమ్ముఁ గవగూడువారలు మీయఘంబు
భాగమును గొందురిగావుత! వరజలంబు, లార! మీయందు మీఱి మర్యాద నెవరు.

క. మలమూత్రశ్లేష్మంబుల, ఖలులై విడిచెదరొ వారిఁ గనుఁగాక ! భవ
త్కలితాఘు" మనంగా వా, రలు గొని రటు నాల్గుపాళ్ళ బ్రహ్మఘ్నతలో. 1587

ఆ. అటులు వీడి బ్రహ్మహత్యాఘమును నిందుఁ, డాచరించె భక్తి నశ్వమేధ
యాగమును వహించి యమరాధిపత్యంబు, నఖిలలోకపూజ్యుఁడై వెలింగె. 1588

ఆ. వృత్రితనుఘునుండి వెలువడ్డరక్తబిం, దువులు పుట్టగొడుగు లవుచు నేల
మొలిచె వాని నెవరు ముట్టరు తినఁబోరు, వింటివయ్య! ప్రీతి వృత్రివధను. 1589

-: శివజ్వరోత్పత్తి కథ :-

చ. ఎటులు శివజ్వరంబు జనియించెనో చెప్పెద "వెండికొండదా
తటమున నంబికాయుతుఁడు ధన్యుఁడు ధూర్జటి యున్న వేళ మి
క్కుటమగువేడ్క దేవతలు కోటులుగాఁ జనుచుండఁ జూచి యే
మిటులమరాళి యేఁగుటకు హేతు" వనన్ శివుఁ డిట్లు పల్కుఁ దాన్. 1590

ఉ. "చేయుచునుండె యజ్ఞము విశిష్టత దక్షుఁడు వీర లందఱున్
స్వీయహవిర్విభాగములు చెంద స్వయంబుగ నేఁగుచుండి రో
తోయజనేత్ర!" యన్నఁ బతితో "మఱి నీవును పోవవేల దే
వా!" యన నాతఁ డిట్టు లనె "నాతఁడు పిల్వఁడు నన్ను సాధ్విరో! 1591

గీ. యాగభాగంబు నాకు లే" దన్న నామె, మండిపడి తండ్రిపై నిది మహితలోప
మని భవాని సకోపయైనంత శివుఁడు, ప్రమథపరివృతుఁడై యేఁగె గ్రతువుఁ జెఱువ.

చ. పరికుథులు గాసిసేయఁ గ్రతువర్యము తాల్చి మృగస్వరూపమున్
విమలనభస్తటంబునకు వేగమె యేఁగెను శర్వశంటిమం
ట మహిత భీముఁడై నలుగడల్ భయవిహ్వలతల్ రగుల్చుచున్
కరిమునఁ బుట్టె నెల్లరును గాఢభయంబున మున్గిపోవఁగన్. 1593

ఆ. బ్రహ్మ వచ్చి యాగభాగ మిచ్చెద రింక, నుపహరింపు కోప మొల్ల దనిన
నాతఁ డల్లె చేసె నమరులు ప్రీతులై, యాగభాగ మిచ్చి రతని కంత. 1594

ఆ. ఇంద్రుఁ డంత శివుని కెరఁగి "మహాదేవ!, యిపుడు పుట్టినతఁడె యెసఁగుఁగాక
జ్వరమనంగ వాని సమ్యగ్విభాగంబు, చేసి విమువు" మనిన శివుఁడు ప్రీతి. 1595

సీ. కరిగణంబులకు నీజ్వరము శిరస్తాప, నము పాములకుఁ గుబుసము మఱియును
గోవులగిట్టలకును బాధనంబును, సకలమృగాళినై జనస్రావ
దర్శనాది కవరోధంబు నశ్వాళికిఁ, బార్శ్వశోషణమును వరమయూర
ములకుఁ బతోద్భేదమును గోయిలలనేత్ర, ములకు రోగము శుకంబులకు హిక్క.

గీ. తగ నజంబుల కెందుఁ జిత్తభ్రమణము, శ్రమము శార్దూలములకును జనుల కరయ
జననమరణాదివేదనాజనకముగను, శివుఁడు విభజించె నీరీతిఁ జెలఁగ నదియు. 1596

గీ. జ్వర మనంగను శివునితేజంబు గాన, దానికి నమస్కృతి యొనర్చి దాని బాధ
పొందకుండును నరుఁడు పెంపొందు దీనిఁ,జదువువాఁడును వినువాఁడు జ్వరముఁ గనక."

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినయంబుగ "దేవ!భీష్మ!వినిపింపఁగ దే
జనుఁ డెఱుఁగక శాస్త్రము లే, వనిచేసి తరింపఁగలఁడు భక్తి?" ననంగన్. 1598

చ. "గురుజనపూజ వృద్ధజనకోవిదసేవయు నాత్మవిద్యయం
దు రతియు నెవ్వరై నను గుతూహలవృత్తి నొనర్పఁగాఁదగున్
సురుచిరబుద్ధి గాలవుఁడు సొంపుగ నారదుఁ జేరి శిష్యుఁడై
వరమగుముక్తిమార్గమును భవ్యముగాఁ దెలువంగఁ గోరినన్. 1599

—: నారదగాలవ సంవాదము :—

క. నారదుఁ డిట్లని తెలిపెను, సూరిజనవిధేయుఁ డై నసురుచిరమునికిన్
"నేరిమిఁ ద్రివర్గచరితము, నారసి సౌమ్యముగ నడపి యది యాపిదపన్. 1600

ఉ. చేయక పాపకర్మములు చేయుచుఁ బుణ్యకృతంబులే సదా
సోయగ మెంతయో యొసఁగు శుద్ధమనస్కత నంది ప్రీతితో
నేయెడ సాధుసజ్జనులనే గవగూడుచు భూతసంతతిన్
పాయక చూపుచున్ సమత బంధుర సౌమ్యవచోవిరాజివై. 1601

గీ. కాంచి యార్జవమును పితృగణము దేవ, గణము నర్చించుచున్ మమకారము గన
కందక యహంకృతిని జేరనరుగ కెవని, నైన నేడైనఁ గోరంగఁ బూని యెపుడు 1602

క. కనక విషయముల నాస, క్తిని గడుఁ గీర్తించుకొనక కేవలము తనున్
పనికట్టుకొనుచు నన్యుల, దినదినమును తిట్టఁబోక తీవ్రము గాఁగన్. 1603

చ. అలసత నందఁబోక పడయంగన కెంతయు గర్వమున్ వచ
స్సులఁ గలినత్వమున్ దొలఁచి చూపక కోప మొకించుకేని ని
చ్చలును నసూయ వీడి నిజశక్త్యనురూపత నెవ్వరెట్టివే
శల నతిథుల్ తటస్థపడ లాలన భోజనతృప్తిఁ గూర్చుచున్. 1604

క. నిగమాధ్యయనము చేయుచు, సుగమముగా యజ్ఞవిధులు శుభదాయకమై
నెగడ నొనర్చుచు భూసుర, జగమును బూజించుచుండ సమ్యగ్భంగిన్. 1605

క. మనసు పరిపక్వమౌ దా, నను దొలఁగును జిత్తకలుషనానాబాధల్
పనుపడు జ్ఞానము దాననె,పనుపడు మోక్షంబు వేయివలుకు లిఁకేలా. 1606

ఆ. దాన గాలవుండు ధన్యత్వమందెను, నీవు నట్లె యంది నెగడు" మన్నఁ
"గాలపాశ మెట్లుగాఁ గోయ నగు" నన్నఁ గుంతిసుతిని కనియెఁ గురువిభుండు. 1607

క. "వినుమయ్య మున్ను సగరుఁడు, జనపాలుఁ డరిష్టనేమిసంయమిఁ గని నీ
వనినట్లు లడుగ నాతఁడు, వినిపించినవాక్యవితతి వినిపింతు నిదే. 1608

క. వనితాగారధనంబులఁ, దనయుల బంధువులఁ దగిలి తండ్రితఁ గనునా
మనుజుని కెంతయు దవ్వగు, వినుతం బగుముక్తి కాన విడువఁగవలయున్. 1609

మ. వనితాగారధనంబులున్ సుతులు నావద్బాంధవుల్ కారు కా
రని యేకాంతపవిత్రదేశమున దివ్యంబైనశాంతిం గనన్
జని యుండన్ వలయున్ గనన్ వలయు నశ్రాంతంబు స్వాస్థ్యంబు పొం
ది నితాంతం బగుశాంతిఁ బొందనగు నెంతే గాఢవైరాగ్యమున్. 1610

ఉ. ఆలిని వీడఁగాఁదగునె యంచును గష్టము మీరఁ గన్నపు
త్రాళిని బంధుబృందమును నల్లె పశూత్కర మెట్లు వీడఁగాఁ
జాలుదు నంచు సంసృతిని జక్కఁగఁ జిక్కినవాఁడు చూడఁగా
బేల త్యజింపఁడే యసువు వీడెడునప్పుడు వారి నెల్లరిన్ ? 1611

గీ. తలఁచి యివ్వాడె యాస్థితి తొలఁగి వాఁ,నుండి మోక్షంబు కాంక్షించి యుండవలదె?
బలుపు పెరిగెడు బాంధవపాశ మకట! త్రెంప సాధ్యంబె? మృత్యు వే తెంచువేళ.

ఉ. భూతము లెన్నికోట్లొ యవి పుట్టుట వృద్ధిని పొంది పొంది భూ
మాతపయిన్ నశించు బహుమార్గములన్ క్షణమాత్రలో నటం
చేతరుణంబునం దరసి యెంతయు వాని యనిశ్చయత్వముం
జేతమునం దలంచుటయె శీఘ్రవిముక్తి సుసాధనం బగున్. 1613

క. ఈనేర్పు కలుగువానికె, యీ నతిసత్వరవివేక మీను విరాగం
బౌను పరిశ్రాంతి నితాంతం, బౌ నతి సాధ్యంబు ముక్తియీ నచిరమునన్. 1614

గీ. మూఢచిత్తుఁడు మగ్నుఁడై ముమ్మరముగ, క్షేత్రపుత్రధనాగారగాత్రములను
పశుకళత్రాదులందునఁ బరవశుఁడయి, యగును మిగుల ద్వీపాద్వీపు వక్షరాల.

గీ. ఉంఛవృత్త్యన్నభుక్తి శాల్యోదనంబు, కటికిఁతానేల పూఁబాన్పు కనకవర్ణ
చీనిచీనాంబరంబును జినుఁగుబొంత, సమముగాఁ జూచునతఁడె మోక్షంబుఁ గాంచు.

గీ. సకలసామ్రాజ్య మేలినచక్రవర్తి, లిల జనించి మహాదానముల నొనర్చి
చచ్చినవిధంబు వృద్ధత్వసకలదుఃఖ, ములఁ దలంచినయాతండె ముక్తిఁ గాంచు.

గీ. ధనమును గడించుకంటెను దాను ముక్తి,ధనమును గడించుటే క్షేమదం బనియును
క్లేశములె మేలు సుఖములే క్లేశములని, కీడు మర్త్యత్వ మనుకొన్న క్షేమమగును.

ఆ. కాన వినుము నీవు కాలపాశచ్ఛేద, మిట్లొనర్చి ముక్తి నెసఁగు" మన్న
నగరుఁ డట్లొనర్చి శాంతి నంది వెలింగె, నన్న ధర్మజుండు నడిగె నిట్లు. 1619

-: భార్గవుఁడు శుక్రుఁ డగుట :-

గీ. "భార్గవుని కెట్లు కలిగెను భవ్యమైన, శుక్రనామము చెప్పుము శుభ మెసంగ"
ననిన భీష్ముఁడు చెప్పె నిట్లనుచుఁ దొల్లి,భార్గవుఁడుపొందె ఘనయోగబలము దాన.

ఆ. మాయచేసి ధనదుమహితధనంబును, దోచునొనిన నతఁడు దుఃఖమందిపోయి యంత జెప్పెఁ బురమర్దనునితోడ, నతఁడు కోపమంది యాక్షణంబె.

చ. కరమున శూలముం గొని నికార మొనర్పఁగ నెందుఁ జొచ్చెఁ దుశ్చరితుఁడు భార్గవుం డనినఁ జాల భయంబును గాంచి యాతఁ డాతరుణమునందుఁ బాటి యొకతావున దాఁగియు నుండ లేక చెచ్చెర హరు చేతిలో నిలిచె శీఘ్రిత మింగె నతండు వీనినిన్. 1622

ఆ. శివునికడుపులోన చెలువారుచుండి యీ, వలికి వచ్చుమార్గములఁ గనంగ
శివుఁ డెటింగి యొక్కశిశ్నమార్గముతక్క, నన్యమార్గములను నపుడు మూసె. 1623

క. ఏమార్గమైన నే మని, యామార్గమునుండి వచ్చె నతఁడు బయటికిన్
కామద్వేషికిఁ గోపం, బేమాత్రము పోక యుండు నెటిఁగినశివ తాన్. 1624

మ. "తనయుం డీతఁడు జన్మమందెను భవద్గర్భంబునన్ దేవ! యీ
తని గాపాడి ముదంబుఁగూర్పఁగదవే ధర్మాత్మ!" యన్నం బ్రియం
బునఁ గోపంబును వీడి శర్వుఁడు కడున్ మోదంబునం జేసి యా
తనిఁ దేజస్విని వీడుకో లొసఁగెఁ గాంతారత్న" ముప్పొంగఁగన్. 1625

ఆ. శివునిశుక్రిమట్లు శిశ్నసముద్భవుల, డైనకతన శుక్రుఁ డనెడినామ
మందె భార్గవుండు హరుకటాక్షము నిట్టు, లంది బ్రితికె నన్న నంతయు విని. 1626

ఆ. ధర్మజుండు భీష్ము దయఁ జెప్ప మనియెను, మరల మరల ధర్మమహిమ మింక
నలరి భీష్ముఁ డతని కట్లే " పరాశర, గీత" యిట్లు చెప్పెఁ బ్రీతి యెసఁగ. 1627

-: పరాశర గీత :-

ఆ. జనకచక్రవర్తి మునిసార్వభౌముఁడు, పరమధర్మవిదుఁడు భవ్యయశుఁడు
నౌపరాశరుండె యరుదేరఁ బూజించి, యడుగ నిట్లు చెప్పె నతఁ డతనికి. 1628

గీ. "ఇహపరసుఖంబు లెవ్వానికేని కలుగు, ధర్మమూలమునన్ గాన ధర్మమాచ
రించి బీజంబునన్ ఫల మంచితముగఁ, గాంచునట్లులు సౌఖ్యముల్ కాంచవలయు.

పీ. పుణ్యంబు చేసినపురుషుండు సుఖములు, పాపంబుచేసిన బహుళదుఃఖ
ములు పొందితీరును వలదన్న విడువవు, కావున నరుఁడు త్రికరణములను
నన్యాయపథమున కరుగకుండుఁ కె కాదు, న్యాయపథంబున నడువవలయు
సత్యశౌచంబులు శమదమాహింసలే, సత్పథంబులు మూఁడుజగములందు

గీ. నింద్రియాశ్వంబులం గని యెసఁగునట్టి, నరమనోరథరథము జ్ఞానప్రసార
రశ్మిశక్తిని జెడ్డమార్గంబులందుఁ, బోవనీకుండవలయుఁ బెంపునుగనంగ. 1630

చ. ధనములు కోలుపోవునెడఁ దత్పరతన్ బహుయత్నపూర్వకం
బునఁ గననౌను వాని శ్రమముం గనినన్ మతి యాయు వన్నయా
ధనమును కోలుపోయినను ధాతకునైన క్షణంబుహూడ నే
యనువున నెయ్యెడన్ మరల నందఁగ శక్యము కా దొకింతయున్. 1631

గీ. అంతటియమూల్య మైనట్టియాయు వొక్క-, క్షణము కూడను వ్యర్థపుచ్చంగ రాదు
క్షణము క్షణమును జేయంగఁ జనును బహుళ,పుణ్యకృత్యంబులన్ పనిఁబూని నరుఁడు.

గీ. సకలదురితాలవాల మౌసాధనముల, మేలు గడియింపఁదలఁచుట మిగుల వెఱ్ఱి
దుర్జలంబులస్నానంబుతోడ శౌచ, మందఁదలఁచుట యవివేక మైనయట్లు. 1633

చ. కరమును వందనీయుఁడు జగంబుల నెవ్వఁ డటన్న వాఁడె యా
ధరణిని సర్వభూతములఁ దాఁ దనయట్లులు చూచుకొంచు సుం
దరసమదర్శితన్ పరమధన్యత ధర్మపరాయణుండునై
వరలు నెవండు; దేవతలు వానికె పూజ యొనర్తు రెన్నఁడున్. 1634

గీ. ధర్మసంపాదితం బైనధనము లవమె, యైనఁ బాత్రుని కిచ్చిన నది యనంత
కోటిఫలజనకం బని చాటినారు,వేదవిద్వజ్జనంబులు వేయిగతుల. 1635

చ. మునులఋణంబు నధ్యయనముం గని;యాగము లాచరించి శ్రీ
ద్ధను నమరాళిదాఋణము; తన్పుచుఁ బూజల నాతిథేయమి
చ్చిన నతిథివ్రజంబుఋణశేషము;శ్రాద్ధమునం బితృఋణమున్
జనులఋణంబు రంజనమునన్ నరుఁ డెప్పుడు తీర్పఁగా నగున్. 1636

గీ. పరమమును లెల్లరుం గూడ నిరతధర్మ, పరత మహనీయులైరి; తపం బొనర్చి
ధర్మ మొనరించి భూమి నెంతటిఖలుండు, నర్హుఁడగు ముక్తిసౌభాగ్యమంది యెఱఁగ.

క. జనకజనకులు తేజం, బును సుగతియు గురుఁడు మతియు బుదిబలంబుల్
కన నగ్ని యాహితాగ్నిని, గనుక నె పుణ్యాత్మఁ డనునుగా వేదంబుల్. 1638

గీ. సాధుసజ్జన సాంగత్యసారభమునఁ, గుజనుఁడైనను నెంతయు సుజనుఁ డగును;
అందుచేతనే శూద్రిత్వ మందియైన, నరుఁడు ముక్తిని గను విప్రవరునిసేవ. 1639

చ. సకలమనుష్యజీవిత మశాశ్వత మే యని రూఢి గాఁగ న
మ్మకమును గల్గి సౌఖ్యముల మిగ్గెడివేళ సమస్తదుఃఖబా
ధక మగువేళనైన నొకధర్మలవంబును వీడకుండుచే
నికరపుమానవత్వమున నిగ్గుగడించుట యెంచి చూడఁగన్. 1640

ఉ. ఎంతఫలం బొసంగినను నించుకపాపముతోడఁ గూడునా
వంతటికార్యమైనను నిహంబున మానవుఁ డాచరింప రా
దంతియె కాదు; స్వల్పఫలమైనను మిక్కిలి పుణ్యకార్యమే
పంతము మీరఁ జేయనగు; భవ్య మిహంబు పరంబు దాననౌ. 1641

చ. కృతువుల నాచరింపకయె బ్రాహ్మణుఁడున్ జనరక్షణంబె ను
చితముగఁ బాటిచేయనిధరాధవుఁడుక్ ధనధాన్యవృద్ధి నం
చితముగఁ జేయఁజాలనికృషీవలవైశ్యుఁడు విప్రసేవ నే
గతి నొనరింపకుండెడిజఘన్యుఁ డధర్మ లిఁకేమి చేసినన్. 1642

గీ. ధర్మశమ్మతోపార్జితధనము లవమె, యైన నత్యంతఫల మిచ్చు; నటె యధర్మ
కలితధనము కోట్లకొలఁది గడనసేయ,నిష్ఫలం బందురు సమస్తనిగమవిదులు. 1643

ఆ. బ్రతుక లేనివేళ బ్రాహ్మణుండు నృపాల, వైశ్యధర్మములను వచ్చు నడప
నేమియైనఁగాని హీనశూద్రాధర్మ, కర్మ చేయఁగ నరకంబు వచ్చు. 1644

-: తపఃప్రభావము :-

చ. తపమె సమస్తసౌఖ్యములు ధన్యత మాన్యత యెల్ల నిచ్చెడిన్
తపమునఁనే విరించి మహితంబగుసృష్టి యొనర్ప నేర్చె నా
తపమున నాదిరాజులు మహత్త్వముఁ గాంచిరి కీర్తినంది యా
తపమున భోగభాగ్యవనితాజనమున్ సకలంబుఁ గల్గెడిన్. 1645

క. వనితాధనపుత్రాదుల, యనుభవమున మనము విసువు నందినఁ జిత్తం
బును దేర్చి శాంతిసంపద, యనువుగ సమకూర్చుఁ దపమె యత్యంతంబున్. 1646

గీ. కష్టనష్టంబు లగుటయుఁ గని విని యెఱుఁగ, నిదురఁ తదుఃఖంబులు కలుగుటయును
తపము లేమినె సకలాపదలు తొలంగు, శ్రద్ధతోడను భక్తితోఁ జలువఁ దపము.

క. మదము సుఖంబున దుఃఖం, బది యాపదయైనవేళ నందక యెపుడె
య్యది లభియించిన నదియే, పదివే లని యుండుటయె తపంబుఫలంబౌ. 1648

గీ. సకలధర్మార్థకామమోక్షములు కలుగుఁ, దపమువలననె; శుభములొఁ దపమువలనఁ
దపమువలనను గానిసద్వస్తు వేది?, తపముమించినసుకృతి యీధరణి లేదు. 1649

క. కలఁగినమనమున కుపశాం,తి లభించుసదా నితాంతతీవ్రతపమునన్
కలుగనిది లేదు భువనం, బులఁ గావునఁ దపము శ్రేష్ఠమున్ శుభదంబున్." 1650

-: వర్ణముల తారతమ్య హేతువు :-

చ. అన విని ధర్మజుం డమితహర్షము నంది" వచింపు మార్య! మే
దిని గలనాల్గువర్ణములఁ దీవ్రవిభేదము హెచ్చుతగ్గు ల
ల్లినకత మేమి?" యన్నఁ బరికించి వచించెను భీష్మఁ డిట్లు "పా
వనుఁ డగుబ్రహ్మదేవునిప్రభావసముజ్వలదేహమందునన్. 1651

చ. అమితపవిత్ర మౌముఖమునందు జనించెను విప్రజాతి దా
న మహితగౌరవంబును గనంగనె నయ్యది; క్షత్త్రిజాతి జ
న్మముఁ గనె బ్రహ్మబాహువుల మాన్యతఁ గాంచె ననంతరంబు త
త్కమలజునూరువందునను గల్గెను మూఁడవవైశ్యజాతియున్. 1652

గీ. బ్రహ్మదేవునిపాదసంభవతఁ గాంచి, సొంపలరఁగాంచెఁ బిమ్మట శూద్రజాతి
జనన దేశగుణంబులు సంక్రమింపఁ, గొనియె జాతులు హెచ్చుతగ్గులను ఘనత."

గీ. పిదప ధర్మజుఁ డడిగెను భీష్మ నిట్లు, "తాన తనపుత్త్రిఁ డౌనంది తథ్య మొక్కొ?
సంగ్రహంబుగఁ జెప్పుము సర్వవర్ణ,ములవిధానధర్మంబులు ముద మెసంగ." 1654

క. అన భీష్మం డిట్లనియెను, "మునిజనములు తమదువీర్యములు నిల్పినచో
ట్లను దమతనయులరూపం, బును గాంచిరి ఋశ్యశృంగమునివో లె నిలన్. 1655

-: సర్వవర్ణవిధానధర్మములు :-

ఉ. దానముఁగొంట యధ్యయనదానముచేయుట యజ్ఞకర్మసం
ధానము విప్రకృత్య మగు; ధారుణిరక్ష నృపాలకృత్యమౌ;
మానిత మౌకృషిన్ బశుసమాజము వృద్ధినొనర్చి వర్తక
స్థానమునన్ గడించుటయు సంపద వైశ్యునిముఖ్యధర్మమౌ. 1656

క. పరమపవిత్రత గలభూ, సురసేవ యొనర్చు టగును శూద్రునిధర్మం
బరయఁగ నింతటికన్నను, పరమసులభపథము లేదు భవ్యతఁ గనఁగన్.

ఉ. సత్యము పల్కుచుండుటయు శౌచమె యెప్పుడు నాచరించుటల్
నిత్యముగా నహింసయును లోభవిహీనత భక్తసాధుసాం
గత్యము చక్కనౌనతిథిగౌరవమున్ బితృపూజ కోవిధా
హిత్య ముదారతాగుణ మివే నలుజాతులముఖ్యధర్మముల్. 1658

క. తమతమవృత్తులఁ బూనుట, సముచితసౌఖ్యంబు నొసఁగు సర్వజనులకున్
తమవృత్తులుగా కన్యము, భ్రమఁ బూను టధర్మమౌను భ్రిష్టతఁ గూర్చున్. 1659

క. అన్నిటికన్నను ముఖ్యము, నన్నుతుఁడగువిష్ణుభజన సలుపుటయె యగున్
పెన్నిధి యాతఁడు భక్తుల, కున్నతమోక్షపదవి యొసఁగున్ బోధించున్." 1660

చ. శమము దమంబు ముఖ్యములు; సంతతహింసకు దారితీయు నీ
శమదమహీనతల్; నృపులు సంగరమందు వధింపవచ్చు ధ
ర్మముగ విరోధి నయ్యదియు మాన్యము గాఁగ నహింసయే యగున్
విమలత దేహబుద్ధి నెద వీడిన హింస యొనర్పఁ డెవ్వఁడున్. 1661

చ. జననము నందునెల్లరికిఁ జావు ధ్రువంబని భూతజాలముల్
కనుసుఖ మత్యనిత్య మని కర్మమయంబగు దేహ మెన్నఁడై
నను బతనంబుఁ గాంచునదె న్యాయమె శాశ్వతమం చెఱుంగువా
రనవరతంబు ధర్మపథముండె చరింతురు మోక్షసిద్ధికై. 1662

గీ. పుణ్యజను లుత్తరాయణమునను ధర్మ, సంగరంబున శుభదినసమయములను
జత్తు రథములు రోగదుష్కాలగరళ, రజ్జుజలకూపములఁ జత్తు రిజ్జగమున. 1663

చ. మానవజాతి కెల్లఁ బరమం బగుమిత్రము జ్ఞానమాను న
జ్ఞానమె దారుణం బయినశత్రువు; జ్ఞానముచేత మోక్ష మ
జ్ఞానముచేత నాశనము సర్వజనంబుల కొను గాననే
మానవజన్మ మందుమహింబును మించిన దేది లే దిఁకన్. 1664

క. ఏకులమైననుగానీ, చేకొని నరజన్మ పుణ్యసేవాచరణన్
శ్రీకరశుభకృత్యంబుల, వ్యాకులతను వీడి మోక్షపదముం గాంచున్. 1665

ఉ. సంగము లేక యుండుటయె సర్వవిధంబుల మేలు; జ్ఞానమే
బెంగలఁ బాపి యిచ్చునది విశ్రుతసద్గతి; యేవిధంబుగా
భంగము రానియుత్తమతపం బగుఁ జేటునొసంగనట్టిము
క్తిం గడుఁ గూర్చుకృత్యము హృదిం గనఁ దత్త్వరహస్య మియ్యదే. 1666

గీ. పరమవిజ్ఞుఁడు విషయలంపటుఁడె యైన, నతని నంటవు పాపంబు లంబుకణము
లంటునే తామరాకును నది తలంపఁ,బరమవిజ్ఞానసారతపఃఫలంబు. 1667

గీ. విషయలంపటుఁ డౌనవివేకిఁ బట్టుఁ, బాప మత్యంతదృఢముగా బంధమోలె
నమితలాక్షారసంబు దండమునుబోలె, సరసనుతి దీని నెఱిఁగి పరిశాంతిఁ గాంచు.

చ. అమలినసూర్యకాంతి శిలయైనఁ బ్రికాశము గాంచునట్లు శు
ద్ధము నగునంతరంగమును దాను నిరంతర మాత్మభావసం
గమమును గాంచుచో నదియె కాఁగల దయ్యది చూడఁగా మహో
త్తమమగునీస్థితిం గనుఁ తద్జ్ఞులు చెప్పినమోక్షమాఁగదా! 1669

ఆ. అరఁటిదూటవంటి దరయ సంసారంబు, తనువు క్షణిక మన్నతత్త్వ మెఱుఁగు
వారి జననమృతులు బాధింప వన్యులఁ, గట్టికుడుపు చుంతు గాఢముగను. 1670

ఆ. పశువులట్లు జనులు పంచేంద్రియంబుల, పనులు మరఁగి యాత్మవంకఁ గనక
భంగపడుదు రొరులపనిచూచుచును దను, పనులు మఱచుభ్రష్టపామరులటు. 1671

ఆ. గుడ్డివాఁడు తనదుకొంపలో నభ్యాస, పరతఁ దిరుగు చెఱుఁగఁ డరుణకాంతి
నట్లె భవమునందు నభ్యాసముగఁ బడు, మూర్ఖుఁ డెఱుఁగలేఁడు ముక్తిపథము.

ఆ. తామరాకునందుఁ దగిలినరొంపిని, జలముచేతఁ గడుగుచందమునను
భవమునందుఁ గలుగువంకంబు సుజ్ఞాన, జలముచేతఁ గడుగవలయు నరుఁడు. 1673

ఆ. చెలఁగి రేయి పగలు శిశ్నోదరాసక్తి, నన్య మెఱుఁగనట్టియాఖలుండు
పిల్లి మీఁదఁబడిన వెఱి వెఱుంగనియెల్క, పగిది జరయు మృతియుఁ బడినఁ జచ్చు.

ఆ. పడవలోనిబరువు కడు నెక్కువైనచో, నడుము మునిఁగిపోవుఁ బడవ యట్లె
భవమహాబ్ధి మునిఁగి పారంబుచేర లేఁ,డిల నరుండు కోర్కెలెక్కువైన. 1675

ఆ. ఇలను బొందుదుఃఖములు పెక్కులు సుఖంబు, లరయఁ జాల స్వల్పమైనవగును
దీన సుఖము లేమిఁ దెలిసి సంసృతి విడు, నరుఁడు పొందితీరు పరమపదము. 1676

ఆ. భార్య బిడ్డ లఖిలబంధుమిత్రులు నిజ, కార్యపరులు జీవిఁ గావలేరు
ఆత్మ నుద్ధరించునది జ్ఞానమే కాన, జ్ఞానధనముఁ గూర్పనౌను నరుఁడు. 1677

ఆ. జ్ఞానలక్ష్మి కాంతిసంపద సూర్యుని, విడువనట్లు నరుని విడువకుండుఁ
బెంపు నొసఁగుచుండు భేదదృష్టిని వీడి, సమత మెలఁగునట్టి సాధుపురుషు. 1678

—: హంసగీత :—

చ. నలువ యొకానొకప్పుడు మనంబునఁ గోరికపుట్ట వెంటనే
చెలఁగెను రాజహంసయయి చెన్నగునట్టివసిండివన్నెతోఁ
దెలిసిన సాధ్య లచ్చటికిఁ దెంపున వచ్చి నమస్కరించి యిం
పులు గులుకంగఁ "దెల్పఁగదె పుత్తడియంచ! మహాత్మధర్ములన్." 1679

క. అని యడిగిన హంసంబును, వినయంబునఁ దెల్పఁగలను వినుఁ డనుచు నిటుల్
వినిపించె నెన్నొవిషయము, లను నయ్యవి హంసగీత లలి నయ్యె నిలన్. 1680

చ. "శమదమసత్యశౌచములు చక్కనిధర్మము లాతఁడంచె శ్రే
ష్ఠము లిల లేవు విప్ప నవి సద్ధృదయంబునఁ గల్గుగ్రంథులన్
శమదమసత్యశౌచములు చక్కగ నిల్పినవాఁడు మర్మభే
దము లగుమాటలాడఁడు సదా విలసిల్లెడు నాత్మశాంతితో. 1681

ఉ. నీతి యొకింతయుం గనక నింద యొనర్చి మహోవమానమున్
జేతల వాక్కులం జలుపఁ జింతిల కింతయు మాఱుసేయ కే
రీతి సహించు సత్పురుషు శ్రేష్ఠవిధంబునఁ జేరుచుండు దు
ర్నీతుల పూర్వపుణ్యములు నిస్తులశాంతిమహత్త్వ మట్టిదా. 1682

ఆ. కీడు చేయువారి కే మేలుచేయుచుఁ, దన్నుఁ గొట్టువారి సన్నుతించి
మందహాసయుక్తసుందరవదనార, విందుఁ డైనవాఁడె వేదవేత్త. 1683

ఆ. వేదసార మిదియె విదితం బొనర్చెను, సత్యసార మరయ శమదమములు
శమదమవర్జితసిద్ధసారంబు మోక్షంబు, చదువు లేల? వేయు సాధ్యులార!, 1684

క. కర్మేంద్రియపంచకమును, నిర్మలత శమింపఁజేయు నిపుణుండెసుమా
ధర్మాత్ముఁడతఁ డెఱుంగని, మర్మంబులు లేవు లోకమాన్యుఁడతండె. 1685

క. వీతాఘుం డాతండె, నాతనికే బ్రహ్మవిద్య యలవడు సులభో
పేతంబై మేఘము లటు, శీతాంశునిభంగి స్వచ్ఛచేష్టుం డతఁడె. 1686

గీ. మనసుతుర్ల్గూడ్చి వాఙ్నియమంబుఁ గలిగి, వెలయునతనివశంబులౌ వేదచయము
తపము త్యాగము ధర్మంబు దమము శమము, నని మహాత్మమునీశ్వరు లనిరి మున్ను. 1687

గీ. నిందచేసినయాతండె పొందునింద, పడినయాతనిసర్వపాపంబు లెందు
నున్నపాపముల్ చాలవా? యూర కన్య, నిందఁ బొపంబు లింకను బొందవలెనె?

ఆ. కోపియైనవానిఘోరవర్తంబును, జపము తపము మఱియు శ్రాద్ధకర్మ
దానయజ్ఞకర్మ లౌను వ్యర్థంబులు, కోప మంతదుష్టగుణము లేదు. 1689

ఆ. పలుకకుండుకంటెఁ బలుకుటయే మేలు, పలుకునపుడు నిజమె పలుకవలయు
నిజము పలుకునపుడు నిరుపమధర్మమా,ర్గమునఁ బలుకవలయు సముచితముగ. 1690

ఆ. ధర్మభంగిఁ బలుకుతరుణంబునం దది, యఖిలజనులకును బ్రియంబు గాఁగఁ
బలుకవలయు నిట్లు పలికిన మెత్తురు, దేవతాగణంబు పావన మని. 1691

క. శమదమయుతసత్యంబే, క్రియము క్తిపథంబు నందఁగా నిచ్చెనయా
విమలజనంబులసాంగ, త్యమె శమదమములను గూర్చుఁ దథ్యం బిలలో. 1692

క. ఈనిఖిలజగము కన న, జ్ఞానముచే నావృతంబు నరుఁ డీర్ష్య గనం
గానె పరికాశము దవ్వగు, నూనన్ లోభంబు మితుర్ లుండరు క్షణమున్. 1693

క. సంగముచే నరకంబగు, సంగవిహీనతను మోక్షసంగతి కలుగున్
భంగపడక పాఱ్జుం డు, త్తుంగాత్మజ్ఞానవార్ధిఁ దోఁగి సుఖించున్. 1694

చ. అమరత బ్రాహ్మణుండు కను నధ్యయనంబున నే; నరుండు శే
ష్ఠము నగునిష్ఠఁ బెంపెసఁగి సాధు వనంబడు; వాదబుద్ధి నిం
ద్యమును నసాధుదుర్యశము నాక్షణమం దె నరుండు కాంచు; నౌ
చమును ద్యజించి భీతిలుచుఁ జా వన భూసురుఁ డందు మర్త్యతన్. 1695

క. అన సాధ్యులు సంతోషం,బును గాంచి విరించి మిగులఁ బొగడుచుఁ జని రం
చును భీష్ముఁడు చెప్పంగా,విని ధర్మజుఁ డడిగె సాంఖ్యవిధ మెఱిఁగింపన్. 1696

—: యోగసాంఖ్య స్వరూపనిరూపణము :—

క. అరయఁగ యోగము సాంఖ్యం, బిరు తెఱఁగు లటందు్ కాని యెంచిన మదిలో
నిరు తెఱఁగు లొక్కటే యని, పరమార్థము నొక్కటగుట భావింతు సదా. 1697

ఆ. పరగ యోగిజనులు పత్యక్ష హేతువా, దులు సమస్త శాస్త్రవిలసదర్థ
నిపుణు లరయ సాంఖ్యనిష్ణాతు లగువారు, లక్ష్య మొకటె యుభయులకుఁ గనంగ.

గీ. భూతదయ వ్రతనిష్ఠయు భూరిశౌచ,ముభయులకుఁ దుల్యములు; యోగవిభవమునను
రాగమును ద్వేషమును గెల్చు యోగి యట్లె,కామగుణమును గనఁడు యోగవశస్థ.

క. గాలమువకుఁ దగులక ఋషి, మా లలి వలఁ ద్రెంపివై చి యడవిమృగంబున్
లీలన్ దిరిగెడుగతి యో, గాలంబన యోగి గెలుచు నఖిలదురితముల్. 1700

ఉ. యోగబలంబు పెంపుఁ గననోపనియోగియు వారిరాశిసం
యోగమునన్ జరింపఁగననోపనిచేఁపయుఁ దన్నుఁ బట్టుప
న్నాగము వమ్మిచేయఁగలనై వుణి లేనిమృగంబు నాశమౌ
నేగతినై న యోగమును వృద్ధి నొనర్పఁదగున్ వ్రతంబులన్. 1701

ఆ. అల్పవహ్నికణము లడఁగు నింధనములఁ, బ్రజ్వలించునగ్ని ప్రజ్వలించు
నల్పయోగమడఁగు నరివర్గమున వృద్ధి, నందు నియమనిష్ఠ లతిశయింప. 1702

ఆ. బలము లేనినరుఁ బ్రివాహంబు లోనికి, నీడ్చునట్లు వృద్ధిహీనయోగి
నంతరరులు విషయచింతలు దిగలాగు, భ్రష్టుఁ డగు నతండు పలువిధముల. 1703

క. సెలయేటినీటిజాలును, బలవారణ ముడ్డగించుపడువున యోగీం
ద్రులు గెల్వఁగఁ ద్రు విషయం,బులబలమును యోగబలముపొల్పున లీలన్. 1704

క. యముఁ డడలు మృత్యుదేవి భ, యముఁ గను వ్రతనియమయోగ మందినమహనీ
యమునిం గనుఁగొంటకు స్వే, చ్ఛముగా నతఁ డెందునై న సంచారించున్. 1705

క. ఒకవరి భోగంబును వే, ఱొకవరి వై రాగ్యవృత్తి నూనుచుఁ దపమిం
కొకవరి చేయుచుఁ గడుఁ దగు, లక దేనిని యోగి మను విలాసము గాఁగన్. 1706

ఆ. స్థూలయోగ మిదియు సూక్ష్మయోగము విను,యోగలక్ష్య మరయ భోగమగునె?
మోక్షపదవి లక్ష్యము తలంపఁగా యోగ,మునకు దాని యోగి పొందితీరు. 1707

క. తలవయిని నీటికుండలు, లలిఁ జంకను జంటిబిడ్డ లాలించుచునే
కలకంఠి మోచి దృష్టిని, నిలిపెడుగతి యోగి దృష్టి నిలుపును ముక్తిన్. 1708

క. రథమునఁ గలవానికిసా, రథివోలెను నావసాగరము దాఁటెడియా
పథికునకుఁ గర్ణధారుని, విధమున యోగంబు మోక్షవిధి జీవి కిడున్. 1709

ఆ. ఆత్మ యుండుతావు లరయంగఁ దల నాభి, హృదయ ముఖము చెవులు నీపెడ మఱి
యా పెడయును నందు నారసి యాత్మను, యోగి లీనమగును వీగు భవము. 1710

క. జలమాత్రిమ్మే కొని యాఁ, కలితీరఁగ యోగి బలము కలిగి చరించున్
తొలఁగించుకొని సమస్తము, విలసిలు ధారణను దన్ను వీక్షించుచునే. 1711

క. అతికష్టం బగుధారణ, మతి నిలిచినయోగి చాల మహనీయుండౌ
నతనికి వలసిన దేమియు, నతిశయ మిఁక లే దతండె యాత్మస్థితుఁడౌ. 1712

గీ. సర్వసంగపరిత్యాగసముపలబ్ధ, శాశ్వతానందవార్ధినిశ్చలత నుండు
యోగి కిఁక లేవు జన్మమృత్యువులు రాగ,రోగభోగసుఖంబు దుఃఖాగమనము. 1713

క. గుడి గుహ యాతఁడు పాదము, లిడుతావులు నదులయొడ్డులే ద్వీపములే
కడు నతనికేళివట్టులు, విడువని పరిశాంతి యతనివెంటనె యుండున్. 1714

క. ఎవసియెడ నతఁడు విముఖుం, డవు నాతని బట్టి పీల్చునతిదుఃఖము లే
వ్రీవిమలునెడ సుముఖుఁడొ వా,ని వరించుశుభంబు లతఁడె నీలగళుండౌ. 1715

క. అగణితవిభునారాయణ, నిగదిత మిది సర్వశాస్త్రనియతము యోగ
వ్రీగతి నిటు తెలిపినాఁడను, సుగమత సాంఖ్యంబుఁ జెప్పఁజూచెద వినుమా. 1716

క. అతులకపిలాదికమహా,మతు లిది నిగదించినారు మాన్యం బిది నీ
వతినిష్ఠ వినుము దీనిని, మతిమంతుఁడవై గ్రహింపుమా సారంబున్. 1716

చ. స్థిర మగుజ్ఞానయోగమున దివ్యమహత్త్వముఁ గాంచి దానిచేఁ
గర మెఱుఁగంగనౌ విషయకల్పితగాఢవిషాదవేదనల్
నరమృగసిద్ధకింపురుషనాకనివాసులభేదరీతులన్
సురుచిరభంగిఁ బోవిడువఁజూచుట కవ్వి యెఱుంగఁగ నగున్. 1717

చ. జను లెవరైన నాయు వతిచంచలమే యని సౌఖ్యదుఃఖముల్
పనుపడుఁ గాలవృత్తి నని కర్మవిధంబులు చూడ నిట్టివే
యని నిగమప్రసిద్ధ మగునట్టివి పెక్కు లటంచు సర్వమున్
గనఁ దిగుణాళి బుద్ధి గను కల్పితవర్తన లంచుఁ గాంచుచున్. 1718

ఆ. చిత్తశాంతి దేనిచేతను బోసిక, ప్రకృతివికృతు లెన్నఁ బదియునాఱు
ననియుఁ బ్రకృతి స్థాన మాత్మ్మన కని యాత్మ, వీని కెల్లఁ బరమె యీ ననియును.

క. విమల మగునాత్మ దగురూ,పముఁ గనఁ దేజోమయంబు పరగు నది ద్విధా
తమి మెయి విషయంబుల మ,గ్నమగున దొకటి తటస్థత గను నన్యంబున్. 1720

క. ఒకచే యగు వాయువు దా,నికిఁ గల్గెను బంచరూపనియతియు నవ్వా
నికిఁ బ్రాణాపానములును,ద్రిక మన్యము నైనపేళ్లు తెలియంగఁబడున్. 1721

క. వీనివివేకము తెలిసిన,వానికి నగుఁ జిత్తశుద్ధి వాని కదే సం
ధానం బాత్మపదార్థము,తో నిలుపును వాఁడె యున్నతుం డగు ముక్తిన్. 1722

మ. పదిమాసంబులు మాతృకుక్షిఁ బడి నైఁవన్ లేనిదుఃఖంబు లా
పదలం గాంచుట యెంచి యీపయిని భూపాతంబుకష్టంబులన్
మదిలోఁ గాంచి విమూఢబాల్యదశ నానాద్వేషరాగాదులున్
ముదిమిన్ గల్గుమహార్తులున్ దలఁపఁగా ముక్త్యాశ కల్గుంగదా! 1723

ఉ. పొందు సురత్వమున్ నరుఁడు పుణ్యము లెన్నియొ చేసెనేని తా
నందు నరత్వమున్ సమములౌ సుకృతంబులు పాపముల్ గొనన్;
చెందును పాపసంతతులచేతఁ బశుత్వకృమిత్వజన్మముల్;
ర్గిందుగ సౌఖ్యదుఃఖములఁ గాంచుట కియ్యవి సంభవించెడున్. 1724

ఆ. క్షణములోన కలిగి క్షణములోఁ బోయెడు, నల్పసుఖముకోస మాసపడక
శాశ్వతంబు సుఖము సమకూర్చుమోక్షంబు,కోరుకొనుట మిగుల నేరుపుకద. 1725

ఆ. క్షయము వృద్ధి రెండు జనులకే కాదు చం, ద్రినకు నబ్ధి కింక ఘనుల కగుట
యెటోఁగి దుఃఖసుఖము లేతేరఁ గలఁగమి, పొంగకుండుబుద్ధి మోక్షమిచ్చు. 1726

చ. తనువునఁ గల్గుదోషములు తత్ క్షణికత్వము తద్వికారముల్
కనుఁగొని కోటి కొక్కరుఁడె కాంక్ష యొనర్చును మోక్ష మందఁగాఁ
జను వడిఁ దత్పథంబునను;సాంద్రితమంబు నహంకృతిన్ జనిం
చినయితరుల్ గ్రహింపరు విశేషవివేకవిముక్తిమార్గమున్. 1727

చ. తనువునఁ గల్గి మానవుని ధ్వంస మొనర్చెడిదుర్గుణంబులన్
వినుము వచించెదన్ భయము నిద్రయుఁ గామముఁ గ్రోధమున్ భుజిం
చినతరువాత నిశ్వసనచేష్టయు నన్నవి వీని నన్నిటిన్
జనుఁడు జయించుమార్గము వినంగ డె చెప్పెద స్పష్టమానటుల్. 1728

చ. భయము ప్రమాదహీనతను బాయును; నిద్రయు సత్త్వసేవచే
రయమునఁ బాఱుఁ; గామము కరంబుకు గోరిక లేమిచేఁ జనున్;
స్నాయయుత మాక్షమాగుణమునన్ గతమాను నితాంతకోపమున్
ప్రియమితసత్త్వభోజనము నిశ్వసంబును బాఱఁదోలెడిన్. 1729

చ. వరగు ననేకమార్గములు వైరిచయంబును దోసిపుచ్చునా
శ్వర మగుదేహపుంగుణము వారణచేయ వివేకసంపదన్;
పొరపడఁ డించుకేనియు ముముక్షువు పొందఁడు లోకవాసనల్
సురుచిర మోక్షపుండెరువు చూచుకొనున్ జనుఁ జేరు శీఘ్రమే. 1730

చ. కనబఁడునట్టిసర్వమును గల్పిత మే యగు విష్ణుమాయచే
జనులు జగంబు లన్నియును సంచలదంచితభిత్తిచిత్రముల్
కనుఁగొన ఫేనసన్నిభము లౌ జలబుద్బదముల్ వియత్పథం
బునఁ గనునై నశించు మెఱిపుల్ గద! ముక్తియె శాశ్వతంబగున్. 1731

సీ. ఇది సాంఖ్యమత మగు ముదమున దీనిని, నొకఁగా నెవ్వాఁడు స్వీకరించి
బాహ్యేంద్రియ వ్యాప్తిఁ బరమతపోదండ, మున నడఁగించుచు ముదితహృదిని
ప్రజ్ఞ యన్ చుక్కాని పట్టెడునాతని, యుత్తమసాహాయ్య మొంది మిగుల
దుఃఖోదకంబును దుష్టమృత్యుగ్రహ, గ్రాహంబును భయోరగంబు నగుచు

గీ. రాగవంక హింసావేగ రోగకశ్మ, లములఁ బృష్ణ లనుసుడిగుండములతోడ
విమలసుఖరూపబహుళరత్నముల నలరి, సత్యతీరంబుఁ గన్నసంసారవార్ధి. 1732

గీ. దాఁటగల్గినమహనీయుఁ దరణి తనదు, రశ్మిల వహించి మృదులమార్గమున నడపు
సూత్ర్యుఁడు సుగంధి శీతలసుఖకరుండు, సప్తమారుతశ్రేష్ఠుఁ డాజనుఁ గయికొని.

గీ. చేర్చును నభంబు,నథమును జేర్చునతని,రజమును,రజస్సుసత్త్వమున్ రయముమీఱఁ
జేర్చు, సత్త్వ మాతనిఁ జేర్చు శ్రీహరి నతఁ,డితనిఁ బరమంబునం జేర్చు హితమెసంగ.

క. అతఁ డందుఁ దన్మయుండయి, స్తుతముగ నమృతత్వమంది సొంపువహించున్
గృతకృత్యత” నని చెప్పిన, మతిమంతుఁడు ధర్మజుండు మఱి యడిగె నిటుల్. 1735

క. అతఁ డప్పుడు తనపూర్వ, స్థితిఁ దలఁచునొ తలఁప లేనిస్థితి నుండునొ నా
కతికృపఁ జెప్పు మనంగా, నతనికి భీష్ముండు చెప్పె నది యీరీతిన్. 1736

సీ. "ఇంద్రియంబు లెఱుంగ వేమాత్రమునుగూడఁ,బురుషుని-నింద్రియంబులు మనస్థ
ములుగాన-పురుషుండు పొడగను నింద్రియం, బులను మనస్సంగమునను ముక్త
సుస్థితిఁ గనకున్నచోఁ గన్నచోనైన, సరిసమంబులె యగుఁ బురుషునకును
శాశ్వతవిజ్ఞ తా స్వస్వరూపుండైన, పురుషుఁడు విషహీనభుజగములటు

గీ. లున్నయింద్రియనికరముఁ గన్ననేమి?, కానకున్న నేమి? సమంబె వాని కగును
సూక్ష్మరూపత నాతండు చూడఁగన్న, నిర్వికారుఁడెయ్యె యుండు నిత్యశాంతి. 1737

క. జీవుఁడు నారాయణుఁ డగు, నేవిధమున భూతగుణము లింపగుబుద్ధిన్
పావనమనస్సు వడఁచియె, కావున నాతండు పొందఁగనఁ డఘసుకృతుల్. 1738

క. పరమాత్మను బొందినయా, పురుషుఁడు పునరుద్భవింపఁబోఁ డేగతి న
వ్వరసుస్థితి మోక్షం బని, పరమాత్మజ్ఞాననిధులు పలుకుదురు కడున్. 1739

క. వరమాత్మజ్ఞానంబున, కురుయత్న మొనర్చువాని నొందును శాంతి
స్ఫురణము సాంఖ్యం బిది, పరిగణనీయంబు బ్రహ్మభాజనవిద్యన్. 1740

క. నదులకు సముద్రభంగిని, నిదియే గమ్యంబు కనఁగ నిలఁ గలసుగుణా
స్పదమతములకును వేదము, మొదలుగ విద్యలకు నెల్ల ముక్తిస్థితికిన్. 1741

ఆ. ఉభయవిధములైనయోగంబు సాంఖ్యంబు, నొక్కటొకటె పరమార్థ మొకటొకటె యవధి
యగుట రెండు నొకటొకటె యడుగకు మిఁక వేయి, యోగమన్న సాంఖ్యయోగమగును.

క. పరమావధిఁ జేరెడునీ, తెరువునఁ బోవుచును దారి తెగి తప్పిన యా
నరుఁ డిలయోగులవంశ, స్థిరుఁడయి మఱుజన్మ నైనఁ జెందును ముక్తిన్. 1743

క. మన సొకపరి యెవ్వనికై, నను నిందున తగిలెనేని నరుఁ డందును ము
క్తిని సట్టిదివ్యమార్గం, బును జూపెను హరియె మిగులఁ బూర్ణం బిదియా." 1744

మ. అనినన్ ధర్మజుఁ డాననంబున మహాహ్లాదంబు తోఁవంగ "జ్ఞా
ననిధీ! భీష్మ! మహానుభావ! నిను మాన్యశ్రేష్ఠవిప్రుల్ యతుల్
మునిమూర్ధన్యులు సంస్తుతింప విని మాపుణ్యం బగణ్యంబగున్
ఘనవంశోన్నతుఁ డీతఁ డంచు మిగులన్ హర్షింతు మత్యంతమున్. 1745

గీ. దక్షిణాయన మింత నంతంబుగాంచు, నవల మరణింతు వీవు మే మెవరిచేత
వినఁగలము వా గతీతమావిషయములను,ననుచు భయమందు చుందు మత్యంతముగను.

క. పరమప్రజ్ఞాభృతసుం, దరసందీప్తప్రదీపధారివి నీదా
వరతేజ మాశ్రయింతుము, కరుణన్ వినిపింపఁగదవె క్షర మక్షరమున్."

క. అని యడిగిన భీష్ముం డిటు, వినిపించెను బ్రీతిమీఱ "వెనుక వసిష్ఠున్
జనకుం డడిగెను నిట్లే,వినిపించిన దతఁడు నీకు వినిపింతు నిదే. 1748

-: క్షరాక్షర నిరూపణము :-

చ. పొలుపుగ నెల్లెడన్ నయనముల్ ముఖముల్ పదముల్ కరంబులై
చెలువలరారుచున్ గనక చెట్ట మొదల్ తుది మధ్య మెయ్యెడన్
వెలయుచు సంఖ్యయంబు మతి వృద్ధి యొకించుకయంతలేక సొం
పలరుచు నద్వయం బయినయాపరతత్త్వమె యక్షరంబగున్. 1749

ఆ. దానివలనఁ గలుగుతత్త్వంబు లిరువది, నాలుగును క్షరం బనంగ నొప్పు
వానిఁ దెలుపువాఁడ వీనులవిందుగా, వినుము తత్త్వమెల్ల విశదపడును. 1750

ఆ. అక్షరంబు వికృియం జెంద నావికృి,యకుఁ బ్రధాన మన్న యాఖ్య యలరు
నరయ నదియె ప్రకృతి యవ్యక్తమన నదే,యం దహంబు తత్త్వ మది కలుగును.

గీ. అందునుండి యహంకార మది జనించు, దానినుండియె పంచభూతములు కలుగు
నవియు శబ్దాదివిషయంబు లందు నిందికృి,యములు వదియు మనస్సును నంతఁ బుట్టు.

క. ఇరువదినాలుగు నగునివి, క్షరమనఁబడు నక్షరంబు క్షరముం గన దీ
యిరువదినాలుగు నగు న,క్షరమువిలాసములు తత్త్వజాలం బిదియా. 1753

క. ఈతత్త్వంబులు విజ్ఞా,నాతతగోచరము లవలిదగుతత్త్వము వి
ఖ్యాత మగునిరువదైదవ, దై తనరును నమృత మనఁగ నవ్యయ మనఁగన్. 1754

గీ. అది యవిజ్ఞేయ మకలంక మగు ననంత, మది చరించును గిృడ గుణాదు లంది
వివిధయోనుల జనియించి పరివిమల మగు,తనకు నెయ్యెడ బోధ మింతయును లేక.

గీ. త్రిగుణముల నాశ్రయించుచు నగణితమగు,భవపరంపరఁగనుచుఁ దత్త్వ మది తన్నుఁ
జూడఁగా లేక యా దేహసుఖములు గని, తన్ను దేహము గాఁగ నే తలఁచుచుండు.

క. ఆయాతనువులతోడను, నాయాబహుపుణ్యపాప మందుచు దానన్
హేయపుఁదిర్యగ్యోనుల, శ్రేయము గన కుద్భవించుఁ జెందును వ్యథలన్. 1757

ఆ. రంగు లేనియక్షరము శుక్లలోహిత, కృష్ణవర్ణ మందు నెసఁగుచున్న
త్రిగుణవశత వికృతు లగణితంబుగఁ గల్గఁ, బరమచిత్రమైనభంగి యిదియె. 1758

ఆ. గుణవిహీన మైన గుణముల నందున, క్షర మహాంకృతిఁ గని కరము దాని
విడిచి నిర్వికారవిమలప్రదీప్తిని, గాంచి వెలుఁగు ముక్తిగనుట యిదియె. 1759

ఆ. అప్రబుద్ధ మైనయక్షర మక్కటా!, తన్నుఁగనక తనువె తా ననుకొని
జపము తపము కృితువు సర్వ మన్యములను, జేసి సంకటములు చెందు మిగుల.

ఆ. చావు పుట్టువులును జరయును లేనట్టి, యక్షరంబు తనకు నరయఁ జావు
పుట్టుకయును జరయుఁ బొడచూపు నన మను, త్వంబునం దలంచుఁ ద న్నెఱుఁగమి.

ఆ. సాలెపురుగు తనదునూలితోఁ దనచుట్టు, గట్టిగాగఁ గూడుకట్టుకొనును
దనకుఁ దానె బంధ మొనరించుకొను నట్లె, యక్షరంబు గుణసమాశ్రయమున.

ఆ. తొలఁగ మేఘజాలములు విమలంబునై, నభము వెలయఁ బొలుచు శుభకరముగ
పూర్ణ చందురిఁ డట్లె పొలుచు నక్షరమును, గుణవిహీనమైనఁ గొమరుమిగిలి." 1763

క. అన విని జనకుం డిట్లని, మునివల్లభుతోడ ననియె ముదమున నాతన్
వినిపింపఁగదవె పురుషుఁడు, వనితయుఁ గూడంగఁ గలుగు వసుధన్ జనముల్.

ఆ. రక్తమాంసచర్మరాజి కాంతగుణమ్ము, లస్థి స్నాయు మజ్జ లగును బురుషు
గుణము లనుచుఁ జెప్పుఁ గొమరుగ వేదము, లితరశాస్త్రములును నిట్టివేళ. 1765

ఆ. ప్రకృతిపురుషులకును బరగుననోన్యరా,గంబు దాన నుద్భవంబు గల్గు
నెట్లు ముక్తికల్గు నింక వచింపుమీ, వెలుఁగుతత్త్వ మెట్లు విశదపడును?. 1766

చ. అనిన వసిష్ఠుఁ డిట్లనియె "నందఱు గ్రంథములన్ పఠింత్రు దా
నను ఫలమేమి వారలు కనంగనకున్నను నర్థబోధమున్ ?
సునిశిత మంతరార్థమును జూడనివానికి నెల్ల వ్యర్థముల్
కనుఁగొన యోగతంత్రపథగామిని సాంఖ్యమతంబు మిక్కిలిన్. 1767

గీ. అట్లె యోగంబు సాంఖ్యమతానుసారి,కాననే రెంటి నేకంబు గాఁగఁ గంద్రు
ప్రాజ్ఞు; లుభయంబునకుఁ దల్లి పరమవేద,మందుచే వీనికి సమన్వయంబు వలయు.

గీ. పొలుచుఁ బుంలింగ మట్లె నపుంసకంబు,నటియు స్త్రీలింగ మనునవి మహిఁ బ్రకృతికి
ఆత్మకును లింగ మనునదె యసలు లేదు,వేదజాలంబునం దిది విదితమగును. 1769

గీ. బీజ ముద్భవ మందును బీజమునను,దేహ ముద్భవ మా నట్లె దేహమునను
నింద్రియము లింద్రియంబుల నిట్లె యనసు,మనసునందున జనియించు మటియు వినుము.

గీ. బీజదేహేంద్రియమునోవిభేదము లవి,యాత్మకును లేవు నిర్గుణ మది తలంప
జన్మమృత్యుజరాజాడ్యరమధికములు,కర్మములు దుఃఖములు నాత్మ కన దెచటను.

గీ. గుణము లన్నియుఁ బ్రకృతివె కోటి యేల?,ఆత్మకంటవు త్రిగుణాదు లగయ నెట్లు
లేని దున్నది యగు?నిది జ్ఞాని కాంచు,నక్షరక్షరవిజ్ఞాన మతఁడె కాంచు. 1772

సీ. అక్షరక్షరముల కగు నన్యనామంబు, లేకం బనేకంబు నిట్లె దర్శ
నాదర్శనంబులు నపవర్గవర్గముల్, నిస్తత్త్వతత్త్వముల్ నెగడ నిట్లు
నప్రబుద్ధులు నేర రావంత తెలియుంగఁ, బూర్ణంబు గాఁగఁ బ్రబుద్ధు లెఱిఁగి
బుద్ధికిఁ బరమైనపూర్ణతత్త్వంబును, నాపంచవింశతి యైనదానిఁ

గీ. గాంతురు.వచింతు వినుము యోగం బనంగ,ధ్యాన మందుఁ బ్రాణాయామ మైన దొకటి
మటియు నేకాగ్ర మైనట్టిమహితచిత్త,మొకటి సగుణంబు నిర్గుణ మొకటి యగును.

సీ. హితమితభోజనాఽరతి సంగమున నింద్రి,యజయంబు శబ్దాదివిజయముఁ గని
బుద్ధియే సాధనముగఁ గొని మనసును, నాత్మయం దే నిల్పి యనవరతము
సంకల్పహీనత సమకూరునది యణు, వై నను మేరుతుల్యముగఁ గొనుచు
రేయింబవళ్లు నిర్వ్యరతి యోగంబును, సేవించుచును నాత్మ భావ ముంచి

గీ. పొందు నానందమునె యోగ మందు రిలను; సాంఖ్య మనఁగ నవ్యక్తంబు సకలమైన
ప్రకృతివిస్మృతి భూతాదిపంచకముగ, బుద్ధ్యహంకృతి యింద్రియంబులుగ మఱియు.

గీ. విషయములు గాఁగ నివియుఁ బురుషునివలనఁ,గలుగు నాతఁ డధిష్ఠాత గాఁగ నుండు
సృష్టి యనులోమమునఁ గల్గు నెల్లలయము,కల్గుఁ బ్రతిలోమమున నిదిగాక మఱియు.

క. జననలయంబులచేతను, దనకే యగు బహుత నేకతయుఁ జిత్రముగన్
కనుఁగొన జీవుఁడు క్షేత్రం,బును క్షేత్రజ్ఞుం డనంగఁ బొలుచు నతండున్. 1776

గీ. ప్రకృతి యన క్షేత్ర మనఁగ నవ్యక్త మనఁగ,సత్త్వమనఁబ్రధానంబనఁదత్త్వమొకటె
జీవుఁ డవ్యక్తపురమును జేరియుంట, పురుషుఁ డని యందు రాతని బోధయుతులు.

గీ. అరయ క్షేత్రంబు క్షేత్రజ్ఞుఁ డగును వేఱు,జ్ఞాన మవ్యక్త మే యగు; జ్ఞేయుఁ డనఁగఁ
బురుషుఁడుప్రకృతిత్రిగుణంబులరయఁ గాంచు,నిర్గుణుఁడుపురుషుఁడు;సాంఖ్యనీతియిదియె.

క. ఇరువదినాలుగుసంఖ్యను, గరమిట్టులు తత్త్వసంఖ్యఁ గని యూహింపన్
బురుషుండు తన్నుఁ దానే, యరయఁగఁ గైవల్యసిద్ధి యగు నిక్కముగన్. 1779

గీ. అపునరావృత్తిపద మని యందుఁ దీని, తత్త్వసంఖ్యయు నవ్రబుద్ధంబు దీని
నందుఁ క్షర మని పై తత్త్వ మైనవానిఁ, బురుషునిఁ బ్రబుద్ధు నందు రక్షర మటంచు.

క. ఈ తెఱఁ గెఱిఁగినవారలు, భీతిని గన రెందునైన వినుమీఁ నీకున్
ప్రీతిని విద్యావిద్యల, రీతుల వివరింతు నెఱుఁగ శ్రేయం బగుటన్. 1781

ఆ. విద్య యక్షరం బవిద్యయే క్షర మగు, జీవుఁ డక్షరంబు చెప్పెద వినుము
ప్రకృతిక్షరము రెంటిఁబలుకుదు రిఁకఁ గొంద,ఱిరయ క్షరము లనుచు నదియు వినుము.

గీ. ప్రకృతిగుణములుపొందుచుఁబరగునపుడు పురుషుననవచ్చుక్షర మని; పొలుచునపుడు
నిర్గుణంబుగ నవ్వానినే వచింప, వచ్చు నక్షర మని కనవలయు దీని. 1783

గీ. పరమసంబోధనంబున క్షరము వీడి, యక్షరం బగుఁ బురుషుండు; నక్షరమున
కవల షడ్వింశకం బన నలరు నొకటి, అందుఁ బరతత్త్వ మని దాని నాత్మవిదులు.

క. విమలము సనాతనము బు,ద్ధము మఱి యది యపరిమేయతన్ జెలువొందున్
సముచితగతిఁ గనుఁగొంచును,క్రమముగ నక్షరము క్షరముఁ గడు సులభముగన్.

గీ. దృశ్య మగుజీవ నదృశ్యమైన,యట్టిపరతత్త్వమును బ్రిహ్మనునఁగ నొప్పు.
ప్రకృతి నెవ్వరుఁగూడను బ్రిహ్మ మనరు, ప్రకృతిఁ దోలి తన్గనుజీవి పరముఁ గాంచు.

గీ. ప్రకృతి దొరగినయట్టికేవలుఁడు జీవి, తాఁ నె పరమని కనుఁగొని తన్మయత్వ
మునను వెలుఁగు నిరామయ మన ననంత,పద మనంగను నదియె పొందుదము దాని.

ఆ. నబువ యిది వసిష్ఠునకుఁ దెలిపె నతండు, తెలిపె నారదునకు దీని నతఁడు
నాకుఁ దెలిపెఁ బ్రీతి నీకు నేఁ దెల్పితి, నావసిష్ఠవాక్యభావములనె. 1788

క. పరమోత్తమతత్త్వంబును, గరమున్ విపులముగ నీకుఁగాఁ జెప్పితి నీ
వరసియె పాత్రితఁ జెప్పము, పొరపడి యన్యునకుఁ జెప్పఁబోకుము దీనిన్. 1789

ఆ. శమము దమము భక్తి సంశ్రియంబును వేద, తత్పరత్వ మెవఁడు తా వహించు
నతఁడె సుమ్ము పాత్రుఁ డన్యుఁ డపాత్రుండు, వాని కీయ కెన్నఁడైన దీని.

ఆ. వరులమాట కేమి పాటించి నీ విది, నిర్భయుండ వగుచు నెగడుమయ్య
అవని జనకుఁ డందె నతికృతకృత్యత, దీని నాచరింపఁబూను" మన్న. 1790

ఆ. సొంపుగాంచె ధర్మజుండు కరంబును,భీష్ముఁ డవలఁ జెప్పెఁ బ్రీతిమీఱి
"వసుధ నొక్కరుండు వసుమంతుఁ డనురాజు,జనకవంశ్యుఁ డలరు సద్గుణుండు. 1791

చ. వనమున కేఁగి వేఁటకును భక్తిని గన్గొనె సన్మునీశ్వరున్
వినతి యొనర్చి యాతనిని వేఁడుకొనెన్ భృగువంశ్య నాతనిన్
జనున కిహంబునన్ బరమునన్ హిత మెయ్యది చెప్పుమన్నఁ బ్రీ
తిని గని యాతఁ డిట్లనియెఁ దేటపడంగఁ దదర్థ మెంతయున్. 1792

ఉ. "భూతహితం బొనర్చుటయే భూరిసుఖప్రదమౌఁ గడుంగడున్
భూతగణాఽహితంబు పొలుపున్ జెఱచున్ వ్యథలెల్లఁ గూర్చు నే
రీతిని తృష్ణ చేసెనను శ్రేయము నాశమొనర్చుఁ దేనియన్
ప్రీతిని గ్రోలుతొందరను వెన్కఁ విపత్తును జూడ రీనరుల్. 1793

చ. తెలిసి సమస్తధర్మములు దివ్యమతిన్ గని జ్ఞాన మెంతయున్
కలుషము లీఁగి ధార్మికజనంబులసంగతి నందువానికిన్
గలుగుచు నిందు నందుఁ గడుగౌరవ మౌను నభీష్టసిద్ధులున్
వలుగతులన్ జనంబుల కవశ్యము ధర్మము జ్ఞానమున్ గడున్. 1794

చ. పలుకులు వేయునేల సలుపందగు విప్రులు కోరుకార్యముల్
కలిమినిబట్టి పాత్రుల కలభ్యపదార్థము లీయఁగా నగున్
తొలఁచుచుఁ గ్రోధకామములు దుఃఖము నందక యిచ్చి యున్నయా
వులకు రవంతయున్ ధృతిని బూని కడుంగడు సంచరింపనౌ. 1795

చ. ధృతి గనమిన్ మహాభిషుఁడు తీవ్రవరయంబున వీడి స్వర్గమున్
మతికలఁగన్ ధరం బడియె మాన్యత సర్వము కోలుపోయి యా
ధృతి నధికంబుగాఁ గనుట నెంతయుఁ దేలికగా యయాతి ము
న్నతిశయ మైనయాపద రయంబున దాఁటి సుఖంబు లందఁడే?" 1796

క. అన విని వసుమంతుఁడు తన,కును గలకామంబు మఱియుఁ గ్రోధగుణంబున్
వెనువెంట విడిచి ధృతిగొని,యనుపమముగ రాజ్యమేలి యండెను ముక్తిన్. 1797

-: జనక యాజ్ఞవల్క్య సంవాదము :-

క. అని మఱియును భీష్ముఁడు భూ, తనికాయముసృష్టి నిట్లు ధర్మజునికిఁ దె
లిపెను మున్ను యాజ్ఞవల్క్యుని, జనకుఁడు పరిశ్నింపఁ జెప్పఁజాలినరీతిన్. 1798

సీ. అవ్యక్తము మహ త్తహంకారమును బంచ, భూతములుం గూడి పొల్పుగనును
అష్టవికృతు లని; యందు మొదటిది త,క్కన్యముల్ వ్యక్తముల్; మాన్య! వికృతు
లరయంగఁ బదునాఱు; నవ్యక్తముననుండి, మహదాత్మ కనుట జన్మంబు ప్రథమ
సృష్టి యందురు; మలిసృష్టి యహంకార, మామహత్తుననుండి యురయనగుట

గీ. దానినుండి యాకాశాదిమానసంబు, కలుగుట తృతీయసృష్టి యాగతిని మనసు
నుండి జన్మించుభూతంబు లుండు నైదు, నాలుగవసృష్టి యిదియె యనం బరగును.

సీ. శబ్దాదు లైదు పంచమసృష్టి యందురు, శ్రోత్రాదు లైదును సొంపుమీరు
నాఱవసృష్టిగా; నగును కర్మేంద్రియం,బులును సప్తమసృష్టి పొలుపుగనును
ప్రాణవాయుపు సృష్టి పరగు నష్టమసృష్టి,గా; నన్యవాయువుల్ కలుగుట యగు
నవమసృష్టిగ; నిట్లు నవవిధసృష్టులు, నాచతుర్వింశతి యైనతత్త్వ

గీ. చయముఁ దెల్పితి నవ్యక్తసమయము విను, మగును పదివేలకల్పము లతనికిఁ బగ
లింతియే కాల మగు నిశ; యది గడవఁగఁ, బ్రికృతి సృష్టించు నోషధీరసచయంబు.

సీ. అవ్యక్తము హిరణ్మయాండంబునందుండి,పుట్టించు బ్రహ్మను భూతగణముఁ
బుట్టించు నాతండు పుట్టినయన్నిటి,కిని నీశ్వరుఁడు సుమ్ము మనసు మనసు
కుదియింప నన్నియుఁ గుదియించినట్లెయ్యెఁ, బ్రళయకాలవిధంబుఁ బలికెద విను
మవ్యక్తమును మఱి యాయహంకృతియును, పురుషు బోధించినఁ బురుషుఁ డపుడు

గీ. ద్వాదశాదిత్యుఁడై రశ్మితతులఁ బఱపి, సర్వభూతస్వరూపనాశన మొనర్చు
జలమయం బగుఁ బృథ్వి యాజలము లడఁగుఁ,దన్నుఁ గాలాబ్ధి మడియింప తదుపరి శిఖి.

క. అనిలునిచే మింగుడువడు, ననిలుని నాకసము మింగు నద్దానిని మిం
గును మనసు మనసు మింగును,గనఁగ నహంకృతియు దానిఁ గని యావెంటన్. 1802

క. లోగొను నవ్యక్తంబే, యీగతి నిశ గడవఁ గడచు నిట్లే మరలన్
సాగును సృష్టివినాశము, లేఁగిన విట మున్న చూడ నెన్నోమాఱుల్. 1803

సీ. అధ్యాత్మ మధిభూత మధిదైవతం బను, వానిని వివరింతు వరుస వినుము
పాదంబు పాయు వుపస్థ పాణియు వాక్కు, లనువాని నందు రధ్యాత్మము లని
క్రియముగా వానికి గంతవ్యమును మల, మానందమును కృతుల్ మానసీయ
వక్తవ్యములు నయ్యోఁ బరిగణింపఁగ నధి, భూతంబు లీక్రియంబునఁ నె యగును

గీ. వాని కధిదైవతంబులు వరుసగాఁగ, హరియు రవియుఁ బ్రజావతి యనిమిషపతి
యగ్నియును; నీవిధమున నధ్యాత్ములగుఁ, జక్షురాదిక మైనపంచకము కనఁగ.

సీ. రూపాదు లధిభూతరూఢంబు లయ్యెను, నధిదైవతము లయ్యె నర్కుఁ డాది
యగు దేవనిచయంబు; అగు మన మధ్యాత్మ,మధిభూతమో దాని కరయ నగును
మంతవ్యమే శశి మహితాధిదైవంబు;బుద్ధి యధ్యాత్మమై పొల్చు వినుము
బోద్ధవ్య మధిభూతము తలంప క్షేత్రజ్ఞుఁ, డధిదైవతమ్ము; అధ్యాత్మ మగు న

గీ. హంకృతి కనంగ నభిమానమాను తదధి, భూత మధిదైవతము శర్వుండునుమ్ము
చిత్త మధ్యాత్మమై యొప్పు నుత్తమాధి, దైవతమ్ము బ్రహ్మమ్మయి తనరుచుండు.

క. చేతయితవ్యమె దీనికి, ఖ్యాతం బధిభూతమనుచు నందురు పెద్దల్
ప్రీతి నిది తెలియువారికిఁ, జేత మగున్ శుద్ధ మందుచేఁ జెప్పటయున్. 1806

గీ. ప్రకృతి పురుషప్రకారంబు పలుకుదు విను, ప్రకృతిని త్రిగుణంబులు పట్టి పట్టి మిగులఁ
గోటివికృతరూపంబులు కొనఁగఁజేయు, నది యసంఖ్యాకరూపంబు లందియుండు.

క. వెలిఁగినదీపముచేతను, వెలుఁగనిదీపములు చాల వేలుం గోట్లున్
వెలుఁగుచు వ్యాపించెడుగతిఁ, గలుగుఁ బ్రకృతికి గుణములను గడురూపంబుల్.

గీ. చేతనము లేదు ప్రకృతికిఁ జేతనుండు, పురుషుఁ డెఱుఁగును బ్రకృతిని బురుషు నెఱుఁగఁ
జాల దింతయుఁ బ్రకృతి విశ్వంబులందుఁ,బురుషుఁ డెఱుఁగును దనకింకఁబరుఁడు లేమి.

క. పురుషుఁడు ప్రకృతిని నిల్చును, పురుషుఁడు ప్రకృతిని గొనును బూర్తిగఁ దనలో
నిరుగతుల నెట్టివికృతిని,బురుషుఁడు లవమైనఁ గానఁబోఁ డెయ్యెడలన్. 1810

చ. ఉదకములందు మత్స్యచయ ముండును వానికి బాధ కల్గునే?
పదులును వేలు వేలుగను వర్తిలు దోమ లుదుంబరంబునన్
కదలునొకో యుదుంబరము? కంజదళం బది నానిపోవునే?
యుదకములో నిటుల్ పురుషుఁ డుండియుఁ దాఁ బ్రకృతిన్ స్పృశించునే? 1811

చ. జగములయందు నెక్కడను సాంఖ్యశమంబగుజ్ఞాన ముండునే?
మిగుల బలంబు కల్గునొకొ మేదిని యోగబలంబు మించి? రెం
డుగఁ దలపోయు నజ్ఞుఁడు కడున్ నిజమెన్నఁగ రెండు నొక్కటే
సగుణము యోగమార్గ మది సాంఖ్యము నిర్గుణ మార్గమూఁగదా। 1812

సీ. పాదంబునందుండి ప్రాణంబు పోవుచో, యోగి చేరును విష్ణు వేగముగను
జంఘలనుండియే చన్నచోఁ ప్రాణంబు, వసువులనే యోగివరుఁడు చేరు
జానువునుండియే చన్నచో నాతఁడు సాధ్యలోకంబున సంచరించు
పాయువునుండి యాప్రాణముల్ పోవుచో భానులోకము చేరనౌను యోగి

గీ. గుహ్యముననుండి పోయినఁ గొమరుమిగిలి,వసుధఁ బుట్టును యోగియుఁ ప్రాణము లవి
యూరువులనుండి పోవుచో యోగి కనుఁ బ్ర,జాపతిజగంబు నేగతిఁ జనిన మేలె. 1813

సీ. సప్తర్షినక్షత్రసముదాయమం దరుం,ధతి కానరాకున్న మతికి ముక్కు-
గోడ కన్పడకున్నఁ గోమలపరిపూర్ణ,చంద్రుండు మలినమౌచంద మంద
నొక్కసంవత్సరంబుండునో యుండదో,యీలోననే పోవు నెట్టులైన
నత్యంత మగుకాంతి యలరిన నత్యంత,మగుప్రజ్ఞ కల్గిన నతఁడు నతఁడు

గీ. నాఱునెలలనె చనిపోదు;రర్కమండ,లమునఁ జందురునందు నడుమను దెఱపి
కానవచ్చినయాతఁడు గసిమసంగు, నేడుదినములలోననే గోడుగుడిచి. 1814

గీ. అగరువత్తులవాసన యలరునపుడు,మాంసవాసన కలిగిన మానవుండు
చచ్చు నాఱుదినంబులఁ జచ్చునపుడె;ముక్క్రాలినఁ జెవిదొప్ప మ్రొగ్గఁబడ్డ.1815

గీ. కన్ను లెఱుపెక్క నంగపుపన్నె మిగుల,నల్లఁబడుటయు రదములు తెల్లముగను
గనుట వై వర్ణ్యమును మృతిగనుట చెప్పు,మానవుఁడు కొన్నిక్షణములమాత్రయండె.

క. నడినెత్తి మ్రోఁదఁ బొగ లవి,యడరుట నిర్హేతుకముగ నస్రం బిడియున్
కడుఁ గాఱు చెడమకంటను, వడి మరణము కలుగుననుట భావింపనగున్. 1817

క. ఈగతులు తెలిసికొంచును,యోగంబును సాంఖ్యమూఁది యోగిప్రవరుం
డేగతిని నాత్మఁ బరమున,భాగంబుగఁ జేర్చి కాలవాహిని దాఁటున్. 1818

క. కాలమునకుఁ గాలుండై,యీలలి నాతండు గెలుచు మృత్యువు నంతన్
మేలై నయమృతపదమును,లీలన్ గైకొనుచు బ్రహ్మ లీలం గలియున్. 1819

—: యాజ్ఞవల్క్యుని తత్త్వమహిమాతిశయము :—

క. పర మెట్లు కలుగు నని జన,వర! యడిగితి విపుడు చెప్పువాఁడన్ వినుమీ
నిరుపమతపము నొనర్చితి,నరుదుగ శ్రీసూర్యదేవు నాత్మం గనఁగన్. 1820

క. ఆతఁడు ప్రత్యక్షంబయి,ప్రీతిని వరమిత్తుఁ గోరు వేగమె యనఁగా
నాతనికి ప్రమొక్కి కోరితిఁ,బూతయజుర్వేదమెల్లఁ బొలుపుగ నీయన్. 1821

గీ. "నోరు తెఱువుము వాగ్దేవిఁ జేరి నిన్ను,నావహించెద నని యుర్కుఁ డన్న నేను"
నోరు తెఱచితి వాగ్దేవి చేరె నోట,దేహమెల్లను మండెడుతీరు తోఁచె. 1822

క. సలిలముఁ జొచ్చితి నంతటఁ"గలవరవడకయ్య!విప్ర!కందువు చలువన్"
మెలమెల్ల ధృతిఁగనంగా,నలవడు సర్వంబు నీకు నమృతపదవియున్."1823

క. అన నల్లె క్షణములోనన, తనుదాహము పోయె శాంతి తత్పరమతినై
విన నిట్లు పలికె సూర్యుఁడు, "కనఁగందువు వేదశాస్త్రగతు లన్నింటిన్. 1824

క. వేదోపనిషత్సారము, నీదగు శతపథము పలుక నీ వోపుదు వా
మోదంబున మోక్షంబును, నీదుకరస్థంబె యూను నిక్కముసుమ్మా."1825

క. అని యాతఁ డస్తగిరికిని, జనఁ జేసి నింటికిని వచ్చి సమ్యగ్భక్తిన్
మనమునఁ దలఁచితి వాణిని, ననుపమరూపమునఁ దోఁచె నామెయు నాకున్. 1826

చ. పరిణవపురస్సరంబు లగువ్యంజనముల్ స్వరముల్ మహావిభూ
షణములు గాఁగఁ దోఁప నతిసన్నిధి మొక్కి యొసంగి తర్ప్యమున్
క్షణమున నామెకున్ రవికి శాంతము మానము నూని యున్నత
స్తనమును నేఁబదావిమలశాఖలతోడియజుస్సుఁ దాల్చితిన్. 1827

గీ. శతపథబ్రాహ్మణమహావిశారదత్వ, సంగ్రహగహ్యపరమార్థసారభంబు
నంది యమితంబు నైనయూనంద మంది, చెప్పినాఁడ విధేయు లౌశిష్యులకును. 1828

ఆ. శిష్యవరులచేతఁ జేయించు చధ్యయ,నంబు వాఙ్మయము బ్రహ్మంబునందు
వేదితవ్యమెఱుఁగ నేదియో యనుకొను, చుండ దయ విరోచనుండు చూప. 1829

ఆ. యోగసాంఖ్యరూప ముత్తమమార్గంబు, గోచరించె దేవుకూర్మికతన
విదితమయ్యెను తదుపేయ మావేదవే, ద్యంబు మిగుల సంతసంబు గంటి. 1830

ఆ. పిదప నొక్కనాఁడు విశ్వావసుండు గం,ధర్వరాజు వచ్చి తత్పరుఁ డయి
న న్నిరువదినాల్గు మిన్నప్రశ్నంబుల, నడిగి పిదప నొకటి యడిగె భక్తి. 1831

సీ. విశ్వం$_{1}$ బవిశ్వంబు$_{2}$ నశ్వంబు$_{3}$ నశ్వయు$_{4}$ మితుర్విండు$_{5}$ వరుణుండు$_{6}$ మేదినివయి
జ్ఞానంబు$_{7}$ జ్ఞేయంబు$_{8}$ కానంగ జ్ఞుఁడు$_{9}$నజ్ఞుఁ$_{10}$,డును'క'$_{11}$'తప'$_{12}$ 'అతప'$_{13}$యనఁగ నేమి?
సూర్యుఁ$_{14}$ డనంగను సూర్యునిమిత్రుఁవాఁ$_{15}$,డనఁగ నేమి? వచింపుమయ్య! నాకు
నేవి విద్యావిద్య$_{16, 17}$? లేది వేద్యం$_{18}$? బవే, ద్యం$_{19}$ బేది? స్థావర$_{20}$ మనఁగ నేమి?

గీ. "జంగమం$_{21}$ బన నేది? యెసంగుఁ జెపుము,అక్షర$_{22}$ క్షరము$_{23}$ లనాది$_{24}$ యనఁగ నేమి?
చెప్పు మాన్వీక్షకి$_{25}$ యనంగఁ జెన్నలరున, దేది? యని యాతఁ డడిగె నెంతేని శ్రద్ధ.

సీ. విశ్వమన్నది యేమెయి వినుము ముముక్షువు,లకు భయంకరమయి వికలము లగు
తనుజన్మమృతు లవి ధర్మంబులుగఁ గల,యవ్యక్త మయి మూలమైన ప్రకృతి;
త్రిగుణంబులను నది దీప్తమై మహదాది, కిచ్చు నాగుణముల నెంతయేని
పొలుపొందు నిర్గుణపురుషుఁ డవిశ్వమై, అశ్వాశ్వము లనంగ నగును బ్రకృతి

గీ. పురుషుఁడును; నల్లె మిత్రుండు పురుషుఁడగును,ప్రకృతి వరుణుఁడు;జ్ఞానము ప్రకృతి జ్ఞేయ
మగును బురుషుండు; అజ్ఞులన్నకూడఁ, బురుషుఁడే యగుసం దేహమును గనకుము.

గీ. 'క' పురుషుండు 'తపం' బనఁగానె ప్రకృతి, 'అతప' యనఁగను బురుషుఁడు నటు 'లవేద'
మనఁగఁబ్రకృతియు' వేద్యంబు'ననఁగఁబురుషుఁ,డల్లెప్రకృతిజంగమమునన్యపురుషుఁడు.

గీ. వేద్య మనఁగనే ప్రకృతి యవేద్య మనఁగఁ,బురుషుఁడని కొందఱందురు(కరమెఱుంగ
నగును నన్నియు నిట్టులే యగును ప్రకృతి,పురుషు లని యుభయంబుల సరణు లివ్వి.

సీ. ఆన్వీక్షకిని బట్టి యక్షయ మందురు,ప్రకృతిని ప్రకృతి యేపగిది క్షయము
నందదు గుణములే యందు సంక్షయమును, ప్రకృతిపురుషుల నీపగిదిఁ గన్న
నజము లవ్రణములు నక్షయంబు లతీంద్రి,యము లఖండత రెండు నలరునప్పు
డీజ్ఞాన మెఱుఁగంగ నెట్టివారికి నగు,నిది లేక వేదంబు లేల చదువ?

గీ. వేదవిద్య క్షరాక్షరభేదమెఱిఁగి,క్షరము విడిచి పట్టనగు నక్షరము దృఢత
పట్టి నిలుపంగఁ దగు నిష్ఠ బహువిధముల,నిలుప లేనట్టిచదువులు నింద్యములగు.1836

క. ఇరువదియైదవతత్త్వం, బరయఁగ నక్షరము దాని యందున మగ్నం
డరయును నిరువదియాఱవ, పరతత్త్వము నందుఁ గలియు భవ్యముగ తుదన్.1837

క. ఇరువదియాఱవతత్త్వము,పురుషోత్తముఁ డనఁగఁ బరమపురుషుఁ డనంగాఁ
బర మేశ్వరుం డనంగను,కర మొకటి నిరంజనంబుగాఁ దెలియు మిఁకన్. 1838

గీ. ప్రకృతి పురుషుని గనలేదు ప్రకృతిని గాంచుఁ,బురుషుఁ డతఁడు పరంబును నరయలేఁడు
పరము ప్రకృతిని బురుషుని నరయఁగనును,పురుషుఁడెటు చూడఁగల్గునో పరము వినుము.

క. చిరసహవాసము స్నేహము,కరమున్ మోహంబుఁ బెంపఁగాఁ గాలాబ్ధిన్
మరఁగి యహంకృతి మమతలఁ,బురుషుఁ డె తాననును బ్రకృతి మూఢం బగుటన్.

ఆ. ప్రకృతి పురుషుఁ డనెడివికృతభావము వీడి,నీటియందుఁ జేప నిలిచినట్లు
ప్రకృతియందు నున్నఁ బ్రకృతి నంటక తన్నుఁ,జూచువాఁడు మోక్షసుఖము నందు.

ఆ. జననమరణదుఃఖసంసృతిభయమున,యోగయుక్త సాంఖ్యయోగముఁ గని
నిర్మమత్వ మంది నిర్భయులయి పరం,బరయఁ గలరు నందియంబు లేదు." 1841

క. అన విని విశ్వావసుఁడును, చనియె నమస్కృతులొనర్చి సంస్తుతిచేయం
గని యాజ్ఞవల్క్య విజ్ఞతఁ,గని పొంది యమందసుఖము జ్ఞానముచేతన్. 1842

ఆ. యాజ్ఞవల్క్యా, డిట్టు లనె జనకునితోడ,"నింతకంటె జ్ఞాన మేమి లేదు
దీన జన్మమృత్యుదీనత్వము నశించు, సాంఖ్యపథమె మిగుల సంస్తుతంబు. 1843

ఆ. శ్రద్ధ ముఖ్య మిట్టి జ్ఞానంబు నొసఁగంగఁ,గై కొనంగ శ్రద్ధఁ గననివాని
జన్మమృత్యువు లవి శ్రద్ధావిహీనునిఁ, బట్టి పోదువు వానిఁ గట్టికుడుపు. 1844

గీ. జ్ఞాన మందనివానికి జన్మమృత్యు,జరలు తొలఁగవు కర్మవశంవదుఁడయి
యింక నింకను నవి గని యింక నింక,నేడ్చు జ్ఞానికి మోక్ష మెంతే లభించు." 1845

క. అన విని జనకుఁడు పొంగుచు, మునివల్లభు వీడుకొలిపి ముదమున నుండెన్
వినుతం బగుజ్ఞానముఁ గను,జనునకె యానంద మరు విషాదము తొలఁగన్. 1846

ఆ. యాజ్ఞవల్క్యమౌని యద్భుతవిజ్ఞాన, వాక్యజాలము విని వాని నాచ
రించి బ్రహ్మసుఖముఁ గాంచు మన్నను భీష్ము,తోడ ధర్మజుండు వేఁడి యనియె. 1847

ఆ. "కలిగె సంశయంబు గార్హస్థ్యధర్మంబు, విడువకుండ మోక్షవిధముఁ గనఁగ
నానె?" యనిన భీష్ముఁ డాతని కిట్లనె, వినుము పూర్వగాథ విశదపడును. 1848

-: జనకసులభా సంవాదము :-

చ. చెలఁగుచునుండు నొక్కవిదుషీమణి మున్ సులభాభిధానయై
వెలయును యోగవిద్య శ్రుతివీథుల నామె చరించె జ్ఞానపుం
గొలఁదు లెఱింగె నొక్కపరి కోరెఁ బరీక్ష యొనర్పఁగా సుని
శ్చలమహనీయునిన్ జనకు సంతసమారఁగఁ జేరె నాతనిన్. 1849

చ. అనితరగాఢదీక్ష నియమాదులఁ జిక్కనబక్కదేహ మా
వనితయు దాఁచి యోగబలభాగ్యమునన్ సుకుమారరూపమున్
గొని చనుదెంచి చూచి జనకున్ హృదయంబునఁ జొచ్చె నాతఁ డా
మెను గడు గౌరవించిన సమీపసుఖస్థితి నుండి యామెయున్. 1850

చ. వలపులు గొల్పుచూపులను వానిని జూచిన మందహాసమున్
కనఁబడ నాతఁ డిట్లనియెఁ "గాంత! యెవర్తుక వీవు? నీకు నే
పని యిట? యెందుఁబోవుదువు? వల్కుము నిక్కము దాఁప కేమియున్
వినుము వచింతుఁ బంచశిఖివిశ్రుతశిష్యుఁడ శిక్షితుండనై. 1851

గీ. సాంఖ్యమును యోగమును పృథ్వీచక్రపాల, నం బనంగను మూఁడుమార్గంబులందు
ముక్తసుస్థితి నడచుచు మోక్షధర్మ, ములను బాటించుచుంటిని కలువకంటి! 1852

గీ. ముక్తిలభియించు వైరాగ్యమూలమునను, కన విరాగము సుస్థిరజ్ఞానలబ్ధి
మవి చెలంగెడుబుద్ధి నే నంది యింట,ద్వంద్వములు గెల్చి నిస్సంగితన్ జరింతు.

గీ. మంచి చందునచర్చ గావించునతఁడు, కత్తి మెడవైచి ఖండింపఁగడఁగునతఁడు
సరిసమానులు నాకును; స్వర్ణ లోష్ట,ములు సమానము నాకును బూవుఁబోఁడి! 1854

ఉ. జ్ఞానము కర్మ మీయుభయసంగమమార్గము మూఁడు వి
జ్ఞానులు ముక్తిమార్గములుగా వచియింతురు కాని నాకు నెం
తేని తృతీయమార్గమె మదిన్ దలఁపన్ సులభం బటంచు సు
జ్ఞానులు మద్గురుల్ పలికినారు పరిశస్త మదే నిజంబుగన్. 1855

క. కని కీడు గృహస్థాశ్రమ,మున దానిని వీడి యన్యమున్ జేరంగన్
మనమునఁ గలవల పుడుగునె?,కన ద్వేషము మొదటిదానఁ గడుఁ దవ్వగదే! 1856

క. కాషాయవస్త్రధారణ, నేషణములు తొలఁగునొక్కొ ? యిఁక రుద్రాక్షల్
భూషలు దండకమండలు, వేషము ముక్తి పరిదంబె? వెట్టుల కకటా! 1857

ఉ. లింగము దాల్చినంతటనె లీలగ ముక్తి సరోజనేత్రి యా
లింగన మిచ్చునే? గొడుగు లీల ధరించిన ముక్తి యబ్బునే?
సంగము లెల్లఁ గోసి కడు జ్ఞానము కాంచినఁ గాక నేను నో
యం గనినాఁడఁ బ్రిజ్ఞ యనునట్టియసిన్ బహురాగబంధముల్. 1858

ఉ. నన్నుఁ బరీక్ష చేయ లలనా యిటు వచ్చి మనంబుఁ జొచ్చి యా
యన్నువచూపు చూచెద వహా! తగునే ననుఁ గూడుకోర్కె? యో
యన్నులమిన్న! బ్రాహ్మణివి యీవయి భర్త గలట్టిదానవున్
సన్నుత యోగినీమణివి జారసుఖంబు రుచించుదానవే? 1859

ఉ. మేలిమిభార్య గల్గుగృహమేధిని నేను నితాంతనిష్ఠతోఁ
గాలముఁ బుచ్చుచుంటి నెఱుఁగన్ మును దోష మొకించుకేని యీ
జాలము పన్ని న న్నెలువఁజాలవు బేలవు లీల కిట్లు నా
పాలిటిరాగలక్ష్మి వటు వచ్చితి దాఁచి భవత్స్వరూపమున్. 1860

క. కక్కటితిపని యొనర్చిన, నిక్కడ మన మాయఘంబు హేయంబుకదా
నిక్కము దోషము నీదగు, నక్కట! స్వేచ్ఛం జరింతురా మగువ లెటన్? 1861

ఆ. దాని కేమిలే లతాసమానాంగి! నీ,యందచందము లిటు లబ్బురములు
యీవనంబు చూతమా పొంగిపొరలెడు, యోగ మెట్టు లబ్బెనోసి! తెలుపు." 1862

క. అన విని యిట్లనె సులభా, వనితామణి "యెవ్వఁడైనఁ బలికినపలుకుల్
వినువానికిఁ గని మాటా,డినవానికిఁ గూర్పనోఁ గడిందిహితంబున్. 1863

క. నీమాటలు నీకే హిత, మౌ మాకు హితంబుగా వహా! బాలికలే
యీమాదిరిపలుకుదు రీ, మామాటలుకూడ వినుము మనుజాధీశా! 1864

సీ. పలుకు పల్కఁగ నేఁ జిలుకంగవలయును, పలుకరు నోటికి వచ్చినట్లు
పాఁజ్ఞులు; వారల వాక్యంబునకు నుండు నైదు లక్షణములు; నవి వచింతు;
నవశబ్దదోషముల్ నవబుద్ధిదోషముల్, పరిహరింతురు వారు వాక్యములను
గుణము లెన్మిదియును గూర్తురు వాక్కున, వీని వచింతును వినుము జనక!

గీ. ఐదులక్షణము లెవన్న నగును సౌక్ష్మ్య,సాంఖ్యములు కృమంబును సునిశ్చయము మఱి ప్ర
యోజనంబును మాటల కొదవు వేఱు, వేఱయినయర్థములు వాని విజ్ఞతమెయి.

చ. కరము గ్రహించి బుద్ధిబలగౌరవముం బ్రకటించు టేసుమా
పరగును సౌక్ష్మ్యమై; గుణము పైఁ గనువచ్చెడిదోషమున్ వరం
పరగ నెఱింగి దోషము నివారణచేయుట సాంఖ్యమౌను; సుం
దరముగ ముందువెనుకలను తద్జ్ఞతఁ జేర్పఁ గ్రమం బనం జనున్. 1867

చ. అరసి త్రివర్గమున్ బలుకునయ్యది యియ్యదె యంచుఁ జేసి స
త్వరమగునిర్ణయంబుఁ బ్రియతన్ బ్రకటించుట నిశ్చయంబగున్
కర మగు దుఃఖ మిచ్చ నధికం బగు ద్వేషము చేత నట్టి భీ
కర మగుదుఃఖమున్ దొలఁచుగట్టిపరిజ్ఞ పరిమోజనం బగున్. 1868

సీ. కఠినంబు లైనయక్షరములు లేకుండ, నర్థంబు చెప్పెడి యనువునందు
విముఖంబు లైనపదములు లేకుండఁగా, ననృతంబు కానట్టియవియుఁ గాఁగ
ధర్మార్థకామనింద్యంబు గాకుండఁగాఁ, గడునొప్పుచుండి వ్యాకరణమునకుఁ
గొఱఁత యేవిధమునఁ గొననట్టిదియుఁ గడు, నల్పాక్షరంబు గానట్టిదియును

గీ. అక్రమత లేనిదియు లక్షణాన్వితయును;, గానిది నిరర్థకంబు సకారణంబు
క్రోధ కామ భయాదులఁ గూడనిదియు, ధైర్యమునఁ బల్కని దనర్హతం గననిది.

గీ. లజ్జచేఁ బల్కనదిగాక లాభదృష్టిఁ, బల్కనదికాక పరిబలగర్వంబుచేతఁ
బల్కనదికాక చెప్పెడివాఁడు వల్క, వాఁడు వాక్యము పూర్ణమై వఱలవలయు.

క. ఒరు లెవ్వారు విన్నను నే,కరణిని నిందింప వలనుగానట్టిదియై
పరగన్ వలయును వాక్యము, తరమా నిర్దుష్టభంగిఁ దగఁ బల్కఁ టనన్. 1871

మ. జతుకాష్ఠంబులభంగిఁ బాంసుజలముల్ చందంబునన్ సర్వభూ
తతతిన్ పొందుగ నుండునింద్రియములున్ తత్పంచభూతాళి యం
చితమానట్టిమనస్సు బుద్ధి యిటులన్; జెప్పంగ సాధ్యంబుకా
దితరం బెయ్యది యిందు దేనికిని కన్నే కంటినిం జూచునే? 1872

గీ. పరిగణింప నెవ రెవరివారు కారు,అన్నియును గూడి దేహమే యైనఁగాని
యెదియు నొండొంటిఁ జూడఁజాలదు కనువని,కన్ను రూపము కాంతియుఁ గలిసి చేయు.

సీ. జ్ఞానేంద్రియంబులుఁ గర్మేంద్రియంబులు, వనిచేయఁ జూచెడు మనసు; బుద్ధి
సందేహ మడఁగించి సరిగా విషయమును,గ్రహియింపఁజేయు; పైఁ గలుగుగుణము
సత్త్వంబు ప్రాణుల స్వల్పాధికతఁ జెవ్వ,అగు నహంకార మే యవలిగుణము
అభిమాన హేతు వియ్యది పూర్వవాసనఁ,గామగుణంబుగాఁ గందు జెటిఁగి

గీ. యెల్ల జగమును నిర్జించి యెసఁగు నిదియె,అవ్వలి దవిద్య దాననే యగుచునుండుఁ
బ్రకృతి వ్యక్తి భావము లవే వానినంద్రు,మాయయుఁ బ్రకాశ మనియును మఱియు వినుము.

గీ. ద్వంద్వము లనంగ నొప్పు నవ్వలిగుణంబు,కాల మన్నది యన్నిటికన్నఁ బయిది
పంచభూతము లునికియు వఱలమి నది,కలిసి యిర్వదియే డగుఁ గన గుణములు.

క. ఇవి కాక విధియు శుక్లము,నవలన్ బల మనఁగ మూఁడు నలరుచునుండున్
కవియ నివి వెసి ముప్పది,యవు గుణములు వీనిఁ గళలు నందురు పెద్దల్. 1876

క. ఈముప్పదికూడిన దే,యీమానవదేహ మరయ నిందే నెవతెన్
భూమీశ! తెలుపుమయ్యా,యే మైనను ప్రకృతికార్య మిందఱికదా. 1877

క. తెలియఁగఁ బురుషునివీర్య,స్ఖలనంబయి కాంతయోనిసంజనితంబై
తెలియంబడు శోణితమును, గలిసి యగున్ గలల మనెడిగణ్యావస్థన్. 1878

క. అందుండి బుద్బుదంబును,నందుండి జనించుఁ బేసి యవయవములు తా
మందుండి పుట్టు రోమము,లందుండి జనించు నఖము లదియే రీతిన్. 1879

క. నవమాసాంతంబునఁ బు,ట్టువు గని లింగమునఁ బురుషుఁడున్ స్త్రీయనుభే
దవిశిష్టతఁ గను వృద్ధిని,దివసము దివసమున మార్పు తెలియక కనుచున్. 1880

క. పరిణతి నందెడి దేహము,స్థిర మొకొ?యశ్వంబు పరువుతీసెడిభంగిన్
చరచర దేహము మార్చును,కరము ప్రధానంబు తెలియఁగా నగు నిదియున్. 1881

క. "కాంత!యెవర్తుక వీ"వని,చింతింపక యడుగ నింత చెప్పఁగవలసెన్
వింత యగునీదుజ్ఞానం,బెంతయొ తెలియంగవచ్చె నెవ రెవ్వారల్?. 1882

క. నీదేహం బీదేహం,బే దేహంబునను జూడవే దేహ మటే
నీదేహం బీదేహం, బే దేహంబునను నాత్మయే చూడవొకో? 1883

క. చూచినచో నిఁక యడుగఁగఁ,దోఁచునె చూడమిని నడుగుదోష మిఁకేలా?
నీచతురత తెలిసె నిదే,యేచి వచించితివి ముక్తి నెసఁగుదు ననుచున్. 1884

చ. తెలియఁగ లేక కర్మములతీరు స్వరూపము తత్త్వ మింతయున్
పలికితి వీవు ముక్తుఁడను భామిని!యంచు నిదేటిముక్తి? ని
చ్చలును సమస్తమందు సరసం బగుచున్ సమమైనభావమున్
గలిగి చరింపఁగా వలదె?కాక లభించునె ముక్తసుస్థితుల్?. 1885

గీ. దోషయుక్తి వహించి ముక్తుండ వగుట, కేల యత్నము లింక? నేలీలనైనఁ
బథ్య మెఱుఁగక చేయు చపథ్యములను, నుండు గొన వ్యాధి యెట్టులు మాను నింక?

క. కొలఁదియెఱుంగక నీగురు, వులనామముఁ జెప్పి యేమి పొందితివయ్యా
వలదే ప్రశాంతి యంతటి, యలఘుమహామునులశిష్యుఁ డగువాని కహా! 1887

క. కలిగిన నీకుఁ బ్రశాంతియె, కలఁగుదువే నేను జొరఁగ గాఢముగ హృదిన్
వలపైనను గిలపైనను, గలఁగునె నిరపేక్షుఁ డైన జ్ఞాని తలంపన్? 1888

ఉ. సొంపుగ ముక్తమానసము శూన్యముగాఁ జెలువారు నట్టిశూ
న్యంపుస్థలంబులన్ యతు లయాచితులై నిలుపంగఁబోదు చే
వంపుస్థలంబులన్ నిలువ వాంఛయొనర్పక యందుచేత నే
నింపుగఁ జేర నీహృదిని నెంచితి తప్పుగ దాని నజ్ఞతన్. 1889

గీ. చేయి చేయి కలుపలేదు సిగ్గుపడఁగఁ, గటకటంపడ నేలయ్య కాలు పెదవి
తగిలెనా నీకు? నిరపేక్షత యిది యొకొ్కఁ?, అహహా! నీజ్ఞాన మేమందునయ్య! జనక!

ఉ. కక్కసితింబడంగ నెదొ కందు వటంచును నిందచేసినా
వికృడ నింద యుండ నిసిసి! పరదోషపరాయణత్వమే
యొక్కటి గొప్పగాఁ దలఁచితో జనకా! మఱి నీ గభీరతాగుణం
బెక్కడి కేఁగె నయ్య నృపు లీగుణమున్ త్యజియింతురే ధరన్? 1891

క. స్త్రీపురుషుల మగునానీ, యాపొత్తు సభాస్థలంబునం దిట్లు కటా
యేపురుషుఁ డైనఁ బల్కునె, యేపనిచేసితిని నేను నింతకు నీతో? 1892

ఆ. తామరాకుపై నుదకబిందువట్టులు, నీమనస్సులోన నెగడియుంటి
నంటి ముట్టకుండ నంతియే కాని నేఁ, జేసినట్టిపాపచేష్ట యేమి? 1893

ఉ. ఇంకను నన్ను నీవు గ్రహియింపనిచో నిఁక నేమి చెప్ప నీ
వంక గృహస్థధర్మమును పాడయిపోయెను ముక్తసుస్థితిన్
జంకలువేసికొందు వది చాలగ దవ్వనుమా జగంబునన్
శంక వహించునే దరియ జ్ఞానిని జ్ఞాని నిజంబు పల్కుమా. 1894

గీ. ముక్తుఁడగువాని నింకొకముక్తుఁ డరుగు, దెంచి కలిసినఁ బ్రకృతితో నంచితముగఁ
బురుషుఁడు కలిసినయెడ సంకరముకాదు, కలియునెడ నీవు నేము సంకరము కాదు.

సీ. తలపోయ మనకు ముక్తస్థితి లేకున్న, మనసంగమంబు తప్పనఁగరాదు
సత్యంబు పలుకుదు జనకమహారాజ!, వినుమయ్య కాను నే విపరీతిని
పృథనుం డనెడిమహారాజపుత్రుని పేరు, సులభ యందురు మహాత్ములు గురువులు
మాపూర్వ లందఱు మహనీయయజ్ఞయా, గములు చేసినవారె కడుముదమున

గీ. నిందు్ఁ డరుదెంచి కపుర క్తి నిష్టగోష్ఠి, నుండువాఁ డట మావారియండ మిగుల
పూర్వులౌవారిగౌరవంబును నిలుపఁగ, మోక్షధర్మంబు నుత్తమంబుగను పూని.

శ. మౌనవ్రితమును దాల్చుచు, నే నుంటిని నిజమె పలుక నేర్చినదానన్
జ్ఞానము యోగము కల్గిన, దానను తత్త్వంబుకడను దాఁకినదానన్. 1897

ఉ. నిన్నుఁ బరీక్ష చేయుటకు నేఁ జనుదెంచితి నాకు మేలుగా
వెన్నమృదుత్వ మగ్నిదగు వేఁడిమి చందు్రనిశీతలత్వముఁ
గన్నుత !చూడఁగావలయునాఁయిది వంక భవత్ప్రసాదమున్
గన్న మహత్త్వ మందుటకుఁగా నిటు వచ్చితిఁ దవ్వులైఁపుమీ. 1898

ఉ. జ్ఞానులలోఁ బ్రధానుఁడవు సంయమిచందు్రలలోన దిట్టవున్
మౌనివరేణ్యసన్నుతవినమ్రుఁడవున్ మహనీయయోగివై
చేనిడుకొన్నవాఁడ వతిసిద్ధిపదంబును ముక్తిమార్తనీ
తోనె వివాదమాడితిని తుష్టి ఘటిల్లె భవద్వచస్సులన్. 1899

గీ. నీవచస్సులు సర్వముల్ నిక్కువమ్ము, లన్ననామాట లగుఁ బరియాచకములె
యెల్ల సంసృతి ముక్తిసంఘుల్లమార్తి, వై ననీకడ నిల్తు నెయ్యంబుమీఁర." 1900

గీ. ఆదినం బన నెల్లవా రభినుతించి, రామె యానాఁటి కాసభ నల్లె గోష్ఠి
నుండి మఱునాఁడు చనె జనకుండు ప్రీతి, సాఁగనంపఁగ నానందసాగరుండు." 1901

-: శుకుఁడు నిర్వేదము గన్నవిధము :-

గీ. కుంతికొడుకులఁ దొలివాఁడు శాంతనవుని, ప్రీతిఁ గోరెను శుకునినిర్వేదగాథఁ
జెప్పఁదొడఁగెను భీష్ముండు చిత్తమలర, "శుకుఁడు వర్తింప సామాన్యునికరణిఁ గడు.

ఉ. వ్యాసుఁడు చూచి నిర్భయత వర్తలు నాత్మజు వేదశాస్త్రవి
ద్యాసము పేతుఁ జేసి వినయంబును జూపినపుత్తుఁ బిల్చి "వ
త్సా! సరివారు మెచ్చ నిఁక సత్వగ మిందియనిగ్రహంబునన్
రోసి సుఖంబులన్ శుభకరుండవు కమ్ము త్వదాత్మ కెంతయున్. 1903

ఉ. కోపము మాపి సత్యమును గోరి గడించి శమార్జవంబులున్
జేఁడ నిల్చిధర్మమునఁ జెంది దమంబు నహింసఁ గల్గి సం
తాప మడంచి యాఁకలియు దప్పి జయించి తపం బొనర్చుచున్
జూపి యనారతం బతిథిసూరిజనాసురసేవ యుండుమీ. 1904

గీ. పరగు జీవము బుద్బుద ప్రాయమగుచు, నహితసంవాస మత్యంతహానికరము
దినము వెంబడి దినమును తీరుచుండ, క్షయమగుచునుండె నాయువు క్షణము క్షణము.

గీ. అనవధానముతోడ నిద్రాదులందు, మగ్నతం జెంది యుండఁగా మనకుఁ దగునె?
కనఁగఁ బరిహరణోపాయమును రయమునఁ, బరుగిడంగను వలదొకో గురువుకడకు?

ఆ. నీవు నిద్రయందు నిస్తులప్రజ్ఞను, జూప నంతరరులు లేపక నిను
నంత మొందఁజేయ వింతగా నీలోన, వృద్ధి నందుచుండు మెఱుఁగవుకద! 1907

గీ. రక్తమాంసాస్థికృమిగణయుక్తమైన, పాంచభౌతికతనువును బెంచుటండె
నిర్వికారమమహాకృషి గర్వ్యులగుచుఁ,బరము కలదని యెఱుఁగరు పాపజనులు. 1908

క. తెలియదు తెలియమి తెలియదు, తెలిసితి మనుగర్వపాటు తెగనీలుగు వా
రలకును మిక్కిలి యెక్కువ, తెలిపిన బుధు లమితకరుణఁ దిట్టుదురు కడున్. 1909

చ. అనుపమబుద్ధిమోహమున నార్యపథంబు నెఱుంగ కన్యథా
చనుచు నధర్మమార్గమును జాటుచు భ్రిష్టత నన్యులన్ సదా
యెనరుచుచున్ దురాత్ముల మహోన్నతి యొక్కక్షణంబె పొందినం
తనె యిఁక సర్వనాశనముఁ దా మకటా! కనఁగందు నాస్తికుల్. 1910

గీ. నిత్యసంతుష్టి శ్రుతిధర్మనిశ్చితమతి, సత్త్వసంపద కలుగు ప్రజ్ఞాయుతులను
జేరి తద్ధర్మనిశ్రేణిఁ గోరి యెక్కి,క్షణముక్షణమును పైఁకేగి కనుము ముక్తి. 1911

గీ. పరగుఁ బంచేంద్రియమహాప్రవాహజలము, క్రోధకామమహామృత్యుఘోరనక్ర
దూషితమ్మగు భవవార్ధి తోడ దాఁటు,ధృతిమహాయోగ మనునావ నెక్కి ప్రియత.

గీ. జన్మమృత్యుజరాదులసమితినడుమఁ, బడినవాఁడవు ధర్మ మన్పలుపునుగొని
మూఁటిపై కెక్కి దాఁటి యేసాటిలేని,మోక్షసామ్రాజ్యమును పొందుము శుక!తనయ!

ఉ. కామసుఖంబులందుననొ కాక ధనాదులఁ బ్రోగుచేయనో
భూమిఁ జరించునప్పు డొకమూలఁ బరున్నను నిల్చియున్న నే
మేమియొ కట్టుదిట్టములు మిన్నగఁ జేసియెయున్న మృత్యు వే
దో మిషఁ బైఁబడున్ నులుము నొక్కట బెబ్బులి గొజ్జెనట్లుగన్. 1914

గీ. ఒకటితరువాత నొకటి లక్షోపలక్ష, దేహములు కన్నపిదపనే దివ్యమైన
బ్రాహ్మణశరీర మబ్బుఁ,దద్భవ్యదేహ, మూడులోననే ముక్తి నీ వొందవలయు.

ఉ. కానకకన్నయీపరమకాయముచేఁ దపమున్ దమంబు వి
జ్ఞానము సద్వివేక మనుసంపదలన్ గని సాధుసంగమున్
మానక మాని దుర్జనసమాగమమున్ నియమార్తి సత్తపో
దానకృశత్వదుఃఖ మిటఁ దప్పక శాశ్వతసౌఖ్య మచ్చటన్. 1916

గీ. కనవలయుఁ గాని యల్పసుఖం బిచటను, శాశ్వతార్తి నటను పొంద సముచితంబె?
ఆయు వన్నది యతివేగ మైనయట్టి, గుఱ్ఱ మెప్పుడు నది పరుగులనె యెత్తు. 1917

గీ. షోడశవికారములు చానిసుందర మగు, దేహ; మతిసూక్ష్మ మైనట్టిది కన దాని
వక్రతి;క్షణములు త్రుటులును నిఁక నిమేషములును దానికిఁ గలరోమములు మతియును.

గీ. దానిమాపులు సంధ్యలు; దాని కనులు, శుక్లకృష్ణపక్షంబులు చూడ దాని
యంగములు మాసములు క్షణ మాఁగకుండుఁ,బరుగువరుగునఁ బోవంగ నరయవొక్కొ?

గీ. అజ్ఞ తాంధత్వమున నున్నయట్టివారు, కనుఁగొనఁగ లేరు దాని దౌగమనరీతి
వరుగువరుగునఁ బొమ్మ నీగురువులఁ గని, ధర్మపథవర్తివై మని ధన్యతఁ గను.

చ. బ్రతికివయన్నినాళ్లు నతిపాపసమూహముఁ బోగ్గుచేసియే
మృతిఁ గని భీకరంబు లగుమేనులు గల్గినకుక్కలున్ మహాం
ధతగతి నల్లనై సునిశితం బగుముక్కులఁ గాకులున్ మహో
న్నతగిరు లట్టిగద్దలును నంజుడుకోసము పట్టి పీఁకుచున్. 1921

గీ. నాట్యమొనరింపఁ దెగి రక్తనాళము లవి, యసృవాహిని బాతింప నశ్రుజలము
కాఱి నేడ్పించుచుండఁగాఁ గట్టికుడుపు,నట్టియఘములు చేసిన యాతఁ డేడ్చు. 1922

గీ. మంచిచెడ్డలు కానక వంచకుఁ డయి, పదివిధంబులు గలమానవత్వసూత్ర
ములను నొక్కటి పాటింపఁబోనివానిఁ,గూల్చు నసిపత్రవనమునఁ గుజను యముఁడు.

క. వైతరణీనదిఁ ద్రోయును, బాతకులను యమభటాళి బహువిధబాధా
వాతమ్మును గలిగించును, నీతి నివారించుకొనుము నీదౌసుకృతిన్. 1924

గీ. దయయు దాక్షిణ్యమును గనండు యము డెపుడు,వాని నాటంకపఱిచెడివాఁడె కాఁడు
ఒక్కవాయువుచేతనే యొడిసిపట్టి, యెందఱో జీవులం గొని ముందు నిలుపు. 1925

మ. యమవాతం బది వీచునప్పుడు భయంబౌ నేత్రయుగ్మంబు సం
భ్రమముం బొందును గుర్లు తేలఁబడుఁ జెవ్పన్ రానికంపంబు క
ల్గు మనోధైర్యము తూలుఁ బ్రజ్ఞ చెడుఁ గల్గున్ లాల లత్యంతమున్
శ్రమమూ నుక్కిఱిబిక్కి రౌఁ బలుకఁగా సాధ్యంబె తద్వేదనల్ ? 1926

చ. మరణము నాఁపలేదు సుతమండలి మిత్రగణంబు పేర్మియసీ
పరిజనమున్ ధనావళియు స్వర్ణసమూహము సౌధజాలమున్
తరలు శ్మశానభూమిఁ జితిదాఁకను వచ్చి సమస్త మివ్వి న
మ్మీరు మహానీయు లింక జడమర్త్యులు నమ్మి నశింతు రెంతయున్. 1927

చ. తనకూడన్ జనుదెంచుఁ బుణ్యమొకటే తత్త్వజ్ఞతానంతస
ద్ధనమే యోగబలంబె సద్బలమటన్ తర్కించి సంసారకూ
పనిమగ్నుండవుకాక మోక్షధనమున్ వత్సా! కడున్ బోఁగుచే
యనగున్ పొందు తపోధనంబునను సాధ్యంబద్ది మున్మాటికిన్. 1928

క. ఏకాంతంబుగ నేగుహ, నో కని ధ్యానంబొనర్చి యుత్తమతన్ ని
న్నే కని యాత్మానందముఁ, గైకొని తన్మయతఁ గనుఁ కర్తవ్యంబౌ. 1929

మ. ఎపుడో చేసెద నన్న నమ్మఁదగునే యీదేహమున్ మృత్యు వె
ల్లపుడున్ బాయకయుండి వేళయగుచో నత్యంతమున్ మిగ్గు జ్ఞా
నపటిష్ఠుల్ గని యీరహస్యమును పుణ్యం బాచరింపంగ నే
రుపు చూపింతురు వెంటనే; యనరు వెఱ్ఱుల్వోలె జేవం చిలన్. 1930

గీ. పండితుఁ డనంగఁ గడుధర్మపరుఁడెసుమ్ము, పరమనరజన్మ ముక్తిసోపానమగును
కనియు నరజన్మ ముక్తిని గననివాఁడు, వింతనిర్భరదురదృష్టవంతుఁడుకద! 1931

ఆ. అడవిఁ బుట్టి గిట్టి యరయ భోగంబులే, యెఱుఁగనట్టివారి కేటి ముక్తి?
అన్నిభోగములను ననుభవింపక వీడి, తపము చేయునతఁడె ధన్యతముఁడు. 1932

మ. ప్రతిజన్మంబునఁ దల్లిదండ్రిలు సుతుల్ భ్రాతల్ మనోహారిణుల్
సతులున్ కల్గిరి కూడియుండిరి తుదిన్ జావుంగనంగాంచి రే
గతివారైరి తలంప? నివ్వుడు నటుల్ కన్పట్టువా రెవ్వరున్
మతి నూహింపఁగ వెంటవత్తురొకొ? సామర్థ్యంబుతోఁ బోవఁగన్. 1933

ఆ. ఎవరు లేరు నాకు హితులు నేనే నాకు, హితుఁడ నే నెవరికి హితుఁడఁ గాను
ఆత్మహితముఁ గోరి యవని నన్నిటి వీడి, యాత్మ యెఱిఁగికొనుఁ యగును లెస్స.

ఆ. చేయరానిపనులు చేయుచు నరుఁ డిందు, దారకొఱకు బంధుతతికొఱకయి
ఇహము పరము చెడఁగ నెన్నెన్ని బాధలో, పడవలయును గాన వల దపేక్ష.

క. ఇది కర్మభూమి నరుఁ డ, భ్యుదయము నాశించునేని యొనరింపనగున్
విదితశుభకర్మ లిండే, యొనవఁగ సౌఖ్యములు ముందునొనరెడిజన్మన్. 1936

క. తాను దిని పరులకున్ గృప, సీని ధనంబుండి లాభ మేమి? స్వధర్మా
నూనసుఖంబును గాంచని, జ్ఞానం బది నరుని కేల శాస్త్రిదులలో. 1937

క. బల మున్నందుల కేదీ, ఫల? మది శత్రివులఁ దోలఁ బాల్పడకున్నన్
కలిగి జితేంద్రియతన్ ని,ర్మలతన్ జ్ఞానంబు కననిమానవుఁ డేలా?" 1938

-: ధర్మమూలిక :-

క. అన విని శ్రీశుకుఁ డంతన్, జనియె విముక్తిని గడింప సమ్యగ్యోగం
బున" నని భీష్ముఁడు ధర్మజుఁ, గని చెప్పెను ధర్మమూలికన్ దెల్లముగన్. 1339

ఉ. పాపము చేసి పూర్వజని బాధపయిన్ మఱి బాధ యీజనిన్
చేపడ నెన్ని యోగతులఁ జిక్కువడున్ నరుఁ డట్లై పుణ్య దీ
క్షాపరుఁడై గతంబయిన జన్మమునం దిటఁ బొందు సౌఖ్యమున్
రూపము బుద్ధియున్ ధనము రూఢికి నెక్క ననేకరీతులన్. 1940

గీ. వేయిగోవులమధ్యను మేయుచున్న, యావుఁ దనతల్లినిన్ దూడ యరసి చేరు
నట్లె పూర్వజన్మకృతము లరుగుదెంచి, వానివానిని గని యనుభవము నిచ్చు. 1941

శా. దారిద్ర్యంబుపయిన్ దరిద్రతయు సంతాపంబుపైఁ దాపమున్
కోరంబోకయె కష్టనష్టములపైఁ గోటుల్ మహాకష్టముల్
చేరున్ బాపము చేసియున్నజనులన్ జేరున్ మహాపుణ్యుఁ డ
ట్లౌరా! స్వర్గముపైని స్వర్గము శుభంబౌ వెంటవెంటన్ గడున్. 1942

ఆ. అరులు చావుకంటె నరయ దారిద్ర్యమే, పెద్దచావు పాపి కిద్ది యగును
నాస్తికమగుబుద్ధి నరకంబు నాస్తిక,బుద్ధికంటెఁ బాపబుద్ధి లేదు. 1943

ఆ. ఆస్తికునిపథంబె యగు క్షేమమార్గంబు, నాస్తికుగతి సర్వనాశకరము
అమలధర్మరతియె యాస్తికత్వంబగు, నాస్తికత యధర్మనాట్య మగును. 1944

ఉ. నిండగుధాన్యరాసులను నింద్యపుఁబొల్లులు పఱులందుఁ బూ
త్యండములున్ మనుష్యులను ధర్మవిహీనులు నొక్కటే కనన్;
పండుకొనంగఁ బండుకొనుఁ బాతినఁ బాఱును బూర్వకర్మ ము
ద్దండత వెంటనంటుఁ గడుఁ దత్పరతన్ తననీడపోలికన్. 1945

గీ. గతమునం జేసియున్నట్టికర్మఫలమె,అనుభవింపక తప్ప దీజననమందుఁ
గాల మీభూతజాలంబు లీల లాగి, త్రిప్పి కుడుపు నదే కడుఁ దప్పకుండ. 1946

చ. తమతమకాలమైనయెడఁ దప్పక పూపులు పండ్లు కాయలున్
క్రమముగఁ గల్గునట్లుగ నె కర్మములున్ దమకాల మైనచో
సముచితరీతి జీవులకు జయ్యన నిచ్చు ఫలంబులన్ సదా
కొమరుగఁ బుణ్యపాపములకున్ దగినట్లులు కోరకుండఁగన్. 1947

ఉ. గౌరవమో యగౌరవమె గంపెఁడులాభమె తీవ్రనష్టమో
ఘోరవిరోధిపై జయమె కుందు నొసంగువరాజయంబొ వి
స్తారమె యల్పమో కలుగు సర్వముఁ గర్మముఁ బట్టియే కడున్
గోరినఁ గోరకున్న; సమకూరును పోవును నుండిపో విటన్. 1948

ఆ. చేతులార మనము చేసికొన్నదెకాని, యెవఁడొ చేసినట్టి దేమి లేదు
సుఖమె దుఃఖమె మఱి శుభమో యశుభమో జ,యంబొ కడుఁబరాజయంబొ కనఁగ.

ఆ. తల్లికడుపు చొచ్చుతరుణంబునుండి, పూర్వకర్మఫలముఁ బొందు జీవి
బాల్యయౌవనముల వార్ధక్యమునఁ గన్న, కర్మ లనుభవింపఁగా నగు నటె. 1950

క. ఏయేయవస్థలందునఁ, బాయక యొనరించుకర్మవర్గము నెల్లన్
ఆయాయవస్థలందున,ఁ దోయఁగనఁగలేక కష్టితోఁ గుడువవలెన్. 1951

ఆ. మలినమైనబట్ట జలముచేఁ గడిగిన, స్వచ్ఛమౌవిధానఁ బాపయుక్త
తనువు శుద్ధమౌను తపమున నువవాస, సమితి దాన సర్వసౌఖ్యమబ్బు. 1952

మ. చిరకాలంబు తపోన్వితంబునఁ దపస్సిద్ధిం గనంగాంచినన్
వరధర్మంబుల నాచరించినను బాపవ్రాతనాశం బగున్;
తరువాతన్ సమకూరు ముక్తి నది మత్స్యం బేగుమార్గంబు నం
బరపక్షుల్ చనుదారి పుణ్యకృతులోన్వం జూడ సామాన్యమే? 1953

ఉ. కావునఁ జాలు నింకఁ బలుకందగ దన్యులఁ జాలుఁజాలు వా
పోవుట చాలు స్తోత్రములు పూర్తియొనర్పు విరోధినిందలన్
కేవల మాత్మకున్ హితమునే తలపోసి మహోన్నతంబునౌ
పావనమార్గమందుఁ జని భవ్యముగా నది పొందఁగాఁ దగున్." 1954

గీ. ధర్మమూలిక యిది యని దయవహించి, తెలియఁజెప్ప భీష్ముండు యుధిష్ఠిరునకు
నాతఁ డానందియై కోరె నాశుకమ, హర్షి జీవితగాథఁ బ్రియమునఁ జెప్ప. 1955

–: శుకమహర్షి జననము :–

క. అన భీష్ముం డపు డిట్లనె, కనువిందయి కలదు కర్ణికారవనంబన్
వన మందు శివుఁడు పార్వతి, యును బ్రియథులఁ గూడియుండి రొవ్వుగఁ బ్రీతిన్.

సీ. అది మేరునగమున నలరారుచుండెను, నందు వేదవ్యాసుఁ డద్భుతముగ
నుత్తమోత్తమమైన యోగబలంబునఁ, దపమొనరించె నాతపము మెచ్చి
హరుఁడు ప్రత్యక్షమై యడుగుము కోరిక, వర మిత్తు నన్నను వ్యాసుఁ డడిగెఁ
బంచభూతంబులబలము కల్గినయట్టి, పుత్రిరత్నంబును పొందుదు వని

గీ. శివుఁడు చనియెను ముని యగ్నిసేవకొఱకు, నరణి మథియించునంతలో నచటఁ దోఁచె
నేచి యచ్చర కాంత ఘృతాచి వ్యాసుఁ, డామెఁ జూచినఁ గామమోహంబునండె.

క. తెలిసి యిది యామె వంచనఁ, జిలుకగ రూపంబు నండె స్థిరచిత్తుండై
కలఁగియుఁ గలఁగక యాతఁడు, తలపోయ ఘృతాచిరూపు తత్క్షణమాత్రిన్. 1958

క. కలిగెను వ్యాసునివీర్య,స్ఖలనము పడె నరణియందుఁ జయ్యన నది యా
లలిఁ బడినయరణిమథనం, బొలయఁగ నందుండి శుకుఁడె యుద్భవమయ్యెన్. 1559

గీ. జనకుపోలికతోడఁ దేజంబుతోడ, యాగమందునఁ బెంపొందుహవ్యవాహు
పగిది నుండెను; పొగలేనివహ్నియట్లు, ప్రజ్వరిలుచుండె నాతండు బహుళకాంతి.

శా. గంగాదేవి శుభాంగియై యటకు సాకారంబునన్ వచ్చి యు
ప్పొంగన్ బిడ్డకు నీళ్లుపోసె నటులే వ్యోమంబునందుండి యు
త్తుంగజ్యోతి వెలుంగుదండమును విద్యోతించుకృష్ణాజినం
బంగీకారముతోడ నైకొన నతం డావేళ భూమిం బడెన్. 1961

గీ. చెలఁగె గంధర్వగానముల్ శీఘ్రముగను, అప్సరసలును నాట్యంబు నాడి రంత
దేవదుందుభులున్ మోఁగెఁ దీవ్రగతిని, కుసుమవర్షంబు లాతటఁ గురిసె మిగుల.

గీ. ఇందుఁడును లోకపాలురు నేగుదెంచి, రఖిలబుషివర్యగణములు నరుగుదెంచె
దుఃఖమును వీడి జగము సంతోషమందె,శుభము రూపంబుఁ గన్నట్టిశుకుఁడు కలుగ.

చ. శివుఁడును నంబికాసతియు శీఘ్రముగాఁ జనుదెంచి వ్యాససం
భవునకుఁ బ్రీతితో వడుగు భవ్యముగా నొనరింపఁ జేసినన్
దివిజవరేణ్యుఁ డిందుఁడును దివ్యకమండలు వస్త్రముల్ సము
ద్భవుఁడయి మించుశిష్యునకు బ్రీతిచేసి యొసంగె నర్మిలిన్. 1964

గీ. రాజహంసలు మతియును రాచిలుకలు, చిలుకలును సారసంబులు చేరవచ్చి
వేలకొలఁదులు సంతోషవివశముగను,చేసెను బ్రదక్షిణంబు లావ్యాసజునకు. 1965

క. ఆతఁడు సమాధిఁ గైకొని, ప్రీతిని నందుండఁ జేరె వేదంబులు వి
ఖ్యాతాంగంబులతోడను, నాతనిపితఁ జేరినట్లు లతనిం గూర్మిన్. 1966

ఉ. ఐనను లోకపద్ధతిని నాతఁడు ధర్మము పాటిచేయుచున్
జ్ఞానవివేకబుద్ధుల నెసంగినయట్టిబృహస్పతిన్ గురున్
మానినరేణ్యు నెన్నుకొని మాన్యముగాఁ జదివింప నాతఁ డెం
తేని సమస్తవిద్యలు నధీతములైనను లోకపూజ్యుఁడై. 1967

క. దేవతలకు మతియును భూ, దేవతలకుఁగూడ యోగదీప్తుని నాతం
డే వరవడిగా వారలు, కావింపఁగఁ బూజ మానకలితుం డయ్యెన్. 1968

గీ. మోక్షధర్మంబునందె వ్యామోహముండి, శుకుఁడు భావింపఁడయ్యెను తీక్షము నతఁడు
తండ్రినిం జేరి "కడుమోక్షధర్మ మేది, దయ నెఱిఁగింపు" మన్నను దండ్రి ప్రీతి.

చ. కలఁడు విదేహుఁడై నజనకక్షితిపాలుఁడు రాజధానిగాఁ
జెలఁగును వానికిన్ మిథిల చేరుము తత్పురిఁ బాదచారివై
సలలితమోక్షధర్మమును జక్కగఁ జెప్పఁగలం డతండు మై
థిలునెడఁ జూపఁగూడదు వ్యతిక్రమబుద్ధి రవంతయేనియున్. 1970

ఉ. తిన్నగఁ బొమ్మ్నికాని సుఖతృష్ణను నిల్వకు మెందుకూడ నీ
వెన్నకు సంగమూలముల నెచ్చటఁగూడను పోయి వానికిన్
మిన్నవు నీ వటంచును నిమేషముకూడను నెంచఁబోకు నా
కన్నఘనుం డతండు పలుకంగనువాక్యము లాచరింపుమీ." 1971

క. అన్న తనతండ్రివాక్యము, లన్నియుఁ బాటింపఁదలఁచి యాశుకుఁ డంతన్
మిన్నంది పో నెఱింగియు, సన్నుతుఁడయి యతఁడు పాదచారిగ నేఁగెన్. 1972

చ. నదులను బర్వతంబుల వనంబుల దాఁటి సరోవరంబులన్
గదిసి యతిక్రమించి వడిగాఁ గని మేరువు దాని దాఁటి స
మ్మదముగ నాయిలావృత మనుందత నాహరివర్ష మున్ హిమ
వ్రిదగిరి దాఁటి చేరుకొనె భారతవర్ష ము వ్యాససూనుఁడున్. 1973

ఉ. చీనులు ఘూణులున్ గలుగుచిల్లరమల్లర దేశముల్ కడున్
గానఁగ వచ్చినన్ గనుచుఁ గాననివాఁ డగుచున్ గనుంగొనెఁ
జ్ఞానవిశిష్టభారతవిశాలనితాంతపవిత్రిదేశమున్
మానిమమత్వమున్ గనఁగ మార్గమునందలిపట్టణంబులన్. 1974

చ. పరమపవిత్రిధర్మము శుభవ్రిదమై పరిపూర్తి నెక్కడన్
పరగుచునుండునో సకలభంగులఁ బుష్కలమైనపంటలన్
వరి యవ లాదిగాఁ గలుగు పావనధాన్యసమృద్ధమై నిరం
తరము విరాజిలం గనినధన్య విశిష్టము భారతావనిన్. 1975

ఆ. ఆలమంద లమితమై లక్షలాదిగఁ, బల్లెలున్న యట్టిభవ్యభూమి
హంస లాదియైనయట్టిపక్షులు సరో,వరము లున్న యట్టిభారతంబు. 1976

ఉ. అందు విదేహదేశము ముదావహమై యెసలారఁ జేరి యం
దందుఁ గలట్టియంద మగునశ్వములున్ గజముల్ విరాజిలన్
సుందరకేళికావనసుశోభితమౌమిథిలన్ గనుంగొనెన్
డెందమునందు నాత్మను కడింది తలంచి ప్రశాంతచిత్తుఁడై. 1977

గీ. చేరి మిథిలాపురంబును శీఘ్రిముగను, తదుపవనము సమీపించి దటిసి లోని
ద్వారదేశంబుఁ జేరంగ ద్వారపాలు,రరసి వారింప మౌనంబు నతఁడు దాల్చె. 1978

చ ఇతఁ డెవఁడో మహాత్ముఁ డని యేఁగఁగనిచ్చిరి లోని కాతఁ డం
చితముగ రాజసౌధమును జేరఁగ నిర్భయుఁడై క్షణంబులో
నతనిని ద్వారపాలకులు నాఁపఁగ నాతఁడు ధ్యానమగ్నుఁడై
మతిఁ దలపోయ నాత్మఁ గడుమార్గముఁ జూపిరి వారు లోనికిన్. 1979

గీ. ఎండఁ బడి మొండుదూరంబునుండి వచ్చి, బడలియును దాహమందియు వాడ కించు
కంత ధైర్యము నందక యాతఁ డుండ, నేఁగి చెప్పిరి పరిహారు లిది నృపునికి. 1980

క. నీడయు నెండయు రెండును, కూడ సమానములు గాఁగఁ గూర్మిం గనుచున్
వేడుక గన కితరముఁ గన, నీడు తనకు లేకయాతఁ డెంతయు నుండెన్. 1981

మ. అది యుద్యానవనంబు చైత్రరథ మత్యంతంబు వెల్వెల్లనౌ
నిది చూడన్ లతలున్ లతాంతములు నల్లే వృక్షముల్ పండి స
మ్మోద మందిచ్చెడు కేళిదీర్ఘికలు నేమూలం గనుకొన్న నొ
ప్పిదమై యుండెను గాని శ్రీశుకుఁడు చూపింపండు వ్యామోహమున్. 1982

క. ఏఁబదిమందిని మించిన, పూఁబోఁడులు యౌవనంపుఁ బొల్పుం గనువా
రై బటువుగుబ్బ లొప్పఁగ, లేబెడఁగుంజూపుగములు లేయెండ నిడన్. 1983

క. చెంగావిసన్నవలువలుఁ, బొంగారుచనుండు దేహముల్ కనఁబడఁగా
నంగంబులు కడుఁ దాల్చి రె,సంగఁగ నవరంజినగలు సముచితశోభల్. 1984

గీ. సరసల్లాపములయందుఁ జాలజాణ, లతివిశారద లెల్ల నాట్యములయందు
మందహాసంబుచేఁ గడు సుందరమగు, వదనములవార లచ్చరల్వంటివారు. 1985

గీ. ఎదుటివారిమనోభావ మెఱుఁగువారు, క్షణములోననె వడఁగొట్టఁజాలువారు
వింతచూపుల మతియును వింతచేష్ట, లద్భుతంబుగ నేర్చినయట్టివారు. 1986

ఉ. వచ్చి నమస్కరించి కడు వ్యాకులహోమునిపుత్రరత్నమున్
మెచ్చి యొసంగి రర్ఘ్యమును నిర్మలపాద్యము లెన్ని చేసినన్
ముచ్చట చూప కాశుకుఁడు మోదము ఖేదము రెండు లేకయే
యుచ్చసుఖాసనం బొసఁగ నుండెను ధ్యానసమాధిసుగ్నుఁడై. 1987

చ. జనకునుభాషితంబులను జక్కఁ స్మరించుచు మోక్షవిద్యయం
దనవరతంబు బుద్ధిఁ గని యాతఁడు హోమముచేసి ధ్యానియై
చనఁగను బూర్వరాత్రి మిఁకఁ జక్కఁగ నిద్దుర మధ్యరాత్రమం
దున గని వేకువన్ బ్రియముతోడను శౌచమొనర్చి యుండఁగన్. 1988

క. ఇంతులు వచ్చుచుఁ బోవుచుఁ, బంతంబున నతనిచుట్టుఁ బరివేష్టింపన్
వింతఁ గనఁడు ద్వేషింపఁడు, శాంతమనస్కుఁడు శుకుఁడు సదోద్యోగమునన్. 1989

చ. జనకనృపాలుఁ డంతటను సత్పరివారపురోహితాదిస
జ్జనులను గూడి వచ్చి కడుసంభ్రమభక్తివినీతుఁడై మునీం
ద్రునితనయుం గనుంగొని కుతూహలవృత్తి సపర్యచేసి తో
డ్కొనిచని లోనిమందిరము కోమలశయ్యను జేర్చి భక్తితో. 1990

గీ. సేదదేరి యాతిథ్యంబు స్వీకరించి, యుత్తమసుఖాసనంబున నున్నయంత
శుకుని గోరెను జనకుండు శుభమెసంగఁ, గరుణఁదనయింటి కరుదేరఁగారణంబు.

క. తనజనకుఁడు పంపుటయును, వినఁగోరుట ముక్తిగాంచువిధమును దెలుపం
గని శుకుఁ డూరకయున్నను, వినిపించెను జనకుఁ డెల్లవిదితము కాఁగన్. 1992

-: శుక జనక సంవాదము :-

గీ. "ఉపనయన మైనపిదప విప్రోత్తముండు, వేదములు చదివి గురుని వీడుకొని వి
వాహమై సంతానంబుఁ బడసి యధ్వ, రంబు లొనరించి పితఁబుణంబు దీర్చి, 1993

శా. వానప్రస్థము చేయుచున్ హుతవహాప్రాప్త ప్రసాదంబునన్
మౌనంబున్ వహియించి యగ్నులను నాత్మన్ బొందఁగాఁజేసి రా
గానీకంబు జయించి చిత్తము కడున్ గాంచంగ శాంతంబు బ్ర
హ్మానందంబును బొందు బ్రహ్మమగు సమ్మాన్యంబుగా నెంతయున్." 1994

గీ. "జ్ఞానమును గాంచి మొదటియాశ్రమమునందె, మిగులుమూఁడాశ్రమంబుల నెగడవలెనె?"
అని యడుగ శుకుఁ డాతఁ డిట్లనియె "మోక్ష, సాధనంబులు జ్ఞానవిజ్ఞానము లగు.

క. గురుకృప వానిని గాంచిన, నరుఁ డంచితబుద్ధి సాధనంబుల విడచున్
వరమునులు మున్ను నడపిరి, తరువాతనుగూడ లోకధర్మము నిలుపన్. 1996

క. చతురాశ్రమములు చక్కని, చతురత నడపింపఁజాలుజను లందుదు రం
చితమోక్షము తొలిదాననె, స్తుతమతిమోక్షంబుఁ గన్నసూరులుఁ గలరే?

క. కోటి కొకఁ డున్న నాతం, డేటికి నిఁక బ్రీతిఁ జొరఁగ నితరాశ్రమముల్?
సాటి యెవ రుందు రతనికి, మేటియతం డాత్మవిజ్ఞమిహిరులలోనన్. 1998

క. తనలోన జ్యోతిరూపం, బున నున్నదె యాత్మ దాని బొడఁగన్నతఁ డె
వ్వానివలన భయమునందఁడు, తనవలనఁ గలుగనీఁ డితరులకు భయమ్ము. 1999

క. వలదనఁ డెయ్యదియును గా, వలయు ననఁడు భూతములను బాధింపఁ డెటుల్
నిలుపుఁ దపోరతి కామం, బులఁ గనఁ డాతండు మోక్షముం గాంచుఁ గడున్. 2000

క. సమభావము విని చూడెడి, సమస్తమున మఱియు ద్వైవసమభావము జీ
వములను లౌల్యవిహీనత, సమతన్ ద్వంద్వములఁ గలుగ సన్ముక్తి యగున్. 2001

క. సమలోష్టకాంచనుండును, సమనిందాస్తుతులు గలిగి సకలాంగంబుల్
కమఠముగతి నడఁగించిన, సుమతికి మోక్షంబుగలుగు శుభమగు నెపుడున్. 2002

క. నీలోఁ గల విన్నియు నీ, పైలక్షణతతులు వ్యాసభగవానుకృపా
లీల యిది నీకుఁ గొదవ యిఁ, కేల యగున్ సంశయింప నేల? మహాత్మా!" 2003

క. అని బోధించిన సంశయ,మును గనక నిశాంతశాంతిపూర్ణుండై యేఁ
గెను తండ్రికడకుఁ దనుఁ దాఁ,గనుఁగొనుచున్ బరమసౌఖ్యకలితుండగుచున్. 2004

సీ. ఆకాశగమనంబు నధిగమించి శుకుండు, హిమవన్నగంబున కేఁగె నందు
వ్యాసుండు జైమిని పైలవైశంపాయ,న సుమంతు లధ్యయనం బొనర్ప
వినుచుండె నాతనివినుతాశ్రమం బతి, రమణీయముగ నుండె విమలభాను
సంకాశదీధితు జనకునిఁ గని మొక్కి, పక్కనె నిలిచి జరగినది కడు

గీ. స్పష్టముగఁ జెప్పెఁ దండ్రియు సంతసించె, నతఁడు కూడను శిష్యులయుండె యుండి
చేయుచుండె నధ్యయనంబు శిష్యులొక్క,నాఁడు వ్యాసునిఁ గని యిట్టులాడి రంత.

చ. "గురువర! మేము నల్వురము కూడి భవత్సుతు శ్రీశుకున్ భవ
త్కరుణను వేదవేత్తలముగా జగమందున ఖ్యాతిగంటి మిం
కొరులకుఁ జెప్పకుండవలయున్ మఱి చెప్పిన వారిలో నొకం
డరయఁగ మమ్ము మించఁగలఁ డందున మా కవమానమౌఁగదా! 2006

క. ఇదియే వరముగ మాకున్, సదయాత్మ యొరంగు" మన్నఁ జయ్యన వ్యాసుం
"డది యేమి? భక్తశిష్యునిఁ, జదివించినగురుఁడు కాంచు సకలశుభంబుల్. 2007

ఆ. పరగు వేదవిద్య వాగ్బ్రహ్మ మనఁగను, దాని నెవఁడు భక్తితత్పరునకుఁ
బాఠముగను జెప్పి బ్రహ్మలోకంబును, గనును గాన మానఁగాదు దేని. 2008

ఆ. శూన్యవిద్యయం దసూయ కల్గినఁగల్గ, వచ్చుఁగాని వేదవాఙ్మయంబు
బ్రహ్మవిద్య దానిఁ బదినుంది సచ్ఛిష్య,వరుల కీయ నిహము పరము కలుగు."

క. అన వారు సంతసించుచు, "మునివల్లభ! అస్మైయైనఁ బోదుము నీయా
జ్ఞనుగొని కొండను దిగి భూ,మిని వ్యాప్త మొనర్పఁగలము మీవిద్య కడున్. 2010

గీ. దాన వారు తరింతురు దాన మేను, కూడను దరింతు మింక నీకుం గలుగును
శాశ్వతం బగుసత్కీర్తి సంయమివర!", అన్న వారల దీవించి యనిపె నతఁడు.

ఆ. వార లేఁగి యేఁగి భారతావని యెల్లఁ, దిరిగి తిరిగి శిష్యవరులను గొని
యాజనంబు మఱియు నధ్యాపనంబును, జరుగునట్లు చేయఁజాలి రిచట. 2012

క. వ్యాసుఁడు సుతుఁడును నాశ్రమ, వాసంబున మానవృత్తి వర్తిలుచుండన్
వ్యాసంగంబునకై ను, శ్రీసంయమి నారదుండు చేరెను వారిన్. 2013

అ. "వేదనాద మిచట వినిపింప దేలొకో,మున్ను సర్వకాలములను విందు?"
ననిన నారదునికి వ్యాసుండు "శిష్యులు, లేమి" ననిన "నైన నేమి మీరె. 2014

ఆ. తండ్రికొడుకు లైనఁ దగ దానివర్తింపఁ, జేయఁదగు"నటన్నఁ జేసెద మని
తండ్రికొడుకు లంత ధరణియెల్లను వేద, నాదపూరితం బొనర్చిరి కడు. 2015

క. స్థావరజంగమలోకం, బావిధమున వేదనాదమందు మునుంగం
గా వీచె మహావాయువు, భావంబున నెఱిఁగి యట్టివవనార్థంబున్. 2016

గీ. "ఇది యనధ్యయనసమయ మింకఁజాలు,నూఱకుండు" మన్నన్ శుకుం డూఱకుండి
తండ్రి నడిగె "మహామాకుతం బెచటిది?,పేర్కొఁ జెప్పు"మనంగను నాతఁ డనియె.

ఆ. అఖలభూతవేది యైనవేదవ్యాసుఁ, డనియెఁ బుత్త్రితోడ నప్పు డిట్లు
"దేవయానమునను దేవుండు విష్ణుండు, భానుమంతుఁడు పితృయానమునను. 2018

ఆ. పైని క్రింద రెంటఁ బర్యాయవర్ధితిన్,సంచరింతు రట్టిచందమగును
నరయఁ బవనములకు నాలంబనము సదా,వినుము పవనములను విశదపఱుతు. 2019

ఉ. వైవతసంఘసంభవుఁడు తాను సహూనుఁ డుదానుఁ డెన్న సం
భావనఁ బుట్టె నాతనికి వానికి వ్యాసుఁడు కల్గె వానికిన్
పావనుఁడై యపానుఁడును వానికిఁ బ్రాణుఁడు పుట్టి రిట్టు లిం
పావహిలంగఁ బంచపవనాన్విత మయ్యె జగంబు సర్వమున్. 2020

సీ. అదితికిఁ బుత్త్రులై యఖలవ్రపంచంబు,వ్యాపించియున్నట్టి పవను లేడ్వ్వు
రెవ రన్న విను మన్న!ప్రవహుఁడావహుఁడుద్వ్వహుఁడుసంవహుఁడువివహుఁడుపవహుఁడు
మఱి వరావహుఁడు సమూనాదిపంచక,మహితాత్మ్మలగుచును మసలుచుందు
వారు వారలచేత వర్షములకుఁ బ్రవర్తన నివర్తనములు తనరుచుండు

గీ. మహితనిర్జరసంఘవిమానములకు,వీనివలననే సంచారమౌను సుఖత
విష్ణునిశ్వాసవేగంబు వీనిఁ గలఁచు,నపుడు వ్యాపించును వికృతమైనగాలి. 2021

గీ. ఈమహావాయు వదె దాననే మనోజ్ఞ, వేదనాదంబు నాఁపంగ విధిగ వలసె
నాఁపకున్నఁ బ్రిమాదంబు లగునుగాన;నయ్యె వాయువు ప్రకృతిస్థ మలజడి చనె.

గీ. భూతసుఖ మావహిల్లెను బ్రీతిమీర,నీవు వేదంబు చదువుచు నెగడు మేను
స్నానమొనరించి వత్తును జాహ్నవీప్రి,వాహమున"నంచుఁ జనియెను వ్యాసుఁ డంత.

గీ. శుకుఁడు వేదనినాదంబు సకలహృదయ,వరవశంబుగ నొనరింపఁ గరము మెచ్చి
నారదుఁడు "నీ కొసంగెదఁ గోరుకొనుము,వరము నేర్పైన" నన్న నావ్యాససుతుఁడు.

గీ. "పరమహిత మేది లోకంబువారి కెవ్వ,డెఱుఁగఁజెప్ప" మనంగను నిట్లు నార
దుండు చెప్పె సనత్కుమారుండు సంయ,ములకుఁ జెప్పినచొప్పున మున్ను గరుణ.

-: తత్త్వజ్ఞానము :-

గీ. "ఎన్న విద్యకు సాటియౌశాస్త్ర మేదు,పరమసత్యముకన్నఁ దపస్సు లేదు
రాగసమమగుదుఃఖము త్యాగసమసు,ఖంబు త్రిభువనములయందుఁ గాంచలేము.

చ. అరయఁగఁ బాపకర్మములయందు మనస్సును బోవనీక సు
స్థిరమగుపుణ్యకర్మములఁ జేరిచి దానిని సత్పరివర్తనం
బొరవడిగాఁ జరించుచు మహోత్తమమౌ శుచితం జెలంగుచున్
పరహితమున్ బరోపకృతి వర్తిలుచే శుభమిచ్చు నెప్పుడున్. 2027

ఉ. పొందఁగఁ గష్టమౌ పరమపుణ్యనరత్వముఁ గాంచి ముక్తి కిం
పొందఁగ నుత్సహించు టది పోయి శరీరమమత్వముఁ గాముమోహముల్
బొందుచు దుఃఖమంది చెడిపోవు నసుండు సుఖింపఁగోరుచో
ముందటిఁ గోరికామములఁ బూర్ణముగా నణఁగింపఁగాఁదగున్. 2028

గీ. తపముఁ గోపంబునుండి మాత్సర్యగుణము, నుండి సంపదన్ విద్వావినోదములను
దురభిమానావమానవిస్ఫారణనుండి,యాత్మను బ్రిమాదమువననుండి యగును బోవ.

గీ. సత్యము పరమధర్మము క్షను పరమబ, లమ్మి బ్రిహ్మవిద్య యగు జ్ఞానమ్మి భూత
హితమె సత్యమ్ము; వాంఛాభిహతుఁడు కాక,విషయమత్న పరిగ్రహవిముఖుఁడె సుఖి.

గీ. విషయములమీఁది కిందియవితతిఁ బోవ, నీక శాంతిసమాధిసన్నిష్ఠుఁ డగుచు
దేహమును దన్నుగాఁగ గుర్తింప కెపుడు,వఱలునాతండె ముక్తిని బడయఁగలఁడు.

అ. ప్రాణిహింస మాని వరమమైత్రిని భూత,సమితిఁ జూచునట్టిసజ్జనుండు
బ్రితికియున్నవఱకు వైరంబు నెవరితో,నించుకంతకూడ నుంచుకొనఁడు.

ఆ. అహితమైనదాని నతిహితమైనది,గాఁ దలంచు స్థిరముగాఁ దలంచు
నస్థిరమగుదాని నర్థముగా నన,ర్థమును గాఁగఁ దలఁచుఁ దామసుండు. 2033

ఆ. కొలను జొచ్చి నీటికొఱకయి పెనుఱొంపిఁ, గూరుకొన్న యేన్గుగున్నయట్లు
భార్యబిడ్డ లన్నభవకూపమున దిగి, చిక్కి సుక్కి నందు జీవి కరము.

క. కట్టినయిండ్లను గూడం, బెట్టినధనములును బెంచి పోషించినయా
పట్టులు చుట్టము లాండ్రిను, గట్టా! నీవెంట రారు క్షణమాత్రంబున్. 2035

ఆ. చేతులార! నీవు చేసికొన్నట్టియా, సుకృతదుష్కృతములె సొంపుమీఱ
వెంట వచ్చు నిన్ను నంటి నీకీయఁగా, సుఖము దుఃఖములను చోద్యముగను. 2036

సీ. మంగళకరమును మహితశాంతికరంబు, శోకవిహీనంబు సుఖకరమును
నగుశాస్త్రములన్ విన నందు బుద్ధిమహత్త్వ, మిల నరుం డాతండె యెసఁగు సుఖిత
శోకనిమిత్తముల్ భీకరభయకార, ణంబులు వ్రితిదివసంబు నరుఁడు
కాంచు మూఢుండయి కనఁడు పండితుఁ డివి, బుద్ధిచే వానిని బోవఁద్రోలి

గీ. గడచిపోయిన వానికై కనఁడు దుఃఖ, మెవఁడు దుఃఖించునో వాఁడె హీనుఁ డరయఁ
దలఁచుకొన్నను దుఃఖంబు కలుగుచుండుఁ, దలఁచుకొనకుండుటయె మందు దాని కరయ.

గీ. యౌవనంబును రూపలబు జీవితంబు, దార్న్యసంచయధనములు భవ్యమితర్
దర్శనం బిట్టి వెల్లఁ దథ్యములు కావు, వసుధ నశియించునవి వీనివాంఛ యేల?

క. పెరిగిన వన్నియుఁ గడపట, ధరణింబడితీరుఁ గూడి తనరినవారల్
తరువాతఁ బాయకుండరు, మరణింపక తప్ప దెట్టిమర్త్యునికైనన్. 2039

ఆ. తృప్తి లేనివాఁడె దుఃఖంబులందును, తృప్తిగనుటకంటెఁ దెలివి లేదు
తృప్తి సుఖము నిచ్చుఁ దృప్తిని మించిన, ధనము లేదు పరమధర్మ మదియె. 2040

చ. ధనములఁ గూడఁబెట్టుచును చాఁ దిన కన్యుల కీక లోభియై
మనుచును గామభోగములమాత్రిము తృప్తిని గాంచ కింతయున్
పనివడి మోహాలంపటత వర్తిలువాని హరించు మృత్యు వే
యనువున మేఁత మగ్నమగునట్టిమృగిన్ బులి చంపునో యటుల్. 2041

గీ. వరమదుఃఖనివారణోపాయ మరసి, పాఱఁదోర్చి దుఃఖంబుల వ్యసనములను
దోర్చి యుత్సాహమునను విధ్యుక్తధర్మ, నిర్వహణముందు నిక్కిలి నెగడవలయు.

గీ. ధృతిని శిశ్నోదరంబుల దృష్టిచేతఁ, గాలుసేతుల; మనసుచేఁ గన్ను చెవుల;
విద్యచేత మనస్సును; వేదవాక్కు, చేత విద్యను; నరుఁడు రక్షింపనగును. 2043

క. తనయాత్మయందె మనసును, తనరంగాఁ జేసి నిష్ఠఁ దత్త్వవిదుండై
తనకుం దానె సహాయుం, డని యెఱిఁగి పరిశాంతి గనుఁ యానందంబౌ." 2044

క. అనునారదువచనంబులు, విని శుకుఁ డందంగఁగోరె విశ్రుతమగుచున్
బునరావృత్తి యెఱుంగని, యనుపమసుస్థితి గడింతు ననుకొని ప్రీతిన్. 2045

ఉ. నారదునాజ్ఞఁ గైకొని వినమ్రితఁ దండ్రియనుజ్ఞ యెంతయున్
గోరిన వ్యాసుఁడున్ గొడుకుఁ గూరిమి వీడఁగలేక "నిల్వుమీ
కోరిక తీర వత్స!" యనఁ గూరిమి వీడినశ్రీశుకుండు వి
స్ఫార హృదంబుజం బరిగె నప్పుడె యోగబలంబుపెంపునన్. 2046

క. చని యతఁడు సిద్ధసేవిత,మును యోగిజనప్రసిద్ధమును గైలాసా
ఖ్యను బరగుకొండపైకిని, వినుతంబుగఁ దాల్చె యోగవిద్యాబలమున్. 2047

క. నారదుఁ డచ్చటఁ గనఁబడఁ, జేరి యెఱింగించి యోగసిద్ధిక్రమమున్
గౌరవమున వీడ్కొని సు, స్మేరముఖాబ్జుండు శుకుఁడు మిక్కిలిప్రీతిన్. 2048

గీ. చనియె నాకాశమార్గంబుచక్కఁ నతఁడు, యోగి యగుచు గరుత్మంతునోజ సిద్ధ
సాధ్యులుం జూచి యాశ్చర్యచకితు లగుచు, "నెంతటిమహానుభావుఁడో యీతఁ?"డనిరి.

గీ. పరమధర్మాత్ముఁడు త్రిలోకపరమయోగి, యగుశుకుం డేగుచుండంగ నాకసమున
నద్భుతంబుగ వ్యాపించె నమృతనాద, మచ్చరలు విని కాంచి మహాత్ము శుకుని.

ఉ. "ఎంతటియోగవంతుఁడొ చెలీ! యితఁ డెవ్వఁడొ చందురినట్లు వి
భ్రాంతిని గొల్పుకాంతిని విభాసిలుచుండెను తండ్రిసేవచే
నింతటియోగి యయ్యెనట యెంతటిచిత్రిమొ" యంచు నప్సరఃకాంతలు వేయినోళ్లను శుకప్రభునిన్ స్తుతియించుచుండఁగన్. 2051

చ. కనుఁగొని యంతరిక్షమును కన్నులపండువు గాఁగ నల్దెసల్
వినుతనదీగిరివ్రజసువిస్ఫుటవృక్షలతానికుంజముల్
వనములు దేవతాతతులు వారలతోడ శుకుండు వల్కఁ ని
ట్లని తనతండ్రి వచ్చుచు "శుకా!" యన నెల్లరు "ఓ" యనవ్వలెన్. 2052

క. అన నట్లే యని సర్వాం,బును మాట నొసంగె యోగిమూర్ధన్యునికిన్
విని యాతఁడు గుణముల మూఁ,టిని విడుచుచు యోగమునఁ బటిష్ఠుం డయ్యెన్.

క. జ్వలియించుచు బ్రహ్మాంబును, గలియఁగ శ్రీశుకుఁడు జగమె కలఁగంబాఱెన్
జలముల సుగంధయుతముల, నిలపైఁ గురిపించె నంత నింద్రుఁడు ప్రీతిన్. 2054

గీ. పరమసౌరభయుక్తమై వాయువెసఁగె, జగములస్సియు నాశ్చర్యచకితములుగ
నడ్డమైనగిరీంద్రంబు లతనిఢాటి, కాఁగలేవయ్యె వారింప నలవిగాక. 2055

చ. అది గని యందఱున్ జయజయధ్వను లెంతయుఁ జేసి రంత స
మ్మదముగఁ బుష్పవర్షము లమందముగాఁ గురియంగఁ జొచ్చె నె
మ్మదిని శుకుం డటన్ వఱలు మంజులగంగను దాఁటినంతఁ జే
రె దివిని వానిఁ గాంచియును స్త్రీజను లచ్చరలేమ లందునన్. 2056

గీ. సలిలకేళిని నగ్నలై సంచరించు, చుండియును నిర్వికారలై యుండి రతని
యోగవిభవవిరాగంబు లూహచేయ, నెవనితరము? శుకుండు మహేశ్వరుండె.

మ. తనపుత్త్రుండు త్యజించి సర్వమును సంధానించి యాత్మజ్ఞతన్
వినువీథిం బయనించుటల్ తెలిసి యావిర్భూతయోగోన్నతిన్
గని సూక్ష్మంబగురూపమున్ తనుజసాంగత్యంబు వీడంగఁజా
లని వ్యాసుండు క్షణార్ధ మందునని లీలన్ బోయె మిన్నంటుచున్. 2058

ఆ. తండ్రి వచ్చులోనె తనయుండు వాయువ,థం బతిక్రమించి తత్క్షణంబు
సర్వభూతసుయుఁడు సర్వజ్ఞుఁడయ్యెను, శ్రీశుకుండు మిగుల శ్రేష్ఠుఁడగుచు. 2059

ఉ. అచ్చటిసిద్ధచారణులు వ్యాసునిఁ జూచి వచించి "రయ్య! య
త్యుచ్చగిరీంద్రశృంగము లయో! భవదీయసుతున్ క్షణంబు నీ
వచ్చెడిదాఁక నాఁపఁదలఁవంగనఁజాలక వ్యర్థమయ్యె నా
నచ్చరితుండు భూతమయశాశ్వతుఁ డయ్యె" ననన్ సహింపకే. 2006

ఉ. "ఓయి శుకా! సుతా!" యనుచు నొయ్యన కూయిడ భూతజాల మో
హో యనుచున్ బ్రతిధ్వనుల నొప్పగఁ జేసె శుకుండు "భోఃశ" అనన్
శ్రేయముగాఁగ స్థావరవిశిష్టజగంబును జంగమంబునౌ
నాయఖిలంబు "భోఃశ" అని మహాధ్వని గాఁగఁ బ్రతిధ్వనించినన్. 2061

ఆ. ఆదినంబునుండి యఖిలపర్వతగుహా, మధ్యదేశములను మనుజుఁ డెవఁడు
శబ్ద మాచరింపఁ జయ్యన నదియే ప్ర,తిధ్వనించుచుండుఁ దీవ్రముగను. 2062

సీ. శబ్దాదిగుణములు సర్వంబు విడిచి యం, తర్ధానుఁడయి మహత్త్వంబుఁ దెలుపు
శుకునిప్రభావంబు సకలంబు నెఱిఁగి వ్యా, సుండు నచ్చటనె కూర్చుండిపోయె
నతనిఁ జూచినయట్టియప్సరఃకాంతలు, నగ్నలైయుంట కుద్విగ్న లగుచు
దిగిరి కొందఱు నీళ్ల మగవాఁ డనుచు వలు, వలు గట్టుకొనిరి సిగ్గులు జనింప

గీ. తనకొడుకుఁ జూచి కాంత లింతయుఁ జలింప,కుండుటయుఁ దన్నుఁజూచి లజ్జోపహత ల
గుటయుఁ గని పుత్రుఁ, డెంతముక్తుండొ యెంత,సక్తుఁడనొ తా నటంచు లజ్జను వహించె.

ఉ. ఇంతటిలోన శంకరుఁడు నెంతయు వేడుక సిద్ధచారిణుల్
వింతగ దేవతాజనులు విజ్ఞబుషీందులు వెంటరాఁగ న
శ్రాంతసపర్యచేయుచును సన్మని వ్యాసుని జూడవచ్చి "యే
మింతవిషాద మందెదవు? హీనత లేదుకదా రవంతయున్. 2064

ఉ. పూర్వము నన్నుఁ గోరితివి భూతచయంబు బలంబు కల్గి మో
హోర్వి జయించుపుత్రివరు నొప్పగ నిమ్మని యిచ్చినాఁడఁగా
సర్వసమర్థుఁడై పితకు శాశ్వతకీర్తి నొసంగినందుకై
గర్వమె కాని దుఃఖమది కాదు వహింపఁగఁ బుత్రిశక్తికిన్. 2065

క. ఇంతటివఱి కజితేంద్రియు, లెంతటివారైనఁ బొందనోపనిసుగతిన్
వింతగఁ గాంచిననీసుతుఁ, డెంతటివాఁడో తలంపు మేల వగ లిఁకన్? 2066

క. ఎందాఁక శరధిపర్వత,సందోహము నిలుచు భూమి శాశ్వతమయి తా
నందాఁక నీయశము నీ, నందనుకీర్తియును నిలుచు నాయాజ్ఞ మెయిన్. 2067

ఆ. వలయునేని పుత్రివచ్ఛాయ నిన్ను వె, న్నంటు నెపుడు చూడనగుత నీకు"
ననుచుఁ దృప్తివఱచి యావ్యాసు శివుఁ డేఁగె, సపరివారముగను సంతసమున.

క. ఇది నాకు నారదుండే, విదితంబొనరించె మున్ను వినినట్టులు నే
విదితముగ నీకుఁ జెప్పితి, నిది విన్నను మోక్షమగును నెవ్వనికైనన్." 2069

-: నారద నారాయణ సంవాదము :-

క. అని భీష్ముఁడు మఱియును ని,ట్లను "విను పూర్వంబు బదరికాశ్రమమందున్
ఘనుఁ డవ్యయుఁడు సనాతనుఁ, డనుపమవిశ్వాత్ముఁడైన నయట్టియతండున్. 2070

క. నారాయణమునివర్యుఁడు, ఘోరం బగుతప మొనర్చి కూర్చున్నతఱిన్
జేరి భయభ క్తియుక్తుల, నారదుఁ డడిగెన్ వచింప నయముక్తిగతిన్. 2071

శా. "ఆరాధ్యం బెదియో వచింపఁగదవే యార్యా!" యనంగా నతం
"డారాధ్యంబు తలంపఁగా ధ్రువమునై యత్యంతసూక్ష్మంబునై
యేరీతిన్ గనరాక యెప్పుడును నేయేయింద్రియవ్రాతపుం
దారిన్ సర్వమునందు వెల్గునది తత్త్వం బంతరాత్మాఖ్యతో. 2072

గీ. బ్రహ్మ యాదిగా స్తంబపర్యంతమైన, భూతములకెల్లఁ బరమసంపూజ్య మదియె"
యన్న నారదుఁ డిట్లని యడిగె "దేవ!, ధర్మమూర్తివి నీ వని తజ్ఞులందు. 2073

క. విమలాత్మ! తెల్పఁగదె ధ,ర్మమునకు మూలం "బనంగ" రాజిలునీ వ
త్యమలము సనాతనం బగు, సమస్తమూలం బెఱుంగు సద్జ్ఞానంబున్. 2074

క. ఏకాంతి వగుము మిక్కిలి, నీ కది తెలియంగ శక్తి నే నిచ్చెద న
స్తోకముగ" నన్న నాతం, డేకాంతికభక్తి నిలుప నేఁగెన్ వేగన్. 2075

సీ. ఆకాశగమనంబు నంది నారదుఁ డేఁగె, బంగారుమయమైనపర్వతమున
కందుండి కనియె దుగ్ధార్ణవంబున కుత్తరముచేరువ నెసంగురమ్యమైన
యట్టిశ్వేతద్వీపమందుండి నిర్జితేం,ద్రియత నిరాహారనియమనిష్ఠ
నస్వేదత సుగంధ మలరు తెల్లనిమేను,లను నొప్పునట్టిసజ్జనులఁ గనియె

గీ. వారిఁ గని చాల భక్తితోఁ జేరి వార, లాదరింపఁగ నచట నత్యంతనిష్ఠ
నూర్ధ్వబాహుఁడై వారలయోజ ఘోర,తప మొనర్పఁగఁ దొడఁగె నుత్తమముగాఁగ.

క. పరమైకాంతికు లగుచును, బరగెడునవ్వారిమధ్యఁ బరగెనతండున్
బరమైకాంతికుఁడై శ్రీ, హరినామము లుచ్చరించు చతిశయభక్తిన్. 2077

"నమస్తే దేవదేవేశ నిష్క్రియ నిర్గుణ లోకసాక్షిన్ క్షేత్రజ్ఞ పురుషోత్తమ
అనంతపురుష మహాపురుష పురుషోత్తమ త్రిగుణప్రధాన అమృత అమృతాక్ష
అనంతాఖ్య వ్యోమ సనాతన సదసద్వ్యక్తావ్యక్త ఋతధామన్ ఆదిదేవ వసుప్రద
ప్రజాపతే సుప్రజాపతే వనస్పతే మహాప్రజాపతే ఊర్జస్పతే వాచస్పతే జగత్పతే
మనస్పతే దివస్పతే మరుత్పతే సలిలపతే పృథివీపతే దిక్పతే పూర్వనివాస గుహ్య
బ్రహ్మపురోహిత బ్రహ్మకాయిక మహారాజిక చాతుర్మహారాజిక ఆభాసుర మహా

భాసుర సప్తమహాభాగ యామ్య మహాయామ్య సంజ్ఞాసంజ్ఞ తుషిత మహాతుషిత పరిమర్దన పరినిర్మిత అపరినిర్మిత వశవర్తిన్ అపరినిందిత అపరిమితవశవర్తిన్ అవశవర్తిన్ యజ్ఞ మహాయజ్ఞ యజ్ఞసంభవ యజ్ఞయోనే యజ్ఞగర్భ యజ్ఞహృదయ యజ్ఞస్తుత యజ్ఞభాగహర పంచయజ్ఞ పంచకాలకర్తృపతే పాంచరాత్రిక వైకుంఠ అపరాజిత మానసిక నామనామిక వరస్వామిన్ సుస్నాత హంస పరమహంస మహాహంస పరమయాజ్ఞిక సాంఖ్యయోగ సాంఖ్యమూర్తే అమృతేశయ హిరణ్యేశయ దేవేశయ కుశేశయ బ్రహ్మేశయ పద్మేశయ విశ్వేశ్వర విష్వక్సేన త్వం జగదన్వయుఃత్వం జగత్ప్రకృతిః తవాగ్నిరాస్యం బడబాముఖోఽగ్నిఃత్వమూహతి స్సాగ్నిఃత్వం వషట్కారఃత్వం ఓంకారఃత్వం తపఃత్వం మనఃత్వం చంద్రమాఃత్వం చక్షురాజ్యంత్వం సూర్యస్త్వం దిశాంగజస్త్వం దిగ్భానో విదిగ్భానో హయశిరఃపరిధమతి స్సౌపర్ణఃవర్ణధర పంచాగ్నే తిగ్మాచికేత షడంగనిధాన ప్రాజ్యోతిష జ్యేష్ఠసామగ మాసికవ్రతధర అథర్వశిరాఃపంచరుహాకల్ప ఫేనపాచార్య వాలఖిల్య వైఖానస అథగ్నయోగ అభగ్న పరిసంఖ్యాన యుగాదే యుగమధ్య యుగనిధన ఆఖండలపాచీన గర్భకౌశిక పురుష్టుత పురుహూత విశ్వకృత్ విశ్వరూప అనంతగతే అనంతభోగ అనంత అనాదే అమధ్య అవ్యక్త అవ్యక్తనిధనవ్రితావాస సముదాధివాస యశోవాస తపోవాస దయావాస లక్ష్మ్యావాస విద్యావాస కీర్త్యావాస శ్రీవాస సర్వావాస వాసుదేవ సర్వచ్ఛందక హరిహయ హరిమేధ మహాయజ్ఞ భాగహర వరప్రద సుఖప్రద ధనప్రద హరిమేధ యమ నియమ మహానియమ కృచ్ఛ్ర అతికృచ్ఛ్ర మహాకృచ్ఛ్ర సర్వకృచ్ఛ్రనియమధర నివృత్తభీమ పరివచనగత పరివృత్త వేదకీయ అజ సర్వగతే సర్వదర్శిన్ అగాహ్య అచల మహావిభూతే మాహాత్మ్య శరీరపవిత్ర మహాపవిత్ర హిరణ్మయ బృహత్ అపరిమేయ అపవిజ్ఞేయ బ్రహ్మాగ్ర్య ప్రజాసర్గకర ప్రజానిధనకర మహామాయామాధవ చిత్రశిఖండిన్ వరప్రదపురోడాశ భాగహర గతాధ్వర చిన్నతృష్ణ భిన్నసంశయ సర్వతోవృత్త నివృత్తరూప బ్రాహ్మణరూప బ్రాహ్మణప్రియ విశ్వమూర్తే మహామూర్తే భాంధవభక్తవత్సల బ్రాహ్మణ్య దేవభక్తోఽహం త్వాం దిదృక్షురేకాంతదర్శనాయ నమో నమః"

క. ఈవిధమున నున్నతనిం, బోవన్ దయదలఁచి విష్ణుమూర్తి తలంచెం
గావున నాతనిముందట, శ్రీవరుఁడు దయామయుండు చెంది పియంబున్. 2078

సీ. సాక్షాత్కరించెను సరోత్తమంబుగా, వెలయుసితాసితపీతరక్త
హరితపిశంగవర్ణాతిశయంబున, బహుశిరస్సులహస్తపాదములను
వేదికమండలు వివిధస్రుక్స్రువముల, ధరియించి యగ్నిహోత్రంబుఁ బ్రీతి
ఓంకారసావిత్రి లొప్పఁ జతుర్వేద, సన్మంత్రిరాజి యుచ్చారణముల

గీ. వర్ణినులాద్భుతదివ్యరూపంబు తోఁప, సంభ్రమోపేతవినయవిస్పష్టభక్తి
భరితుఁడై మ్రొక్కనారదుఁ బరమకరుణ, నాదరించి యిట్లనియె దయాపరుండు.

క. పరమైకాంతికులకు మతి, నిరహంకారులకుఁగాని నేఁగనఁబడ నె
వ్వరికిని నెప్పుడు నేగతి, వర మొసఁగెదఁ గోరుకొమ్మ్ము వత్సా!" యన్నన్. 2080

క. "వర మెయ్యది నీదర్శన, వరమునకున్ మించి భక్త వరబహువరదా
కరుణం జిల్కెడు నీదగు, వరశుభవీక్షణమె నాకుఁ బదివే" లన్నన్. 2081

క. దయదలఁచి యాతఁ డిట్లని, ప్రియముగఁ దెల్పుఁగఁదొడఁగె "వినుమీ నీ కెం
తయు సుగమంబుగఁ దెలిపెద, సుయథార్థం బైనతత్త్వశోభ కనంగన్. 2082

క. అందక యింద్రియతతికిని, గ్రిందడఁగఁగ భూతవితతి కన కేకఁదున్
కుందును నెందును గుణముల, నుం దగులక యాత్మ్మ యగుచునున్ సర్వమునన్.

గీ. సర్వసాక్షి యనంగ నిష్కల్మషుఁ డన, అజుఁ డనంగను నొప్పారు నతఁడు వాని
నందు క్షేత్రజ్ఞుఁ డని యాతఁ డగును జీవుఁ, డాతఁడే వాసుదేవాఖ్య నలరువాఁడు.

క. లలి నిరువదినాలుగనన్, విలసిల్లెడితత్త్వములకు వెలుపలివాఁడన్
చెలఁగుదు వానికిఁ బతినై, పిలువంబడి కరము వంచవింశాఖ్యుఁడనై. 2085

క. పగ మిఁక నాకును లేమిని, పరమపురుషుఁ డనఁగ నేనె వర్తిలుచుందున్
పరమాత్మపరబ్రహ్మ, స్థిరనాముఁడ నేనె వాసుదేవుఁడ నేనే. 2086

ఆ. పంచభూతమయము ప్రఖ్యాతధాతుచ, యంబె చూడ దేహ మన్న నందు
వరగకున్నజీవువ్యాప్తి యందునఁ జేష్ట, లేకయుండు దేహ మేకరణిని. 2087

క. జీవుఁడు వేఱు శరీరం, బావిధమున వేఱు రెండు నగు నొక్కటియన్
భావమె యజ్ఞానంబౌ, జీవుని నన్నెఱుఁగు టిచ్చు శ్రేష్ఠపదంబున్. 2088

గీ. జీవతాదాత్మ్యసుందుటచేతనే ర, వీందు దేవేంద్రవసువులు నిల్లై బ్రహ్మ
మున్నయినవారు విఖ్యాతి నెన్నఁబడిరి, మతియుఁ దత్ద్విశేషత మనఁగలిగిరి.

చ. కమలజు సృష్టిచేసితి జగంబుల సృష్టి యొనర్పఁజేయఁగా
వినులత నే నివృత్తపథవీథుల నొంటరినై వసింతు సా
యముగను విద్య నాకును నిరంతరమందుచు నేఁ దటస్థభా
వము నొకటన్ జగద్ధితమె వాంఛగఁ బూనుదు జన్మకర్మముల్. 2090

మ. అవనిం దాల్చి వరాహరూపము హిరణ్యాక్షున్ నృసింహుండనై
యవిధేయుం డగుతత్సహోదరుని మాయంజేసితిన్ భార్గవ
పరివర్ఖ్యాతిని క్షత్ర సంతతిని మాపంగల్గి రామాఖ్యఁ బు
ట్టి వధింపంగల రావణాదులను నట్లే పుట్టి కృష్ణుం డనన్. 2091

ఉ. తోడుపడన్ బురందరసుతుం డగునర్జునుఁ డెంతయేని దు
ష్పీడ నడంతు భూమికిని; జెంది ఋషిత్వము మూర్తియుగ్మమున్
పోడిమతఁ జేయుదున్ దపముఁ బొంది నరత్వము భూమి భారమున్
వీడఁగఁజేయుదున్ సుజనవిశ్రుతులన్ బరిరక్షసేయుదున్. 2092

మ. మహిలోనన్ మును దాల్చినాఁడనుగదా సత్స్యత్స్యకూర్మత్వముల్
మహిమన్ వేదములన్ సురవ్రితతులన్ మర్యాదఁ గాపాడఁగా
సుహితం బౌనటు ధర్మరక్షణకళాశోభన్ వెలుంగొంద నా
త్మ హితం బెంచి యొనర్తు నెన్నియొ సుకృత్యంబుల్ బుధప్రీతికిన్. 2093

గీ. మరల నొప్పారుదు నివృత్తినూర్గమునను, నింత చెప్పితిఁ బ్రీతి నేకాంతికుండ
వౌటచేత నె యిచ్చ టీయుందఱును మ,హానుభావులు కడు నిరాహారులుసుమ. 2094

గీ. సర్వవిధముల నింద్రియసమితి గెలిచి, యున్నవా రేకనిష్ఠులు నుత్తమమగు
మన్మయధ్యానరతులు సమ్మర్దమొల్ల, రేఁగు మిందుండ కింక" నం చేఁగె నతఁడు.

మ. పరమానందము నంది నారదుఁడు సంభావ్యంబుగా నేఁగి యా
నరనారాయణు లున్నయాబదరికన్ సర్వంబునుం జెప్పి యా
పరమార్థంబును జాలె నెల్ల యెడలన్ భక్తుల్ మహామానులున్
వరసిద్ధుల్ మఱి సాధ్యులుం గలుగుసర్వప్రాంతసంచారియై. 2096

క. ఇది యెవ్వరు చదివిన విని, మది నిల్పిన వార లెల్ల మహితశుభంబుల్
గుదులుగఁ గొందురు మోక్షము, తుదఁ గాంతురు సంశయంబు తోఁపక యెపుడున్.

క. అనినన్ ధర్మజుఁ డిట్లడి,గెను భీష్మ్నుని "తెల్లదీవిఁ గ్రియ లుడిగి సదా
యనుపమమగునేకాంతిక, ఘనవృత్తిని వఱలువారికథ తెల్పఁగదే!" 2098

—: ఉపరిచరవసు వృత్తాంతము :—

ఆ. అన్న "ముచ్చు నేను విన్నంత వచియింతు, నుపరిచరవసుండు నృపుఁడు కలఁడు
భూమి యెల్ల నేలుఁ బొలుపుగా సత్యధ, ర్మాదిసుగుణవితతి యలరుచుండ. 2099

శా. వైరాగ్యంబున రాజ్యమొల్లక తపఃప్రారంభముం జేయఁగా
ఘోరారణ్యమునందు నొక్కయెడ నకోపుండు శాంతుండునై
జేరన్ వచ్చి సురాధిపుం డతనితో స్నేహంబునుం జేసి "రా
జా!రమ్యంబుగ రాజ్యమేలు మదభీష్టం బిద్ది తీర్పంగదే! 2100

చ. ఇదిగొ విమానరాజమును నిచ్చెద దీనిపయిన్ యథేచ్ఛ నీ
సదనమునుండి రానగును స్వర్గములోనికి వచ్చిపోవుచుం
డఁదగు యథేచ్ఛమై" నను నెడన్ మిగులం బ్రియమంది యాతఁడున్
మువమొదవించు నింద్రునకు ముద్దుగ నట్టులె వచ్చిపోవుచున్. 2101

ఆ. పరగు వాని కొక్కవసునామమే ముందు, నుపరిచరుఁ డనంగ నొప్పె నిట్లు
ఇంక నొక విశేష మీతని కుండెను, చెప్పువాఁడ వినుము చిత్తమలర. 2103

సీ. మున్ను కల్పాదిని మునిచందు లగుమరీచియు నంగిరసుఁడు వసిష్ఠుఁడు పుల
హుండు పులస్త్యుండు నొప్పారఁగా నతి, యలరి చిత్రశిఖండు లనఁగఁ గూడి
స్వాయంభువుమనువు శ్రేయంబుగా విష్ణు, సేవింప నాతఁ డంచితము గాఁగ
"మిమ్ము నందఱి నేను మెచ్చినాఁడను మీరు, ధర్మశాస్త్రప్రవర్తకవరేణ్యు

గీ. లనవరతమును మీయందు నతివ వాణి, నిలుచుఁగావుత! మీఁదను నిరుపమాన
శాస్త్రవైదుష్య మంగిరస్సంయమిసుతుఁ, డయి జనించు బృహస్పతి కంద ఱిండు.

గీ. ఉపరిచరవసు వనుఖ్యాతి నొప్పారాజ, వర్యుఁ డతండు సంతోషభరితుఁ డగుచు
నొసఁగు నాతఁడు ధరియించి యెసఁగు నాదు, భక్తులం దొక్కఁడై యని వారి కనియె.

ఉ. అంతటియామహత్త్వమును నందినయూవసురాజు పిమ్మటన్
స్వాంతమునం దలంచె నొకసారి యెయిన్వఁగ నశ్వమేధమున్
సంతసమంది ఋత్విజులు సప్తమహామును లింక నెందఱో
శాంతము గాఁగ యజ్ఞము నెసంగఁగఁజేసిరి ఖ్యాతి మీరఁగన్. 2105

గీ. తనరెను బృహస్పతియు నుపదర్శకుఁడుగ, ఏకతుండు ద్వితుఁడు త్రితుఁ డెసఁగ గాఁగ
దస్యులై మహాఖ్యాతి నధ్వరము కాంచెఁ, బశువిశసనము నొల్లఁ డాపార్థివుండు.

గీ. కాన నారణ్యకోద్దీప మైనవాశ్య చయము నాతఁడు పఠియించె నియమనిష్ఠ
హరి యదృశ్యుఁడై తా వచ్చి యతనికైన, యూహవిర్భాగముం గొను చరిగినంత.

గీ. "హరి పురోడాశభాగంబు నకట! యితర, వేలుపులరీతి గాక కన్పించ కేఁగు
దెంచి కొనిపోయె" నని కడుఁ గించపడిన, యాబృహస్పతిఁ గనుఁగొని యాక్షణమున.

క. "ఇది యంతసింపఁదగినదె, కద! దీనికి వంతయేల కందు" వటంచున్
మృదుగతి నుపరిచరుండును, సదస్యులనిరను నతండు సంతసపడమిన్. 2109

పీ. అనిరి ప్రజాపతి తనయు లేకతుఁడు ద్వి, తుఁడు త్రితుఁ డమితసంతోష మంది
"తరమె బృహస్పతీ! హరిదర్శనము నంద, బ్రహ్మమానస పుత్త్రవరులమైన
మే మొక్కపరి మున్ను శ్రీమహావిష్ణుసం, దర్శనంబును గోరి తపమొనర్ప
నాకాశవాణి యిట్లనియె దుర్ధ్వనం, బున నొక్కదీవి పొల్పొందుచుండు

గీ. నందు నలరారుచుండు రత్యంతసితులు, స్వేదమెఱుఁగ రిందియములచేతఁ బడరు
పరిమళశరీరు లానందపరవశులును, నిర్జితాహారు లైనమనీషివరులు. 2110

క. సంతతహరిభక్తిభరస్వాంతులు మీరేఁగి వారిసన్నిధి నున్నన్
సంతతకృప వారల కిడు, వింతగ దర్శనము మీకు వేచినఁ గలుగున్." 2112

చ. అన విని సంతసంబునను నచ్చటి కేఁగిన నేత్రిపర్వమై
కనుఁగొన గంటి మానుకృతులఁ గాంతివిశేషము వారి దేజగం
బునఁ గనలేము మానసికముఖ్యజపంబున మగ్నులైనవా
రిని గొనియాడి దవ్వుల హరిం దలపోయుచు నుంటి మెంతయున్. 2112

ఉ. భానుసహస్రితుల్యనుయి వండినతేజము వారిముందటన్
కానఁగ నయ్యె వార లధికం బగుభక్తిని జేరి దాని నెం
తేని నమస్కరించి "హరి! దీనదయాళు! పరాత్పరా! ప్రిభూ!
జ్ఞానివరేణ్యహృత్కమలశాశ్వతవాస! నమో నమో" యనన్. 2113

క. హరివరవశులై వారలు, కరమున్ స్తోత్రింబొనర్పఁ; గనుఁ గానక యా
హరితేజోపహతిన్ మే, మరయం గనలేక యతని నట నుండంగన్. 2114

క. "ఈమహనీయులఁ జూచుట, యే మాధపుఁ జూచు టగయ నెవరికి వశ మా
శ్రీనుహిళావతిఁ గనుఁగొన,మీమదులన్ వంతవిడిచి మేలొందుఁ డికన్. 2115

మ. వరమైకాంతికులై మహానియమ సంప్రాప్తంబునౌభక్తి త
త్పరులై వేలకువేలువర్షములు శ్రిద్ధన్ మీమనోరాజి శ్రీ
హరిఁ జింతించి జపించి చేసినతపస్యన్ గాక లబ్ధింబొకో
కర మన్యంబున వానిదర్శనము దుఃఖం బంద కేఁగుం డికన్." 2116

క. అని యొకభూతము గగనం, బున నుండి వచించె మేము పొందక హరిద
ర్శనభాగ్యము వచ్చితి మిది, విని వీడుము వంత కనమి విష్ణు మహాత్మున్. 2117

చ. నడువుము యజ్ఞకృత్యము" లనంగ బృహస్పతి శాంతుఁడై కడున్
నడపెను యజ్ఞకృత్యములు న్యాయముగా వసురాజు పిమ్మటన్
బుడమిని రాజ్యమేలుచును పొల్పువహించె నిటుండఁగా నొక
వ్వుడు సురసంయమున్ దివిని బొల్పగుగోష్ఠి మునింగియుండఁగన్. 2118

ఉ. వాదమునందు దేవతలు వల్కిరి "యజ్ఞములం దజంబులన్
ఖేదము లేక చంపనగుఁ గేవల మాపని యా నహింస." నం
వాదమునన్ మునీశ్వరులు వల్కి "రజంబు లనంగ మేఁకలా?
కాదు తలంప నోషధులు గట్టిగ నిట్లని చెప్పె వేదముల్. 2119

గీ. కృతయుగంబున నజములు కేవలంబు, నోషధులె" యన్న వాదయ్యె నుభయవర్గ
ములకు నచ్చటి కే తెంచె భూవిభుండు, వాని నడిగిరి తీర్వ వివాద మపుడు. 2120

గీ. దేవతలపక్ష మాని ధాత్రీవిభుండు, వారిమెప్పునకై యజపర్థితశబ్ద
మునకు ఛాగంబె యర్థంబు కనఁగఁ గృతయు,గంబునందైన ననియె; వేగంబె మునులు.

గీ. "సురముఖప్రీతికొఱకు భూవర! యథార్థ, శబ్దతత్త్వము వలుకంగఁజాలవైతి
వందుచే శాపమంది దైన్యంబుగాఁగ,భూవిరమందుఁ బడియుండు పొ"మ్మనంగ.2122

క. ఈవిధముగ వసుభూపతి, భూనివరమునందుఁ బడియెఁ బొల్పతి వంతన్
దేవత లరుదెంచి కృపన్, భూవరునకు వరములిచ్చి పోయిరి దానన్. 2123

ఆ. ఆఁకలియును దప్పి లేక యుండె నతండు, మనసు పరమశాంతిమగ్నమయ్యె
దాన నతఁడు విష్ణుతత్పరుండయి ధ్యాన, యోగ మూనియుండె నొప్పుమిగుల.2124

ఆ. అతనిభక్తి మెచ్చి యావిష్ణు వపు డంపి, విహగపతిని వేగఁ బృథ్వీపతిని
వెలువరింపఁజేసి ప్రీతితో బ్రహ్మలో, కంబుఁ జేర్చి చాల గౌరవించె. 2125

ఆ. అచట నుండె నాతఁ డపరిమితానంద, మునను" నన్నఁ జాల ముదమున విని
ధర్మజుండు మతియుఁ దమ్ములు నల్వురు, విష్ణుభక్తి గలిగి వెలసిరి కడు. 2126

క. అన విని యాజనమేజయ, జనపతి యిట్లడిగె "మోక్షసౌఖ్యముకన్నన్
జనులకుఁ గనవలసిన దిం, కను వేఱెద్దియును లేదు కాని తలంపన్. 2127

గీ. దేహసుఖముల నాశించి త్రిజగములను, గర్మలందున మునిఁగియే కానఁబడుదు
రెల్లరును గారణం బేమి యేర్పడంగఁ,జెప్పు" మన్నను శ్రీవ్యాసశిష్యవరుఁడు.2128

శా. వైశంపాయనుఁ డిట్లు పల్కె "గురుఁ డౌ వ్యాసుండు జ్ఞానప్రభా
రాశింబోలినమేరుపర్వతముపై రంజిల్లి శిష్యాళికిన్
లేశంబంతయు సందియం బొకటియున్ లేకుండ విజ్ఞాన మా
దేశించెన్ నిగమంబులం దెలిపె సందీపింప జ్ఞానప్రభల్. 2129

ఉ. పంచమవేదమై వరగుభారతసంహిత బోధచేసెఁ బూ
జించిరి శిష్యు లాతని భజించిరి మిక్కిలి కోరి రాతనిన్
గొంచక నీవు న న్నిపుడు కోరినయట్టులె కోరఁగా నతం
డంచితభంగి నిట్లనియె నాదరమేదురతన్ గృపాళుఁడై. 2130

ఉ. క్షీరసముద్రతీరమును జేరి త్రికాలసమస్తవృత్తముల్
నేరిమి నే నెఱుంగఁగను నిర్మలచిత్తముతోడఁ జేసితిన్
ఘోరతపంబు మున్న సమకూరెను కోరినవెల్ల నాకు నా
శ్రీరమణీప్రియుం డలరి సిద్ధిలఁజేయుటచే సమస్తమున్. 2131

గీ. దానఁ గల్పాదియందు బృందారకాగ్ర్య, గణ్యులొనరించినది యెల్లఁ గానఁబడియె
దానిఁ జెప్పెద విన్నచో దానివలన, మీకు సంతృప్తి కల్గును మేదురముగ. 2132

శా. ఆదిత్యాదిమరుద్వసుప్రముఖరుద్రాదుల్ మహాభక్తితో
వేదోద్దీప్తచతుర్ముఖున్ దరిసి "సంప్రీతిన్ వచింపంగ డే
యేదో మే మొనరింపఁ దగ్గకృతి నీ కిష్టంబుగా" నన్న నా
మోదంబొప్పఁగ నాతఁ డిట్లనియె సమ్మోదంబుగా నెంతయున్. 2133

మ. "తలఁపన్ మీకును నాకుఁగూడ నగుకర్తవ్యంబు నూహించియున్
తెలియంజాలక యుంటిఁ బోవుదము భక్తిన్ విష్ణువుం గూర్చి ని
శ్చలతం జేయుద మెంతయుం దపము మెచ్చన్ వచ్చి యాతండె యి
మ్ములఁ గర్తవ్యముఁ జెప్పు" నన్నఁ జని రామోదమ్ముతో వెంటనే. 2134

ఆ. నలువవెంట వారుచలమునఁ జని పాల, వెల్లిగట్టుమీఁద నెల్ల విడిచి
ఘోరతపము చేయఁ గారుణ్యమున విష్ణు. వలరి కానఁబడక యనియె నిట్లు. 2135

ఆ. "వేదవిహితమైనవిష్ణుయాగంబును, జేసి భాగ మిండు శ్రీకరముగ
నాకు దాన నగును మీకు శ్రేయం" బని, యరుగ వార లట్లు లాచరించి. 2136

చ. నిరుపమభక్తి నుండఁగను నీరజనేతుఁడు దృశ్యుఁడై యిటుల్
కరుణదలిర్పఁ బల్కి నధికంబగుశ్రద్ధ వినంగ వార "లో
సురపతులార! యీనలువసూనులు మానసపుత్రులై నయం
గిరుఁడు మరీచి యత్రి పరికింప వసిష్ఠపులస్త్యమానులున్. 2137

క. పులహుఁడు క్రతువు నిగమం, బుల కాచార్యులు సుయజ్ఞమూలాధారుల్
సలలితయజ్ఞవిధానం, బుల వారలు నడపఁ జేయుపుణ్యులె పుణ్యుల్. 2138

క. సురపతు లగుమీ కెల్లరి, కరుదగుభాగముల వార లర్పింతురు త
త్పరతను బరితృప్తులునై, కరము విరాజిల్ల మీరు కరుణాళువులై. 2139

క. సనకసనందనకపిలులు, సనత్కుమారుఁడును మఱియు జ్ఞానిమణి సనా
తనుఁడును బ్రహ్మసునం, బునఁ బుట్టినవారు జ్ఞానమూర్తులు మిగులన్. 2140

గీ. సర్వవిజ్ఞానసుజ్ఞానసారఘనులు, సంతతనివృత్తిపరులును సాంఖ్యధర్మ
సత్ప్రవర్తకులును మోక్ష శాస్త్రిధర్మ, మూలములు వారు జ్ఞానసంపూర్ణ లరయ. 2141

క. తల్లియుఁ దండ్రియు గురుఁడును, నెల్లరికిని మీకుఁగూడ నీబ్రహ్మయె వ
ర్తిల్లును నాశాసనమున, నెల్లరి శాసించుచుండి యెంతయుఁ దానున్. 2142

గీ. ఫలనేతుండు మత్ఫలభవుఁడు రుద్రుఁ, డఖిలభక్తవరదుఁ డభిమతార్థ
సిద్ధిఁగూర్చెడివాఁడు ప్రసిద్ధముగను, త్రిభువనారాధనీయుండు విభుఁడునుండు. 2143

గీ. వఱలు వేదోక్తకర్మ లీబ్రహ్మ మఱియు, నామరీచ్యాదిమునులయిష్టానుసార
మిది యగును నుత్తమంబగుకృతయుగంబు, నిందుఁ బశువు లహింస్యంబు లెపుడుకూడ.

ఆ. ఇందు సంశయింప నిసుమంత పనిలేదు, పోయిరం" డటన్నఁ బోయి రెల్ల
మునులు సురలు విష్ణు వినుతించి మిక్కిలి, తమపదంబులకును తత్క్షణంబు. 2145

ఉ. పోవక నిల్చియున్న నలుమోములవానికి బ్రహ్మకున్ గృపా
స్థావర చిత్తుఁ డైనహరి సన్నిధిచేసి హయాననుండునై
చే వహియించి దండమును శ్రేష్ఠకమండలువున్ పరిశాంతవే
దావహసంస్తుతుల్ వరగ నమ్బుతసుస్మితుఁడై రయంబునన్.
2146

ఉ. "నీవు విధాత వన్నిటికి నీవె గురుండవు రాజరాజవున్
నీవె సమస్తమున్ నడప నిర్మలతన్ సుఖుఁనై చెలంగెదన్
నీ వెపుడైనఁ జిక్కుపడ నేనె సమస్తము సవ్యమానటుల్
చేవ దలిర్పఁ జేసెదను జెందకు సంశయ" మంచు నర్మిలిన్.
2147

గీ. పలికి యంతర్హితుండయ్యెఁ బద్మనేత్రుఁ, డిటు పరివృత్తిమార్గంబునందే నిలుపుచు
బ్రహ్మ మొదలైనవారి నప్పద్మభవతో, నేత్రుఁడు నివృత్తిమార్గంబునే వరించె. 2148

క. కని యిటు నివృత్తిమార్గం,బున నిష్ఠ నితాంత మెపుడుఁ బురుషోత్తముఁ డం
దును విద్యాసాహాయ్యము, మనుచున్ సర్వాంగతత్వమహనీయుండై.
2149

మ. మొదలన్ బుట్టఁగఁజేసి విశ్వమును సమ్మోదంబుతో దానిఁ బెం
చి దయావృత్తిని బూని దానిఁ దనలోఁ జిత్రంబుగా నెంతయో
యెదుగం జేసి విలాసభంగిఁ బ్రమదం బొప్పారఁ జెల్వొందఁజే
యుదయో పేతుని జిన్మయున్ హరిని నెంతో భక్తి సేవించెదన్.

ఆ. అజుఁడు తానె యగుచు నమరులు తానయి, విశ్వరూపి యగుచు వెలయువాని
వేదవేద్యు హరిని విశ్వేశు నవ్యయు, నచ్యుతున్ భజింతు నహరహంబు." 2151

మ. అని నారాయణు సంస్తుతించి పలికెన్ వ్యాసుండు మాతోడ ని
ట్లని. "మీకున్ వివరించినాఁడ నిది యత్యంతంబు మీ రింక వి
ష్ణుని సేవింపుఁడు వేదవాక్యముల విష్ణుస్తోత్రముల్ చేసి పెం
పున గాంచందగు "నన్న మే మటులె పెంపుగంటి మత్యంతమున్.
2152

క. అన విని జనమేజయుఁ డి,ట్లని వైశంపాయనుని గోరె "నార్యా!నాకున్
వినిపింపు విష్ణునామా,ళిని నర్థము చెప్ప తెలియలే రవి యెవరున్."
2153

క. అని యడిగిన వైశంపా,యనుఁ డిట్లని పలికె "మున్ను నర్జునుఁ డిట్లే
వినుతముగ నడుగఁ గృష్ణుడు, వినిపించినభంగి నీకు వినిపింతు నిదే.
2154

క. "నరనారాయణు లనఁగాఁ, బరగిన నిత్యోలము మనము వరజన్మము లీ
ధరణీధర ముడువఁగఁ గని, వరగుదుము వచింతు వినుము బహునామంబుల్.2155

—: నారాయణునిముఖ్యనామములవ్యుత్పత్తి :

సీ. నారంబు లనఁగను నీరంబు లవి నాకు, అయనంబు లనఁగను నలరుచోటు
లగుటచేతనె నన్ను నందురు నారాయణుం, డని; వసియించుచుండుట జగ
ములను నేనును జగంబులును నాలోపల, వాసుదేవుం డన వఱలుచుండు;
భూనభోంతరములఁ బూర్ణంబుగా నేను, వ్యాపించియుండుట వఱలు నాకు

గీ. విష్ణునామము; గను మనువిశ్రుతగుణ, మలరు నాకుఁ గావున నన్ను నార్యజనులు
కొలుచుచుందురు దివి భువి యలర నాదు, మధ్య దామోదరుఁ డను నామంబు కల్గె.

గీ. పృశ్ని యన నన్నము జలమ్ము వేదము నగు, పృశ్ని యన నమృత మ్మగు వీని నాదు
గర్భమునఁ దాల్చుటను బృశ్నిగర్భుఁ డందు, నన్ను పెద్దలు మిక్కిలి సన్నుతించి.

మ. అసులేందువిభ లగ్నికీలలును సూర్యాంశుల్ మదీయంబు లు
త్తమకేశంబులు గానఁ గేశవుఁ డనన్ ధ్యానింతు పెద్దల్ నసున్
సముదగ్రం బగుతేజ మిచ్చుట మనస్సంహ్లాదముంగూర్చుటన్
గ్రసు మొప్పారఁగ నగ్ని సోము లనువిఖ్యాతిం గనంగాంచితిన్. 2158

ఆ. అమలయోగభాగ మాహరింతును గాన, హరి యటందు వన్నుఁ: నరయ మున్ను
గోవనమహిరక్షఁ గావించి గోవింద, నామమును ధరించినాఁడ నేను. 2159

క. వీతం బగురోమావళి, చేతను నావిష్టుఁడనయి చెందితి నతివి
ఖ్యాతశిపివిష్టనామము, ప్రీతి వహించెదను నన్నుఁ బిలువఁగ దీనన్. 2160

ఉ. నల్లనివాఁడఁ గర్షణమునన్ భువి నల్లగఁజేయువాఁడనై
యుల్లసిలంగఁ గాంచెదను నుత్తమకృష్ణసమాఖ్య గల్గి సం
ధిల్లఁగ సత్తసత్తు నను ధీయుతు లందురు సత్యుఁ డంచు రా
జిల్లుదు జాతషడ్వికృతిఁ జెందక యంది యధోక్షజాఖ్యయున్. 2161

ఉ. సత్త్వమహాస్థితిన్ వఱలఁజాలుటచేతను నేను నట్టులే
సత్త్వము నాకతంబునను శక్తివహించుచునుంటచేఁ గడున్
సత్త్వగుణప్రధాన మగుజన్మము లందెడివాఁడనౌట నన్
సాత్త్వతుఁ డంచుఁ బిల్తు రవసాధుజనావళి జ్ఞానవంతులున్. 2162

సీ. చ్యుతము లేకున్కి నచ్యుతుఁ డంచు నన్ను ధా, తుత్రియాకృతిని బొందుదు శరీర
మును గానఁ బిల్తురు మునులు త్రిధాతునా, మమున నన్ మూఁడులోకములయందుఁ
బ్రాణధారకమయి వరగును ఘృత మది, యగుట మదర్చి ఘృతార్చి యందు
వృష మన ధర్మము వెలయు వరాహను, కపి యన నన్ వృషాకపి యటందు

గీ. రాదిమధ్యాంతరహితుండ నగుటచేత, ననుమును లనాద్యమధ్యుం డనంతుఁడ నిరి
శుచి యయినవాక్యములు నాకు రుచియగుటను, నను శుచిశ్రివుఁ డందురు వినుతభంగి.

చ. మునుపు వరాహమై జలధి మున్గినధారుణి నొక్కకొమ్మచే
తనె కడునెత్తినాఁడను ముదంబున దాననె యేకశృంగస
ద్ఘనమగునాఖ్యఁ దాల్చితిని గాంచితి మూఁడగుమూఁపు లందుచే
తను "త్రికకు"త్తటందురు సుధర్మ యశస్వులు బ్రాహ్మణోత్తముల్. 2164

క. కలిగించుచు లోకంబులఁ, గలిగించుచుఁ జేతనంబు గలిమికతమునన్
విలసిల్లుదును విరించిగ, వెలయుదుఁ గపిలాఖ్య సాంఖ్యవిదు లొసఁగుటచే. 2165

గీ. అరయఁగ హిరణ్య మనుమాట కర్థమగును, యోగ మనఁగను దాని నే నొంది యుంట
గర్భమున నన్నును హిరణ్యగర్భఁ డందు, సర్వ వేదంబులును నేనె సంతతంబు.

గీ. ఆదినారాయణుండ నేనౌదునుసుమ, క్రిమము నక్షరమను విభాగములు నేనె
వామదేవోక్తమార్గంబుఁ బట్టి మహితుఁ, డైనపాంచాలబుషియు మదంశ మండె.

గీ. ఉత్తమం బగుయోగంబు నొందినట్టి, గాలవుండు బాభ్రివ్యుండు మేలు పొంది
క్రిమము శిక్ష ప్రికాశిలఁగా నొనర్చె, మత్కటాక్షంబునన్ లవమాత్రిచేత. 2168

చ. పొలుపుగఁ బుండరీకుఁ డని భూరియశంబును బ్రిహ్మదత్తుభూ
తలపతి కాంచి చూచి వసుధాస్థలి జన్మమృతుల్ విపాదమున్
తలఁచి జయింప వానిని ముదంబున యోగముఁ బూని మత్కటా
క్షలవముచేత యోగిజనకాంతులు పొందనిసుస్థితిన్ గనెన్. 2169

గీ. ధర్మఁ డనినట్టిసాధుసత్తమున కేను, గలిగితిని నరనారాయణు లనఁ జెలఁగి
రెండురూపంబులను ధర్మరీతి నిలువ, నందుచే నన్ను ధర్మజుఁ డనిరి మునులు.

గీ. రెండురూపంబులను దాల్చియుండి నేను, గంధమాదనపర్వతాగ్రింబునందుఁ
దవమొనర్చుచు నుండంగ దక్షయజ్ఞ, హరణమొనరించి శివుని శూలాయుధంబు.

గీ. వచ్చిచేరెను నాదగువక్షముఁ గడు, ముంజవర్ణము కేశముల్ పొందె నపుడు
కనుక ననుముంజకేశుఁ డం చనిరి మునులు, భవుఁడు విముక్త పిదప నాపైని రాఁగ.

గీ. ఒకయిషీకము పరశునామకమహాయు, ధంబుగా నేను మంత్రించి తత్క్షణంబు
విసువ శివుఁ డది ఖండించి విడిచెఁ గాన, ఖండపరశు వనంగ నాఖ్యయును గలిగె,

చ. శివునకు నాకు నవ్వ డతిశీఘ్రముగా రణమయ్యె లోకముల్
మివులఁ గలంగె బ్రిహ్మయును మేలు ఘటిల్లఁగఁజేయ దేవతా
నివహము వానిచందులును నిర్మలభక్తిని దోడరాఁగ నా
శివునిసమీప దేశమును జేరి యిటుల్ స్తుతియించి రెంతయున్. 2174

చ. "జయ! పరమేశ! నీ కిటులు సంగరకృత్యము ధర్మమూనె? యీ
ద్వయము నమూర్తముల్ నిగమవర్గసువేద్యము లైనతత్త్వ మీ
ద్వయతను శర్వవిష్ణు లనఁ బావనరూపము లందెఁ గాని సుం
తయును విభేద మున్నదియె చూడఁగ నిర్వారియందుఁ దత్త్వముల్.

మ. నరనారాయణు లన్నరూపములతో నారాయణుండే యిటుల్
ధరణిన్ ధర్మము నిల్పఁ జేయుఁ దపమున్ తాదాత్మ్యముం జెంది నీ
కరయంగాఁ గడుమొక్క నర్హుఁడగుఁ గాదా?" యన్న నానందమం
ది రయం బాతఁడు మొక్కె నాకుఁ బ్రియతన్ దెల్పంగ నే నంతటన్. 2176

మ. "శివ! నిన్నున్ స్మరియించునాతఁడె యగున్ జిత్తంబునన్ నన్ను సం
స్తవభంగిన్ స్మరియించువాఁ డగును త్వద్భక్తుండు మద్భక్తుఁడున్;
శివవిష్ణుద్వయ మొక్కఁ బే యనుటకున్ శ్రీవత్సముం దాల్తు శాం
భవశూలాంకితమౌనటుల్ మఱియు మత్పాణ్యంకసందీప్తితో. 2177

క. శ్రీకంఠుండనఁ బరుగుము, నీకును నాకును రవంత నెగడునె భేదం
బేకరణి" ననఁగ నాతఁడు, నాకున్ మితుఁడు నయ్యె నయమొసఁగంగన్. 2178

క. నీకంటె ముందు పార్థా!, చేకొని శూలంబు ప్రీతి శ్రీకంఠుఁడె యి
స్తోకరిపురంచయంబును, నాకంబున కంపు నీ కొనర్పఁగ జయమున్. 2179

క. కావున శంకరు నెప్పుడు, భావంబునఁ గొలుచుచుండి పడయుము శుభముల్
నీ" వన నర్జునుఁ డల్గ్లే, భావించి జయంబుఁ బడయుఁ బరమేశుశివున్. 2180

క. అన విని జనమేజయనృపుఁ,డనియెను "నారదుఁడు వెడలి యానరనారా
యణులను గని సంభాషణ, మును జరపె నటంటి వమితమోదం బెసఁగన్. 2081

క. వారలసంభాషణమును, గోరెద వినఁ జెప్పు" మన్నఁ గూరిమిమీరన్
నేరిమి వైశంపాయనుఁ, డీరీతి వచించెఁ బరమమృదువాక్ఫణితిన్. 2182

గీ. రమ్యమూర్తులను నరనారాయణులను, జేరినంతనె వారలు నారదుఁ గని
యెసఁగి రాతిథ్య మది గని యెప్పుమీఱి, నారదుం డిట్లు పలికెను వారలఁ గని.

శా. "శ్వేతదీపమునందు మీకృపమెయిన్ శ్రీదేవునిం గంటిఁ ద
ద్దీప్తుల్ రూపము మిమ్మునంబోలినవె మీరే యాతఁడేమో యనన్
శ్వేతాంగుల్ విజితేంద్రియుల్ మహితమౌనిశ్రేష్ఠు లన్నన్ గడున్
బ్రీతింజూపును వారితో నతఁడు వర్తించున్ గృపాధాముఁడై. 2184

గీ. కరుణ నాకు శ్వేతద్వీపవిహారమెల్ల, స్పష్టముగఁ దెల్పి భావి యుజ్జ్వలమహోవ
తారములఁగూడ నెటిఁగించె ధన్యుఁడనుగ, నతని నిరతంబు స్మరియింతు నాత్మలోన.

గీ. పరమశాంతిస్వరూపమై పరగుచుండు, నెపుడుఁ గూడ శ్వేతద్వీప మెల్లగతుల
సూర్యసోమాంశుకాంతులు చూడ నుచట, వాయుసంచార మే యందు వరలకుండు.

క. లోకవిభుఁ డగుహరి కా, లోకింపఁగ వారిమోద లోలత మిగులన్
నా కది తెలియును నేనును, నేకాంతిభ క్తి నుంటి నెుతయు నచటన్. 2187

ఉ. ఆతఁడు వీడుకొల్ప ననుఁ నచ్చటినుండియె వచ్చినాఁడ నం
ప్రీతిని మీసమక్షమున వేఁడుక నుండెద నన్న వారు నం
జాతమదంబుతోడుతను నమ్మతిఁ జూపిన నుండిపోయె ని
ష్ప్రతిశయంబుతో జలరుహాసనుపట్టి సహస్రవర్ష ముల్. 2188

ఆ. పరమశాంతి నంది వారి నీడొక్కని నార,దుండు పోయి ప్రీతి నుండెఁ దనదు
నాశ్రమంబునందు నఖలామర శ్రేష్ఠ,పూజ నందుచుండి పొలుపెసంగ." 2189

క. అని పలికిన వైశంపా, యనుఁ డను నృపవర్యుతోడ "హరియాశ్రయమే
యనుపమశుభదాయక మగుఁ,గనుక నతని నాశ్రయించి కనుము శుభంబుల్. 2190

మ. హరివిద్వేషి కిహంబు లేదు పరమ ట్లాపంతయున్ లేదు శ్రీ
హరివిద్వేషికి వంశహానియగు దేహశ్రేణి కన్నింటికిన్
హరియే యాత్మ నిజాత్మగౌరవము లేదా మానవుం డందఁడే
నిరతంబున్ బహుకష్టనష్టములు? తన్నిర్భాగ్యుఁడున్ మర్త్యుఁడే? 2191

గీ. వ్యాసభగవానుఁ డన్నట్టివాక్యము లివి, వ్యాసుఁ డన్నను హరియె శ్రీహరికిఁ గాక
భారతాధ్యయనంబు లోకాళియందు, నన్యునకు సాధ్య మగునొక్కొ? యరసిచూడ."

క. అన విని జనమేజయుఁ డిట్లని యడిగెను "దాల్చెనంటి వాహరి చతురా
ననునకుఁ బ్రత్యక్షంబయి, వినుతహయగ్రీవరూపవిభవంబు కృపన్. 2193

ఆ. హేతు వేమి విష్ణు విటులు హయగ్రీవ, మందఁ జెప్పు" మన్న నాతఁ డిట్లు
చెప్పఁదొడఁగె నంత శ్రీవిష్ణుహయవద, నానురూపగాథ నద్భుతముగ.

-: హయగ్రీవావతార కథ :-

చ. విలయము వేళ నీరముల విష్ణుఁడు చెందఁగ యోగనిద్ర యం
వ్వలఁ జనెఁ జాలకాలము శుభంబుగ విష్ణుఁడు మేలుకాంచి తాఁ
దలఁచెను సృష్టిచేయఁగను దత్క్షణమే యహ మండె రూపమున్
నలువగ నామహామహుని నాభిసరోజమునుండి యంతటన్. 2195

చ. చెలు వగునాదిభూతములు సృష్టికి వేదము లవ్వి నాలు గా
నలువముఖంబులన్ వెలసినన్ త్రిగుణంబులు పద్మనాభునం
దు లయము నందియుండినవి తోయరుహాసనుఁ డయ్యె సత్త్వ మి
వ్వలి కరుదెంచి రాక్షసభవంబులఁ గాంచె గుణద్వయం బిఁకన్. 2196

చ. కని మధుకైటభాఖ్యులను గాంచి భవంబు రజస్తమంబు లీ
యనువున నాల్గువేదముల నంతటఁ గైకొని పాతిపోయి బం
ధన మొనరించి వానిని ముదంబున వైచి రసాతలంబునన్
గని రతిహర్ష మానలువ శావఁగఁ బార్థనచేసె విష్ణువున్. 2197

శా. శ్రీరమ్యంబుగఁ గాంచె విష్ణువు హయగ్రీవావతారంబు సొం
పారన్ వర్ణములెల్ల వేదపరతన్ వర్తిల్లుచున్ వేగమే
చేరంగాంచి రసాతలంబు ఘనతన్ జేసెన్ మహానాద మో
కారంబున్ విని దైత్యు లాతనిపయిన్ గాల్దివ్వఁ గయ్యంబునన్. 2198

ఉ. వార లెఱుంగలేనియెఱభంగిని విష్ణువు చేరి బంధముల్
నేరిమిఁ గోసి వేదముల నిస్తులశక్తిని దెచ్చియిచ్చి పం
కేరుహసంభవుం డలరఁ గేవల మేమి యెఱుంగనట్లుగా
క్షీరసముద్రిమధ్యమున శేషునితల్పముఁ జేరె నెమ్మదిన్. 2199

ఆ. అచట వీరవరత నాహయగ్రీవుండు, కసిమసంగఁజేసెఁ గలుషహృదయు
లైనరాక్షసులను; హయవదనుఁడు హరి, యీవిధంబు గాఁగ నెసఁగెఁ గీర్తి. 2200

గీ. పరమచిత్రంబు చూడ శ్రీహరిచరిత్ర, గుణియు నిర్గుణుఁ డాతండు గుణసమాజ
కల్పనకరుండు నాశనకరుఁడు మఱియు, గుణనిబద్ధుఁడు ముక్తుండుకూడ నగును. 2201

చ. కృతువులు వేదముల్ తలఁపఁగా సకలంబును నెల్ల వేళ శ్రీ
పతివరముల్ కనుంగొనఁగ భవ్యరసాదులు భూతజాలముల్
వితసుకృతక్రియాతతులు వారిరుహాక్షువరంబులే యగున్
మతి దలపోయుకంటె హరి మాన్యశుభాకగకృత్య మున్నదే?" 2202

క. అన విని వైశంపాయను, జనమేజయుఁ డడిగెఁ బరమశాంతిశ్రీ ని
చ్చున దైకాంతికధర్మము, వినిపింపఁగ విపులభంగి విస్పష్టముగన్. 2203

-: ఏకాంతిక జనధర్మములు :-

సీ. సదయుఁడై మిగుల వైశంపాయునుం డిట్లు, వినిపించె "నారాయణునికటాక్ష
మునను బ్రహ్మకు మున్ను మనమునం దోఁచె నే, కాంతికధర్మముల్ కరుణ నతఁడు
దత్ఫున కెఱిఁగింప దయ నతండును విని,పించె సూర్యునకు విన్పించె నతఁడు
మనువున కాతఁడు మహితుఁ డిక్ష్వాకున, కొసఁగె నీరీతిగా నెసఁగె నవియు

గీ. మఱియు నారదమౌని బ్రహ్మయె వచింప, నొసఁగె శిష్యుల కిట్టు లీయుర్వి వెలసెఁ
దలఁప నేకాంతికంబులౌ ధర్మము లని, కడునగాథంబు లివి సుమ్ము కాన వినుము.

ఉ. ఎల్ల గుణంబులందును నహింస యె ముఖ్యము దానఁ బ్రీతి సం
ధిల్లును విష్ణుమూ ర్తికి మదిం దలపోయఁగ విష్ణుమూ ర్తి యే
తెల్లము గాఁగ క్షేత్రమునఁ దేజరిలంగ నువాఁడు వానికిం
జెల్లును నాల్గునా మములు సిద్ధము లవ్వి జగంబులందునన్. 2205

గీ. వాసు దేవాఖ్య పరిథమంబు వానిలోన, నెసఁగు సంకర్షణుం డన నిందు రెండ
వదిగఁ బ్రద్యుమ్నుఁ డది మూఁడవది తలంప, నాలుగవ దనిరుద్ధుఁ డన్నట్టిదె యగు.

క. ఈనాలుగునామంబులఁ, గానంబడుచుండ నతఁడు కానంబడఁ డిం
తేనియు నింద్రియవితతికిఁ, గానంబడుచుండు భక్తికలితున కెన్నన్. 2207

క. శాంతియె మూలం బగు నే, కాంతిక మగుభక్తిఁ గనఁగఁ గాంక్షానాశం
బెంతయు శాంతికి మూలము, చింతామూలం బశాంతి చింతింపంగన్." 2208

మ. అనినంతన్ జనమేజయుండు విని "యార్యా! యింత శ్రేష్ఠత్వమున్
గనునేకాంతికధర్మమున్ విడిచి లోకంబెల్ల నన్యంబునం
దున మగ్నంబగుఁ గారణం బెదియొ విందున్ జెప్పవిమా" యన్న ని
ట్లనె నాతండు "వికారముల్ పుడమి మూఁడౌఁ జూడ నమ్మాఁటిలో. 2209

గీ. సాత్త్వికవికారములు మేలు సత్త్వగుణము, నాశ్రయించినవార ల హరియె యెపుడుఁ
గాచుచుండును నిరత మేకాంతికులుగ, వారి నొనరించి యాతండు భద్రము లిడు.

మ. కల నున్నన్ మతి మేలుకొన్న బహుధా కష్టంబులం బెట్టు న
వ్వలిరెం డౌగుణముల్ తమంబు రజమున్ భావింపఁగా నీగుణం
బులు మర్త్యున్ గ్రియలన్ బ్రవృత్తపరుగా బోధించు నామర్త్యఁ డ
వ్వల దవ్వో హరికిన్ భవంబునకు దాపై దుఃఖమగ్నుండుగాన్. 2211

క. పరమైకాంతికు లెవ్వఁడు, హరియం దుండుమరు హరియు ననవరతంబున్
గరుణన్ వారలయం దే, కరమున్ వసియించు శుభము కలుగంజేయున్." 2212

సీ. అనినంత ముదమున జనమేజయన్నృపాలుఁ, డడిగె వైశంపాయనాంచితమతి
"నయ్య! వేదాదులు నాసాంఖ్యయోగాదు, లటె పాంచరాత్రాదు లరయఁ బాశు
పతము మున్నగుసాధనతతికి నిష్ఠ వే,ఱో లేక యన్నిటి కొక్కటియునొ
దయయుంచి చెప్పు ముత్తమపుణ్యపురుష!"య,న్న నతం డిటులు వచించెను బ్రియమున

గీ. వందన మొనర్చి నిజగురువర్యమునికిఁ,"గనఁగ నన్నింటిలక్ష్య మొక్కటియె సుమ్ము
ఆదినారాయణుం డగుహరిని బడయు, ఋజుపథంబులు సంశయ మింత లేదు. 2213

సీ. వేదపరివర్తకవిఖ్యాతిఁ గనె నపాం, తరతముఁ డనుయశోధాముఁ డైన
వ్యాసుఁడు; సాంఖ్యపరివర్తకుం డయ్యెను, గపిలుండును; హిరణ్యగర్భుఁ డందె
యోగపరివర్తకాభ్యున్నతి; పాంచరా, త్రమునకు విష్ణువు విమలపాశు
పతమునకు శివుండు భవ్యపరివర్తకుల్, పాంచరాత్రం బన వైష్ణవమత"

గీ. మనిన జనమేజయుండు "మహాత్మ! వ్యాసుఁ, డగుఁగద! పరాశరాత్మజుఁ డాతఁ డెట్లు
పొందెఁ బేరు నారాయణనందనుఁ డని", యడుగ వచియించె సంప్రీతి నాతఁ డిట్లు.

-: వ్యాసునికి నారాయణ నందనత్వము :-

V.R.NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 2215

మ. "తొలుతన్ సృష్టియొనర్ప బ్రహ్మను మహాత్ముం డైననారాయణుం
డలఘుప్రీతిని నాభివంకజమునన్ వ్యక్తుండుగాఁ జేసె న
న్నలువన్ జేరిచె నెల్ల వేదము లగణ్యం బైనభంగిన్ గడున్
జిలుకంజేయఁ గృపారసమ్ము కలిగించెన్ బుత్తి బోధాత్మునిన్.

గీ. తనయుఁ బిలిచి యపాంతరతముఁడ యనుచు, "వినుము శ్రుతు లన్నియును నీప్రపౌత్రుఁడుగను
పిదప వ్యాసం బొనర్పుము ప్రీతి మీఱ", నన్న నాతండు విని భేద మలరఁ జేసె.

శా. "వేదవ్యాస! కుమార! నీవలన సంప్రీతిం గనంగంటి నీ
వేదవ్యాసమహత్త్వ మీజగములన్ విఖ్యాతమై చెల్లు సం
పాదింపంగల వీవఖండ మగుశోభన్ ధర్మరూపంబవై
మోదంబార మహామునిప్రతతిలో ముఖ్యుండవై యుండుచున్. 2217

గీ. కందు వుత్తరకాలంబునందు జన్మ, మల వసిష్ఠునివంశంబునందు శ్రీప
రాశరసుతుండవై కడురమ్యకీర్తి, శాలివై వేదములను వ్యాసంబొనర్పు. 2218

ఉ. నీవలనన్ జనించి ధరణిన్ కురువంశనృపాలు రెందఱో
చావు గడింతు రోషమున సంగరరంగమునందు వారలున్
జావఁగఁ గాలదోషమున సంకరతఁ గన వేదముల్ మహా
భావుఁడవై కుమారవర! వ్యాసమొనర్తువు మౌనిగణ్యతన్. 2219

గీ. ధర్మసందేహవితతి నుత్తమతఁ బాపి, పరమపావనబహుశుభవాక్యములను
సంశయచ్ఛేదకరుఁ డనుశాశ్వతయశ, మందుదువు లోకహితవాణి వనుబిరుదున.

ఉ. రాగముమాత్ర ముండును విరాగము నీసుతుఁ డందు నీకు నీ
రాగముచేత లోప మది రాదు రవంతయు సర్వవేదశా
స్త్రాగమబుద్ధి యోగము మహాత్మత సాంఖ్యము నీకుఁగల్గు నీ
వేగతి నున్న బంధమది యింతయుఁ గానవు పుణ్యశాలివై. 2221

గీ. అరిగి వర్తింపుము నిజేచ్ఛ”ననుచుఁబంపెఁ,గనఁగ వ్యాసుండునారాయణునినుతుఁడయి
నట్టికథ యిది వ్యాసుఁడే యలరి యడుగ, మున్న జెప్పెను మాకును గన్నతముగ.

ఉ. భారతసంహితారచనబంధురమౌ శ్రుమమండియున్న వి
స్తారతపోధనుండును నుదారుఁడు పూజ్యుఁడు వ్యాసమౌని సు
స్మేరముఖాబ్జుఁడై తనకు శిష్యులమై మనుమేము చేయుస
త్కారములన్ గ్రహించుచు ముదంబునఁ గొంతగ సేదదేరుచున్. 2223

మ. పరిచర్యాఫల మప్పుడే యొసఁగఁగా భవ్యంబు లౌ వేదసు
స్థిరధర్మంబులు భారతాగమసువై శిష్టార్థముల్ చెప్పుచున్
కరమున్ మ మ్మాలరించువేళ నధికం బౌభక్తి మే మాతనిన్
కరుణన్ దెల్పు మనంగఁ దెల్పె నిది పొంగన్ మేము సంతుష్టితో. 2224

గీ. నారదునికిఁ బరాశరనందనుండె, ము న్నెఱిఁగించె ధర్మజుముఖులు కృష్ణుఁ
డును వినంగను నియ్యది వనజనేత్ర, ఘనహాయగ్రీవ జన్మసత్కథయుఁ దెలిపె.

గీ. పార్థుఁ డడుగంగఁ గృష్ణుఁడే భవ్యము లగు, స్వీయనామావళుల్ చెప్పి ప్రియ మొసంగె
నవి యెఱిఁగించియే యుంటి నంతెకాక, పార్థుఁ డడుగంగఁ జెప్పెను వ్యాసుఁ డింక.

గీ. వివిధవేదపథంబులభేద మేమి, లేమిఁ జెప్పెను మతియును శ్లేమ మొదవఁ
జెప్పె నేకాంతికజనవిశిష్టమైన, ధర్మచయమును విన హరి ధర్మజులును. 2227

గీ. నైవికంబుగ నేఁడు నీ కీవిధమునఁ, జెప్పినాఁడ నారాయణశ్రేష్ఠనార
దోక్తవాఙ్మయ మిది యెల్ల నొప్ప భువిని, శ్రేయ మొసఁగుచు నారాయణీయ మనఁగ.

ఉ. నారాయణీయ మెప్పుడు, పారాయణచేయువారు పఠియింపంగాఁ
గోరిక వినువారును భువి, నారోగ్యైశ్వర్యవితతి నందుదురు సదా.” 2279

చ. అన విని ధర్మనందనుఁడు నప్పుడు భీష్మునితోడఁ బల్కె “నీ
వనుపమభంగిఁ జెప్పితి వహా! యన ధర్మము లెల్లఁ బ్రీతి నా
కును వినుపింపుమీ వినఁగఁ గోరెద ధర్మములందు శ్రేష్ఠమై
తనరెడుధర్మ” మన్నను నతం డిటు పల్కెఁ గృపాంతరంగుఁడై. 2230

ఉ. “శ్రేష్ఠము కానిధర్మ మెదొ చెప్పము పిమ్మట నేను జెప్పెదన్
శ్రేష్ఠము నైనధర్మమును జింత యొనర్పఁగ సర్వధర్మముల్
శ్రేష్ఠములే; నరుల్ తమదుచిత్తముఁబట్టి యెదేనిధర్మమున్
శ్రేష్ఠము గాఁగ నెంచుచును జేసిన దాన శుభంబులౌఁ గడున్. 2231

-: భృగుఁడను విప్రుని చరిత్ర :-

సీ. అవ్రతిహతగతి నందు నిందుఁ జరించు, నారదుం డొకనాఁడు చేరి యిందు
స్వర్గలోకంబున సముచితసత్కృతు, లంది సుఖాసీనుఁ డయి వసింప
"నారదా! లోకసంచారివి నీకన్న, వింత యేదైనను విశదపఱుపు"
మన్న నారదుఁ డంత నాయిందునకుఁ జెప్పెఁ, "భాగీరథీతీరపరిసరములఁ

గీ. గలదొకానొకనగరంబు ఖ్యాతిమీర, నందు దాని మహాపద్మ మని జనంబు
లాపురంబునఁ జేయును గాపురంబు, భృగుఁ డసంగను నొప్పసద్విప్రవరుఁడు. 2232

ఉ. సంతతధర్మవంతుఁడును సత్యపరాయణుఁడున్ మహోన్నత
స్వాంతుఁ డహింసకుండు ఋజువర్తనుఁ డింద్రియనిగ్రహుండు న
శ్రాంతకులోచితక్రియల సక్తుఁడు రక్తివిహీనుఁ డన్యథా
యెంతయుఁ గోపహీనుఁ డరిహీనుఁడు నుత్తమపుత్రివంతుఁడున్. 2233

ఉ. న్యాయముగా లభించినధనాదులచే నతిథివ్రజంబులన్
బాయక బంధుమిత్రులను పర్వదినంబుల దేవతాతతిన్
ధ్యేయముగా సపర్యలను దేల్చుచు మిక్కిలి తృప్తిఁ గూర్చి యా
మ్నాయనిషిద్ధకర్మముల మాని చరించు నతండు శ్రేష్ఠతన్. 2234

గీ. ఉత్తమోత్తమవిప్రుఁడై యుండి యతఁడు, సర్వజనగౌరవము నంది జరపుచుండ
నెల్లవైదికకర్మలు హితమతి యయి,వచ్చె నొకవిప్రుఁ డొకనాఁడు వానికడకు. 2235

గీ. ఆత్మనిష్ఠఁ జెలంగఁగా నభిలషించు, తనకడకు వచ్చినట్టియాధరణిదివిజు
నతిథిసత్కారములఁ బ్రీతినందఁజేసి,పలికె నిట్లని భృగుఁ డను బ్రాహ్మణుండు. 2236

క. "ధరణీసురవంశోన్నత, చరితా! యాత్మానుభూతిఁ జరియించుచు సుం
దరమును సత్యము శివమ్ముగు, వరపదమున నుండ నాకు వాంఛ యెసంగున్. 2237

క. నిత్య మఖండానందము, స్తుత్యంబుగఁ గాంచఁగలుగుచొప్పను జెప్పన్
సత్యపరాయణు నిను నే, నత్యంతము గోరుకొందు నానతి యీవే. 2238

గీ. ఘోరసంసారవార్ధిఁ గూలియున్న, నాకు సాధ్యము కాకుండె నేకరణిని
నట్టినుస్థితి కావున నడిగినాఁడఁ, గాదనక చెప్పఁగదవె యోగ్యప్రదీప్త!" 2239

చ. అన విని యాతఁ డిట్లనియె "నార్య! యదే కనఁగోరి నేను వ
చ్చినపని యెన్నొచో ట్లరసి చేరితి నిందు ననేకమార్గముల్
పనుపడు ధర్మసౌధము నివాసముగాఁ గనఁగోరువారికిన్
జనులను గోటికొక్కనికి సాధ్యము నిత్యముదంబు నందఁగన్. 2240

గీ. బ్రహ్మచర్యముచేత గార్హస్థ్యధర్మ, పరతఁ దపమున నిష్కర్మ బహుళయజ్ఞ
యాగముల దానముల భక్తి యోగమునను, తల్లిదండ్రిలసేవ శాంతమున దాంతి.

క. వరసత్యవ్రితమున స, ద్గురుభక్తి నహింస పుష్పకోట్యర్చనమున నీ
కరణిని పెక్కువిధంబులఁ, బరగంగని మోక్షమంది భాసిలవచ్చున్. 2242

ఆ. ఐన నేమి యొంద ఆందఁగాంచిరి దాని?, నందఱి కది సాధ్యమౌనె చూడ
నొక్కమాట వినుము చక్కనిమార్గంబు, నీకుఁ జూపువాఁడ నిశ్చయముగ. 2243

క. "నైమిశ మనునుత్తువన, సీమను గోమతి యనంగఁ జెలువారును సం
క్షేమము గూర్చుచు నదియొక, టీమహితనదీతటంబునవ్వల నొకచో. 2244

క. ఒకపుణ్యహ్రిద మున్నది, సకలమనోరంజకత్వసంపాదకమై
ప్రికటంబగుచుండును దా, నికిని మహాపద్మ మనెడినియతాహ్వాయమున్. 2245

గీ. దాని సేవించి మున్ను మాంధాతృఁ డాది, రాజవర్య లిహంబు పరంబుఁ గాంచి
మించి రిందును నందు నామేటిహ్రిదము, తటమునం దొక్కనాగంబు తనరుచుండు.

ఉ. ఆతని పేరు పద్మఁ డని యందురు కాంచె నతండు మిక్కిలిన్
ఖ్యాతిని ధర్మమున్ దయయు నంచితభంగి గడించి చాలఁ బు
ణ్యాతిశయంబు సాధుచరితాతిశయంబును నంది సర్వలో
కాతిశయుండునాఁ బరగు నాతనిఁ జేరుము నీవు వేగమే. 2247

గీ. నీకు వలసిన దెల్లను నిపుణముగను, దెలిపి యాతఁడు సంతోషదీప్తి నించుఁ
బోయి రమ్మన్న నాతండు పొంగిపోయి,విప్రిఁబూచించి మఱునాఁడు వెడలె నటకు.

సీ. బహుతీర్థసేవలు పచరించుచును భృగుఁ, డరిగి కాంచెను నైమిశాటవిఁ గడు
నందు విరాజిలునట్టిగోమతి యను, వాహినీతీరంబుఁ బట్టి యేఁగి
తగ మహాపద్మ హ్రిదంబును గనుఁగొని, దానితటంబునఁ దనరునట్టి
పద్మనాగుని మహాభవ్యమందిరమును, గని ద్వార దేశంబునను నిలువఁగ

గీ. పద్మనాగుని పత్నియు స్వాగత మిడి, లోనికిం దీసికొనిపోయి పూని పూజ
శార్చన లొనర్చి సంతుష్టు నతనిఁ జేసి, కాంచి వచ్చినవని యడుగంగ నతఁడు.

గీ. "పరమసాధ్వి! పుణ్యుండు నీపతిని గనఁగ, వచ్చినాఁడను జూపింపు వాని" ననఁగ
"నినరథంబును నడపంగ నేఁగె నతఁడు, వానివం తిప్ప డగు నెలవరుసయందు.

గీ. ఆతఁ డేడెన్మిదిదినంబులందు వచ్చు, చెప్ప వచ్చినపని నేను జేయుదాన
సంశయింపక" యనిన నాసాధ్విఁ గాంచి, "అన్య మేమియు నే నింక నభిలషింప.

ఉ. దేవిరొ! నీమగండు చనుదెంచెడిదాఁక వసించుచుందు నీ
పావనమందిరంబునకుఁ బ్రాంతమునం గలయూవనంబునన్
నీవిభుఁ డేఁగుదేరఁగ నె నీ వెటోఁగింపుము నాదువార్త"యం
చావిబుధుండు పోయి గహనాంతరమందుఁ దవంబొనర్పఁగన్. 2252

ఉ. ఆఱుదినంబులయ్యె లవమైనను హారము నిద్రగాంచ కా
పాఱుఁడు చేయుచుండఁగ జవంబు తపంబును పద్మ్నపత్ని యే
తేరఁగఁ బుత్రబాంధవు లుదీర్ణభయంబును భక్తి తోఁవఁగాఁ
జేరి మహీసురున్ నమితశీర్షమునన్ వచియించె నిట్టులన్. 2253

ఉ. "భూసురవర్య! మే మతిథిపూజ యొనర్చుట ముఖ్యధర్మమై
వాసిని గన్నవాగము భవత్కృపఁ గాంచఁగ వచ్చినాము మా
దోషములన్ క్షమించి కృపతోడను ధర్మవిరోధమున్ మమున్
వీసము తాఁకకుండునటు ప్రీతిగొనంగఁ దె యాతిథేయమున్. 2254

క. ఫలములొ మూలంబులొ కా, యలొ పాలో లేక మంచియన్నంబో నీ
తెలిపినభంగిని బెట్టఁగఁ, గల మవి గ్రహియించి మమ్మఁ గావంగదవే." 2255

క. అని బతిమాలెడివారలఁ, గనుఁగొని యావిప్రవరుఁడు కరుణదలిర్పం
గను నిట్లనె "మీ రన్నది, వినఁగంటిని వినుఁడు నాదువిన్నప మిదియున్. 2256

చ. వ్రతమును బూనినాఁడ నిటఁ బద్మ్నఁడు వచ్చెడిదాఁక నెట్టిసం
గతి గన ముట్ట నెయ్యదియుఁ గల్గుదు దాహము త్రుతొ క్తింతయున్
మతికిని దోఁప దిట్టియెడ మావ్రతభంగము చేయ మీకు స
మ్మతమె వచింపుఁడీ యలుక మాకు రవంతయు లేదు మీపయిన్. 2257

గీ. ఎనిమిదిదినంబు లీవ్రత మేను పూని, నాఁడ నాఱుదినంబు లీనాఁటి కయ్యె
నింక రెండుదినంబు లిట్లే వసింతుఁ, బిదపఁ గుడిచెద మీయింటఁ బ్రీతిమీఱ. 2258

గీ. వచ్చినను రాకపోయినఁ బద్మ్నఁ డవ్వ, డంతవఱకును నన్వీడుఁ డంద" అన్న
వారు మాటాడఁజాలక వచ్చినట్టి, దారిఁబట్టిరి తద్వ్యాఖ్యధర్మ మెఱిఁగి. 2259

క. ఎనిమిదివసము లైనం, తనె పద్మ్నఁడు వచ్చెఁ బంపఁ దరణియుఁ గడఁకన్
దనయింటికి వచ్చినయా, వెను వెంటనె చెప్పె నతనిపెండ్లా మెల్లన్. 2260

చ. గురువయి భక్తి శిష్యునకుఁ గోరిక వేదములన్ బఠింపఁగా
ధరణిసురవ్రజంబునకు ధాత్రిజనంబులరక్ష రాజ శే
ఖరునకు న్యాయమార్గమునఁ గాంచ ధనంబును వైశ్యజాతికిన్
పరమసపర్య పైత్రివిధవర్ణ జులందున శూద్రజాతికిన్. 2261

మ. పరిపాలించుట రాజునాజ్ఞ నుభటవ్రాతంబునం దెల్లస
త్పురుషశ్రేణికి సారభూతమయి సత్పుణ్యాక్షమామూలమై
వరగంగాంచు గృహస్థధర్మరతి సర్వప్రాజ్ఞలోకాళికిన్
విరతిశ్రీ ఘనయోగికిన్ పతియెడన్ సేవల్ కులస్త్రీలకున్. 2262

శ. పరమవ్రితములు కావున, జరపితి నీమనసు కెక్కుశరణిని గానీ
వరవిప్రుం డొక్కఁడు నిన్, గరముం గనవచ్చి తపముఁ గావించు వనిన్. 2263

శ. ఎనిమిదిదివసము లయ్యెను, తినఁ డేమియుఁ దాగఁ బోఁడు ధీనిధి యగుచున్
నినుఁ గనుఁగొనుపర్యంతము, గొన నేమి యటంచు వ్రితముగొని యుండు వనిన్.

శ. త్వరితగతి నేఁగి యాతని, వరివస్యం దనిపి తెచ్చి భవ్యాతిథ్య
స్ఫురణంబునఁ దేల్పుఁజనుఁ, గర మన నాతండు కోపకలితుం డగుచున్." 2265

శ. "నే నొక్కని దర్శనమున, కై నేఁ డేఁగెదనె? నీవు కాంతా! కనవే
కానఁగ ననుఁ దేవతలే, మానిని! వచ్చెదరు నేను మర్త్యునిఁ గనుటా?" 2264

చ. అన విని వాని భార్య "తగునా? యిటు లాడఁగ విప్రదేవుఁ డే
డైనఁబదినాళ్లనుండి నిను నిచ్చటఁ గానఁగ వేచియుండె స
జ్జనుఁ డగువిప్రు సాదరత చక్కఁగఁ జూడనివాని పాప మే
యనువునఁ బాపుకో నగునె? ఆర్య! త్వరం జని విప్రుఁ గొల్వుమా. 2267

ఉ. మానమహోవ్రితంబునను మానవుఁ డందఁగనేర్చెడున్ దృఢ
జ్ఞానము; పొందనేర్చును దినంబు దినంబు మహాభివృద్ధియున్
దానముచేత; సాధుజనతత్పరతన్ వరివస్య నెట్టివాఁ
డైన నిహంబునుం బరము నందు నటందురు పండితోత్తముల్. 2268

గీ. తపమొనర్చు నీరాశఁ దాను గోరి, యున్నవిప్రుని బూజింపు ముత్తమమగు
ధర్మమును నిల్పు" మన్న నాతండు మిగుల, సంతసించి యత్యంతరోషంబు విడిచి.

క. తనయలుకను గర్వాంవం, గని యుత్తమసతిని భార్యగాఁ గనియుంటన్
గొనియాడి తనయదృష్టము, వనమున నున్నట్టిభృగుని వడిఁ జేరి కడున్. 2270

గీ. పద్మాఁ డిట్లని వలికె నవ్వానితోడ, "విప్ర! క్షమియింపు మాలస్యవృత్తికిఁ గృప
సీవు కోరిన దేమైన నే నొనర్తుఁ, గోర్కి వివరింపుమయ్యా! సంకోచ ముడిగి. 2271

గీ. "అట్టులేకాని యంతకు మొట్టమొదట, నొకటి యడిగెద వచియింపు సుకరముగను
సీవు రవితేరు వహియించిఁ నెగడునపుడు,కన్నవిన్నయాశ్చర్యంబు కలదె? చెపుము."

చ. అని భృగువిప్రుఁ డాతనిఁ బ్రియంబునఁ గోరినఁ బద్మఁ డిట్లనెన్
"వినుము రవిప్రభావము గణింపఁదరంబె సమస్తభూతముల్
మను టది సూర్యనంశువుల మాన్యతదంశువులందునన్ మహా
మునులును వాలఖిల్యులును బొందుదు రెవ్వ డనంతశక్తులన్. 2273

గీ. అతనివలనఁ నె వర్షంబు లవనిఁ గురియు, నతఁడు వర్ష జలంబులఁ గుతుకమునను
లాగుకొను రశ్మిజాలవిలాసమునను, నింతకన్నను జిత్రి మిం కే నెఱుంగ. 2274

గీ. ఎండలో నిల్చి యెవఁడే నఖండతపము, చేయునో వాని కాత్మసంసిద్ధి కలుగు
ధారిణీగర్భమున నుంచుఁ దరణిభర్త, బీజమును నక్కజం బింక వేఱుకలదె? 2275

గీ. రవిమహాతేజమందె విరాజమానుఁ, డగును బరమేశ్వరుండును నక్షరుండు
నజరుఁ డద్వయుఁ డవ్యయుఁ డచ్యుతుండు, నింతకంటెను నాశ్చర్య మేది వేఱె?

చ. అరయఁగ నొక్కచిత్రివిషయంబు వినంగ దె విప్రవర్య! యు
చ్చెరువుగ భానుకాంతిని విశిష్టవిధంబున మించుకాంతితో
నరుఁ డొకఁ డేఁగుదెంచిన నినప్రభుఁ డాదృతి స్వీకరింపఁగా
వరముగ నాతఁ డన్యగురుభానునిరీతి వెలుంగుచుండఁగన్. 2277

గీ. అసలురవి యెవ్వఁడో తెలియంగ లేక, భుజగములు సందియంబందఁ బోల్పలేక
నేనుగూడను నడిగితి భానుయుంతు,నాతఁ డెవ్వండొ చెప్పుమా ప్రీతి" ననఁగ. 2278

సీ. వలికె భానుం డిట్లు వాత్సల్యమును జూపి, "సురయక్షగంధర్వగరుడులందు
కాఁ డెవ్వఁ డీతండు కడుమహనీయుండు, బ్రాహ్మణోత్తముఁడు సద్వాంద్యుఁ డెపుడు
నుంచవృత్తిని బూని యుత్కృష్టనియమంబు, నిల్పినయాతండు నిరుపమాన
వైరాగ్యవంతుండు ఫలమూల లఘుభోజి, కాంక్షావిహీననిష్కల్మషుండు

గీ. నఖిలషిండఁ డలభ్యవస్త్వాదికమును, నిత్యతృప్తుఁడు బహుభూతనిచయహితుఁడు
దాన నీతని కింతటి మానితమగు, స్థితి లభించె "నటన్న నచ్చెరువు నంది. 2279

క. కొనియాడితి బ్రాహ్మణు" నని, వినిపింపఁగ భృగుఁడు వలికె "వింటిని చిత్తం
బును మహనీయం బై యొప్పినవిషయము నీకృపార్ద్రవీక్షణచేతన్. 2280

క. నీకును శిష్యప్రాయుఁడఁ, గైకొనిచేసెదను నెట్టికార్యంబైనన్
నా కిమ్మ్ర సెలవు వచ్చెద, నీకు సమస్తశుభంబులు నిక్కం బగుతన్!" 2281

గీ. అనినఁ బద్మ్మండు మిక్కిలి కనికరమున, "నీవు వచ్చినపని 'చెప్పినావు కావు
చెప్పుమది చేయుదును గడు శ్రేష్ఠభంగి, నుందు మేను నీయందు నీవు నాయందు నల్లె.

గీ. తనరు నీయందు లోకముల్ తథ్యముగను, లోకములయందు నీ వుందు వేకముగను
ఇది తెలియ నీకు నిఁక జింతయేమి కలదు? పొందు మింక నఖండ మానంద మెందు."

చ. అన విని సంతసించి భృగుఁ డన్నహీనుఁడు "ఓభుజంగవ
ర్య! నిమిషముండుఁ దెల్పితివి రమ్యముగాఁ దెలియంగఁదగ్గ వా
వవిషయంబు భూతములు వస్తువులెల్లను నీవు నేను నె
ట్లనివలనన్ జనించితిమొ వానిని జేరుదు మాతఁ డన్నియున్. 2284

క. ఈనిశ్చయమునఁ గల్గదు, మానవునకు దుఃఖ మెంతమాత్రము సుఖమే
యీను నితాంతము దీనిని, మానసమున నిలిపి యెపుడు మనుచుండనగున్." 2285

చ. అని భృగుఁ డాభుజంగవిభు నంతట వీడ్కొని యేఁగి మానసం
బునఁ గడుదీక్షచేఁ గలుగుపుణ్యవిశేషము శక్తిసంపదన్
గనఁగఁ దలంచి చేరె నతికౌతుకవృత్తిని భార్గవాన్వయం
బనువనధిన్ శశాంకుఁ డన నౌచ్యవనున్ మహనీయు భక్తితో. 2286

ఉ. చేరి సమస్తమున్ దెలిపి శీఘ్రకృపన్ జ్యవనుండు ప్రీతి వి
స్తారముఁ జూపఁగా నతనిధర్మమునన్ గృతకృత్యుఁ డయ్యె నౌ
ప్పారెను ముక్తినిం బడసి బ్రాహ్మణుఁ డీకథ భార్గవుండె శ్రీ
నారదమౌనికిం దెలిపె నారదుఁ డిందుర్నికిన్ వచింపఁగన్. 2287

గీ. అతఁడు వసువులకుం దెల్పె నవ్వసువులు, జామదగ్న్యునితోడి దొసంగరమున
నన్నుఁ దేర్పఁగఁ దెలిపిరి నాకుఁ బ్రీతి, నీకుఁ జెప్పితి సంప్రీతి నేఁడు నేను. 2288

గీ. వరమధర్మము వచియించువాఁడ వినుము, సర్వసమతాసముద్భవాశాంతసకల
వాంఛితార్థవిహీనతావైభవంబె, అదియె నిరతిశయానందసదన మెందు. 2289

క. అని భీష్ముఁడు వినిపించిన, విని మిక్కిలి సంతసించి విజ్ఞానంబున్
గని ధర్మజుఁ డభ్యున్నతిఁ, గనియెన్ మిక్కిలి ప్రశాంతిగని యలరారెన్. 2290

నిర్వచనాంధ్ర

శ్రీ మహాభారతము

ఆనుశాసనికపర్వము

తత్త్వజ్ఞుఁడు భీష్మదేవుఁడు కృపా శీ మీఱ శీధర్మజ
ఖ్యాతుంగూర్చి సమస్తధర్మములు వక్కాణింపఁ దాత్కాలిక
ప్రీతిన్ శాంతిని గాంచియున్ మనసునన్ బ్రేరేఁప దుఃఖాదులే
యాతం డిట్లనె వృద్ధభీష్ముఁ గని "దేవా! యెంత బోధించినన్. 1

క. నీవు కృప నాదుమన మది, తావలమై మిగులదుఃఖతతికిని బంధు
శ్రీవనవాసము వైరము, దేవుఁడ! నీవట్లుఁ గనుట తీవార్తి నిడున్. 2

క. అతిలోభము దుర్యోధన, మతిహీనున కైన నేమి? మంచిగ రాజ్యం
బతనికె యొసంగి వనమునఁ, గుతుకంబున నున్న నేను గుల మది చెడునే? 3

గీ, అటు లొనగ్పక కటకటా! యిటులు బంధు, తతిని వధియించి వగను దందహ్యమాన
హృదయుఁడనుగఁ జరించెదఁగద! తలంప, నెంతతోర్సినఁ దొలఁగ దీవంత యింత."

క. అన విని భీష్ముఁడు పలికెను, "మనుజుం డెన్నండు కాఁడు మహి నేగతి నె
వ్వనిఁ జంపనైన దీనికి, విను మొకకథ చెప్పువాఁడ విస్పష్టముగన్. 5

—: గౌతమి యను స్త్రీ కథ :—

గీ. గౌతమి యనంగ నొకయింతి కడుశమమున,నుండ నొకపాము కఱచె నయ్యువిదకొడుకు
నాతఁ డిలఁ బడి చచ్చిన నాతి శోక,వివశయై యుండఁగఁ గిరాతవిభుఁ డొకండు. 6

ఆ. పాముఁ బట్టి తెచ్చి బంధించి పడఁతికిఁ, జూపి "చంపె నీదుసుతుని గఱచి
దీనిఁ జంపువాఁడఁ దీవ్రకోపంబున, నడ్డురాకు" మన్న నామె యనియె. 7

చ. "వలదు కిరాతకా! విడువు పామును జంపకు కష్టనష్టముల్
కలుగుచు నుండెడిన్ విధిని కాపురుషుల్ గ్రహియింపలేక మి
క్కిలిఁ గలఁతన్ విషాదమునఁ గీడును గాంతురు బుద్ధిమంతులే
కలఁగక దైవికం బనుచుఁ గల్గినదుఃఖముఁ బాతు రోర్పుతో. 8

ఆ. అదియుఁగాక సుతుఁడు బ్రదుకునె పామును, జంపఁ గాన నీవు చంపకు" మన
వాదమయ్యె నపుడు వారిమధ్య నతండు, చెప్పె నెన్నొ చంప నొప్పు ననుచు. 9

ఆ. పట్టి రిపుని జంపఁ బాడిగా దనునామె, వృత్రుఁ జంపె దేవవిభుఁడు శివుఁడు
దక్షుక్రతువు చేసె ధ్వంసంబు కావున, గూరిరు నతఁడు చంపఁగూడు ననియె. 10

గీ. సమ్మతింపదు పామును జంప నింతి, సమ్మతింపఁ డతఁడు పాముఁ జంపకునికి
పాము పలికెఁ గిరాతకువంకఁ జూచి, "నేను జేసినత ప్పేమి లేన లేదు. 11

క. కామక్రోధము రోషము, లేమియు నే నెఱుఁగ మృత్యు వీపని చేయం
గా మిగులన్ శాసించిన, స్వామిపనిని దీర్చితి నిది పాపంబగునే? 12

ఆ. కాన నన్నుఁ జంపఁ గా"దనఁ బామతో, ననెఁ గిరాతకుండు కినుకతోడ
మృత్యుసాధనమవు మిగింగితివా బాలుఁ, గాన నిన్నుఁ జంప మానరాదు." 13

క. అన విని పా మిట్లనియెను, "విను కుమ్మరికోల సారె విధమున నుంటిన్
నను నస్వతంత్రజంతువుఁ,గని జంపఁగ ధర్మముగునె? కాదు తలఁపుమీ." 14

క. "కత్తి యమ్ము వచ్చి ఖండింపనుఁడంగ, వానిఁ బిఱుచేయవలదె? పాప
మేమి చేయు నవ్వి యేయువాఁ డన్యుఁడౌ, ననుచు నూఱకుండ నగునె? నరుఁడు. 15

గీ. బుద్ధిలేనట్టిసాధనంబులను విడిచి, వుచ్చినం బుచ్చవచ్చును బుద్ధిగలుగు
సాధనమవైన నిన్ వీడఁజనదు నిన్నుఁ, బట్టిచంపుటయే ధర్మభంగి కాన." 16

గీ. అని కిరాతకుఁ డనఁగఁ బా మనియె నిట్లు, "ఋత్విజులు వేల్తురు హవిస్సు లింపుమీఱి
ఫలము నధ్వరకర్తయే పడయుఁగాని, పొందునె హవిస్సు లల్లె నాచందమునుమ." 17

ఉ. ఇంతటిలోన మృత్యు వది యెంతయు వేగముతోడ వచ్చి "నీ
వంతయుఁ దవ్వు నావయిని నట్టులు మోఁపఁగవచ్చునే సఖా!
ఇంతకు నేను నీవును మఱెల్లరు కాలునిచేతిలోనిపూ
బంతుల మాతఁ డాజ్ఞయిడ వర్తిలుచుందుము చచ్చినట్లుగన్." 18

క. అని పామతోడ ననఁగా, "వినుమయ్యా! బోయరాడ! విస్పష్టముగాఁ
గను మృత్యువుమాట" లనం,గ నె పాము యముండు వచ్చెఁ గన వారి నటన్. 19

ఉ. పచ్చి యముండు బోయఁ గని పల్కెను"బ్రాహ్మణబాలుఁ డక్కటా!
చచ్చిపడంగఁ గారణము సంశయ మందఁగ నేల పామొకో?
యిచ్చట నున్నమృత్యువొకొ? యేనొకొ? కాము నిజంబు చెప్పెదన్
హెచ్చుగఁ బూర్వజన్మమున నీతఁడు చేసినకర్మ హేతువౌ. 20

గీ. జననమరణపరంపర సౌఖ్యదుఃఖ, సముదయంబెల్లఁ గర్మచే జరుగుచుండు
నెవఁడు చేసినకర్మంబు లెల్లవాఁడు, ననుభవింపక తప్ప దేమైనఁగాని. 21

క. కావున వాదం బుడుగుఁడు, పోవిడువుఁడు మీదునజ్ఞ బుద్ధి" యటన్నన్
తా విని విప్రాంగన మును, భావించినయదియె దేవభావం బగుటన్. 22

ఆ. అలరి భోయతోడ ననియె "నీవిధపాప, మాచరించి బాఁ డందె మృతిని
ఇట్టివనటఁ బొందునట్టిపాప మెనర్చి, గర్భశోక మందఁగంటి నేను. 23

గీ. సకలజీవులు కర్మానుసారముగను, బోవుచుందురు దానికిఁ బొగులరాదు
మోదఖేదరోషంబుల మునుఁగరాదు, పాము విడువుము శాంతముఁ బడసి చనుము."

క. అన బోయ యేఁగె సంతస, మునఁ దెలిసి సమస్తకోపమును విడిచి యచే
చనియెం బాము యముండును, చనియెన్ మృత్యువును జనియె సంతోషమునన్.

ఉ. కావున ధర్మనందన! వికారవిషాదవివేకహీనతల్
నీవు త్యజింపుమీ తలఁచి నీవు సుమోఘనుఁ డెవ్వ రన్యులున్
చావఁగ బంధుమిత్రసుతసంతతియంతయుఁ గారు కారకుల్
భావనచేయఁ గర్మగతి వారల నందఱి నీడ్చి నట్లుగన్. 26

క. వల దింక దిగులు శమమునె, యలవఱిచుకొనంగ నీకు నగు" నన విని య
వ్వల ధర్మజుఁ డిట్లడిగెను, సలలితగంగాతనూజ సమ్యగ్భక్తిన్. 27

ఆ. "అనఘ! మృత్యుభయము కనకుండు టరయఁ గ,ర్తవ్యమగును కాని దాని గెలువ
సద్గృహస్థున కిల సాధ్యంబె చెప్పుమీ", యన్న భీష్మఁ డనియె నతనితోడ. 28

క. "స్థిరబుద్ధి గలిగి దానికి, సరియగుమార్గంబుఁ బట్టి చనుచో నట్లే
నరుఁడు జయించును మృత్యువుఁ, గర మందుల కొక్కగాథ కలదు వినంగన్. 29

-: సుదర్శన కథ :-

క. మనువంశంబున దుర్జ్యో,ధనుఁ డనునొకరాజు వెలయు ధర్మరతుండై
వినుతింగనెఁ ద్రిభువనముల, ననుపమమోహంబుఁ గాంచె నాతనిమీఁదన్. 30

గీ. నర్మదానది యతనిసౌందర్యమునకు, విరహవేదన సైఁపక వెలఁది యగుచు
వచ్చి యాతని గవగూడి వనిత గర్భ, మంది కాలక్రిమంబున సుందరిఁ గనె. 31

గీ. ఆమెను సుదర్శనాఖ్యతో భూమిధవుఁడు, పెంచి తనయగ్నిహోత్రంపువేళ్మమునను
నిలిపెఁ బరిచర్య లొనరింప నెలఁత మిగుల, నందగ త్తెయై పరిచర్య లాచరించు.

క. నది యైనయామెతల్లికి, ముదమయ్యెను రాజచంద్ర ముచ్చటఁ గూడన్
సుదతి యగునామెఁ గూడఁగ, ముదమయ్యెను నగ్నిహోత్ర మూర్తికి నకటా! 33

ఉ. రూపముఁ దాల్చి యగ్నియు సరోరుహనేత్ర యొకర్తె యుండఁగా
దీపమువోలె నొప్పెడు నదీతనయన్ గని తెల్పి ప్రేమమున్
జూపఁగఁ బెండ్లియాడు మిఁక సుందరి! నన్నన నామె సిగ్గుతో
"నోపరు పెండ్లిమాట లిటు లున్నతి నాడఁగఁ గన్యకామణుల్. 34

క. వరులకు వధువులకున్ దమ, పరిణయభాషణము జరుప భావ్యంబగునే?
గురువులు పెద్దలు చెప్పిన, కరణిని బెండ్లాడఁదగునుగాని ధరిత్రిన్." 35

క. అన నాతఁ డేఁగెఁ బిమ్మటఁ, జనె దుర్యోధననృపాలుసవనంబునకున్
గని బ్రాహ్మణరూపంబును, గొన దక్షిణ గాఁగ నతనికూఁతున్ బ్రీతిన్. 36

గీ. దానము లొనర్చువేళ నాధరణిధవుఁడు, కోరిన దొసంగుచుండె నొప్పారువిపఁ్ర
తతికిఁ గోరెను "రాజ! నీతనయ నిమ్ము, భార్యగా నాకు" ననుచు నీబ్రాహ్మణుండు.

ఆ. "వేదవిపఁ్రనకును బిల్లనిచ్చుట యెట్టు,లందుఁ జక్రవర్త్యాత్మజాత"
ననుకొని నృపుఁ డూఱకొని యుండ నుపసంహ, రించుకొనియె కోపగించి యగ్ని.

ఆ. యజ్ఞవేళ నగ్ని యాఱుటఁ గని యెల్ల, ఋత్విజులు నృపుండు నేమి మంత్ర
లోపమో యటంచుఁ దాపంబునుం గని, పూతమంత్రవితతిచేత నతని. 39

మ. స్తుతియింపంగఁ దొడంగ విపఁ్రవరు లుద్యోగించి యత్యంత ము
న్నతి నాతండు మహీసురాధిపులకున్ వాంఛావిధం బెంతయున్
గుతుకంబొప్పఁగఁ దెల్ప వారికతనన్ గూఁతున్ సమర్పించె భూ
పతి యంతన్ గడుఁ బ్రీజ్వరిల్లె ననలపఁ్రఖ్యాతకాంతిచ్ఛటల్. 40

క. హుతములు గ్రహించె మిక్కిలి, కుతుకంబున నగ్ని నృపతికోరిక తీరెన్
కృతువు పరిపూర్ణమగుటను, సతిఁ బడసి సుఖించె నగ్ని చక్కనిచుక్కన్. 41

క. అనుపమమోహనవిపఁ్రసు,తునిరూపముఁ దాల్చి యగ్ని తొయ్యలితోడన్
గనె మిక్కిలి భోగంబులు, కనియెన్ సతి పుత్త్రి నొకనిఁ గడు మహనీయున్. 42

చ. అతఁడు సుదర్శనుం డనఁగ నాఖ్య వహించెను బాల్యమందె వాఁ
డతిశయబుద్ధిసంపదల నందెఁ గడున్ పరిపూర్ణచంద్రిమో
న్నతవదనుండునై భువి సనాతనవేదము లెల్ల నేర్చె భూ
పతి యయి రాజ్యమేలె బహుభంగులఁ దన్నుఁ బ్రజల్ స్తుతింపఁగన్. 43

గీ. నృగపితామహుఁ డొక్కండు నృపవరేణ్యుఁ, డోఘవంతుండు పాలించు నొప్పుమీఱి
నాదినంబులలో వాని కాత్మజాత, యోఘవతి యోఘరథుఁ డుండె నొక్కసుతుఁడు.

చ. తగినవరున్ గొమారైకయి ధాత్రిధవుండును రోయఁజొచ్చి యెం
తగనొ సుదర్శనుం గని యతండె తగున్ దనయాత్మజాతకున్
మగఁడుగ నంచు నిచ్చె నతిమాన్యుఁ డతండు వరిగ్రహించె సో
యగము గుణంబు రెండిటిని నందిరి దంపతు లెంతపుణ్యులో! 45

గీ. మహితమైనగృహస్థాశ్రమంబు వారు, చొచ్చి యుండి కురుక్షేత్రశుభతలమునఁ
బరమపావనముగ నొక్కపర్ణశాలఁ, గడు విశాలము గాఁగను గట్టుకొనుచు. 46

గీ. "గెలువవలయును మృత్యుపు లలన! మనము, సద్గృహస్థస్వధర్మసచ్చరితమునను
అతిథిపూజ మహాధర్మ మగును గాన, నాచరింతము దాని నేమైనఁగాని. 47

గీ. అతిథిసేవామహావ్రత మాచరింపఁ, బూనినాఁడఁ బత్నిజ్ఞను గానఁ దరుణి!
నేను లోనున్న లేకున్న నీవు కూడఁ, దూ చ తప్పక వ్రతమది యాచరింపు. 48

చ. అతిథి యనన్ బరాత్పరుఁడె యీ ననుభావము నిల్పఁగాఁదగున్
సతి! యొక వేళ నాయతిథి సంగమసౌఖ్యము కోరియున్న నం
చితమతి నీయఁగా వలయుఁ జెంద కసహ్యత కోప మేమియున్
పతిని మదాజ్ఞ మీఱకుము భామిని! వెట్టిని గాను గావునన్." 49

క. అని గట్టిగఁ జెప్పి సుద, ర్శనుఁ డడవికి నేఁగె నపుడు సమిధలకొఱకై
మనమున వీరలను బరీ, క్షను జేయఁగ ధర్మ వెంచెఁ గడునిపుణముగన్. 50

-: అగ్నిపరీక్ష :-

ఉ. అంతట ధర్మదేవత మహాతిథియై చనుదెంచి యాశ్రిమ
శ్రాంతమునందు నిల్చె నొక బ్రాహ్మణరూపముఁ దాల్చి యెంతయున్
గాంత సపర్య లెల్ల నధికం బొనరించి సమాదరించినన్
వింతగఁ గోరె నాతఁడు పవిత్ర సతిన్ సురతం బొసంగఁగన్. 51

చ. ఇతరము లేమి కోరినను నిచ్చెద నం చని యామె చెప్పినన్
రతి యది కాక యన్యమును రామ! తలంపను కోరఁ బొమ్మనన్
సతి యురియాడుచిత్తమును స్తబ్ధమొనర్చి పతివ్రతామణి
స్థితిఁ దలపోసి యయ్యతిథిదేవుని శ్రీపతిదేవు నెంచుచున్. 52

క. సిగ్గున ననుమతిఁ దెలిపెను, దిగ్గన నతఁడామోఁ గొనుచుఁ దెల్విని జని యా
దగ్గటినికుంజమందున, నగ్గముగా కెట్టిపనికి నామెను నిలిపెన్. 53

క. పతి వచ్చి యింతలోనన, సతినిం గనఁజాల కింటఁ జయ్యన పిలిచెన్
పతికేక కెదురుచెప్పకు, సతి యని యాయతిథి యామె శాసింపంగన్. 54

.ఆ ఊఁకుకుండె నామె నొక్కమ్మడి సుదర్శ,నుండు పిలుచుచుండె నొండెఱుఁగక
యతిథి యైనయట్టియాధర్మదేవత, బిగ్గఱిగను నిట్టు లుగ్గడించె. 55

చ. "పరమగృహస్థధర్మపరిపాలక! ఓయి సుదర్శనా! మహా
పురుష! భవత్సతీరమణి పొందుగ న న్నలరించుచుండె నే
నరయఁగ వచ్చి మీ కతిథినై సురతంబును గోర నిచ్చె నీ
తరుణి వహింప కయ్య! కుధఁ దాళుము వత్తుము కోర్కితీరినన్." 56

చ. అన విని యానుదర్శనుఁ "డహా! కడు ధన్యుఁడనైతి నేఁడు పా
వను లతిథుల్ పరాత్పరుఁడు వారలరూపముఁ దాల్చి వచ్చి యెం
దును దనుపున్ గృహస్థులను దోడను వారికి దూరమౌను భీ
తిని గలిగించుమృత్యువు మదిన్ గన నించుక సంశయం బిటన్. 57

గీ. అతిథిదేవుఁడ వింక నభ్యాగతుఁడవు, కావునన్ విష్ణుఁడవు నీకుఁ గాన్క గాఁగఁ
దనువు మనువు సమస్తంబుఁ దరుణి నిత్తుఁ, దిగ్విరణంబుల సంశయింపకు మహాత్మ! 58

గీ. త్వరవడకు ముపభోగింపు సురుచిరముగ, మేము నీసొత్తు నిక్కమ్ము స్వామి! కృపను
వంచభూతము లిందుకుఁ బరమసాక్షు"లనిన నాకాశవాణి సత్యం బనంగ. 59

చ. పరమపతివ్రితామణిని పావన నోఘవతిన్ సభక్తిక
స్ఫురణను నిల్పి భర్తకడ సొంపుగ ధర్మువు స్వస్వరూపమున్
కరుణను జూపి యిట్లనియెఁ "గంటివి ధన్యత నోసుదర్శనా!
నిరుపమనిష్ఠ నిల్పితివి నీవ్రితమందు నిరంతరంబుగన్. 60

గీ. ధర్మదేవత నేను నుత్తములు మీరు, చిత్త మరయంగ నిటు పరీక్షించినాఁడ
నియమభంగము కలిగిన నిన్నుఁ బట్టి, సంహరింపంగ మృత్యు విచ్చటనె యుండి. 61

గీ. కామరోషాదిసర్వవికారములను, నంతరంగంబు గెల్చినయట్టినీకు
నోడిపోయెను మృత్యువు మూడిపోయె, నఘము లన్నియు ధన్యత నందినావు. 62

క. నీతరుణి యన్నివిధములఁ, బాతివ్రిత్యంబు నిల్పె బహుసద్గుణ వి
ఖ్యాత మహాశీలంబును, పూతముగా నిల్పినట్టిపుణ్యాత్మసుమా! 63

గీ. బొండితోడఁ గైలాసంబుఁ బొందఁగలరు, తలఁచినప్పుడె మీచరితంబు వరమ
శాశ్వతము మీరు ధన్యులశాశ్వతములు, తనువు లివి యిచ్చి శాశ్వతత్వంబు గొనిరి.

గీ. ఈమె పుణ్యంబులో సగ మీమెపేర, నోఘవతి యన్న నదియయి యుర్విఁ బాఱుఁ
బావనంబుగ రెండవవంతు సతిగ, ని న్ననుసరించుఁ బరిచర్య లన్ని చేయు." 65

క. అని పల్కి ధర్మదేవత, చనియెన్ దెలుపై నయశ్వసముదాయంబుల్
వినుతముగఁ బూనురథవర, మున నటు వర్తిల్లెఁ గాంత పుణ్యం బెసఁగన్. 66

గీ. ఆనుదర్శనుఁ డానందమంది పొలిచె, నీమహాఖ్యానభావంబు నీమనమున
నిలిపి వర్తింపు ధర్మజా! నీ"వని వచి, యింప భీష్ముండు ధర్మజుం డిట్టు లనియె. 67

చ. "పరిగణియింప క్షత్రియులు వైశ్యులు శూద్రులు బ్రాహ్మణత్వమున్
కరము గుణంబులన్ మఱియుఁ గర్మములన్ గడియింప నేర్తురే?
ధరణి" ననంగ భీష్ముఁ డన "ధర్మజ! బ్రాహ్మణజన్మ మెంతదు
ష్కరమొ మఱెంతదుర్లభమొ చక్కనియొక్కకథన్ వినంగదే. 68

-: మతంగ చరిత్రము :-

చ. తనరును విప్రుఁ డొక్కఁడు మతంగుఁ డనంగను వానితండ్రి పం
పెను సుతు నొక్కచోటి కతివేగముగాఁ బని నిర్వహింపఁగాఁ
జనుచు మతంగుఁ డొక్కయెడఁ జక్కనిగాడిదపిల్లఁ దల్లినిన్
గని తనచేత నున్నయొకకట్టను గాడిదపిల్లఁ గొట్టినన్. 69

క. అది యేడ్చు చరిగి తల్లికి, నిది చెప్పుచు మతీయు నేడ్చె నెంతయు నంతన్
"మదమత్తుఁడు చండాలుం, డదయుఁడు కాకున్నె?" యనియె నాగాడిదయున్. 70

క. గతజన్మవిశేషంబున, నతఁ డెఱుఁగును జంతుభాష నాకతమున సం
గతి యెటిఁగి పోయి గాడిద, కతిభక్తిని మ్రొక్కి యడిగె నాతం డిట్లుల్. 71

ఆ. "గాడిదమ్మ! నన్నుఁ గరినంబుగాఁగఁ జం, డాలుఁ డంటి వీవు లీలకొఱిక?
లేక నిజమ? చెప్పు నా"కన్న గాడిద, మనుజభాషణమున ననియె నిట్లు. 72

ఆ. "కామవశత విప్రభామిని నీతల్లి, మతిని గోలుపోయి మంగలిఁ గని
కూడ నీవు నామె కొడుకువై పుట్టితి, వడుగు మింటి కేఁగి యమ్మ" ననిన. 73

చ. పురపురఁ బొక్కి యంతటను భూసురుఁ డింటికి నేఁగి తండ్రితో
జరిగినసంగతిం దెలిపి శావవశంబున గార్ద భాకృతిన్
బరగినయాసుహాసహుఁడు పల్కినె బొం కని వీడి గేహమున్
జరపి తపంబు బ్రాహ్మణతఁ జయ్యన పొందఁగ నుండె నిష్ఠతో. 74

ఆ. ఘోరతప మొనర్పఁ గొన్నాళ్ల కిందుఁడు, వచ్చి కోరుమనియె వరము నతఁడు
"బ్రాహ్మణత్వ మిమ్ము వరమన్య మేనొల్ల", ననిన వానితోడ ననియె హరియు. 75

క. "అది సాధ్యము కా దిచ్చెద, నెదియే నన్యం బనంగ" నేమియు నన్యం
బెదఁ గోరని యాతం డిక, పదమని యత్యుగ్రతను దపంబు నొనర్చెన్. 76

గీ. ఒక్కపాదంబుతోడనే యుర్వి నిలిచి, పరమతపము నూఱుసంవత్సరమ్ము
లాతఁ డొనరింప నిందుఁడు ప్రీతి మఱల, వచ్చి యాతనితో నిట్లు పలికె నంత. 77

ఉ. "చెప్పినమాటలన్ వినవు చెందఁగ సాధ్యమె బ్రాహ్మణత్వమున్
ముప్పుగుసుమ్ము నీ విటులు మూర్ఖతఁ జేసిన బ్రాహ్మణోచితం
బెప్పటికైన నీతపము నింతకుగాఁ బదిరెట్లు చేయుచో
నప్పుడు భూదుఁ డౌదు విది యంతకు నూఱుగురెట్లు చేయుచో 78

గీ. నీవు వైశ్యుండ వగుదువు పావనముగ, నపుడు వేయిమడుంగుల నాచరించి
యొక్కడుతపమ్ము క్షత్రియవృత్తి గందు, వపుడు పదివేలు రెట్లగుతప మొనర్పు.

గీ. నీవు దుర్వాహ్మణుండన్నై నెగడఁగలవు,లక్ష రెక్లైక్కు వొనరించి దీక్షఁ దపము
శమదమంబులఁ గాంచి సత్యమునహింస, గాంచి మాత్సర్యమును వీడఁ గాంచి పిదప.

గీ. నీవు సద్వాహ్మణుఁడవై నెగడఁగలవు, అట్టి బాహ్మణ్యమును గాంచ నలఁతుల నెటు
సాధ్య మగునయ్యఁ!ఒక వేళ సాధ్యమైన, నట్టి బాహ్మణత్వము నిల్ప నగునె నీకు? 81

గీ. కోరి యట్టి యలభ్య మాగౌరవంబు, నిన్ను నీవేల హింసింప నేర్తు విట్లు
చాలు చాలించి తపము వాంఛను దెలుపుము,కోర్కిదీర్చెద"నన్న నకుంఠ దీక్ష.82

మ. శతవర్షంబు లతండు చేసెఁ దపమున్ సవ్యంబుగా నంతటన్
క్షితిపై నిల్చుచుఁ గాలివేల్లివయి డస్సెన్ శక్తిఁ గోల్పోయి భూ
పతితుండయ్యెను వచ్చి యిందుఁ డతనిం బట్టెన్ గరద్వంద్వమం
దతిశీఘ్రంబున వెట్టివాఁడ! కృపతో నన్నాఁడవిన్నావొకో? 83

ఆ. చాలు నింకఁ దపము చాలించి నామాట, వినుము వరము నిత్తు వేడ్క" ననిన
సమ్మతించె నతఁడు చయ్యన నిందుఁడు, వానిఁ జేరి యిట్లు పలికెఁ బ్రీతి. 84

చ. "పరగును చండదేవుఁ డన భామలు పూజలొనర్తు రిన్ను నుం
దర మగుకామరూపమును దాల్చుచుఁ బొంది విహంగభావమున్
సురుచిరసౌఖ్యమందు" మని సొంపుగ వాని ననుగ్రహించె నీ
కరణి నలభ్యమొతయునుగాదె తలంపఁగ బాహ్మణత్వమున్." 85

క. అన విని ధర్మజుఁ డనియెను, గనుఁగొని యాభీష్మ మున్నుఁగనెఁ గాదె తపం
బున విశ్వామిత్రుఁ డతని, యనుపమకథ చెప్ప" మన్న నతఁ డిట్లనియెన్. 86

-: విశ్వామిత్రకథ :-

సీ. "జహ్ను నికులమున సంభవించెను గాధి, రా జాతనికి నొక్కరమ్యరూప
గుణశోభితాత్మజ కొమరారు సత్యవ,తీనామమున నట్టితీవభోణి
భృగుకులభవుఁడైనబుచికుఁ డన్ముని చందుఁ, డర్థించె గాధిసు నాలి గాఁగ
నీనొల్ల నన లేక యీఁజాల కా గాధి, యొకచెవి నలువయి యొప్పునశ్వ

గీ. ముల సహస్రంబు నిచ్చిన లలన నిత్తు, ననియె నిది యెంతపని యని యాబుచీకుఁ
డేఁగి వరుణుని బ్రార్థించె నిట్టిహయము,హస్రము నొసంగ నాతండు నవ్వి యనియె.87

గీ. "మనమునం దెవ్వ డెచటఁ గోరినను నీవు, తత్క్షణం బచ్చటనె యవి తనరు" నన్న
వరుణు వీడ్కొని యామహాబ్రాహ్మణుండు, చనియె గంగోత్త రోన్నతస్థలమునకును.

గీ. అచట నాతఁడు కాంక్షింప నశ్వవితతి, తత్క్షణము వచ్చి నిలిచె నేతత్ప్రదేశ
మలరె నెంతయు నశ్వతీర్థాఖ్య నంది, కాన్యకుబ్జసమీపస్థఘనతలంబు. 89

గీ. ఆహయంబులఁ గొని తెచ్చి యతఁ డొసంగె,గాధి కాతఁడు సుత నిచ్చి కడువిభవము
మీఱఁ బెండిలి గావించెఁ గోరి యాఁబు,చీకుఁ డామెకుఁ బుత్తు నిచ్చెద నటన్న. 90

గీ. సత్యవతి తల్లి యల్లునిశక్తి యెఱిఁగి, సుతులు లేనట్టిననకును సుతు నొసంగ
సత్యవతిమూలమునఁ గోరె సంతసించి,యాతఁడుభయులకొసఁగంగ నాత్మఁదలఁచి.

గీ. ఉత్తమోత్తమబ్రాహ్మణు నుద్భవింపఁ, జేయఁజాలినచరువును జేసి పిదప
నుత్తుక్షత్త్రియత్వంబునొసఁగఁజాలు, చరువుకుం జేసి యామునివరుఁడు సతికి. 92

చ. ప్రియమున నిచ్చి రెండిటికి వేఱుగుణంబు లుపన్యసించి యా
మెయు మఱి గాధిభార్యయు సుమించినవేళఁ గొనంగఁ జెప్పి ని
ర్ణయ మొనరించి యేఁగినయనంతర మాయుభయుల్ మహోచరు
ద్వ్యయమును దాఱుమాఱుగను దైవవశంబున స్వీకరింపఁగన్. 93

గీ. సత్యవతి గర్భవతి యయి స్తుత్యవిప్ర, బాలునింగాక క్షత్త్రియవరకఠోర
హృదయుఁ దాల్చెను దన్మాత ముదితహృదయ,బ్రాహ్మణత్వంబు దాల్చెడువానిఁ దాల్చె.

గీ. చ్యవననందకుఁ డాశ్చర్యజనకదివ్య, దృష్టిగల్గిన ఋచికుండు తేఱి చూచి
భార్య యగుసత్యవతి నిట్లు పలికె "నోసి!, క్షత్త్రికర్కశుఁ బుత్తుని గందు వీవు.

క. నీచరువును నీతల్లియు, నాచరువును నీవు గొనఁగ నది యిట్లయ్యెన్
మీచేసినపొరపా"టని, వాచంయమి పల్క సత్యవతి యిట్లనియెన్. 96

క. "భరియింపఁజాలఁ గఠినుని, వరసుతుగా నెట్లొ కరుణ వహియించి ననున్
ధరఁ గడుపుచల్ల నౌసుం, దరిఁ జేయు" మటంచు మ్రొక్కెఁ దాత్పర్యమునన్. 97

చ. కరుణ వహించి యాతఁ డధికంబుగఁ "గాంతరో! నీసుతుండుగా
కరయఁగఁ దత్సుతుండు కను నత్యధికం బగుఘోరతన్ ధరన్
తరుణి వహింపు శాంతి" యనెఁ దత్సరణిన్ మునిసత్కృపన్ తగన్
వరజనుదగ్నిఁ గాంచె సతి భార్గవరాముఁడు కల్గె వానికిన్. 98

గీ. సత్యవతితల్లి కనియెను జక్కనిసుతు, క్షత్త్రియుండయ్యు నాతండు చరుసురుచిర
శక్తికతమునఁ దపమున శాశ్వతముగ,నవనిసురుఁడు విశ్వామిత్రుఁ డతఁడె యయ్యె."

ఆ. పిదప ధర్మజుండు "వీతహవ్యుం డెట్లు, విప్రుఁ డయ్యెఁ దెలుపవే మహాత్మ!"
యనిన నిట్లు పలికె నాతని చరితంబు, ధర్మజుండు వినఁగఁ దత్పరతను. 100

-: వీతహవ్యుని చరిత్రము :-

మ. జననంబున్ మనువంశమందుఁ గనియెన్ శర్యాతి యన్ రాజు త
జ్జనపాలాన్వయమందు హైహయుఁ డనన్ జన్మించె పత్నావనీ
జనపాలుండయి పేరుగాంచెఁ గనియెన్ సంతానమున్ నూర్వురన్
తనభార్యామణులందు వార లెసఁగన్ ధైర్యప్రతాపంబులన్. 101

గీ. వీతహవ్యుఁ డనంగను వెలయు నతఁడె, యతనిపుత్రులు కాశీశు నాహవమునఁ
జంపి రాతనిసుతుఁడు రాజ్యము వహించి, యేల నాతనిఁ జంపిరి లీల వీరె. 102

గీ. అతనిసుతుఁడు దివోదాసుఁ డనెడివాఁడు, రాజ్యమొనరింప వీరలు రణమొనర్చి
యతని నోడించి రాతండు నాక్షణమునఁ, బాతిపోయి భరద్వాజవరమహర్షి. 103

శ. విమలాశ్రమభూమికిఁ జని, సముచితముగ శరణు జొచ్చె సంయమి నతఁడున్
సుమహితదయుఁ బుత్రేష్టిని, సమయోచితముగ నొనర్ప సత్వరమునచే. 104

మ. పదుమూఁడేఁడులబాలుఁ డొక్కరుఁడు దివ్యంబైనరూపంబునం
దుదయంబయ్యెను వేదవేది యయి శౌర్యోపాత్తధైర్యుండునై
ముదమొప్పారఁగఁ గాశిరాజు గొనియెన్ బుత్త్రిన్ బ్రియంబొప్ప స
మ్మదమారన్ యువరాజుఁజేసె నతనిన్ మాహాత్మ్య మేపారఁగన్. 105

ఉ. అంతఁ బ్రితర్దనాఖ్యుఁ డగు నా యువరాజు రయంబు మీఱఁగాఁ
బంతముతోడఁ దండ్రి పనుపన్ జని యుద్ధమునం దెదిర్చి వి
క్రాంతిని వీతహవ్యసుతసర్వ మడంచి వధించి వైచినన్
వింతగ వీతహవ్యుఁ డతిభీతిని బాఱె వనంబులోనికిన్. 106

ఆ. భృగుమహర్షికడకు నేగి రక్షింపఁగా, వేఁడుకొనిన నతఁడు ప్రియమెసఁగ
శిష్యులందుఁ దాఁచి చెచ్చెర నభయము, నిచ్చె నార్తరక్ష హితమగుటను. 107

సీ. వీతహవ్యనృపాలు వెన్నంటియే వచ్చి, యూప్రితర్దనుఁడు మహర్షిఁ జూచి
జరగినసంగతి స్పష్టంబుగాఁ జెప్పి, వీతహవ్యుని జూప వేఁడుకొనియె
"విప్రనికాయమే వెలయు నాయాశ్రమం, బున శిష్యసమితియై కనుఁగొను" మని
చూపింపఁగాఁ జూచి చోద్యంబుగా మని, కృప యింతటిద యని కేలుమోడ్చి

గీ. "చాలు నాపగ తీరిన దేలయన్న, నీవచస్సున నాతండు పావనుఁ డగు
బ్రాహ్మణుం డయ్యె"నని మ్రొక్కి భాగ్యమనుచుఁ,జనియె వీతహవ్యుండును కనియె శాంతి.

చ. భృగుమునివాక్పటుత్వమున విప్రితగాంచెను వీతహవ్యుఁ డె
న్నఁగ నతఁ డుండె గృత్సమదనామసుతున్ మహనీయుఁ గల్గి రి
ట్లుగ మునివర్యు లెందఱో పటుత్వము నందినబ్రాహ్మణోత్తముల్
నిగమకళావిసిద్ధు లతి నిర్మల చిత్తులు పుణ్యకీర్తులున్. 109

కీ. వర్చనుండు నిహవ్యుండు పరిమతి రురుఁడు, సమదుఁ డనువాఁడు శునకుండు శౌనకుండు
వారిలోఁ గొందఱు పరిసిద్ధ వంశ్యులై రి,వీతహవ్యుండు సత్కీర్తి వెలసె నిట్లు." 110

శ. అన విని ధర్మజుఁ డడిగెను, ఘను భీష్ముని "దెల్పఁగదవె కారుణ్యమునన్
ఘనతర మెయ్యది దైవం,బునఁ బౌరుషమున" ననంగ ముదమున ననియెన్. 111

-: దైవపౌరుషముల తారతమ్యము :-

ఉ. పౌరుషమన్న క్షేత్రిమగుఁ బావనబీజము దైవికంబగున్
గోరిన సత్ఫలంబు సమకూరఁగనౌ నుభయానుకూల్యమున్
నేరిమిఁ గార్యమున్ నడప నిశ్చలబుద్ధిని మానవుండు పెం
పారఁగ సానుకూలమయి యంతట దైవము సిద్ధిగూర్చెడిన్. 112

గీ. పౌరుషంబు వ్యర్థంబగుఁ బడయదేని, దైవసాహాయ్యమును; జూడ ధరణి యెంత
సారవంతము కానిమ్మ్ము చక్కనైన,బీజమది లేక మొల్క యెవ్విధిని గలుగు? 113

క. ఇందును నందును నెందును, పొందించును మేలు మేలు; పొందించునచే
యిందును నందును నెందును, కృందుగఁ గీ డాచరింపఁగాఁ గీడె సదా. 114

ఉ. భావనచేయఁగాఁ బురుషవర్తన కిచ్చును సానుకూల్యమున్
దైవము; దానిచే సఫలతన్ గనవచ్చును; నిప్పుర వ్వయే
వీవన జ్వాలయూఁగద! పవిత్రిమనంబునఁ బుణ్యకార్యసం
భావన కల్గినంతటనె వర్ధిలఁజేయును దాని దైవమే. 115

క. చమురయిపోయినచో దీ,పము తప్పక కొండయెక్కు భంగిని నీదై
వము తప్పకొనును నరయ,త్నము చేయకయున్న యెడలఁ దత్క్షణమాత్రిన్. 116

క. భృగుఁడు బలి పరశురాముం, డగణితసంఖ్యకులై నయట్టిమహాత్ముల్
నెగడ కడుఁ బౌరుషంబున, దిగఁబడిరే దైవికంబుతీవ్రత్వమునన్ ? 117

క. కావునఁ జూడఁగ నాకును, దైవము పౌరుషము రెండుఁ దగ సదృశములౌ
భూవర! "యని ధర్మజుఁడనె, "నేవి? వచింపుము సుపుణ్యకృతులఫలంబుల్." 118

-: సుకృతఫలములు :-

సీ. అన భీష్ముఁ డిట్లు చెప్పెను ధర్మజునితోడ, "నధ్వపరిశ్రాంతి నందువాని
కన్నంబు పెట్టినయట్టిఫలం బది, గణియింప శక్యంబు కాదుసుమ్ము
అగ్ని నారాధించునతఁ డందు నతిపౌరు,షంబు; దానంబున సంభవించు
నేవస్తువిచ్చిన నావస్తువులు కోటి; మౌనంబుచేఁ బరిజ్ఞాన మబ్బు;

గీ. అతిశయతపంబునకును భోగాతిశయము, ఫలము; రూపము నతిబుద్ధిబల మహింస
వలన లభియించు;నాయువు బ్రహ్మచర్య,మునను వృద్ధిని పొందును మనుజుల కిల.

సీ. ఉపవాసనియమమహోత్తమునకుఁ గల్గు, నుత్తమంబయినట్టి చిత్తశుద్ధి
ఫలజలాహారసువ్రతున కారోగ్యంబు పత్త్రిభక్షకునకు స్వర్గలాభ
మాగమపఠనంబు నర్థబోధములకు, సుఖమును సుగతియు సుమ ఫలములు
సత్యంబు పాటింప సమకూరు ముక్తి; వృ,క్షములకు నాకులు సుమములు మఱి

గీ. కాయలును బండ్లు తఱితోన గలుగునట్లు, కర్మపుంజంబు నరునకుఁ గాలమునను
శుభము లశుభంబు లొసఁగును జూడ వాని, ననుభవింపక తప్పదు జనుల కకట!

మ. జరతోడన్ దలవెండ్రికల్ తెలుపగున్ చత్వారమందున్ గనుల్
కరమున్ వీనులదోయికిన్ జెవుడగున్ కన్ దంతముల్ పాటు చె
చ్చెర నిత్యంబును వృద్ధికాని యకటా! జీర్ణత్వమే లేదు ము
మ్మర మౌతృష్ణకుఁ దోయఁ బ్రాజ్ఞు లిది సమ్మానింతు రజ్ఞుల్ కడున్. 121

ఉ. పాపము తృష్ణకల్గుపతివానికి దుఃఖమొసంగు నట్లె సం
తాపముఁ బాపి పుణ్యము ముదంబును సౌఖ్యమొసంగుఁ జాలఁ దృ
ష్ణావరులైనవారలకు సంతతమున్ మఱి తృష్ణ లేనిచోఁ
జేపడ వీఫలంబులు వసిద్ధి నరుండు వితృష్ణుఁ డైననే." 122

క. అన విని ధర్మజుఁ డలరుచు, ననుపమమునిమాననీయ మగుసుజ్ఞానం
బున కాశ్రయించువారలఁ, గని యెట్టిపరివర్తనంబుఁ గన్పఱుపనగున్. 123

క. అన భీష్మునఁ డిట్లు చెప్పెను, "వినుమా! కథ యొకటి దాన విశదంబగు నీ
యనుమానము వై దొలఁగెడు,"నని యిటు వినిపింపఁ దొడఁగె నవ్వలికథఁ దాన్. 124

-: ఆశ్రీయరక్షణము కర్తవ్యము :-

ఆ. కాశిరాజు మున్ను క్ష్మాపాలన మొనర్చుచున్నవేళ బోయ యొకఁడు వేఁట
కేఁగి యొకమృగంబు నేసిన నది తప్పి, తాఁకె బాణ మొక్కతరువరమును. 125

చ. అతివిషదిగ్ధ మైనశరమాటను దానను జెట్టు సర్వమున్
వితతఫలాన్వితంబు సుమవిస్ఫుట మాకును పిండె కాయయున్
శతగతులన్ మనోహగత చక్కగఁగూర్చెడువృక్షరాజ మం
చితరమణీయకత్వము నశింపఁగ నయ్యెను శుష్క మెంతయున్. 126

క. ఆతరుకోటరమందునఁ, బ్రీతిని నొకశుకము నిలిచి వెడల దెచటికిన్
భీతిం గన కాతపమున, నేతద్వృక్షాశ్రీయత్వహితబంధముచే. 127

గీ. వచ్చగా నుండువేళనే పంచఁ జేరి, యెండువారిన విడిచెద రెంతవారు
నట్లు చేయక మేలుగీల్మైన దాని, విడువకుండెను శుకరాజు ప్రీతిమీఱి. 128

ఉ. చానికృతజ్ఞతాగుణ మెదన్ గడు మెచ్చినయిందుఁ డెంతయున్
బూని మనుష్యరూపమును బొల్పుగ నచ్చటి కేఁగుదెంచి స
మ్మానము మీఱఁ "గీరవర! వృక్షజము లిన్ని ఫలప్రిపూర్ణతన్
గాననమందు నుండఁ జనఁగాఁదగ దే? యిట నుండ నేటికిన్. 129

క. ఆకా పూవా కాయా, యేకోశమునందుఁ బచ్చి యింతయు లే దీ
రాకాసివంటివృక్షము, నీకరణిని విడువకుంటి వేలా ?" యన్నన్. 130

చ. చిలుక వచించె నిట్లు "సుగశేఖర ! పం డ్లిడినప్పు డుండి యీ
లలిని గృశించినప్పుడు ఫలంబులు లే వని వీడి పోవుటల్
తలఁపఁ గృతఘ్నతాగుణము ధన్యశుకాన్వయమందుఁ బుట్టి నే
మెలఁగఁగఁజాలనట్లు దివి మేదిని నుండెడివారిపోలికన్." 131

క. అన విని యాశ్చర్యంబును, గని యిందుఁడు నన్నెఱుఁగఁగనెనియ్యది మే
లొనగూర్చెద దీనికి నని, "మనమునఁ గలకోర్కెఁ గోరుమా యిత్తు" ననన్. 132

క. "మునుపటివలె నీవృక్షము, కనవలె నాకలము పూలు కాయలు పండ్లున్
మనవలెరు శాశ్వతం" బన, వినయంబున వరము నిచ్చి వెడలె నతండున్. 133

ఆ. కాన నాశ్రియంబుఁ గల్పించువారల, వీడఁగూడ దెట్టివేళనైన
నడిగె ధర్మజుండు నాభీష్మ్ము "నెవ్వరి, విడువఁజనదు రాజు విశదపఱుపు." 134

-: రాజునకు విప్రసేవ పరమధర్మము :-

సీ. అన ధర్మరాజున కనియె భీష్ముం డిట్లు, "గురుతపస్స్వాధ్యాయనిరతుఁడైన
బ్రాహ్మణప్రవరుని రాజు విడువరాదు, పతి యెట్లొ సాధ్వి యౌసతికి నట్లె
విప్రుండు క్షత్రియవీరుల కావిప్ర, శబ్దంబె మిక్కిలి సన్నుతంబు
సంతుష్టినందిన సర్వశుభంబులు, నలిగి మహాపద లతఁడు కూర్చు

గీ. కాన నృపుఁ డాతనిఁ గుత్సితగతి నరయుచు, గురువుభంగిని బూజించి మతియు నగ్ని
హోత్రినట్టులె యర్చించి యుచితఫల, మందఁగాంచును నిందను నందు నెందు.

క. నాలుగువేదము లొకపరి, లీలగఁ గూర్చుండి గోష్ఠి లీనంబయి యీ
లీల వచియించెఁ దమతమ, యాలోచనలన్ వినంగనగు నీకుఁ గడున్. 136

మ. 'తొలుతన్ జేసినపుణ్యసంచయములన్ దోలున్ క్షణంబండె వి
ప్రులకుం జేసినయాపరాభవముచేఁ బొందంగనౌపాప' మం
చల ఋగ్వేదము పల్కె 'విప్రిముఖమం దర్పించుననాఁదు లు
జ్జ్వలహోమార్పణకంటె నెక్కు' డనియెన్ సమ్యగ్యజు స్సంతటన్. 137

ఉ. సామము వల్కె 'నిత్యపరిచర్యను బ్రాహ్మణు నొక్కమాస మే
భూమిధవుండు కొల్చునొ యపూర్వము లౌసుకృతంబులై యఘ
స్తోమము రూపమాయు' నని 'సొంపు నశించును గీడుకల్గు నీ
భూమిసురార్చనన్ విడుచుభూపతికం' చనె నాయథర్వమున్. 138

ఆ. దివ్యమునులు వినిరి దీని నిందలివిశే, షమును వింటి వారిసమ్ముఖమువ
విన్న వారినుండి వినిపించితిని నీకు, సన్నుతంబుగాన సర్వగతుల." 139

క. అని విని ధర్మజుఁ డడిగెను, వినిపింపఁగ శ్రేష్ఠధర్మవిధ మయ్యది చె
ప్పెను భీష్మదేవుఁ డిట్టులు, "విను మదృవిభుండు వ్యాసవిభు నడిగె నిటుల్. 140

గీ. "ఏది యెఱిఁగినచో నింక నేది యెఱుఁగ, వలసినది లేదొ దానిని దెలుపుమయ్య"
"విష్ణు నెఱిఁగినచో నిఁక వేఱె యెఱుఁగ, వలసినది లేదతండె దైవవభుండు. 141

క. కృతుమూర్తి యాతఁడే యగుఁ, గృతుకర్తయు నతఁడె యట్లు కృతుకరణంబుల్
స్తుతమతి యాతఁడె చూడఁగఁ, గృతుఫలము నతండె యతఁడె గాఁ గృష్ణుండౌ.

గీ. వేదమూర్తి శ్రీకృష్ణుండు వేదమయుఁడు, వేదవేద్యుండు వేదార్థవిత్తముండు
వేదవిత్తమపియుఁడును విష్ణువు నగుఁ, గృష్ణుఁ డిది యెఱుఁగుట శేష్ఠ మెఱుకలందు."

క. అన మదృపతి పృశాంతిని,గని యలరారెను దలంపఁగా నటు నీవున్
మనమున శాంతిని గను మన,విని ధర్మజుఁ డడిగె నిట్లు భీష్మున్ భక్తిన్. 144

క. "గరుడునిచరితము వినఁగాఁ, గరము కుతూహలము నాకుఁ గల్గెను గానన్
కరుణించి యతనిచరితము, వెరవున వినిపింపు మనఁగ విన్పించె నిటుల్. 145

-: గరుత్మంతుని చరిత్రము :-

పీ. వరకశ్యపవృజాపతిభార్యలందునఁ, గదువ వినతయుఁ గలరు వారి
సేవకు మెచ్చి యిచ్చెద వర మన్నఁ గ,దువ వేయిసుంది నిరువుర వినత
సుతులఁ గోరిన మునిపతి యిచ్చె వరమును, వేయి యూగు డ్లుద్భవించెఁ గదు
వకు రెండు వినతకుఁ బృభవించె వానిఁ గుం,డములందుఁ గాపాడ శ్రమ వహించి

గీ. యైదువందలయేండ్లకు నహిసహస్ర, మలరఁ గదువయండంబు లవిసి పుట్టె
వినతయండంబు లట్టులే వెలయుచుండెఁ,గటకటా! యేమి యిది యని కాంత యంత.

గీ. సవతిమోఁదను జాల మచ్చరముఁ గాంచి, వెనుకముందును జూడక వినత యొక్క-
గుడ్డు బలవంత మవియంగఁగొట్టె బిడ్డ, కొఱకు మిక్కిలి తహతహఁ గొని చపలత.

క. అందుండియె పూర్వాంగము, నంది వహింపకయె యుత్తరాంగంబును బు
ట్టెం దనయుఁ డనూరుఁడు బా,ధం దల్లి విషాదముండెఁ దనయుం గనుచున్. 148

క. "పరిపూర్ణాంగమ్ములతో, ధరఁ బుట్టకమున్నె నన్నుఁ దల్లివి నీవే
కరము ననూరు నొనర్చితి, వరయుచు మచ్చరము సవతియం దజ్ఞతచే. 149

చ. భవ మిటు లంది కష్టములు పాల్పడఁజేసితి వందుచేత నీ
సవతికి దాసివై మనఁగ శాపమొసంగితి శాపమోక్షమున్
భవమును గాంచఁబోవుసుతవగ్యఁ డొసంగును దుఃఖసుంద కీ
వివిధసుఖంబులున్ వగలు వేలును గోటులు విధ్యధీనముల్. 150

గీ. ఐదువందలయేండ్ల కోయమ్మ! వినుము, చిట్లు రెండవయండంబు శ్రేష్ఠవీర్య
సుతుఁడు జన్మించుఁ ద్రిభువనస్తుతిని గాంచుఁ,దొలఁచు దాస్యంబు దుఃఖంబు వలదు నీకు."

క. అనఁ బశ్చాత్తాపంబును, గని వినత కొమారుతోడఁ గాలముపుచ్చం
గన నేఁడు లైదువందలు, చనె నండము చిట్లి పుట్టె సత్సుతుఁ డంతన్. 152

ఉ. మేరునగోపమం బయిన మేను మహాభుజముల్ గళంబు వి
స్తారబలాన్వితంబు లగుచక్కనిరెక్కలు నుక్కుముక్కు దీ
ప్తారుణనేత్రయుగ్మమును నారవి మించినసత్ప్రతాపమున్
చారుముఖాంబుజుం డయి ప్రశస్తసుపర్ణుఁడు పుట్టె దిట్టయై. 153

ఉ. తమ్మునిఁ జూచి యెంతయు ముదమ్మును గాంచి యనూరుఁ డంతఁ బ
ద్మమ్ములకుం బ్రియుం డయినధన్యుని భానునిపిల్పు నంది గు
ఱ్ఱమ్ములు తోలుసారథిగ రమ్యపదంబును గాంచి మించెఁ జే
తమ్మది పల్లవింపఁగ నుతమ్మగ ముందుగ మ్రొక్క నెల్లరున్. 154

క. గరుడుండు గరుత్మంతుఁడు,మఱియు సువర్ణుం డనంగ మహనీయంబుల్
సురుచిరనామములం గని,యరిగె యథేచ్ఛం బతండు నతిసంతుష్టిన్. 155

చ. జరుగుచునుండఁ గాల మొకసారి యొకానొకనాఁడు లీలగాఁ
దరుణులు కశ్యపాంగనలు తాము విహారముకోస మేఁగి సుం
దర మగువార్ధితీరమున దవ్వునఁ జూచిరి యిందు్రగుఱ్ఱమున్
కరము సితంబునై విధునికాంతిగతిన్ విలసిల్లుదానినిన్. 156

సీ. ఉచ్చైశ్శ్రవం బది యొప్ప మనోజ్ఞమై, వినత కనుంగొని "వనిత కంచె
నింత దేహం బెల్ల వింత తెల్లదనంబు,కలిగినగుఱ్ఱంబు కలదె యెందు"
ననినఁ గదు్రవ యామె యన్నమాటను గా ద,నుటయే పనిగ నెంచి నుడివె నిట్లు
"అంగనా! కను మపరాంగంబు నలువయి, కనఁబడఁ దెలుపని యనఁగ నేల?"

గీ. అనిన మాటయు మాటయు వనితలకును,ముదిరె 'నీవెంత? నీవెంత?' సుదతు లనిరి
చాలుఁ బలుకులు పందెంబుఁ జఱుతు మనిరి,వినతయును శాపవశ గాన ననుమతించె.

చ. అరసి హయంబు దానియవరాంగము నల్లన యైనచో నిరం
తరమును గద్రువన్ వినత దాసిగఁ గొల్వఁగఁ దెల్లనై నచోఁ
గరమును భక్తితో వినతఁ గద్రువ కొల్వఁగఁ దాసిగాఁగ నా
తరుణులు పండెముల్ గొనిరి దానికి సాక్షిగఁ బంచభూతముల్. 158

క. వినత "నదు పోయి చూతము, వెనువెంటనె" యనఁగఁ "గాదు పియపరిచర్యా
వినియోగసమయ మిది" యని,చనఁ గద్రువ జేపు చూడఁజాలుదు మనుచున్.

సీ. కుటిలకుంతలయును కుటిలభావయునైన,కద్రువ కొడుకులఁ గడకుఁ బిలిచి
జరిగిన దంతయు సరసంబుగాఁ జెప్పి,వినతను దాసిగాఁ గొనవలయును
గావున నెట్టులో కని యుపాయంబును,నశ్వపుచ్ఛము నల్లనగువిధంబుఁ
జూడుఁ డన్నను వారు సుతరాము కపటకృ,త్యము నొనర్పమిఁ జాల నలిగి యామె

గీ. శాపమిచ్చెను వారలు చచ్చునట్లు,భువిని జనమేజయుఁడు చేయఁబోవునట్టి
సర్పయాగమునందునఁ జాల నొగిలి,కొంద ఱంగీకరించిరి కూటపుఁబని. 160

ఉ. తల్లి వచించినట్లు చని తద్ధవళాశ్వము వాలమెల్ల న
ల్లన చుట్టి నల్పుగను నయ్యది కన్పడునట్లు చేసి రా
నల్లనినాగు లంతట మనంబునఁ గద్రువ పొంగి పిల్చె నా
చెల్లి నమాయకన్ వినత శీఘ్రమె చూడుమటంచుఁ జూపుచున్. 161

గీ. కపట మెఱుఁగనివినత మొగంబు వాంచెఁ,జూచి యాశ్చర్యపడి యన్నసుద్దిఁబట్టి
కద్రువకు దాస్యమును జేయఁగాఁ దొడంగె,రాచి ఱంపానఁబెట్ట నారమణి తన్ను.

ఆ. పెద్దకొడుకు చెప్పి వెడలెను గావునఁ,జిన్నికొడుకుమీఁదఁ జెలఁగ నాశ
మంచిదినము రాక మానునా యని యెట్లో,వినత పుచ్చుచుండె దినచయంబు. 163

చ. గరుడుఁడు భీకరంబయినకాయము శక్తియుఁ గల్గి స్వేచ్ఛమై
దిరుగుచు నుండఁగా నొకట దేవమునీంద్రుఁడు నారదుండు సం
బరమున నున్న నాతనిని వత్సలతం బిలువంగనోపి "యీ
తెరఁగున నిర్విచారముగఁ దీఱుబడిం దిరుగంగ ధర్మమే? 164

ఆ. తల్లి దాసియైనఁ దనయుఁ డూఱకయుండఁ, దగునె? తొలఁపవలదె దాస్యవృత్తి?"
అసిన నాతఁ డంత నాశ్చర్యపడి యాతఁ, డెల్ల చెప్పఁగ విని యింటి కేఁగి. 165

ఉ. తల్లికి మ్రొక్కి భక్తిమెయిఁ దత్క్షణమే చని కాంచి కద్రువన్
"తల్లి! భవత్సహోదరికదా వినతావనజాక్షి నాకు నౌఁ
దల్లి భవత్సుతుండను ముదంబును గాంతువు నన్నుఁ జూచి నీ
యుల్లము పొక్క దొక్కొక సరియుద్ది సహోదరి దాసిగా నిటుల్? 166

గీ. ధర్మమొ యధర్మమో యది దానిమాట, కేమిగాని ద్వైవిక మది నామనంబు
బాధపడుచున్నయది కాన బాధ మాన్పఁ,దల్లిదాస్యంబు తొలఁగింపు తల్లి!" యన్న.

చ. విని యిటు పల్కఁ గద్రువ "వివేకివి వీరుఁడ వెంతయున్ సుతా!
జననికి దాస్యమున్ దొలఁపఁజాలుదు వయ్యమృతంబుఁ దెచ్చి చూ
పిన" ననఁ బొంగి యాతఁ "డటె వేగమె పాపెద మాతృదాస్యమున్
జననిరొ! పోయి వత్తు" నని సత్వరమే చనెఁ దండ్రిపాలికిన్. 168

గీ. కశ్యపప్రజాపతి కెల్లకథ వచించి, "యమృతమును దెచ్చిచూపెద నంటి నేను
పోయి తెచ్చెద నీయాజ్ఞ బొంది" యనఁగ,జనకుఁడును మెచ్చి యాతనిసాహసంబు.

చ. "సురలు నెఱుంగకుండునటు సొంపుగ గుప్తముచేసె దానినిన్
సురపతి వారిమధ్య నొక చోట మహోజ్జ్వలవహ్ని కాఁపుగా
వరబలశక్తిసంయుతకృపాణధరుల్ బహుభీకరాకృతుల్
నిరతము రక్ష చేయుదురు నిల్చి కనుంగొనుచున్ సహస్రధా. 170

గీ. అతికఠినమై యభేద్య మైనట్టియొక్క, యినుపవల దానిచుట్టును నెఱఁగుచుండు
నెటులు తెత్తువు కుట్ర వెల్లోఁగఁగలవు ?,త్రిభువనాతీతకృత్యముఁ దీర్పఁగలవె?" 171

చ. అన విని యాసుపర్ణుఁ "డిదియా సహజంబు ధరిత్రిఁ దండ్రికిన్
దనయునిపైఁ గలట్టిమమతన్ గ్రహియింపఁడు పుత్త్రశక్తి నీ
ఘనమగునాశిషంబు కలుగన్ సుధ లీలగఁ దెచ్చియిత్తు దీ
వనయిడి పంపు" మన్న మునివర్యుఁడు కశ్యపుఁ డాదరంబునన్. 172

ఉ. "సంతసమయ్యెఁ బుత్త్ర! బలసాహసముల్ మహనీయమైన నీ
కెంత సుధాపహార మది? యేఁగి బలోన్నతి నందుకోసమై
క్రాంతిని జంపి నీవు గజకచ్ఛపముల్ తిని కార్యసాధనన్
సాంతము చేసికొమ్ము వినుమా గజకచ్ఛపగాథ యంతయున్. 173

-: గజ కచ్ఛపముల చరిత్ర :-

ఉ. తూరుపుసంద్రిపున్ దరిని దుందుడుకొప్పఁగ మిన్నుముట్టువి
స్తారపుశృంగముల్ కలుగుచక్కనియొక్కమహీధ్ర మొప్పెడిన్
పేరురగాద్రి దానిపయిఁ బెంపుగ నొక్కమహాగజంబు త
త్తీరవనప్రదేశమునఁ దెంపుమెయిన్ దిరుగున్ మదంబునన్. 174

గీ. కొండదరి యొక్కచెఱు వది యుండె నిండి, స్వచ్ఛమధురజలంబుతో సామజంబు
దినదినంబును నీటికై తిరిగి వచ్చు, నాచెఱువులోన కచ్ఛప మలరు నొకటి. 175

క. అది మిక్కిలి బలమును గడు, మదమును గలదగుట సహజమాత్సర్యమునన్
ముదమున జలమునకై యా,మదగజ మరుదెంచినపుడు మారొక్కని పోరున్. 176

గీ. మధుఁడు కైటభుఁ డనునట్టిమహిత రాక్ష,సులు జనించిరి గజకూర్మములుగ వార
లెఱుఁగ కిది యిట్లు పోరుదు రెప్పుడు గజ, మంబువులు తార్గవచ్చినయప్పు డెల్ల.

గీ. విడివిడిగ రెండు నున్నయప్పుడు జయింప, వాని సాధ్యము కా దెట్టివానికైన
రెండుఁ బోరాడుచును గూడియుండు నపుడె,పట్టిచంపి భక్షింపుము వాని'' ననుచు.

గీ. చెప్పి యాశీర్వదించె నాశ్రేష్ఠమౌని, పుత్త్రివరు నాతఁ డేఁగెను పొంది సూక్ష్మ
తనువు నెవ్వ రెఱుంగనియనువు తోఁప,నురగనామక గిరివర మొప్పుకడకు. 179

ఉ. అచ్చట నేన్గు కచ్ఛపము నాదట బల్మిని బోరొనర్చుచో
ముచ్చటగా సువర్ణఁ డట ముంగలికాలను గూర్మమున్ గడున్
హెచ్చుమదంబుతోఁ జెలఁగునేన్గును వెనకటికాలఁ బట్టి తా
గుర్చెను గోళ్లఁ దద్ద్వయముఁ గూయిడి మూర్ఛమునుంగ నెంతయున్. 180

చ. రయమున వానితోడ నెగురం గని దవ్వుగఁ బాటి యొక్కచో
భయదవిశాలవృక్షమున బంధుర శాఖను వ్రాలె దానిపైఁ
బ్రియముగఁ గూరుచుండి తిన వేగముగా గజకచ్ఛపంబులన్
భయపడ దానికిందఁ గలపావనమూనులు వాలఖిల్యులున్. 181

క. పెళపెళ మని యది విఱుగఁగఁ, గళవళపడి కిందిమునులు గగ్గోలుపడన్
కళవళ ముడుగుఁ డటంచును, బెళపెళ మని విఱిగియున్న పెనుశాఖ నటే. 182

ఉ. ముక్కునఁబట్టి పైకెగయ మోస మొకింతయుఁ గాకయుండఁగా
నక్కట! యీతఁ డెవ్వఁ డని యామును లెంతయు దివ్యదృష్టిమైఁ
జక్కగఁ జూచి తా మెఱిఁగి సంతసమంది మహాశిషంబులన్
బెక్కు లొసంగి యేఁగి రిటు స్వేచ్ఛ మహోన్నతయోగసత్త్వులై. 183

క. ఈకొమ్మ యెచట విడిచిన, నేకొమ్మలపైని బడునో యేజంతువు ల
స్తోక మగుబాధఁ జచ్చునో, యేకరణి నొనర్తు ననుచు నెంచెడివేళన్. 184

చ. 'కలదు పులింద దేశ మధికంబుగఁ బాపముచేయువార లం
దులఁ గల రాప్తిదేశములఁ దోయధితీరమునందు నుండె వా
రలపయి శాఖ వేయఁగ సురల్ వినిపించిరి సంతసించి యు
ట్టులె యని పాపు లీల్గెడునటుల్ విడిచెన్ గరుడుండు శాఖనున్. 185

గీ. విడిచి పాపులు దానితో పడియ నేగి, యొక్కశైలతటంబందు నుండి ప్రీతిఁ
గూర్మగజభక్షణం బతి కుతుకమునను, జేసి యతిలోకబలవీరశేఖరుఁ డయి. 186

సీ. అమృతాపహరణార్థ మరిగి యచ్చట నున్న, సప్తజిహ్వానిమహాజ్వాలలు గని
యవి యార్వఁ దనకు శక్యముగామి యెఱిఁగి పో, యెను బ్రహ్మకడ కతివినయమునను
సంగతి వివరింప సంతసించి యజుండు, "వెన్న యగ్నిజ్వాల లున్న యెడలఁ
బైవైచినను నగ్ని పక్కకుఁ దొలఁగును, సాధించుకొనుము వాంఛను రయంబు

గీ. పోయిరమ్ము శుభంబులు పొందు" మన్న, గరుడుఁ డేఁగి గోగణములు గలుగుచోటి
కదిరితోసాటి యగువెన్న నతఁడు పోగు, చేసికొని వైచె నాయగ్నిజిహ్వాలపయి.

గీ. వారిధారలు కురియఁగా వహ్నిచల్లఁ, బడ్డఁ గాఁపున్నయావీర వరనికాయ
ముల నడంగించి యాయిన్పవలను గొఱికి, యమృతభాండంబు హరియించి యాగరుడుఁడు.

మ. అతివేగంబుగ వ్యోమమార్గమునఁ యంతంత పోఁబోవ సం
గతి యెల్లన్ దెలియంగ నిందుగిఁడు మహోగ్రం బైనకోపంబుతో
నతనిం దాఁకె ససైన్యుఁడై విఱిచె సైన్యం బెల్ల నాతండు ను
గ్రత నిందుగిండు భయంకంబయినవజ్రం జేసెఁ బక్షీందుగిపై. 189

శా. ఆవజ్రాయుధ మాతనిం గవిసి యావంతైన హింసింపఁగాఁ
బ్రావీణ్యంబును గాంచమిన్ దిరిగి చేరన్ వచ్చె నాయిందుగినిన్
కావన్ జాలక యాసుధాఘట మెటున్ గర్వంబు పోనాడి యెం
తో వైక్లబ్యముతోడఁ బోయెఁ బురికిన్ దుఃఖార్తుఁడై వెంటనే. 190

శా. ముల్లోకంబులు తన్ను మెచ్చుకొని సంపూజింపఁ బక్షీందుగిఁగా
నుల్లారంబుగ నిందుగినిన్ గెలిచి యోహో యన్ ప్రశంసాళి సం
ధిల్లన్ బ్రహ్మకటాక్షముం గని యశోదీప్తిన్ దెసల్ నించి యా
ఫుల్లాబ్జాక్షసువర్ణుఁడున్ గొనె సుధాపూర్ణంబు నౌపాత్రమున్. 191

గీ. అమృతభాండంబుఁ గొని తెచ్చి యావిధమునఁ, జూపి కదుగివకి ట్లనుఁ "జూడు మిదిగో!
తల్లి! చూపింపు మంటి సుధాఘటంబు, చూపినాఁడను దాస్యంబుఁ బాపినాఁడ. 192

చ. జననికిఁ బంచభూతములు సాక్షిగ నాయొడఁబాటు తీర్చి నాఁ
డను జనులెల్లరున్ వినిరి టక్కరివై యిటు లింతకాలమున్
వినతను దాసిచేసికొని విహ్వలచిత్త నొనర్చి యుంటి వై
నను నిలువంగ ధర్మము మనంబున నెంచి యొనర్చినా నిటుల్."
193

క. అని తల్లిని గొని యింటికిఁ, జని యామెను నిల్పి యచటఁ జయ్యన నేఁగెన్
గొని యాయమృతఘటంబును, వినుతముగా నిందుగిఁ డున్నవీటికిఁ బ్రీతిన్. 194

ఉ. వచ్చినసంగతిం దెలిపి వాసవునిం గని మైత్రి నిచ్చెఁ దాఁ
దెచ్చినయమృతభాండఘటము దేవవరేణ్యుఁడు తెల్లఁబోయి యా
వచ్చినయాసువర్ణునికి వందనముల్ పరమోపచారముల్
మెచ్చియొనర్చి నిల్పుకొనె మిత్రత భక్తిపురస్సరంబుగన్. 195

గీ. గరుడుఁ డిందుసితో దేవగణముతోడ, మునులతో నెల్ల విషయమ్ము ముచ్చటించి
యమృతభాండాపహరణయుద్ధాదిదోష,ములను క్షమియింప వేఁడ వారలు నమించి.

చ. "వరమును నీకడం గొనెడివారమె యీదుము నీకు నెప్పుడున్
వర మొసఁగంగ శక్తగలవారము కాము మహానుభావ! నీ
వరయఁగ విష్ణుదేవుఁడవె యందుదు వీవయిఁ గృష్ణజన్మమున్
వరగుచు నుందు వీవరమపావనదివ్యసుపర్ణరూపివై." 197

క. అని వారలు స్తుతియింపఁగఁ, గనఁబఱచి మహోదరంబుగతి వారిపయిన్
దనరెలవున కందఱిసెల,వును గైకొని పోవుచుండఁ బొడగని సిద్ధుల్. 198

చ. "సరసిజగర్భవత్సలతఁ జాల గనెన్ గజకచ్ఛపంబులన్
గరమును బట్టి చించి తినెఁ గాచెను బ్రీతిని వాలఖిల్యులన్
సురవరుసైన్యమున్ గెలిచి సుందరమైనసుధాఘటంబు న
బ్బురముగఁ గైకొనెన్ మరలఁ బొల్పుగ నిందుని కిచ్చె నీతఁడే." 199

క. అనుచును సాధ్యులతోడను, ఘనముగ నగ్గిం చిరతనిఁ గడుఁ బుణ్యదమౌ
వినుతగరుత్మంతునిపా,వనచరితము సర్వలోకవంద్యం బెపుడున్. 200

క. అని భీష్ముఁడు వినిపించిన, విని ధర్మజుఁ డడిగెఁ "బ్రీతి విప్రుని కీయన్
మును పలికి పిదప నీయని, జనునకు నెం తెంతపాపసంగతి కలుగున్?" 201

ఆ. "వినుము నీదుపశ్నమునకు సమాధాన,ముగ వచింతు నొక్కపుణ్యకథను
వది సృగాలవానరాధివసంవాద, మనఁగఁ బేరుగాంచె నవనియందు. 202

-: సృగాల వానర సంవాదము :-

సీ. ఒకశ్మశానంబున నుండుచు శవమాంస,మును దినునొకనక్కఁ గనుఁగొని కృపఁ
బిక్క వృక్షముపైని వర్తించువానరాధి,పుఁ డొక్కఁ డెంతయో తేటపడఁగ
ననియె నిట్లు "శృగాలమా! నీవు నేనును, బూర్వజన్మజ్ఞానము నెఱుఁగుదుము
గతజన్మమున మెలఁగంగఁగంటిమి మైత్రి, నేపాపమున నిట్టిహీనమైన

గీ. జన్మ మబ్బెనొ చెప్పుము సంతసమున, నే నిటులు కోతిజన్మంబు నెత్తుకతము
చెప్పుదును పిమ్మట" నటన్నఁ జెంది పూర్వ, జన్మబోధంబు చెప్పె నీచక్కి నక్క.

చ. "ధరణిసురేంద్రు డొక్కనికి దానముచేసెద నన్పరీక్షబి
గ్గఱఁగ నొనర్చి నల్వురను గాంచి వినంగను పిమ్మటన్ గటా!
మరణము చెంది నాపతినమాట తలంపనిఘోరమైనయా
దురితముచేత నిట్లయితి దుర్భరజీవిత మేమి చెప్పుదున్." 204

చ. అన విని కోఁతి యిట్లనియె: "నట్టులు నీవును నేను మైత్రితోఁ
గని నరజన్మముల్ గడపఁగా దినముల్ గతజన్మసుందు భూ
మిని నెట నేమిలేనియటు మిగింగితి భూసురతోఁటలోని చె
ట్లను గలపండ్లు దొంగిలి కటా! ఫలమయ్యెను కోఁతిపుట్టువే." 205

ఉ. కావున బ్రాహ్మణోత్తమునికాసును వీసము ముట్టరాదు త
త్సావనవిపర్యయునకు దాన మొసంగఁ దలంచి మానరా
దేవగనైన" నంచు నితివృత్తము భీష్ముఁడు చెప్పె ధర్మజుం
"డేవిధముంత్రమైనఁ దగునే కొన శూద్రుఁడు? చెప్పుము" చనన్. 206

-: శూద్ర ముని సంవాదము :-

గీ. అలరు హిమవంతమునను బ్రహ్మశ్రిమంబు,ఋషులు పెక్కురు తపమున నెసఁగ నందు
బహువిధంబుల నదియు శోభను వహించె, సిద్ధసాధ్యమహాజనసేవితమయి. 207

మ. ఒకనాఁ డందుల కేగుదెంచెఁ గడు సత్కీర్తిపేతధర్మాన్వితుం
డొకశూద్రుండు నమస్కరించి ముదులం దొప్పారఁగాఁ బెద్దయా
సుకృతాత్ముం గని "దేవ! మంత్రిమును నిచ్చో నాకుఁ దెల్పంగ దే
యకలంకంబుగ నేఁ దపస్సు నిటఁ జేయంగందు శ్రిద్ధాత్మతన్." 208

చ. అన విని విప్రుఁ డిట్లనియె "నార్యజనంబులు చెప్పినారు శూ
ద్రున కిడరాదు మంత్రి మని దుస్సహ మైనతపంబుచేత శూ
ద్రునిపని కాదటంచును విరుద్ధముగా నెటు లాచరింతు కా
వున నిటు సేవచేయఁదలపోయుదు వేని వసింపు మిచ్చటన్." 209

మ. అనినన్ "శూద్రిభవంబునందుటకు నాయం దేమి తప్పున్న దై
నను మీమాటను గాదనంగ నిటకున్ రానేల? యీపాపాంతమం
దున న న్నుండఁగనిండు సేవ యొనరింతున్ భక్తితో" నంచు నుం
డె నటన్ బర్ణకుటిన్ సుదీక్ష కడుఁ బాటింపం గనంగాంచున్. 210

మ. అతినిష్ఠాపరుఁడై యతండు మహనీయం బైనపూజాదికం
బతిథివ్రితసమర్చనంబు పితృపూజాదుల్ సదా చేయుచున్
వ్రితియై యుండఁగ మౌని శేఖరుఁడు కానన్ వచ్చె వానిన్ మదిన్
గుతుకంబొప్పఁగఁ జూడఁగోరి సలిపెన్ గోట్యర్చ లాశూద్రుఁడున్. 211

మ. పరిచర్యాపరితృప్తుఁడై ద్విజుఁడు సంభావించి యాశూద్రుఁ గ
ర్మరహస్యం బుపదేశమానటులు సారంబెల్లఁ జెప్పంగ స
త్వర మాతం డటు లాచరించి కనియెన్ ధన్యత్వ మత్యంత ము
ర్వరఁ గాలం బొనరించి పుట్టె నృపుఁడై పాకక్రర్మమూలంబునన్. 213

శా. ఆవిప్రోత్తముఁడున్ మృతింగని భవంబందెన్ నృపాలుండు శో
భావిస్ఫూర్తిఁ జెలంగుపట్టణమునన్ బౌరోహితాగ్రేసర
శ్రీవంశంబున రాజవర్యుఁ డొనరించెన్ వానిఁ బౌరోహితున్
భావంబందున మెచ్చి యాతఁడును సేవల్ చేయఁగా నిత్యమున్. 213

గీ. దినదినంబు పురోహితుఁ గనుఁగొనఁగనెఁ, గాంచు నాపాదమస్తంబుఁ గాంచి నవ్వు
రాజవర్యుండు గ్రహియింప నోజలేక, కళవళంపడు విప్రుండు కడు దినంబు. 214

గీ. ఉండఁబట్టంగఁ జాలక యొక్కనాఁడు, రాజు నడిగెఁ బురోహిత బ్రాహ్మణుండు
నవ్వునకుఁ గారణంబు; భూనాయకుండు, పూర్వజన్మస్మృతిం దాను బొందుటయును.

క. ఇరువురిజన్మమ్ములకును, గరముం గారణము తనకుఁ గనుపట్టుటయున్
నిరతం బాతనిఁ జూచిన, తరుణ మ్మందులకు నవ్వు తనరారుటయున్. 216

గీ. చెప్పి "మహనీయదానముల్ చేసి నీవు, శూద్రయోనింబోవ దేశవిస్ఫుటమహిమ
వంకలబ్ధపురోహితభవము నీఁగు", మనిన నతఁడును గ్రహియింప గనియె నెల్ల. 217

చ. తదుపరి తీర్థయాత్రల వ్రతంబులచేతఁ దపంబుచేత నె
మ్మది బహుదానధారలను మాపుకొనంగని పూర్వపాపమున్
తుది భవ మీఁగి యుత్తమవిధుల్ గలయట్టితవస్వియై మహా
పదమును మోక్షమున్ గనియె బ్రాహ్మణుఁ డంత్యమునన్ జిరంబుగన్. 218

గీ. దీని నీతి గ్రహింపు మెంతేని యన్న, ధర్మజుఁడు భీష్ముఁ జూచి ముదంబుమీఱ
"నెవనియందుండు లక్ష్మి చెప్పవె" యనంగఁ, జెప్పె నిటు లాతఁ డతిసుప్రసిద్ధముగను.

-: లక్ష్మి నిలుచు చోట్లు :-

చ. "నిరతము సత్యమున్ బలుకు నిర్మలమానసులందు శౌచస
న్నిరతుల సద్గురుం గొలుచునేర్పరులన్ శమమంది దానమున్
కరుణ తపంబు దక్షతయుఁ గల్గినవారియెడన్ వసించు నిం
దిర బహుసత్త్వరూపములు తేటపడన్ భువనంబులందునన్. 220

చ. అలుకుల మ్రిగ్గులన్ గృహము లందముగా నిలువంగఁజాలి యెం
గిలిని త్యజించి పాత్రిఘటకేవలశుద్ధిని నిల్పుచున్ పతిం
గొలుచుచు నన్యమందిరము కోరక నిష్ఠుర గాఢ సంధ్య ని
ద్రిలనిసరోరుహాక్షులను డెల్లము లక్ష్మి వసించుచుండెడిన్. 221

క. వికసించినపద్మములం, దకలంకసరోవరంబులందును లతలన్
ముకుళింపనిసుమములఁ బ,చ్చికనేలల లక్ష్మి నిలుచు శ్రేష్ఠము గాఁగన్." 222

క. అన విని ధర్మజుఁ డడిగెను, "వినిపింపు రహస్య మొకటి వినవేఁడుక యు
య్యెను స్త్రీపురుషులసంగమ, మున నెవరికి హెచ్చు కలుగుముద? "మన నతఁడున్.

ఆ. పలికె నిట్లు ''వినుము భంగాస్వనుం డను, రాజుకథను జాల రమ్యమదియు
దానఁ దేటపటును దగ నీవు నన్నడి, గినరహస్యవిషయమునకు బదులు. 224

:- భంగాస్వనుని చరిత్ర :-

గీ. కలఁడు భంగాస్వనుం డనుక్ష్మాతలేందు, డసురవిభు లెక్కసేయక యజ్ఞ మొకటి
చేసి నూర్గురుకొడుకులఁ జెంది కీర్తి, మిగులఁ బాలించుచుండెను మేదిని గడు. 225

క. కనిపెట్టుకొనియె నిందుఁడు, తన కవకాశంబు కలుగఁ దగురీతిని రా
జున కొనరింపఁగఁ గీడును, జనపతి యొకనాఁడు వనికిఁ జనె వేఁటకునై. 226

గీ. దప్పిపుట్టంగఁజేసి యాధరణిపతికిఁ, గలుగఁజేసి దిగ్భ్రాంతిని గాననాంత
రమున కాతని గొనిపోయి యసులపద్మ, సరసికడ కాతనిం జేర్చె సురవిభుండు.

గీ. హయము దిగి భూధవుం డంత నాసరసిని, మునిఁగి తేలినయంతనే ముగుద యయ్యె
దప్పితీరఁగ నీరముల్ త్రాగి యాతఁ, "డకట! యిది యేమి యీరూప మయ్యె నాకు.

గీ. ఏమొగము పెట్టుకొని యింటి కేఁగువాఁడ, నేఁగ కిచ్చట వసియించి యేమొనర్తు?"
ననుకొని యుతండు తుద కేఁగె నశ్వ మెక్కి,పురికి నింటికి నాశ్చర్యపోవ జనులు.

క. పిలిపించి మంత్రులెల్లరి, సలలితగతిఁ జెప్పి తనదుసంగతి యెల్లన్
"గొలువుఁడు ననువలెఁ బుత్త్రుల, నిల యేలఁగ వారు వనికి నేఁగెద నేనున్." 230

క. అని పుత్త్రుల రాజ్యంబున, బనుపఱిచి తపంబొనర్ప బహుదూరంబౌ
వనమున కేఁగెను నాశ్రమ,మున మౌనులమధ్యఁ దపము ముగుద యొనర్పన్. 231

క. నవయౌవనమున సొంద, ర్యవిలాసము లీనునామె నచ్చటిమునియే
తవిలి యొసంగెను నూర్గురు, జవసత్త్వచయంబు గల్గుసత్సుతవితతిన్. 232

క. ఈనూర్గురు సత్పుత్త్రుల,తో నామె గృహంబుఁ బేరి తొల్లిటిసుతులన్
ధీనిధులఁ జేరి యిట్లని,సూనుల సూనులను జేర్చె సొంపొదవంగన్. 233

ఉ. "పురుషుఁడనైనయప్ప డిటఁ బుట్టిరి మీరలు నాకుమారులై
తరుణినిగా వనంబున నుతంబగునట్టితపంబొనర్చునా
కరయఁగ వీరు పుట్టి రట నందఱు నాసుత లౌట రాజ్యమున్
గరమును బంచుకోఁదగును గాన సుఖింపుఁడు మీర లందఱున్." 234

క. అన విని వారలు సంతస,మున రాజ్యముఁ బంచి యిచ్చి మోదముతో జీ
వనమును గావించుచుఁ బెం,పుసు గాంచిరి కలిసిమెలిసి భూరియశమునన్. 235

చ. అది గని యిందు్రఁ "డీతనికి హానియొనర్పఁగ నేను గోరఁగా
ముదమును గీర్తియుం గలిగె మోద మదెల్లను ఖేదమూనటుల్
వదిలముగా నొనర్తు"నని వారికి వారి కసూయపుట్టఁగా
నదయతఁ జేయఁ గొట్టుకొని యందఱు చచ్చిరి నిర్విశేషులై. 236

క. ఇది గని వారలతల్లియు, సుదతియు దుఃఖింపఁదొడఁగె సురపతివచ్చెన్
ముదమున నొకవిప్రునియటు, మదిరాక్షి నపారదుఃఖమగ్నఁ గని యనెన్. 237

క. "నేనిందు్రఁడ నీ కీవిధ, హానికిఁ గారకుఁడ నాకు హాని యొనర్పం
బూని కృతు వాచరించిన, యీనాఁ డాదిగ విరోధ మందితి నీపై. 238

గీ. ఇప్పటికి బుద్ధి గని క్షమియింపు మన్న, విడుతు లేకున్న నింకను వివిధ బాధ
లకును గురిసేతు" నన్న నాలలన "వలికెఁ,దప్పు క్షమియింపు సురరాజ! దయ వహించి.

క. తనయులపై మమకారముఁ, గనియుండుటచేత నిన్నుఁ గాదని యజ్ఞం
బును జేసితి గానీ నినుఁ, గినుకం జెందింపఁ గాదు కృపగను నాపై." 240

చ. అన విని కోపమున్ విడిచి యాయసురాధిపుఁ డాదరించి "నీ
తనయుల నిచ్చెదన్ గొనుము తండ్రివిగాఁ గనియున్న వారి నా?
జననివిగాఁ గనంగనినసంతతినా?" యన నామె యిట్లనెన్
"జననినిగాఁ గనంగనినసంతతినే" యన నిందు్రఁ డిట్లనెన్. 241

గీ. "కారణం బేమి రాజువై కన్నవారి, నడుగకుంటఁ?" గనఁ బల్కి నామె యిట్లు
"ఆఁడువారికి సుతులపై నతిమమత" యనఁగ నిజమూడితివి నీవు నంగన వయి.

క. కావున నిరుతెఱఁగులసుతు. లోవనిత! యెసంగ నీకు నొకవర మిత్తున్
భావనపురుషత్వంబును, నీవును గనువరము మఱియు నే నీ కిత్తున్." 243

ఆ. అనినఁ గాంత పలికె "నమరాధిపా! నీదు, మొదటివరము ప్రీతి యొదవఁజేసెఁ
గాని తాఁటుమాఁటు గావింపు రెండవ, వరము" నన్న దేవవరుఁడు పలికె. 244

ఆ. "ఏమి కారణంబొ యింతి! చెప్పిన నీవు, నట్లు చేయువాఁడ" నన్న నామె
సిగ్గువడుచు నిట్లు చెప్పెను" గతివేళ,"నతివకధికసుఖము పతికికన్న, 245

ఉ. ఇంకను నాసుఖంబు కనరెంతును తృప్తి వహింపకుందు రే
ణాంకముఖుల్ తనూజులు సహస్రము లున్నను నింక నింక మీ
నాంకునికేళి యన్నను రయంబున నేఁగుదు" రన్న "నైనచో
నింక నిటే చరింపు" మని యిందు్రఁడు పల్కి చనెన్ రయంబునన్. 246

ఆ. దీనిభావ మింక౦ దెలిసికొనుము నీవు, వేడ్క నను౦ జె౦పె భీష్మ్మ౦ డంత
ధర్మజుండు కని ముదంబును నిట్లని, యడిగె శాంతనవుని నమితభక్తి. 247

చ. "కరుణను నీవు తెల్ప నధికం బగుధర్మచయపరిపంచమున్
సరసము గా౦గ వింటి నిది సంసృతి౦ బావ౦గ౦జాలునొకొ్క?యు
ర్వర జరయున్ భవంబు నశుభపరిద మామరణంబు దా౦టు౦గా౦
దర మెకొ? యెందఱెందఱికొ ధారుణి పుట్టుట చచ్చు టేలొకో? 248

క. నరకం బన౦గా౦ గాంతో, దరమందు వసించుటగును దలపోయంగన్
నరకసహస్రములను దు,ర్భరనరకము గర్భనరకపాపనిరయమా. 249

గీ. చరము నచరంబు నౌజగజ్జాల మెల్ల, నస్థిరం బస్థిరంబు, విపాన్నమట్లు
దాని౦ గనియెద భవమోక్షదాయకంబు, జ్ఞాన మొసం౦గవె కరుణ విజ్ఞానివర్య!

గీ. ఈయుగంబున నది తిరోహిత మటంచు౦, జెప్పె వ్యాసుండు నీపాదసేవ చేసి
యది యెఱుంగ౦గ నెంతు నీయంతవాడె,చెప్ప నర్హుడు దయయుంచి చెప్పు౦గదవె."

క. అన భీష్మ్మ౦ డిట్లు చెప్పెను, "నిను నొక్కని జూచినాడ నిరుపమజగతిన్
జనకునివలె మాటాడెడు, మనుజుని భోగాభిలాష మహితవిముఖునిన్. 252

చ. పురుషునికంటె వేఱుగుచు౦ బొల్పుగ నియ్యది యం౦చు౦ జూపగా
వెరవున నిర్ణయింపగను వీలొకయింత యొసంగనట్టిదై
పరమసుఖస్థితిన్ వికృతి వర్తిలు౦ బెక్కులు దానిరూపముల్
సురుచిర మైనదా అకృతిసుమ్మ్మ వధానము నాద్యమున్ నృపా! 253

గీ. పురుషరూపంబు నందియు౦ బొరయకుండు, వికృతి విజ్ఞాత యూను వివేకమునను
అరయ౦ బికృతులు సంసారమందు౦ దోయ,నకృతి యొక్కటె దా౦టించు నాభవంబు.

క. కామకోధాదిగుణ, స్తోమముచే నాశమందఁజూచును బికృతుల్
ధీమహితుడైన౦ గని ని, ష్కామిత సత్త్వమున నిలుపఁగా౦ దగు బుద్ధిన్. 255

చ. మునుపు సనత్కుమారుఁ డజపుణ్యమనస్సరసీజసంభవుం
డనుపమపావకోపముఁడు నంగుళిమాత్రశరీరుఁడున్ యథే
చ్ఛను జగముల్ చరించుపురుషవ్రతుండును నారదు న్గనుం
గొని యొకసారి మేరుగిరి౦ గూర్మ్మ వచించెను దత్త్వ మిట్టులన్. 256

గీ. "దశసహస్రకల్పంబులు తనకు పగలు, దశసహస్రకల్పంబులు తనరు రాత్రి
విష్ణుదేవున కతఁ డందు వెలయు మేలు, కొనియు నిద్రించియును గ్రమంబునను సుఖిత.

చ. జలముల సృష్టిచేసి తొలిసంధ్యను వీర్యము నందు నుంచుఁ ద
త్ఫలితముగా మహోండమగు దానికిఁ గల్గుసువర్ణవర్ణ మం
దుల నలువన్ సృజించుఁ బరితుష్టిగఁ దత్పతిగా నహంకృతిన్
గలిగి యతం డిఁకన్ మనసు నల్వగ బుద్ధి దశేంద్రియంబులన్. 258

చ. కలుగఁగఁజేసి భూతములఁ గల్గఁగఁజేయును బృథ్వ్యాదిగన్
గలుగఁగఁజేయు వానికి గుణంబులు శబ్దము స్పర్శ యాదిగాఁ
గలుగఁగఁజేయు దేవమునిగారుడకిన్నరమర్త్యసిద్ధసా
ధ్యుల నిటువంటి జీవుల మహోన్నతసంఖ్యలఁ గోట్లు కోట్లుగన్. 259

గీ. సర్వసృష్టి యహంకారసహితమగుచు, వ్యాప్తిగాంచు నవ్యక్త మన్ వార్ధియందు
మునుఁగుచుండు తేలుచునుండు మునుఁగుచుండు,నదియు లేకుండు నాదిమధ్యాంతము లిఁక.

చ. భవమును సుస్థితిన్ లయము భాగ్య మభాగ్యము మంగళంబు లా
పవిది నమంగళంబులు పరివర్తలఁజేయుఁ బ్రిభుండు విష్ణువై
తవులక కేళిసల్పును నతండు విలాసము గాఁగ వాని నం
టవు క్రియ లేమియున్ మతి దృఢంబుగ నాతనిఁ జింతసేయుమీ. 261

సీ. పంచభూతంబులు పంచగుణంబులు, పది యింద్రియంబులు పయి మనస్సు
బుద్ధి యహంకారమును మఱి యవ్యక్త, మును జతుర్వింశతి పొలుచు వేద
వేద్యతత్త్వంబులు వీని కధ్యాత్మాదు, లివి : శ్రోత్రి మధ్యాత్మము వెలయంగ
శబ్దంబె యధిభూతసంజ్ఞఁ జెలంగును, దిశ లధిదైవముల్ తేటపడఁగ

గీ. చర్మ మధ్యాత్మ మగును సంస్పర్శ దాని, కరయ నధిభూత మధిదైవతాఖ్య నలరు
వాయు; వధ్యాత్మమగుఁ గన్ను పరగు దాని,కరయ నధిభూతమై రూప మరుఁ డగును.

క. అధిదైవత మధ్యాత్మము, పరిఢతం బగుజిహ్వారసము పరఁగునుకనఁగా
నధిభూతంబు జలంబగు, నధిదైవత మగును ఘ్రాణ మధ్యాత్మంబౌ. 263

గీ. గంధ మధిభూత మగును నిక్కము ధరిత్రి, దాని కధిదైవతం బని తద్జ్ఞు లనిరి
చనును బుద్ధీంద్రియపరిపంచం బనంగ, నిదియె కర్మేంద్రియజగంబు నింక వినుము.

సీ. పాదంబు పాయు వుపస్థ పాణియు వాక్కు, నగు నివి కర్మేంద్రియంబు లనఁగ
పాద మధ్యాత్మము పరగు గంతవ్యంబె, యధిభూత మధిదైవ మగును వసువు
పాయు వధ్యాత్మము పరగు విసర్జన, యధిభూత మధిదైవమగును సూర్యుఁ
డరయ నుపస్థయు నధ్యాత్మమగు ముదం, బధిభూత మధిదైవ మగును బ్రహ్మ

గీ. పాణి యధ్యాత్మ మధిభూతభవ్యసంజ్ఞఁ, దనరుఁ గర్తవ్య మధిదైవతము సురపతి
వాక్కునకును వక్తవ్యంబు వహ్నాయు నధి,భూత మధిదైవతము నయి పొలుచుచుండు.

సీ. అటులె యహంకార మగును నధ్యాత్మంబు, అభిమాన మధిభూత మయి పొలుచును
అధిదైవ మగు మేధ; అధ్యాత్మము మనస్సు, మంతవ్య మధిభూతమహిమఁ దనరు
అధిదైవ మగుఁ జందుర్ఁ, డధ్యాత్మ మగుబుద్ధి, యధిభూత మగునిశ్చయంబు మఱియు
నధిదైవ మగు బ్రహ్మ మార్యనిర్ణయ మిది, యవి యెల్ల విష్ణువునందుఁ బుట్టు

గీ. గిట్టు నలలు వారాశిలోఁ బుట్టిగిట్టు, నట్టులే, మూలప్రకృతి నవ్యక్త మనిరి
పురుషచైతన్యమున నదే పొలిచి చేత,నత నడపు లోకతంత్రంబు హిత మెసంగ.

చ. కమలదళాక్షుఁ డింతటికిఁ గారణ మాతఁడె బ్రహ్మయై సమ
స్తమును సృజించు విష్ణువయి సర్వము వృద్ధిని గల్గఁజేయు నం
త్యమునను రుద్రుఁడై లయము నాదఁగఁజేయు సమస్తమున్ మహో
త్తమభవవృద్ధిసంక్షయవిధాన మిదే గ్రహియింప సర్వదా." 267

క. ఇది విని నారదుఁ డెంతయు, మది సంతసమంది ననుచు మహితంబుగ సం
విదిత మొనరించి భీష్ముఁడు, హృదయరహస్యంబుఁ జెప్పె నిట్టులు మతియున్. 268

క. ఇరువదియైదవతత్త్వము, హరి యాతఁడె బ్రహ్మ మనఁగ నచ్యుతుఁ డనఁగాఁ
బురుషుం డన నవ్యయుఁ డనఁ,బరమాత్మ యనంగ మోక్షపద మన వెలయున్. 269

క. అన విని ధర్మజుఁ డడిగెను, "ఘనయోగిజనంబు లెట్లుగాఁ బరమాత్మున్
మనముల భావింతురు నా,కును దెల్పఁగ దే" యటన్నఁ గురువృద్ధనియెన్. 260

ఆ. "అమృతమథనవేళ నయి పోరు సుర లోడి, కమలభవుని వేఁడఁగా నతండు
హరిని వేఁడఁ బోవ నమరుల రాక్షస, జనపరాజితులను సత్వరంబు. 271

చ. కరుణ వహించి యెంతయును గాలఁగఁ జేతుల శంఖచక్రముల్
వర గద శార్ఙ్గమున్ గరుడవాహనుఁడై హరి యేఁగుదెంచి యు
ద్ధురగతిఁ ద్రుంచి రాక్షసులఁ దోడనె పోచి సురావళిన్ గడున్
గరము తిరోహితుండయినఁ గాంచి సురల్ కడు సంతసంబునన్. 272

క. "ఎవ రీమహానుభావులు, కరమున్ గృప వచ్చి మమ్మఁ గాపాడినసుం
దరవిగ్రహు" లని యడిగిన, సరసిజసంభవుఁడు పలికె సౌహార్దమునన్. 273

ఉ. "సుందరవిష్ణుదేవుఁడు నజుండు పరాత్పరుఁ డాదిదైవ మా
నందనిధానుఁ డవ్యయుఁడు నారములే యయనంబు గాఁగ నిం
పొందు వికుంఠధాముఁ డయి యొప్పు నతండె తదీయదివ్యతన్
విందుము చెప్పఁగా నెఱుఁగ విశ్వమునందు నశక్య మేరికిన్. 274

చ. హిమగిరిమీఁద సన్మునులు నెందఱో సిద్ధులు సాధ్యు లుండి చి
త్తము లలరారుగోష్ఠి నతితత్పరులై విలసిల్లువేళ ను
త్తమజనగోష్ఠికాంక్షను ముదంబున నచ్చటి కేఁగుదెంచె ని
ర్మ్ముఁడు విహంగనాథుఁడు విరక్తుఁడు రక్తుఁడు విష్ణుచింతనన్. 275

క. అతిభక్తి నెఱిఁగి యందఱు, నతనికిఁ గావించి సేవ లత్యంతంబున్
గుతుకమున విష్ణుదేవుని, యతిశయతను దెల్పఁగోరి రాతని శ్రీద్ధన్. 276

ఆ. సంతసించి యతఁడు "చాలను నేనును, విష్ణుదేవుమహిమ విశదపఱుప
దయ వహించి యతఁడె తా నొకప్పుడు చెప్పె, వినుఁడు దానిఁ దెల్పెదను ప్రియమున.

మ. సురవర్గంబు సురాధినాథు మును మెచ్చుల్ గుల్క నిర్జించి యొ
క్కరుఁడన్ దెచ్చెడివేళ నాసుధను నాకాశంబునన్ "మెచ్చితిన్
వర మేదైనను గోరుకో మ్మొకఁగెదన్ వత్సా! యిదే" యంచు నె
వ్వరొ పల్కన్ విని "చెప్పు మెవ్వఁడవొ యాపైఁ దెల్పెదన్ నీ" కనన్. 278

గీ. దివ్యసుందరవిగ్రహదీప్తితోడఁ, బురుషుఁ డొక్కఁడు తోఁచి "నీవరసి తెలియఁ
గలవు ముందు నీ వందవు కలుషబుద్ధి,జరయు మృతియును గనవు శాశ్వతుఁడ వగుదు.

క. సుర లసురులు నీచేతను, గరమును నవలీల నోడఁగల రెందును నీ
సరియుండ రెవరు" నని యొక, వర మిచ్చి యనుగ్రహించి పై నిట్లనియెన్. 280

గీ. "నాకు వాహనమై నీవు లోకవినుతిఁ, గాంచఁగందువు నేనును గరుడకేత
నుండ నయి నీకు నాధిక్య మొండొసఁగుదు",నని యదృశ్యుఁడై యాతండు చనియెఁ బిదప.

ఉ. అంతట నేను తండ్రికడ కంతయుఁ జెప్పితి నేఁగి యాతఁ డ
త్యంతము సంతసించి విను "మాతఁడు వత్స! సరోజనేత్రుఁడో
నెంత యదృష్టవంతుఁడవొ యెవ్వరుఁ గానఁగ లేనియట్టిశ్రీ
కాంతునిదర్శనంబుఁ గని కంటిని తద్వరమున్ మహోన్నతిన్. 282

క. కనఁబడఁడు యోగివర్యుల,కును బ్రహ్మకు శివునికైన గోవిందుం డా
తనిసల్లాపసుఖంబును, గన శక్యమె? నీవు కనుట కడు భాగ్యంబౌ. 283

మ. మును నే నాతనిఁ గాంచఁగోరి కనులన్ బూర్ణంబుగా నేకయో
గనిమగ్నుండ సమాధిసుస్థితుఁడనై కావింప నారాధనన్
వినుతంబై బహుపాదనేత్రికరసద్విఖ్యాతమౌళ్యంచితం
బును దివ్యం బగువిశ్వరూపమున సొంపుం గాంచి నాతో ననెన్. 284

ఆ. 'సంగసహిత మంతరంగంబు కలవారు, నన్నుఁ గానఁజాల రెన్నఁటికిని
సంగ మెల్లఁ దొలిచి చక్కఁగా ననుఁ గాంచఁ, గందు' వనియె నతనిఁ గనవశంబె?

ఉ. ఆమహనీయువాహనమువై చిరసేవ యొనర్చు భాగ్య మా
హా! మముబోంట్ల కబ్బునొకొ? యందితి వయ్యది నీవు ధన్యతా
క్షేమము లింతకంటె నిఁక జెప్పఁగ నెయ్యవి? పోయి ప్రీతితో
శ్రీమధుసూదనుం గొలిచి శ్రేయము లందుము పోయి రమ్మనన్." 286

గీ. బదరికాశ్రమమున కేగి భక్తిభరిత, చిత్తవృత్తిని గోవిందుఁ జేరి మొక్కి
శంఖచక్రగదాధారి శార్ఙ్గధరుఁడు, పట్టుపీతాంబరంబులఁ గట్టువాఁడు. 287

క. కరుణ దళుకొత్త "వత్సా!, యరుదెంచితివా శుభంబు లగు నీకు నిఁకన్
త్వరితగతిఁ జాలదూరం, బరుగంగా వలయుఁ దోడ నరుదె" మ్మనుచున్. 288

ఆ. బహుసహస్రసంఖ్యఁ బరగుయోజనముల, దూర మతఁడు చనియెఁ దోడ నేను
నేఁగినాఁడ నొకట నింధనరహితమై, యగ్నిశిఖలు చదల నంటుచుండె. 289

ఆ. విష్ణుమూర్తి యోగవిస్ఫూర్తి నాయగ్ని,యందుఁ జొచ్చెఁ జొచ్చి యందు శివయు
శివుఁడు తపముచేయఁ జేరి వారిని గొల్చి, యరుగుదెంచి యింక నరుగుచుండె. 290

క. నేనును నాతనివెంటనె, నానాశ్రమ లంది యరిగినాఁడ నతండున్
భానునికిరణము లెంతటి, వైనను జొరలేనితమమునందునఁ జొచ్చెన్. 291

క. ఉక్కిరిబిక్కిరియై నే, నక్కడఁ గనుఁ గన్నుఁ గాన నసమర్థుఁడనై
ది క్కెవరు నాకు దేవా! దిక్కయి రక్షింపు మంటి దీనుఁడ నగుచున్. 292

క. అరుదెమ్మ్ని భయము లేదని, కరుణించుచుఁ జూపి దారి క్షణమాత్రములోఁ
జిరమును జ్యోతిర్మయమును, సురుచిరమగుకాంతి తోఁచె సుస్నిగ్ధంబై. 293

ఆ. తమ మణంగె భయము తండ్రియుఁ దొలఁగెను, నాకు నింతలోన శీకళత్రుఁ
డద్భుతద్యుతితతి నాదిత్యకోటిని, మించి తోఁచె మిగుల మెఱయుచుండె. 294

మ. మనసూర్యుండును జంద్రుఁ డింద్రుఁ డితరుల్ మహానీంద్రులున్ జూడఁజా
లనిదివ్యస్థలమై వెలుంగు నచటన్ లక్షోపలక్షల్ వ్రజల్
వినయంబున్ నయమున్ గలట్టిపురుషుల్ స్త్రీలున్ మనోహారులై
కనువట్టన్ గనుఁగొంటి వారి కమరుల్ కారీడు కోట్యంశమున్. 295

ఉ. అందఱు భక్తితోఁ గొలువ నందఱిఁ జూచుచు సత్కటాక్షని
ష్యందసుధారసంబునను నచ్చటినుండి గమించి యాతఁ డా
ముందున కేగి వహ్నిమయమున్ భయదంబగురూప మందె నే
నందుకొనంగలే కతని నందితి దిగ్భ్రమ మొట్టి వెట్టితిన్. 296

చ. "వలదు భయంబు కశ్యపునివంపున వచ్చిన మోసుపర్ణ! క
న్నులకును గానరా ననుచు నొవ్వును గాంచకు నన్నుఁ గందు ని
శ్చలఘనమానసుల్ మమత చాల నహంకృతి గన్నవారు క
న్నుల ననుఁ గాంచఁజాలరు మనుష్యులె శాంతివిహీనమానసుల్ ? 297

ఉ. చూపితి నీవయిన్ గృపను స్థూలమదీయపవిత్రరూపమున్
జూపితి నంచు నాకసముచొప్పున నేఁగఁగ నేను నేఁగితిన్
తాపనివారకంబును సుధామయపుష్కలవారిపూరమున్
బావహరంబు ఫుల్లదళపద్మసమాశ్రియ మౌ సరస్సునన్. 298

ఉ. స్నాన మొనర్చువిష్ణుఁ గని సంజ్ఞ యొనర్పఁగఁ జేర రమ్మటం
చానిమిషంబునం దరిగినంతట నాతఁడు మాయమయ్యె న
న్నైనయనంతరంబు కన నాతని నెల్లెడఁ జూచుచుండఁగా
నేను వినంగఁగంటి నతినిస్తులవేదవరంబు లెన్నియో. 299

చ. అరయఁగఁ గంటి నెన్నియొ సహస్రిముఖైనమహాగ్నిహోత్రిముల్
నరు లెవరుం గనంబడరు నాకుఁ గడుంగడుఁ జిత్రమయ్యె న
చ్చెరువుగ భీకరంబులయి చేరఁగ వచ్చె సహస్రిసంఖ్యలన్
గరుడులు నన్నుఁ జంపుటకుఁగా భయముందితి నెంతయేనియున్. 300

చ. కరములు మోడ్చి మొక్కి యధికంబుగ గద్గదనిస్వనంబునన్
హరిని స్తుతించితిన్ శతసహస్రివిధంబుల "నోడ కోడకో
గరుడుఁడ"యంచుఁ జూచె ననుఁ గారుణికత్వముతోడ నింతలో
నిరువుర ముంటి ముంటి మెటు లెప్పటియాబదరీవనంబునన్. 301

గీ. ఆచతుర్బాహుఁ డౌపరమాత్మఁ జేరి, భక్తి గావించి పెక్కులు వందనములు
కోరితిని హరి నాతనిం గూర్చి నాకుఁ, జెప్ప మని దయ నాతండు చెప్పె నిట్లు. 302

చ. "ఎవరును న న్నెఱుంగ రొకయింతయు భూతసమాజమెల్ల సం
భవమయి వృద్ధినంది లయభావము గాంచును నాకతంబునన్
మివులవశంబు నా కవియు మిక్కిలి నే నవశుండ వానికిన్
భువి దివి నంతరిక్షమున భూతము లన్నిట నే వసించెదన్. 303

చ. నను నెఱుఁగంగ నోపుదురు నాయెడ భక్తిగలట్టిమానవుల్
మనముల నగ్నిహోత్రిము సమాహితభంగిని నిల్పఁగల్గి వ
ర్జన మొనరించి కామమును జంపి యహంకృతి దాన మేమియున్
గొనక యహింసఁ బూని మదిఁ గోపము మాపి నితాంతశాంతులై. 304

గీ. బోధయుక్తంబు తృప్తంబు భూరిసత్య, ధర్మయుక్తము జడహీనతం జెలంగు
నిర్మలం బగుచిత్తమే నేర్చు నన్నఁ,గనుఁగొనఁగను నన్యంబు కానలేదు. 305

గీ. ఇన్ని కల్గియు నిశ్చయ మెంతయేని, దృఢత నిలువనిచో వృథా తెలివి యెల్ల
సాంఖ్యయోగాత్మలైన దుస్సహతపంబు,చేయువారైన నెవరైనఁ జేరరు ననుఁ. 306

గీ. మోహపంకనిమగ్ను లౌదేహు లెవరు, వ్రితపరంపర శుపోషవాసములను
నియమకోటుల నన్ననేరరు సుమ, భక్తు లేకాంతికధ్యానపరులయట్లు. 307

గీ. తద్దయు రజస్తమోదూషితంబుగాక, సత్త్వసుస్థిరజ్ఞానంబు సన్నుతముగ
న న్నెఱుఁగుట సూక్ష్మంబు నయపథంబు, వినుము స్థూలపరికారంబు విశదపఱతు.

సీ. వాసుదేవుం డనువర్ధితనామంబునఁ, బ్రాణులం దాత్మనై పరగుచుండు
సంకర్షణుం డనుచారునామంబునఁ, బ్రాణులన్ బుద్ధినై పరగుచుండు
ప్రద్యుమ్నుఁ డనునట్టి భవ్యనామమునఁ బ్రాణులయహంకృతిరూపకలన నుండు
ననిరుద్ధనామంబు నంది ప్రాణుల మన,స్సనునామమునను వ్యాప్తిని వహింతుఁ

గీ. బరగుదుఁ జతుర్వ్యూహముల విభక్తుఁడ నయి,యిది యగును స్థూలరూపము మది యెఱింగి
కమ్మ మద్భక్తుఁడవు నీవు కమ్మ మత్పరాయణుండవు సత్పక్షిరాజ !” యనియె,

చ. అని గరుడుండు చెప్ప విని యచ్చటివారలు సంతసించి యా
తని గొనియాడి వీడ్కొలిపి ధన్యతనంది పావనంబునై
వినుతమునై నయీకథను విన్నఁ బఠించిన శ్రేయ మూను స
జ్జనులకు బ్రహ్మ చెప్పె నిది సర్వసుపర్వుల కంచితంబుగన్. 310

గీ. వచ్చి వసువులు విప్రరూపములఁ దాల్చి, నాకుఁ జెప్పిరి నేనిది నీకు నేఁడు
చెప్పితిని దీనిసారంబు చెప్పువాఁడ, మరల నక్షరలక్షలై పరగు విలువ. 311

శా. కామక్రోధవిహీనతన్ సకలసంకల్పంబులన్ వీడి యు
ద్దామం బౌకడునిష్ఠ నాత్మను బ్రదీప్తం బైనయగ్నిన్ మహా
ధీమంతుండు సమాహితంబుగను నెంతే చేసి యజ్ఞక్రియా
స్తోమం బీఁగుచు నిస్స్పృహుండగుచు విష్ణున్ జేర్చి చిత్తంబునన్. 312

క. పరగెడునాతఁడె ముక్తిన్, కరమున్ గననేర్చు నదియె కడు సారంబౌ
హరికి గరుత్మ్మంతునికిన్, జరిగినసంవాదమందు సజ్జనవినుతా !” 313

క. అన విని ధర్మజుఁ డడిగెను, “కనికరమునఁ జెప్పుమయ్య కన్యాదానం
బున కర్హుం డగునాతఁడు, కనవలసినగుణము లేవి ? కారవముఖ్యా !” 314

ఆ. భీష్ముఁ డిట్లు చెప్పె “వినువత్స! వివరింతు, నొక్కకథను జెప్పి నిక్కముగను
దీనియర్థ మెల్లఁ దేటతెల్లంబుగా, సురుచిరంబు మఱియు శుభకర మిది. 315

-: అష్టావక్ర చరిత్రము :-

చ. కలదు వదాన్యుఁ డన్నమునిగాదిలికూఁతురు సువ్రిభాఖ్యతోఁ
జెలఁగుచునుండు నామె సరసీరుహనవ్యదళాయతాక్షి యిం
తులఁ గడుమేలుబంతి గుణతోయధి కన్యక యామె రూపమున్
కులము గుణంబు విద్య సమకూరినరత్నము నిక్కువంబుగన్. 316

ఆ. ఆమెఁ దనకు నొసఁగ నడిగె నష్టావక్రుఁ, డనెడిబ్రహ్మచారి ఘనతపస్వి
పలికె నావదాన్యభవ్యకన్యాదాత, "యొసఁగువాఁడఁ గాని యొక్కటి వినుఁ. 317

ఉ. ఉత్తరదిక్కుగా నరిగి యుత్తమ మౌనలకాపురంబు నీ
వత్తరి దాఁటి చేరుము హిమాలయమున్ గిరిజాసహాయుఁడై
చిత్తముఁ గట్టి శంకరుఁడు చేయుఁ దపం బట వానిఁ గొల్చి లో
కోత్తరభంగి నీవవన మున్నది ముం దట కేఁగు మెప్పుగన్. 318

ఉ. ఆవననుండు నందమును నందము మించినచందమున్ గడున్
యావనబుద్ధిశీలముల నద్భుతభంగి నెసంగునట్టిదై
పావనయై విరాజిలును భామిని యొక్కతె యామెఁ గాంచి సం
భావన దీవనల్ కొనుచు వచ్చిన నిచ్చెద నీకు మత్సుతన్." 319

క. అన విని యష్టావక్రుఁడు, చని వచ్చెద ననుచు నేఁగె శాంతాత్ముండై
వినుతోత్తరదిశగాఁ జే, రెను ధనదుపురంబు మిగుల శ్రీయుంతంబున్. 320

క. ఎదురేఁగి ధనదుఁ డతని, సదనులభక్తి పరిపత్తి సంసేవించెన్
ముదమొదవ నప్సరోజన, మృదుపరిచర్యలను గొనుచు మేలొనగూరన్. 320

మ. లవమాత్రంబును శక్తిలేక లలనాలాంపట్యహీనుండునై
భువిభోగంబుల సౌధరాజముల నాపుణ్యాత్మఁ డొక్కబ్ద మం
దు వసించెన్ ధనదుండు "కోరుకొను మిత్తున్ నీకు సంతృప్తి నె
ట్టివరంబైన" ననంగ "నీకడను నుంటిన్ మైత్రిమాత్రంబుచే. 322

ఆ. ఏయపేక్ష నాకు నించుకంతయు లేదు, వరము గిరము నాకు వలదు నీవు
కను మితోధికంబుగా సంపద లటంచు, వర మొసంగి ధనదుపురము వీడె. 323

చ. చనిచని యాహిమాలయపుసంగతశృంగము నెక్కి యందుఁ బా
వను శివుఁ బార్వతిన్ గొలిచి భక్తిఁ బ్రదక్షిణ మాచరించి ముం
దునకుఁ జనంగ నీవవనదుర్గపురపరివరంబు తోఁచినన్
జనియెను లోని కాతఁ డొకసంశయ మందక ధైర్యశాలియై. 324

ఉ. అందు మహోన్నతంబు లయి యందము చిందెడు సౌధరాజముల్
మందిరముల్ సహస్రములు మధ్యమునం దలమానికంబునౌ
మందిర మందుఁ జేరి గుణమాన్యుఁడు లోనికి వర్తమాన మా
నందముతోడఁ బంపఁగనె నాతులు పెక్కురు మందహాసినుల్. 325

క. ఒకతెను మించినసుందరి, యొకతె యొకర్తుకను మించునొయ్యారమునం
దొకతె నవయౌవనంబున, నొకతెను మించిన దొకర్తె యొప్పుమనుండన్. 326

గీ. వచ్చి మునివర్యుఁ గొనిపోయి వడి మునీంద్రుఁ,దమదురాణిని జేర్చి రుత్కంఠమీర. 327
నడల లోనికిఁ గొనిపోయి వడి మునీంద్రుఁ,దమదురాణిని జేర్చి రుత్కంఠమీర.

ఆ. అంతయందగత్తెలైనను వారల, కేసి చూడఁ డించుకేని యతఁడు
వారిరాణిఁ జూచె వైరాగ్యసంపద, యతిశయించుచుండునట్టిదృష్టి. 328

ఉ. కాంతిరమూహవార్ధి యనఁగా సతి యొండొకరశ్మిరాశిగా
నెంతయు శోభ నొప్పెసఁగి యింపగుశయ్యను గూరుచుండి వి
భ్రాంతిని గొల్పుచున్ ధవళవస్త్రములన్ ధరియించి పోషయై
వింతరుచిన్ నవాభరణవిశ్రితయున్ విపులార్యమూర్తియున్. 329

ఆ. వినయామె లేచి యంత నప్లావక్రుఁ, బలుకరించి శయ్యపైని జేర్చి
షోడశోపచారసుందరపరిచర్య, చేయఁ దొడఁగె శ్రీతులు చెప్పినట్లు. 330

మ. పరిచర్యల్ పరిపూర్తియైనపిదపన్ భార్మ్యాంబునం దున్నసుం
దరశయ్యాంతరమందుఁ జేరె సతి యంతన్ నెచ్చెలుల్ చూపుచుం
డిరి విభ్రాంతవిలాసహాసములు పొండీ మీర లంచుం దలో
దరి పంపెన్ జెలికత్తెలన్ బయటికిన్ దా నొక్కతే యుండుటన్. 331

గీ. సరసిగోష్ఠి నప్లావకు సురుచిరముగఁ, బ్రీతు గావించి మృష్టాన్నతృప్తి గూర్చి
రాత్రియైనంత నత్యంతరమణ రమణి,సర్వశృంగారనిధియయి సరసఁజేరి. 332

క. "చలివేయుచుండెఁ గాఁబో,లలఘుమునీంద్రుని" కటంచు నారమణి కపున్
మెలమెల్లఁ జేరెఁ దల్పముఁ, దెలియనియటు చోటొసంగె ధీనిధి మునియున్. 333

ఉ. పక్కఁ బరుండి యాతరుణి పర్వాఁగఁజేసి సుగంధజాలముల్
పెక్కులు ముద్దుఁబల్కులను బ్రీతిఁ బయిన్ జెయివైచి యాతిఁడున్
బిక్కకుఁ జేయి తీయమిని భాగ్యమటంచును జేరి చెంతకున్
నిక్కుచు నీల్గుజక్కవలనిండుదనంబు హసించుచన్నులన్. 334

ఆ. కుమ్మి యతనిమేను కొమరుందనంబున, ముద్దుపెట్టుకొనియె బుగ్గమీఁద
నంత నతఁడు లేచి యారంభమొనరించు నవలివను లటన్న యాశచేత. 335

గీ. ఆస లడియాస లయ్యె మహాత్ముఁ డతఁడు, మనసు చెదరనినిగ్రహమహిమఁ బరగి
ఱాయియో మార్గినొ యనునట్లు హేయపడక, ఆసపడకయు నిశ్చేష్టుఁడై యెసంగెఁ.

క. "మగవాఁడవు యువకుండవు, సుగమకళావిదితబుద్ధి చూపంగా నీ
వెగిరెగిరి గంతువేయఁగ, నగుఁగాని మహావకాశ మది విడుతువొకో?

క. మగవా రెంతగఁ గోరిన, మగువలు లోఁబడరు మగువ మాటాడినచే
మగవారు మీఁది కుఱుకుట, జగమునఁ జూచెదము లోకసహజం బిదియా. 338

క. ఇది యేమి? యింతసుందరి, మదవతి సామ్రాజ్యపట్టమహిషి వలవఁగా
నిదె రమ్మని దరిఁజేరఁగ, ముదమున మోహమునఁ జేరఁబో విది యేలా?

మ. రమణీరాజ్య మిదెల్ల లేరు పురుషుల్ రత్నంబులన్ రత్నముల్
వ్రిమదల్ సేవ యొనర్తు రెంతయును నే రాణిన్ నినుం గొల్చి స
ర్వము దేహంబు ధనంబు నీకొసఁగుదున్ వంచింప వంచింప క
య్య మహాత్మా! నను నేలుకో మ్మొసఁగుమీ యానందసంభోగమున్." 340

క. అని వనిత కోరుకొనఁగా, విని యప్లావక్రీడనియెఁ "బెద్దలు దీనిన్
మనమున మెచ్చరు వరదా,రను గూడుటకంటె లేదు ప్రిబలాఘు మిలన్. 341

చ. నిలుపుదు బ్రిహ్మచర్యమును నేను వివాహము నాడఁగోరితిన్
దలఁచినయొక్క-కన్యకను దానికి నామన సిచ్చియుంటి నం
దులకుఁ ద్వదాశిషంబులకుఁ దొయ్యలి! వచ్చితిఁ బంపు వేగమే
పలుకులు వేయునేల? పరభామలఁ జూడ నిఁ కెంతవారలన్." 342

చ. అన విని "నేను కన్యకను నాంతరమందు నినున్ వరించితిన్
మనసిజ బాధ లందుచు క్షణం బిఁక నిల్వఁగఁజాలఁ గామినీ
జనులమనస్సు లెంతసరసంబులొ నీవెఱుఁగన్ దలంపవో
ననుఁ గృపఁ గూడి నిల్పనగు నాదగుప్రిణము లోమనోహరా! 343

గీ. కలుగనే రాదు కామార్తి కాంతలకును, కలుగునెడ వశక్తిని గంగఁగలిపి
కట్టుకొన్నభర్త నెడమకాలఁ దన్ని,యన్నదమ్ముల బిడ్డల నవలఁద్రోచి. 344

ఉ. కామముఁ దీర్చుకొందు రధికంబుగ నీకును జెప్పనేలొకో?
కామిని కామబాధ కలకాలమునన్ నిజతృప్తికోసమై
కాముకులన్ బలాఢ్యులను గాంతుల నూర్ధ్వరనైనఁ గూడఁగా
స్తోమత కల్గియుండు ననుఁ జూడక కూడక పోవలే వీఁకన్. 345

ఉ. కావున గౌరవంబుగను గాంత నితాంతమనోహరాంగినిన్
పావనజీవితన్ బరునివంకఁ గనుంగొననట్టిసాధ్వినిన్
నీవు వివాహమాడి నను నిస్తులభోగములందుఁ దేలుమీ
యీవిధమూ వివాహగతి కెవ్వరుఁ దప్పులుపట్ట నేర్తురే? 346

క. పాణిగ్రహణమహోత్సన, మేణీలోచనకు నాకు" ని మ్మనునాపూఁ
బోణికి విప్రుం డిట్లనుఁ,"బాణిగ్రహణంపుధర్మపరిపాటి యిదే? 347

చ. అరయఁగ బాల్యమందుఁ బిత యూవనమందు మగండు వృద్ధతన్
బరగెడుచో సుతుండు నిల వారిజనేత్రిలఁ బోవఁగా నగున్;
పరిణయ మందువా? యదియు బాల్యమునన్ బిత చేయఁగానగున్
తరుణులకున్ యథేచ్ఛఁ జనఁ దప్ప పరిమాదము భంగపాటు నౌ. 348

ఉ. ఇంతకు నీవు నాకు మదిరేక్షణ! తోఁపవు మర్త్యభామగా
నెంతటి దేవకన్యకవొ యేవన దేవతవో వచింపు నా
స్వాంతమునందు నీవయిని భక్తి యెసంగు ననంత మందుచే
వింతలుమాని ని న్దెలిపి వేడుక దీవన లిమ్ము మాతరో!" 349

క. అని సాష్టాంగము మొక్కెఁడి, మునితనయునిముందు నిలిచెఁ బుణ్యోత్తరది
గ్వనదేవత సుమవృష్టిని, ననిమిషు లంతటను గురియ నామునిమోఁదన్. 350

ఉ. "మెచ్చితి నీపరివర్తనకు మిక్కిలి నీకు శుభాశిషంబు లే
నిచ్చితిఁ బెండ్లియాడు మిఁక నింతులబంతిని సుపరిభాంగనన్
వచ్చితి నీపరీక్షకయి భామినిరూపముతో వదాన్యుఁడే
యిచ్చినయాజ్ఞ మేరకు మహీసుర! పన్నితి నింతమాయయున్. 351

చ. అరయుము నన్ను నుత్తరదిశాంగనగా మహనీయదేవతా
సరసిజనేత్రిగా సకలసౌఖ్యము లంను మిహంబునందుఁ బై
బరమున ముక్తిసౌఖ్యమున వర్ధిలు మెవ్వరు నీచరిత్రమున్
గర మనురక్తి విన్న మఱి కన్నఁ బఠింపఁగ మంగళంబులౌ." 352

మ. అనునాదేవతపాదపద్మములపై నామాని ధన్మాత్ముఁడై
మనమున్ నిల్పి నమస్కరించి చనియెన్ మాన్యంబుగా నింటికిన్
విని సర్వంబు వదాన్యుఁ డిచ్చెను సుతన్ బ్రీతిన్ వివాహంబుచే
సెను లోకోత్తరభంగి వారలు మనన్ సిద్ధింపఁ గామ్యార్థముల్. 353

ఉ. ఈకథ విన్నచో వరున కెట్టిపరిధానగుణంబు లుండుట
స్తోకసుఖప్రదంబగునొ దూష్యము కామమొ తేట తెల్లమా
నీ" కన ధర్మనందనుఁడు నిస్తులమోదము నంది యిట్లనెన్
"నీకృప వింటి నింతయును నీఋణ మేగతిఁ దీర్ప్రఁగందునే? 354

చ. మునులకు శూద్రికాంతలను బుట్టినవారు ఋషిత్వమందుటల్
విని మది యెట్టులొక్కొ యనువేదన నండితి మున్ను చెప్పవిూ
మనమున సంశయంబు మటుమాయము గాంచునటుల్ మహాత్మ!" యు
న్నను విని భీష్మఁ డిట్లనియె న్యాయకళావరిపూర్ణ బుద్ధియై. 355

శా. "బ్రహ్మ క్షత్త్రియవైశ్యశూద్రజలఁ జెల్వంబొప్పఁ బెండ్లాడనౌ
బ్రహ్మణ్యం డగుబ్రాహ్మణుం డిటులనే రా జాడఁగా నౌను నా
బ్రాహ్మణ్యాంగనఁగాక యన్యులను నట్లావర్ణముల్ చేయనౌ
బ్రహ్మక్షత్త్రియకన్యలన్ విడిచి సంభావ్యంబుగా నన్యులన్. 356

ఆ. శూద్రజాతివాఁడు శూద్రాంగననుమాత్ర, మాడవలయుఁ బైకి నరుగరాదు
సత్య మివ్వి యన్ని సామాన్యధర్మముల్, విను విశేషధర్మవితతి కొంత. 357

పీ. సన్మనీందుర్లు తపోజ్ఞానవిద్యాప్రభా,వాన్వితుల్ కావున నట్టివారు
బీజవిశిష్టతఁ బెంపొంది యోని యె,ట్టిదియైన ఋషులనే యుదయమందఁ
జేసిరి విప్రులై చెలఁగిరి వారలు, క్షత్త్రియుఁ డట్టులే క్షత్త్రియులను
వైశ్యశూద్రస్త్రీల వరియించి కాంచును, నిందు సంశయ మింక నేల నీకు?

గీ. మున్ను విప్రులు క్షత్త్రియుల్ పొందలేదె, యుత్తమోత్తమసంతతి నుర్వియైని
మృగులయోని నయోనుల సుగమముగను, కాన బీజప్రధానముల్ కావె జనులు.

చ. వినుము వసిష్ఠుఁ డాదియగువిప్రవరేణ్యులు ఋశ్యశృంగుఁడున్
వినుతగుణుం డగస్త్యుఁడును విజ్ఞుఁడు వ్యాసమహర్షి మందపా
లునిసుతులున్ గృపాదులును లోకధనుర్ధరవుండు ద్రోణుఁడి
ట్లనుటకుఁ గారణంబుగద! యార్యమనుస్మృతి యిట్లు పల్కెడున్. 359

మ. "ధరలోనన్ మునివర్యులున్ నదులు సిద్ధశ్రేణి జన్మంబు లే
కరణిం గన్నది చెప్ప నెవ్వరి కగున్? కానన్ ధరిత్రిన్ మునీ
శ్వరులున్ వాహినులున్ ప్రసిద్ధులును సర్వశ్రేష్ఠులున్ పూజ్యులున్
గర మేరీతిని నెందుఁ బుట్టినను నేకర్మన్ బ్రవర్తించినన్. 360

చ. తమతమధర్మముల్ నడపుధాత్రిసురుల్ కడు నర్హులెందు దా
నములకు శ్రద్ధతో నొసఁగినన్ ధర దాతకుఁ గీడు లేదు పా
త్రమును నపాత్రమున్ సరిగఁ దాను గ్రహింపఁగ లేనియప్పుడున్
శ్రమఁ బితృదైవకార్యములఁ జక్కనిపాత్రము నెన్నుకోనగున్. 361

గీ. వంశమును విద్యఁ జూచియుఁ బాత్ర మనుచుఁ,దలపఁగారాదు సత్పాత్రవర్తనము ముఖ్య
మరయఁ బాత్రుని కది లేనియట్టివాని,కిచ్చినట్టిహోమము నిరయంబు నొసఁగు. 362

చ. చదువులకంటె శీలమె పరిశస్తమటందురు పెద్దలెల్ల సం
పద యన శీలసంపదయె పార్శ్వులు పల్కినమాట యెంతగాఁ
జదివిన సత్కులీనత యశంబును గాంచిన శీలహీనుఁడౌ
మదయుతుఁ డందు బ్రాహ్మణుని మారణహోమము చేయుపాపమున్. 363

గీ. అశ్వమేధసహస్రపుణ్యాతిశయము, నతులసత్యవిభూతి పుణ్యాతిశయము
తుల నెసంగఁగఁజేయుచుఁ దూఁచునెడల, రెండవదియె రెట్టింపయి యుండెఁ దులను.

చ. శ్రమపడి బ్రహ్మచర్యమును జక్కగ నిల్పుట గొప్ప మద్యమాం
సములు త్యజించు టింకను బ్రశస్తము మిక్కిలి లోకయాత్ర ను
త్తమముగఁ జేయుచున్ శమము దాల్చి యలోలుఁడునై చరించు భా
గ్యముఁ గనుమానవోత్తమునికన్నను మిన్న యెవండు ధాత్రిలోఁ? 365

చ. ఉదయమునందు నర్థమును నొప్పుగఁ గూర్చినమీఁద ధర్మసం
పదఁ బెనుంపగ నౌ నుచితభంగి నిశన్ గననౌను గామమున్
మొదటఁ దుదన్ లవంబయినఁ బొందుట సక్తి పరిమాదహేతువౌ
మదిఁ గన ధర్మరక్తిని పరిమాదము కా దది మేలుగూర్చెకిన్. 366

మ. గురుసంసేవయు విపరిపూజయును జేకూర్చున్ శుభవార్తి మె
వ్వరి కెం దెప్పుడు విపరినిందయును హవ్యవార్తిసంవాహకాం
తరశక్తిత్వము వేదదూషణము సద్యఃపావసంక్షోభ మె
వ్వరికైనన్ గొని తెచ్చు నెప్పుడయినన్ బాధించు నత్యంతమున్. 367

చ. తలఁపఁగ దానపాత్రములు ధర్మరతుల్ విజితేందియులే పరిశాం
తులు కడుసత్యవంతులు వరితుల్ శుచులున్ మతి కోపహీనులున్
సలలిత వేదశాస్త్రములఁ జక్కఁబఠించి విధిపరియుక్తక
ర్మలు నడవంగ నోపుచును బాజ్ఞతఁ గాంచిన బ్రాహ్మణోత్తములె. 368

ఉ. జ్ఞానము గన్న బ్రాహ్మణునిసన్నిధి కేగి స్వయంబుగా మహా
దానము చేయఁగన్న యెడఁ దత్ఫల మెక్కువ కోటిరెట్టు లే
దానము చాల దింతయును దానికి శీలము వృత్త మున్నవి
జ్ఞాని కొసంగుదానము ప్రశస్తము శాశ్వతవంశవృద్ధికిన్. 369

చ. వరమపవిత్రుఁడున్ మిగులఁ బాతకుఁడు నొనొకవిప్రుఁ బిల్చి మే
దురమగుభక్ష్యఁ దృప్తుని గుతూహలవృత్తి నొనర్పఁగన్నచో
సురలు పితల్ మునీంద్రులును జొక్కుదు రెంతయుఁ దృప్తిఁ గావునన్
తిరిగి శ్రమించి పాత్రమును దెచ్చుకొనందగు నెంతవానికిన్. 370

మ. పాలుపొందున్ సురపూజకున్ దరుణమై పూర్వాహ్ణ మత్యంతమున్
జెలువారున్ నరపూజ కేవిధమునన్ శ్రేష్ఠంబు మధ్యాహ్నమై
యలరారున్ బితృపూజ కెన్నఁ డపరాహ్ణంబే ప్రశస్తంబునై
తెలియన్ నేర్చి యొనర్చుచోఁ దరిని సందీపించుఁ బుణ్యం బిలన్. 371

ఉ. కాలము కానికాలమునఁ గాంచఁ శౌచ మొకింత కీటకే
శాలయ మైనచోటులను నంచితతంత్రిసమంత్రిఁబు లే
లీలను గానియట్టిగతి లే కిసుమంతయు శ్రద్ధ చాల వా
చాలత చేయుపైతృకము సత్వర మేఁగును రాక్షసాళికిన్. 372

చ. సురపితృకార్యముల్ జరపి శుద్ధులు కానిదురాత్మభోక్తలన్
గరమొనరింపఁ దృప్తులను గల్గ దొకింత ఫలంబు దోషమా
నరసి జడున్ మదున్ బతితు నల్పునిఁ గ్లీబుని గుష్ఠరోగినిన్
మతియును వైద్య గాయకుని మత్తుని నర్థకు వీడఁగాఁ దగున్. 373

ఉ. వేదము విక్రయించుఖలవిప్రుని సోమము నమ్మువాని ను
న్మాదిని ననగ్ని వడ్డి కనుమానము లేక ధనంబు లిచ్చి స
మ్మోదముగా గడించునరు మూఁడగుసంధ్యలయం దుపాసనన్
మేదిని జేనయట్టియతనిన్ మఱి దేవలకుం ద్యజింపనౌ. 374

చ. అతిథిసపర్య చేసెడుమహాత్ముఁడు దొంగలచే ధనంబు సం
చితమును గోలుపోయి తనజీవిక కోసము చూచువాఁడు నం
చితముగఁ దల్లిదండ్రులకు సేవలుచేసెడువాఁడు పాపహీ
నతఁ జెలువొందువిప్రుఁడును సల్వగుచుందురు దానపాత్రముల్. 375

సీ. సరకంబుఁదెచ్చునన్యాయకృతంబులు, సత్త్రిశాలాదినాశనముచేత
గురుజననింద భానురవేదనిందయు, వేదవిక్రియమును వేదములను
వాయఁదలంచుట పరులపైఁ గొండెముల్, పలుకుట కృపగొని పరులుచేయు
మేలును మఱచుట మిగుల సంధివిభేద, మొనరించి రణమున కుసికొలుపుట

గీ. వాసగృహముల బిడ్డలఁ బడఁతుకలను, వృత్తులను మంత్రిముల శాస్త్రవితతిని దయ
గనక నాశంబుచేయుట కఠినవృత్తి, నతిథిభృత్యుల కిడకుండ స్వార్థపరత. 376

సీ. పిచ్చియెత్తినదాని విధవ ననాథను, బాలను వృద్ధను వంచనమున
భ్రమపెట్టి రమియించుపాపాత్ముఁడును విష,మును కేశముల శస్త్రములను వికృ
యించువాఁడును విప్రు నెలనాఁగ యగుకన్య,గోవును ఱాఁచుచుఁ బోవువాఁడు
వాత్సల్యయుతుఁ డౌనుపాధ్యాయు నమ్మిన, బంటును విడిచెడు పాపి మఱియు

గీ. ముళ్లకంపలువైచియు బాళ్లనడ్డు, పెట్టి కొయ్యలుపాతియు గట్టిదారి
చెఱిచునాతఁడు పక్షులను జెఱిచురాజు,రక్ష చేయనిప్రభువు నిరయము గందు. 377

సీ. దేవకార్యమునకుఁ బావనత్వమునకుఁ జేసినపశుహింస శ్రేయ మొసఁగుఁ
బరమతపంబును గురుభక్తి శుశ్రూష, వేదవిద్యాలాభవిభవ మంది
యుపతిగ్రహదీక్ష నలరారుమహనీయుఁ, డందును స్వర్గమ్ము నటులె మద్య
మాంసంబులను బరమానినీభోగముల్, వర్జించునాతండు స్వర్గముఁ గను

గీ. పావనబ్రాహ్మణోత్తము స్వర్ణవస్త్ర,సుందిరాన్నదానంబుల మహితతృప్తిఁ
జేసినను దీనజనులకు వాసి నాశ్ర,యం బొసంగిన స్వర్గలోకంబు కలుగు. 378

సీ. పదిమంది విశ్రాంతిఁ బడయుమందిరము మా,ర్గంబునఁ గట్టించురమ్యయశుఁడు
నారామకూపప్రపాదుల నిలిపెడు, పుణ్యుండును భయార్త మున్నువారి
రక్షించునాతండు రమణఁ గన్యక గోవు, వాహనంబును దాసవరుని దాసి
దానంబుచేసెడుధన్యుండు వరపీడ, సైఁచుప్రశాంతుండు స్వర్గముఁ గను

గీ. బంధుజనమిత్రజనులఁ బోషింపఁగన్న, వాఁడు నేమైన నలజడి పడనివాఁడు
బహుళపుత్రికుఁడును గృపాపరుఁడు మఱి స,హస్రమాసజీవియు స్వర్గ మందఁ గందు.”

గీ. అనిన విని ధర్మజుం డిట్లు లడిగె భీష్మ్ము, “బ్రహ్మహత్యాసమంబు లౌపాపములను
చెప్పఁగ దె హింస యేమియుఁ జేయకుండ, నవి పయింబడు నందు రెయ్యవి?”యనంగ.

చ. పలికెను భీష్ముఁ డిట్లు “మును పల్కెను వ్యాసమునీశ్వరుండు నీ
వలెనె ప్రియంబుగా నడుగ వ్యాసుని నే నది చెప్పువాఁడ నిం
పులు గులుకంగ విప్రకులముఖ్యుని బిల్చియు భోజనార్థమై
లలి నతఁ డేగుదెంచిన నలక్ష్యతఁ బొ మ్మన బ్రహ్మహత్యయౌ. 381

చ. కులగుణవిద్యలన్ వెలయుకోవిదవిప్రని వృత్తిగొంట నా
పులు కడు దప్పి నీరుకొనఁ బోవఁగఁ దావిఁగనీక తోలుటల్
చలమున వేదశాస్త్రముల సన్నుతిచేయక నిందచేయుటల్
ఖలత హరించుటల్ వినఁగఁ గానఁగఁ జాలని వారిసొమ్ములన్. 382

చ. పురమును గామమున్ వనము మూర్ఖత నల్కను గూరబుద్ధిచేఁ
గరము దహించుటల్ మఱియుఁ గావర మెక్కఁ యసత్యమాడి భూ
సురవరు దుఃఖపెట్టుటయు సుందరి కన్నెవరించు భర్తతోఁ
బరిణయమాచరింప కొకపాపి కొసంగుట బ్రహ్మహత్యలే." 383

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినుతమహాతీర్థమహిమ వినిపింపంగా
వినిపించి యతఁడు విపులము, కొన కిట్లని చెప్పె వానిగూఢార్థంబున్. 384

చ. శమము దమం బహింసలకుఁ జాలినతీర్థము లేదు నుత్తమో
త్తమములు వీనిఁ గాంచమి వృథా యగుఁ జూడఁగ బాహ్యతీర్థముల్
విమలత నిస్స్పృహాత్మలయి లేక మమత్వము నుబ్బ కుంగు లా
భమునను నష్టచుందు సమభావుల కేలొకొ బాహ్యతీర్థముల్ ?" 385

క. అని పలుకుచుండ వచ్చిరి, మునిమూర్ధన్యులు త్రిలోకపూజ్యులు చూడం
గను భీష్ముఁ బుణ్యగణ్యుని, ఘనశరతల్పమున నున్నగంగాతనయున్. 386

సీ. అత్రి వసిష్ఠుండు నంగిరసుండును, భృగుఁడు పులస్త్యాదిబుషివృషభులు
కృతు వగస్త్యుండును గణ్వుండు పులహుండు, గౌతమ జమదగ్ని ఘనమునులును
మఱియు విశ్వామిత్ర మహితర్షిపుంగవుల్, శిష్యపరంపర చేరి కొలువఁ
దమదివ్యతపమునఁ దనరు మహాతేజ,ములు నిండ దిశలెల్ల సలలితముగ

గీ. వచ్చి కనుఁగొని శాంతనవపరిశాంతు, వీరశయనవిరాజితు విశ్వవంద్య
సకలధర్మవిసిద్ధ విజ్ఞాననిలయు, నెంతమహనీయుఁడో ! యని వింతఁ జూడ. 387

గీ. వారిఁ గనుఁగొని పాండవుల్ భక్తిమీఱి, వందనంబు లొనర్చి లేవందొడంగ
వారలంత నదృశ్యులై చేరుకొనిరి, క్షణములోపల వారియాశ్రమములందు. 388

ఉ. శాంతనవుండు పాండవులు సన్నుతిచేసిరి మౌనిలోక మో
హాంతకదర్శనంబునకు నబ్బురమందుచుఁ దన్మహాత్మ్యముం
గొంతకుఁగొంత చెప్పుకొని కూరిమి భక్తిని సంతసించి ర
త్యంతము ధర్మజుం డడిగె నప్పుడు భీష్మని శ్రద్ధతోడుతన్. 389

ఉ. "భారతవర్ష మెంతయును భావనపర్వతవాహినీశుభా
గారము కన్న విన్న నధికంబుగఁ దన్మహనీయతన్ శుభ
స్ఫోరకమాటచేత దయచూపి వచింపుము భారతావనిన్
బాఱునదీవతంసములఁ బావనతన్ బ్రథమం బడెద్దియో." 390

చ. అన విని భీష్ముఁ డిట్లనియె "నంతయుఁ జెప్పెద శ్రద్ధతో వినం
గనుము మహాత్ముఁ డొక్కరుఁడు గాఢతపస్వియు సిద్ధవర్యుఁడున్
మును పొగయుంచవృత్తి మనుపుణ్యమహీసురు నింటి కేఁగి యా
తని దగునాతిథేయమును దత్పరతం గని తృప్తినందినన్. 391

-: గంగానదీ మహిమాభివర్ణనము :-

గీ. బ్రాహ్మణుఁడు సిద్ధు నడిగె నీప్రశ్నము నతఁ, డేమిచెప్పెనో చెప్పెద నింక వినుము
పుణ్యజాహ్నవి యే దేశభూమిఁ బాఱు,నందు నణువణువు కడుఁ బుణ్యప్రదంబె. 392

ఉ. ఐనను జాహ్నవీమహిమ మం దొకలేశము పల్కువాఁడ గం
గానది మున్ని మానవుఁడు కాంచుమహామహిమంబు కోటిరె
ట్లైను తపోవ్రతంబులును నధ్వరముల్ మఱి బ్రహ్మచర్యమున్
దానదమాహముల్ జరపినన్ గను నామహిమంబు కంచెనున్. 393

క. మునిఁగియు మునుఁగక మును పే, వినుతమహాజాహ్నవిని వివేకముతోడన్
జనుఁ డందు స్వర్గసుఖమును, కనుటను గతజన్మకోటికలుషలయంబున్. 394

చ. రవి యుదయించినంతట నిరస్తములౌనటు చిమ్మఁజీకటుల్
ప్రవిమలగాంగతోయముల పావనమౌ నవగాహనంబునన్
భువి నొనరింపఁగన్నయఘముల్ సకలంబును నాశనంబులౌ
దివిని వసింప నర్హుఁడగుఁ దీర్చుకొనన్ సుఖవాంఛ సర్వమున్. 395

క. ఏ దేశమందు జాహ్నవి, లేదో యా దేశమగును లేనిదె యెల్లన్
ఏ దేశమందు జాహ్నవి, మోదంబునఁ బాఱు సర్వమున్ గల దదియా. 396

ఉ. సోమము లేనియధ్వరము సోముఁడు లేనటువంటిరాత్రి శో
భామయ భానుహీన మగుపట్టపగల్ పరమాత్మ చింతయే
యేమియు లేనియాశ్రమము హీనమహీజము పుష్పశూన్యమున్
శ్రీమహనీయజాహ్నవి చరింపనియాయపవిత్రదేశ మా. 397

క. అతులము లగుచాందాయణ, శతసంఖ్యావ్రతములైనఁ జాలవు గంగా
వితతజలకణముఁ గ్రోలిన, యతిశయపుణ్యమున కింక నగునే పలుకన్? 398

ఆ. అగ్నియందుఁ బడినయాదూదిపింజల, యట్లు సుమ్మి గంగయందు మునిఁగి
నట్టిపుణ్యపురుషునఘురాశి వేయేల ?, కలుషహరణమందు గంగ పృథమ. 399

క. సురలకు సుధ యెటులో జరా, మరణంబులఁ దోలివేయ మహి నటులగు నీ
నరులకు గంగాజలమది, పరమపవిత్రంబు పృథితభాగీరథియూ. 400

చ. శిరమున గాంగవాలుకను జెన్నలరారఁగఁ దాల్చు నాతఁ డా
దరమున గాంగమృత్తికను ధన్యత ఫాలమునన్ ధరించుసుం
దరుఁడును గాంగవీచికలఁ దద్గతశీకరమారుతంబు నే
కరణిని సోఁకునాతఁడును గాంతు రఘుప్రవినాశనం బిఁకన్. 401

చ. త్రికరణదోషముల్ తొలఁగు దివ్యమహానది గంగఁ జూచినన్
సుకృతము గంగ నాడునెడఁ జొచ్చి యిచేడుతరంబులన్ బితా
ళ్లకును నచేడునౌతరములన్ బిత్రురంతతికిన్ విముక్తి పా
యక కలిగించుఁ బల్కవలెనా ? యిఁక నింకను దన్మహత్త్వముల్ ? 402

శా. గంగాఖ్యాతి వినంగఁ గాంచినను గంగా గంగ గంగా యనన్
గంగం గాంచిన ముట్టుకొన్నను దగంగంబుల్ కనుంగొన్న నీఁ
గంగా నౌ నఘుజాల మన్న నిఁక నాగంగామహాస్నానశు
ద్ధాంగుం డందు మహాప్రభావ మెటు సౌధ్యంబౌను వర్ణింపఁగన్ ? 403

క. గంగాసంకీర్తన నే, గంగను మునిఁగినను నరుఁడు గనుపుణ్యంబున్
సంగతముగ ననిపెద్దలు, గంగాసంకీర్తనంబుఁ గావించిరి మున్.
404

చ. ధనమును శక్తియుం గలిగి తద్భక్తి నెవ్వాఁడు గంగఁ జూడకుం
డునొ యతఁడే పశుప్రతిముఁడున్ మఱి యంధుఁడు నిందృముఖ్యులే
యనవరతంబుఁ గొల్చునది నారయ మర్త్యలిఁకెంత కోరి కొ
ల్వనగునొ యంత్యకాలమునఁ బావనగంగఁ దలంప ముక్తియూ. 405

ఉ. పావనజాహ్నవీస్మరణభాగ్యమునన్ నృపచోరభీతులున్
పోవును బాపభీతియును భూతచయంబులవల్ల భీతియున్
పోవును భర్గుఁడే తనదు మూర్ధమునందునఁ దాల్చె నెంతగాఁ
బావనమాటనో త్రిపథవర్తిని గంగను గొల్వ శ్లేమమౌ. 406

ఆ. సకలనదులయందు జాహ్నవీనది మిన్న, సర్వవిధమహత్త్వసముదయమున
కపిలమునివరేణ్యశాపమంట భస్మమై, సగరసుతులు మనరె జాహ్నవిక్పవ. 407

ఉ. కేవలభక్తితన్మయభగీరథదివ్యతవంబుచేతఁ ద
త్పావనవంశ్యు లౌసగరవర్గము ముక్తికి మానవావళిన్
గావఁగ జాలితోఁ ద్రివథగామినియై వ్రవహించె భూమిపై
జీవనజీవనంబుల విశిష్టగతిన్ సముకూర్చుచున్ గృపన్. 408

చ. పరమపవిత్రవిష్ణుపదపద్మమరందముగా విధుప్రభూతసుం
దరసుధగా రవిద్యుతిని ధన్యమహోన్నత మేరురూపవి
స్ఫురితహరి ప్రసాదముగ శోభితశర్వజటావిలాససం
భరితగ హేమకూటమునఁ బాఱెను భావనగంగ యింపుగన్. 409

చ. మనసున భక్తితోడ నొకమాఱు స్మరించి శరణ్యమంచు నే
మనుజుఁడు మ్రొక్కు గంగకు శమంబున నాతని కబ్బు సర్వమున్
వినుతసముద్రవారికణవిస్తృతి మేరుమణిప్రతానమున్
గొనకొనిలెక్క పెట్టనగుఁ గోరిన గంగగుణం బగణ్యమా. 410

మ. అని యాసిద్ధుఁడు జాహ్నవీగుణము లత్యంతంబు శ్లాఘించి యేఁ
గెను నాకాశపథంబుఁ బట్టి ద్విజుఁడున్ క్షేమంబునుం గాంచెఁ బా
వనగంగాజలసేచనంబున నటే వర్తింపుమీ ధర్మజా!
వినుతిన్ నీవు" నటంచుఁ బల్కెఁ గృపతో భీష్ముండు కౌంతేయుతో. 411

క. అన విని ధర్మజుఁ డనె శాం, తనవునితో విన్నకొలఁది ధన్యత్వముతో
డను నింక నింక వినఁగా, మనరగు వచియింపు సర్వమాన్యులగుణముల్. 412

క. అన భీష్మం డిట్లనియెను, "మును నారదుఁ డనియె నిట్లు పురుహోత్తముతో
వనజాక్షుఁ డడుగ 'నారద!, వినిపింపుము నీవు మ్రొక్కువిశ్రుతు లెవరో? 413

చ. అనఁగనె దేవమౌని యిటు లాతనితోడను జెప్పె "నేను వం
దనము లొనర్తు భక్తిభరితస్థితి నెప్పుడుకూడ వాయు దే
వునకును భానువహ్నులకుఁ బొల్పుగ మేఘునకున్ మహానుభా
వులివరుణున్ మృడున్ గొలుతుఁ బూజ్యుని షణ్ముఖు మ్రొక్కి కొల్చెదన్. 414

గీ. చేయుదున్ వందనములు లక్ష్మికి నజునకు, విష్ణుదేవ బృహస్పతి విబుధులకును
భూమి జలములఁ బూజించుపుణ్యపురుషు,లకును మ్రొక్కెద వేదజ్ఞులకు నమింతు.

చ. తపమున బ్రహ్మచర్యమునఁ దత్పరులై నమహానుభావులన్
కృపగొని దానధర్మముల నెంచి సుపాత్రుల కిచ్చువారలన్
నిపుణత దేవతాతిథివినిర్మలసేవ లొనర్చు వారి నె
ల్లపుడును సత్యధర్మరతులై మనువారల నేను గొల్చెదన్. 416

క. ధనధాన్యంబుల భూగో,ధనముల స్వర్ణము నొసంగుదాతలకును భ
క్తిని బితృదేవతలకుఁ దృ,ప్తిని గూర్చుజనాళి కేను బ్రీతి నమింతున్. 417

క. అమృతంబుగ భిక్షాన్నము, సుమహితశాంతాత్ములగుచుఁ జూచెడువారల్
మమకార మహంకారము, భ్రమలెల్లను వీడఁగన్నవారి నమింతున్. 418

గీ. బోధగలవారు సంతతపుణ్యవర్త, నులును మాత్సర్యహీనులు చలనరహిత
భక్తియుతులును నావగువందనములు,గొనుచునుందురు నిత్యము వనజనాభ!" 419

చ. అన విని పద్మనాభుఁడును "నంబఱు నాకును వందనార్హులే"
యనియె "యుధిష్ఠిరా! హరియు నాసురమౌనియు మ్రొక్కునట్టివా
రిని మనమున్ నిరంతరము ప్రీతిని గొల్చుట శ్రేయమందు" న
న్నను విని ధర్మజుం డడిగినన్ నృపజాతి పవిత్రిధర్మమున్. 420

చ. పలికెను భీష్ముఁ డిట్టులు "నృపాలుని కుత్తమధర్మమౌను ని
స్తులధరణీసురార్చనము శోభనముల్ సమకూర్ప ధాత్రికిన్
వలఁతులు వారు వారికృప వచ్చును రాజ్యము లెన్నియేని వా
రలయలుకన్ నశించును సురప్రభువైనను నెవ్వఁడైననున్. 421

ఆ. వారిమనసు నొవ్వ వచ్చు నాపదలెల్ల,వారు తృప్తినంద వచ్చు సిరులు
నిరుపమానమైననిగ్రహానుగ్రహ,శక్తి వారిసొమ్మ సత్య మరయ. 422

ఆ. విప్రులను బరాభవించినకతమున, యవనశకపుళిందు లాదినృపులు
ద్రవిడులును గళింగధరణిపాలురు నుశీ, నరులు శూద్రసమతఁ బరగినారు. 423

చ. సరసుఁడు వాసుదేవుఁ డొకసారి ధరిత్రిని గాంచి ప్రీతి "నో
ధరణిరొ! లోకమాతవు నుతంబగునీదగుమాట చెప్పుమా
నరులు మదంబుతోడుత నొనర్చినపాపము లెల్ల పాయ నే
కరణిని సాధ్యమౌ?" ననినఁ గాంచి వచించె ధరిత్రి యిట్టులన్. 424

క. "భూసురసేవాకతమున, భూసురపోడశవిధానపూజాకృతులన్
భూసురసంతతహితకృత, భాసురతను బాపసమితిఁ బాయు నెవండున్. 425

ఆ. విప్రినలుక నమరవిభుఁ డయ్యె భగసహ,సాంకుఁ డతఁడె విప్రినాదరమున
నధికగౌరవంబు నందె సహసాంక్షుఁ,డగుచు" నన్న విష్ణు వలరె మిగుల. 426

క. జననముచేతనె బ్రాహ్మణుఁ,డనయముఁ బూజార్హుఁడందు రార్యులు మఱి యా
తనిపాదసరోజంబులె, జనులకు వంద్యంబులగుట సత్యము మిగులన్. 427

మ. తొలుతన్ బ్రహ్మ సృజించి బ్రాహ్మణుల "స్తుత్యుల్ మీరు నిత్యంబు బో
ద్ధలు మీరొప్పఁగ నాత్మకర్మమున సత్యంబున్ గడున్ ధర్మమున్
నిలువంగాంచుచు బ్రహ్మగోపనమునన్ నిత్యానుసంధానులై
తొలఁగంజేసి యమంగళంబు లొనరింతు ర్లోకకల్యాణముల్. 428

క. తలఁపఁగ బ్రాహ్మణ్యంబే, సలలితవర్ణములకెల్ల సంరక్షకమౌ
వెలిఁగింపుఁడు బ్రాహ్మీశ్రీ,నలఘుతపోమహిమ మతియు స్వాధ్యాయమునన్. 429

ఆ. బ్రహ్మవచననిత్యపాలనంబే యగుఁ, బరమరాజధర్మ మరయ నెపుడు
విపదసమర్చ వేయికల్పకముల, పెట్టు సత్య మెట్టివేళనైన. 430

ఆ. పట్టవచ్చు నగ్ని వరహిమాచలమును, గదవవచ్చు గంగఁ గట్టవచ్చు
పరిభవించి ధరణిసురు నింక బ్రితుకంగ, ధాతకైనఁగాని తరము కాదు. 431

చ. అసురవిభుం డొకప్పుడు ప్రియంబున నేఁగి జటాసురాత్మజున్
విమలుని శంబరుం గని "వివేకివి నీవిటు లింతయున్నత
త్వము గని యున్న హేతువును పల్కుము ప్రీతి" ననంగ నాతఁడున్
సమరసభావబంధురతఁ జక్కఁగ నిట్లు వచించె నర్మిలిన్. 432

చ. "పొరవడియైనఁ గోపవడ భూసురవర్యుల మీఁద నెట్టిమ
చ్చరమును బూన వారిపయి సంతతసేవల వారిఁ దన్పుదున్
కరమును వారిరక్ష యధికంబుగఁ బూనెదఁ దృప్తి గూర్చెదన్
సురపతి! వారిసత్కృపయెసుమ్ము మదీయవిభూతి సర్వమున్. 433

సీ. దేవాసురు లొనర్చుతీవ్రయుద్ధంబున, విప్రకటాక్షంబె విబుధులకును
జయమొసంగుటఁ గని ప్రియమున నాతండి,యగుజటాసురుఁడు "మహాత్ములుగద!
విభు" లన్నను మెచ్చి విని సోముఁ డిట్లనె, "నవనీసురులు శ్రేష్ఠు లౌట కరయ
వారు పరివాసులై స్వాధ్యాయము తపస్సు, నొనరించి సిద్ధుల నొందఁగలరు

ఆ. యుద్ధవిముఖ క్షత్రియుని విద్యకై పరివా,సమ్ము నొల్లనట్టియమ్మహీసు
రుని ధరిత్రి మింగుఁ గనసీక ఖ్యాతి న,ణంచునట్లు బిలమునన్ ఫణులను. 434

గీ. ఇది యెఱింగినవిప్రులు నింటిలోనఁ, గూరుచుండక యేఁగి విద్యారహస్య
వేదులై మహాతపమున విభవమంది,సర్వశక్తిసంపన్నులై సంచరింతు. 435

ఉ. వారలసేవ చేయుచు శుభంబులు పొందనివారుగాని యవ్
వారలసేవ చేయక శుభంబులు పొందినవారుగాని యీ
ధారుణి లేరు నిక్క మనఁ దండి యొనర్చి యటుల్ మహాత్ముఁడై
పేరుగడించె నేను నటె పేర్మిని గంటి ననంగ నిందుఁడున్. 436

క. భూసురసేవల మిక్కిలి, భాసురుఁడయ్యెన్ మహావిభవముం గాంచెన్
వాసిగ నీవును నట్లే, భూసురసేవల నొనర్చి పుణ్యముఁ గొనుమీ. 437

ఉ. దూరమునుండి వచ్చినసుధుల్ మునుపెన్నఁడు రానివారు వి
స్తారసమాశ్రితుల్ బహుళదానము లందఁగఁ బాత్రు లైన నా
చారము విద్య యోగ్యత పరిశస్తము లల్పములైన నవ్వి వి
స్తారసమాశ్రితావళి కొసంగియె యన్యుల కీయఁగా నగున్." 438

క. అన విని ధర్మజుఁ డడిగెను, వనితలగుణమును వచింపఁ బలికెను భీష్ముం
డనఘుఁడు నారదుఁ డడిగిన, వినిపించెను బంచచూడ వినుమది మున్నున్. 439

ఉ. "నారద! నాతినైన ననునాతులయొక్కగుణంబుఁ జెప్పఁగాఁ
గోరుట ధర్మమౌనొకో? యగున్ దురితంబు లసత్యమాడుచో
నేరిమిఁ దెల్పుదాన నిఁక నిక్కము సత్కులగౌరవంబులున్
ధీరుఁడు భర్త యున్నను మతిన్ గుతుకంబగు నన్యుఁ గూడఁగన్. 440

చ. తరుణు లొకించుకంతయుఁ గృతజ్ఞతచూపరు మేలుచేయుస
త్పురుషులయందు లజ్జగనఁబోరు పరవ్యసనంబునందు సుం
దరులను వర్జనీయులు శతమ్మున నొక్కరు నుండ రొక్కచోఁ
దరుణియె సాధ్వియౌనెడల దండభయంబునమాత్రమే యగున్. 441

చ. కలుగునె తృప్తి యగ్ని కెటు కాష్ఠము లెన్నిటిఁ గాల్చివేసినన్?
జలధికిఁ దృప్తి యెట్లగును జక్కనివాహిను లెన్ని చేరినన్?
తలఁపఁగ భూతసంహృతిని దాల్చునె తృప్తి యముండు? నట్లె కాం
తలకును దృప్తికల్గదు శతపరిథిత్రుల్ పురుషుల్ రమించినన్. 442

చ. వరపురుషుం గనుంగొనిన భామకుఁ గల్గు ననంతవాంఛ యా
భరణములున్ సువస్త్రములు భాగ్యము లన్నియుఁ దీసికట్టు సుం
దరవరభోగసౌఖ్యమునఁ దాఁ గనుమోదముముందు నారదా!
సురముని!" యన్న "మెచ్చితిని సుందరి! సత్యము వల్కినందునన్." 443

క. అని యేఁగె నారదుం డన,విని ధర్మజుఁ డడిగె మఱియు "భీష్మాచార్యా!
యనుపమసుందరనారీ, జనముల రక్షించు పెట్లు సముచితి" ననఁగన్. 444

గీ. "ఎవనితరము రక్షింపఁగా నింతుల నిల?,శంబరాసురమయరాక్షసపరివరుల
కోటిమాయల మించును బోటిమాయ,యిటునటులు నుండు ననఁజాల మింతిమాయ.

ఉ. మా యలు లేనికాలమున మానినులున్ బురుషుల్ స్వధర్మసం
ధా యకులై తలంచినన తాము గడించిరి దేవవైభవం
బా యమరుల్ మనంబులను నంచిరి ఖేదము మచ్చరంబు కం
జా యతయోనిఁ జేరి తమయాంతరదుఃఖము వెల్లడించినన్. 446

ఆ. అభయమిచ్చి పంపి యమరుల కాతండు, మహిళలందు నిలిపి మాయ లెన్నో
కామవృద్ధి మిగులఁ గల్పించె వారికిఁ,బురుషవితతి వారివరము కాఁగ. 447

ఆ. ఆఁడువారిమాయలందునఁ బడి యెల్ల,పురుషు లధములై రి పోవ రింక
నందుచేత స్వర్గ మందుఁగ దేవతల్,సంతసించి కనిరి సౌఖ్యవితతి. 448

ఉ. కావునఁ గాంతలఁ గాఁచుట, యేవిధమునన్నైనఁ గష్ట మేయగుఁ బురుషుల్
పోవిడువక వారల నె,న్నోవిధములఁ గూడ యత్న మొనరింతు సదా. 449

సీ. దేవశర్మాఖ్య భూదేవుఁ డుండె నొకండు, వానికి రుచి యను భార్య కలదు
దేవగంధర్వధాతీవతు లామెను, గనుఁగొంట యగును యోగం బటందు
ఇందుండు నామెకై యెన్నేనియత్నముల్, చేయఁదొడంగెను సిగ్గువిడిచి
యిటులుండ యజ్ఞార్థ మేఁగుచు దేవశ,ర్మ మహితుని విపులు విమలశిష్యుఁ

గీ. గాఁపుగా నుంచి యేఁగెను గాంత విడిచి,విపులుఁ డత్యంత మగుశ్రద్ధ వెలఁదిఁ జూచు
యోగబలమున నాయెలనాఁగతనువు,నందు విపులునియాత్మ రయంబు చొచ్చె. 450

గీ. రుచియెడందను జడ మొనరిచి వసింప, నిందుఁ డతిసుందరుండయి యేఁగుదెంచి
యచటఁ బడియున్నవిపులు దేహంబు చూచి, నిద్రితుం డని కామార్తి నిలుపలేక.

చ. రుచిదరిఁ జేరి చూపి తనరూపము పేరును జెప్పి యామెకున్
రుచిగొలుపంగ సంగమ మురోజము లంటఁగ నామెలోనియా
యచపలబుద్ధి శిష్యునిదె యీటను నిందుఁ దృణీకరించి పో
మ్మ్మ చపల యన్న సిగ్గుపడి మ్రొక్కఁగ నిందుఁడు కామకాంక్షియై. 452

ఆ. ఆమెనుండి యివలి కరుదెంచి విపులుండు, తిట్టి సిగ్గులేనియట్టి యిందుఁ
బాఱిపొమ్మ్మ లేక భస్మంబొనర్తును, శాపవహ్ని నన్నఁ జనె నతండు. 453

ఆ. సముచితముగ రుచికిఁ జైతన్యమొసఁగి యా,విపులుఁ డుండఁ గ్రితువు వెలయఁజేసి
తిరిగి వచ్చినంత దేవశర్మకుఁ జెప్పె, జరిగినట్టి యెల్ల సంగతులును. 454

ఆ. ప్రీతి వర మొసంగి విపులుని కాదేవ, శర్మ యిందభయము సర్వమణఁగ
నుండెఁ దపము చేయుచుండెను విపులుండు, గురుకటాక్షమంది కొమరుమిగిలి.

సీ. ఇటులుండ నొకనాఁడు కుటిలకుంతల దేవ,కన్యక యాకాశగమనమునను
జనుచుండ నామెహస్తంబునందుండియు, మహనీయపుష్పదామం బొకండు
జాఱి నేలంబడ సారసాననరుచి,దానిఁ గైకొనియె విస్తారకాంక్ష
ననుపమంబుగఁ గొవ్వనను బెట్టుకొని దానిఁ,దనచెల్లియింటి కాతరుణి చనిన

గీ. వాడిపోనివి చాలసువాసవగల, పూల గుర్చినయాదండ లీలఁ జూచి
తనకుఁ గావలె నన్న నాతన్విభర్త, దేవశర్మకుఁ జెప్పెను గావలె నని. 456

సీ. తనశిష్యు విపులుని దత్క్షణ మాతండు, పిలిచి యట్టివె సుసుంబులను దెచ్చి
యిమ్మన్న నాతండు నేఁగి యెచ్చట రుచి, పుష్పదామముఁ జూచి పుచ్చుకొనెనో
యచ్చటనే యట్టిదౌపుష్పదామమే,కనిపింప వలె నని కాంక్షసేయ
నట్టులే కనిపింప నది పుచ్చుకొని వచ్చు, చుండంగ దారిలో నొకమిథునము

గీ. చేయిచేయియుఁ గలిపి భాసిల్లుచుండి, వారి కేదో వివాదంబు పరగుకతన
శపథమొనరించుచుండిరి విపులునిగతి, కలుగుఁ దము కని దోషంబు కలిగెనేని. 457

క. ఆమాటలు విని విపులుఁడు, నామాట వినంగఁబడియె నాతప్పేమో
యేమి గతి యుంచు రాఁగా, నీమాటలె మరల వినియె నితఁ డింకొకటన్. 458

గీ. ఆఋగురు జూదమాడుచు నంతలోన, పేచిపడి 'పోవువారము విపులుగతికి
నాడిన నసత్య' మనుమాట లాతఁడు విని,గురువునకుఁ జెప్పుకొనె దుఃఖపరవశుఁ డయి.

గీ. ఆతఁ డోదార్చి శిష్యు "నీయందు దోష, మింతయును లేదు నే వర మిచ్చినాఁడ
నీకుఁ గనఁబడ్డమిథునము నిజము జేయి,వగలు నార్వారు ఋతువులై పరగునుమ్ము.

చ. పొలువుగ జేఁబవళ్లు ఋతువుల్ కనుచుండును భూమిపై మను
ష్యులు నిరతంబొనర్చునఘమో సుకృతంబొ యథార్థభంగి మూ
ర్ఖులు మనుజుల్ రహస్యముగఁ గోటియఘంబు లొనర్చుచుండు ర
న్యులు కనఁజాల రం చకట! యున్నదె యింతకుమించు మోసమున్. 461

చ. విపుల! మహానుభావ! యఘవీథికిఁ బోయెడినాసతిన్ గడున్
గృపగొని పోఁచినాఁడవు సురేశ్వరుబారిని బడ్డదాని మా
కవయశ మంటకుండునటు లారసి పోఁచినసీఋణంబు మే
మెపుడును దీర్చుకోఁగలమె? యేల విచారము? నీకుఁ బావమా?" 462

క. అని యూఱడించె విపులుని, గని రామిథునంబు శిష్యకంఠీరవుఁడున్
వినుతం బగుస్వర్గంబును, చఃపోయినపిదప సుకృతసారముకతనన్. 463

చ. చెలువల దుస్స్వభావమును జెప్పితి వారలమానరక్ష యే
లలిని నసాధ్యమౌనొ విపులంబుగఁ జెప్పితి నంతమాత్రఁ గాం
తలు భువి నందఱున్ జెడరు తప్పక సాధ్వులు కొంద ఱుందు వా
రల వలనన్ జగంబులు విరాజిలు సాధ్వి యనంగ దైవమా. 464

చ. కులమును శీలమున్ చదువు కూర్మి కనుంగొని పిల్చి ప్రీతిఁ బెం
డిలి యుదకపరిదాననిబిడీకృతపద్ధతి బ్రహ్మచారికిన్
లలనకుఁ గన్యకున్ జరుప లక్షణయుక్తము గాఁగ దీనిఁ బె
ద్ద లనిరి బ్రాహ్మకర్మగతి ధర్మపథం బని పాండవాగ్రజా! 465

ఉ. కన్నియ కోరఁగా వరుని గాంచి సురూపము మెచ్చి యాతఁడున్
గన్నియఁ గోరువద్ధతిని క్షాత్రమటందురు సొమ్మొసంగుచున్
గన్నియఁగొంట యాసురము కట్టియుఁ గొట్టియుఁ జంపి బందులన్
గన్నియ యేడ్చుచుండ బలగర్వమునం గొన రాక్షసంబునౌ. 466

క. పురుషునిఁ గన్నియ కని సుం,దరతకు మది తనియఁ బెండ్లి తా నాడుటయే
పరగును గాంధర్వం బా, సుర రాక్షసములు స్వధర్మశూన్యంబు లగున్. 467

ఆ. తల్లిలేనికన్య తండ్రి గతించిన, కన్య భ్రాతృజనులఁ గననికన్య
పరిణయార్హ గామి పలికిరి పెద్దలు, పరిణయబహుధర్మభవ్యవిదులు. 468

సీ. తనజాతికన్య నా వెనుక క్షత్రియకన్య, ప్రియ మైనవైశ్యకన్నియను బిదవఁ
బరిణయమాడంగవచ్చును విప్రుండు, శూద్రికన్నియయందు సుతులఁ గనుట
పాప మందురు పెద్దవారు క్షత్రియుఁ డల్లె, తనజాతికన్య నా వెనుక వైశ్య
కన్యను బెండ్లాడఁగా వచ్చు వైశ్యశూ,ద్రులు తమతమకులలలనలఁ గని

గీ. యాడవచ్చును బెండిలి యందు కొంద,ఱరయ వైశ్యుండు వైశ్యకన్యను ననంత
రంబు శూద్రికన్యను వివాహంబు నాడ, వచ్చునందు విప్రుఁడు నాడ వచ్చునందు.

గీ. మొదటిమూఁడుకులంబులముగుడలందుఁ, గలుగుపుత్త్రులు ద్విజు లనఁగాఁ దగుదురు
శూద్రికాంతకుఁ గలిగినసుతుల ననరు, ద్విజులటంచును శూద్రులై వెలయుదు రిల.

సీ. నాలుగుకులముల నాతులు భార్యలై, పుత్త్రులఁ గన్నవిప్రునిధనంబు
పదిపాళ్లు చేసి యా బ్రాహ్మణికొడుకున,కందు నాల్గును క్షత్త్రియాంగనకొడు
కునకు మూఁడును వైశ్యతనయునకును రెండు,శూద్రికాంతకుఁ గల్గుసుతున కొకటి
యీయంగనగుఁ గాని యెంతమాత్రము శూద్ర,కాంతసుతుఁడు పోరఁగా దొసఁగమి

గీ. పోర లేదని యీయకపోవు టతని, కెంతయు నఘంబు;క్షత్త్రియుఁ డెల్లధనము
చేసి యెనిమిదిపాళ్లు నాల్గేసి మూఁడు,నొకటి క్రమముగ నీయఁగా నుత్తమంబు. 471

ఆ. వైశ్యఁ డాస్తి యైదుభాగంబు లొనరించి,నాల్గు నొక్క టీయ న్యాయమగును
శూద్రినాస్తి యతనినుతులు ధర్మంబుగాఁ,బంచుకొనఁగఁ గుడువఁ బొడి యగును.

క. నలుగురు భార్యలు గలిగిన,సలలితవిప్రినకు వివ్రితియే చేయన్
వలయును మజ్జనభోజన,ములు మఱియును హవ్యకవ్యముఖ్యక్రియలున్. 473

గీ. అగ్నిసాక్షిగఁ బెండ్లాడినట్టిధర్మ,పత్నియం దుద్భవించు పావనసుతుండు
పరగు నౌరసుఁ డనఁగ సర్వమున నతఁడె, ప్రథమగణ్యుఁడు పిత కిహపరములందు.

గీ. అగ్నిసాక్షిగ నుత్తముఁ డైనవరుని, బెండ్లియాడినకూఁతు రావిభునివలనఁ
గన్నసుతుఁడును నాతాతగారికి సుత,సముఁడు దౌహిత్రి డతఁడు వ్రిశస్తి నొసఁగు.

క. తనవలన సుతులు కలుగమి,ననుపమధర్మప్రిధాన మగువిధమున భా
ర్యకు బంపి యన్యవలనను, గనుతనయుఁడు క్షేత్రిజుండు కనఁ దనసుతుఁడౌ. 476

ఆ. కన్నతల్లితండ్రి కరుణ నుదకధార, దానమొయఁ గొన్నతనయుఁ డౌను
దత్తకుం డనంగ దత్తజనకునకు, నీయనోపు నాతఁ డిహపరములు. 477

క. జననీజనకుల నేకత, మునకో త్యజియించి తిరుగుపురుషుని సుతుగాఁ
గొనునట్టివాని కాతఁడు,తనయుఁడె కృత్రిముఁ డనంగఁ దా నెసఁగు నిలన్. 478

క. తనభార్య యెవనివలననొ, తన కామెకుఁ దెలియకుండఁ దనయుని గన్నన్
తనయుం డాతఁడు గూఢజుఁ,డనఁబరగును వాఁడుకూడ నగుఁ దనయుండే. 479

క. వరజననీజనకులచేఁ, బరిత్యజింపంగఁబడినవానిని గొని సం
బరమునఁ గొడుకుగఁ బెంచినఁ,గర మిపవిద్ధుం డనంగఁ గ్రిలు నతండున్. 480

క. ఒకఁడు పెండ్లియాడుటకు ముందె కన్యగా,నున్నయపుడె యామె కన్నకొడుకు
పరునివలన నతఁడు పరగును గానీన,సుతుఁ డనంగఁ బిదపపతికి ధరను. 481

ఆ. తెలిసియుండి లేక తెలియకయుండియే, గర్భవతిని నాలిగాఁగఁ గొన్న
వాని కామె మొదటిసూనుండును సహోఢుఁ,డనఁగఁబరగు పుత్రిఁడగును సుమ్ము.

క. మగనిని విడిచిన మగువకు, మగఁడే విడువంగఁ దిరుగుమగువకు లేదా
మగఁ డీల్గినమగువకు పెర,మగనివలనఁ గలుగునుతుఁడు మగనికి నుతుఁడౌ. 483

క. పౌనర్భవుఁ డని పిలుతురు, వానిని తనుదానె పోయి పరజనకునికిన్
తానే సుతుఁడుగ మనుచో, వాని స్వయందత్తుఁ డందు్రి వసుధను విబుధుల్. 484

క. జననీజనకదరిద్రిలు, తనయుని వెల కమ్మి నట్టితనయుని గొనునా
జనకున కాతఁడు సుతుఁడగు,మను నాతఁడు క్రీతుఁ డనఁగ మహిలో నింకన్. 485

గీ. వీరు పండ్రెండువిధములవారు సుతులు, వారిలో నౌరసుండును బాత్రుఁ డెన్న
శ్రేష్ఠు లగయఁగ నితరులుఁ జేసిరేని, యోగ్యకర్మ వంశద్వయ ముద్ధరింతు.” 486

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినుతముగా భీష్ముఁ “జూడ వెంట పసింపన్
వనుపడు స్నేహము లెట్టివి?, వినిపింపుము గోవ్రిభావవిస్తారంబున్.” 487

-: సహవాస సందర్శనస్నేహము; గోవ్రిభావము :-

సీ. అనిన భీష్ముం డిట్టు లనియెను “చ్యవనుండు, గంగయు యమునయుఁ గలిసినట్టి
చోట నాజలములఁ బొచ్చి యోగసమాధి, జపమొనరింప మత్స్యములు చుట్టు
జేరి యాటలనాడఁ గోరి యాతఁడు చూచి, సహవాససందర్శసంగతులను
స్నేహంబు పెరుగంగఁ జెంది మమత్వంబు, ద్వాదశాబ్దంబు లతండు గడపె

గీ. నందు నింతటిలో వలల్ గ్రిందుమూఁటి, జాలరులు వైచి యామునీశ్వరునితోడఁ
జేఁపలను బట్టి వడి లాగి చేర్చిగట్టు, చూచి ముని వారు మిక్కిలి చోద్యమంది. 488

క. క్షమియింప వేఁడ నాతఁడు, క్షమ “మీత ప్పేమి లేదు సరియగు వెలఁదిన్
సుముహితమత్స్యసమన్వితు, లము మమ్మును నమ్మికొనుఁడు లాభము గాఁగన్.” 489

క. అన వార లేఁగి నహుషుం, డను రాజునకును వచింప నాతఁడు పరివా
రనికాయముతోడను జని, మునివర్యుని శరణువేఁడ ముని యట్లె యనన్. 490

మ. ధనమున్ ధాన్యములున్ బురంబులును సౌధంబుల్ సువర్ణంబు లె
న్నని రా జిచ్చెదనన్న నవ్వి తనకర్హంబైనమూల్యంబు కా
దనినన్ గొంత సగమ్ము పూర్ణముగ రాజ్యం బిత్తు నన్నన్ మహా
ముని యేమాత్రము నర్హమూల్యమది కాఁబోదన్నఁ జింతించుచున్. 491

గీ. నహుషుఁ డెందఱినో మునినాథునకును, దగినవెల చెప్ప డన్నను దగ నెవఁడును
జెప్పలేఁడయ్యె నంతలోఁ జేరె నటకు, మునిశిరోమణి గవిజాతుఁ డన నొకండు. 492

ఉ. ఆతఁడు పల్కె “గోకులము నారయ విప్రకులంబు నొక్కటే
ప్రీతిని గోవు నిచ్చుటయె విప్రునకున్ సరియైనమూల్యమా”
నాతనిమాట పట్టుకొని యానహుషుం డటు చేయుఁ డంచు వి
ఖ్యాతిగఁ గోరె జాలరుల నంతట వా రొనరించి రట్లుగన్. 493

చ. చ్యవనమహర్షి యెంతయును సంతసమంది యనుగ్రహించె నా
దివికిఁ జనంగ జాలరుల దివ్యముగాఁ దనస్నేహభాగ్యమున్
పవిమలయోగముం గనినపావనమత్స్యములన్ క్షణంబులో
దివిజవిమానమం దటులె దేవతలై చని రంత నెల్లరున్. 494

గీ. నహుషుఁ గనుఁగొని యతనివినయము భక్తి, మెచ్చుకొని చ్యవనుఁ డతని కిచ్చెవరము
ధర్మపరతయు నిందివిస్తారవిభవ, మాతఁ డందఁగ వంశంబు నతిశయిల్ల. 495

చ. అన విని ధర్మజుం డడిగె "నద్భుతభార్గవవంశమందు సం
జననము కాంచె నెట్లు కడుశ్రోత్రియుఁడున్నతభీకరుండు పా
వనభృగురాముఁ డాకుశికవంశమునం దెటు మానిచందిఁడై
కనియెను జన్మ కౌశికుఁడు కారణమున్ వివరింపుమీ" యనన్. 496

సీ. భీష్ముఁ డిట్లని చెప్పె "వినుము మహర్షియా, చ్యవనుండు కుశికవంశంబుకతనఁ
దనకులంబునకుఁ గల్గును ముందు సాంకర్య, మని యెఱింగినహేతువునను గుశికు
నశియింపఁ జేయంగఁ గుశికభూపాలునిం, టికి నేఁగ నాతండు సకియఁగూడి
యతిభక్తి నొనరించి యఖలోపచారముల్, "మారాజ్యము వహించి మమ్ము నేలి
గీ. కరుణచూపు" మనంగ నావరమునీందుఁడనియె "నాకేల రాజ్యంబు? కొనివ్రతంబు
తిరుగుచుంటిని నీవు నింతియును నాకు, సేవచేయుఁడు మిక్కిలి చిత్తశుద్ధి." 497

క. అన వారు మహాభాగ్యం, బని సేవలుచేయుచుండ నాతేయి యతం
డనియెను గుశికునిభార్యను, గనుఁగొని "పాదంబులొత్తఁగాఁదగు మీకున్. 498

ఆ. నేను లేచుదాఁక నింగి పైఁ బడినను, లేపరాదు సేవ లాఁపరాదు
కదలరాదు మీరు కావింపరా దెట్టి, యితరకార్యములను నేవి గాని." 499

ఆ. అనిన వారు దాని కంగీకరించిరి, మునియు నిద్రి శయ్య మునిఁగినట్లు
పండుకొనియె వారు భక్తిని పాదము, లొత్తుచుండిరి కడు నోర్పుమీఱి. 500

క. కదలక మెదలక యతఁ డిరు, వదియొక్కదినమ్ము లుండె వారునుకూడన్
కదలక మెదలక యటె యిరు, వదియొక్కదినమ్ము లతనిభక్తిం గొలువన్. 501

క. ఇరువదిరెండవదినమున, వరముని తనయంత లేచి వారలతో నే
కరణిని బలుకక యెటకో, చరచర చనె వార లతఁడు చనుమార్గంబున్. 502

ఆ. పట్టి వెంట నేఁగ భక్తియుక్తులతోడఁ, బోయిపోయి యతఁడు మాయమయ్యె
దుఃఖపడుచు నింటితోఁ దివను బట్టిరి, కుశికనృపతి యతనికూర్మిభార్య. 503

ఉ. ఇంటికి వచ్చి చూచుసరి కింటనె వేఱొకపాన్పుమీఁద ము
క్కంటివిధాన స్థాణువటు కన్పడె నాతఁడు గాధనిద్రిఁ దాఁ
గంటికి జన్మఁ గూర్కు మును గాననివానికివోలె నుండఁగా
వెంటనె వార లేఁగి కడుభీతిని భక్తిని నొత్తఁ బాదముల్. 504

క. ఇరువదియొక్కదినంబులు, వరుసగ నతఁ డుండెఁ బూర్వభంగిని వారున్
కరమును భక్తి భయంబున, వరివస్య లొనర్చి రతని రతనిపాదంబులకున్. 505

చ. మఱుసటినాఁడు లేచి మునిమాన్యుఁడు నాకుఁ దలంటు గావలెన్
త్వరితము నూనెతెం డనినఁ దత్క్షణమున్ గొనితెచ్చి వారు త
చ్ఛిరమున మేన రాయ ముని చెండె నదృశ్యత వచ్చె నాతఁ డా
మఱుసటినాఁడు స్నానము నమందముదంబునఁ జేసె నింపుగన్. 506

గీ. షడ్రసోపేతమైనభోజనమునకును, సిద్ధమొనరించి వారు వ్రసిద్ధముగను
బిలువ నాతండు చెప్పక వెడలె నెటకొ,వచ్చి మఱునాఁటియుదయంబు వారిఁ జూచి. 507

సీ. "రథము నొక్కటి తెచ్చి రథ్యముల్ మీరయి, యెక్కించుకొని నన్ను నిక్కముగను
కాంచనరత్నాధికంబును గోహయాది,కమును దారి యాచకుల కిచ్చి
పోవంగవలె నన్నభూవిభుం డట్టులే, రథమును దెప్పించి రథ్యములయి
తానుభార్యయు దానధర్మంబు లొనరించు,చును బోవుచుండంగ మునివిభుండు

గీ. రథము తోడ్రలుచు మునికోల రథ్యములను, రక్తములుఁకాఱునట్లు దీర్ఘముగ బొడిచి
కరుణలేక వహించుచుఁగనినబుద్ధి,కొట్టినను గోపపడఁడయ్యెఁ గుశికనృపతి. 508

గీ. ఎంతబాధించినను గాని యేమిబాధ, నందమియెకాక యానందమంది యామ
హానృపతిభార్య శాంతంబు నంది వెలుఁగ,చ్యవనుఁ డాశ్చర్యమంది రాజన్యుఁ గాంచి. 509

గీ. "ఓడితిని నేను జయము నీ వొందినావు, జేవు గంగాతటంబునఁ బ్రీతి నేను
జేయువ్రతపూర్తి కరుదెండు చిరసపర్య,నలసినా"రని యాదంపతులను దాఁక. 510

క. నవయౌవన మందిరి శ్రీమ, లవమైనను గలుగదయ్యె లక్ష్మింపంగాఁ
బ్రీవిమలసమ్మోదంబును, నవిరళ ముత్సాహమంది రాదంపతులున్. 511

క. మునిపతి యదృశ్యుఁడయ్యెను, జనపతియును భార్య యింట జరపి నిషేధం
బును మరుసటిదినముదయము,చని రాముని చెప్పినట్టిస్థలమునకు నటన్. 512

చ. అతిరమణీయ మైనయొకహార్మ్యము తోఁచెను దానిచుట్టు వి
స్తృతమణిమండపమ్ములును జెన్నగుకేళివనంబులున్ గడున్
గుతుకము నింపుపద్మకులకోటి సరస్సులు కేళికాగిరుల్
మతికిని గన్నుదోయికి నమందముదం బొందవించుచుండఁగన్. 513

క. సురవరు లప్సరసలు సుం. దరదృశ్యము లెన్నొ కలిగి ధాత్రిపయిన్ త
త్సురుచిరదివియే తోఁచిన, తెఱఁగున సర్వంబు నుండె దీప్త్యుజ్జ్వలమై. 514

ఆ. లోనికేఁగి చూచి మానికుంజరుఁ డందు, హంసతూలికలను నమరినట్టి
పాన్పుమీఁదఁ బ్రీతిఁ బవ్వళించుట చూచి, నంతలోన మాయయమయ్యె నెల్ల. 515

ఆ. జడలుగట్టి తపము సల్పుమహర్షి యా,చ్యవనుఁ డచటఁ దోఁచి సన్నుతముగ
వారిఁ బిల్చి ప్రీతి భక్తితో వారలు, చేరి కొల్వఁ దానె చెప్పెనెల్ల. 516

ఆ. చ్యవనకుశికవంశ సాంకర్య ముడుపంగ, కుశికు నెట్లో శాపవశు నొనర్పఁ
దాను బన్నినట్టిపూనిక యంతయుఁ, జెప్పి విఫలమగుటఁ జెప్పి యనియె. 518

గీ. "వఱలెను ఋచీకుఁ డనఁగ మావంశమందు, గనును భార్యగ నీదుపౌత్త్రిని నతండు
నిజసుతుం డగు జమదగ్ని నిలుపును గృప, నఖిల మైనధనుర్వేద మాతఁడు సుతు.

క. కను నాతఁడు కోపంబును, గన క్షత్త్రియనాశనంబు గావించును నా
పని యగును దైవకృత్యము, జను లెవరు విషాదమందఁ జన దందులకున్.

క. గాధికిఁ దనయుండై యొక, మేధావి జనించు నతఁడు మేదిని మీఁదన్
మాధర్మము వహియించును, గోపంబునఁ బట్టుపట్టి కొను బ్రాహ్మణతన్. 520

గీ. నలువ విధియించినది దీన వలదు మనకు, ద్వేషరాగంబు లందు నీవిమలవంశ
మమితవిఖ్యాతి సుఖముండుఁ"డనుచు నతఁడు, చనియె ను త్తమమగు యోగమును వహించి".

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినయంబున దానధర్మవిధిఁ గల్గుశుభం
బును చానవిశేషంబులఁ, దనకును వినిపింపఁ బలికెఁ దాతయు నిట్టుల్.

సీ. "ఉ త్తమగోదాన మొసఁగును దరతరం, బులవారి కెంతయుఁ బుణ్యగతిని
భూమిఁ గన్యను గృహమును సువర్ణంబును, జల మన్నమును వస్త్రములు శయనము
నాసనంబును వాహనాదుల ను త్తమో, త్తమవిప్రున కొసంగఁ దనరు విధిగ
నిహపరంబులు రెండు; నెవ్వఁ డే దడిగిన, నది వాని కిచ్చుచే యతిశయమగు

ఆ. పుణ్య మిచ్చునండు భూరిదానంబదే, యొకటి యడుగ నీయ నొకటి దాన
ఫలము లే దిహంబు పరము శూన్యములగుఁ, జి త్తశుద్ధి వలయుఁ జేతలందు.

సీ. అఖిలభూతంబుల కభయమిచ్చుటకంటె, నధికదానం బేది యండు బుధులు
ఉ త్తమో త్తమదాన ముర్వి నన్నిటికంటె, జ్ఞాను లందురు వీరశయనమె యని
అత్యంతశతుర్వే యైనను శరణంబు, కోరి యేఁ దైనను గోరు నెడల
నది యిచ్చునాతఁ డే యాఁ బురుషో త్తముఁ, డందురు వేదయై యడుగకున్న

గీ. ను త్తమకుటుంబి విపుని కొసఁగఁగన్న, దానమది శ్రేష్ఠమందురు ధర్మమతులు
యజనపరులును గామరోపాదిహీను, లగుగృహస్థుల కిచ్చుట నగు సుఖంబు. 524

ఉ. కోరిర్థ నిచ్చుకంటె మతి కోరక యిచ్చుచె శ్రేష్ఠమౌను నె
వ్వారికినైనఁ గోరుటగుఁ బ్రాణము పోవుట యంతకంటెనున్
కోరఁబడంగఁ జావగను గూర్మిని గోరినవారికోరికన్
దీరుపఁజాలువాఁ డడుగుధీరుని దన్నును బ్రోచువాఁ డగున్. 525

క. ఉ త్తమదానమువలనను, ను త్తమయజ్ఞములవలన నొదవెడుసుకృతం
బు త్తమతపములవలనను, ను త్తమజపములను గలుగునురుపుణ్య మగున్. 526

మ. ధనధాన్యాదికదానసత్పలము భూదాతల్ కన్నంగందు చూ
చిన గోచర్మసమానభూమి నొసఁగన్ జెన్నారుపుణ్యంబుచే
త నశింపంగననట్టిపాపములు నుద్యత్సూర్యకాంతిచ్ఛటన్
జనకున్నట్టితమస్సులున్ గలవె? శ్రేష్ఠంబౌను భూదానమే. 527

ఆ. వీరశయనుకంటె విప్రోత్తమగురుపూ,జకునికంటె నితరసుకృతుకంటెఁ
బుణ్యతముఁడటందు భూదాత భూదాన,ఫలము వేఱె పలుకవలెనె జగతి? 528

అ. మునుపు భూమి పలికె "భూగీత" యనిపేరు,వడిసినట్టిపుణ్యవాక్యచయము
భూమిదానతుల్య మేమియు లేదనె,నిహము పరముకూడ నిచ్చుటందు. 529

ఆ. ఇందుఁ డడుగఁ జెప్పె నెప్పుడో యాబృహ,స్పతియు భూమిదానఫలమహత్త్వ
మట్లె యన్నదాన మత్యంతపుణ్యద,మనియె దేవమూని యడుగ నేను. 530

సీ. బాలు వృద్ధుఁ దపస్విఁ బథపరిశ్రాంతుని, వికలు వనిత నన్నవేళఁ దృప్తు
లను జేయుపుణ్యమా ననుపమానము మాల, కుక్క కైనను దృప్తి కూర్పనగును
ఆఁకొని వచ్చినయతనికులగుణమ్ము,లడుగ కన్నం బిడి యనుపవలయు
నజుఁడు కల్పాదియం దన్నంబు ననియె న,మృతమని యన్నవిహీనుఁ డెంత

గీ. బలము కలవాఁడు క్షీణించి సలిలాన్న,రసమునన్ సర్వధాతువుల్ రమ్యముగను
వృద్ధినందును శ్రేష్ఠ మీరీతి నన్న,మన్నదానము కంటెను నధిక మేది? 531

క. మును దేవకికిని నారద,ముని యటు నక్షత్రిదానముఖ్యత్వంబున్
గొనియాడి చెప్పె చానిని,వినిపించెను వినఁగ శ్రద్ధ విస్తరిలంగన్. 532

క. ఏయేనక్షత్రిములఁ, దేయేదానములు చేయ హిత ముభయములం
దాయావానిని సాభి,ప్రాయముగాఁ జెప్పి మఱియు వచియించె నిటుల్. 533

గీ. "కనకదానమహత్త్వంబు మునుపు చెప్పె,నాహరిశ్చంద్రిభూపతి యనుపమ మగు
ననియుఁ బానీయదానంబు మనుపు చెప్పె,నెలమిఁ ద్రివ్వింపనగును నూతులు చెఱువులు.

గీ. నేయి యాగాదులందు నమేయముఖ్య,వస్తువగులను తద్దానఫలము మెండు
ఛత్రిదానము చేసినఁబుత్త్రి లుదయ,మగుదు రని చెప్పి రెంతయు నార్యజనులు.

గీ. పర్వదినసురతాఘంబు పాయవచ్చు,నరుఁడు తిలదానమున; వనుల్ గిరులు నదులు
పుణ్యతీర్థంబులును దానములకుఁ జోట్లు,చిత్తశుద్ధి నెచటనైనఁ జేయవచ్చు. 536

ఉ. చెప్పితిఁ గాని నీకు మఱి చెప్పక తప్పదు గోవుగొప్ప నే
నిప్పు డిఁకొక్కమాఱు వినుమీ మహనీయతపస్వికంటె గో
వెప్పుడు నెక్కువందు వసియించును గోవులు సత్యలోకమం
దొప్పఁగ సోమసంగతి సమున్నతగోతను వెల్లఁ బూతమే. 537

గీ. ఆవుపా లమృత మనియె సురాధినాథుఁ,డావు లనఁ బ్రాణము లటందు రార్యమునులు
అందుచేతను గోదాన మన్న నమృత,దాన మగు మఱియును బ్రాణదానము నగు.

క. భూదానము మఱియును ని,ద్యాదానము నంతకంటె నత్యంతంబౌ
గోదానము ఫలమందుకు,మేదిని సమమందు మూఁడు మిక్కిలి పెద్దల్. 539

గీ. దుష్టగోదాన మతిదోషదూషిత మని,నృగచరిత్రంబు తెలుపు నట్లే పవిత్ర
మైనగోదాన మధికపుణ్యద మటంచుఁ,జెప్పునౌద్దాలకి కుమారుచిత్రచరిత. 540

సీ. ఔద్దాలకి యనంగ నలరారు నొకమని,యతని కుమారుఁడై ఖ్యాతిగాంచె
నాచికేతుం డొక్కనాఁడు కుమారునిఁ,గోపించి యాతండి కూర్మి విడిచి
యముఁ జూడఁ బొమ్మని యాగ్రహంబునఁ బల్కఁ,దత్క్షణంబు సుతుండు ధరణిఁ బడియెఁ
దండ్రి యేడ్చుచు నట్లె తనయునిశవముపైఁ,బడియుండఁ గొంతసేపటికి శవము

గీ. లేచికూర్చుండెఁ దండ్రియు లేచి కొడుకుఁ,జూచి, యానందమందియుఁ జోద్యమంది
చచ్చి బ్రతికితి వెట్లు వత్సా! యనంగ,నతఁడు నిట్లని చెప్పెను బితకుఁ బ్రీతి. 541

సీ. "జనక! నీశాపంబునను జచ్చితిని నేను,యమలోక మేఁగితి యముఁడు నన్ను
మిగుల సగౌరవంబుగఁ బూజ గావించి,యముఁజూడఁ బొమ్మనె నంతెకాని
చచ్చిపొమ్మని పిత శపియింపఁగా లేదు,కావున మగిడి యేఁగంగ వచ్చు
నింటికి నీ వని యెంతయుఁ బ్రీతితోఁ,బుణ్యలోకములు చూపుచును నాకు

గీ. నుత్తమోత్తమలోకంబు నొకటి చూపి,యిదియె గోదానపరులు పొందెద రటన్న
మిగుల నాశ్చర్యమంది తిరిగి భువికిని,వచ్చినా నన్న నానందపడియెఁ దండ్రి." 542

క. అని చెప్పి భీష్ముఁ డింకను,వినిపించెను "గోప్రదానవిశ్రుత పుణ్యుల్
సునిశితసద్గురుభక్తులు,ననుపమశమదమము లందునట్టి మహాత్ముల్. 543

ఆ. నిత్యసత్యరతులు నిరుపమశుచియుతు,లతినిషిద్ధవస్తుతతిని దినని
వారు నుండు జగము పరగు గోలోకాఖ్య,ముదిమి దప్పి రోగములు కలుగవు.

క. గోలోకము మించిన దిఁక,నేలోకము లేదు పొంద నిది యిఁక నిందున్
లీలన్ బొందనిసుఖములె,యేలోకము నందుఁ గలుగ విది నల్వ యనెన్". 545

క. అన విని ధర్మజుఁ డడిగెను,వినిపింపఁగఁ గపిలగోవువిధి సర్వంబున్
వినిపించె నిట్లు భీష్ముం,డనుపమకృపతోడ శ్రేయ మానట్టిగతిన్. 546

–: కపిలగోవు మహత్త్వము :–

ఉ. ఆఁకలివేయఁగా నమరులందఱు నేఁగిరి దేవతాగ్రిణిన్
మాకు ననుగ్రహింపు కృప మాదగునాఁకలిమాన్పుమం దటం
బేకముగాఁగఁ గోరుకొన నిచ్చె నతం డమృతంబు తాఁవఁగా
నాఁకలిదప్పులం దొలఁచునట్టిది తాఁవిరి వారు తుష్టిగన్. 547

ఆ. వెంటనే కడు సురభిత్వసంపదచేత,సురభి పుట్టె నదియు సొంపు గదుర
సారభేయకులము సంభవింపఁగఁజేసె,నది చరించుచుండె నాహిమగిరి. 548

సీ. ఒకలేఁగ తల్లిచ న్నుత్సాహమునఁ దాను, గుడుచువేళ నురుగు వెడలి గాలి
కాసమీపంబున నత్యంతముఁ దపంబు, నొనరించుశివునిమూళిని బడంగ
నతఁ డుగ్రుఁడై తెగ్వ నధికనేత్రింబును, సారభేయులకు నాశ్చర్యకరము
గాఁ గపిలత్వంబు గల్గె నయ్యవి భీతిఁ, బాఱె నార్తి సోముపాలి కంత

గీ. బ్రహ్మ యేతెంచి శివుపదాబ్జముల వ్రాలి, "అమృతసిక్తుఁడ వైతి వోయభవ! లేదు
గోవులకు నెందు నెంగిలి యీవుపాలు, దూడ కుడిచినయవియు నెంతో శుచి యగు."

క. అని పలికి వృషభరాజఁ,బును శివునకుఁ గప్పమిచ్చెఁ బొంగి శివుండున్
తనకేతనంబు మఱియును, తనవాహనముగ వహించెఁ దద్వృషభంబున్. 550

ఆ. నాఁటినుండి శర్వునకుఁ గల్గె వృషభకే,తుండు వృషభవాహనుం డనంగ
నామధేయము లవి యీమహనీయుండు, కరుణఁ జూచి యీలకదుపు నంత. 551

క. "గోవులు సర్వవ్యాప్తని, గావించునుగాక! లోకకళ్యాణంబున్
గోవులు కపిలము లైనవి, పావనవై శిష్య మంది పరగుత" మనియెన్. 552

గీ. మునుపు సౌదాసుఁ డనెడిరాజునకుఁ జెప్పె, నావసిష్ఠమహర్షి మహాగురుండు
గోపరిభావంబు నన్నిట గోవె తలఁపఁ,గడుఁ బవిత్రియుంచును గోటికంఠములను. 553

సీ. మునుపు వేదవ్యాసమునికి మ్రొక్కి సుతుండు, శ్రీశుకుం డడిగినఁ జెప్పెఁ దండ్రి
గోపరిభావంబును గోటికంఠములతో, నవి కొల్వ బ్రహ్మను నతఁడు పీతి
గోవుల కిచ్చెను కొమ్ములు మును లేని, విట్లు చాఁటెను జగంబెల్ల వినఁగఁ
"బరమపవిత్రిముల్ వరధేనుగణములు, విన్నఁ జూచినఁ బాపవితతి తొలఁగు

గీ. దాన మొనరింప స్వర్గసంధానమగును, గోవుమూత్రిము పాలును గోఘృతంబు
ఆవుపేడయు శుచులయి యఖిలము నిలఁ, గలవు పావన మొనరింపఁగా నెపుడును."

గీ. అనిన భీష్ముని ధర్మజుఁ డడిగె "భీష్మ!, బ్రహ్మలోకముకంటెను బ్రై ని గలదు
పూతగోలోక మందురు హేతువేమి?", అనిన భీష్ముండు చెప్పె నాతనికి నిట్లు. 555

ఆ. తొలుత విశ్వకర్మ యలఘుతపోవ్రితుం, డగుచు ముక్తికొఱకు యజ్ఞములకు
నమృతమయపుమూర్తి యయి కామరూపిణి, యగుచు వెలయు సురభి యనెడికన్య.

క. తనమానసవృత్తిని సం,జననము కనునట్లు చేసి సముచితభంగిన్
జనియింపఁజేసె నట్లే,యనుపమసుందరిని మఱియు నతిశయసుగుణన్. 557

ఆ. ఆతఁ డామోఁ జూచి యందేఁ గామంబును, బాధపడఁ దొడంగెఁ బడఁతికొఱకు
మహిమ వచ్చి బ్రహ్మ 'మార్తో భవ' యటంచుఁ, బలికి యతనిఁ బిల్చి వ్రిస్ఫుటముగ.

గీ. అగుత! మార్తాండనామధేయంబు నీకు, సురభిఁ బెండ్లాడి సుఖయింపు సురుచిరముగ
మీకుఁ గల్గినసంతానలోక మగుత!, యజ్ఞముక్తార్థక్షిరార్ణవాకరములు. 559

క. వారలు నాలోకమునకుఁ, జేరువఁ బైనుండుగాక! శ్రేష్ఠముగ"ననన్.
శీరమ్యవరముకతమున, గోరాజము లలరు బ్రహ్మాకున్ బయిజగతిన్. 560

చ. సురభి తపంబొనర్చి పతి సొంపుగఁ దన్ను ననుగ్రహింపఁగా
వరసుతులన్ మహాత్ములను భవ్యముగాఁ బదిమంది నొక్కనిన్
కరము కనెన్ త్రిలోకములు గాచెడువారిని వేదవంద్యులన్
పరగఁగ వారు రుద్రు లనుభవ్యమహాఖ్యుల నద్వితీయులై. 561

సీ. రూఢి నేకాదశరుద్రులన్నను వారె, యజపాదుఁ డాతొలియతనిపేరు
అగు నహిర్బుధ్న్యుండు నారెండవయతండు,త్ర్యంబకుఁ డనువాఁడు తనరుఁ బిదపఁ
బిదప వృషాకపి పేరివాఁడును శంభుఁ,డాపయిని గపాలి యనెడివాఁడు
రైవతహరులును పావనబహురూపుఁ,డుగ్రుఁడు ననువార లొప్పిరి పది

గీ. మంది పదునొకండవవాఁడు మహితుఁడయ్యె,విశ్వరూపాఖ్య కలిగెను బిదపఁ గాంచె
సురభిమార్తాండు లెంతయు సౌరభేయ, కులము తన్మాహాత్మ్యము కలమె వలుక?

చ. రమణఁ జెలంగెడున్ త్రిశిఖరం బను పేరిటికొండ యొప్పెడిన్
విమలనదీవరం బొకటి విశ్రుతపార్శ్వవనంబునందు సం
యములు వసింతు రెంతయును నందు భృగూత్తమవంశ్య లెక్కఁ డు
త్తమతప మాచరింతురు ముదంబున నుండు సుమిత్రుఁ డందులో. 563

సీ. ఆసుమిత్రుం డెక్కఁడాచారవంతుండు, వానికి నాంగిరసవంశ్యుఁడైన
మహనీయుఁ డొక్కండు మహితమైత్రి నొసంగె, గోశర్కరను దానిఁ గొని సుమిత్రుఁ
డానందమునఁ దనయావునకుం బెట్టి, దానిని మేవఁగా మేనుపెరిగి
యందచందములతో నలరారి యొకవృష,భంబువలనను గర్భంబుగాంచి

గీ. యీనె నొకమిథునంబును వానివలనఁ, గ్రమముగా గోసహస్రంబు కలిగె నతని
కాతఁ డాదృతి మేపుచు నన్నిటిఁ గడు, దివ్యగోస్తనఫేనంబు తిని బ్రదుకును. 564

ఉ. గౌతమమౌని కాతఁడు నఖండసభక్తికసేవ చేయఁగా
నాతఁడు మెచ్చి ఫేనపుఁ డటంచును వీనికిఁ బేరొసంగి వి
ఖ్యాతు నొనర్చె నంత నిటు లావుల మేపు సుమిత్రుఁ డొక్కనా
డాతత మౌసరోవరమునందుఁ గనుంగొనెఁ గన్యకావళిన్. 565

గీ. ఆడుచుండ జలక్రీడ లరసి వారి, గట్టుపైనున్న ధేనువుల్ కరముఁ బ్రీతి
"నెవరు మీ?" రని నరభాష నెలమి నడుగ, "మేము గోవుల" మనినఁ గన్యామణులను.

గీ. "ఇట్టియద్భుతరూపంబు లెట్లు కలిగె,మీ?" కనంగను వారలు "మాకు నిట్టి
వెన్నియైనను సాధ్యముల్ సన్నుతముగ, వినుఁడు చెప్పెద మనుచు నిట్లనిరి వారు.

సీ. విప్రపుంగవులకు వివిధయజ్ఞములందు, హవ్యకవ్యంబుల కనవరతము
అతిథిపూజలకు నిజాహారములకును, పుష్కలంబుగఁ బాలు పొలుపుమీఱఁ
గురియువారము కృషి పరగ సంవృద్ధిని, మాపుత్త్రిలు బంపి మహితభంగి
సాయంబుచేసిన సంతుష్టి వారికిఁ గలిగె, మా కదె యయ్యె నలఘుపుష్టి

గీ. అతిసులభమాను గోలోక మరయ మాకు,కలిగెడు నసూయ మమ్ములఁ గాంచినంత
మీ కని వచింపలే దింత మేర మీకు, మీకు కూడను మమ్ములఁ జేరఁగలరు. 568

గీ. వేయిసంవత్సరంబులు విడువకుండి, రంతిదేవుఁ డొనర్చెడి క్రతువునందు
మీరు విశసన మందఁగ సారుమీర,నందఁగలరు గోలోకంబు సుందరముగ." 569

సీ. అనిన నాధేనువు లరుగ నారంతి దే,వునియధ్వరంబునకును బ్రియమునఁ
దలపోసి యజమాని తమకు సుమిత్రుఁడు, నతనిఁ జంపిన వచ్చు నతఁడుకూడ
గోలోకమున కుండఁగూడు నచ్చట నని, వానిఁ జంపఁగ భయం బూని యుండఁ
గపిలగోవులు మొండిఘటములు కొన్ని యా,తని మేము చంపుము మని వరంబుఁ

గీ. గనియె నిట్టులు 'గోవులఁ గపిలగోవె, శ్రేష్ఠమనియును నరు లిలఁ జేసినట్టి
కపిలగోదాన మొక్కటే కాంచునట్లు, లన్య గోశతదానఫలాతిశయత ! 570

గీ. అప్పుడు కపిలగోవులు మెప్పులొలుకఁ, గామరూపిణు లయి పోయి కరము భక్తి
యా సుమిత్రునికడ కేఁగి "యడుగు వరము, నిత్తుము త్వదీయభక్తికిఁ జిత్తమునను.

క. మిక్కిలి మెచ్చితి" మనఁగా, నక్కజముగ నతఁడు కోరె నతిశయభక్తిన్
నిక్కమ్మును గోమాతల, పెక్కువయును వానిమీఁదిప్రియచిత్తంబున్. 572

ఆ. కామరూపిణు లగుగోమాత లంతట, సతనినెత్తి పయికి నరిగి మిగుల
యోగశక్తిచేత నొక్కమ్మడిని జంపి, పుడమిఁ బయిని వైచి రొడలు కరము. 573

సీ. గోలోకమున నున్న గోమాత లందఱు, స్వాగతంబిచ్చి తదాగమనము
విధమెల్లఁ జెప్పిన విప్రేండు కోపించి, బ్రహ్మాఘాతికలైనవాని కెల్ల
నశుచివదనములు నలరారునట్లులు, శాపంబొసంగెను పాపమంత
గోవులన్నియు రంతిదేవునిపాలికి, నరిగి సద్గతికి వేగిరమె తమ్మిఁ

గీ. గోరె విశసింపు మని తనుకును విముక్తి, కలుగు గోలోకమును పొందఁగల మటంచు
రంతిదేవుఁడు పలికె రవంతమోహ,మున్న గోవును గనినంత నుడుగుదు నని. 574

క. అవి సమ్మతింప వానిని, బ్రవిమలవిశసనతఁ బ్రియతఁ బంపుచునుండన్
సువిదితగోలోకమునకు,నవిరళముగ జరుగుతనదుయజ్ఞమునందున్. 575

ఆ. గో వొకండు చన్న గుడిచెడివత్సతో, "నింక నిప్పుడు యమకింకరులటు
రాజభటులు వచ్చి యోజింప కుసురులఁ, దీయుదు" రన రంతిదేవుఁడు విని. 576

చ. కృతువు సమాప్తి చేసె నధికంబగు ధేనుసమూహసుందు నం
చితముగఁ గొంతభాగమె పసింప నిలన్ మిగిలెన్ చనెన్ మహో
న్నతమగుభాగ మావులయనంతసుఖాస్పదపుణ్యలోకజీ
వితము గడించి భూమివయిఁ బెద్దగిరుల్ వలె నిల్వ నస్థులున్. 577

క. కొండలనడుమను గోవుల, ఖండించినరక్తధార కడుఁ బ్రవహించెన్
మెండుగఁ జర్మణ్వతి యను, నింపునదీరమణిగాఁగ నిలిచెఁ జిరంబున్. 578

గీ. అక్షయం బగుపుణ్యంబునంది రంతి, దేవుఁడును నుండె స్వర్గసుస్థితిని నిందు
తోడిసఖ్యంబునను సుమిత్రుండు శాశ్వ,తంబు గోలోకవాసియై తనరె మిగుల. 579

ఆ. బదరికాశ్రమమున బాదరాయణుఁడు నా,రాయణునకుఁ జెప్పె శ్రేయ మొదవ
ఆమహర్షి దీని నరయంగ శ్లాఘింప, వ్యాప్తిగాంచె భువిని బహుముఖముల. 580

ఆ. పాపహరము మిగులఁ బావనం బగుదీనిఁ, జదువ విన్నఁ గలుగు సకలశుభము
లెంత విన్నఁగాని యింతమాత్రము తృప్తి,కాదు గోప్రభావకథలు సుధలు. 581

క. శుకుఁ డడిగె గోపభావము,సకలము తెలువంగఁ బితను సర్వజ్ఞుఁ డతం
డకుటిలమతి యిట్లని యా,శుకునకు వినిపించె మిగులసుశ్లోకముగన్. 582

ఆ. "అఖిలభూతజాల మందు సంభవమును, వృద్ధి గోవులనె సమృద్ధి గాఁగ
ఆ లటన్న నజుని మారుసంతానంబు, సిద్ధసాధ్యమాతృశీలవతులు. 583

ఆ. గోవు నాశ్రయించి గొవ్వవారయి రెల్ల, సురలు నిగమవితతి కరము పొగడ
గోవులనె నిజంబు గోసేవ గోలోక, మజునిలోక మిచ్చు సుజనతతికి. 584

క. ఆవులయంబారవములు, పావనములు వినిన వాని వర్ణన చేయన్
ధీవినుతి పావనత్వము, కావలసిన దెల్లఁ గాంచఁగలఁడు నరుండున్. 585

ఆ. ఆవుపాలు పెరుగు నావునేయియు మూఁడు, నమృత మనఁగఁ బరగు నందువలన
వీని నిచ్చునట్టిధేనువు దేవతా,ప్రీతి గూర్చు ఘనత పెరిగె దాన. 586

గీ. శ్రుతిచయము నుపనిషత్సూక్తివితతు లెల్ల, గోస్వరూపంబు లని బ్రహ్మకూర్మఁ బలికెఁ
బరమధర్మావలంబన పరమతపము, నధ్వరంబులు గోసేవ యగు సమములు. 587

గీ. గోమతీబుక్క చదువుట గోఘృతంబు, తినుట గోకరీషజలమజ్జనము గనుట
పాపహరమందు గోమతీపథనమునఁ, సిరియు రిపుజయంబును సమకుఱు నటందు.

గీ. కపిలగోవుల కెక్కువఘనత కల్గు, హేతువింకొక్కటున్నది యిదియు వినుము
అగ్ని యొక్కకారణమున నమరతతిని,మొఱఁగి యావుల దాఁగెను ము న్నొకపరి.

గీ. అగ్ని గోపనమును జేసె నావు లలరి, వెదకి వెదకి కడుంగడు వీతిహోత్రి
కొఱకు వచ్చిరి దేవతల్ గోవులకడ, కొడిగి ప్రార్థించి రాయగ్నిహోత్రిఁ జూప. 590

క. గోవులు చూపఁగ నమరులు, పావకుఁ బ్రార్థించి తృప్తిపఱిచిరి మఱియున్
బావకుఁ గోరిరి వరమును, గోవుల కొసఁగంగ నతఁడు కూరిమితోడన్. 591

ఉ. "కోరఁగ గుప్తయాకపిలగోవులు నాకు ననుగ్రహించె నేఁ
గోరిన గోపనం బగుట గొప్పదనం బివి యందుఁగాక వి
స్తారపుఁగోకులంబునను దానము పూజ యొనర్ప వీనినిన్
తోరపుఁబుణ్యలోకసుగతుల్ నరుఁ డందుత నిక్కువమ్ముగన్." 592

ఉ. ఆవు శరీరమెల్లఁ గపిలాన్విత మైనను నుత్తమోత్తమం
బావుచెవుల్ ఖురంబులును నక్షులు కొమ్ములు ముక్కురంధ్రముల్
పావనమైనయాకపిలవర్ణము గన్నను శ్రేష్ఠ మట్లుగా
కా వొకచోటనైనఁ గపిలాన్వితమైనను జాలు చూడఁగన్. 593

గీ. కపిలగోవును బూజింపఁ గలుగుఫలము, కపిలగోవును దండింపఁ గలుగునఘము
వర్ణనల కందనివె; వివ్రవరసువర్ణ, సత్యగాయత్రిగోవుల సమమె ఘనత." 594

క. అని వ్యాసుఁడు వినిపించిన, విని సంతసమందె శుకుఁడు విని నీవును నీ
మనమునను నిల్పుకొనుమీ, యనవరతము గపిలగోవు నర్చించుటయున్. 595

ఉ. గోమయమందు లక్ష్మి కడుఁ గూర్మి వసించును నందుచేతనే
గోమయ మందెఁ బావనత; గోగణసన్నిధి కేఁగి మున్ను శో
భామహితాత్మ లక్ష్మి నిలువంగని గోవులు "నీ వెవర్తవో
సీ! మముఁ జేర నేటి?" కన "శ్రీని వసించెదఁ జేరి మిమ్ములన్" 596

చ. "వల దిట నిల్వఁగా వలదు వారిజలోచన! నీకుఁ బేరు చం
చల యని మమ్ముఁ జేరు నెడ శాప మొసంగుదు మేఁగు" మన్న నా
లలన "కటా! యి దేలొకో? యలభ్యను నే నెటువంటివారికిన్
తొలఁగితి రాక్షసావళిని దోఁచితి దేవతలన్ గృపన్ గడున్. 597

క. వలచెడివారే కానీ, వలదనువా రెచట లేరు బహుతపములు చం
చలనైనను నాకొఱకే, సలిపియుఁ గనలేరు నాకుసరి లే రెవరున్. 598

గీ. నన్ను నొల్లనివారి నే నెన్నఁ డెఱుఁగ, నన్నుఁ గైకొనుఁ డెల్లైన" నన్న గోవు
లనియె "స్థిరమైన దాశింతు మంతెకాని, యస్థిరంబును గోర మే మరుగు" మన్న.

ఉ. "నన్నఁ బరాభవింపఁదగునా? యిటు లంది పరాభవంబు నా
కున్న మహత్త్వ మెల్ల విడనోపుదునే? జనులెల్ల నవ్వరే?
మన్ననమీఱి నాకు నవమానము కల్గనియట్లు మీఁదరిన్
జెన్నుగ నుండనిం"డనుచు శ్రీ బతిమాలెను గోకులంబులన్. 600

సీ. గోవు లాలోచించుకొని లక్ష్మి! యుండు మా,మూత్రిపురీషముల్ పొంది నీవు
వేదంబు లెఱుఁగును వీనిమహత్త్వంబు, లోకువగాఁ జూడఁబోకు మవ్వి
ఉభయతారక" మన్న నొప్పిద మని లక్ష్మి, యూరెంట వసియించు ననవరతము
బ్రహ్మవరంబునఁ బరగు గోలోకంబు, బ్రహ్మలోకమునకుఁ బైని" ననఁగ

గీ. ధర్మజుఁడు భీష్మ నడగెను దనకుఁ జెప్ప,స్వర్ణదానమహత్త్వంబు సరగ నతఁడు
చెప్పి యొక్కవిశేషంబు చెప్పెద విను,మును వసిష్ఠుఁడు పరశురామునకుఁ జెప్పె.

-: సువర్ణావిర్భవకథ :

గీ. "భర్గు భర్తగ నందఁగఁ బార్వతియును,పార్వతిని భార్యగాఁ గొన భర్గుఁడుఁ గడు
ఘోరతప మొనరించిరి కోర్కి తీరెఁ, బడసి రానంద మెల్ల దంపతు లగుచును.

శ. శీతోష్ణాతురమూకృతి, నాతనివీర్యంబు వెడలి యాతనియాజ్ఞన్
ప్రీతిమెయి నిలిచె నగ్నిని, నాతరుణమునందు దారకాధముఁ డసృపన్. 603

చ. అమరుల బాధపెట్టుచు మహామునులన్ గడు నేడిపించుఁ గ
ష్టములను గల్గఁజేయఁగ విషాదముతోడుత వార లేగి యా
కమలజుతోడ మొఱ్ఱులిడఁ గాచును మిమ్ముల నగ్ని పోయి యా
సుమహితుఁ గోరుఁ డన్నఁ జని చూడఁదొడంగిరి వహ్నికోసమై. 604

శా. పాతాళంబున నాతఁ డుండె నని చెప్పం గప్ప వా రేఁగఁగాఁ
భ్రాతాళంబున కగ్ని దాఁగి యిడె శాపం బెల్లకప్పల్ ధరన్
రోఁతన్ జిహ్వాలు లేక యేమిరుచులన్ రూపింపఁగాలేక వి
ఖ్యాతింగాంచక యుండుఁగాత మనుచున్ గారిన్యవృత్తిన్ గడున్. 605

గీ. ఎఱిఁగి దేవతలున్ మును లిది వహించి, కృపను మండూకకులము లల్లేని వాన
కాలమునఁ జావులేక బెకబెకబెకల, నెలుఁగుచూపఁగ వరమిచ్చి యేఁగి రంత. 606

చ. వనగజ మొక్క టంతటను వారికిఁ దాఁ గనుగీటి చూపె రా
విని ననలుండు దాఁగె నని వెంటనె వారలు రావివృక్షమున్
గనుఁగొని చూడ నగ్నికొఱకై యతఁ డంతట నేన్గులన్ శపిం
చెను తిరుగంబడంగ గజజిహ్వాలు చేరె శమీదుర్మంబులన్. 607

గీ. ఎఱిఁగి దేవతలున్ మును లిది వహించి, కృపఁ బ్రీతీపజిహ్వాంబులు నేన్గులయ్యె
కనును సర్వసజ్ఞానమును గరంబు, ననుచు వరమిచ్చి వెడకుచు నరగి రగ్ని. 608

గీ. కనుట విశ్రాంతి యాశమీగర్భమందు, వహ్ని వారికి నొకశుకవరము చెప్పె
నెఱిఁగి యిది వహ్ని శాపంబు నిచ్చెఁ జిలుక, లన్నిటికి మగలఁబడ జిహ్వాలుకరంబు,

గీ. ఎఱిఁగి దేవతలున్ మును లిది వహించి, కృపను జిలుకలపలుకుల కెసఁగుఁగాక
చెవుల కింపగుశక్తి యాచిలుకలకును, దనరుఁగావుత మిగులసౌందర్య మనిరి. 610

సీ. అగ్నిహోత్రుం డంత నందఱిఁ గనుఁగొని, వచ్చినపని యేమి పలుకుఁ డనిన
వా రెఱింగించిరి తారకబాధలు,విని యభయం బిచ్చి పనిపి వారి
తనయందు వెలుఁగుభర్గుని వీర్యమంతట,గంగకు గర్భంబుగా నొసంగె
నామె మోయఁగఁజాల కది నిర్జరాద్రిపై, శరవణస్థంబుగాఁ జక్క విడిచె

గీ. సతరువల్లరీగుల్మ మంచితముగ భువి, వెలిఁగెను సువర్ణమయమయి వెలిఁగె బాలుఁ
డై తదీయగర్భంబు కృపాన్విత లయి, కృత్తికలు నార్గు ఱాతని నెత్తుకొనిరి. 611

గీ. కృమత మహితషడాననకలితుఁడగుచు, నతఁడు నార్గురయొద్దను గుతుకమునను
బాలుగుడిచెను వానికిఁ బరగె నగ్ని, సంభవాదికనామముల్ సార్థములయి. 612

గీ. శివమహాతేజ మిఁక దేవసేన నడపి,·తారకుని జంపి దేవతాతతికిఁ బ్రీతి
కలుగఁజేసెను; పురహరఘనుఁడు శివుఁడు, తనరుచుండు హిరణ్మయతనువుతోడ.

గీ. ఆతఁడే షణ్ముఖుండయ్యె నట్లు లతని,కేతమును దాల్చి వహ్ని విఖ్యాతుఁడయ్యె
దొలుతనుండి హిరణ్యకేతుం డనంగ, నాతఁ డాకేతమునఁ దన్నరూపలం మంది. 614

గీ. తుష్టిగనుటను వహ్ని కేతుం డనంగఁ,బురహరున కయ్యె నామంబు నురుచిదనఁగ
నీవిధంబుగ రూపంబు నిల వహించి,జాతరూప మనంగను స్వర్ణ కాంతి.

గీ. అందుచేతను తద్దాన మాచరింప, నరుఁడు కల్మషరాశివినాశనంబు
చేసికొననోపు శుచి యయి చెన్నెసంగు, ననిన భృగురాముఁ డాదానమున్ గొనియె.

-: పితృయజ్ఞ విశేషములు :-

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినుతంబయి యెసఁగునట్టిపితృయజ్ఞముఁ గూ
ర్చినయట్టివిశేషంబుల, వినిపింపఁగ భీష్ముఁ డిట్లు వినిపించెఁ గృపన్. 617

గీ. "తగ నమావాస్యఁ బిండపదానసహిత,ముగ నొనర్పఁగఁ బితృపూజ మిగులశ్రద్ధ
దినదినంబు నొనర్చిన ఘనఫల మగుఁ, బ్రీతితిథియు నిచ్చుచు విశిష్టఫలమును గడు.

గీ. కృష్ణపక్షాపరాహ్ణ మీకిర్యకు మేలు, తిలలు పాయసఘృతములు తలఁప మేలి
ద్రవ్యములు పితృకిర్యలకు గవ్య మరయ, నుత్తమోత్తమఫల మీయ నొప్పు నందు.

గీ. తలఁపఁగన్ బితృకిర్యల కుత్తములు కులవ,యోగుణాకారశీలవిద్యోన్నతు లిల
జూదరులు వేదవిద్యల నాదరంబు, లేనివా రిట్టివారలు కానివారు. 620

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.B.R.I.
Acc. No.

క. తెలిసియుఁ దెలియ కశౌచం,బలవడ వంటకములందు నది కనుఁగొనఁగన్
తిలలం జల్లినఁ దప్పక, తొలఁగు సటంచును వచింతు రొల్లిటి పెద్దల్. 621

సీ. శాంతుండు సువ్రితసంపన్నుఁడును దాంతుఁడధ్యాపకుండు దయార్ద్రచిత్తుఁ
డాత్మవిజ్ఞుండు నత్యంతశాస్త్రుఁడనీషి, బహుపురాణజ్ఞానపరివృతుండు
మతియు బ్రిహ్మజ్ఞానమహితులు శ్రేష్ఠులు,కూర్మిఁ బరీక్షించి కొనవలయును
పాత్రులు కారని వారిని మధ్యలో, పొమ్మని తోలంగఁ బోవు ఫలము

గీ. నిమి కెటిఁగించె ము న్నత్రి నిరుపమాన, విపులపై త్రికకృతివిశేషముల వాని
సారమును బల్కఁ వాఁడను శ్రద్ధ వినుము, ఇహపరంబులకొఱకయి యివి యొనర్పు.

ఉ. పావను లైనబ్రాహ్మణులభవ్యకరంబుల కిచ్చినట్టిద
ర్భావళి విష్టరంబులును నారయ నుంచుట దక్షిణాగ్రముల్
గా విధి సర్వమూకియలు కల్గఁజేయు ఫలంబు మిక్కిలిన్
పావనసత్తిలవ్రిజవిభాసుకతన్ గనుచో సమగ్రితన్. 623

ఆ. మలినమైనయుప్ప మాంసంబు కటివేము, జీలకఱ్ఱ మునగ చేరరాదు
శ్రాద్ధవంటకముల సమకూర్పరా దుల్లి,యెంతమాత్రము నిఁక నింగువయును. 624

ఆ. ముట్టుముగుద కుక్క మార్కుఁ డంత్యజుఁడును, పతితుఁ డుండరాదు పరిసరముల
శ్రాద్ధకర్మ చేయు సమయమందునఁ దుమ్మి,దగ్గ నేడ్వ నవ్వఁ దగదు కర్త." 625

క. అనలుఁడు ముఖ్యుఁడు గాఁగను, నొనరించినపిత్రకార్యము లొసఁగును బ్రీతిన్
ఘను లగుపితరులకును నిఁక, దనుజులు కావింపలేరు తద్విఘ్నంబుల్. 626

గీ. ప్రేతభావంబుఁ దొలఁగించుఁ బిండ మందు, గయ నొసంగినపిండంబు కడు నొసంగు
సుగతి గావునఁ బెక్కురుసుతులఁ గందు, విజ్ఞు లొకఁడైన నిడు గయన్ బిండ మనుచు.

ఆ. గౌరి యైనకన్యఁ గానింప దానంబు నర్హుఁ డైనవరున కరయ నీల
వృషభ మచ్చుపోసి విడుచుట పితృదేవ,తలకు నధికముదము కలుగఁజేయు." 628

చ. అన విని ధర్మజుం డడిగె "నందు తపం బుపవాస మంచుఁ బా
వనకురవృద్ధ! చెప్పెఁగదె భావ్యముగా నది తప్పొ యొప్పొ" య
న్నను విని భీష్ముఁ డిట్లనియె "న్యాయముగా నది కాదు కాదు దా
నిని గన నాత్మఘాత మని నేర్చినపెద్దలు పల్క రెంతయున్. 629

చ. సముచితమౌనమున్ గృవయు సత్యము త్యాగము బ్రిహ్మచర్యమున్
యమనియమంబులున్ మఱి మనంబున శాంతియు శౌచవృద్ధియున్
విమలతపంబురూపములు విశ్రుతముల్ కడు వీనితోడిన్న
త్తమె తపమౌనుగాని నిరతం బుపవాసము కాదు చూడఁగన్." 630

ఆ. "దానశీలు గొప్పదనమును నవగ్రితి,గాగ్రహకునివిశేషగతిఁ దెలుపుము
నా" కనంగ భీష్మ్ఁడాకుంతికొడుకున,కిట్లు తేటవడిచె నీవిషయము. 631

:- సప్తమహర్షుల యవగ్రితిగగ్రహ వగ్రితపాలనము :-

గీ. మునుపు సప్తమహర్షులు పూవుఁబోఁడి,యగునరుంధతి గండాఖ్య నలరు చేడె
యా మెభర్తయుఁ బశుసఖుఁ డనెడివాఁడు, వారిసేవ లొనర్ప నవ్వారిగాఁగ. 632

క. ధరణిఁ దపోవగ్రితనిష్ఠా,వరులయి వదిమంది వారు వర్తులుచుండన్
పరగెను మిక్కిలి శ్రమము,కరమున్ కష్టంబునయ్యెఁ గడుఁ బగ్రిజ బగ్రితుకన్. 633

ఆ. తిండిగింజలగతి దేవుఁ డెఱుంగును,నాకు నలము కూడ నయ్యెఁ గఱవు
కశ్యపాదు లైనఘనులు మహర్షులు, తిరుగఁజొచ్చి రేదొ తిండికొఱకు. 634

ఆ. ఒక్కచోట నున్నయొక్కశవంబును, దినఁగ వారు దరికిఁ జనునెడలను
వేఁటలాడి తిరిగి విచ్చేయఁగను వృషా,దర్భి యనెడిరాజు తత్క్షణంబు. 635

ఉ. వచ్చి "మహాత్ములార! యిటు పాడుశవంబుఁ దినంగఁగోరఁగా
వచ్చునె మీకు? నేనిపుడె పంపెద సర్వము స్వీకరింపుఁడీ
హెచ్చుకృపన్ విధేయుఁడను హేళన గా" దన వారు "మే మెటన్
బుచ్చుకొనంగఁబో మెదియుఁ బొ మ్మికమాటలు వేయునేటికిన్?" 636

క. అన నాతఁడు చింతించుచుఁ, జని మంత్రిలఁ బిలిచి పంపె స్వర్ణమయంబుల్
వనఫలములు వారికి నవి, కని వానిని వారు తృణముగాఁ జూడంగన్. 637

సీ. తనవట్ల నిరసనఁ గనపఱిచినవారిఁ,జంపఁగాఁ బంపె రాక్షసి నొకర్తు
నృపుఁడు వృషాదర్భి యపు డది యే తెంచు,సరికి శునస్సఖుఁ డురుగుణుండు
వరపరివాగ్రితకభవ్యవృత్తిని వారిఁ, జేరెఁ దద్భక్తుఁడై శ్రేయ మెసఁగ
వా రంద ఱొకసరోవరమున లభియించు,బిసనాళములఁ దిన వెడలువేళ

గీ. వచ్చె రక్కసి యాఁపెను వారి "మీరు,పేరు చెప్పక చొరరాదు బిసముల" కన
వారు దుర్బోధముగను నిర్వచనముగను, వెలయఁ జెప్పిరి తమతమ పేళ్ల నెటులొ.

ఉ. అంత శునస్సఖుండు పగ్రియమారఁగ నాడుచు వాగ్వివాదమున్
వింతగఁ జేతిదండమున వేయుచు భస్మము కమ్మనంగనే
జంతయుఁ దత్క్షణంబె వివశంబుగ బూడిదయయ్యె వార లా
త్యంతముఁ గోర్కెతోఁ దినఁగ నాచెలువందలి పద్మనాళముల్. 639

ఆ. తీసి కట్టఁ గట్టి తీరంబునం బెట్టి, స్నాన మాచరించి వానిఁ దినఁగ
నరుగుదెంచినంత నవి కనరావయ్యె, నెవరు దొంగిలించి రేమొ యనుచు. 640

గీ. వారిలో వారె శంకించువా రయి యిటు, శపథములు చేసి రా శునస్సఖుఁడు మధ్య
వర్తిగా ముందు వారిలోఁ బ్రథముఁ డత్రి,శపథ మొనరించె నందఱు సాక్షులుగను.

ఉ. "పాతకినై మృణాలములవంక్తిని దొంగిలియుంటినేని గో
మాతను దన్నుపాపమును మంజులవేదము దుష్టమాతిథిన్
బ్రీతిఁ బఠించుపాపము రవిన్ గనుచున్ మును మూత్రిమున్ బురీ
షాతతవర్జనంబు గను నత్యఘమున్ ననుఁ బొందుఁగావుతన్." 642

ఉ. "వేదములన్ బఠించనికువిప్రునిదుర్గతి సన్న్యసించి కా
మాదిఁ దగుల్దురాత్మగతి నందక హేయతఁ గుక్కతోడుతన్
మోదమునం జరించునరమూర్ఖునిదుర్గతి కూఁతు నమ్మికొన్
వేదయఘుంబు నా కగుత! నేర మొనర్పు" ననెన్ వసిష్ఠుఁడున్. 643

ఉ. "ఊరక మాంసమున్ దినుట యొప్పుసభన్ మృష పల్క న్యాయమున్
గోరమి కాంతలన్ వగలె కూడుట పట్టుట దుష్టదానమున్
దారుణమా నఘుంబులు కదా యవి కల్గినవాఁడనౌదు నే
జోరుఁడ నైతినేని" యనుచున్ వచియించెను గశ్యపుం డటన్. 644

ఉ. "ఏజనుఁడైన గోవులను నింతుల జ్ఞాతుల ధర్మ్మహీనుఁడై
పూజయు మాన్యతన్ విడిచిపుచ్చుట కూ్రత బాధపెట్టుటల్
నైజముగా గురూత్తముఁ దృణంబుగఁ గన్దురితంబులున్ భర
ద్వాజుఁడు కల్గునంచు శపథంబు నొనర్చెను దాను ముచ్చిలన్. 645

ఉ. "ముట్టయినట్టియాలిరతి మూత్రిపురీషవిసర్జనంబు నే
గుట్టును లేక కాంచక జుగుప్స యొనర్చుట నీళ్లలోవలన్
పట్టఁగరానికోప మతివల్ గడియించుధనంబుతోడనే
పొట్టను నింప నిచ్చునఘముల్ జమదగ్ని వహింతునం చనెన్. 646

ఉ. గౌతముఁ డిట్లు వల్కి మునికల్పక "మంచితవేదవేదియై
పీతమహాగ్నిహోత్రిఁ డగువిప్రుఁడు సోమము నమ్మినాతఁడున్
పాతకియై కడున్ బతితఁ బట్టినయాతఁడు పొందుదోషపున్
వ్రాతము పొందుఁగాక బిసపంక్తిని ముచ్చలియుంటినా ననున్." 647

ఉ. "నమ్మినభృత్యపంక్తిఁ గరుణన్ బరిరక్షణచేయకుంటయున్
నమ్మినివారలన్ బ్రియముసన్ బరికించుట యీశ్వరున్ మదిన్
నమ్మకయెంతయున్ గపటనాటక ధార్మికవృత్తిఁ గల్గుపా
వమ్ములు సేను ముచ్చిలిన వచ్చును నా" కనేఁ గౌశికుం డటన్. 648

అల్పమును దూఱు చెల్లపుడు నార్యుఁ బతిన్ దృణభంగిఁ జూచుచు
క్షమము నన్యుఁజేర్చుటయు సిగ్గొకయింతయు లేక ముందుగా
తిఁ బాయసాన్నముల నింపుగ మ్రింగెడికాంత గాంచుదు
ర్వృత్తి బిసాళి మ్రిచ్చిలిన నేఁగ" నరుంధతి పల్కె నంతటన్

ఉ. "దొంగిలియుంటినేని నవతోయజకాండములన్ గుబుద్ధిఁ బో
వంగవాఁడ సంతతి విభాసిలనట్టినరుండు పోవుదు
సంగతి గర్భదాసుఁడయి సంతతమున్ గదులేమిఁ గుందుచు
స్సంగుఁడు పోవుదుర్గతికిఁ జాల" ననెన్ బశుమిత్రుఁ డెంతయున్

ఉ. "తామరతూండ్లఁ దొంగిలినధన్యుఁడు వాసవుఁడౌత! చక్ర
నామము రూపమున్ గనిననందన నధ్వరకర్తనై నచం
ద్రోమహితజ్ఞుఁడై మనుబుధున్ గని యిచ్చినపుణ్య మంద
భామహితుండు నౌ" ననియె వారలతోడ శునస్సఖుం

ఉ. "నీవే దొంగవు దొంగవు, నీవే" యని వలితి నతఁడు
శ్రీవాసవుండ రాక్షసిఁ, జావంగొట్టినది నేనె సంయమ
మీయపరిగ్రహవ్రతము మీదగుదీక్షను మెచ్చినాఁడ
స్నేయము మీపరీక్షకయి చేసితి నేనె మహానుభావ
రా! యరుదెండు స్వర్గమున" కంచును వారి విమా
ర్శాయతమూర్తియై కొని నితాంతముఁ బూజ లొ

ఉ. కావున లోభమున్ గెలుచుకంటెను గొప్పగుణంబు
కావళి నందు రాజునకు నయ్యది ముఖ్యము చాల
నీవు పరిగ్రహింపు మది నిక్కువ మీయితిహాస
ఖ్యావళి యిందు నందు విన నార్యసభన్ జదువ

-: గొడుగు, చెప్పుల యు

గొడుగు డడిగెను, దనతాతను "గొ

నీ. బులు గు
జూదరిండు
నిహవరంబులు
దక్షతఁ బోరి
యతిసేవ యొనరించి
దానముల చేత సువాసతత్పరత
యతిమహాజనపరిచర్య యంతటం

నీ. సర్వావర్ష
లోలఁ దనయెట్టి, చూ
లంబు సంపద లతి, త్రి
ఱొంతిఁ జూపుచు

చ. వలికె నతండు మిక్కిలికృపన్ జమదగ్ని సతీసమేతుఁడై
సలలితమైనవిల్లు శరసంతతిఁ గైకొని యొక్క కాననో
పల విలువిద్య చూపుచును బాణము లేయఁగఁ బోయి రేణుకా
లలన శరమ్ము లేఁకొని లక్షణయై పతిఁ జేరుచుండఁగన్.

క. ఒక బాణము కొనితేరఁగ, సకి చని మగుడండఁ గొంత జాప్యంబయ్యెన్
పరికటింపఁ గారణం బా, సకి వలికెను గాంచి యంత జమదగ్నిమునిన్.

గీ. "ఎండకాయుటచేఁ గడునెక్కువగను, నైని తల క్రిందఁ గాళ్లను భగ్గు రనఁగ
జెందితిని క్రాంతి యొకపెద్దచెట్టునీడఁ, గాన నయ్యది యాలస్యకారణ" మన

చ. "ఏమేమీ సూర్యుం డో, భామా! నిన్ బడలఁజేసి బ్రితుకంగలఁడే?
నామహిమఁ జూచు నిప్పుడె, యీమార్తాండుం" డనంగ నాక్షణ
గడగడలాడి సూర్యుఁ డధికంబుగ నేలకు వచ్చి విప్రుఁడై
మిడికెఁడువేళ నేను నివి మేదిని దాల్చినవాఁడు బ
గొడుగును జెప్పు లిచ్చి "యివిగో యివి రెండు నప్పు
బడఁ డివి చేసి దానమును భవ్యజగంబును గా

అ. శాంతి నంది సూర్యు జమదగ్ని విడిచెను
చనియె నాఁటినుండి ఛత్రింబు చెప

ఉ. అన విని ధర్మజుఁ డడిగెను, నొనరింపఁదగిన ధర్మము

చ. అనియెను భీష్ముఁ డిట్లని యెచ్చట నెన్నఁడైన నా
నిట్లనియెను ది
లిని దనలోనిశక్తి
గొనకొని మూఁడువి

ఉ. ఇహపరసుఖముల భూమ,
యీహామహామిక నిగమతప్తో,
కులధర్మంబులు తారుమాఱులుగ
జెలఁగన్ నాలుగుజాతులక్ మ

చేసినకర్మమున్ ఫలము చెందుట యె
వానవునంతవానికి నవశ్యము తప్పదు
వాసిగఁ జేయనట్టిప్రతిభవ్యఫలంబును
వీనము రాకపోవుటయు వేధకునైనను నిక్కువం బగున్.

గీ. అధికపుణ్యాత్ముఁ డే వానవాది దేవ, పుణ్యాత్మవావానుమంది యాపు
క్షీణముగ భూతిధాత్రిపై నువ్విసిద్ధవంశ, జన్మమునఁ గాంచి బ్రిహ్మసంం

నిర్వహించి స్వకులధర్మనిచయములను, దుర్గించి మమకారపాశముల్ నూ
కాంక్ష యిలు వీడి సాంఖ్యయోగంబు నూని, యతియెయగుచు భిక్షా
యిలు నిలుచు మదిఁ, గన కొంకచో మమత కోల్పడ
భూన్యగృహం, బుననో జీర్ణాలయంబుముందో యే
బాటించుచు ననుపమానవా
బాటించుచు జనవిహీనవా
ఆ

ఉ. "అత్తను దూఱు చెల్లపుడు నార్యఁ బతిన్ దృణభంగిఁ జూచుచున్
జిత్తము నన్యఁజేర్చుటయు సిగ్గొకయింతయు లేక ముందుగా
నెత్తిఁ బాయసాన్నముల నింపుగ మ్రింగెడికాంత గాంచుదు
ర్వృత్తి బిసాళి మ్రిచ్చిలిన నేఁగ" నరుంధతి వల్కె నంతటన్. 649

ఉ. "ఏపని యన్న శ్రద్ధ యొకయించుక లేక యపారరక్తయై
పాపపుఁజేష్టలన్ సుతను బంపుట సొమ్మ్మనకై విటాళికిన్
చూపుట బొంకులండె తనసొంపు గలట్టికుకాంత పొందునా
పాపముఁ బొందుదాన బిసపంక్తి హరింప" ననెన్ సుగండయున్. 650

ఉ. "దొంగిలియుంటినేని నవతోయజకాండములన్ గుబుద్ధిఁ బో
వంగలవాఁడ సంతతి విభాసిలనట్టినరుండు పోవుదు
స్సంగతి గర్భదాసుఁడయి సంతతమున్ గడులేమిఁ గుందుదు
స్సంగుఁడు పోవుదుర్గతికిఁ జాల" ననెన్ బశుమిత్రుఁ డెంతయున్. 651

ఉ. "తామరతూండ్ల దొంగిలినధన్యుఁడు వాసవుఁడౌత! చక్కనౌ
నామము రూపముం గనిననందన నధ్వరకర్తకై నచం
దోమహితజ్ఞుఁడై మనుబుధున్ గని యిచ్చినపుణ్య మందు శో
భామహితుండు నౌ" ననియె వారలతోడ శునస్సఖుం డటన్. 652

క. "నీవే దొంగవు దొంగవు, నీవే" యని పలితి నతఁడు "నేనే నేనే
శ్రీవాసవుండ రాక్షసిఁ, జావంగొట్టినది నేనె సంయములారా! 653

ఉ. మాయపరిగ్రహవ్రతము మాదగుదీక్షను మెచ్చినాఁడ నీ
స్తేయము మాపరీక్షకయి చేసితి నేనె మహానుభావులా
రా! యరుదెండు స్వర్గమున" కంచును వారి విమానమందు భ
ద్రాయతమూర్తియై కొని నితాంతముఁ బూజ లొనర్చె నచ్చటన్. 654

ఉ. కావున లోభమున్ గెలుచుకంటెను గొప్పగుణంజు లేదు లో
కావళి నందు రాజునకు నయ్యది ముఖ్యము చాల ధర్మజా!
నీవు పరిగ్రహింపు మది నిక్కువ మీయితిహాస మిచ్చు సౌ
ఖ్యావళి యిందు నందు విన నార్యసభన్ జదువన్ లిఖించినన్."
655

-: గొడుగు, చెప్పుల యుత్పత్తికథ :-

క. అన విని ధర్మజుఁ డడిగెను, దనతాతను "గొడుగు చెప్పు దాన మొనర్పన్
గనఁదగుఁ బుణ్యమటందురు, వినిపింపుము వానిగాథ భీష్మా!" యన్నన్. 656

చ. పలికె నతండు మిక్కిలికృపన్ జమదగ్ని సతీసమేతుఁడై
సలలితమైనవిల్లు శరసంతతిఁ గైకొని యొక్కకానలో
పల విలువిద్య చూపుచును బాణము లేయఁగఁ బోయి రేణుకా
లలన శరమ్ము లేఱుకొని లక్షణయై పతిఁ జేరుచుండఁగన్. 657

క. ఒక బాణము కొనితేరఁగ, సకి చని మగుడండఁ గొంత జావ్యంబయ్యెన్
పరికటింపఁ గారణం బా,సకి పలికెను గాంచి యంత జమదగ్నిమునిన్. 658

గీ. "ఎండకాయుటచేఁ గడునెక్కువగను, పైని తల కిందఁ గాళ్లును భగ్గు రనఁగఁ
జెందితిని క్రాంతి యొకపెద్దచెట్టునీడఁ, గాన నయ్యది యాలస్యకారణ" మన. 659

క. "ఏమేమీ సూర్యుం డో,భామా! నిన్ బడలఁజేసి బ్రితుకంగలఁడే?
నామహిమఁ జూచు నిప్పుడె, యామార్తాండుం" డనంగ నాక్షణమునఁనే. 660

చ. గడగడలాడి సూర్యుఁ డధికంబుగ నేలకు వచ్చి విప్రుఁడై
గొడుగును జెప్ప లిచ్చి "యివిగో యివి రెండు నపూర్వవస్తువుల్
మిడికెఁడువేళ నేను నివి మేదిని దాల్చినవాఁడు బాధలం
బడఁ డివి చేసి దానమును భవ్యజగంబును గాంచనా" ననన్. 661

ఆ. శాంతి నంది సూర్యు జమదగ్ని విడిచెను, మొక్కి వారిపాదముల కతండు
చనియె నాఁటినుండి ఛత్రంబు చెప్పులు,భువిని వ్యాప్తమయ్యెఁ బోవ జనుల. 662

క. అన విని ధర్మజుఁ డడిగెను, ఘను భీష్మని శూద్రజాతి కడుధన్యముగా
నొనరింపఁదగిన ధర్మము,లను వినిపింపంగ సుఖములన్ గడుఁ గనఁగన్. 663

-: పరాశరప్రోక్త శూద్రధర్మములు :-

చ. అనియెను భీష్ముఁ డిట్లు మును పార్యపరాశరమౌనిచంద్రుఁ డి
ట్లనియెను జూచి శిష్యుల మహాత్ముఁడు గెల్వఁగఁజాలి యిందియా
ళిని దనలోనిశత్రివుల లీలఁగ ద్రోలి త్యజించి గర్వమున్
గొనకొని మూఁడువర్ణములకున్ వరివస్య యొనర్చి భక్తితో. 664

క. ఇహపరసుఖముల శూద్రుం, డహరహమును పొందవచ్చు నటుగా కెంతో
యహమహమిక నిగమతపో, మహిమలఁ గొనఁబూన మూలమట్టంబు చెడున్. 665

మ. కులధర్మంబులు తారుమాఱులుగఁ బెక్కుల్ భ్రిష్టధర్మంబులన్
జెలఁగన్ నాలుగుజాతులన్ మనుజులున్ జెందంగ వచ్చున్ సుఖం
బులు తాత్కాలిక మవ్వి శాశ్వతముగాఁ బోవున్ సమస్తంబు వా
రలు కాంతు ర్నిరయంబు దుర్గతులు ధర్మభ్రిష్టదోషంబులన్. 666

ఉ. శౌచముపద్ధతిన్ వినుము శ్రద్ధగ; రాత్రిపగల్ మలంబు న
ల్వాచమనంబు దక్షిణమునందును నుత్తరమందు వీడనౌ
జూచుచు నుండఁగా జనుఁ సుందరరథ్యలయందుఁ గూడ దీ
యాచరణంబు మృత్తికను నోఁ గడుఁ దోమ గుదంబు హస్తమున్. 667

క. లలి నటులె గుహ్యాతలమును, పలుమఱు మృత్తికను దోమవలయును హస్తం
బులు గుదము నేడుమారులు, సలుపఁగవలె మట్టియు నెడిస్నానము శుచికిన్. 668

సీ. శూద్రుండు హృదయసంశుద్ధి త్రైవర్ణిక,వరిచర్య యనుయజ్ఞపరతచేత
నిహవరంబులు రెండు నిట్టె సాధించును, శుశ్రూషణాజీవి శూద్రుఁ డందు
దక్షత్వశోభి యాతఁడు ప్రియవాదియై, శాంతిదాంతుల నంది సత్యపరత
యతిసేవ యొనరించి యైహికాముష్మిక, సుఖము లత్యంతంబు చూఱగొనును

గీ. దానములచేత నుపవాసతత్పరతను, నతఁడు పొందఁగ లేనట్టిహితము గనును
యతిమహాజనవరిచర్య యంతకంటె, శూద్రునకు లేదు తప మని శ్రుతులు చెప్పు.

సీ. సర్వవర్ణములకు సాధారణంబులౌ, ధర్మముల్ పరధనదారలకును
నాశింపకుండుట యన్యులఁ దనయెట్లె, చూచి గౌరవమును జూపుటయును
నలలభంగి మెఱుంగులట్లు సంపద లతి, క్షణికంబు లని యందు సక్తిగనక
సకలభూతహితంబు శాంతిఁ జూపుచు దయ,కనుచు మేలే చేయఁగనుచుఁ బరుల

గీ. నతిశయంబగుపాపంబు నంది జంతు, హింస దానిఁ బ్రాయశ్చిత్తహితవిధులను
దత్క్షణంబును బాపుకోఁదగును బంచ, పాపములు పోవు చేయంగవలదు వాని. 670

ఆ. పాపభీతి మఱియుఁ బరలోకభీతియుఁ, గలిగి వివిధధర్మగతు లెఱింగి
భూతదయను బూనుపురుషుండు మేలొందు,నిందు నందు నెందు సుందరముగ. 671

గీ. మరణసూచన లన్నియుఁ గర మెఱింగి, కలఁతనందక యవితోఁపఁ గనక మమత
భవమునను నిల్పి యేకాగ్రభావహృదిని,ధ్యాన మొనరింప నిర్మలత్వంబుతోడ. 672

క. మరణించి వివిధకర్మల, పరిణామముచేతఁ బుణ్యపాపభవంబుల్
మరలన్ మరలన్ గనుచును, సురుచిరసుఖవితతి నతఁడు సొంపుగ నందున్. 673

క. భవమరణంబులు సుఖదుఃఖవితతు లెన్నొన్నొ కాంచి కడు విసిగి "కటా!
యివి చర్వితచర్వణములు, లవమాత్రం బిందువలదు లౌల్యం" బనుచున్. 674

గీ. అపునరావృత్తి సుఖమిచ్చునట్టిదియును, దనకు మించిన దన్యమున్ గననిదియును
నచలమైనట్టిధర్మంబు నందఁగోరు, బుద్ధిమంతుండు సత్తపోవృద్ధితోడ. 675

ఉ. చేసినకర్మకున్ ఫలముచెందుట యెచ్చట నెన్నఁడైన నా
వాసవునంతవానికి నవశ్యము తప్పదు భూతధాత్రిపై
వాసిగఁ జేయనట్టికృతిభవ్యఫలంబును పొందఁగోరుచో
పీసము రాకపోవుటయు వేధకునైనను నిక్కువం బగున్. 676

గీ. అధికపుణ్యముచే వాసవాదిదేవ,పుణ్యసహవాసమంది యాపుణ్యమెల్ల
క్షీణముగ ధాత్రిపై సుపసిద్ధవంశ,జన్మమునఁ గాంచి బ్రహ్మసంస్కారములను. 677

గీ. నిర్వహించి స్వకులధర్మనిచయములను, దుంచి మమకారపాశముల్ పెంచి ముక్త
కాంక్ష యిలు వీడి సాంఖ్యయోగంబు నూని,యతియెయగుచు భిక్షాన్నంబె గతిగఁ గొనుచు.

క. వనముననో శూన్యగృహం,బుననో జీర్ణాలయంబుముందో యేదై
నను గుహానో నిలుచుచు మదిఁ,గన కొకచో మమత క్రోధకారణ మొకచో. 679

క. పాటించుచు నిర్ద్వాంద్వతఁ, బాటించుచు ననుపమానవై రాగ్యంబున్
బాటించుచు సంతృప్తిని, బాటించుచు జనవిహీనవాసంబు సదా. 680

క. ఈదిశ యాదిశ యనకయె, యేదిశకో యేఁగి యెచటొ యెట్లో దినముల్
మేదిని గడుపుచు గుణములఁ, గాదని కడఁదొలిచి చేరఁగానీయకయే. 681

ఆ. పక్వఫలము తొడిమ వర్జించునట్లులు,విడిచిపెట్టి త్రిగుణవితతిని గడు
నచల మక్షయము నిరామయంబగుపదం, బందు శుద్ధభావ మందు నరుఁడు. 682

ఆ. మాయఁ బాసి యతఁ డమేయ మభేద్యము, నక్షర మనుతత్త్వ మధిగమించి
శాశ్వతత్వమందు సంసారవారిధి,యవలిగట్టు చేరు నశ్రమమున. 683

ఆ. అతఁడె కాదు దాఁటు టాయబ్ధి తనతోడి,వారి దాటఁజేయువలఁతి యగును.
నట్టివానిశూద్రు ననవరతంబును,గొలిచి మోక్షపదవి గొనఁగలండు. 684

క. పరమపదంబును బొందఁగ, నరు లందఱివాంఛ కాని నయముగ సాధూ
త్తరమునకు సేవచేసినఁ, గరమవలీలగను శూద్రుఘనుఁడు గడించున్. 685

ఆ. ఎవరికైనఁగాని యింద్రియనిగ్రహ, మందితీరవలయునట్టిదెనుమ
అంది యాశవిడిచి యలర నేర్చినవాని, కగు ననామయపద మద్భుతముగ. 686

ఆ. ఈపథంబుఁ బట్టి యెంతపాపియు మఱి,కులటయైన శూద్రకులనికృష్టుఁ
డైన ముక్తిగాంచు నన్న బ్రాహ్మణులకుఁ, గలిగితీరు ననుచుఁ బలుకవలెనె? 687

సీ. పాపముల్ పోయినవానికి మాత్రమే, బోధంబు కల్గును బోధ మబ్బ
గురువు చెప్పినమాట గుఱి నిల్చు నిల్చిన, జ్ఞానోదయంబగు దానివలన
గర్వంబు కలుగు నాగర్వంబును జయింప, మేలగు లేనిచోఁ జాల కీడు
గురుసమారాధనకును బ్రతిబంధక, మగును గర్వము దాన నజ్ఞత యగు

గీ. అధికమైనకొలంది జ్ఞానామృతంబు, విస్తరించును నుపశాంతి వెల్లివిరియ
సంతతం బుపశాంతి విశ్వాసపరత, గురుని గొల్చుచు మేలందు నరవరుండు. 688

సీ. ఉదరశిశ్నంబులే యెనరించు నెంతవా,నిని భ్రిష్టు గట్టి వానిని గడు ధృతి
పాణిపాదంబుల వదలక నియమించి, మనమును బుద్ధిని నణఁచివైచి
జ్ఞానభానునితోడ మానితహృదయవ, ద్మము వికసింపంగఁ ద్వరితగతిని
పరమేశుఁ జూడంగవచ్చును షడ్వికా, రములు ప్రిక్రుతు లేడు విమలమునగు

గీ. నట్టిమూలప్రిక్రుతిఁ గని యగసి వాని, తత్త్వమెల్లను గననౌను దైవము నిఁకఁ
బ్రిక్రుతి విక్రుతి కతీతునిఁ బరమపురుషు, నచ్యుతు ననంతు నవ్యయు నచలు నభవు. 689

గీ. సాంఖ్యవర్ధతి దీనియాచరణవలన, గురుకృప లభించు దానిచేఁ గొననగు నవ
లీలఁ గేవలపదము శూద్రాళి దీని, నందవచ్చును ద్రైవర్ణికాళిసేవ. 690

చ. పరమపవిత్రివిప్రిజనవర్గముసన్నిధి నున్నశూద్రుఁడున్
పరమపవిత్రుఁడౌను గన బంగరుకొండసమీపవసంస్థితిన్
గర మెటువంటివస్తువును గాంచనవర్ణముఁ గాంచునట్లు లె
వ్వరికిని సంశయింప నగువాక్కులు గా వివి సత్యవాక్కులౌ." 691

ఆ. అని పరాశరుండు వినిపించె మున్నని, భీష్ముఁ డనఁగఁ బ్రీతి విని యడిగెను
ధర్మజుండు "నరులు దైవతాళికిఁ బూజ్య, లెట్టివా?" రన నతఁ డిట్లు లనియె. 692

మ. "పురుషార్థంబులు ధర్మతత్పరులునై పొల్పొంది పాటించువా
రరుదౌ పూవగుణంబు లుండియును మోహావేశ మేకాంతయం
దరయం జూపనివారు విద్వయు ధనం బైశ్వర్యముల్ గల్గి యే
కరణిన్ గర్వ మొకింతయుం గననివిఖ్యాతుల్ తపోనైష్ఠికుల్. 693

మ. అరికట్టంగని యింద్రియంబుల స్వభార్యాతృప్తులౌవా రన
శ్వర మౌదివ్యతపోధనంబు గడియింపంగన్నపాజ్ఞుల్ శుచి
స్థిరసత్యవ్రితులున్ నిగూఢఘనధర్మశ్రేష్ఠులున్ జ్ఞానత
త్పరసన్న్యస్తసమస్తచిత్తులును దేవవ్రితపూజార్హులై. 694

క. వఱలుదు రని మాతలికిని, సురపతి మున్నొకటఁ జెప్ప సొంపుగ నిదియే
సరియైనసమాధానము, కరమును నీవ్రిశ్న కన్నఁ గౌతుకమందెన్. 695

సీ. "లోకంబునందుఁ దటాకనిర్మాణంబు,బహువిధంబులపుణ్యఫల మొసంగు
నాతటాకముగట్టునందునఁ దరువులు, పాతిన నవి యిచ్చు బహుసుకృతము
వృక్షరోపణ మొనరించుట కడు ధర్మ, మావృక్షములచ్ఛాయ నతిథిజనము
పూవుల దేవతల్ పొలుపారువండ్లను, బిత్రు దేవతలును తృప్తి ని వహింతు

గీ. విహగముఖ్యంబు లగుభూతవితతులకును, వాససౌఖ్యముఁ గల్పించి వన్నెగన్న
వాఁడగును గాన సుతులను పడయఁగలఁడు, వృక్షరోపణసత్క్రియావృత్తిపరుఁడు.

సి. సద్గృహస్థుఁడు ధర్మసాకల్యవిజ్ఞాని, యగ్నిహోత్రంబును నాచరించి
బలిసమాచరణము భక్తితోఁ గావించి, వైశ్వదేవము శ్రద్ధ వఱలఁ జేసి
యన్నదాన మొనర్పనగును విప్రులకును, వారలు లేకున్న వహ్ని కొసఁగి
యన్నంబు సఖులకు నతిథివర్జంబున,కును గురువులకును వినయమునను

గీ. నొసఁగి బలివిధిఁ దీర్పంగ నొప్పుబలులు,శ్రోత్రబలి యని మతియును స్మార్త బలి య
నంగ ద్వివిధంబు లివి చేసినం గరంబు, నిహావరంబులు గేస్తు గడించు లీల. 697

క. దురితనిరాసకమును గడు, నురుసుకృతసుఖప్రదంబు నుత్తమలోక
స్థిరవాసప్రదమును నగుఁ, గరము గృహస్థాశ్రమము పరమగణ్యము కనఁగన్.

క. పూవులు దీపము ధూపము, నై వేద్యము మున్నుగాఁగ నలువగుపూజా
పావనసాధనములు నగు, దేవతలకుఁ బ్రీతిదములు తెలిపెద వినుమీ. 699

సి. వీనివిశేషత విశ్రుతి శుక్రుండు, బలి కెటింగించెనాబలి మనువున
కెటిఁగించె నాతండు నెటిఁగించెను సువర్ణుఁ,డనుతపోధనునకు నతఁడు తెల్పె
నారదమునికి నానారదుఁడును జెప్పె, నాకుఁ జెప్పెద నేను నీకు దీని
ఓషధు లమృతంబు లోషధులను బుష్ప, వంతముల్ గొప్పవి ప్రసవములను

గీ. పూజ లొనరింప దేవతల్ పొంగి తృప్తి, నందుమరు వాని సుమనస్సు లందు రవ్వి
పూజచేసినవానికిఁ బొలుపగును మ,నస్సు మంచిదియై సుమనస్కు లనఁగ. 700

క. అమరులు కీర్తి వహించిరి, సుమములరూపంబు తెలుపు సోయగ మన న
య్యమరుల కమితప్రీతి యఁ, గు మహితవరంబు లీయఁగోరుదురు సదా. 701

గీ. జాజులు తులసిదళములు సారసములు, దేవతాప్రీతికరము లెంతేని యట్లు
లాది యగువారలకుఁ బ్రీతి యగును నీళ్ళఁ,బుట్టువును జెందినట్టియాపూవులన్న. 702

గీ. శత్రువులఁ జంపుకొఱ కభిచారహోమ,ముల నొనర్చెడిచో నెఱుపున్ సుమము లు
ముండ్లతోఁగూడినవి శ్రేష్ఠములగు భూత,రాక్షసుల కిష్టముల్ తోపురంగుపూలు.

క. దేవాలయములఁ బుట్టిన,పూవులు పితృవనములందుఁ బొలుపగుపూఫుల్
కావు ప్రశస్తము శాంతిక, వైవాహికవేళ వాడఁ బడఁతులు చాల్పన్. 704

గీ. పూవు లొసఁగెడివాసనన్ దేవతలును, దర్శనంబునన్ యక్షులు.తదుపయోగ
మునను భుజగులు సంతసమును వహింతు,రరులు మూఁడింటఁ దృప్తిని బరగఁగలరు.

గీ. ధూపమును గూర్చి యిఁక జెప్పుదు; ప్రసిద్ధ,మైనసల్లకీనిర్యాస మటులె గుగ్గి
లంబు నగలును మఱి కప్పురంబు మిగులఁ,బ్రీతికరములు దేవతాజాతికిఁ గడు. 706

గీ. ధూపసంప్రీతి దేవతల్ తుష్టి పుష్టి, యొసఁగుచుందురు కర్తకు; నొనరుఁ బ్రీతిఁ
నరుల కెంతయు నగలు గంధంపుఁజెక్క,యన్యసురభిళద్రవ్యంబులందు మిగుల. 707

గీ. దీపమునుగూర్చి వచియింతుఁ జేటపడఁగ, దేవతార్చనయప్పటి దీపములను
గుత్సితంబులు తామసగుణనిధులును, భూతరక్షోగణంబులు పొలియు మిగుల. 708

క. నలువురు తిరిగెడిచోఁ గొండలు గుడి సభయందు నెట్టిడంబముఁ గనకి
మ్మ్నలఁ బెట్టినదీపంబునఁ, గలుగును సంపదలు పుణ్యగతిసౌఖ్యంబుల్. 709

ఆ. ఆవు నేయితోడ నగును దీపముపెట్ట, గేదె మేఁక గొట్టె ఘృతముతోడ
తైలదీపము లిడఁజాల మధ్యమమగు, మాంసదీప మధమమై రహించు. 710

ఆ. దీపదానఫలము దేదీప్యమానలో, కప్రదంబు బహుసుఖప్రదంబు
గోఘృతప్రదీపగురుతను వర్ణింపఁ, దరము కాదు జగతి ధాతకైన. 711

ఆ. భోజనంబునకును ముందు సిద్ధాన్నంబు, దేవతానివేదపావనత్వ
మందునట్లు చేయ నగుఁ గృతకృత్యత, నందఁ గర్త శక్తి నండెనేని. 712

చ. బలిసమయంబునందు దధి పాలును సక్తులపిండమున్ సుమం
బులు మఱి ధూపదీపములు పొల్పగుదివ్యసుగంధవస్తువుల్
విలసిలనిచ్చెనేని గృహవిశ్రుత దేవత లంది తృప్తిఁ గో
రెకలు నెఱవేఱఁజేయుదురు క్షేమము చూచుచు నుందు రెన్నఁడున్. 713

ఆ. ప్రసవధూపదీపబలిదానములచేత, మున్ను నహుషుఁ డందె సన్నుతమగు
పుణ్య మందువలనఁ బొంది శాప మగస్త్య, వలనఁ బొందె వేగ వరవిముక్తి. 714

ఆ. ప్రసవధూపదీపబలిదానములచేతఁ, బడసినట్టి పుణ్యాబలమువలన
బ్రహ్మరభకు స్వీయభవనంబునకుఁ బోలె, వచ్చి పోవు నతఁడు వలసినపుడు." 715

క. అని చెప్ప భీష్ముఁ డంతయు, విని ధర్మజుఁ డడిగెఁ జెప్ప విప్రధనంబున్
గని దొంగిలువాఁ డండెడి, యనుపమదుస్థితిని భీష్ముఁ డపు డిట్లనియెన్. 716

సీ. "తస్కరించిన విప్రధనమును వంశవి, నాశనం బగును వినాశమునను
విడువదు చండాలవివిధజన్మ లొసంగు, క్షత్రిబ ధుం డనఁ జనసృపాలుఁ
డొకపరి గనుఁగొనె నొకమూలవానిని, విప్రభూతలరేణు విసరమునకుఁ
గడుదవ్వుగా భీతి గని యేఁగువానిని, నేమిది యన నాతఁ డిట్లు చెప్పె

గీ. "పూర్వజన్మమునం దొకమునిసుతుండ,భిక్షి తాన్నము నేఁ దినువేళ వచ్చి
పడియె నాయన్నమునను విప్రపసిద్ధ,భూమిరేణువు తిన దానిఁ బొలుపుదక్క. 717

క. ఈదుర్జన్మము నండితి,నీదర్శనభాగ్య మంది నేటికి నే నీ
పాదుర్భావము మాఁగితిఁ, బోదున్ స్వర్గతికి" ననుచుఁ బోయెను వేగన్. 718

చ. అన విని ధర్మజుం డడిగె నప్పుడు శాంతనవున్ "దివంబునన్
మనుజులు పొందు సౌఖ్య మొకమాదిరిదా? బహుభంగులైనదా?"
యన "సుకృతంబు లొక్కరకమా? యవియున్ బహుభంగులౌట ని
చ్చును నవి పెక్కురీతు లగుశోభనముల్ సుఖముల్ తలంపఁగన్. 719

చ. కలఁ డొకవిప్రపుంగవుఁడు గౌతమనామముఁడు సత్తపోధనం
బులను గడించుచుండి వనమున్ దగఁ జేరి యొకానొకప్ప డం
దుల నొకతల్లి లేనికరిఁ దోరపుజాలిని బుత్తి్రవోలె నిం
పులుగులుకంగఁ బెంచు నది పొందెను యూవన మందచందముల్. 720

సీ. ధృతరాష్ట్రుఁ డనురాజు పృథ్విని బాలించు, నాదినంబులయందు నతనికైన
యాకారమును దాల్చి యమరాధిపుఁడు వచ్చి, కని యేఁగ్గుగున్నను మనసుకలుగఁ
బట్టి దానిని మునిపతిని బార్థించెను, దనకిమ్మటంచు నాతండు పలికెఁ
"దల్లి లేనట్టియీపిల్లను గైకొని, మించుకూరిమిని నేఁ బెంచినాను

గీ. పుత్రిసమముగ నదియును బుత్తి్రకంటె, మిన్నగా సేవచేయుచు మెలఁగుచుండు
సమిధలను దెచ్చియిచ్చు నెచ్చటికి నేను, నేఁగినను నాశ్రమసురక్ష యిది యొనర్చు.

గీ. కాన విడువంగఁజాలను నేనుఁగు" నన, "నిత్తుఁ బదివేల గోవుల నిత్తుఁ గోటి
నిష్కములఁ నింక నేమైన నీ కొసఁగుదుఁ,గరుణతోడుత మునిరాజ! కరి నొసఁగుము."

క. అని యెన్ని చెప్పఁదొడఁగిన, ముని బాయం డీయకున్న మూర్ఖపుఁబట్టుం
గని విడువఁడు రా జీగతిఁ, గొనసాగెను గొంతసేపు కొని ముని యనియెన్. 723

ఆ. "పుణ్య మాచరింప భూరిసుఖంబులు, పాప మాచరింప బాధ లెల్ల
నిచ్చయమునిసభకు వచ్చిన నిచ్చెద,ర" మ్మనంగఁ బలికె రా జతనికి. 724

ఆ. "యమునిఁ జేరువార లక్కటా! నాస్తికు, లధికపాపు లచటి కరుగుదునొకొ?
అతనియాదగంబు నందును దలిదండ్రి, సేవచేయువాఁడె కావఁడు నను." 725

ఆ. అనినఁ "బ్రీతితోడ నరుదెమ్మ్మమందాకి, నీతటంబునందు నీ కొసఁగుదు
నేన్గు" నన్న నతఁడు "హితమది దానముఁ, గొనినవారి కతిథిఁ గొలుచునెడల.

ఆ. నేను రా" ననంగ "నీ కిత్తు మేరువ, నమున" ననఁగ ధరణినాథుఁ డనియె
"సత్యపరులు భూతసదయులుండెడుచోటు, నేను రా" ననంగ వాని కనియె. 727

ఆ. "నారదుండు గలవనంబున నిచ్చెద," ననఁగ మౌని పలికె నవనిపతియు
"నచట నుండువార లచ్చరల్ కిన్నరుల్, నేను రా" ననంగ వాని కనియె. 728

ఆ. "ఉత్తరకురుభూము లొనరు నిందు్రఁడు కామ,వర్షము కురియంగ వఱిల నచట
నిత్తు రమ్మనంగ "హింసయుఁ గామము, లేనివార లుందు్ర నేను రాను." 729

ఆ. అనినరాజుతోడ నాముని యిట్లనెఁ, "జంద్రలోకమందు సరసముగను
గజము నిత్తు" నన్నఁ "గాదు దానరతులు,క్షములచోటు నాకుఁ జనఁదగ"దన. 730

గీ. "రవిజగంబున నిచ్చెద ర"మ్మనన్న, "నరయ స్వాధ్యాయపరు లుండు నట్టిచోటి
కేమొగంబున వత్తు? మానీ!" యటన్న,"వరుణలోకమ్మునకు రమ్మ కరి నొసఁగెద."

గీ. అనిన మౌనీంద్రుఁ డాతని కనియె రాజు, "తనరు నచ్చోటు బహుపుణ్యజనులు నిరత
మగ్నిహోత్రి మొనర్చినయట్టివారు,నిష్టి యజ్ఞముల్ చేయువారే వసింతు."రి." 732

క. "సురపతి యన్నను మిక్కిలి, నరులకు నిష్టంబు రమ్మ నాతో నటకున్
గరి నొసఁగెద"నన నాతఁడు, "సురపతిలోకంబు నేను జొర నేమన్నన్. 733

ఆ. శూరవరులు మతియు సోమయాజులు వేద,విదులు నుండుచోటు వేడ్కలేదు
స్వర్గమన్న నాకుఁ జనుదేర నొల్లనే,నచటి కన్న"ననియె నాముని యిటు. 734

గీ. "రమ్మ రాజ! ప్రాజాపత్యగవ్యాలోక, మం దొసంగెద" నన్న" నయ్యా! యదేల?
అశ్వమేధులపద మది" యన్న మౌని, "రమ్మ గోలోకమందు వారణము నిత్తు."

గీ. అనినఁ "దీర్థనిషేవులు వినుతగోప్రి, దాతలును బ్రిహ్మనర్యప్రితస్థులు గల
లోక మయ్యది" యన "బ్రిహ్మలోకమునకు,ర" మ్మనంగను ముని ధృతరాష్ట్రుఁ డనియె.

ఆ. "సంగహీనజనులు సద్ప్రితనిష్ఠుల, ధ్యాత్మవిదులు నుండునట్టిచోట
నాకుఁ దావులేదు నన్ను రమ్మందువు, తగునె నీ" కటన్నఁ దాపసి విని. 737

ఆ. "తెలిసె నీచరిత్ర దేవేందుర్రిఁడవు నీవు, పలుకు మేమి నీకు వలయునో" యన
మెచ్చి యతఁడు "నీకు నిచ్చెద వర మేమి? వలయు" నన్నఁ గరిని వాంఛచేసె.

చ. "నరులకు లేనిచక్కనిగుణంబులతోడ మనోహరంబుగాఁ
గరమును సాఁచి నీదుపదకంజమునందు నమస్కరించుచున్
గురియఁగ ముద్దు మారుకొనుఁ గోర్కి నినున్ సుకుమారుఁ డట్లుగన్
కరి నెడఁబాప నిన్ను మది కాంక్ష వహింపను నమ్ముమీ ననున్. 739

ఆ. నన్ను నెఱుఁగఁజాలు నిన్ను నే విడువను, నీవు కరియు వచ్చి నిరుపమాన
మైనస్వర్గసుఖము లందుఁడు నాతోడి,చెలిమి మీకుఁ గలుగు శ్రేష్ఠముగను." 740

క. అన నాయేనుఁగుతోడను, ముని గౌతముఁ డేఁగె స్వర్గమున్ దత్సుఖమున్
వినుతముగ నింద్రితోడను,గొన నాతనిభాగ్య మహహా! కొనియాడఁదగున్. 741

ఆ. అనిన ధర్మజుండు నాభీష్మ నడిగెను, "దపముకన్న మిన్న ధర్మమేది?"
అన్నఁ బలికె భీష్మ్రుఁ డతనితో నిట్లని, "తపముకన్న మిన్న ధర్మ మేది? ?742

క. తప మన నియతాశనతయె, తపమును మించినది లేదు ధర్మం బిలలోఁ
దపమునఁనె బ్రిహ్మనభకును, నిపుణి భగీరథుఁడు పోయి నిలిచినయంతన్. 743

ఉ. ఆతనిఁ జూచి యూనలువ "యద్భుతమైనతపంబుపెంపు వి
ఖ్యాతియు లేనిచో నిలువ నర్హులు కా రెవ రిందు నీదుసం
కేతము చెవ్వ" మన్నను భగీరథుఁ డిట్లనె మ్రొక్కి నల్వకున్
జేతము పల్లవింప "సరసీజమనోహరగర్భ! చేసితిన్. 744

క. గోదానము భూదానము, మోదంబున నశ్వమేధములు పెక్కింటిన్
మేదిని గన్యాదానము, లాదరమున రాజసూయయాగపతితిన్. 745

ఆ. కాని వానివలనఁ గాదు నీసభకును, వచ్చునర్హ్వాత యిటు పడయుట యది
విప్రివర్య లొకట విఖ్యాతయజ్ఞంబు, మొదలిడంగ విఘ్నములు కలిగిన. 746

క. ఆహారనిద్రి లొల్లక, బాహాబలమునను ధర్మబద్ధాత్మత ని
ర్మోహమునఁ దోలి విఘ్నము, లాహా! యని వారు మెచ్చునట్టు లొనర్పన్. 747

క. "నీనియతాశననిష్ఠకు, నానందముఁ బొందినార మార్యా! దానన్
శ్రీ నెగడి బ్రిహ్మనభకును, బోనౌ నీ" కనఁగ వచ్చి పొడఁగంటి నినున్. 748

క. అన బ్రిహ్మ మెచ్చి యాతని, ననుపమముగ నాదరించె" నని చెప్పిన శాం
తనవుఁడు సంతసమున నా, తని నడిగెను ధర్మజుండు తత్పరమతియై. 749

గీ. "పురుషుఁడు శతాయు వని శ్రుతుల్ పలుకుఁగాని, బాలమరణంబు లెన్నో కన్పడును మనకు
హెచ్చుఁ దగ్గఁగ నాయువు హేతు వేమి?, చెప్ప" మన భీష్మ్ఁ డిట్టులు చెప్పెఁ గృపనఁ.

పీ. "ఆచార మాయు వత్యంతంబునుం బెంచు, సిరిసంపదలు కీర్తి చెలఁగు దాన
గురునాజ్ఞ మీఱుట గోళ్ళను కొఱుకుట,నుదయాస్తమయభాను నెదిరి కనుట
పరదారగమనంబు పరధనహరణంబు, క్రోధంబు హింసయుఁ ద్రించు నాయు
వును నిరంతరమును నాయువును నిరంత, రంబు పెంచు సంధ్యావందనంబు నుదయ
సమయసురపూజనంబు దుష్పథచరుండె,యగును క్షీణాయు వతని భూతగమి నొంచు.

ఆ. చేయరానిపనిని జేయకుండుట చేయ, మంచిదైనపనిని మానకుంట
రెండుకూడ నాయు వొండొంట పెంచును, ద్రించుఁ దద్విరుద్ధదోషము లవి. 752

పీ. దేవాలయముకడ గోవాటమందును, నడివీథి యూరిచావడి నెపుడును
మలమూత్రములు వీడ మంచిది గాదంచు, తూర్పుగాఁ గూర్చుండి తుడువకుండ
నార్ద్రపాదంబుల నన్నంబుఁ దిన మేలు, నిలిచి భోజనమును నిలిచి మూత్ర
వర్జనంబును రెండు పాపంబులే యగు, నెంగిలితోడ ముట్టంగరాదు

గీ. విప్రి గోవును మఱియును వీతిహోత్రి, నెంగిలికరంబుతోడఁ జూడంగరాదు
సూర్యచంద్రిల; వృద్ధును శుద్ధుఁడైన, వాని కెఱిఁగిన భక్తిలాభంబు కలుగు. 753

ఆ. నెత్తి చేతిఁ బెట్టి నిగమముల్ చదువరా,దశుచి యూచు నిది నందరాదు
చేతు లెత్తి రెండు శిరము గోకఁగరాదు, రాయ రా దొడల శిరమ్ముచముురు.

ఆ. గురుఁడు కోపపడిన శిరమువంచుఁ మేలు, తీరు నాయు వెదుగుతిరుగునెడల
ధరణిసురుఁడు గోవు ధరణీపతియు వృద్ధు,గర్భిణి కెడమియాఁ గలుగు శుభము. 755

సీ. మహనీయవిప్రిని మంగళకరవన, స్పతులను వలగొని చన శుభంబు
అడుగు లొండొంటితో నలరి తోముట కీడు, జన్మతిథిని గాంతఁ జనదు కూడ
అంగహీను దరిద్రి నరయ రూపవిహీను, నవమానవఱిచుట నగు నశుభము
వేదనిందయు దేవతాదినిందయు ధన,మ్మునకు జోస్యము చెప్ప ఘనచరితము

గీ. మానమునఁ జేయనగు మాతృులవిసర్జ, నంబు దంతధావనము; కనంగరాదు
సంధ్యలను నిది; తండ్రి కాచార్యులకును, మ్రొక్కఁ దేవతావళికిని మ్రొక్కఁకమును. 757

క. చనరా దెయ్యెడలకు గ,ర్భిణిఁ గూడఁగరాదు కూడఁ బెండ్లికి మునుపే
వనితను నవకీర్ణ యనన్, జనుఁ బ్రాయశ్చిత్తమునను జను దురితంబున్.

క. పడమర యుత్తరమును దల,గడదిక్కుఁగ నిదిచెందఁగా దెవ్వరికిన్
గడుఁగీడు శీర్ణతల్పము, నడుమను నిద్రించు నెట్టినయవిదుఁడైనన్. 758

శా. స్నానానంతరమే ధరింపనగుఁ బుష్పంబుల్ కడున్ బ్రీతితో
సూనంబుల్ సితపీతములే శుభము లిచ్చున్ రాత్రి పాపంబు సు
స్నానానంతరశౌచమూలమునఁనే నాశంబగున్ చేయకే
స్నానంబున్ మయిపూఁత చిమ్మటయు దోషం బార్ద్రవస్త్రింబువుల్. 759

గీ. కట్టి విడిచినబట్టను గట్టరాదు, మాపు కల్గినమడతను మార్పరాదు
పటఫలంబులు పిప్పలఫలములు మఱి, మేడిపండ్లను దినరాదు కీడుగాన. 760

ఆ. ఒకరు తిన్నయన్న మొకరు మూచూచిన, యన్న మెన్నఁడైనఁ దిన్న దోష
మగును మనసు నిలిపి యున్నంబు కుడువనౌ, నన్నదూషణంబు నఘు మొసంగు. 761

క. పొత్తునఁ గుడుచుట దోషం, బెత్తటి లవణంబుచేతనిడుకొని తినరా
దుత్తమము రాత్రి సక్తువు, మత్తుగ దధిసుధువుభుక్తి మానఁగవలయున్.

ఆ. పంక్తివారి కొకటి వడ్డించి యజమాని, యన్య మొకటి తినుట యఘు మొసంగు
నొరులదృష్టిపడినయొకవస్తు వొరులకు, నిడక తాను దినుట కడు దురితము.

ఆ. పెరుగు నేయి తేనె పిండి పాయసమును, జలము భుక్తశేషముల నొరులకు
నీయ దానివలన నాయువు క్షీణించు, నందుగాన వర్జ్యమగు నవియును. 764

ఆ. పగటిసురతకర్మ పరుసపాపం బిచ్చుఁ, జెడినదానిఁ గన్యఁ జేరఁజనదు
నగ్న యైనయంగనం గనుంగొనరాదు, కులట మూలదానిఁ గూడరాదు. 765

చ. గురువును మిత్రునిన్ బుధునిఁ గూరిమిసోదరి నాత్మనంశ్యుఁ బే
దతీకమునందు మ్రగ్గఁ గని తత్పరతం గొనితెచ్చి యింటి కా
దరమునఁ బోవఁగాంచుట యథాస్థితిఁ బైని యథావకాశ మా
నరునకు నాయువున్ సిరి యనంత మొసంగుఁ గ్రిమక్రిమంబుగన్. 766

క. శుకములు పావురములు శా,రికలును సుమలతలు నింట వృద్ధింబొందన్
సుకృతమ్ములు శుభములు నిం,టికి నిత్యము నిచ్చి యవి గడించును దృప్తిన్. 767

ఆ. సంధ్యవేళలందుఁ జదువుట తినుటయుఁ, బనికిరాదు రాత్రి పనికిరాదు
ప్రీతిఁ జేయఁబూనఁ బితృదేవకార్యముల్, ఫలము లేకపోవఁ గలుగు నఘము. 768

గీ. తాఁకరాదు రజస్వలన్ దాఁకెనేని,మిగుల నఘమగు స్నానంబు నెగడినపయి
నాల్గవదినంబు మొదలు కనంగను బదు, నాఱుదినములు కూడంగనౌ నటంద్రి.

క. సమదినసంగమఫలితము, కొమరుం డందురు తలంపఁ గూఁతురు కలుగున్
సమదినములు కాకున్నను, సమవిషమదినంబులందు సంగమము తగున్. 770

ఆ. ధర్మ మాచరింపఁదగును సదాచార, వర్తనమున రెండు భవ్యమైన
యశము సిరియు మిగుల నాయుర్బలంబును,నొసఁగు దినదినంబు నుజ్జ్వలముగ. 771

ఆ. సకలభూతదయకుఁ జాలినయాచార, మిందు నందు మతియు నెందు లేదు
అందుచేతఁ గని మహర్షులు పల్కిరి, దయను మించుగొప్పదనము లేమి." 772

క. అన విని ధర్మజుఁ డడిగెను, ఘను భీష్మునిఁ దనకుఁ జెప్పఁగా ననుజన్మల్
మనియెడు తెఱంగు తమలో, ననుసంతమంది శాంతనవుఁ డిట్లనియెన్. 773

క. "అన్న యెడఁ దమ్ము లందఱు, మన్నన పాటించి యతనిమాట వినంగా
నన్నయుఁ దమ్ములక్షేమము, నెన్నఁడుఁ గనుఁగొన్న శ్రేయ మిరువురకు నగున్.

గీ. తండ్రి చనిపోవ నన్నయే తండ్రి యగ్గి, తల్లి చనిపోవ వదినయే తల్లి యగును
అన్నయే తమ్ములకును దోహమ్ముచేయఁ, దమ్ములన్నను బీడింప దండ్యు లెన్న.

గీ. అక్క తల్లి సమానయా నాదరించి, పాలుపోసి పోషించినపడఁతి కూడ
మాతృతుల్య యొజ్జరికంబె మహితుఁడు పిత, పితకుఁ బదిరెట్లు మాత శ్రేష్ఠత వహించు.

క. తనువే కలుగును జననీ, జనకులచేతను దలంప జ్ఞానాస్పదమా
తనువున జరయును మృతియును, గననట్టులె చేయువాఁడుగా గురుఁ డన్నన్." 777

క. అన విని ధర్మజుఁ డడిగెను, "గన నుపవాసంబు చేయఁగా శూద్రులకున్
జనునే?" యన భీష్ముం డి,ట్లను" మును నంగిరుని నేను నడిగితి నిట్లే. 778

ఆ. ఆతఁడు చెప్పినట్టియీవాక్యసారంబుఁ, బలుగువాఁడ వినుము కలిగి శ్రద్ధ
మూఁడురాత్రి లుండఁగూడును నుపవాస, మవనిసురులు క్షత్రియకులభవులు.

ఆ. అంతకంటె నధిక మారోగ్యమునుబట్టి, యుండవచ్చుఁగాని యుండరాదు
వైశ్యశూద్ర లధికవారంబు లుపవాస, మది యనర్థకంబె యగుఁ గనంగ. 780

ఉ. పున్నమనాఁడు పిమ్మటను బూర్వచతుర్దశి నష్టమీతిథిన్
సన్నుతి రెండుపక్షముల షష్ఠిని బంచమి నెవ్వరైనఁ బ
స్తున్న శుభం బటంచు మతియున్ వచియింతురు పెద్ద లేకభు
క్తోన్నతి చాల శ్రేష్ఠ మని యొప్పును బక్షమహోపవాసమున్. 781

గీ. ఒక్కమాసంబుకంటెను నెక్కు డెంత,వారి కుపవాసముండుట పాపమందు;
యుగములనుబట్టి యుపవాస ముండువారి,శక్తినిబట్టి యుండఁగాఁ జనుఁ జిరంబు.782

చ. ధరణిపయిన్ దలంపఁగను దల్లిని వేదము ధర్మమున్ మహా
గురువును మించఁ గల్లెడునొకో మతి యన్యము? చూడఁగా శుభో
త్కర ముపవాస మన్ తపనుకంటె వరిష్ఠము కల్లునే? మహీ
సురుఁ గడుమించఁజాలినవిశుద్ధుఁడు నుండునె యీ జగంబులన్ ? 783

మ ఉపవాసవ్రత మాచరించి నియమంబొప్పంగఁ బూర్వ్యుల
త్యుపకారంబును గాంచఁగల్గిరి మహాత్ముల్ గాధిపుత్త్రుండు ము
న్నుపవాసవ్రత మాచరించి నియమం బొప్పంగ వేయేండ్లు వి
ప్రపవిత్రర్షితఁ బొందనోపెను నలభ్యంబయ్యు నన్యంబునన్. 784

చ. కనఁగ మహోపవాసములఁ గానిఫలంబులు లేవు దేహమున్
మనసు పవిత్రమౌను నిహమూన్యతయున్ బరసౌఖ్యమబ్బు నీ
యనుపమవ్రతంబునకు నంగిరుఁ డన్ముని దర్శకుండగున్
మనుజులు దీనిఁ బూనునెడ మాపుకొనంగల రెల్ల బాధలన్. 785

ఆ. పరమదుష్కృట ముపవాసంబు దానిని, నాచరింపఁ గష్ట మనుకొనకును
సులభ మైనయొక్కసూక్ష్మనూర్గం బున్న,దది వచించెద విను ముదమెసంగ. 786

చ. దినమును రాత్రి తుష్టిగను దిన్నయనంతర మంబుపానముం
గని యిఁక మధ్యముం దెదియుఁ గాంక్ష యొనర్పక యెట్టిపాపపుం
బని యొనరింప కగ్నికృతి భవ్యముగాఁగ యథానుశక్తిఁ జే
జేసినయెడ నూర్ధ్వలోకములు చేతికి వచ్చును జాల లీలగన్." 787

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినుతాధ్యాత్మప్రకారవిద్యన్ మతియున్
దనకును దెలుపఁగ భీష్ముఁడు, వినిపించెను బ్రియముమీఱ విఖ్యాతి నిటుల్. 788

-: హరసనత్కుమార సంవాదము :-

ఆ. హరసనత్కుమారవిరచితసంవాద, మద్భుతమ్ముఁ జెప్ప నలరి వినుము
కన సనత్కుమారుఁ జనియె నొకప్పుడు, హరుఁడు చూచి యతని నాదరించి. 789

గీ. చేసి యుపచారముల్ చూపి యాసనంబు, నతఁడు కూర్చున్నపిదపఁ "గార్యం బదేమి?
చెప్ప చేయుదు" నన్నను శివుఁడు పలికె, "వచ్చితిని నీదు గోష్ఠి కేపనియు లేదు.

ఉ. ధ్యానముచేతఁ జూడఁదగుదానిని జెప్పము చెప్ప మెన్నియో
మానితతత్త్వముల్ పలుకుమా వివరంబుగ సాంఖ్యయోగవి
జ్ఞానము నీముఖంబునను జక్కఁ వినం జనుదెంచినాఁడ నె
న్నేని విశేషముల్ కలుగు నిన్నియు నామను జెప్ప మింపుగన్." 791

సీ. మహితుఁ డైనసనత్కుమారుండు పలికె ని,ట్లని ప్రీతితో విన నభవుము కడు
"పంచభూతంబు లవ్యానిగుణంబులు, నింద్రియంబులు మనం బెన్న బుద్ధి
పరగ నహంకృతి పయిఁ బ్రకృతి యనంగ, నలువారు నిరువదినాల్గుతత్త్వ
ములు వీని మించినపురుషుని నమృతార్థ,తత్త్వ మందురు దీనిఁ దత్త్వవిదులు

గీ. కాష్ఠమున నగ్ని యుండెడుకరణిఁ బురుషుఁ,డుండు దేహంబునందు నాతండు తోఁచు
సోఽహ మన నాతఁడే యగుఁ జూడ బ్రహ్మ,మనియె శ్రుతి దీనిఁ దెలిసిన నగును ముక్తి.

ఆ. అన్ని తత్త్వములకు ననులోమమునఁ గనం, బడుటయుఁ బ్రతిలోమవర్తనమున
లయము నందు టగును బ్రియమున నెనసి బ్ర,హ్మమును జేరు నైక్య మనఁ బరగును.

సీ. మఱియుఁ జెప్పె సనత్కుమారుఁ డధ్యాత్మంబు,లధిభూతములు మొదలైన వెల్ల
తనువునం దుండెడిదైవతంబుల నెల్ల, వివరంబుగాఁ దెల్పె వీని యోగి
యాదరంబునఁ గని యచలితం బగునిష్ఠ, మార్థంబునందు నిల్పును నుసురుల
నవ్యక్తతత్త్వంబు నారయు నాతఁడు, పొలుపుగ నతనిఁ బ్రబుద్ధుఁ డందు

గీ. రెఱుఁగుచుండు నబుద్ధుఁడు నీవ్రబుద్ధు, నాత్మదశ లివి యన్నియు నగు నొకండె
పొలుచు షడ్వింశకుండై యబుద్ధుఁ డనఁగ, నెరుఁగును బ్రబుద్ధుఁ డై తత్త్వమెఱిఁగి యతఁడె

క. అని యోగులగుణచయమును, ఘనయోగపథంబుకంటెఁ గల్గిమి శ్రేష్ఠం
బును శుభదంబగు సుస్థితి, వినిపించె సనత్కుమారవిజ్ఞాని కడున్. 795

గీ. సాంఖ్యవిజ్ఞాన మీకీర్తి సన్నుతముగఁ, జెప్పెను సనత్కుమారుండు శివుని కంత
భూతగుణములు నింద్రియంబులు మనస్సు,నహము బుద్ధియుఁ బ్రకృతియు ననఁగఁ బరగు.

గీ. తన ర నిరువదినాలుగు తత్త్వము లనఁ;జేతనుం డగుపురుషు నిశ్చేతన యగు
ప్రకృతి పొంది చేతన యగుఁ బరగు నన్య,తత్త్వము లవెల్ల నలలె యీతత్త్వార్థి.

క. పురుషునకు లేవు గుణములు, పురుషున కొలయించుఁ బ్రకృతి పొలుపుగఁ దనకున్
వఱలుగుణంబులె నిర్గుణి, పరగుణిగాఁ దోఁచు నిది యబద్ధము మిగులన్. 798

చ. పురుషుఁడు వెల్లు నెంతయును పొందక యాగుణముల్ నితాంతమున్
స్థిరత ను పేక్ష చేసి ప్రకృతిన్ దనుఁ దా నెకనంగ నట్లు గా
కరయుచుఁ దానుగాఁ బ్రకృతి నంది యహంకృతిఁ దద్వికారముల్
పొరయఁగఁ దద్వశుండగుచుఁ బొందును దుఃఖసహస్రముల్ కడున్. 799

ఆ. పంచవింశకుండు ప్రకృతి నుపేక్షించి, పరమధృతిని బూని భవ్యభంగి
సదమలంబు నైనషడ్వింశకత్వంబుక, గాంచి మించు సౌఖ్యకలితుఁ డగుచు. 800

ఆ. కనును విద్య యనెడిజ్ఞానంబుకతమునఁ, బంచవింశకుండు పరమమైన
కేవలత్వ మతనికే బహుత్వము తోఁచుఁ,దను మవిద్య యతనిఁ దగిలెనేని. 801

ఆ. పంచవింశకుండు వడయు నీ రెండవ,స్థలును కాని వాని దాఁటినతఁడు
సదమలుం డనంతషడ్వింశకుఁ డనాది, యజరుఁ డచ్యుతుండు నవ్యయుండు. 802

ఆ. మరణసూచనలను మహిని ముందుగఁ గాంచి,యోగి ప్రకృతిమైత్రి నొందఁబోక
వేఱుపాటు గాంచి వెల్లు నవ్యయుఁ డయి,యేకతన్ జయించు మృత్యువుఁ గడు. 803

ఉ. తోయమునందుఁ జేపయు నుదుంబరమందున దోమయున్ శ్రమం
బేయది లేక యుండునటు లింపుగ నుండునొ తామరాకునన్
దోయకణం బటుల్ ప్రకృతిఁ దోసి యొకండె వెలుంగుచే యగున్
మాయను గెల్చుటన్నఁ బరమంబగుముక్తిఁ గడించుటన్ననున్. 804

ఆ. దీనిఁ జెప్పెఁ గపిలమౌని తొల్దొల్తను, గాపిలం బనంగ ఘనతఁ గనియె
గార్గ్యగౌతములును గాత్యాయనాదులు,బాగుపడిరి దీనివలన నెకడు. 805

క. ఆకపిలుఁడు మాగురు వని, నీకుఁ దెలియు వేయునేల నిస్సంగంబే
శ్రీకరమోక్షము సంగం, బేకాలమునందు బంధమే యగు మిగులన్." 806

క. అన విని శివుఁ డానందం,బున నేఁగె సనత్కుమారమునిచందు్రండున్
జనియెను గగనపథంబున," నన ధర్మజుఁ డాలకించి యాపయి నడిగెన్. 807

క. "సలలితతీర్థం బెయ్యది?, కలుగుఫలం బధిక మెందుఁ గావించినచో
నలఘుస్నాన?" మనంగా, విలసిల ధర్మజుఁడు చెప్పె భీష్ముం డిట్టుల్. 808

చ. "అరయఁగ సర్వతీర్థములు నామహనీయులఁ జేరియుండు నె
వ్వారు నిరతంబు సత్యమును భాసురశౌచము ధైర్యమున్ వహిం
తురొ విజితేంద్రియత్వమున దూరమొనర్తురొ రాగరోగముల్
సురుచిరబుద్ధి వారలె విశుద్ధమహోన్నత తీర్థసిద్ధులున్. 809

క. శమదమము లహింసాతీర్థములన్ మించినవి గలవె తపమే తీర్థం
బమలము విగతస్పృహచి, త్తములం గలనిత్యశుచులె ధరఁ దీర్థంబుల్. 810

క. వా రేతీర్థములకు నిఁకఁబో రెన్నఁడుఁ బోయిరేని పోదురు వానిన్
జేరి పవిత్రము చేయఁగ, వా రిఁక నందంగఁ గలవె పావిత్ర్యంబుల్ ?" 811

క. అన విని ధర్మజుఁ "డేవ,ర్తనమున నుత్తమపదంబు తగ సిద్ధించున్ ?
కని మృతి నరుఁ డెద్దానిని, గొని సాయము గాఁగఁ జనునొ కూర్మం బెపుమా."

క. అని యడిగిన భీష్ముఁడు "వ,చ్చును నియ్యెడ కిపుడు జ్ఞాననుందరుఁడును న
య్యనిమిషపతిగురుఁ డాతఁడు, వినిపింపఁగలండు కోరు విచ్చేయఁగనే." 813

క. అనునంతలోనె యచ్చటి,కిని వచ్చెను దేవగురుఁడు కృష్ణాదులతో
డను మొక్కి ధర్మతనయుఁడు, వినె నాతనిఁ గోరి యతఁడు వినిపింపంగన్. 814

ఉ. "ఉత్తమధర్మవర్తనమె యుత్తము మాపద మిచ్చు మానవుం
డిత్తఱి నున్నయంతవఱకే యది సాధ్యము చూపఁ గాన న
త్యుత్తమధర్మమున్ నడప నొప్పు నరుండు మృతింగనంగనే
యుత్తమధర్మవర్తన మహోన్నతి సాయపడున్ గడుంగడున్. 815

చ. ఎవనికి వాఁడె దిక్కు మఱి యెవ్వని కన్యుఁడు కాఁడు చూడ సం
భవసమయంబునన్ బెరుగుపట్టునఁ జచ్చెడివేళఁ జచ్చినన్
బ్రవిమలసద్గతిం బడయఁ బావమయం బగుదుర్గతిం గనన్
దవులఁగ సంసృతిన్ భవము దాఁటఁగ నన్నిటికిన్ దలంపఁగన్. 816

ఉ. తల్లియుఁ దండ్రియున్ సుతులు తాతలు మామలు బావలున్ సఖుల్
పిల్లలు భార్యయున్ మరణవేళల నేడ్తురు కొంద ఱిందులో
మెల్లన నాశ్మశానములమీరకు వత్తురు కట్టెవెంట సం
ధిల్లఁగఁజేసి యగ్నిని జితిన్ గని కర్మ్మఱిపోదు రింటికిన్. 817

ఆ. పంచభూతములకుఁ బరగుశక్తులు మఱి,సలుపగన్నధర్మచయఫలంబు
జీవివెంట నంటు; జీవి కర్మానుసా, రంబు కలియుఁ బురుషురక్తమందు. 818

చ. తనువున నున్నభూతగణదైవతముల్ తలపోయఁ బంచసం
ఖ్యను గలవారలున్ మనసు నన్నము చేతను దృప్తిగాంచఁగా
జననమునందు రేత మది సంగమవేళను గాంతశోణితం
బునఁ బడి గర్భమాను తనువున్ గను జీవి ద్వ్యయంబు లందఁగన్. 819

క. ఆయాపాపములం గని, యాయాజన్మముల బాధ లందుదురు కడున్
పాయఁగ నగుఁ బాపముల ను,పాయములన్ దానధర్మవర్తనచేతన్. 820

ఆ. అన్నదాన మెన్న నధికపుణ్యద మగు, నున్నదానవితతికన్న మేలు
ధర్మ మాచరింపఁదగు నెట్టిపట్టున, ధర్మహీనుఁ బోర్వఁదరము కాదు. 821

ఉ. ధ్యానముచేయు టిందియవితానముతొర్రి శృడఁగింపఁగాంచుటల్
మానుట హింస సద్గుసమస్తవిధాదరణంబు పై నను
ష్ఠానము నిత్యమున్ దపము చక్క-నిపుణ్యము నిచ్చు నిం దహిం
సానియమంబె శ్రేష్ఠమని సంయము లందు" రటంచు నేఁగినన్. 822

ఆ. ధర్మజుండు కురుపితామహు నడిగె న,హింస తెఱఁగు తనకు నెఱుఁగఁజెప్ప
నతఁడు చెప్పె నిట్టు"లఖిలధర్మంబు ల,హింసలోనె యడఁగి యెసఁగు" నంచు. 823

గీ. త్రికరణంబుల హింసచేయకయ యుంట, మాంసభక్షణ మానుట మహితగుణము
శ్రుతివిధావంబుచేతను గ్రతువులందు, పితృకృతులయందు హింస గావింపవచ్చు.

గీ. మాంసభక్షణ మానుట మహితవాజి,మేధమునకంటెఁ బుణ్యంబు మిగుల నొసఁగు
రుచిమరఁగి మాంసభక్షణ ముచితధర్మ,మది విసర్జించు టని మానుటొఁ దపంబు.

గీ. మాంసభక్షణ మానిన హింస లెల్ల, మానుటే యాను మానినమానవునకు
నభయమగు సర్వభూతాళియందు మాంస,వాంఛకలవాఁడె దానవపరిథితుఁ డరయ.

సీ. మాంసంబు వర్జించు మహనీయుఁ డత్యంత,పుణ్యంబు నందును పొందు సుఖము
హింస నింద్యము కానియెడ లున్న వవి శ్రుతి,సమ్మతమ్ములు సుమ్ము సత్యము మఱి
దానంబును దపంబు ధర్మంబు యజ్ఞంబు, శౌచాదులం దహింసయె కలుగుట
నయ్యవి శ్రేష్ఠమ్ము లైనవి హింసతోఁ, గూడుకొన్నవి యెల్ల కుత్సితములె."

గీ. యనఁగ విని ధర్మజుఁడు "రణంబున మృతిగని,యున్నవారల కేగతి?" యన్న నతఁడు
"అమలధర్మజ్ఞ! వ్యాసకీటములగాథ, వినుము చెప్పెద నీ కిది విశదమగును. 827

-: వ్యాస కీటకసంవాదము :-

ఆ. బండి పోవుదారిఁ బడి యొక్క-కీటక, మతిరయంబుతోడ నరుగుటఁ గని
వ్యాసమౌనిచందుఁ డడిగెను గీటంబు, "నేల పాఱుదాన వేమి భయము?" 828

మ. అనఁ గీటంబు వచించె నిట్టులు "మహాత్మా! వ్యాసమౌనీంద్ర! బం
డ్లనినాదంబును దోలుకట్టఁగొని యెడ్లన్ గొట్టుచప్పుళ్ళ హే
యను కేకల్ చెవులంబడంగఁ గడుఁ బ్రాణాపాయ మే తెంచుచుం
డె నటంచున్ భయమంది పాఱెదను తండ్రీ! ప్రాణముల్ తీపియా. 829

క. బ్రితుకన్నఁ బరమసుఖమును, మృతియన్న భయంబుకాదె యెవ్వరికైనన్
బ్రితుకంగఁగోరి పాఱును, మృతినందెడుదాఁక జీవి మృత్యుభయమునన్." 830

చ. అన విని వ్యాసుఁ డిట్లనియె "నక్కట! నీదు శరీర మెంత? నీ
కును నరులట్లు లేవుగద కోరిక లింద్రియసౌఖ్యముల్? రయం
బునఁ జనిపోవుచోఁ గలుగఁబోదొకో? మంచిభవంబు కీటమా!
చనుటయె మేలు కొందఱికిఁ జావమి మే లిఁక కొంతమందికిన్." 831

ఉ. ఆతనిమాట కెంతయును నబ్బురమందుచుఁ గీట మిట్లనెన్
"మాతరమా గ్రహింప నిది మాచదువుల్ మఱి మేము నెంత మా
భీతియె మాది మాసుఖము పెద్దది మాకు నెఱింగి యిన్నియున్
బ్రీతిని నాముఖంబునను విందువుగాక దయామయుండవై. 832

మ. గతజన్మంబున నేను శూద్రితనువుం గంటిన్ మహైశ్వర్యసం
తతి గంటిన్ గనియుండి దుర్గుణములన్ తల్లిన్ భజింతున్ సదా
అతిథిన్ బ్రాహ్మణు నొక్కనిం గొలిచి యీయత్యంతజాతిస్మర
స్మృతిఁ గంటిన్ భవదీయదర్శనము చేర్చె న్నన్ను ధన్యాత్ములన్." 833

శ. అనినన్ వ్యాసుం డిట్లని, యనెఁ "గీటమ! నీయఘంబు లన్నియుఁ గాలిం
చిన సుకృతలేశమున్ శని, నినుఁ గాపాడం దలంచి నిల్పితి నిటులన్. 834

చ. పరమతపోబలంబునను బాపెద నీదగుకీటజన్మమున్
తొరఁగుము భీతి వీడు మిఁక దుఃఖము చూడఁ దపోబలంబుతో
సరియగునట్టి దేది? నరజంతువు లుత్తమకర్మభూమిపై
జరపినపుణ్యపాపముల సంభవిలున్ సురకీటజన్మముల్. 835

చ. కలుగును గావుతన్ క్రిమముగా నిఁక నీకును శూద్రివైశ్యజ
న్మలు తదనంతరంబు జననాథభవంబును నట్టిజన్మలన్
గలుగునుగాక! పూర్వభవఇష్టసుఖస్మృతి తత్స్మృతిన్ సదా
కలుగునుగాక ధర్మపథకాంక్షయుఁ దత్త్వవివేచింతలున్." 836

శ. అని కీటమును గృతార్థం,బును జేసి నిజేచ్ఛఁ జనియె మునిమూర్ధన్యుం
డును గీట మట్టిజన్మలఁ, గని తుదకు నృపాలజన్మఁ గని పెంపొందెన్. 837

చ. పరమనృపాలుఁ డాత్మపరివారముతోడ సభక్తికంబుగా
నరిగి మహర్షి వ్యాసునిపదాబ్జములందును వాఁల నాతఁ డా
నరపతి నాదరించియు మనంబున సర్వ మెఱింగి "రాజ! సం
గరమునఁనో మహీసురులఁ గావఁగనో మఱి గోధనాళికో. 838

క. మరణింపుము మరణించిన,తరువాతను విపఁజన్మ తనరారును త
ద్వరజన్మసుకృతఫలముగ,సురవరమిత్రత్వమగును శుభములు కల్గున్". 839

క. అని వీడుకొల్ప నాతం,డనుపముగ నట్లుచేసి యచ్చే యయ్యెన్"
అన విని భీష్ముని ధర్మజుఁ,"డనఘా!వివరింపు మధికదానం బేదో." 840

మ. అన భీష్ముండు వచించె "వ్యాసముని బ్రహ్మానందముం గాంచి కా
శిని మైత్రేయుఁ డొసంగుభిక్షను వచించెన్ మున్ను దానంబులం
దును శ్రేష్ఠంబగు నన్నదాన మది సంతోషంబుఁ జేకూర్చి పెం
పొనరించున్ దపమున్ జపంబు మఱి విద్యోపాత్తవిజ్ఞానమున్." 841

సీ. అంతట ధర్మజుం డడిగె నాభీష్ముని,నంగన పతియెడ నలరు తెఱఁగు
శాండిలీ కైకేయిసంవాదమును జెప్పి,యంగనావర్తన మతఁడు తెలిపెఁ
బిమ్మట నాతండుఁ బ్రియమున నడిగెను,సర్వశాస్త్రంబులసార మతఁడు
సర్వశాస్త్రంబులసారంబు విష్ణువు,గొలుచుటే యని కడుఁ గూర్మిఁ జెప్పెఁ
గీ. గరము నారదపుండరీకపర్వసిద్ధి, గోష్ఠిరూపంబునను గుంతికొడు కడిగెను
ప్రియవచనదానములయందు శ్రేష్ఠమేది, యనఁగఁ బ్రియవచనం బని యతఁడు తెలిపె.

సీ. విమలపుణ్యేతిహాసము దేనినై ననుఁ,విపులంబుగాఁ జెప్ప వినఁ దలంతు
ననిన ధర్మజుతోడ ననియె భీష్ముఁడు "వత్స!,కరము నుమామహేశ్వరులగోష్ఠి
పుణ్యంబు నొసఁగు నగణ్యంబుగా దాని,వినిపింతు శ్రద్ధగా వినుము ముందు
తత్పూర్వావృత్తంబు తనరారు హేతువు,కృష్ణుండు మున్ను రుక్మిణిని గూడి
గీ. రూపగుణవిక్రముండు నరోపకారి, యుత్తమోత్తముఁ డగుపుత్రి నొకనిఁ గోరి
తపము గావించెఁ దుహినాద్రితటమునందు,మునిజనంబులు సంతోషమునను దేల.

ఉ. ద్వాదశవార్షికవ్రతము వా రొనరించుచు నాహిమాద్రిపై
మోదముతోడుతన్ దఱము భూరిసునిష్ఠ నొనర్చుచుండఁగా
యాదవసింహుఁ జూడఁగ మహాబుషు లెందఱో యేఁగుదేర దా
మోదరుఁ డందఱిన్ బరమపుణ్యనిధానులఁ గొల్చె భక్తితో. 844

ఉ. అంతటిలోనఁ గృష్ణునిముఖాంబుజసుం దొకయగ్ని పుట్టి త
త్రాంతవనంబుఁ గొండలను భస్మమొనర్చిన సర్వభూతముల్
భ్రాంతిని సంపభీతిని గలంగ నతండు క్షణంబులోన నే
యెంతయుఁ దచ్ఛిఖిన్ గడు నదృశ్యమొనర్చెఁ గనంగ వెంట నే. 845

ఆ. పూర్వాభంగి వనము పొల్పారె నలరెను, గిరివరంబు లపుకు కేశవుండు
ఋషుల నడిగెఁ జెప్పుఁ డిది యేమి యన వారు, తెలియఁజెప్ప దేవ! తెలియు మేము.

చ. అన వచియించెఁ గృష్ణుఁ డిటు "లార్యమహాశయులా! యీవనం
బున నొకరాక్షసుండు వరముల్ పడసెన్ మును వాఁడు క్రూరుఁడై
జనులను బాధపెట్టఁగను జంపఁగఁజేయఁగ రాక్షసాధమున్
తనయుని గాంచి వచ్చితిని తత్పరతన్ దప మాచరింపఁగన్. 847

చ. నడపఁ దపోవ్రితంబు వదనంబున నుండి విసిర్గమించె దుం
దుడుకున నాత్మవహ్ని యది తోయజగర్భుని జేర మన్మథున్
గొడుకుగఁ బంపె నాకుఁ దరుకోటుల నగ్గిరులన్ దహించె న
ప్పుడు కడు వహ్ని యాఁపి వనిఁ బొల్పుగ నిల్పితిఁ బూర్వమట్టులన్. 848

క. మీరందఱు మహనీయులు, మీ రెఱుఁగని దేమి కలదు మిగులుజగములన్
మీరు త్రికాలజ్ఞులు నిం, పారఁ బురావృత్త మొకటి పలుకుఁడు ప్రీతిన్." 849

చ. అనిన మహర్షు లిట్లనిరి: "ఆమ్యాఁడ వన్నిటికిన్ పరాత్పరా!
వినుతిజగంబులం దొక యవిశ్రుత మున్నదె నీకు మేము చె
ప్పన దిఁక నేమి యున్న" దన మోదముతో నతఁ డిట్లు పల్కె "నా
జననము మర్త్యయోని నయి సాఁగుటచే వినువాఁడఁ జెప్పుఁడీ." 850

క. అనినన్ వారలు సంతస, మున "నారదుఁ డొకఁడె నుడువఁబోలును సీతో
వినువారము మేమును" నన, వినిపించెను నారదుండు వేడుకమీఱన్. 851

చ. తిరుగుచు నేను నెల్లెడలఁ దీర్థములాడఁగ మున్ను వచ్చి యీ
గిరివరమందుఁ గంటి నొక కేళివనంబును బెక్కుజాతులై
తరువులు గుల్మముల్ లతలు తత్సుమముల్ కడు నందమీయఁగాఁ
వరలఁగఁ గోకిలధ్వనులు వర్తిల నద్భుతనృత్యగానముల్. 852

ఉ. అం దొకస్వర్ణపీఠమున నద్భుతరూపముతో శివుండు నా
నందముతోడఁ దీర్చి సభ నవ్యభుజంగమభూషితాంగుఁడై
సుందరసిద్ధసాధ్యగణశోభ మునీశ్వర భూత సంచయా
నందపరంపరావహమునన్ విలసిల్లు ననంతభంగులన్. 853

ఉ. నేనును జెంత కేగి హరు నిర్మలనిస్తులపాదపద్మస
మ్మానముగాఁగ మ్రొక్కి చనుమానముతో నట నుండ వచ్చె నా
నానదులన్ వహించి రమణన్ వనితామణిరూపముల్ కడున్
తో నరుదెంచి పార్వతి మృదుప్రథితం బగు కేలుదమ్మితో. 854

క. శంకరు కనుయుగ్మంబును, శంక యెఱుంగకయె మాయ సర్వజగంబున్
కింకిరిపడఁ జీకటితోఁ, బంకిల మయ్యెన్ రవీందువర్గము మాసెన్. 855

క. చీకటి చీకటి చీకటి, చీకటి మయమయ్యెసర్వసృష్టియు నంతన్
వ్యాకులపడ లోకంబులు, శ్రీకంఠుఁడు ఫాలనేత్ర శిఖలను విడిచెన్. 756

క. హిమవన్నగ మంతయు నవి, ర్భిమముగ వ్యాపింపఁ దండ్రి కను పీడనటం
చుమ పతిపాదములకు మ్రొక్కి, న్మది నెఱిఁగి శివుఁడు మాన్పఁ గనుమంట లొగిన్. 857

చ. కృపగొని చూచుశర్వు నడిగెన్ సతి మూఁడవకన్ను దెర్వఁగా
నపు డటు మాయఁగాఁ గతము నాతఁడు చెప్పెను "దేవి! నీవు ని
స్తృప జగదాత్మకత్వము విరాజిలునా కనుమాయ నాకు నే
దెపు డగు లోకపంక్తి కి నదే యగుటన్ జగ మంధమాటచే. 858

క. సుందరములు నీచేతుల, నుం దీయక లోక బాధనుం బాపంగా
సుందరి! నామూఁడవకం,టిం దెఱచితి మూసితిని వడిన్ నీ వడలన్. 859

క. అని మందస్మితమునఁ బలి,కిన శివునిం జూచి యడిగెఁ "గృపఁ జెప్పఁగ దే
కనుటకు నాలుగుముఖములు, త్రిణయన! హేతువుల" నన్న దేవికి ననియెన్. 860

సీ. "కలరు సుందోపసుందులు దైత్య లతిదుష్టు,లతిబలాన్వితులు ఘోరాస్త్రిలు నయి
వారిఁ జంప మయుండు నీరేడులోకంబు, లం గలయందంబులన్ దిలవ్రి
మాణంబుఁ గొని చేసె మానిని నొకతెను, నదియె తిలోత్తమ యనఁగఁ బరగె
నా మెను గొనివచ్చి యర్పించె నా కామె, చేసె నంతటఁ బ్రిదక్షిణము నేను

గీ. లలన తిరిగిననాల్గుదిక్కులను నాల్గు, మొగములు వహించి చూచితి ముగుద నామె
దేవకార్యము నెఱవేర్చి తీరు ననుచు, నాఁటినుండియు మొగములు నాల్గు నాకు."

గీ. "నీలకంఠుఁ డనంగ నీ కేలఁ బేరు, వచ్చె" నని యుమ యడుగంగ భవుఁడు చెప్పెఁ
"గాలకూటవిషంబు లోకములు గాల్పఁ,గావ జగముల నెంతయుఁ గనికరమున. 862

గీ. కంఠమునఁ దాల్చుటను నీలకంఠుఁ డనిరి,న" న్ననంగను "నీకుఁ బినాక మేల
ప్రియతమం బయ్యె?" నన్నఁ జెప్పెను శివుండు,"మున్ను గణ్యమహాముని ముదముతోడ.

క. అతినిష్ఠఁ దప మొనర్పఁగ, నతనిశరీరమునఁ బుట్టలవి యేర్పడ నం
దతిశయముగ నొకవేణువు, కుతుకం బొసఁగంగఁ బెరిగె గొప్ప వహింపన్. 864

క. చతురాననుండు వానికిఁ, జతురముగా వర మొసంగె సంతోషమిడెన్
కుతుకమున వేణువుంగొని, యతఁ డంతటఁ జేసె మీదు నాయుధవరముల్. 865

గీ. ఒకటి శార్ఙ్గము విష్ణున కొసఁగె దాని, రెండవది పినాకంబు నాతఁడు నా కొ
సంగె గాండివమును శరాసనము మూఁడవది యతం డుంచుకొనియె నాయది ధరింతు."

చ. అని భవుఁ డిట్లు చెప్ప విని యాయము కోరెను భర్త నిట్లు "వా
హనములు కోటు లుండఁగను నంచితమౌ వృషభంబు నీదువా
హనముగ నేలొకో?" యనిన నాతఁడు చెప్పెను "దేవి! మున్ను నే
ననుపమ మౌతపం బిచట నద్భుతనిష్ఠను జేయుచుండఁగన్. 867

క. గోవులు మేయుచు ముందును, నా వెనుకను జుట్టుఁ జేరి నన్నుఁ గలంపన్
గోవులఁ జూచిరిఁ గోధము,తో వెఁటనె గోగణంబు దుఃఖంబందెన్. 868

చ. కరుణ వహించి దేవతలు కంజజుతోఁ జనుదెంచి గోవులన్
గరమును గావు మంచు నధికం బగుభక్తి వృషంబుఁ గానఁగా
సురుచిరభంగి నిచ్చి ననుఁ జొంపగుగోపతి పేరితోడఁ బి
ల్చిరి ప్రియ మందె నేనును బ్రసిద్ధి దగన్ వృషవాహనుండనై. 869

ఆ. విమలరథమునందుఁ బ్రియకేతనంబుగాఁ, గొన్నవాఁడ దాని నన్నుమిన్న"
యన్నఁ బిదప నడిగె నామె యాతని "దేవ!, ఆశ్మశానవాసివైతి వేల?" 870

సీ. అన శివుం డిట్లనె "సతివ! పూర్వము కూర,భూతంబు లేడ్పింప భువనములను
బ్రహ్మ నన్ బ్రార్థింప వారింప వానిని, ముక్తులు శుచిపదమ్మునఁ దలంచు
విజనశ్మశానపృథ్విని వసియించెద, భూతాళి నాచుట్టు భీతిఁగొలుచు
నటనుండి రక్షింతు నఖిలలోకంబులు, భూతపీడాదులఁ బొందకుండ"

గీ. ననినఁ బార్వతి యిట్లని యడిగె "దేవ!, భూతి పూసికొనం గను బొలుపుమీరఁ
బావభూషలు ధరియింపఁ బరశుధార, ణంబొనర్చు భీతి గొల్పం బనేమి?" 871

సీ. అనిన నీశ్వరుఁ డిట్టు లనియె "దేవీ!లోక, జాలముల్ శీతోష్ణసంభృతములు
వీని రెంటిటిచేత వెలయు సర్వంబును,నొప్పు సౌమ్యాగ్నేయయోగకలిత
మై ప్రపంచం బెల్ల హరి ధరియించును,సౌమ్యయోగంబు నోచాన!నేను
ధరియింతు నాగ్నేయతనువును దానను,లోకభీకరతయే నాకుఁ దగును"

గీ. అన్నఁ బార్వతి "తలదాల్ప నమృతకరుని,హేతు వే" మన్న శివుఁ డనె నిట్లు "దేవి!
మున్ను దక్షాధ్వరవినాశమును నొనర్చు,వేళఁ దొక్కితి సోముని విహ్వలుఁ డయి.

చ. శరణము వేడ నన్నతఁడు జాలిగొనంగని పాప మీతఁ డే
దురితము చేయలే దితనిఁ దొక్కితిఁ గాలను వీనిఁ బ్రేమతో
శిరమునఁ దాల్చు నెంతయును శ్రేయ మటంచును దాల్చినాఁడ నో
తరుణి! దయామయుండఁగద! ధన్యు నొనర్చితి నాశశాంకునిన్." 873

క. ఉను విని వర్ణాశ్రమధ,ర్మములం దెలుపంగఁ గోరె మహనీయు శివున్
శ్రీమ యనుకొన కాతఁడు న,య్యుమ కిట్లని చెప్పెఁ బ్రీతి యొసఁగఁగ సతికిన్.

గీ. "నలువ లోకహితార్థంబు వెలయఁజేసెఁ,జారుముఖబాహువుల మఱి యూరుపదము
లందు బ్రాహ్మణులను క్షత్త్రియవర్ధితుల,వైశ్యశూద్రుల నల్వుర వరుస గాఁగ.

గీ. సంభవస్థానములఁ బట్టి సతి! చతుర్వ్యవధంబు లగు జాతులకుఁ గల్గెఁ దారతమ్య
మరయ షట్కర్మలున్ విప్రు లాచరింతు,శమదమాదులు వారిధర్మములు మిగుల.

గీ. ఆపదలఁ దక్కఁ దక్కినయపుడు వారు,వైశ్యవృత్తికి దిగరాదు వాసశుద్ధి
యతిథిసేవయు నగ్నికార్యాదికంబు,వారు మానంగరా డెట్టివట్టులందు." 877

క. అని చెప్పి నాల్గుజాతుల,వనులును ధర్మములు చెప్పి వరుసగ నాల్గో
ననువమములు నాశ్రమముల,ఘనతను వివరించె గౌరి కౌతుకమందన్. 878

గీ. తవ మనంగను నువవాసధర్మమునఁగ,మఱియు యాయావరు లనంగ మహితధన్య
లైనవైఖానసు లనంగ నఖిలలోక,పూజ్యవాలఖిల్యులఁగూర్చి ముచ్చటించె. 879

సీ. మఱియు శంకరుఁడు నుమకు నిట్లు వచియించె,"వెలయుఁ బ్రవృత్తి నివృత్తి యనఁగ
ద్వివిధధర్మంబులు: ప్రియగృహస్థసమర్హ,మగును ప్రవృత్తి: యత్యంతకాంక్ష
లేక నిత్యంబును నేకాలమున కేది,తగునో ధర్మప్రయుక్తంబు దాని
నుచిత్తవృత్తిని జరుపంగనగు నర్థ,కామంబులను; జూడఁగా నివృత్తి

గీ. ధర్మమూను ముక్తి కగునుద్యమము దాంతి,దయయు వైరాగ్యమున్ సత్యతత్పరతయు
నింద్రియజయంబును ప్రశాంతి యొసఁగఁజేయు,యోగమూనుటయు నివృత్తి నొసఁగు మిగుల.

గీ. అతిథిసేవకు మించినయట్టిపుణ్య,సేవయే లేదు గార్హస్థ్యజీవనమున
సాధ్య మియ్యది కావున సరిగ నిది వ,దాఱుఱె ట్లెక్కఁ డన్యాశ్రమాళిన్న. 881

క. జననీజనకులసేవయు,ననఘుగృహస్థునిప్రధాన మగుసేవనుమీ
వనితకుఁ బతిసేవను మిం,చినసేవయె లేదు దీనిఁ జేసినఁజాలున్. 882

క. జననీజనకులు మృతినం,దిన భర్త గతించినన్ సతీ! వారలకున్
విను సురపితృపూజాతిథి, జనసేవయు బ్రహ్మచర్యసంపద వలయున్. 883

చ. విడుచుచుఁ బంచపర్వములు ప్రీతి నిజాంగనఁ గూడుచున్ గడుం
గడు ఋతుకాలమందునను గాయలు ధాన్యము పక్షు లెల్కలున్
గడుపునకుం దినన్ బ్రియతఁ గాంచుచు జాలిని వానిఁ జంపకే
విడుచుచు సంగముల్ నియతి వీడక యున్నతఁ డందు మోక్షమున్. 884

చ. తలఁపఁగ హింస మానుటయె ధర్మరహస్యము కాని సాధ్వియో!
యిలను బిబీలికాదులను నింకను దోమల పేల నల్లెన
ల్లుల నెవఁ డుండఁగాఁ గలఁ డలోలతఁ జంపక యింత హింసయే?
విలసిలు నెట్లహింస?యన విశ్రుతిఁ జెప్పెద నాలకింపుమీ. 885

ఉ. కేవల మాఁకలిన్ గెలువఁ గ్రిందను రాలినపండ్లో యాకులో
యేవియొ తించు గోవులకు నేమియుఁ గీడు ఘటిల్లనట్లులన్
పావన మైనపాలు గొనుభంగిఁ బనుల్ నెఱవేర్చు బుద్ధి లో
నే విలసిల్లఁజేసి శమ మెంతయు నొందినవా రహింసకుల్. 886

ఉ. కాలముచేత మృత్యువును గాంచెడి జీవులపట్ల నెప్పు డే
లీల నహంకృతిన్ విడిచి లేనిది పోనిది వానిఁ జంపఁగా
మూలము తానె యంచుఁ దలపోయక సర్వముఁ గల్గు దైవపున్
లీల నటించు నెంచునతనిన్ దరిచేరదు హింస యేమియున్. 887

చ. పురుగులు మండుదీపములఁ బోయి పడంగని చచ్చుఁ జేరునే
దురితము దీపముల్ వెలుగఁ దోడ్పడువానిఁ? భూమి దున్నబోఁ
బురుగులు చావవే యఘము పొందునె కర్షకు? నేను జంపితిన్
బురుగుల నన్నభావమును పొందెడువానినె పాప మంటెడిన్. 888

ఆ. ఘోరపాపములకుఁ గోటిపుణ్యములకు,బుద్ధిమూలముండు బుధవరేణ్య
లందుచేత బుద్ధి నందమిఁ గర్తృత్వ,మఘము కల్గ దెవరికైనఁ గాని. 889

శా. "లోలోకంబును జేరఁబోయెదము మాకున్ క్షేమమా నందు రా
జాలాభంబగు నీకుఁ జంపు" మనుచున్ బ్రార్థింపఁగా గోవులన్
వేలన్ వేలను జంపి తద్విధిరమున్ జెల్వారఁ బాటించె మున్
భూలోకంబున రంతిదేవుఁ డతఁడే పొందెన్ మహాలాభమున్. 890

క. పరబలము లెత్తివచ్చిన, నరులన్ వధియించు టరయ నగుఁ బుణ్యద మే
తెఱఁగునను గాదు పాపం, బరయఁగ నని శ్రుతులు చెప్పు నందురు పెద్దల్. 891

క. రణమున మరణముఁ గనుటయు,రణమున మరణింపఁజేత రమ్యాహింసా
గుణము లని యందు పెద్దలు,ననుమాత్రము వలదు సంశయం బది యిందున్. 892

గీ. క్రూరమృగముల వేఁటాడి ఘోరభయము,ప్రజల కుడుపుట రాజధర్మంబు దాన
రాజులకు స్వర్గమగును నారాజవరుల,చేతఁ జచ్చినమృగములుఁ జెందును దివి. 893

క. దండింపఁ దగివవానిని,దండింపమి దగనివాని దండించుటయున్
రెండును హింసలె యగు వి,ప్రుం డందఁగ దండనంబు పోల దహింసన్.

గీ. శ్రుతివిహితహింస హింసగా దతిశయమగు,పుణ్యసంపాదకం బని బుధులు పలుక
సంశయించుట యజ్ఞానజనక మగును,గానఁ గ్రతుహింస పాపంబు కాదు కాదు."

క. అన విని పార్వతి యడిగెను,జనజీవనవిధముఁ దెలుప శంకరుఁ డిట్టుల్
వినిపించెఁ "గర్మభూమిగ,వినుతమ్ము ధరిత్రి దీనివిధ మెఱిఁగింతున్. 896

చ. ఇది సుఖదుఃఖపున్ నిలయ మిందు సుఖంబులు విత్తసాధ్యముల్
ముదముగ ధర్మకామములు పొందఁగ విత్తము ముఖ్యమౌను న
య్యది గడియింప విద్యయును నంచితవర్తకకర్షకత్వముల్
మొదవులపాఁడిసేఁతయును ముఖ్యము లంచితసాధనంబులౌ. 897

చ. ధనములు కూర్చి సౌఖ్యముల సంతసమందుట ధర్మమూను నే
యనువున నన్యదారల ధనాదులఁ గోరకయుండి దేవతా
జనపితృవర్గతృప్తిని నొసంగుచు మిక్కిలి యాతిథేయతృ
ప్తిని గడుఁ గూర్చు టెల్లరికిఁ బృథ్విని నౌను బ్రిధానధర్మముల్. 898

ఆ. అన్నఁ గర్మవిధము నాకర్మపరిపాక,విధముఁ దెలుపు మనియె వినయమునను
సగజ యామె మాట లాలించి శివుఁ డిట్లు,చెప్పఁదొడఁగెఁ బ్రీతి చెంగలింప, 899

సీ. తమతమధర్మముల్ తప్పక యొనరించి,నట్టివారలు పోదు రమరపురికి
నచ్చటఁ జిరకాల మంది సౌఖ్యంబులు,పూర్వజన్మంబునఁ బొందినట్టి
కులమున జనియించి సలలితవృద్ధిని,గాంచి దేవాంశను గందు వారు
తూల రాపదలను తుల్లరు సంపదన్, బంధుజనంబులప్రీతి గందు

గీ. దీనజనబంధులై యథానూనశక్తి,వారిఁబోల్చుచుఁ గోపతాపములు లేక
యార్యపూజితులై కీర్తి నందఁగందు,దైవతాంశను గల్గునుత్తములు జగతి. 900

ఉ. కొందఱు సంపదల్ కనఁగఁ గొందఱు లేమిని గుందువార లో
సుందరి! చెప్పెదన్ వినుము సొంపుగఁ బూర్వభవనంబునందు నా
నందముతోడ దీనులకు న్యాయసమార్జితవిత్త మిచ్చువా
రుం దినకేమి తా మిడ కొరుల్ తము వేఁడిన లోభులే సుమా. 901

ఉ. కొందటిపైని గోవమును గొందటిపై ననురాగ ముండెనే
యిందుముఖీ! కనన్ విధికి? నెవ్వరికర్మఫలంబు వారి కే
చందముతోడ నెయ్యెడ నొసంగుటయో యెఱుఁగంగనోపి యా
చందముతోడ నవ్వుడె యొసంగుట వేళకుఁ దక్క నీశ్వరీ! 902

చ. ధనము సమస్తముండి బహుధా తిని కట్టక యుండువార లో
వనజదళాయతాక్షి! తమ పాగ్భవమందు మనస్సు లేక యె
వ్వనిబలవంతమో భయమొ బాధయొ హేతువుగాఁగ దానమి
చ్చినమహనీయు లౌదురు పగిసిద్ధినొ పేరునకో తలంపఁగన్. 903

గీ. పేదలయ్యును దా మెంతో పిలిచి యితరు, లఖిలభోగంబు లందింప నలరువారు
పూర్వభవమునఁ బెట్టకపోయినను ని, రంతరముఁ బెట్టఁగోరుచు నలరువారు. 904

మ. శ్రమలేకుండఁగ సంపదల్ గొనెడివారల్ పూర్వజన్మంబునన్
శ్రమఁ బిల్వంగని యర్థులన్ మిగుల చానం బిచ్చియున్నట్టివా
రు మహాయత్నమునన్ ధనంబు గను వారున్ బూర్వజన్మంబునన్
శ్రమ నర్థుల్ తముఁ గోర నిచ్చినజనవ్రాతంబు లబ్బాననా! 905

గీ. ముష్టి కిల్లుల్లు తిరిగినఁ బొమ్మ పొమ్మ,టంచుఁ దోలంగఁ బడువార లతివ! మున్ను
నర్థులను దిగిప్పి తుదకుఁ బొమ్మన్నవారు.పరములుబ్ధాగ్రగణ్య లోభామ! వినుము. 906

ఆ. లేమిఁ గుంది కుంది లేము! తుట్టతుదకు, ధనికు లైనవారు వెనుకటిభవ
మునను బిచ్చమిడక మొదట నంత్యంబున, దాన మాచరించి తనరువారు. 907

గీ. భోగములు కల్గి యనుభవంబును గనకయె,రోగముల బ్రుగ్గువారలు రోగు లగుచుఁ
బాగ్భవంబునఁ జచ్చెడువఱకు నీక, యంత్యమున దానమిచ్చినయట్టివారు. 908

ఉ. అందముచందమున్ గలిగినట్టిజనంబులు పాగ్భవంబునన్
సుందరి! మాంసభోజనము చూడనివారు కురూపులైనవా
రందము లేనివారి నపహాసము చేసినవారు పూర్వ మా
కిందటిజన్మలో నిజసఖీప్రియుఁడే సుభగుండు నీజనిన్. 909

గీ. విద్య కలిగియుఁ గడునిఱుపేదయైన, వాఁడు మును జ్ఞానమును గన్నవాఁడె కాని
దానధర్మము చేయఁడు కాని కూడ, నందుచే నిట్టిజన్మంబు నందవలసె. 910

ఆ. బుద్ధి లేనివాఁడు పొందినసంపద,యది పురాభవమున నజ్ఞుఁడయ్యు
దీనజనుల మిగుల దీక్షఁ దన్వినఫల,మింగితజ్ఞత గన కెంతమాత్ర. 911

ఉ. పావనసద్గురూత్తముని భక్తిని గొల్చినఁ బూర్వజన్మ మే
ధావి యగున్ నరుం డిపుడు తా వినినంతనె నేర్చు విద్యలన్;
పో విడువంగ నేర్చి గురుబోధను గర్వముతోఁ జెలంగుదు
ర్భావున కీజనిన్ జదువువచ్చుట యుండదు చూడ నెంతయున్. 912

చ. చక్కనిచుక్క భార్యయయి సర్వధనంబులు భోగముల్ కడున్
మిక్కిలియై సుపుత్త్రులు జనించి విధేయులు విజ్ఞులై మనన్
నిక్కముగా నతండు మును నిర్మలశౌచము సత్యమున్ గృపన్
మిక్కిలి గాంచి దానము లమేయము పాత్రుల కిచ్చియుండెడిన్. 913

ఆ. ఆలు వినదు చెప్పినట్టిమాటను బుత్త్రు, లంతె లేమి రుజలవంత మెండు
వాఁడు మున్ను లోభి పాపి నాస్తికుఁడును, గోధి సుజనబాధకుండు కరము. 914

సీ గతజన్మమున నన్యకాంతయొప్పునఁ జిక్క,చూచుచుఁ జెఱిపఁగాఁ జూచునాతఁ
డీజన్మమున గుడ్డియై జనించును లేక, నేత్రరోగార్తుఁడై నీచతఁ గను
కఠినవాక్యంబుల గతజన్మమున శిష్టు, నొప్పింప నిపుడు కనున్ నితాంత
కర్ణరోగంబుల గతభవంబున విషం, బితరులకును బెట్టి యిప్పుడగును

గీ. నుదరరోగార్తుఁ డగుఁ గుష్ఠు నొందినతఁడు, గతభవంబున బంధనాఘాతములను
నన్యరూపంబుఁ జెడఁగొట్టినట్టివాఁడు, వంగు విపు డన్యకాల్ విఱువంగ మున్ను.

క. గతజన్మంబునఁ గన్యను, బతిగలసతిఁ గూడినతఁడు బంధురకామ
స్థితుఁడై మహిషిన్ తురగిన్, మతి లే కావును రమించుమందాత్మ లిటన్. 916

గీ. బ్రతికియున్నంతకాలంబు బహుగతులను, గోశరోగముచేతనో కోటిగతుల
నశ్మరినొ శర్కరనొ బాధనందుచుండ్రు,శోషి యిప్పుడు మున్ మాంసచోరుఁ డగును.

గీ. చర్మరోగముల్ కంతలు చాలఁ గలిగి, యిపుడు బాధలుపడువార లపుడు క్రొవ్వి
సాధుజనులను బాధించి చచ్చినారు, పాదరోగులు తన్నినవారు శుచుల. 918

క. కారణము లేక జీవుల, దారుణముగ బాధపెట్టి తమవేడుకకై
ధారుణిఁ బుట్టినవా రతి, సారాదికరోగబాధ శ్రమపడువారల్. 919

ఉ. తక్కువ తూఁచి పొల్లులను ధాన్యములం గలుపంగ నేర్చి తా
మెక్కువలాభముం గనినహీనులు పూర్వభవంబునందుఁ దా
మిక్కుడ గూని గుజ్జులయి యెంతయు దుఃఖముఁ గాంచుచుండువా
రక్కుడ సాధువంచకులె యీదురు వెట్టులు పిచ్చివా రిటన్. 920

మ. గతజన్మన్ బితృకార్యదూరులు శిశుఘ్నుల్కూరు లీజన్మ సం
తతిలేనట్టిజనుల్ నపుంసకులు మున్ దాత్కాలికోద్యోకులై
క్షితిలో బుద్ధిదయావిహీనతఁ దిరిక్చేదంబు గావించువా
రతివా! యెద్దును బట్టువారు రతికార్యస్ఫారవిఘ్నప్రియుల్. 921

మ. గతజన్మంబున భర్తృవంచనను రూక్షల్ గూర్చుకాంతల్ సమం
చితనైపుణ్యముతోడ నన్యపతులన్ శృంగారకృత్యంబులన్
మతిపోఁగొట్టి హరించుకాంతలు మహిన్ వైధవ్యముం గాంతు రి దు
ర్మతులున్ గర్వులు పూర్వమం దిపుడు జన్మంగందు రైన్మాత్మలై. 922

ఉ. ఉన్నతవంశమందుఁ గనియున్ జననంబును నీచసేవలో
మన్ననలేక బాధవడుమానవులే గతజన్మమందు గ
ర్వోన్నతిఁ గ్రిందివారలను నోర్వక తిట్టియుఁ గొట్టినట్టివా
రెన్నఁడు తా మహాంకృతిని నెంతయుఁ గాంచినవారు చూడఁగన్. 923

చ. కనకయె దర్శనంబు నధికారులగుమ్మములందు మ్రిగ్గుచున్
గినుకను సేవకుల్ పొడువ ఖిన్నత నందెడివారు మున్నుఁ గాం
చినఘనభోగలంపటతఁ జేరఁగనీయక మాననీయులన్
వినయవిహీనులై శ్రిమలఁ బెట్టినయట్టినికృష్టమానవుల్. 924

చ. తమతమబంధువర్గమును దా మొకసారిగఁ జచ్చువారు పూ
ర్వము నరహత్య లెన్నో యొకపట్టునఁ జేసినవారు సర్వన
ష్టము గనువారు మున్ను తమసన్నిధి దాఁచినయాధనం బన
త్యములను బల్కి లుబ్ధతను దాఁచినవారల కీనివారలే. 925

ఉ. ఇప్పుడు చెప్పినట్టిజను లెల్లరు నానరకంబు లందియే
తప్పక శిక్షలం గని యథానిజపాపచయంబుఁబట్టి యీ
యొప్పున భూమిఁ బుట్టి ఫలమొందుదు రాయఘురాజికింకఁ దా
మిప్పటిపాపముల్ కుడుతు రింక భవిష్యజనిన్ సమస్తమున్. 926

ఉ. ఇప్పటితప్పిదంబునకు నిక్కడనే నృపదండనంబు గా
దెప్పటితప్పిదంబునకొ యిప్పు డగున్ నృపదండనంబు నీ
తప్పిద మెప్పుడో ఫలముఁ దాఁ గుడుపున్ భవితవ్యమందు నే
తప్పున కైనఁగాని నృపదండమునన్ యమదండ మీఁగెడున్. 927

గీ. తప్పుచేసినవానికి దండనము వి,ధింపనినృపుండు నిర్దోషిఁ దెచ్చి దోషి
యనుతలంపున శిక్షించునతఁడు కూడఁ, బడకమానరు యమబాధ బహువిధముల.

చ. పురుషు లొనర్చుకర్మఫలముల్ విధిగా ననుభోక్త మైనచే
నరులను వీడు నియ్యవి యనంబడుఁ గామకృతంబు లియ్యె వె
వ్వారి నిల వీడ వింకఁ దలఁపంగ నకామకృతంబు లవ్వి చె
చ్చెరఁ దొలఁగించుకో నగును జేసి జపంబులొ దానధర్మమో. 929

క. ప్రాయశ్చిత్తాదికమును, నీయవియే తొలఁగుఁగాని యెవ్వియు నింకన్
బాయవు నరు ననుభవ, మే యయినంగాని తప్ప వివి యెవ్వరికిన్. 930

ఉ. పుణ్యము లెన్నొ చేసి నరపుంగవుఁ డందును స్వర్గసౌఖ్యముల్
పుణ్యము లల్పమైనయెడఁ బుట్టు నరుండగ జీవి తానె యా
పుణ్యఫలంబులన్ దివిని బొల్పుగఁ గాంచి క్షయింప నవ్వి యా
పుణ్యమహీస్థలిన్ జననముం గని మానుషభోగముల్ కనున్. 931

క. గ్రహచారము కారణముగ, నిహమున నరుఁ డాచరించు నెన్నేనికృతుల్
గ్రహములు కా వతఁడే ఫల,మహహా! కుడువంగవలయు నయి కర్త యిలన్. 932

చ. స్థిరము తలంప నాత్మ్నుఁడగు దేహ మశాశ్వతమాను దేహమే
పరిపరిభఁగులన్ వికృతిపట్టుచున్ ముదిమిన్ రుజావళిన్
కరము నసహ్యమైనపరిణామము నందినదాని వీడి యా
పరముఁడు పోవుటే మృతిగఁ బల్కుదు రాత్మకు లేవు నాశముల్. 933

చ. చెడినశరీరమున్ విడిచి జీవుఁడు నూత్నశరీరమంది యా
పుడమిని మాతృగర్భగతభూరివిషాదము లంది యంది తాఁ
బడుటయె జన్మముందు పరిపాటి నిటుల్ జని మృత్యుబాధ లే
ర్పడుచునె యుండు ముక్తగనువానికిఁ దక్కఁగ నన్యజీవులన్. 934

ఉ. కాలము దేహమున్ జెఱచుఁగాని వినాశ మొసంగఁజాల దే
లీలను నాత్మకున్ దనువులే యిటు కొంచెము ముందు వెన్కలన్
నేలను గూలుఁ బూర్వకృతనీచపుఁగర్మలఁబట్టి దీననే
బాలురు వృద్ధులున్ యువకవర్గము కూలుచు నుందురికర్మలన్. 935

ఉ. ఆయువు వృద్ధిచేసికొననౌనె యనన్ క్షమచేఁ గృపన్ సదా
ప్రేయసి! శౌచియై గురుల పెద్దల సేవలఁ దప్పకుండఁగా
నాయువు వృద్ధియౌను గన నావ్యతిరేకగుణంబు లందుచో
నాయువు క్షీణమౌను నివి యన్నియుఁ బూర్వకృతంబుచే నగున్. 936

చ. తపమున బ్రహ్మచర్యమున దాంతిని నేరసయోగ మందియో
నిపుణముగా వ్రతంబులను నిల్చియె యాయువు పెంచుకోనగున్
విపులదురాశ శక్తికిని వేయునిధంబుల మించుకార్యమం
దెపుడు నకాలభోజనము యెక్కువభుక్తియె తీయు నాయువున్. 937

క. ఆయువు పెరిఁగెడివనులనె, చేయును గతమందుఁ బుణ్యపురుషుం డగువాఁ
డాయువు తఱిగెడివనులనె, చేయును గతముం దఘూళిఁ జేసినయతఁడే. 938

క. చిరసుఖము లంది దివి నీ,ధరణిఁ జిరాయువును గందు తగఁ బుణ్యాత్ముల్
నగకగతు లితరులయి యీ,ధర నల్పాయువును గందు తరుణి! యఘాత్ముల్. 939

చ. పురుషుఁ డనంగ స్త్రీ యన నపుంసకుఁ డన్న విభేద మేమియున్
బరగదు తత్త్వమందు నిది వచ్చు నహంకృతిఁ బూర్వకర్మచే
నరయఁగఁ గర్త కాఁడు కృతు లన్నిటి కాత్ముఁడు చూడ మూఁడునై
పరగుగుణంబు లౌను దలఁపంగను గర్తలు నిక్కువంబుగన్. 940

చ. పరగుచు దేహమందుఁ గడు వాతము పిత్తము శ్లేష్మమున్ నిరం
తరమును బాధపెట్టు నటు తాము గుణంబులె యాత్మఁ బట్టి చె
చ్చెర నొనరింపఁజేయును నశేషకృతుల్ బహుధావికారముల్
కరమును గల్గఁజేయు నవె కర్తలు కాఁడతఁ డెంతమాత్రమున్. 941

చ. అమరత నట్లె మర్త్యనిరయత్వము లిచ్చుగుణత్రియంబులే
క్రమముగ నిర్గుణత్వమతి కల్గఁగఁజేయును మోక్షలక్ష్మి క
ర్మములను బట్టియే యగును మంచియుఁ జెడ్డయుఁ గొన్నికొన్ని క
ర్మములు శ్రమం బొసంగినను మంచిఫలంబునె యిచ్చు నెట్లనన్. 942

చ. పిత సుతులన్ గురుండు కృప పేర్మిని శిష్యుల వైద్యవేత్త లం
చితముగ రోగులన్ బహుళచేష్టలచే విసివించి బాధపె
ట్టితిమనుకొన్న నయ్యవి కడిందిసుకృత్యములై ఫలించుఁ గాం
త! తగ నరుండు శ్రేష్ఠుఁడు శ్రుతంబున నొఁ బశు వద్ది లేనిచో. 943

చ. తమము కనంబడున్ ధరణిఁ దన్విరొ! శార్వర దేహజంబులై
క్రమముగఁ బాయు నయ్యవియుఁ గాంతరొ! తేజమునన్ శ్రుతంబునన్
తమము ద్వితీయమున్ దొలఁప ధాతముఖంబున వెల్వడెన్ శ్రుతుల్
తమి శ్రుతులన్ దదంగములఁ దద్దత బుద్ధి కలంక దేఱెడిన్. 944

శా. కామక్రోధమదాదిదుర్గుణతతుల్ కాంచున్ వినాశంబు నా
వ్యోమంబందునఁ జేరు మేఘములు పాయున్ వాయుసంఘర్ష చే
నేమాడ్కిన్ శ్రుతసంచయంబునను నట్లే కావునన్ భూమిపై
శ్రీమంతుల్ శ్రుతవంతు లెక్కుడు నరశ్రేణిన్ సురాళ్వట్టులన్. 945

గీ. ఇచ్చు శ్రుతము పరిజ్ఞాన మెంతయైన, నల్ప మేయైన నదియె యనంతల్పఫలము
నిచ్చు శ్రుతహీను సుకృతంబు నెంతయైన,నల్పఫలమును మాత్ర మే యది యొసంగు.

క. మరణించి వెంటనే యీ, ధరణిని జన్మించి పూర్వదైహికములసం
స్మరణము గల్గిన జాతి,స్మరుఁ డందు నశించు నట్టిశక్తి వయసునన్. 947

క. కన నాస్తికు లెంతు పున,ర్జననము లేదనుచు వారు జాతిస్మరులన్
గనుఁగొన్న నమ్మఁగలుగుదు, రనుపమడనిమ్మృతు లసంఖ్య మని జీవులకున్. 948

క. మరణించె నని శ్మశానము,వఱకును గొనిపోవ శవము ప్రాణము గనుటన్
తరుణీ! యొకొక్కచోటను, జరగుట సంభవము దానిసంగతి వినుమీ. 949

క. పొరవడ రించుక యమకిం,కరు లైనను నెపుడొ యొకనిఁ గా నింకొకనిన్
త్వరఁ గొనిపోవఁగ యముఁ డా,దరమున వెనుకకును బంపఁదనరుట కలుగున్. 950

గీ. కల లనంగ నిదాగ్రముదిగ్రతులమనస్సు,లొనరఁ బడసెడుచేష్టలు కన నొకపుడు
భావిచేష్టలు నౌ నందువలనఁ గలలు,సూచితములందు భావి నౌ శుభ మశుభము.

ఉ. దైవము లేక పౌరుషము తథ్యముగా ఫల మిచ్చు నేది సం
భావన నందు వేమొ తలఁపంగను దైవము కర్మ చేయునా?
దేవి! పురాకృతంబయిన దే కను నిప్పుడు దైవనామమున్
పావసవర్తమానకృషి పౌరుషనామము గాంచు నోచెలీ! 952

చ. నరుఁ డొనరించునట్టికృషి నాతి! యగున్ బురుషప్రయత్న మ
బ్బురములు వర్ష వాయువులు పోలును దైవమనంగఁ దగ్వ్యుటల్
కరము మథించుటల్ జలముఁ గంటకు నిప్పును బుట్టఁజేయుఁగాఁ
బురుషుని యత్నముల్ ఫలము పొందఁగఁజాలుట దైవయోగమా. 953

క. భువిఁ గర్మఫలావాప్తికిఁ,బువుఁబోఁడీ! దైవయత్నములు హేతువులా
పగ్వివిమలయత్న మొనర్పఁగ, నవు దైవము సాయ మెప్పుడరవిందాక్షీ! 954

చ. అరయఁగ గర్భమం దెటుల నాత్ముఁడు చొచ్చునటన్నఁ జెప్పెదన్
సురతము బీజ మసగ్రమును సొంపుగ దైవము నాల్గు హేతువుల్
తరుణి! యహంకృతిన్ భవమె తా నెఱుగంగనట్టియాత్ముఁ డ
చ్చెరువుగఁ బుట్టు వన్ చెరను జేరి పడున్ బహుయాతనల్ సతీ! 955

క. కని జాతిస్మరణంబును, మును మానవు లుత్తమతను బుణ్యక్రియలే
యొనరించి స్వర్గలోకం, బునకుం జనుచుండి యచటఁ బొలుపుంగనఁగన్. 956

క. జనసంఖ్య యచటఁ బెరుగఁగ, ననిమిషు లార్తి వహించి యజుఁ బ్రార్థింపన్
మును జనుల కున్న యెఱుకను, వనజజుఁడు తొలంగఁజేసి బహువిధములునౌ. 957

క. కామక్రోధాద్యగుణ,స్తోమములను వృద్ధిచేయ దురితాకరులై
నేమముల విడిచి నిరయం,బే మనుజులు పొందుచుండి రెల్లరు నంతన్. 958

క. జనసంఖ్య యచటఁ బెరుగఁగ, వనజజుఁ డిది కా దటంచుఁ బ్రజ లీయెఱుకన్
కనునటులు శాస్త్రమూలం,బునఁ గాననియట్టు లన్యమునఁ దాఁ జేసెన్. 959

చ. అరయఁ బునర్భవంబు కలచా? మఱి లేద? యటన్న దాని ని
ర్ణరులె స్ఫుటంబుగా నెఱుఁగఁజాలరటన్నను మర్త్యులందు నె
వ్వరును నెఱుంగరంచు నతివా! వచియింపఁగ నేల? నిత్యసుం
దరబహువేదవాక్యములు తా మెద నెంతయు విశ్వసించుచున్. 960

క. తెలివందినధీమంతులు, సులభముగ గ్రహింపఁగలరు సుమ్మిది యన్యుల్
తలకిందుతప మొనర్చినఁ, దెలియఁగలే రొరులు మిగులఁ దెలిపినఁగానీ. 961

క. "చనిపోయినజను లేయే, యనువులఁ జేరంగఁగందు రీ యము నాతం డీ
జనుల నెటు శిక్ష చేయును, వినిపింపు" మనంగ శివుఁడు ప్రియ కిట్లనియెన్. 962

క. యమకింకరు లాయుర్దా,యము మూఁడినవారిఁ బట్టి యవ్వారిశరీ
రములను వెడలింతురు జీ,వములను మాయాశరీరవశ మొనరింపన్. 963

క. ఆమాయాదేహములన్, భీమముగాఁ గొనుచుఁ బోయి ప్రియముగ యము దా
సామాన్యంబున నాతని, ధామంబున నిలుపుచుందు రీ తగినవిధమునన్. 964

గీ. మృదువయి సుగంధభరితమౌ మేలిదారిఁ, బుణ్యవంతుల నిర్బాధముగను మధ్య
తరమువారిని బాపుల దండనమున, ముఱికిదారులఁ గొనుచుఁ బోవుదురు భటులు.

ఉ. ఆదర మంత చూపి ప్రియమారఁగఁ బుణ్యుల స్వర్గలోకసం
పాదులఁ బంపు మర్త్యతను వర్తులఁజేయుచు మధ్యవర్తులన్
స్వాదుతఁ జూపి పంపు నఘసంయుతులన్ గడు భర్జనంబులన్
ఖేదుల దుస్థితిం బడునికృష్టులకున్ నిరయం బొసంగుచున్. 966

సీ. భువికిందఁ గలదు రౌరవ మింకఁ గిందమ, హారౌరవము దాని కవతలగను
కంటకావనము తత్కంటక కావల, నగ్నికుండం బనునట్టిదియును
దాని కావల భీతిదంబయి పంచక,ష్టంబన నిరయపంచకము గలదు
ఒకదానికంటె నింకొకటి భీకరమగు, నఘవితానముఁ బట్టి యవియుఁ గలుగు

గీ. మంటలను దోచి ఖండించి మాంసములను, బంధనమునఁ దాడనమున బాధపెట్ట
భటులు కుక్కలుకఱచురాబందులొడలఁ,బొడుచుఁ దొలుచురక్తంబులన్ బురుగులెన్నో.

క. విన లేవు నీవు చెప్పఁగ, వనితా! నేఁ జాలినన్ గృపాహీనత దు
ర్మనుజుల యమభటు లిడుమా, తనలన్ బాపాళి పోవుదాఁకన్ మిగులన్. 968

గీ. చెప్పలేనన్నియాతనల్ చెంది చెంది,పాపనాశనమైనంత వరుసఁ గీట
పక్షిమృగనరజన్మముల్ పడయఁగలరు, కాఁగి యిను మకలుషత నెగడినయట్లు.

చ. పరగును మూఁడురీతులను బాపము మానసవాచికంబులున్
మఱియును గాయికం బనఁగ మానిని! యన్యధనాశ ప్రీతి యా
దురితములం దధర్మమున దోషములం దధికంబు వీని నం
దురు సతి! మానసంబు లతిదూష్యము లైనయఘంబులం చిలన్. 970

ఉ. దారుణ భాషణంబు ననృతంబును వాచికదోషముల్ కడున్
దారుణబంధనంబు వధ తామస మైనయభక్ష్యభక్షణ
ప్రీకృత యన్యనారీ గపగూడుటయున్ మఱి మద్యపానమున్
ఘోరము లౌనఘంబు లివిగో యివి కాయికపాపముల్ సఖీ! 971

గీ. మద్యపానపాపముకంటె మహిని వేఱె, పాప మేలేదు; ఆరోగ్యభంగ మగుఁటె
కాదు నిందయు నింద యే కాదు ప్రాణ, సంకటము ఘోరనరకవాసము లొసంగు.

గీ. పాపములయందుఁ గాయికపాప మధిక, మందుఁ బానము చాల భయంకరంబు
మద్యపానము చేయనిమానవుండె, దేవత యతండు శ్రీయును దేజ మందు. 973

సీ. పొలుచును సుకృతంబు మూఁడువిధంబుల, నౌపరమిక మన నాద్య మరయ
నిరుపకరణ సోపకరణంబు లనునవి, మఱిరెండువిధములు మహి నెసంగు
పాపవర్జన మగు నౌపరమిక మనఁ, బరలోకభయమును బాపభీతి
కలిగినమాత్రి నీగతిసుకృతము గల్గు, శ్రుతమున వృద్ధశుశ్రూషవలన

గీ. ధృతిని నింద్రియజయమున దీని నంద, వచ్చు దీనినె యము మందు ప్రడసి దీని
నతిసునాయాసముగఁ బొందనగును సుగతి, సందియం బొకయింత లే దిందువదన!

ఆ. నిరుపకరణ మనఁగ నియమంబు శౌచస, త్యముల శాంతి దాంతి యార్జవముల
సువ్రితోపవాససుబ్రహ్మచర్యంబు, సంపుటి యగుగుణచయముసుమ్ము. 975

సీ. ద్వివిధమై శౌచంబు వెలయు నాభ్యంతర, బాహ్యంబులై యది పరగుచుండు
నాభ్యంతరం బన నగు హృదయసుకృత,నుంగశోధనము నాహారశుద్ధి
బాహ్యశౌచం బనఁ బరగును; సత్యంబు. కన్నది విన్నది కన్నయట్లు
విన్నయట్లును బల్కువిధము; శాంతియనంగ,బుద్ధీంద్రియాదులఁ బొరి నణఁచట

గీ. దాంతి యనఁగఁ గర్మేంద్రియతతిని యోగ్య, పథమునందున నడపుట పరగు నార్జ
వం బనఁగఁ గుటిలత్వంబు పడయకునికిఁ, పరగు వ్రితమనఁగా మంచిపనిని దీక్ష.

గీ. అశననిగ్రహ ముపవాస మాను గనఁగ, బ్రహ్మచర్యంబు మన్మథభ్రమను గనమి
తీర్థసంసేవ నియమమాఁ దీర్థములను, నబ్ధిసంగమమును గనునదియె మేలు. 977

గీ. పరమతీర్థము లందు రోపద్మనయన!, సుహితమునివర్యపదపద్మమానసీయ
దేశములు నబ్ధిసంగమ దేశములును, దీపితాన్యోన్యసంగమ దేశములును. 978

చ. తెలియ సముద్రమౌఁ బరుతీర్థము, సంయమివర్యపాదముల్
మెలఁగెడిచోటులున్ మఱి యమేయము వారు స్తుతించుచోటులున్
వెలి శుచియై చొరందగును వీనిని వెల్వడి తీర్థముల్ కడున్
జలువఁగనౌను విప్రులకుఁ జక్కనిభోజనతృప్తి దక్షిణల్. 979

ఆ. ఎంతదూరతీర్థ మేఁగి సేవించిన, నంతకంతఫలమె యగునటందు
తీర్థసేవలోన దేహశ్రమంబున, నధికఫలము కలుగు నందు బుధులు. 980

చ. పరగఁగఁ జేసి దానముల వైదికపైతృకపుణ్యకర్మలన్
సురుచిరమౌధనంబులును సొమ్ములు ధాన్యములన్ గృహస్థు లా
నరుల కొసంగ సోపకరణం బనుపుణ్య మగున్ సమంచితా
దరమునఁ జేయుదానము శతప్రథితాధికపుణ్యదం బగున్. 981

ఉ. న్యాయసమార్జితం బయినయట్టిధనంబును వేదవేత్తయై
ప్రియము శీలమున్ సుగుణవర్గముఁ గల్గినవిప్రుఁ జూచి యా
ప్యాయముతోడ దేశమును బాత్రము కాలము నెంచి యాత్మఖున్
శ్రేయము గాఁగ నిచ్చుఁ బ్రసిద్ధమనోహరపుణ్యదానమౌ. 983

గీ. తనదుశక్తికి మించినదాన ముత్త, మంబు తనశక్తికొలఁది దానంబు మధ్య
మంబు శక్తికిఁ దక్కువ మహి నొసఁగుట,యధమమందురు దానంబులందు బుధులు.

క. తన కుత్తమ మని కడుఁ దోఁచినవస్తువు నర్థి కాంక్ష చెందినదానిన్
విను దైవికపైతృకముల, జనుఁ డిచ్చిన మేలిఫలము సంపాదించున్. 984

ఆ. ఎంతదానమైన నిచ్చినపిమ్మట, వంతగన్నఁ దా నె ప్రస్తుతింపఁ
దానొసర్చినట్టి దానంబునే ఫల,మంతరించుఁ బాప మగును మిగుల. 985

క. జల మన్నము దానంబుల, నలఘుఫలప్రదము లందు రవి యెల్లరికిన్
వలయునవి ప్రాణచయమును, నిలుపుకొనఁగ జీవలోకనిచయంబునకున్. 986

క. కాంచన మగ్ని యనంబడుఁ,గాంచనదానంబు సర్వకామప్రదమౌ
నంచితగోదానంబు ను,దంచితనాకంబు నొసఁగుఁ దప్పక వినుమీ. 987

ఆ. కపిలగోవు నీయఁగలిగినమహనీయుఁ, డధికపాత్రునకును నరయ నిరువ
దొక్కతరమువారి నుద్ధరింపఁగనోపు, స్వర్గలోకసుఖ మొసంగుఁ జిరము. 988

క. భూదాన మల్లె కడు శ్రే,యోదాయక మది యొసంగనోపనిఫలమే
లేదు తొలంగనితమమే, లే దాదానంబువలన లీలగఁ దరుణీ! 989

క. కన్యాదాన మొనర్చిన,మాన్యుఁడు స్వర్గంబుఁ గనును మహితవిధముగా
నన్యులు పితృదేవతలును, గన్యాదాతకును నీయఁగందు శుభంబుల్. 990

సీ. పాత్రిత గలశిష్యవరులకుఁ జేయువి,ద్యాదాన మిచ్చు నవ్యయపదంబు
తగినదక్షిణ యిచ్చి తగుపేదలకు విద్య, చెప్పించుటయు నట్టిశ్రేయ మొసఁగుఁ
దిలలు దానముచేయఁ గలుగునగ్నిష్టోమ,ఫలము వస్త్రము లిచ్చుఫలము మిగుల
దీర్ఘాయువు తలంప దీపదానముఫల,మాత్మనైర్మల్యము నట్లె ఛత్త్రి

గీ. దానమునఁ బాయుఁ బీడలు దాసజనమునొసఁగు,ఫలము కర్మవిముక్తి వ్యసనములను
బాపు నదిని దాఁటించుట బాగుచేయ, దారి తత్ఫల మొసఁగు సంతాన మిలను.

గీ. ఔషధము దానమిచ్చినయట్టివారి, కకు నరోగిత; తెరువరు లైనవారి
కాశ్రియం బీయ దేహసౌఖ్యము లనంత,మగును దేవి! యిట్టివి దాననుగుణము లిల."

క. అన విని పార్వతి యడిగెను, దనకును దెలుపంగ యజ్ఞతతివివరణమున్
వినిపించె నిట్టు లీశ్వరుఁ, డనుపమ మగుశ్రద్ధ వినఁగ నాపార్వతియున్. 993

సీ. "వైదికలౌకికపద్ధితంబు లయి రెండు, విధముల యజ్ఞముల్ వెలయు నందుఁ
గులధర్మనిచయంబు లలి నాచరించి న్యా,యార్జితధనధాన్య మబ్జవదన!
వెచ్చించి ఋత్విక్కు లచ్చంపుమంత్రిముల్,పఠియింప దేవతావరులపీఠి
కొఱకుఁ జేసెడియజ్ఞకోటి వైదికములు, దేవతోత్సవములు పావనముగ

గీ. నృత్యగీతగానాదుల నిఖలధూప,దీపభక్ష్యనివేదన దేవి! చేయు
క్రియలు లౌకికములు నివి రెండు కూడ, మంచిమనసునఁ జేయ నౌ మహితఫలము.

సీ. పైతృకక్రితువుల వచియింతు విను దేవి!,గయ కురుక్షేత్రిము గంగ యధిక
ఫలము లొసంగును పైతృకంబు లొనర్ప,మాఘమాసంబును మఱియు భాద్రి
పదమును ముఖ్యముల్ బహుళపక్షం బమా,వాస్య త్రియోదశి పయి నవమియు
నధికతృప్తిని గూర్చునవి పితరుల కప,రాహ్ణంబె శ్రేష్ఠ మోయంబుజాక్షి!

గీ. దర్భలుఁ గపిలగోవుఘృతంబు తిలలు, పావనంబులు వీనికిఁ బరమశుచిత
శాంత మేకాగ్రితయు నిందు సద్గుణములు,పాయసాపూపముద్గముల్ పరగవలయు.

గీ. శుక్లపక్షము పూర్వాహ్ణశుచివిహీన, యుగ్మదిన జన్మదివసంబు లొప్పవు సఖి!
పైతృకక్రియలకుఁ గన శ్రోత్రియులును,రోగహీనశుద్ధులె సుపాత్రిలు తలంప. 996

గీ. పనికిరారు సగోత్రులు భార్యపోయి, నట్టివారును నన్యకులాగతులును
వస్త్రభోజనములఁ దృప్తిపఱచి భోక్త, లను సదక్షిణముగఁ బంపఁజనును భక్తి.

క. పిండప్రిదానవిధిచే, మెండుగ సంతృప్తి గొందు మేలుగఁ బితరుల్
అండజయాన! యథావిధిఁ, బిండక్రియ చేయ నేనుఁ బ్రీతి వహింతున్." 998

క. అన విని భవాని "దేవా!, చనిపోయినవారు మరల జన్మము గాంచన్
మనుజు లొసంగెడిపిండము,లను గొనువా రెవ్వ?" రన్న లలి శివుఁ డనియెన్. 999

ఉ. "దేవగణంబు లట్లె పితృదేవగణంబులు నుత్తరంబునన్
దేవి! వసించుచుండుఁ బితృదేవత లుందురు దక్షిణంబునన్
పావనహవ్య మా మొదటివర్గమువారికిఁ బోఁగ వ్యమే
పోవుచు నన్యతృప్తిగను భూరిశుభంబు లొసంగఁ గర్తఖున్. 1000

ఉ. కావున శ్రాద్ధకర్మములు కాంతరో! వ్యర్థము కావు వ్యర్థమౌ
నేవిధకర్మ మీజగతి నెందును లే దరవిందలోచనా!
పావనమైనయట్టిపితృవర్గము సర్వసురాసురపూజా
ధీవరయక్షకిన్నర సుధీజన సంతతపూజనీయమౌ. 1001

క. అంతఃకరణపవిత్రత, యెంతయు ముఖ్యంబు కోవమించుక లేమిన్
సంతతమును బ్రియతయు నో, కాంతా! దాన క్రియాళిఁ గడుశుభదములౌ. 1002

సీ. రోగబాధితుల కారోగ్యంబుకోసమై, యౌషధమిచ్చుట యాపదలను
మునిఁగినవారిని బ్రోచుట పుణ్యార్థికుల కొసంగుట తృప్తి భోజ
నాదుల నేదిక్కు- నరయనిమృతులకు, దేహదాహము కడుదీనులకును
దుఃఖితులకు నీగి దుఃఖోపశమనంబు, సామాన్యధర్మముల్ జనుల కెందు

గీ. నైదువిధములు ధర్మంబు లవనియందు, శ్రుతులు స్మృతులును జెప్పినగతులఁ బట్టి
జాతిధర్మము మఱియు దేశజమును గుల, ధర్మగణధర్మములు నాల్గుధర్మములును.

క. ఆపద్ధర్మం బైదవ,దోఁపడఁతి! గ్రహించి వీని నోర్పున నడుపన్
పాపములు తొలఁగు శుభములు, చేపడుఁ దుది ముక్తిలక్ష్మి సిద్ధించుఁ గనన్. 1004

చ. దివిఁ గఁ సౌఖ్యముల్ వినుము దేవి! సుగంధిసుమద్రిమావళీ
భవ మనులేపమై సుధయె భవ్యపుఁదిండిగ మాసిపోనివ
స్రవితతి దుస్తులై కర మెసంగఁగఁ గాంతులు భూషణంబులన్
పవిమలమైతి దంపతు లపారసుఖంబుల నిత్యమందుచున్. 1005

ఉ. అందము మేనులందు హృదయంబుల మెత్తదనంబు సద్గుణం
బెందును వర్తనంబునను నెంతయు శాంతియు రోగహీనతల్
మందున కేయెడన్ జరయు మాంద్యము లేక యనంతనిర్భరా
నందముతోడనే దివమునన్ వసియింతురు పుణ్యు లోసఖీ! 1006

ఆ. ఎట్టివారు సుగతి కేఁగుదురో మఱి, యెట్టివారు కుగతి కేఁగఁగందొ
శ్రద్ధ నీవు వినుము సంగ్రహంబుగఁ జెప్పు,వాఁడ ననుచు భవుఁడు పలికె నిట్లు. 1007

చ. విడువక ధర్మమున్ బ్రిజల వేదనపెట్టక సత్యమున్ సదా
నడపుచుఁ బూజచే గురుజనంబులఁ దన్పుచు సేవచేయుచున్
గడు నతిథివ్రిజంబునకుఁ గాచుచు దీనుల జాలి కల్గి యె
వ్వఁడు చరియించు చుండుఁ గను స్వర్గము నాతఁడు తప్పకుండఁగన్. 1008

ఉ. విప్పిన నోరు బొంకులును భీషణవాక్యములున్ మనస్సులో
నెప్పుడు నన్యభామలపయిన్ బరసంపద నాశ కన్నులం
గప్పెడుగర్వమున్ గలుషకార్యదురాత్మ నితాంతరక్తితోఁ
దప్పులె చేయువారు సతి! తప్పక కాంతురు పాపలోకముల్. 1009

చ. పొలఁతి! త్రివర్గ మిచ్చుసుఖముల్ మఱి దుఃఖములున్ జిరంబు కా
విలకును స్వర్గలోకమున కేఁగుటయున్ బతనంబు నందుటల్
కలుగఁగఁజేయు శాశ్వతసుఖం బొకమోక్ష మె యీయఁజాలెడున్
దెలిసినపండితాగ్రిణులు దేవి! యపేక్ష యొనర్తు రీనికై. 1010

ఉ. పూని గృహస్థధర్మమును పొల్పుగ నీఁగి ఋణంబు లెల్ల వి
జ్ఞానమయవ్రిశాంతిని వనంబులకుం జని సద్గురూక్తమా
ర్గాన గడించి సాంఖ్యమును గాంచి జయంబును ద్వంద్వబుద్ధి ని
ధ్యానపరుండునై శుచిత నాంతరశాంతిని బ్రిహ్మచారియై. 1011

క. లఘుభోజన మొనరించుచు, నఘజాలముఁ బాఱఁదోల్చి యువలికి గురుభ
క్తి ఘనుం డయి విఘ్నంబుల, నఘటితము నొనర్చి మోక్షమందఁగవచ్చున్. 1012

క. నిరతాభ్యాసము కతమునఁ, బరఁగంగా నగును మోక్షభావము నందున్
మరణజరావ్యాధులసం, సరణవిషాదములఁ బాయఁజను శాశ్వతమున్. 1013

గీ. అసమసంసారబాధల విసిగి విసిగి, మది విరక్తి వహించిన మానవుండె
ముక్తి కనుఁ; గాని విసువనిమూఢుఁ డందు,శోకమోహవశుం డయి సుడివడుఁ గడు. 1014

క. చింతావివర్జనంబున, సంతతభూతాస్థిరత్వసమ్యగ్జ్ఞానం
బెంతయుఁ గలిగినఁ దృష్టా,తంతువు తెగఁగోయ మోక్షధర్మము తెలియున్. 1015

చ. ధనము వ్యయంబు కాఁగఁ దనదగ్గఱిబంధువు లస్తమించినన్
మనుజుఁడు దుఃఖమగ్నుఁడగు మాటికి మాటికి నేడ్చు దానికై
కనునది యేమి దుఃఖమునఁ? గష్టసుఖంబులు లాభనష్టముల్
వెనుకను ముందు నుండు నవి వేల్పువిభుండును పొందు వానినిన్. 1016

చ. ధనము లె సర్వ బాధలకుఁ దావలముల్ కనఁ బోగుచేయఁగా
మనుప వ్యయంబొనర్పఁగఁ బ్రిమాదవశంబున నాశనమైనచోఁ
గనుక ధనాశ వీకునెడఁ గల్గును చిత్తశమంబు తృష్ణ వీ
డిన నగు శాంతి తృష్ణను గడించిన పొందునశాంతి పెద్దయౌ. 1017

ఉ. భోగముచేతఁ గామములు పొందవు శాంతిని నేయి పోయఁగా
నేగతి మంట లాఱును? నహీనధృతిన్ గెలువన్ దశేంద్రియా
వేగము సౌఖ్యమౌ; నదుపు వీడిన యింద్రియముల్ విషాదమున్
వేగ జితేంద్రియంబులు ప్రవృద్ధసుఖంబులు నిత్య మిచ్చెడున్. 1018

క. కామము తృష్ణయుఁ గలిగిన, యామనుజుని నపహరించు నపమృత్యువు పో
ద్దామబలంబున వ్యాఘ్రం, బేమఱి విహరించుగొఱ్ఱె మింగెడునట్లుల్. 1019

చ. జరను మృతిన్ మనోహరి! నిజంబుగ గెల్చెడిమందు వృథ్వి నె
వ్వరును నెఱుంగ రేఁ బలుకువాఁడ వినంగ దె మోక్షదర్శనం
బరయఁగ నొక్కటే కలుగు నన్యము లైనధనంబులున్ తపో
వరములు యజ్ఞముల్ జపము వందలు వేలును గావు పార్వతీ! 1020

చ. అనునిమిషంబు నాయువు రయంబున క్షీణమగున్ క్షణంబులున్
దినములు మాసముల్ చనును దీఱును నేండ్లు దశాబ్దులున్ దలం
చిన నెపు డీల్గునో యెవఁడు? శీఘ్రమె సత్కృతు లాచరింపనౌ
వనిగొని తేపు చేయునది భామిని! చేయుట నేఁడె శ్రేయమౌ. 1021

ఆ. కాలమోహపాశకలితులై మనుజులు, మిగుల నలసు లగుచు మే లెఱుఁగరు
భాగుపడఁ దలంచువార లీసంసృతి, విసిగి విసిగి హితము వెదకి కందు. 1022

శా. వైరాగ్యంబు జనించు భీకరభవవ్యాసక్తిదుఃఖంబులన్
వైరాగ్యంబు వివేకమూలమగు నీవైరాగ్యభాగ్యంబుచేఁ
జేరున్ మానవు శాంతి శాంతికతనన్ సిద్ధించెడున్ ముక్తి ము
క్తారంభంబె జరామృతిప్రతతి నత్యంతంబు పోఁద్రోలెడిన్. 1023

క. భవరోగమునకు సాంఖ్యమె, తవు మందగు దేవి! సాంఖ్యతత్పరులే జ్ఞా
నవిశిష్టత ముక్తిని గని, తవిలి చరించెదరు శాశ్వతత్వంబుననే. 1024

గీ. ప్రకృతి యనఁ బ్రధాన మన నవ్యక్త మనఁగ,నొకటె యందలితత్త్వంబు లొకటిగఁ గొని
త్రిగుణములఁ గల్పి లోకముల్ సృష్టిచేయు,నణు వదియు నిత్య మేకంబు నక్రియంబు.

చ. సతి! యెసఁగున్ బ్రికాశమును సౌఖ్యము తుష్టియు సత్త్వ మన్ గుణం
బతివ! రజ స్సాసంగును ద్వయంబులు మోదము ఖేదమున్ సదా
అతిశయభీతి మోహమును నాశయు నిదగ్రి తమ స్సాసంగు నీ
గతి గుణజాల మిచ్చుస్థితిఁ గాంచి యుపేక్ష మనస్సు నిల్పనౌ. 1026

చ. అమరతఁ గాంచ మర్త్యతను వందఁగఁ బక్షి పశుత్వముల్ కనన్
గమలదళాక్షిరో! విను గుణత్రియమే యగుఁ గారణంబు బు
ద్ధి మను మహా త్తనన్ గను నిదే తలపోయ వివేకవిజ్ఞతల్
పరిమద! యిదే యహంకృతికి లక్షణమా నహమే పరిబంధమా. 1027

చ. మనసె దశేంద్రియంబులను మాటికి మాటికి విస్తరించెడున్
మనసె మగుడ్చు వాని నవి మానసమున్ మతి భూతముల్ కనం
గనువికృతుల్ సమూహమయి కాంచును దేహ మనంగఁ బేరు దీ
ననె యిది కాక యుండెడియనశ్వరుఁడే యగు దేహి చూడఁగన్. 1028

గీ. దేహి దేహవిభేదంబు తెలిసినతఁడె, మనసు మగిడింప నేర్చును మనసు మగుడ
నిర్మనస్కత యగు నది నిరుపమాన, మోక్షమార్గముఁ జూపుఁ బ్రత్యక్షముగను.

గీ. పంచవింశాఖ్యతత్త్వమై పరగువాఁడు,ప్రకృతిఁ దొఱఁగి వెలుంగు తత్త్వం బది యగుఁ
బరమహంసుఁ డనంగ నీపరమహంస, తత్త్వవిజ్ఞత పరమశాంతపదంబు. 1030

క. ఇది షడ్వింశకతత్త్వము, సుదతీ! పరమాత్మనామశోభిత మవికా
రదశన్ నిర్గుణమై శాం,తిదమౌ మోక్షపసిద్ధి దీనివలన నౌ. 1031

ఆ. మనసు నింద్రియములు మహితబుద్ధియు నాత్మఁ,డొక్కటిగ గ్రహించి యొకటి చేయు
నట్టినేర్పు యోగ మగును దానను సిద్ధు, లెనిమి దంది యోగి యెసఁగు మిగుల."

క. అని సాయుజ్యాప్తికి,ననువగుమార్గములఁ జెప్పి యభవుం డనియెన్
"వనితా! చెవ్వము సాధ్వీ,జనధర్మము" లనఁగ నామె చయ్యన తలఁచెన్. 1033

గీ. గంగ యమున గోదావరిఁ గౌశిని కృష్ణ,వేణిఁ గావేరి నర్మదఁ బెన్న రేవఁ
దమస బాహుద నిత్యాదితరుణనదుల, వచ్చె నవియు స్త్రీరూపంబు లచ్చుపడఁగ.

ఉ. వారిని సంప్రతించి యుమ పల్కెను శర్వునితోడ "దేవ! వి
స్తారభవత్కృపాకలన సత్యమె పల్కెదఁ గన్య యీ మనో
హారిణి శుద్ధతన్ బరగునామె రజస్వల కాకమున్నె యీ
నారికిఁ బెండ్లిచేయనగు న్యాయవిధంబున ధర్మరక్షకై. 1035

క. జననీజనకులు లేదా, పినతండ్రియు మేనమామ ప్రియసోదరుఁడున్
కన నర్హులు తత్కన్యా, వినుతవివాహం బొనర్ప వెదకఁగ వరునిన్. 1036

చ. పరిణయమైన దాది తలఁపన్ సతికిన్ బతియే సమస్తమున్
గురుఁడును దైవమున్ బతికిఁ గూర్చుటయే యిఁక నామె ధర్మమౌ
పరమభయంబుతోడుతను భక్తిని నాథు ననువర్తించుసుం
దరి యిహమున్ బరంబును నుతంబుగఁ దా నవలీలఁ బొందెడిన్. 1037

చ. పతికి హితంబులైనవియె వండుచుఁ బెట్టుచుఁ గోర్కితీర్చుచున్
ఋతుసమయమ్ములందు నెద యిచ్చి యతండు పరాకుచెంద మం
దత బహుధర్మముల్ నెఱిపఁ దాఁ బురికొల్పుచు వానిఁ జేయుచున్
హితమితదానధర్మముల నింతి సుఖించును నిందు నందునన్. 1038

గీ. కాలకర్మవశంబునఁ గాని వలపు,చేతనో యన్యకాంతను జెందుపతిని
నిందచేయక పూజించు సుందరాంగి, దేవతయె యూను త్రిభువనపావన యగు. 1039

క. తనయునితోనైనను నా,సనమున నొకదానియందు సతి కూర్చుండం
జన దంతటివరిశుద్ధత,గనుకాంతయె సర్వలోకకల్పక మె యగున్. 1040

చ. పతికి శుభాళిఁ గూర్చుటకు భామిని దేవపితృవ్రజంబు సం
తతమును వేళకుం గొలిచి తా బలిభిక్షము పెట్టి గుమ్మమం
దతిశయభక్తి భర్తకు మహాప్రియమున్ ఘటియించు కాంత కే
గతి నెవ రెందుఁ దుల్యులను గా రన నెక్కువవార లుందురే? 1041

గీ. ఆసురి యనంగఁ బైశాచి యనఁగ మఱియు,రాక్షసి యనంగ మూఁడు తెఱంగు లింతు
లందఱు నధర్మపరరతి నందెవేసి, నట్టిచేతులు నఘుతతి నందువారు. 1042

ఉ. కూర్మిగత స్వేచ్ఛ చంచఁత కోపము తాపము నన్యవాంఛ ని
ష్కారణభర్తృవైరమును గాంచున దాసురి; యింటిలోనియె
వ్వారిని మెచ్చుకుండి పనిపాటలు చేయక క్రోధమూనియున్
వైరము తెచ్చిపెట్టుకొనుభామ పిశాచి యనం జెలంగెడిన్. 1043

చ. నిరతము నిద్రిపోవుటనె నేరుపుచూపుచు బొంకులండె నే
ర్పరితన మండి లజ్జ యనుభావ మెఱుంగక యత్తవారినే
కరమును దిట్టునారి యనఁగాఁబడు రాక్షసి మూఁడుజాతులున్
దురితము లంది పొందుదురు దుర్భర మానరకంబులన్ గడున్."
 1044

గీ. పార్వతీపరమేశసంవాదరూప, మఖిలపుణ్యప్రదం బగునట్టికథను
భీష్ముడెంతయుఁ జెప్పఁగాఁ బ్రీతి నంది,ధర్మజుఁడు చెప్ప మనె ముక్తిఁ దనరు తెఱఁగు.

శా. "శ్రీనారాయణునిన్ స్మరించుటయుఁ గోర్కిన్ బూజ గావించుటల్
నానాస్తోత్రములన్ బఠించుటయు ధ్యానప్రీతినిం గాంచుటల్
మౌనస్వాంతతఁ దత్కథాశ్రవణ మన్‌లాభంబునుం గాంచుటల్
దీనుల్ పండితు లైనయోగ్యజనులన్ దీక్షం గడుం బోల్చుటల్. 1046

కీ. హేతువులు పరపాపిష్టిఁ బాతకములు, పాయుటకు నొక్కవిద్వాంసుఁ బట్టి మున్ను
తలవరులు చేయుచుండంగ దండనంబు, దారిఁబోయెడియొక వేశ్య వారిఁ జూచి.

గీ. "ఇతఁడు మావాఁ" డటంచు ననృతము చెప్పి,విప్రు విడిపించి యాపుణ్యవిభవమునను
నామె మఱుజన్మ బ్రాహ్మణి యై జనించె, నంతఫలదము విద్వజ్జనాభిరక్ష. 1048

క. దారిద్ర్యవ్యాధులకును, భూరివిషాదపరితానములకును మంచై
నేరిమి శుభము లొసంగెడి, శ్రీరమ్యం బైనజపముఁ జెప్పెద వినుమీ. 1049

సీ. "బ్రహ్మ విష్ణువు మహేశ్వరు వినాయకవిశాఖులను వహ్నిని వాయువులను శశిని
సరసిజపీయు శక్రివరుణుల యమకుబేరులను సురభిని వార్ధులను ముఖ్య
గంగాదినదులను కమనీయమరుదశ్వి,వసురుద్రిముఖదేవవర్యులఁ బితృ
దేవతలన్ మహాభావుల వాలఖిల్యాదిసిద్ధుల మహామహులునైన

గీ. వ్యాసవాల్మీకినారదపరిషితులను న,గస్త్యగౌతమకశ్యపకణ్వాములను
రంభ ఊర్వసి మేనకాప్రిముఖలైన, యప్సరస్త్రీల ధర్మసత్యములఁ దపము. 1050

సీ. సలలితాహోరాత్రిములను దారాగ్రిహం,బులను నశ్వీన్యాదిపుణ్యతార
కముల మాసర్తు వర్షములను వైనతే,యులఁ గాదివేయుల నుత్తమునుగు
కాశీకురుక్షేత్రి కలితపుణ్యక్షేత్రి,రమణీయనైమిశారణ్యదండ
కారణ్యముఖ్యపుణ్యారణ్యముల మేరు,కైలాసమఖ్యముల్ శైలములను

గీ. దిఙ్నభోభూములన్ గడుదివ్యభూరు, హంబులను భూసురులఁ బుణ్యులైనవివిధ
చక్రివర్తుల రాజుల సజ్జనులను, దలఁచి కీర్తించి మ్రొక్కి యీదలను వంచి. 1051

గీ. శ్రీవిశిష్టులు నన్ను రక్షించి వీరు, నిరతమారోగ్య మైశ్వర్యసిచయ మెసఁగి
యాయువును వృద్ధిచేసి యత్యంతముదము, నాకొసంగుచు నుందురుగాక! యెపుడు.

"ఓం నమో భగవతే వాసుదేవాయ నమఃపురుషోత్తమాయ నమస్సర్వలోకగురవే నమస్సర్వలోకపితే) నమస్సర్వలోకపితామహాయ నమస్సర్వలోకప్రిధానాయ నమస్సర్వలోకేశ్వరాయ నమస్సర్వలోకవిశిష్టాయ నమస్సర్వలోకకర్త్రే) నమస్సర్వలోకభర్త్రే) నమస్సర్వలోకహర్త్రే) నమస్సర్వలోకనిధయే నమస్సర్వలోకనిధానాయ నమస్సర్వలోకహితాయ నమస్సర్వలోకహితకరాయ నమస్సర్వలోకోద్భవాయ నమస్సర్వలోకోద్భవకరాయ నమో విష్ణవే ప్రిభవిష్ణవే."

గీ. అని జపింప మహాజప మందు దీని, దీనివలనను పాపముల్ తీఱు భయము
తొలఁగు నాపదల్ పొలియును గలుగు శుభము, ధర్మవృద్ధి లభించు నెంతయు నటంచు.

గీ. పలుక భీష్ముఁడు ధర్మజప్రథితుఁడు విని, "యెవనికన్నను బర మిఁక నెవడు లేఁడొ
యెవని నర్చింప స్తుతియింప నెవఁడు ప్రీతి, నంది భవము హరించునో విందు చెపుమ."

క. అనఁగా భీష్మం డాతని, కిని వినిపించెన్ నితాంతకీర్త్యుతము వి
ష్ణునిమంత్రధ్యానంబును, ననుపమశుభదంబు నిట్టు లని పల్కెఁ గృపన్. 1055

గీ. పరమతేజము మఱియును బరమపదము, పరమమైనట్టిబ్రహ్మంబు పరపరాయ
ణంబు పరమపవిత్రంబు నంబుజాక్షుఁడతఁ, డె మంగళమంగళ మౌ నిజంబు. 1056

ఉ. దైవతకోటిలోఁ బరమదైవత మెవ్వఁడు భూతకోటికిన్
పావనుఁ డైనతండ్రియు నెవం డెవఁ డవ్యయుఁ డచ్యుతుండు సం
భావితసృష్టికిన్ లయముపట్టునఁ గర్త యెవండు విష్ణువే
యావరణీయు నామజప మన్నిభయంబులఁ బాపనోపెడున్. 1057

ఉ. విష్ణుసహస్రనామములు ప్రీతిని భక్తిఁ బఠించువాఁ డగున్
విష్ణువె సన్మనీంద్రఘనవిజ్ఞసమాజము సజ్జనోత్తముల్
విష్ణుసహస్రనామములు వేయివిధంబుఁ బొడి జ్ఞానవ
ర్ధిష్ణువులై తరింతు" రని ప్రీతిని జెప్పె సహస్రనామముల్. 1058

గీ. "విశ్వమును విష్ణు" వాదిగా వెలయుచును "ర, థాంగపాణి యక్షోభ్య సర్వాయుధుండు"
ననున వెల్లను తుది గాఁగ నలరువిష్ణు, నామములు వేయి చెప్పి యానందమునను.

ఉ. వానిప్రభావముం దెలిపి వానిఁ బఠించెడువారు పొందువి
జ్ఞానము భక్తిసౌఖ్యములు సర్వముఁ జెప్పి యనుగ్రహించినన్
ధీమతుఁ డైనభీష్ముఁ గని తెల్విని ధర్మజుఁ "డోపితామహా!
యేనరుఁ డర్హుఁడౌ స్తుతికి నెంతయుఁ బూజకుఁ జెప్పుమా" యనన్. 1060

చ. "పలుకులు వేయునేల? నృపవర్య! మహాస్తుతికిన్ బ్రపూజకున్
పలుగతులన్ మహీసురులె పాత్రులు వారికిఁ గీడుచేసి యిం
దుల్లు చెడి రామహామహులఁ దుష్టిని గొల్చి సమస్తభాగ్యముల్
పలువురు కాంచి మించిరి శుభంబులపై శుభముల్ పరంపరన్. 1061

చ. వెలయును ధర్మసేతు వయి విప్రకులంబు సమస్తవిశ్వమున్
జెలఁగఁగ వారు హేతువులు చెన్నుగ శాస్త్రము లెల్లఁ గారకుల్
తలఁపఁగ విప్రులే పరమతత్పరతం గని పూజచేయఁగాఁ
గొలువఁగ వార లర్హులు నిగూఢమహత్త్వులు వారలెల్లరున్. 1062

క. దేవతలందును మతిభూ, దేవతలన్ బాలురనఁగ దీను లనంగన్
గేవల మజ్ఞు లనంగా, నేవిధలోపంబు గలుగ దిల సేనింపన్. 1063

ఆ. కలిగి తీరు నెల్ల ఫలము లనంగను,పలుకవలెనె వేఱె ప్రాజ్ఞపృచ్ఛ
విప్రసేవ కోటివేలిచ్చు ఫల మని, వినుము పవనకార్త వీర్యకథను. 1064

సీ. కార్తవీర్యార్జునఖ్యాతుండు మున్నేడు, దీవుల నేలుచుఁ దేజమునను
బాహుబలంబున బ్రహ్మాండమందున, తనకు సదృశులు లే రని వచింప
నాకాశమున నుండి యనె నొక్కభూతంబు, భూసురు లెక్కుడు భూధవునకు
నన నాతఁ డధికరోషానలుండయి "యేమి?, విప్రులెక్కువె రాజవిసరమునకు?

గీ. రాజు లిడునన్నముం దిని రాజుల నెపుడాశ్రయించి చరించువా రధికు లెట్లు
తలఁచితిన భూతజాలంబు పొలుపడంతుఁ,బొడమఁ జేయుదు నాకన్నఁ బొడు వెవండు?"

క. అని గర్వోక్తుల నాడినఁ,జనె నాభూతంబు మూర్ఖసంతతి వినునే
ఘను లగువారలసూక్తుల, నని యంతటఁ బవనుఁ డనియె నాతనితోడన్. 1066

చ. "తలఁప ధరామరేంద్రులకతంబునఁగాదొకొ రాజలోకముల్
నిలుచుట రాజ్యమేలుటయు నీ కకటా! విదితంబు కాదొకో
లలన యహల్యకోసఁగుయి లాఘవమందినయిందుఁ డేతెఱం
గులఁ జెడె గౌతమర్షి యొకకోతలవంబునఁ దత్క్షణంబునన్. 1067

సీ. తన కెక్కు డెవ రని ఘనగర్వ మందిన, యంభోధి యీకుంభసంభవునకుఁ
బుడిసిలివట్టయి పోయి తత్కుక్షిలో, పలికి మాత్రంబుగా వెలికి రాదె?
యతనిశరణు చొచ్చి యనలుండు భృగుశాప,హతి నేమి యయ్యెనో యరయు మెఱిఁగి
మును పుచథ్యునికాంత ఘనుసోమునతనయనే, యపహరించిన యట్టియీవరుణుఁడు

గీ. వినక యీమహనీయునిపియవచస్సు, తాగి జలమెల్ల వరుణపురంబు నతఁడు
భస్మమొనరింపఁ బాదముల్ పట్టుకొనఁడె,సతి నొసంగుచుఁ దత్కపన్ బ్రతికిపోఁడె?

గీ. అసురులకు నోడి యమరు లత్యార్తి వచ్చి, శరణుకోరిన వారికి జయ మొసఁగఁడె
మునివిశిష్టుఁ డగస్త్యుండు మున్ను తత్క,టాక్షమున దేవతాతతి రక్షగాంచె. 1069

శా. గంగాతీరమునందు మున్ను సుర లాకాంక్షన్ మహాయజ్ఞ ము
ప్పొంగన్ జేయఁగ రాక్షసాధములు రేపున్ మాపు విఘ్నంబులన్
కుంగందీయ వసిష్ఠుఁ జేరి సుర లాకోర్కిం పనామౌనియు
త్తుంగకోపము జ్వాలలై యసురులన్ దో బూది గావింపదే? 1070

మ. తొలి దేవాసురయుద్ధమందు రవిచంద్రుల్ రాహునస్త్రంబులన్
కలఁగన్ సోలిపడన్ దమం బడర రక్షశ్శ్రేణి పొందన్ జయం
బలఘుం డతిమహర్షి యక్షతముగా నాచంద్రసూర్యాంగముల్
పొలుపారంగ నొనర్చి రాక్షసులకూపుల్ మాపెఁ జిత్రంబుగన్. 1071

చ. చ్యవనమహర్షి యాశ్వినులజంట కొసంగఁగ సోమపానమున్
వని నొకశైలమున్ గొని స్వభావముచేత నసూయ గన్న దే
వవిభుఁ డెదిర్చె నాచ్యవను వానిని వజ్రము శైలమున్ జలం
బు విడిచి మౌనివర్యుఁ డట మూర్ఛ మునుంగఁగఁజేసె నెంతయున్. 1072

క. మదుఁ డనురాక్షసు నొకనిని, మది సంకల్పించి చ్యవనమౌనీంద్రుం డ
య్యదనున సృజించి విడిచిన, నదయత నతఁ డేఁగి దేవతావళి నిందున్. 1073

చ. ముదమున మ్రింగఁబోవఁగను మూర్ఛను దేటినయింద్రుఁడున్ సురల్
మనులు కలంగ బేలవడి "మమ్ము క్షమింపుము మౌనివర్య! నీ
పదములు వట్టుకొందు" మని పట్టి క్షమింపఁగ వేఁడుకొంచు న
య్యదనున నాశ్వినేయులకు నాదృతి యిచ్చిరి వారె సోమమున్. 1074

శా. దత్తాత్రేయునిసత్కటాక్షమునఁ గాదా! నీవు నేఁ డీమహో
దాత్తత్వంబున మేటిరాజవయి యత్యంతంబు చెల్వొందుటల్
మిత్తిం గెల్చుట సంపదల్ గనుట భూమిన్ జూడ విపశ్చిజ్జో
వాత్తస్వీయకటాక్షవీక్షణమహాభాగ్యంబునం గాదొకో? 1075

గీ. నీవె కా దనిమిషాధిపనిచయ మఖిల, భూతములు వృద్ధినందుట భూసురాగ్ర్య
గణ్యులకటాక్షలవమునఁ బుణ్యవిప్ర, కులము దైవస్వరూపము తెలియుమయ్య!

క. వారలకృప బ్రితుకు" మనం,గా రమణీయంబు లయినజ్ఞానవచస్సుల్
నేరిమిఁ బాటించెను గడు, నారాజన్యుండు కీర్తనందెను మిగులన్. 1077

క. అన విని ధర్మజుఁ డడిగెను, వినిపింపఁగ నింక నింక విప్రమహత్త్వం
బును భీష్ముం డతని కి, ట్లనియెను "విను మోయుధిష్ఠిరా! నా కింకన్. 1078

గీ. వాఙ్మనంబులు నింద్రియవర్గముఁ గడు, దుర్భరములయ్యె భానుండు తుదికి వచ్చె
దక్షిణాయనమున కింకఁ దనువు విడువ, సమయ మాసన్నమయ్యెఁ గృష్ణప్రభుండు.

క. చెప్పఁగ నోవును జక్కఁగ, నప్పురుషోత్తముఁ డతండె యగు సర్వంబున్
జెప్పఁగ నోపెద నాతని, యొప్పును గూర్చినవి వలుకు లొకటో రెండో. 1080

ఆ. ఆదివిష్ణు వతఁడు పార్థివంబించెను, నతనిబొడ్డుదమ్మియందు బ్రహ్మ
ధర్మహాని యైనతరుణంబులం దిల్లె,యుద్భవించు ధర్మ ముద్ధరించు. 1081

శా. తానే శూలియుఁ దానె విశ్వపతియున్ దానే దిశాపాలురున్
దానే కాలము తానె దిక్కులు సమస్తంబున్ గనం దానె యూఁ
దానే యధ్వరకర్త భోక్త మతియుం దానే యగున్ మంత్రముల్
తానే వేదము లెల్ల యగ్నిచయమున్ తానే శశాంకార్యముల్. 1082

క. వేదాంతంబులఁ దోఁచెడి, వేదమయుం డితఁడె యితఁడె వేద్యుం డితఁడే
యాదియు మధ్యము నంతము, నేదియు లేనట్టిజ్యోతి కృష్ణుం డెనుమా." 1083

కృష్ణుండు చెప్పిన బ్రాహ్మణప్రభావము

క. అన విని యానందంబున, ననఁ గృష్ణుఁడు ధర్మరాజు నాననపద్మం
బును గనుఁగొనుచును భీష్మునిఁకిని బ్రీతిని గలుగఁజేసి కృప యెసలారన్. 1084

ఉ. "పురుషార్థంబులు నాల్గు నీయఁగను విప్రుల్ శక్తు లత్యంతమున్
సురసంప్రీతి పితృప్రణమునకిఁ యెసఁగన్ భూదేవులే శక్తు లె
వ్వరు వారిన్ స్తుతియించి పూజలను సంభావింతురో వారికే
సిరియున్ గీర్తి యు నాయువున్ సకలమున్ సిద్ధించు వేయేటికిన్. 1085

చ. కనికర ముంచిరా యణువు కాఁగల దాక్షణమండె మేరు వం
దనయెడ వారు కోపమును దీఱును సర్వము భస్మమై క్షణం
బునఁ గనుకన్ జనుల్ పరమపుణ్యము గందురు వారిసేవఁ దీ
రును భువిఁ గోరికల్ దివిని రోసి భజింతురు వారి దేవతల్. 1086

శా. దుర్వాసుం డొకనాఁడు వచ్చి గృహమందుం జేసి మ మ్మెంతయున్
దుర్వారంబుగ బాధపెట్టె నొకమత్తుం డట్లు వర్తించెఁ బై
గర్వంబొప్పఁగఁ బాయసం బడిగినన్ గానిమ్మటం చీయఁగా
నుర్విం బోసెను కొంత కొంత గొని తా నున్నట్టిశేషాంశమున్. 1087

క. తనయొడలికిఁ బూయు మనన్, గొని పూసితిఁ గొంత తాను గొని చేసేతన్
గనుఁగొని రుక్మిణియొడలికిఁ, గన కించుక సిగ్గు పూసెఁ గనుచున్ నన్నున్. 1088

ఉ. శాంతి వహించి నేను యమిచందుని జూచుచునుండ నింతలో
నింతిని రుక్మిణిన్ రథము నేడ్తెర లాగుటుంచుఁ గొల్పి తా
నెంతయు దీవి నెక్కి పడియున్ నడివీథిని రుక్మిణీసతిన్
వింతగఁ దోలె నెంతయును వేగముగా ములుకోలఁ గొట్టుచున్. 1089

క. నేనును యాదవనాథులు, మానీందునిరథము వెంట మహి నడవంగాఁ
దా నిఁక లాగఁగఁజాలక, మానిని రుక్మిణి రయంబు మహిపైఁ బడినన్. 1090

మ. దిగి దుర్వాసుఁడు కాంతమేనిపయి బూదింజల్లి పాఱంగ నే
ను గనుంగొంచును వెంటఁ బాఱితిని మాన్యుం డంత వెన్‌జూచి "దే
వ! గడున్ క్రోధము గెల్చినాఁడవు మహాభావా! జగద్వంద్యతన్
సుగుణోపేత! చరింపఁగాంచెదవు హెచ్చున్ గీర్తి లోకంబులన్. 1091

క. అఱికాలఁ బూయవైతివి, పరమాన్నం బొడలఁ బూసి పరమేశ్వర! నీ
కఱుకాలదెబ్బవలననె, మరణం బగుఁగాత! లోకమాన్యమహాత్మా! 1092

ఆ. పరమపదము నంది వఱలుదు వందుచే, శుభమె కాని మా కశుభము కాదు"
తరుణిరుక్మిణిఁ గని వరమునీందు్రం డిట్లు,పలికెఁ "దల్లి! నీకు వందనములు. 1093

చ. భువనములందు నీకు సరిపోలినకాంతయె కల్ల దెందు నీ
పవిమలకీర్తి శాశ్వతము భవ్యసతీతిలకంబవై యిఁకన్
భువిని జరింపుమమ్మ! తనువున్ నవయౌవనరూపసంపదన్
మివులఁ బ్రకాశతం గనుత! మీకు శుభంబగుఁ బోయివచ్చెదన్." 1094

క. అని ముని యంతర్హితుఁ డ,య్యెను మేమును నింటి కేఁగి యేమిది యనుకొం
చును జూచుకొనంగా మా,తనువులు బహురూపకాంతిఁ దనరెన్ మిగులన్. 1095

ఉ. మాభవనంబునందలి సమస్తము దివ్యముగా వెలింగె నా
శోభయు నిత్యనూతనత సొంపును వర్ణనచేయ శక్యమే
క్షోభము లంతరించు నవశోభ యెసంగును నేరికైన బ్ర
హ్మాభఁ జెలంగుభూసురుల నంచితసేవను భక్తిఁ దన్పుచో. 1096

క. అని శ్రీకృష్ణుఁడు పద్మ్య,మ్మునితో నతఁ డడుగఁ జెప్పె ము న్నిది దానిన్
వినిపించె మరల ధర్మజ, ఘనునకు సంప్రీతి కల్గఁగా నెల్లరికిన్. 1097

గీ. "ఆర్య! విందు దుర్వాసుఁ డాయభవునంశఁ,బుట్టె నని చెప్ప మయ్యాది పురహారప్ర
శంస గావింపు" మని కోర సంతసించి, ధర్మ్మజుని కిట్లు కృష్ణుండు తగ వచించె. 1098

మ. "పతినిత్యంబును నేఁ బఠింతు మిగులన్ భక్తిన్ మహాశ్రద్ధతో
శతరుద్రీయ మధర్మ్మజాతిజనులన్ జంపున్ శివుం డుగ్రుఁడై
యతిభక్తిన్ దను జేరువారికి సమస్తాశాస్యముల్ తీర్చుఁ ద
త్కృతినాశంబును భక్తపోషణము నిత్యస్తుత్య మీవృథ్వీలో. 1099

ఉ. మున్ను పురత్త్రియంబు నతిపూతశరంబునఁ జేసె భస్మమున్
కన్నన నాశరంబు నధికం బగునంకమునందుఁ జేర్పఁగా
నన్నువబాలుఁడయ్యె నది యద్భుతతేజముతోడఁ జూడఁగాఁ
గన్నులపండువౌ నతనిఁ గాంచి శివుండు కృపాతిరేకమున్. 1100

క. కొని దుర్వాసుం డని యా,తనిఁ బిల్చె నతండె యతిథితనయుం డయ్యెన్
గనె ననసూయ పియంబునఁ, దనకొమరుని గాఁగ యోగతత్పరుఁ డతఁ డే. 1101

సీ. వరగు శర్వుఁడు మహా త్వంబున నీశ్వర,త్వంబున నధికుఁడై దానివలన
నతఁడు మహేశ్వరుం డననొవ్వ నుగ్రత,కడుఁ బ్రితాపంబును గనుటవలన
నాతఁడు రుద్రాఖ్య నందెను సురలందు మహతి నాఁ బరగినమహిమవలన
నతనిమహాదేవుఁ డందురు కలియందు,శివము లొసంగుట శివుఁ డనఁబడు

గీ. స్థాణు వన నొవ్వ నాతఁడు శాశ్వత మగు,తేజమున నొప్పుటను మహాదేవుఁ డరయ
సకలభూతబహుళరూపసంయుతుఁడయి, వఱలుటన్ బహురూపాఖ్యఁ బరగు నతఁడు.

సీ. వహియించుటను ధూమ్రవర్ణంబు లౌజడల్, ధూర్జటి యనియుఁ బిల్తురు మహేశు
విశ్వ లనంగను వెలయు దేవతలు జ,న్మించుట తనయందు నెగడె నతఁడు
విశ్వరూపుం డని వెలయుట బహునేత్ర,సంతతుల్ సర్వతశ్చక్షుఁ డందు
భూతజాలము లెల్లఁ బొలుపారుఁ బశువులై, పతి వాని కగుటను పశుపతి యని

గీ. దేహముల విషమస్థుఁడై దేవుఁ డితఁడు,మృత్యు వనఁబడు మఱియును బ్రియమొనర్చు
ప్రాణపాలకుఁడై నట్టివాయు వితఁడె,వెలయు వేదోక్త నామముల్ వే లితనికి. 1103

గీ. వానిఁ బఠియించి శుభములు పడయ నగును,వానిమహిమంబు వేదవిద్వరులు విశద
పఱచుకొనుచు ననోన్యంబు బహువిధముల,నవ్యయానంద మందుదు రనవరతము.

గీ. చక్కఁగ రచించె మున్నుపస్థాన మనఁగ,వ్యాసభగవానుఁ డొకకొన్ని వాక్యచయము
లవి నిరంతరపారాయణవివరణల,నాయురారోగ్యభోగ భాగ్యముల నొసఁగు.

చ. సకలచరాచరంబులను సర్వవిధంబుల సృష్టియెల్లఁ దా
నొకఁ డయి సాక్షిమాత్రుఁడయి యొప్పుచు నెల్లెడ సర్వమంగళా
ప్రకటతనుత్వముం గని నిరామయుఁడై తొలిభూతమై ప్రవ
ర్తకబహుభూతపంక్తికిని ప్రవ్రథమంపుఁదమంబురూపమై. 1106

చ. తనముఖగహ్వారంబునను దాలిచె నెవ్వఁడు వీతిహోత్రు నె
వ్వనికయినన్ దనుం గొలువ భక్తిని శ్రద్ధను మోక్షమీయఁ గం
కణమును జేతగట్టుకొని కాదన కిచ్చుచునుండు నట్టియా
త్రినయను శంకరున్ శివుని దేవవరేణ్యుని గొల్తు నెప్పుడున్. 1107

క. చతురాత్మకత్వవిశ్రుతి, నతిశయకరుణన్ నితాంత మాత్మప్రియతన్
మతిమంతుల సర్వాభీ,ప్సితసిద్ధిని బ్రోచునట్టిశివుని భజింతున్." 1108

క. అను కృష్ణునివాక్యంబుల, విని బ్రహ్మానందమంది భీష్మునివంకన్
గని యిఁక ధర్మరహస్యం,బనుపమమగు ధర్మమేది యన నతఁ డనియెన్. 1109

ఆ. "ఏది ధర్మమూనొ యేది యధర్మమో, కాలపాకమునను గలుగు సంశ
యంబు చానఁ దీర్ప నర్హులు శ్రుతదాన,తపము లలరునట్టిధర్మపరులు. 1110

ఆ. అమలశౌచయజ్ఞవిమలనిష్ఠలు గల్గి, యధ్యయనవిశేష మందినతఁడు
ధర్మవిదుఁ డతండె తగు ధర్మసూక్ష్మములొ, తెలుపఁజాల నతఁడె తెలిసినతఁడు.

ఆ. వేదవిధము మఱియుఁ బెద్దలనుష్ఠించు,విధము ధర్మసూక్ష్మవిధము మూఁడు
విధములగుచు ధర్మవిధమది వెలయును, బూర్వమునులు వీనిమూఁటిఁ గనిరి. 1112

ఉ. దాన మహింస సత్యము నుతంబగుకోధవివర్జనంబు నెం
దేని మహోత్తమంబులగు నియ్యవి నీ వొనరించుచున్ సదా
మానితవిశ్వసత్తముల మానస కొల్చుచుఁ దృప్తి గూర్పువీ
ధీనుత ! నీకు సర్వమును దివ్యముగా నగు నమ్మువీ ననున్. 1113

ఆ. అంధునటులు జడునియట్టులు నిస్సంశ,యంబు పాటిసేయుమయ్య వీని
నింక నీకుఁ జెప్ప నేల ? యైనను గడ,సారి చెప్పువాఁడ శ్రద్ధ వినుము. 1114

చ. తమము రజస్సు పెంపయిన ధర్మమునందునఁ బుట్టు ద్వేష మా
క్రమమున సత్త్వసంపద వికాసిల ధర్మపరత్వ మబ్బు స్వ
ర్గము లభియింప వీరి కగుఁగా నరకం బది వారి కెల్ల ధ
ర్మమె తొలిబిడ్డ బ్రహ్మకుఁ బరంపరగా శుభమిచ్చు నయ్యదే. 1115

గీ. తమకుఁ దెలియదు మిగులఁ బెద్దలు వచింప,విన రసాధులు తమకును విదిత మితరు
లరసి చెప్పిన నెంతయు నాదరింతు, సాధుపురుషులు వారికే జ్ఞాన మబ్బు. 1116

మ. మలమూత్రంబులు గుప్తభంగిని గడున్ మర్యాదగా వీడుచున్
విలసిల్లంగని శౌచమూర్తులయి యేవేళన్ సదాతథ్యశి
ష్టుల సేవన్ నిజదారతృప్తులయి యెచ్చో సత్యమే పల్కుచున్
కలుగన్ భక్తి కడున్ గురూత్తములపైఁ గారుణ్యసంయుక్తులై. 1117

మ. నిరతం బింద్రియవర్గమున్ గెలుచుచున్ నిష్ఠాగరిష్ఠాత్మలై
యరయన్ నేర్చి యఘంబులన్ దొలఁచి పాయశ్చిత్తమార్గంబునన్
కరమున్ ధర్మము గూఢభంగిని సదా కావించుచున్ ధర్మసు
స్థిరులై సాధుజనంబు లుండు రెఱుఁగన్ సేవింప శ్రేయంబగున్." 1118

చ. అన విని ధర్మజుం డడిగె "నార్య! జగంబున నర్థసిద్ధి యే
పనియొనరింపకుండ నగువారలు కొందఱు సర్వయత్నముల్
గొనకొని చేసియున్న సమకూడనివారలు కొందఱున్ లభిం
చినఁ దినలేనివారు తిన జీర్ణముకానిజనంబు లుండరే? 1119

గీ. ఎంత చదివించినను గాని నుంతయైనఁ, జదువురానివారును నేమి చదువఁజేయ
కుండఁగనె చాలవిద్యలఁ బండితులగు,వారు నుందు రేమొకొ వీనికారణములు ?

గీ. బహుళరోగులు మంచముల్ పట్టియుందు,చావ రెన్నఁటికిన్ సహసించుచైన
గతుల విఱిగి కాల్చేతులు మృతిని గనరు, చీముకుట్టినఁ జత్తు రిందేమి కతము? 1121

సీ. చెప్పె భీష్ముఁడు యుధిష్ఠిరునకు నిట్టులు, సర్వంబు కాఁగ విస్పష్ట మంతఁ
బూర్వభవంబునఁ బొలుపుగఁ జేసిన, కర్మముల్ నేఁడిచ్చుఁగాదె ఫలము ?
గింజ పాతక యున్న క్షితి నెట్లు మొలకెత్తు, నేగింజ పాతిన నాగతిమొల
కయె కల్గుఁ దొలిమేని ఘనదానఫలముగా, యత్నంబు లేకయే యన్నియు నగుఁ

గీ. పూర్వజన్మలఁ జేసినపుణ్యములను, వెదకికొనివచ్చి పైఁబడు వివిధభోగ
వితతి మును గురువృద్ధులసతతసేవ, బుద్ధియున్ విద్యయున్ నరుఁ బొందు నిపుడు.

చ. తొలిభవమం దహింసను వ్రితుండయి యుండెనయేని యెవ్వఁడా
యలఘుఁడు పొందుదీర్ఘ మగునాయువు నిప్పుడు నిట్లె సర్వమున్
దెలియుము పుణ్యహీనతయె తెల్పును భోగములేమి యిప్పు డి
ట్టు లగుట దానమున్ తప మటుల్ గురుసేవ యొనర్పు మిప్పుడే. 1123

చ. తనరిన నాదరంబు కడుధర్మమునందు నిరంతరంబు దా
ననె సమకూరుఁ గాలమున న్యాయపరిస్ఫుటతత్త్వబోధ కా
వున నరుఁ డందఁగా నగు నపూర్వచిరంతనభావశుద్ధి దా
నను దపమున్ శ్రుతంబు నొకనాఁ డొకనాఁడును గల్గుచుండెడిన్. 1124

గీ. దానజపములఁ బూజల స్నానములను, కాలకర్మముల్ కలియుఁగాఁ గలుగుఁ గ్రమత
ధర్మయోగంబు నదియె సాధనము గాఁగ,నిర్మలాత్మత సంసారనిస్తరణము. 1125

గీ. అజర మమరము నిత్యసత్యంబు బోధ, మచ్యుతంబు పరానంద మవ్యయంబు
నగువదంబును నరుఁ డందు నద్భుతముగఁ,దనరుతన్ నీకు శుభములు ధర్మతనయ!

శా. వేదవ్యాసమహామునీశ్వరుఁడు సద్విద్యానవద్యుండు స
మ్మోదం బారఁగ నీకుఁ గన్వెలుఁగునై పొల్చుంగదా! యీపయిన్
యాదవ్యుం డగుకృష్ణుడైవమె సదా యీఁ బాపు నీ కింక నెం
దేదీ లోటు ? ప్రశాంతి నేలి ధర నోయీ! దిగ్జయం బందుమీ."
1127

క. అన విని ధర్మజుఁ డెంతయు, మనమునఁ గలకలఁక దేఱి మహనీయముగాఁ
గనియెను శాంతిని దానిని, గనుఁగొని వ్యాసుండు పలికెఁ గాంగేయునితో. 1128

చ. "భవదుపదేశదివ్యసుధఁ బాసెఁ గలంక యుధిష్ఠిరుండు నిం
పవునటు కొల్లి సోదరులు యాదవనాథుఁడు నాంబికేయుఁడున్
గవలును పత్ని రాజులును గాంచిరి తృప్తి ప్రియంబు మీఱఁ బం
పవె యిలుసేరి యీపయిని వత్తురు నీకు మనఃప్రియంబుగన్." 1129

మ. అనినన్ శాంతనవుండు "ధర్మజ! శుభంబౌఁగాక! నీ కెన్నఁడున్
చని రమ్మింటికి నాయయాతియటు యజ్ఞంబుల్ కడుం జేసి పా
లన చేయంగదె భూవ్రజన్ కరుణఁ గల్యాణంబు కాంక్షించి చు
ట్టును జుట్టంబులు మిత్రులున్ జెలఁగఁ గోటుల్ వారిఁ గాపాడుమీ. 1130

గీ. నీవు ధర్మైకబుద్ధివి నిరువముఁడవు, సర్వసత్కృతు లొనరింపఁజాలు దీవు
మరలి రమ్మొత్త రాయణమహితవేళఁ, బోయిరమ్మ మహోత్సాహమున" ననంగ.

సీ. సపరివారంబుగా శాంతనవున కంత, దండప్రణామముల్ తగ నొనర్చి
మునివరేణ్యులకును మ్రొక్కి వా రనుమతిం,పఁగఁ గృష్ణు డాదియావారలఁ గొని
బుధవిధేయుండయి పురికి వచ్చెను యుధి,ష్ఠిరుఁడు సంతసమునఁ బురజనంబు
సేసలు చల్లంగ సీసుంతినులు విపు,ల్లాశీర్వాదింపంగ నరిగి మొదట

గీ. మ్రొక్కి గాంధారికిని దల్లి మ్రోల సాఁగి, వందనమొనర్చి ద్రౌపదిఁ బలుకరించి
పౌరులను జానపదులను గారవించి, దానవిధుల విప్రులఁ గొల్చి తగువిధమున.

గీ. పూజ లొనరించి ధృతరాష్ట్రభూమిపతికి, తమ్ములును గృష్ణుఁ డానందతత్పరులుగ
ధైర్యమున నుండె వప్పుడు ధర్మజుండు, వనిచె నందఱిఁ దానును జనియెఁ బిదప.

ఉ. ఇట్టు లజాతశత్రుఁడు మహీవలయంబును ధర్మబద్ధుఁడై
యెట్టి భయంబు సందియము నేమియు లేక ప్రజానురంజనం
బుట్టిపడంగ నేలుచును నుండఁగ నేఁబదినాళ్లు చొచ్చినన్
బిట్టు దివాకరుండును బ్రవేశ మొనర్చెను నుత్తరాశకున్. 1134

సీ. ధర్మజుం డంత గాంధారిని ధృతరాష్ట్రుఁ,గుంతిఁ గృష్ణుని బంధుకోటిని గొని
కృపుని ధౌమ్యుని మంత్రినిపుణుల విప్రుల, భ్రాతలఁ దగినట్టివారలఁ గొని
వస్త్ర చందనమాల్యఫలపుష్పఘృతకుండ,ములతోడఁ గాంచనమ్ములను రత్న
ములను మిక్కిలి గొని యలఘువహ్నిని దాను,బూని యోగ్యులు చుట్టి మానితులుగ

గీ. సకలపరివారముం గొని చనియె భీష్మ, వీరశయనంబుకడకు నాభీష్ముఁ డపుడు
కనులు మూసి హరిధ్యానమున మునింగి,యుండ ధర్మజుఁ డాతనియుండ నిలిచి. 1135

క. మెల్లగ నెఱిఁగించెను దమ, యెల్లరిరాకయును భక్తహృదయుం డగుచున్
జల్లగ నందఱిఁ గన్గొని, యల్లన శాంతనవుఁ డనియె నాదరమతియై. 1136

గీ. "మంచిపని చేసితివి వత్స! మాఘమాస,శుక్లపక్ష మేకాదశి శుద్ధదినము
నాకు నచ్చిన దిన" మని చీకు నాంబి,కేయుఁ గన్గొని యిట్లనె శ్రేయముగను. 1137

మ. "ధృతరాష్ట్రా! బహుధర్మవేదివయి కీర్తింగాంచి విద్వల్ సమం
చితభంగిన్ గడునేర్చినాఁడవు నినున్ శ్రేష్ఠంబుగాఁ జూచు నీ
ధృతిమంతుండును సోదరాన్వితుఁడు రక్తిన్ వీరి నీపుత్త్రిల
ట్లతివాత్సల్యముతోడఁ జూడు" మని "కృష్ణా! దేవకీనందనా! 1138

సీ. "శ్రీదేవదేవేశ! శ్రితజనామరనమ, స్కృత! త్రివిక్రమ! చక్రి! నతిశతములు
వాసుదేవ! సనాతనా! సుజనవాత్ర, వరద! సభక్తికపర్ణితతతులు
నీభక్తుఁడను సదా నీకు దత్తము చిత్త, మరయ బిడ్డల నాలిఁ గరమెఱుంగఁ
బోవుము పోవుము పుండరీకాక్ష! న న్నత్యంతమైనట్టియాదరమున

గీ. నెచట శ్రీకృష్ణుఁ డుండునో యచట ధర్మ,మెచట ధర్మము విలసిల్లు నచట జయము
తనరుఁ బొమ్మంటి నాసుయోధనుఁ డెఱుఁగక,కూలె సర్వాప్తకులముతో ఘోరభంగి.

గీ. నారదుఁడు వ్యాసుఁడును జెప్పినారు నాకు, నీ వెవండవో కొంతగా నే నెఱుఁగుదు
సెల వొసంగుము శ్రీకృష్ణ! సెల వొసంగు,"మనుచు నాతని యనుమతి నంది ప్రీతి.

సీ. "సత్యం బహింసయు నిత్యంబుఁ బాటించి, బ్రితుకుఁ" డంచును నెల్ల వారితోడ
"పూజనీయులు వివ్రిపుంగవు లందు వి,శేషించి యాచార్యశేఖరులును
ఋత్విజుల్ వృద్ధులు నెడ తెగకుండఁబూ,జింపు" మంచును యుధిష్ఠిరునితోడఁ
బ్రిత్యేకముగఁ జెప్పి పాటించి యోగంబు,వసువులం గలియ నాభవ్యమూర్తి

గీ. దేవతలు పుష్పవృష్టిని దేవదుందు, భులును మ్రోయఁగఁ గురిసిరి పలుగతులను
సిద్ధసాధ్యులు స్తుతియించి చెంది రమిత,తృప్తి దేవవ్రితుండును దివముఁ జేరె. 1141

సీ. అతనిదేహంబున కగ్నిసంస్కారము, సర్వోత్తమంబుగ జరగె బహుళ
దానధర్మంబులు తనరె నాతని శాంతి,కొఱకు గంగాదేవి కొడుకుఁగూర్చి
విలపింప దొరకొనఁ బ్రితి వేదవ్యాసుఁ,డూఱడించెను"తల్లి!ఉచిత మొక్కొ?
కారణజన్మంబుఁ గని ధర్మవరుఁడయి,తనదైనచోటికిఁ జనుట తగదె?"

ఆ. యనఁగ గంగ శోకమాపుకొని మునీంద్ర,లకును నెల్ల వారలకును సెలవు
నీయఁ బోయి రెల్ల రెవ్వారి కెవ్వారు?, భీష్మదేవుఁడందఁ బ్రియము శ్రియము.1142

శ్రీ

శ్రీరస్తు. అవిఘ్నమస్తు. శుభమస్తు.

మహాభారతము

అశ్వమేధపర్వము

భీష్ముండు మహానుభావుఁడు ధరిత్రిన్ వీడి స్వర్గస్థుఁడై
శోభాశ్రీ వెలయన్ వసూత్కరమునన్ సొంపారె నొక్కండునై
యీభూమిన్ వసియింప నెట్టు లిక నూహింపంగ సాధ్యంబె యం
చాభూపాలుఁడు ధర్మజుండు పడె దుఃఖాక్రాంతుఁడై నేలపై. 1

ఉ. సోదరుఁ డావిధంబునను సోలుటఁ గాంచినభీముఁ డంత దా
మోదరుపంపునన్ జని యమేయరయంబునఁ బట్టి పెట్టె నా
మేదినిపై ని పైవలువ మిక్కిలి చక్కనిశయ్యగాఁగఁ గృ
ష్ణాదులు నాంబికేయుఁడును వ్యాసుఁడు మున్నగువారు డగ్గఱిన్. 2

ఉ. చేయఁ బ్రిబోధమున్ గరుణ చిప్పిలునట్లుగ వారు పెక్కువ
ర్ష్యాయము లెన్ని యోగతుల నాతఁడు లేచి విచార మూఁగి "నేఁ
జేయుదు నశ్వమేధమును జెందెదఁ దత్ఫల మైనశాంతమున్
శ్రేయముగా" నటంచుఁ గని శ్రీమహనీయుని వ్యాసు నిట్లనెన్. 3

ఉ. "దేవ! భవత్ప్రబోధమునఁ దేటితిఁ జేసెద నశ్వమేధమున్
గావలయుంగదా ధనము కాంచుట యెట్టులు దాని? లేదు నా
కేవిధమైనయర్థమును నెల్ల ధనంబు సుయోధనుండె తా
నీవఱికే వ్యయించె నృపు లీల్గిరి కోశము రిత్త చూడఁగన్. 4

ఉ. ఏ నెటు లాచరింతు నిఁక నీక్రతువర్య?" మనంగ వ్యాసస
న్మౌని తలంచి పల్కి నిటు "మాన్యగుణాధికధర్మరాజ! లో
కానె ధనంబు సత్కృతికి నార్యమరుత్తుఁడు చేసి యజ్ఞమున్
దానమొసంగె విప్రులకుఁ దాఁ గని యున్నధనవ్రజంబులన్. 5

ఉ. వారలు మోయఁగల్గునొకవంతె గ్రహించి తదీయశేషమున్
గూరిమి పాతిపెట్టి కనుఁగొందురొ యెవ్వరు దీని నింతయున్
వారిదె యీ నటంచు నొకవాక్యముగా వచియించి రందఱున్
నేరిమిఁ దద్ధనంబులను నీవు గ్రహించి వ్యయం బొనర్పుమీ". 6

ఆ. "ఎవ్వఁ డామరుత్తుఁ? డే మూచరించెను,నంతధనము నాతఁ డందె నెట్లు?
కరము తెల్పు వానిచరితం" బనంగను,వ్యాసుఁ డిట్లు చెప్పె వత్సలతను. 7

—: మ రు త్త రా ట్చ రి త్ర ము :—

మ. మనువంశంబున నుత్తమోత్తములు జన్మంబంది రవ్వారిలో
ఘనతన్ గాంచెఁ గరంధముం డతనికిన్ గల్గెన్ సుతుం డొక్కఁ డా
తనిపుత్త్రుండె మరుత్తుఁ డాతఁడు జగద్వంద్యుండు శౌర్యోన్నతిన్
వినుతుం డెంతయు ధర్మనిత్యుఁడు మహావిఖ్యాత తేజస్వియున్. 8

ఉ. ఆతఁ డనేకయాగముల నద్భుతభంగి నొనర్చి దాన వి
ఖ్యాతి గడించె సర్వమును గాంచననిర్మిత మై తనర్చె శో
భాతిశయంబుచే వెలిఁగె నాతనియిల్లు సురేంద్రనంతవాఁ
డే తగఁ గాంచె మచ్చరము నెంతటివాఁ డతఁడో యెఱుంగుమీ. 9

సీ. ఉత్తమోత్తమ మైనయొక్కయాగమును మ,రుత్తుండు దేవగురువరుని గొని
యుపదర్శకుని గాఁగ నొనరింపఁ దలపెట్టె,నీసంగతిన్ విని యెట్లో యిందు
డరిగె బృహస్పతియావాసమున కంత,నతియొనర్చెను బృహస్పతికి "దేవ!
ని న్నుపదర్శగా నెన్నుకొన మరుత్తుఁ,డరుదెంచియుండె యజ్ఞార్థ మేను

గీ. చేయుదును యజ్ఞ మొక్కటి శ్రేయ మెంచి,నాకె యొనరింపు ముపదర్శనంబు వాని
కీయకుము మాట నాయందు నెనరు నీకుఁ,గల్గెనేని"యనఁగ సురగణగురుండు. 10

ఆ. "ఎంతమాట!నీకు హితగురువరుఁడనై,నరునిక్రతువుచేయ నరుగుదునొకొ?
కనకు సంశయంబు కావింపు యజ్ఞంబు,ప్రీతి" ననఁగ నేగె నాతఁ డంత. 11

మ. విని యీసంగతి యీమరుత్తుఁ డరిగెన్ విఖ్యాతుఁ డేతద్గురున్
గనఁగాఁ గాంచి "మహానుభావ!గురువాక్యం బంచు నీమాట న
మ్మిన నే నెల్లను గూర్చుకొంటి నిఁక రమ్మా! యజ్ఞమున్ వెంటనే
యొనరింపంగ" ననన్ బృహస్పతి క్షణం బూహించి "భూపాలకా!. 12

చ. సురపతి చేయుయజ్ఞ మరిసూదన! నే నుపదర్శకుండనై
జరుపఁ దలెన్ సమస్తమును సాధ్యము కాదిఁక నీదుయజ్ఞమున్
జరుపఁగఁజేయ నన్యు నొకసద్గురుఁ జూచుకొనంగ నీకగున్
గర మనురక్తిఁ బో"మ్మనిన గాఢవిషాదముతో మరుత్తుఁడున్. 13

ఆ. తిరిగిపోవుచుండ సురముని యెదురయి,విని విషాదహేతువును గరంబు
జాలిఁ బలికె నిట్లు "సంతాప మేలయ్య!,వినుఁ ముపాయ మొకటి విదితముగను. 14

క. కలఁడు బృహస్పతితమ్ముం,డలఘుం డన్నకును జాల నధికుండు మహా
త్ములు నాతని శ్లాఘింతురు,విలసిలు నాతండు కాశి విశ్వేశుపురిన్. 15

క. పడ దన్నకుఁ దమ్మునికిని, గడువైరము వారు గందు కాశీపురిలో
విడువక యున్మత్తవ్రత,మడుగక యెవ్వారి నేమి యతఁ డుండు నటన్. 16

శా. బాలోన్మత్తపిశాచిభంగిని మదిన్ వైరాగ్య మేపారఁగా
లీలం బూని దిగంబరత్వమును గాలించున్ సమస్తంబు నీ
వాలస్యం బొనరింప కేఁగి మహనీయం బైనభంగిన్ గృపా
లోలుం డాతనిఁ బట్టు మెట్టులో యిటుల్ పొందంగనౌ నాతనిన్. 17

గీ. కాశికాపురి ద్వారంబు కడ నొకశవ,ముంచి నీ వుండు మచ్చట నోసరిలుచు
చూచి వచ్చి యతండు వెన్జూడకుండఁ,బాఱు నాతని వెంటను బాఱు మీవు. 18

ఉ. దూరమునం దతండు నిను దూషణచేయుచు నాఁగిపోవు నీ
వోరిమితోడ వానిపదయుగ్మముఁ బట్టి యనుగ్రహింపఁగాఁ
గోరము తత్క్షణం బతఁడు "కూరిఁ డెవఁడుర పంపె నిఁ?" న్ననన్
నారదుఁ డంచుఁ జెప్పము మనంబున సంశయ మందఁబో కికన్. 19

గీ. "పంపి యేమయ్యె వాఁ" డన్న "వహ్నిఁ జొచ్చె",నని పచింపు" మటన్న నాజనపతి చని
నారదుఁడు చెప్పినట్టులే నడచుకొన్నఁ,దాను సహియించి ఘోరావమానములను. 20

సీ. వరగ నాతనిమ్రోఁదఁ గరుణ సంవర్తుండు,విని జరిగిన దెల్ల విశదముగను
"ఉపదర్శకుఁడ నౌదు నొప్పుగా నీయాగ,మునఁ గాని యీహేతువునను నీకుఁ
బరమవిరోధులై బహువిధంబుల నిన్ను,హింసింపఁజూతు రాయింద్రుఁడు గురుఁ
డపుడు నీవు చలించి యవ్వారిఁ జేరఁగాఁ,దలపోసితివయేని తత్క్షణంబు

గీ. భస్మమగుదువు నాదుశాపమునఁ గాన,నిశ్చయుండవు కమ్ము నన్ విడువ నిపుడె
విడువు మప్పుడు కా"దన్న విని మరుత్తుఁ,డనియె సంవర్తతోడ నాహ్లాదమునను. 21

ఉ. "నీకృప కల్లుకంటె మహనీయ!మఱొక్కటి లేదు నాకు నా
నాకవిభుండు సర్వభువనప్రభుఁ డైన త్రినేత్రుఁడైన దే
వా! కలఁగన్ రవంతయును నట్లు కలంగితినేని దుర్గతుల్
నా కగుఁగాక!"యన్నను మనంబున సంతసమంది యాతఁడున్. 22

క. "ని న్నోనృప! దేవేందుని,కన్నను ధనవంతుఁ జేసి కడు విఖ్యాతిన్
జన్నంబుఁ జేయఁజేసెద,మిన్నవుగా నీవు నెల్ల మేదినినృపులన్. 23

సీ. హిమవన్నగంబున కెసఁగు నుత్తరముగా,ముంజవంతం బని పొలుచుకొండ
ఆకొండమీఁదను నభవుండు విహరించు,శివయును బరిచారశిష్టజనము
సురసిద్ధగంధర్వగరుడచయంబులు,భక్తితో సేవింప బహువిధములఁ
గుసుమముల్ ఫలములు కొమరారు సర్వకా,లముల లతావృక్షసముదయమున

గీ. జరయు రుజయును మృత్యు వాగిరిసమీప,దేశములఁ గానఁబడ వెల్లదిశలయందు
నందు శివుఁ గీర్తనంబుల నలరఁజేసి,యందుఁ గలకాంచనములఁ జేకొందము కడు."

క. అన నిరువురు గని శంకరు,ననుపమసుస్తుతు లొనర్చి యతనియనుజ్ఞన్
గొని తెచ్చిరి కడుమిక్కిలి,కనకంబు మరుత్తరాట్టు కన సంప్రీతిన్. 25

సీ. యజ్ఞవాటంబును యజ్ఞవస్తువులను,సర్వంబుఁ జేసెఁ గాంచనమయంబు
గాఁగ లోకోత్తరగతిని సంవర్తుండు,నడపింపఁగ మరుత్తు నడప యజ్ఞ
మన్నియు సిద్ధంబు లయ్యె నియ్యది విని, వంతనందెను బృహస్పతి కరంబు
నిందుఁ బ్రేరేపించె నెట్టులైనను గాని,తద్విఘ్ను మొనరింపఁ దగినరీతి

గీ. నిందుఁ డగ్నిని ప్రార్థించె నెట్లొ నృపతి,వీడునట్లుగ సంవర్తు వేగఁ జేయు
మనుచు నాతండు చని మరుత్తును గనుఁగొని,విడువ సంవర్తుఁ ప్రార్థించె వేయిగతుల.

క. నయమున భయమునఁ జెప్పిన,స్మయమున "నోయగ్ని!యింకఁ జాలును బొమ్మా
రయమున లేకున్నను ని,ర్భయతన్ భస్మంబొనర్తుఁ బావక!"యనినన్. 27

ఉ. పావకుఁ డామరుత్తుభయవాక్యములన్ విని యేఁగి యిందుతో
నీవిధ మంతయున్ దెలిపి "యింకఁ గృపన్ ననుఁ బంప"కన్న నా
దేవవిభుండు వేఱొకనిఁ దెంపుగఁ బంపె నతండు పోయి యా
భూవరుఁ డౌమరుత్తుఁ గని పొల్పుగ నిట్లనియెన్ సభాస్థలిన్. 28

ఆ. "ఓమరుత్తరాట్టు!నీమహాయజ్ఞంబు, నడప సురగురుండె యొడఁబడియెను
గాన యాజకునిగ వానిఁ గైకొని యజ్ఞ,మాచరింపు మిందుఁ డలరు దాన. 29

గీ. అమరపతియాజ్ఞ నీ విది యాదరింప,వేని యాతనివజ్రంబు తోన వచ్చి
నిన్ను నీవారి నెల్లరి నీఱొనర్చు",నన్న నాతనివాక్యముల్ విన్ననృపతి. 30

చ. అమరవిభున్ బృహస్పతిని నగ్నిని దక్కినవారి నందఱిన్
గ్రమముగ లక్ష్యపెట్టక నిరాకృతి చూపినఁ గోపగించి వ
జ్రమును నురేందుఁ డంపఁగఁ ద్వరన్ జనుదెంచె భయంకరంబుగా
నమితరవం బొనర్చుచును నంత మరుత్తుఁడు భక్తియుక్తులన్. 31

మ. ముని సంవర్తు శరణ్య మంగఁగఁ గడున్ మోదంబుతో నాతఁ డ
జ్జనపాలుం గరుణించి వజ్రిభయమున్ సర్వంబుఁ బోఁగొట్టి పీ
తిని "రాజా!వరం మొండు కోరుకొనుమీ దివ్యంబుగా నిత్తు" న
న్న నతం డోమునిచంద్రి!నీకరుణకన్నన్ మిన్న యేమున్నదో?. 32

గీ. సర్వసముఁడను లే దేమిశత్రిబుద్ధి,నీకటాక్షంబు నాపైని నెగడెఁ గాన
నిందుఁ డరుదెంచి సంపీతి నీయ నేను,గ్రితువిభాగముఁ గైకొనుంగాక! దేవ!". 33

సీ. సంవర్తుఁ డట్లై యా సందేహ మే లని, కరుణించి యారాజవరునిఁ బూని
యజ్ఞ మారంభించి యత్యంతశక్తిసం,పన్నంబు నౌమంత్రిబలముఁ బంపి
యింద్రిని మఱియును నితర దేవతలను,వచ్చునట్లుగఁ జేసి భక్తిమీఱఁ
దాను మరుత్తుండు తగుమన్ననలు చూప,నానందమంది యాయమరవిభుఁడు

గీ. నృపుని గొనియాడి సంవర్తుకృపను గోరి,"గురుని భ్రాతవు గురుఁడవే కూర్మిమీఱ
నిన్నుఁ గొల్తు" నటంచును సన్నుతించె,నమరు లత్యంత మానంద మంది నిలువ. 34

గీ. అప్సరఃస్త్రీలు చనుదెంచి యమరవిభుని,యాజ్ఞ బహురీతు లొప్పునృత్యము లొనర్ప
వచ్చి గంధర్వ లట్టులే పాటపాడ,భువియు దివియును నొకటయి పొలిచె నపుడు. 35

చ. స్వాయముగ యాగభాగములు సర్వనిలింపులు దేవభర్త వి
స్మాయముగఁ జూచువారలకుఁ జక్కఁగఁ గైకొని తృప్తిపొంది రిం
త యనువమంబుగా నృపుఁడు తాఁ బరిపూర్తి యొనర్చి యజ్ఞమున్
దయ నొసఁగెన్ సమస్తము ముదంబునఁ గాంచనముల్ ద్విజాళికిన్. 36

ఉ. వారలు మోయఁగల్గినవి వస్తువులన్ గొని యన్య మైనసం
భారములన్ సువర్ణములఁ బాతుగ నొక్కటఁ బెట్టి యెవ్వ రీ
దారిని బోవుచున్ గని ముదంబునఁ గొందుఱొ వారిదే యగున్
వారికి దోష మేమియును బట్టదు వారియదృష్టమే యగున్. 37

గీ. అనిరి గావునఁ దెచ్చి నీ వవి క్రితువును,నిర్వహింపుము దేవతానిచయతృప్తి
కరముగా" నన మరల దుఃఖంబునందె,ధర్మజుఁడు వ్యాసవాక్యముల్ తగ వినియును.

ఉ. అప్పుడు కృష్ణుఁ డిట్లనియె నాతనితోడను "ధర్మరాజ!నీ
విప్పుడు పొందుదుస్థితియె మృత్యువు ధైర్యము ముక్తివంతలే
మువ్వను దెచ్చు శత్రివులు ముఖ్యులు లోన చరింతు రీ వారి నే
ర్పొప్పుగ గెల్చువాఁడె యగు నోయి!మహాత్మఁ డగంశయంబుగన్. 39

సీ. వ్యాధులు రెండు దేహవ్యాధి మఱియును,మానసికవ్యాధి మానవునకు
వాతపిత్తశ్లేష్మరీతులు సమమైన,స్వస్థత లేక యస్వస్థత యగు
దేహంబునకు నట్లె త్రిగుణసమత్వంబు, సుస్థితి విషమత దుస్థితి యగు
మానసంబున నెంతమాత్రంబు నెవ్వాడు,మూఁడు నేకత్వంబు పొందకుండు

గీ. తెలిసి వాతాదులన్ గుణముల మనమున,సమత విలసిల్లుఁ పరశాంతి యగును
తనస్వభావముచేత వాతపిత్తశ్లేష్మములు మాఱి నరుఁ డందు దీనత కడు.

గీ. బాహ్యజయము జయంబుగాఁ బరిగణింప,రాత్మవిజ్ఞులు తలఁపఁగా నంతరరుల
గెలిచినమహాత్ముఁడే జగంబుల నిరంత,రంబు పూజింపఁబడును సుఖంబు గాంచు. 41

ఉ. తోడుగ నాత్మయే పరమదుర్భరశత్రివు నౌ మనంబు నె
వ్వాఁడు జయించు శాంతమును వాఁడు కనున్ గనలేనివానికిన్
గీడు ఘటిల్లు శాంతమున గెల్వుము నీవగ యాంతరంబుగా
నేఁడె జయింపు యుద్ధమున నీ కగు దుస్థితి యిట్లు కానిచో. 42

గీ. ప్రకటమాచుండు రెండక్షరములను మృతి,బ్రహ్మ మదియును మూఁడక్షరముల నొవ్వా
'మమ' యనంగను మఱియు 'నమమ' యనంగ,జరుగుచుండు నీరెంటికి సమర మెపుడు.

గీ. శాశ్వతము తత్త్వమునున దెచ్చటను లేదు,తనువు దానికి భూతసంతతికి లేదు
శాశ్వతత్వము మఱియు నాశనము కలదు,కాన హింసయె లేదు సుజ్ఞానదృష్టి. 44

చ. మమతను గాంచనప్పుడు సమస్తజగంబును నేలుచున్న దో
షము లవమైనఁ గల్గ దింక సంతతమున్ వనిఁ గాయకూరలే
నములుచుఁ జేసినన్ జపము నాశముఁ గాంచు నతండు నెల్ల వ్య
ర్థమె యగుఁగాన లోనఁ గలదాయల గెల్వవలెన్ యుధిష్ఠిరా!. 45

క. అంతశ్శత్రివులందున, నెంతయుఁ గాముండె యగు జయింప నసాధ్యుం
డంతయు వ్యర్థమె యత్నం,బెంత యొనర్చినను గెల్వ నీతని నెవఁడున్. 46

సీ. 'కామగీత' లనంగఁ గలవు వానిని విను,గాముఁ డిట్లనియె జగంబుఁ గాంచి
"నను నెవ్వాఁడు జయింపఁ గనలేఁడు బాధింపఁ,జాలఁ డించుక యెంత చదువరియును
వేదవేద్యుఁడ నౌచు వెలయుదు నన్ గెల్వ,వలె ననుకొనువాని భావ మగుదుఁ
దపమున నన్ గెల్వఁ దలఁచువానికిఁ దపఃఫలకాంక్షనై వాని వ్యర్థపఱితు

గీ. మోక్షమును గోరి నన్ గెల్వఁబూనువాని, కగుదు మోక్షకాంక్షను దాన నతఁడు చెడును"
ననుచుఁ బెక్కు తెఱంగుల నాతఁ డనియెఁ,దన్ను గెల్చుట దుర్ఘట మెన్నఁడు నని. 47

చ. పని యొనరించు చీపనికి బాధ్యుఁడ దీనిని నిర్వహింతు నే
ననునొక భావమున్ గనమి నద్భుత మౌతప మాచరించు చం
దున ఫలకాంక్ష లేమి యఁట తోఁపఁగనీయక ముక్తికాంక్ష యై
నను జరియించునాతఁడె వినమ్రితఁ గాము జయింపఁ గాంచెడిన్. 48

క. మనమునఁ గోరిక నిల్పని,జనుఁడే గెల్వంగనోపుఁ జక్కగఁ గామున్
మనమునఁ గోరిక నిల్పక,యనవద్యా!యశ్వమేధ మది చేయుమయా! 49

మ. లవమాత్రంబు ఫలాభిసంధియును లౌల్యం బెంతమాత్రంబు లే
క వరేణ్యాబుగ నశ్వమేధము నిఁకన్ గావింపుమీ కాము ధ
ర్మ్మవుగాఁ జేసి విషాదమందకుము మర్త్యుల్ మృత్యువుం గాంచి రం
చు విషాదించిన రారు చచ్చినజనుల్ శుద్ధాంతరంగుండవై." 50

మ. అని బోధింపఁగఁ గృష్ణుఁడున్ విని మనం బానందమగ్నంబుగాఁ
గని శాంతిన్ వహియింతు భూభరము నిక్కంబంచు ధర్మాత్మజుం
డనుమానంబు నశౌచశంక యిఁక నావంతైన లేకుండుభం
గిని గంగాతటమందు నుండు నని యంగీకారసమ్మాన్యుఁడై. 51

గీ. పెద్దలకుఁ గృతజ్ఞతఁ దెల్పి వీడుకొలిపెఁ,జేసి సాష్టాంగములు పెక్కువ్యాసమానిఁ
గాంచి హిమగిరి కరుగుచోఁ గావలయును,దోడు మీ రని మునిఁగి సంతోషవార్ధి. 52

గీ. వింత యెంత మహాభాగ్యవంతులకొ క,దా!త్వదీయకారుణ్యం బుదారముగను
దొరకుట నిజంబు త్వద్దయాపరతవలన,భాగ్యవంతుఁడ నే నని పలుకఁగందు." 53

క. అన విని సంతసమునఁ గృ,ష్ణుని యామోదంబు వడసి శుభకరముగ స్వే
చ్ఛను నేగిరి తమనెలవుల,కును ధర్మజుఁ డచటనుండి కొన్నాళ్లంతన్. 54

క. వరలోకక్రియ లెల్లను,జరపి మహాదానవితతి జరపి పిదప సో
దరకృష్ణసహితుఁడై చనఁ,గరిపురికి యుధిష్ఠిరుండు కనె రాజ్యంబున్. 55

క. అందఱుఁ బ్రీతిం గాంచఁగ,సుందరముగ రాజ్య మేలుచున్ ధర్మజుఁ డిం
పొందఁగఁ గృష్ణార్జును లా,నందంబునఁ గడపుచుండు దినంబులు ప్రీతిన్. 56

సీ. పొలుతు రిందప్రస్థపురమునఁ గృష్ణార్జు,నులు విపక్షపూజల నలఘుసత్క
థాశ్రవణంబునఁ దగుకావ్యరసగోష్ఠి,గతవిషయంబుల స్మృతి యుధిష్ఠి
రునికృతకృత్యత యనుపమమగుశాంతి,యుయసభఁ గూర్చుండి మాటలాడు
కొనుచుండు రీరీతిఁ జనుచుండ దినములు,కృష్ణుఁ డిట్లనియెను గ్రీడితోడ

గీ. "దేవకీవసుదేవులఁ బావనాగ్ర,జుండు బలరాము యాదవసుతచయంబుఁ
జూడఁగోరుదు ద్వారక వీడి చాల,కాలమయ్యెను బంపు సఖ్యంబు మీఱి. 57

చ. అనువగువేళ నీవు భవదగ్రిజుతోడను జెప్పి ప్రీతితో
ననుమతి నాతఁ డిచ్చునటు లర్జున! చేయుము పోయిరమ్మటం
చననియెడన్ యుధిష్ఠిరుఁ డహా మన సొప్పదు పోవ నాకు నా
తనివచనంబునట్లనె వ్రితంబు చరింపఁగ నెల్ల వేళలన్.

క. పోదము కరిపురమున కను, యాదవనాథునకు ననియె నర్జునుఁ డిట్టుల్
మోదమునఁ జూత మట్లే, కాదన నొకమాట నాకుఁ గాదనకు సఖా! 59

గీ. రణమునకు ముందు కలఁగి నే రణమొనర్ప, నన్నయవ్వాడు తత్త్వాసమున్నతవచ
నంబు లెన్నియొ చెప్పితి వంబుజాక్ష!, మఱిచితిని వాని నిం కొకమాఱు చెప్మా." 60

చ. అని యడుగన్ ముకుందుఁ డహ! యంతటిబుద్ధియు శ్రిద్ధ నీకుఁ గ
ల్గెనుగద! చెప్పినప్పుడె వలెన్ మది నిల్పఁగ శాశ్వతంబుగా
ననువగునే వచింప మును నాడినయట్టులు? లభ్యమౌ నె నే
వినియెదఁ జెప్పుమన్నపుడు విజ్ఞుఁడు చెప్పఁగ శక్తుఁడున్ సదా? 61

సీ. ఒకనాఁడు నాకడ కొక్కవిప్రుఁడు వచ్చెఁ, బూజించి యతని నేఁ బొలుపుమీఱఁ
గృపను దత్త్వజ్ఞాన ముపదేశ మిమ్మని, కోరితి నాతండు కారుణికతఁ
జెప్పె నిట్లని "కృష్ణ! చెలువారుఁ గాశ్యపుఁ, డనెడి బ్రాహ్మణవర్యుఁ డతఁ డొకపుడు
సిద్ధు నొక్కనిఁ జేరి సేవించి శిష్యుఁడై, జ్ఞానమహోపదేశం బొనర్పఁ

గీ. గోర నతఁ డిట్లు చెప్పె "విస్తారమైన, పుణ్యకర్మము లొనరించి పొందినాఁడ
నిహసుఖంబులు స్వర్గంబు నింతలోనె, క్షీణపుణ్యుఁడ నౌటచే క్షితిఁ బడితిని. 62

శా. కామక్రోధమనోరుజప్రతిచేఁ గంటిన్ సహస్రంబులై
యేమాత్రంబు సుఖంబు లేనిభవముల్ హీనంబు లౌదుర్దశల్
క్షేమం బన్నది లేక పుట్టు టటుపై గిట్టంగనే కాని లే
దీమర్త్యత్వమునన్ స్థిరత్వ మని యూహింపం గనంగాంచితిన్. 63

మ. ప్రతిజన్మంబున నాలుబిడ్డలు పితల్ భ్రాతల్ మహాబంధు సం
తతు లత్యంతము నన్నిజాతులను బొందంగాంచితిన్ వారిచే
మతి లేనట్టిసితుల్ గడించితిని సమ్మానావమానంబు ల
ప్రతిమానంబుగ నందితిన్ నరకముల్ బాధల్ కనంగాంచితిన్. 64

ఆ. పుట్టి పెరిగి గిట్టి పుట్టుచుఁ బెరుగుచు, గిట్టుచుండి మరలఁ బుట్టుచుండి
లెక్కపెట్ట లేనియక్కమలాఁకుల, పాలు త్రాగి త్రాగి బలిసి బలిసి. 65

ఆ. కోట్లకొలఁదు లైనకోమలాంగులఁ గూడి, సురల మరల మరల సురతపరత
కోట్లకొలఁది కొడుకు కూఁతుళ్లనుం గాంచి, మురిసి వారు చావఁ బరితపించి. 66

ఆ. విసివి విసివి విసివి వేసారి భవమన్న,సదమలంబు నైనజ్ఞాన మంది
యఖిలలోకవిశ్రుతాత్మప్రసాదంబు,గంటి సిద్ధిపదముఁ గంటి మంటి. 67

సీ. నీమ్రోఁదికూరిమి నీకుఁ జెప్పెద విను,మమలరహస్యంబు లన్నిసుమ్ము
తనువు లన్నియుఁగూడ ధర్మసాధనములు,ధర్మ మాత్మజ్ఞానదంబు కాన
నాత్మహితంబున నాకాంక్ష కలదేని,తనువుల రక్షింపఁదగును బ్రీతిఁ
గాలంబు నావశ్యకము విచారింపక,తినరాదు సురతంబు గనఁగరాదు

గీ. కన నకాలభోజనము నకాలనిద్ర,మఱి యకాలభోగంబులు మహితదుర్గ
ణంబులను గల్గు నాయాస మఖిల బాధ,లట్టి దోషత్రయంబును నడఁపవలయు. 68

గీ. చేయఁదగినపనులు చేయక మానినఁ,జేయరానిపనులు చేసిన మఱి
కామదోషములను గాంచిన మిక్కిలి,కలుగురోగములు జనులకును గడు. 69

ఉ. పైత్యవికారముల్ పరిబలి ప్రాణులకున్ గడుఁగూర్చు బాధలన్
నిత్యము శ్లేష్మవృద్ధి యయి నిల్వక యింద్రియహాని పీడయౌ
నత్యధికంబు వాయువది యంగములం గని చెడ్డవ్యాప్తి సాం
గత్యము గాంచి పైత్యమునఁ గల్గఁగఁజేయు ననేకరోగముల్. 70

చ. జ్వరముల సన్నిపాత మది చాల భయంకర మన్నిరీతులౌ
జ్వరములు బాధకంబులగుఁ బ్రాగ్భవకర్మము లిట్లు మానవున్
గరమును బాధపెట్టఁగను గాయముఁ బాయును జీవుఁ డాపయిన్
నరకము దుష్కృతంబులను నాకము పుణ్యములన్ లభించెడున్. 71

గీ. ధర్మపరు లేఁగి సుఖయింతు రిలఁప సోమ,సూర్యతారకాలోకముల్ సుఖముల వ్యయ
మగును గతపుణ్య మావయి నవనివయిని,మరలఁ బుట్టుకల్ చావులు మరలఁ గలుగు.

చ. కనఁగ శుభాశుభంబు లగుకర్మములన్ జననంబు చావు క
ల్గును నరుఁ డెంతకాల మిహలోలతఁ గాంచఁడొ మోక్ష మంత దాఁ
కను ద్వార మోక్షమందుటకుఁగా శమమున్ దమమున్ శుచిత్వమున్
వినుతము బ్రహ్మచర్యమును విశ్రుతదానదయాదు లన్నియున్. 73

చ. అలవడఁజేసికొంచును మహాత్ములఁ బెద్దలఁ జేరి ధర్మముల్
సులభముగా నెఱుంగుచును సొంపుగ నింద్రియముల్ జయించి పె
ద్దలపరిచర్య నాపదలఁ దప్పుకొనంగనుచున్ బ్రశాంతితో
మెలఁగుచు బ్రహ్మభాజనత మేలును గూర్చుకొనున్ నరుం డిలన్. 74

సీ. సమకూర్చుకొనుచు సూక్ష్మబ్రహ్మచర్యంబు,దీనిచే నుత్తమస్థిరత గనుచు
నన్నియు బ్రహ్మంబె యను భావ మగును సూ,క్ష్మబ్రహ్మచర్యంబు మఱియు దీన
హర్షశోకంబుల నందఁడు మనుజుండు,మోహాంధుఁడును గాఁడు ముదమును గని
సంసారనిస్సంగసముచితసంసిద్ధిఁ,గాలక్రమంబునఁ గాంచఁగనును

గీ. వినుము తొలుదొల్త నంబుజాసనుఁడు చేసి,ప్రథమసృష్టి విధానమున్ ప్రభుత దానిఁ
జేతన మొనర్చె క్షర మని చెలఁగు నదియె,తత్పరం బక్షరం బనఁ దనరుచుండు. 75

చ. చరమును నక్షరంబు ననుజంటను రాజిలు సర్వభూతసం
సరణసముద్భవంబులకుఁ జక్కనిబీజము లాయజుండె యే
ర్పఱిచెను భూతసంతతికి రాకయుఁ బోకయు నందుచేతనే
కరము భ్రమించుచుండు నది కాంచిన మర్త్యుఁడు పుణ్యసంతతిన్. 76

సీ. తలపోయు నిట్టులు;తను వతిచంచల,మచిరముల్ సుఖదుఃఖనిచయము లవి
దేహ మెల్ల నశుచి దృష్టికిఁ గనఁబడు,వస్తుజాతంబు నశ్వరము మిగుల
కర్మనిరూఢతఁ గన మహాజాడ్యంబు;,తలపోసి యిట్టులు తన్నుఁ గప్పి
మోహాంధకారము మూలమట్టుగఁ ద్రోచి,మోక్షేచ్ఛఁ గల్మషములను దొలఁచి

గీ. మునుఁగకుండును సంసారమునను జన్మ,జరయు రుజయును మరణంబు సంతతిఁ గని
విసివి విసివినమర్త్యులు వెదకికొందు,పరమపదమును నావృత్తివిరహితమును. 77

గీ. మూఁడురకములవారలు ముక్తి గందు,మొదటివా రజనంబును బూతమైన
చోటఁ గూర్చుండి తమమనస్సులను నెట్టి, చింతలును లేక యత్యంతశాంతిఁ బరగి.

క. మనసునఁ దోఁచెడి వెల్లను, మనసుననే యణఁచివైచి మనుచు నిరాలం
బను లగుచు నుండువారలు, ననుమానము లేక కందు రమలపదంబున్. 79

గీ. సర్వమిత్రులు మఱియును సర్వసహులు, నిర్జితేంద్రియవర్గులు నిర్భయులును
గామకోషవిహీనులు కడుఁ బ్రశాంతు, లరయ రెండవరకమువా రగుదురు కన. 80

గీ. ఎవరు మానాభిమానము లించుకయును, లేక భూతంబులం దాత్మనే కనుచును
నుందురో వారు ముక్తు లానందమయులు, సుకృతు లౌదురు మూఁడవరకమువారు.

చ. సమతను నుండుద్వంద్వములఁ జక్కఁగ నెవ్వఁడు కాంక్ష ద్వేష మే
పరిముఖుఁడు కాంచకుండు ప్రియబంధువు శత్రువు లన్నయట్టిభా
వమె కనఁ డెవ్వఁ డెవ్వనిఁ దివర్గము నేమియు నెప్పు డింతయున్
భ్రమ కలిగింప దెవ్వఁడు విరక్తుఁడు వాఁడె గడించు మోక్షమున్. 82

క. సంకల్పములు సమస్తము, శంకను గన కెవఁడు వీడఁజాలును ముక్తిన్
శంకరుకృప శాంతంబు వ,శంకర మగు నెవని కతఁడు సంపాదించున్. 83

గీ. దేహి దేహవిభాగంబు తేటపడఁగ, దేహిగాఁ దన్ను నెంతయుఁ దెలిసినతఁడె
జననమరణపరివాహంబుఁ జాలు దాఁట, నన్యునకుఁ దప్ప దిది యేమియైనఁగాని. 84

గీ. జననమరణాదిఁ దొలఁగించుకొనినయతఁడు, బ్రహ్మచర్యవ్రతంబు సద్బలమువలన
నన్యులకు ముక్తి నీయఁ దా నర్హుఁ డగును, భూతములభయ మాతండు పొందకుండు.

గీ. అస్త్రశస్త్రాదు లతని నావంతయైన, బాధపెట్టఁగ లే వైంద్రివదమునైన
నతఁడు కోరఁడు జలబాధ యగ్ని బాధ, యతని కుండవు నిరతముక్తాత్ముఁ డతఁడు.

మ. తనలో నెవ్వఁడు తన్నుఁ జూచుకొనునో ధన్యంబుగా నాతఁ డం
దును సౌఖ్యంబును శాశ్వతంబుగను పొందున్ ముక్తి నాతండె యా
వినుతం బౌస్థితి కల్గ హేతువు మహాబీభత్ససంసారవా
ర్ధిని జన్మింప వలెంగదా విసు వదే దివ్యత్వ మందిచ్చెడిన్. 87

గీ. పైకిఁ బోనీక మనసును బాహ్యవస్తు, సమితిమీఁదికి లోనికిఁ జనఁగఁజేసి
యెచటనో యాఁపి కదలనీ కెసఁగఁజేయ, వలయు దానను యోగసంపద రహించు.

గీ. లోన నిల్చినమనమును బూని విడువ, కాత్మ వెదకుచుఁ గని వివేకంబు దాన
బ్రహ్మముం గాంచు నది గోచరంబు కాదు, చక్షురాదిక మింద్రియసమితి కెపుడు.

గీ. సర్వమలరహితంబు ప్రసన్నమైన, మన మనెడిదీపమే దానిఁ గను సతంబు
అట్టి బ్రహ్మ ముజ్జ్వలభంగి నలర దాని, యోగవంతుండు కని మోదసాగరుఁ డగు.

క. అని చెప్పి గురుఁడు చనినను, విని శిష్యుఁడు ధన్యుఁడయ్యె వినిపించితి నీ
కును నేను పోయివచ్చెద, ననియంతర్ధాతుఁడు నయ్యె నాద్విజుఁ డంతన్. 91

చ. అని వచియించి కృష్ణుఁ డిఁక నాదర మేదురతన్ "మహాసభా!
విను 'మభయం' బనంగ ఘనవిశ్రుతి గాంచినయొక్కగాథ నీ
కును దెలియున్ విశేషములు గొప్పవి మున్ను మహాద్విజుం డొకం
డనుపమవిజ్ఞుఁ డుండెఁ దనయాలి కతండు వచించె నిట్టులన్. 92

చ. "వినఁ గనఁ జేయ భీకరత విశ్రుతి గాంచెను గర్మ లెల్ల వా
నిని దగ నాచరించి యవనిన్ గనవచ్చును సిద్ధి నందు న
మ్మినజను లజ్ఞులై కనుక మేదిని నెవ్వరు నిష్క్రియాత్ము లెం
దునఁ గనరారు కల్గినను దుష్టులు నింద యొనర్తు వారలన్. 93

క. విమలంబైనది నైష్కర్మ్యము దానను గందు నాత్మయందున బ్రహ్మం
బు మహాత్ములు దాననె శాంతము యమమున్ గాంచి యుందు తత్త్వజ్ఞులునై. 94

గీ. సలలితాక్షరోపాసన వలయుఁ జేయ, అక్షరం బనుతత్త్వంబె యగు నతీత
మరయ బుద్ధ్యాదులకు దీనియందె ప్రాణ, పంచకము కల్గు డిందుఁ బ్రవర్తిలి తుద.

గీ. ఒప్పుచుండును బంచవాయువులు మనము,బుద్ధి యనున వేడును సుపర్సిద్ధజిహ్వా
లగుచు వైశ్వానరునకు నీయఖిలములగు, పార్ణులం దుండు నగ్ని వైశ్వానరుండు.

సీ. వైశ్వానరుం డన్నఁ బార్ణుల దేహంబు,లం దగ్ని రూపియై యలరునాత్మ
ఘ్రేయంబు భక్ష్యంబు దృశ్యంబు స్పృశ్యంబు,శార్వ్యమంతవ్యముల్ సకలమైన
బోద్ధవ్య మనునేడుఁ బొలుపారు సమిధలై,ఘ్రాత భక్షయితయు దర్షి స్పృష్ట
శోతయు మంతయు ఖ్యాతుఁడౌ బోద్ధయు,నీసమిధలు వేల్చుబుద్ధిజతతి

గీ. సప్తహోత్రవిధాన మీసరణిదగును–,పదివదనములు చెలఁగువైశ్వానరునకు
దిశలు వాయువు సూర్యుఁడు శశియుఁ బృథ్వి,పావకేంద్రిపజాపతుల్ పరగ మఱియు.

గీ. విష్ణుమిత్రాత్మకంబులై వెలయును బది,స్పర్మరూపముల్ రసగంధ సమితి మఱియు
నరయ వక్తవ్యకర్తవ్య మనునవియును,నవల గంతవ్యము విసర్గ మతిముదంబు. 98

గీ. ఇవి హవిస్సులు కర్మముగ నెవరు వీని,నాహుతు లొనర్తురో విను మవల శోత్రి
మరయఁ ద్వక్చక్షువులు జిహ్వా యవల ఘ్రాణ,వాక్కులను పాణియును పాదపాయువులును.

గీ. ఇఁక నుపస్థ ననంగ దశేంద్రియములు,వెలయు నిట్యాది దశహోత్రవిధి యనంగ
ఇందు నొకవిధి జీవాత్మనే యొనర్చి,కన నుపదర్షి గాఁగ నేఘనుఁడు ప్రీతి. 100

క. అంతర్యాగము సలుపునొ,వింతగ నాతనికి ముక్తి వెలయును జనిమృ
త్యంతంబౌ శాశ్వతముగ,నెంతని కొనియాడనగునొ యిట్టిమహాత్మున్. 101

క. వినుము బహిర్యజ్ఞపరులు, గనుచుందురు చావుపుట్టుకలు సంతతమున్
కని గమనాగమనంబుల,ననుపమదుఃఖార్ణవంబు నందు మునుఁగుచున్. 102

క. పురుషార్థబుద్ధి కలిగిన, వరమానస మనుసరించుఁ బ్రణవంబున సు
స్థిర మైనవాక్కు నెంతయు,వరమగు మానసముకన్న వాక్కే మిగులన్. 103

గీ. ఘోషిణి యనంగ మఱియు నఘోషిణి యన,రెండు తెఱఁగులు వాగ్దేవి రెంటియందు
శ్రేష్ఠమగును రఘోషిణి చెన్నుమీఱి,నుత్తమరసంబు నది కురియుటను మిగుల. 104

గీ. అరయ ఘ్రాణాదికంబులు నైదు మనసె,బుద్ధి యొక్కయధిష్ఠానమునను నున్న
నెఱుఁగ వన్యోన్యవిషయంబు లించుకయును,ఘ్రాణ మెఱుఁగదు గంధమే కాని యొండు.

చ. మనమును నింద్రియంబు లొకమాఱు పరస్పర మెవ్వ రెక్కు డం
చును గని వాగ్వివాదమును సొంపుగ నంత్యమునన్ గ్రహించె నై
దును మనమున్ సమైక్యమును దోయక యున్నచె భోగజాలమం
దను సుఖియింప నౌ ననుచుఁ దథ్యము చూడ నిదే తలంపఁగన్. 106

గీ. ఐదుప్రాణంబు లొక్కమా ఱిడిగె నిట్లె,బ్రహ్మదేవుని మాలోఁ బ్రివర మెవ రని
య్యెదు నెక్కువ యే సమయంబుఁ బట్టి,పరగుఁ డన్యోన్యమిత్రభావమున సుఖత. 107

క. అని చెప్పె నతఁడు;నారదుఁ,గని యడిగెను దేవమతుఁడు గారవమొప్పన్
మునినాథ!చెప్ప కృపతో, జననాదిగఁ దనువుఁ జేరుసత్పవనములన్. 108

చ. తెలిపెను నారదుం డపుడు "దేవమతా!మహనీయవిప్ర!సం
ధిలను సమానవాయు వది తేజముతోఁ బురుషుండు శుక్రమున్
సలలితభంగిఁ గాంచుతరుణంబున నట్టులె శోణితంబు నె
చ్చెలి గను వ్యానమూలమునఁ జెన్నగు గర్భము రెండుఁ జేరినన్. 109

గీ. రెండుఁ జేరినయంతఁ బ్రాణుండు పొలుచుఁ,బ్రాణశుక్రముల్ కతము లపానునడత
కరుగుఁ బ్రాణుఁడు పైకిని నడుగునకు న,పానుఁడును మధ్యఁ గల వన్యవాయుచయము.

గీ. ప్రాణవాయువున కపానవాయువునకు,నడుమ సర్వదేవాత్ముఁడు పొడమి మిగులఁ
దనరు భవ్యము గాఁగను దాన వాయు,వతనిఁ బావకుఁ డని కొల్తు రాత్మవిదులు.

సీ. వెలయు నహోరాత్రిములు శుభాశుభములు,మఱియు సత్యాసత్యమహితములను
సదసత్తు లిత్యాదిసమధికద్వంద్వంబు,లలరుఁ బ్రాణాపానములకుఁ బేర్మి
అరయ నుదానంబె యగు మధ్యవర్తియౌ,వహ్ని యతీతము ద్వంద్వములకు
పరమశాంతి యనంగ బ్రహ్మం బనంగను, దనరుఁ బేర్మి గుచు నుదానమునకు

గీ. దీనిఁ గందు రంతర్యాగదీక్షితు లని,నలినగర్భుఁడె వచియించినాఁడు మున్ను
అతివ!చెప్పెద వినుఁ రహస్యంబు నొకటి,దాన జీవాత్మతత్త్వంబుఁ దగుఁ దెలియఁగ.

సీ. కరణంబు కర్మము కర్తృకారకములు,మూఁడింటిచే సర్వమును నడచును
ఘ్రాణాదు లైదును గన మనంబును బుద్ధి,కరణహేతువు లగు గంధము మొద
లైనట్టి విషయంబు లైదును మంతవ్య,బోద్ధవ్యములు గూడి పొలుచుఁ గర్మ
హేతువు లయి కర్తృహేతువుల్ వినుఁ మిఁక,మూర్కొన ముట్టఁగా మొదలయినవి

గీ. వెలయు విషయానుభూతి యీవీనివలన,దీని విడచుటకై నిష్ఠఁ బూనుఁ బె యగు
మోక్షహేతువు విడువక పొందుఁ బె యగు,బంధహేతువు వేయేల వనిత!యింక. 113

ఆ. ముక్తభావమునకు మూలంబు యోగయ,జ్ఞంబు దానికి వినుఁ మంబుజాక్షి!
సర్వవిధము లరయ సరియైనదక్షిణ,విడుచు టగును సర్వవిషయములను. 114

క. ఆదక్షిణ గొని శ్రీదా,మోదరుఁ డానందమంది పొలువుగఁ గొను స
మ్మోదాంబుధి. తనలోనికి,నాదశ మోక్షం బటంచు నందురు పెద్దల్. 115

సీ. అక్షరోపాసన మత్యంతహితకర,మని చెప్పె సురల కాయజ్ఞభవుఁడు
కామదస్యులు కల్గి కడుఁ గ్రోధతిమిరమై,నిఖలలోభవ్యాళ నిచయ మున్న
దుర్గముం గడచి సంతోషమ్ముతో శాంతి,వనమును జేరు టవ్యయపదంబు
సంకల్పవిరహితస్వాంతంబునను ద్వేష,రాగంబు లెఱుఁగక రక్తి లేక

గీ. కోరకున్నను మేలగుఁ జేరనీక,యెంత తొల్చినఁ గీడది సుంత పోవ
దిది స్వభావము విజ్ఞానవిదిత మిది యె,ఱింగి తామర జలకణరీతి నుండు. 116

గీ. అరయఁ బశుయజ్ఞమునకంటె నధికశుభద,మగుఁ దపోయజ్ఞ మనిరి మున్నఖిలరాజ
వధ యొనర్చినభృగురాముపంక ఁ జూచి,వానిపితృదేవతలు మఱి వనిత!వినుము. 117

ఉ. తొల్లి యలర్కభూపతి సుదుస్సహమై చను నింద్రియంబులన్
కొల్లగఁ గూల్ప బాణములఁ గొన్నిటిఁ గైకొని యేయఁబూనఁగా
మెల్లగ నవ్వి పల్కె నిటు"మేదినిపాల!నశింతు వీవె మ
మ్మెల్లరినిన్ దపంబునఁ యెంతయు శాంతిని గెల్వఁజూడుమీ." 118

గీ. అన నతఁడు క్రోధమును వీడి యట్లొనర్చి,పరమశాంతిని మేలుగుపదముఁ గాంచె
నంబరీషమహారాజు నటులె బాహ్య,శత్రివులతోడ గెల్చె లోశత్రితతిని. 119

గీ. జనకుఁ డొకసారి యొక్కవిప్రునిపయిఁ గని,యలుక "నాదేశమును వీడి యవలి కేఁగు"
మన్న నాతఁడు "నీదేశ మనున దేదొ, తెలియఁజెప్పినఁ బోయెదఁ దెల్వి "ననిన. 120

క. తన దనునది యేమాత్రం,బును లేకున్నట్టిజనకభూజాని కడున్
గని లజ్జను దలవాంచెను,నుపమశాంతపరిధానుఁ డగుటన్ దెలివిన్. 121

గీ. అతని మెచ్చి వరం బిచ్చి యనియె విప్రుఁ,"డేను యముఁడను నిన్ జూడ నేఁగుదెంచి
నాఁడ నీకు వివేక మనంత మగుచు,శాంతి యొసఁగుత" మని యేఁగె జనకుఁ డలర.

సీ. పరమహితంబును బలుకుదు విను మింతి!సంసారవర్తనఁ జక్కవిడిచి
యేకాంతినై యున్ననాకడ కిటు దొంగ,తనమున వచ్చి నాఘనవిరాగ
మును మాన్ప నధ్యాత్మమును జెప్ప మంటివి,నీతలం పెఱిఁగియు నే నెఱుఁగని
యటు చెప్పితిని నీకు నధ్యాత్మవిద్యను,కలిసి చరింప లోకంబు నింక

గీ. నిక్కమగు బ్రాహ్మణుండనై నెగడుచుంటి,బ్రహ్మచారినై తిని సత్యభంగిఁ దలఁప
మఱియుఁ గంటి జీవన్ముక్తమహితపదవి,నను నెఱుంగవు జగమువానినిగఁ గనుచు.

సీ. వ్యాపించియున్నాఁడ వసుధ యంతయు సర్వ,జగముల వ్యాపించి సంచరింతు
నాబుద్ధియే యగు నాధనం బంతయు,వలదు త్రిలోకాధిపత్యమైన
దారువులం దగ్ని తనరారునట్టులు,సర్వజంతువులలో సముచితముగ
నంతర్గతంబునై యలరు సిద్ధి కనంగ,గురువాసగృహవాసతరువనగిరి

గీ. వాసపరులై నవారికి బ్రాహ్మణులకు,నొక్కటే మోక్షమార్గము నిక్కువముగ
నదులు సాగరముం జేరువిధము గాఁగ,బుద్ధిచేఁ గాని కా దేఁగ బొందితోడ. 124

గీ. పరగుఁ గర్మంబు లాద్యంతవంతము లయి,తనువు లరయఁగఁ గర్మబంధనకరములు
నే నెఱుంగుదు నివి కాన నీరజాక్షి!,లేదు పరలోకభయ మన్న దేది నాకు. 125

గీ. పలికినాఁడను మహనీయవాక్యములను,చిత్తమున నుంచుకొను మవి చింతచేయు
మంతియేకాని నేను నీచెంతఁ జేర,వచ్చితిని గాదటంచును బాధపడకు. 126

గీ. అరణి యగు బ్రాహ్మణుం డుత్తరారణి యగు,గురువు శ్రుత మగుఁ దపము నీసరణి రెంటి
నిర్మథన మొనరింపఁగా నెగడు జ్ఞాన,వహ్ని; క్షేత్రజ్ఞుఁ డగునుమ్మ్ బ్రాహ్మణుండు.

గీ. అందఁ డిందియముల కాతఁ డగుటకతన,నిర్గుణనిరూఢుఁ డని విని నెలఁత పొంగి
భర్తయట్టులె శాంతంబు పడసి వెలిఁగె,ననిన నర్జునుఁ డడిగె బ్రాహ్మణుఁ డెవఁ డని.

గీ. వల్కె నిట్టులు కృష్ణుఁడు "పార్థ!వినుము,నామనంబును బుద్ధియు నామహాత్మ్యఁ
జైనబ్రాహ్మణుఁడును భార్య యగును సుమ్మ్,బ్రహ్మవిజ్ఞాన మన నేనె వరగుచుందు.

గీ. తొల్లి బ్రహ్మయె తా మునీంద్రులకుఁ జెప్పె,బ్రహ్మ మగుటకు సులభమార్గంబు వినుము
సత్యమందున భూతముల్ సంభవించుఁ,బెరుగు నశియించు సత్యంబు వేద్య మరయ.

గీ. శ్రుతి యనంగను దప మన నతిశయ మగు,నాపజాపతి యనఁగ సత్యంబె సుమ్మ్
కనుక విజ్ఞులు క్రోధాదికంబు విడిచి,దృఢత సత్యము సేవింతు రి హితమతులయి. 131

గీ. పరిభూత నిర్వదినాల్గుతత్త్వంబు లెఱిఁగి,వానినై జ మెఱింగినవాఁడు మోహ
మందఁ డందక పరతత్త్వ మైనదానిఁ,దెలిసి సుఖియించు సుజ్ఞానదీధితుండు. 132

గీ. అధికతయు న్యూనతయు లేక యలరునట్టి,త్రిగుణములతీరె యవ్యక్త మగుఁ దలంప
నదియె సదసత్ప్రికారనిత్యం బగుపద,మదియె శివ మచలంబును నవ్యయంబు. 133

గీ. తలఁప నవ్యక్తమున మహత్తత్త్వ ముదయ,మందు నది బుద్ధి మతి ఖ్యాతి యన ధృతి యన
నొప్పి విను కనుఁ జనుఁ జేయు నొందు నిదియు,నవలఁ దత్త్వ మహంకార మనఁగ దీన.

గీ. జగము మగ్నంబు నగు దీనిసంగతిఁ గన,కఖిల మౌనింద్రియము లింద్రియార్థములను
మనసు నం దొడిగించుట మహితమైన,భవనిరాసక మగుము క్తిపద మన నిది. 135

గీ. మేలుపొందంగ నింద్రియజాలము కడు,నెవఁడు కుదియించు వాఁ డగు నెంతధీరుఁ
డరసి భూతాళి నాత్మలో నతఁడు కనును,సూక్ష్మతత్త్వదర్శన మది సులభముగను.

క. మనసును మనస్సునం దా,త్మ్ని నాత్మను గాంచు వాఁడె మోద మెసంగన్
తనుఁ గనుఁగొని భూతంబుల, మనుచుండును నిర్వికల్పమహనీయుండై. 137

ఆ. ఆత్మతత్త్వ మొకఁ డె యది బహురూపాంత,రంబులందుఁ జూచి భ్రమము గనక
బుధుఁడు నిలచు నొకటఁ బొలుపారు నాపర,జ్యోతి పేళ్లు పెక్కు సుందరములు. 138

సీ. ధర్మంబున కహింస తగ నధర్మమునకు,హింస దేవతలకు నెప్పుడును బ్ర
కాశకత్వంబును గర్మము నరులకు,శబ్దంబు మింటికి స్పర్శ వాయు
వునకు జ్యోతికి రూపమును జలంబునకు ర,సంబు పృథ్వికిని గంధంబు భార
తికి శబ్దము మనస్సునకుఁ జింత బుద్ధికి,వ్యవసాయమును నట్లె ధ్యానమగ్న

గీ. తయు మహత్తత్త్వమునకు నిత్యంబు సాధు,వృత్తి యవ్యక్తమునకుఁ బ్రవృత్తి యోగ
మునకు జ్ఞానమునకుఁ ద్యాగమును దలంప,లక్షణంబులు తెలియ నీలక్షణములు.139

క. పరతత్త్వపరిజ్ఞానము,నరయుటకును హేతువులగు నరయంగా జ్ఞా
నరమం గాంచియె సు,స్థిరసన్న్యాసంబుఁ బూన శ్రేష్ఠవథంబౌ. 140

సీ. క్షేత్రం బనంగఁ బ్రకృతి యన నవ్యక్త,మనఁగ నొక్కఁటె యిది యవతరించెఁ
ద్రిగుణంబులను జూడఁ ద్రిగుణముల్ చేతనా,హీనంబు లగుటచే నెఱుఁగవు ప్రభు
నాతఁ డిన్నింటిని నద్భుతంబుగ నెఱుం,గును గానఁ ద్రిగుణంబులను ద్యజించి
నిలిచి తత్త్వంబునఁ గొలిచి యీయంతరా,త్మను నచలంబుపదంబుఁ గాంచు

గీ. నరయఁగా రవి జ్యోతిస్సులందు మిన్న,పంచభూతములందును వహ్ని మిన్న
విద్యలం దెల్ల మిన్న సావిత్రి దేవ,తలఁ బ్రజాపతి మిన్న యత్యంతముగను. 141

సీ. ప్రణవంబు ముఖ్యంబు బహుళ వేదములందుఁ,బ్రాణనాయువు పంచవాయువులను
నరయ ఛందముల గాయత్రి ముఖ్యం బగు,పశువులం దజము నెప్పటికిఁ గూడ
నాచతుష్పాత్తుల నావు ముఖ్యంబగు,మానవులందు బ్రాహ్మణుఁడు మిన్న
శ్యేనంబు పక్షుల శ్రేష్ఠంబు యజ్ఞాది,హుతము శ్రేష్ఠం బగు యుగములందు

గీ. కృతయుగము మిన్న ధాతుసంతతిని స్వర్ణ,మెప్పు డధికము యవజాతి యెక్కుడెల్ల
యోషధులలోన భక్షభోజ్యాన్నతిఁ గన,నన్న మే శ్రేష్ఠ మనియెద రన్నిగతుల.142

శా. పానీయంబులలో జలమ్ము మిగులన్ భవ్యంబు నానాద్రిసం
తానంబం దమరాచలంబుఁ దరుసంతానంబునన్ బ్లక్షమున్
నానాదిక్కుల నూర్ధ్వమున్ నదులలోనన్ గంగ శ్రేష్ఠంబులౌఁ
గానన్ సర్వసరోవరంబుల మహాగంభీరమా వార్ధియే. 143

గీ. ఆశ్రమములందు సదృహస్థాశ్రమంబు,మిన్నయాఁ బ్రజాపతులందు మిన్న నేను
విష్ణు వెక్కుడు నాకంటె విష్ణువునకు,మిన్న శివుఁడైన మేము సమున్నతులము. 144

గీ. ఎది ప్రధానమో దానిని నెఱుఁగఁగనుట,బోధకును మూలము మము త్రిమూర్తుల నెవఁ
డొకఁడుగా నెఱుఁగునో యాతఁ డొందు మేలు,భిన్నులుగ నెన్ననతఁ డందుఁ జిన్నఁదనము.

చ. పగలు చనంగ రాత్రి యెటు వచ్చునో రాత్రి చనంగ నెట్లు లా
పగ లరుదెంచునో యటులె వచ్చును సౌఖ్యము దుఃఖమున్ సదా
నెగడరు గర్వులై మిగుల నిస్తులసౌఖ్యము లబ్బెనేనియున్
వగఁ గనఁబోరు దుఃఖములవం క్తి పయింబడినన్ బుధోత్తముల్. 146

చ. ధరవయి సర్వవస్తువులు తప్పక వచ్చును బోవుకోసమై
పెరుగుట మిన్ను దాఁకునటు పృథ్విపయిన్ బడుకోసమై కడం
దరియుట పాయుకోసమయి ధాత్రిని బుట్టుట గిట్టుకోసమై
కరము సుఖంబు గాంచుటయుఁ గష్టములం దిఁక మగ్నఁగంటకే. 147

ఉ. నాశము లేనియట్టి దొకజ్ఞానమె దాని నెఱింగి సర్వదా
యాశలు వీడి మానము నహంకృతియున్ మమతల్ త్యజించుచే
లేశముకూడ సంశయము లేనిమహాస్థితి మోక్షమార్గ మెం
తో శమముం గడించుటకుఁ దోడ్పడు నెవ్వనికైన నెంతయున్. 148

ఆ. మఱియు బ్రహ్మ చెప్పె మహనీయముగ బ్రహ్మచారి సద్గృహస్థు సంచరింపఁ
దగినరీతు లెల్ల మిగుల వానప్రస్థ,ధర్మ సంతతి యతిధర్మచయము. 149

గీ. పరమభవ్యముగా నిట్లు బ్రహ్మ పలికె,"వఱలు సన్న్యాస మనఁ దపశ్చరణమునకుఁ
బేరు తపమును జ్ఞానము పెంపెసంగు,జనము లజరామరత్వము కనఁగల రిఁక. 150

ఉ. తామసమున్ రజోగుణము దవ్వొనరించి నితాంతసత్త్వమే
ధామముగాఁ గలట్టియెడఁదన్ గనువాఁడు తపోవవద్యుఁడై
క్షేమము గూర్చు మార్గమున కే చని ద్వంద్వవిహీనుఁడై లవం
బేమఱిపాటు లేక కను నెంతయు దివ్యము నైనమోక్షమున్. 151

సీ. అవ్యక్తసంభవ మతులబుద్ధిస్కంధ,మటులె యహంకారవిటపములను
నొవ్వగన్ బృథులభూతోపశాఖంబును,నింద్రియకోటర మెంతయేని
బహువిధాశాలతాపల్లవసహితంబు, బహుళశుభాశుభఫలములు గల
సంసారవృక్షంబు సంవ్యాప్తమయి యుండు, జ్ఞానాసిచే దీని నఱికివైచి

గీ. దురభిమాన మహంకారదుష్టతలకు, దూరమది యగుపురుషుండు నేరిమియై
నాత్మ నాత్మని గని క్షణమైనఁ గాని, ప్రకృతిపొందును విడిచి యవ్యయతఁ గాంచు.

గీ. ప్రాణసంయమనంబునే పరమనియతి, యందు ర్యులు దానిక్రమాభివృద్ధి
సిద్ధముగఁ గూర్చును బ్రసాదసిద్ధి దాని, వలనఁ జెందఁగ నౌ మోక్షపదము తుదకు.

గీ. సత్త్వసంవృద్ధివలన సంస్తవమనీష, నిత్యవస్తుపరిజ్ఞాననిపుణత యగు
సత్త్వమార్గంబుకంటెఁ బ్రశస్తమైన, మార్గమే లేదు మోక్షమౌమార్గములను. 154

చ. తలఁప నహింసయే పరమధర్మము ధర్మములం; దహింసయే
సలలిత మైనజ్ఞానము నొసంగును దానను మోక్షమాను కో
ర్కెలఁ గని కర్మకారి యయి క్రిందును మీఁదయి పుట్టి చచ్చుచున్
కలుషభవాబ్ధి మున్గు నధికంబుగ మానవుఁ డంతకంతకున్. 155

చ. కనక ఫలాభిసంధిని నొకానొకదోషము లేక సత్కృతుల్
పని గొనిచేయునాతనికి భవ్యముగా సమకూరు ముక్తియౌఁ
గనఁ బురుషుం డగున్ విషయి కన్గొనఁగా విషయంబు సత్త్వమౌఁ
గనుఁ బురుషుం డనంగ మును గాంచియుఁ దా విషయంబు లెన్నియో. 156

ఉ. కావున సత్త్వ మెన్న నధికంబగుకాంతి గలట్టిదీపమౌఁ
బావనముక్తిమార్గము నుపాయముతోడను జూపు నియ్యదే
ధీవరుఁ డైనమానవుఁడు దీని గ్రహించును సాధనంబుగాఁ
బోవిడుచున్ తుదిన్ బ్రియత మోక్షమునుం గని సాధనంబులన్. 157

సీ. అవ్యక్త మనుదాని కౌను మహత్తత్త్వ,ము గుణంబు దానికి నగు గుణంబు
కనుఁగొనఁగా నహంకారంబు దానికిఁ బొలుపొ మహాభూతములు గుణములు
నాభూతవితతికి నౌను శబ్దాదులు, గుణములు మింటికి గుణము శబ్ద
మగు వాయువునకు గుణావళి శబ్దము, స్పర్శము ననునవి జలమునకును

గీ. శబ్దమును స్పర్శరూపరసంబు లగును, బృథివికి గుణంబు లివియును బిదప గంధ
మింకొకటి యౌను శబ్దంబు లెసఁగుచుండు, మృదుమధురకఠోరము లిఁక నెన్నొగతుల.

గీ. అటులె స్పర్శము శీత ముష్ణాదికమయి, బహువిధంబుల నుండు రూపంబు కూడ
నలుపు తెలు పెఱుపు లనఁగఁ బొలుచు నెన్నో,రసము సైతము తిక్తాది నెసఁగుబహుత.

గీ. గంధ మెప్పును సురభి తీక్ష్ణంబు లగుచు, నిట్లు బహువిధముల నొప్పు నెల్ల విషయ
ముల తెఱంగు లెఱుంగుచో నలఘుగతిని, వాని వీడంగఁ దోడ్పాటు లౌను గ్రమత.

గీ. అరయ భూమ్యాదులకు మిన్నయౌ నభంబు, దానికన్న నహంకారతత్త్వ మధిక
మంతకంటెను బుద్ధియు నంతకంటెఁ, బ్రకృతి పురుషుఁడే మిన్న యీపకృతికంటె.

గీ. పురుషుఁ గనుటయె యాతనిపొందుఁ గనుటె,మోక్షము; మనస్సు పరగించుఁ బొలుపుగఁ గుది
యించు నింద్రియసమితిని నెట్లు రథ్య,ములను సారథి నడపు నాఁపునో యటులన.

గీ. పంచభూతాత్మకంబును పవిమలమగు, బుద్ధిసన్నహామును మనశ్శుద్ధిసార
థికము నింద్రియాశ్వము నైన తేరివిూఁద, నంతరాత్ముఁడు తిరుగు స్వేచ్ఛానుగతిని.

క. ఇది యెఱిఁగినబుధుఁడు భయ, ప్రదసంసారమున మోహవాగురలోనన్
గుదికొని కూలఁడు నిర్గుణ, సదమలమార్గమునఁ జొచ్చు సవ్యపదంబున్. 164

ఉ. వారిధిలోనిపెక్కలలభంగిని బుట్టు నడంగు సంసృతిన్
ధీరముఁ జేరలేక జగతిన్ సచరాచరభూతకోటియున్
దారియుఁ దెన్ను లేకయె తుదల్ మొదలన్నది గాంచనట్టివి
స్తారభయావహప్రకృతి తాఁ బురుషుం గను నాశ్రియంబుగన్. 165

గీ. వికృతిపురుషులఁ దెలియుచు బంధముక్తి, నందఁగనుటకుఁ దప మవశ్యంబు మిగులఁ
దపముచేతఁ బ్రజాపతుల్ తాము సృష్టి, చేయఁగాంచిరి బహుళవిశేషములను. 166

క. అరయఁగఁ గాలత్రియమును, మఱియును లోకత్రియంబు మహనీయముగా
దరిసింపఁగనిరి మానులు, నరు దగుతపమునను గాదె యవలోకింపన్. 167

చ. ఇతరవిధంబులన్ బడయ నెంతటివారి కసాధ్య మైన వం
చితముగఁ బొందఁగాఁ దపముచేతనె సాధ్యము లెల్ల విద్యలున్
మతి గతి గౌరవంబులును మానవుఁ డందుఁ దపస్సుచేతనే
యతిశయపాపరాశియు రయంబు నశించుఁ దపస్సుచేతనే. 168

గీ. మమత గల్గి యహంకారమహితమైన, దయ్యెఁ దపము ప్రజాపతి దగుజగంబు
నొసఁగు నివి రెండు లేనిమహోత్తమతప, మొసఁగి తీరు నవ్యయపద మున్నతముగ.

చ. తమము రజస్సు త్రోచి మహితం బగుసత్త్వమునన్ రమించుచున్
తమిమెయి శ్రేష్ఠమౌ నగుణతత్త్వముఁ బూని త్యజించి సత్త్వమున్
సముచిత మౌవిరాగమును జక్కఁగఁ బూని యెవం డెఱుంగుఁ ద
త్త్వము మమతన్ ద్యజించి బహుధా యతఁ డందు విముక్తసుస్థితిన్. 170

క. మమతయె యగు మృత్యువు ని, ర్మమతయె యమృతత్వసిద్ధి; మఱి సమ్యగ్జ్ఞా
నమహితుఁ డాత్మను గని కను, నమృతము నజరంబు నైనయట్టిపదంబున్. 171

చ. పొరపడియైనఁ గోరికలపొంతకుఁ బోక యసంగమే సదా
నెరపుచు సర్వభూతముల నిర్మల మౌసమతన్ వహించుచున్
సురుచిరభంగిఁ జిత్తమును సొంపుగ నిల్పెడుపుణ్యశాలుశే
పరమపదంబుఁ గాంచెదరు పల్కులు వేయునునేల వ్యర్థముల్. 172

చ. ఇటు చతురాననుండు వచియించెను మౌనుల కంచు నప్పు డా
పటుగుణశాలి యాగురుఁడు భవ్యముగాఁ గని చెప్పె శిష్యుతో
నటుపయి శిష్యుఁ డావగిది నండె ననామయ మావదం బనన్
దటుకున నర్జునుం డడిగె ధన్యులు వా రెవ రంచు నర్మిలిన్. 173

చ. "చెలువుగ నేనె యాగురుఁడ శిష్యుఁడు నాదుమనంబు నీపయిన్
గలమమతన్ వచింతిని గమ్రము గుహ్యము నైన సంగతుల్
నిలిపి మనంబు నాపయిని నిర్మలతన్ దలపోయ వీని నీ
కలవడు ముక్తి మున్ను సమరాంగణమం దిడె చెప్పితిన్ గృపన్." 174

చ. అని వచియింపఁ గృష్ణుఁడు ముదన్వితుఁడై నరుఁ డెన్నోరీతు లా
తని స్తుతియించె నిర్వురు రథంబున హస్తిన కేఁగుదెంచి రిం
దుని సుతుఁ డేఁగి ధర్మజునితో వచియించెను భక్తియుక్తులన్
వనజదళాక్షు కోరికయు ద్వారక కేఁగఁగ ధర్మ మూటయున్. 175

చ. తెలిసి సమస్త మంతట యుధిష్ఠిరుఁ డెంతయు సంతసించి యి
మ్మలఁ గని కృష్ణునితో ననియెఁ బొల్పుగ నాబలరాము దేవకిన్
సలలితబంధువర్గముల సర్వజనంబుల భక్తియుక్తిఁ చాఁ
దెలచి సుఖంబు కోరినటు తెల్పు మటం చని పోయి రమ్మనన్. 176

గీ. కృష్ణుఁడు సుభద్రినుం గొని కీర్తి యనుమ,తిని జనంగ సాత్యకిఁ గూడి కనుచుఁ గనుచు
నర్జునుని నూరు దాఁటి యయ్యందఱు నట,నిడుకొలిపి కృష్ణుం డంత వెడలుచుండ.

గీ. పుణ్యవృష్టిని గురిపించెఁ బురుషపుంగ,వుండు నౌ కృష్ణుపయిని నిందుర్తిండు ప్రియత
బహుళశుభసూచనల్ తోఁపఁ బర్యటించి,దారిలో నున్నయట్టియుదంకుఁ జూడ. 178

—:: ఉదంకుని చరిత్ర ::—

గీ. అతనియాశ్రమముం జూడ నరిగెఁ గృష్ణుఁ,డాతఁ డెదురేగుదెంచి పరిహర్షమునను
పూడశోపచారములఁ గృష్ణున్ భజించి,పలికె నిట్టులు నేమియుఁ దెలియనట్లు. 179

క. "కారవపాండవులను గడు,నారాయణ!సంధిఁ గల్పినాఁడవుగద వి
స్తారధరిత్రీరమణులు,కూరిమి నున్నారె నీవు కోరినయట్టుల్?" 180

క. ఆతం డెఱిఁగియు నీముని, చేతను వివరించి యెల్లఁ జెప్పి "మహాత్మా!
స్వాతంత్ర్య మేది మర్త్యుల?,కాతతకాలంబుఁ గడవ నం దణఁగకొహో?." 181

క. అనినన్ గృష్ణునిపై నా,ముని కోపముఁ జూపి "శాపమున్ గొను మీ వో
వనజాక్ష!చాలి తన్నా,శనమున్ వారింపవైతి సమ్యగ్దీక్షన్." 182

చ. అన విని కృష్ణుఁ డిట్లయె"నార్యులకుం దగ విట్టికోపముల్
చనుఁగద!బ్రహ్మచర్యఫలసంగతియున్ దప మాచరింపఁ గ
ల్గినసుకృతంబు సర్వమును గీ డగుఁ గోపము పూనువానికిన్
వినుము మదీయవాక్యములు పిమ్మటఁ జేయుము తోఁచినట్లుగన్. 183

చ. త్రిగుణము లోయుదంక!మదధీనములౌ సకలంబుఁ బుట్టఁ గి
ట్టఁగ మన హేతుభూతుఁ డనుగా వసియింతును నేనె సర్వ మిం
పుగ వసియించు నాలో పరమున్ గిరమున్ సకలంబు నేనె యా
నిగమము లెల్ల కర్మలు ననిందితధర్మము లెల్ల నేఁగదా! 184

చ. సకలము సృష్టిచేసెదను సాగసగర్భుఁ డనంగఁ బెంచెదన్
సకలము విష్ణురూపమున సర్వము నాశముచేతు నీశ్వర
ప్రకటమహోగ్ర ధర్మపరిరక్షణకై యవతార మెత్తెదన్
సుకృతు లొనర్ప ధార్మికులఁ జూచెద మెచ్చెద నిచ్చెదన్ సిరుల్. 185

గీ. అట్టి నేనెంతయో గట్టివట్టువట్టి,సంధి చేయఁగఁ జూచితి శతవిధముల
వ్యాసముఖ్యు లెఱుంగుదు రీసమస్త, కృషి యడంగిరి దుష్టు లే నేమి చేతు?" 186

చ. అన విని "దేవ! నే నెఱుఁగనా?నిను నూఱక యంటిఁగాని నె
మ్మనము ప్రసన్నమయ్యె నిఁక మాన్యవిహీనవచస్సు లాడఁ బెన్
కనికర ముంచి నాపయిని గన్పఱుపంగ దె విశ్వరూపమున్
తనువు మనంబు దృష్టియును ధన్యము గాఁగ ననుగ్రహింపవే!" 187

చ. అన దయతోడ నాతనికి నద్భుతవిశ్వవిశిష్టరూపమున్
గనుపఱుపన్ భ్రమల్ తొలఁగఁ గాంచి "నమః పురుషోత్తమాయ తే"
యనుచు సహస్రధా స్తుతుల నాహరిఁ గొల్చి కనంగ లేక "చా
లును నుపసంహరింపు మిది లోకపురూపము చూపు"మా యనన్. 188

ఆ. మెచ్చి కృష్ణుఁ డతని నిచ్చవచ్చినవరం,బిత్తు కోరుకొమ్ము హితమతివయి
నన్నుఁ గన్నవారు మిన్నక పో రా ద,టన్న మౌని యతని నెన్ని యనియె. 189

ఉ. "కాదనఁజాల నీకృపను గాంక్షయుఁ బూనఁగఁజాల దేనిపై
మేదిని నీప్రదేశ మగు మిక్కిలి నిర్జల మందుచేత దే
వా! దయయుంచి నావయిన యన్వహమున్ జలముండునట్లు దా
మోదర! చేయు" మన్న విని మోదముతో ననెఁ గృష్ణుఁ డిట్టులన్. 190

ఉ. "ఆకసమందు మేఘముల కౌత ముదంకమహోగ్ర యిచ్చటన్
నీకు సుపుష్కలంబుగను నిర్మలవారి నొసంగుఁగాత మ
స్తోకము కోరినప్పుడు విశుద్ధతఁ గాంచఁగ నీప్రదేశమున్
నీ కగుతన్ గృతార్థత యనిందిత!"యంచని యేఁగె నంతటన్. 191

గీ. అట నుదంక మేఘుంబులిప్పటికిఁ బర్వ,పర్వమున నద్భుతంబుగా వారిధార
లనుపముంబుగఁ గురియును నామహాత్మ్యఁ,డగునుదంకుఁడు గురుకృప నంది వెలయు.

సీ. మహనీయగాత్రుమౌనివర్యునికడఁ,జెలఁగు నుదంకుండు శిష్యుఁ డగుచు
నాతనితరు వాత నరుదెంచి చేరిన,శిష్యు లెల్లరికిని జెప్పి చదువు
వారల నందఱి వాత్సల్యమునఁ బంపి, యెన్నాళ్లకును జూడఁ డీయుదంకు
వంక నాగౌతమవరమూని యొకనాఁడు, కట్టెలకోసమై కాన కేఁగి

గీ. తిరిగి వచ్చి యుదంకుండు దింప మోపు,దానితో నేలఁ బడియె నాతనితల గల
వెండ్రిక జరాసితచ్ఛవి వెలయఁ జూచి,ముదిరినవయస్సునకు దుఃఖమును వహించె.

ఉ. ఆతనికంట నశ్రితతు ల్లు ప్రవాహముభంగి రాలఁగాఁ
బ్రీతిని గౌతముండు తనబిడ్డను బంపెను బట్ట నంజలిన్
జేతము సత్కృపారసవిశిష్టము గాఁగను వానియశ్రివుల్
నాతి వహించి యంజలి ననంతర మెంతయుఁ బొక్కఁ జేతులున్. 194

ఆ. నేలమీఁద విడువ నిర్భరంబయి వాని,నేల నవ్వి పడ్డ నెలవు కాలె
మౌని శిష్యుఁ జూచి మహితదుఃఖమునకుఁ,గతముఁ దెల్పు మన్న నతఁడు పలికె.195

ఉ. "వచ్చినశిష్యు లెల్లరును భవ్యముగా గ్రహియించి విద్యలన్
మెచ్చుచు వీడుకో లొసఁగ మీరు కృతజ్ఞత నేగినారు నే
వచ్చితి బాల్యమం దిపుడు పైఁబడె వార్ధక మైన నేమి నన్
మెచ్చవు విద్యలీయ వీఁక మేలగుఁ బొమ్మన వేమి చెప్పుదున్?" 196

చ. అని విలపింప నాతని కయత్నముగా నవయూవనంబు ని
చ్చెను దనపుత్రి నిచ్చెను విశిష్టముగా జననాంతరంబు వా
రిని నొనరించె దంపతులఁ బ్రీతి నుదంకుఁడు మ్రొక్కి సద్గురున్
గొను మెదియైన దక్షిణగఁ గూరిమి నన్న మునీంద్రుఁ డొల్లమిన్. 197

గీ. మ్రొక్కి గురుపత్నికి నుదంకముని "యదంబ!,చెప్ప మేదైనఁ దెచ్చియిచ్చెద" నటన్న
"మిత్రిసహపత్ని చెవులను మెఱయు కుండ, లములఁ గొని తెచ్చి యి" మ్మనె లలన యంత.

చ. "కొమకుగఁ దెచ్చియిచ్చెదను కుండలముల్ గురుపత్ని!"యంచు శి
ష్యమణి చనెన్ గనుంగొనియె శాపముచేతను రాక్షసుండునై
సముచితభంగి భార్యయును సన్నిధి నున్నసుదాసపుత్త్రి శూ
న్యమును భయంకరం బయినయట్టివనాంతరమందు నొక్కచో. 199

గీ. ఆతఁ డీతని మ్రింగఁబో "నాఁగు మాఁగు,మేరు గుర్వర్థమై వచ్చినాను ప్రీతి
గురుని కార్యంబు సిద్ధింప మరలి వత్తుఁ,దిందు వప్ప" డనన్ దయ కందళింప. 200

ఉ. చెప్పుము నీదుకోర్కె" యనఁ జెప్పె నతండును "నీదుపత్ని తా
నెప్పుడుఁ దాల్చుకుండలము" లిమ్మన నామె వసించుతావునుం
జెప్పిన నాతఁ డేఁగి సతిఁ జేరి సమస్తముఁ జెప్పి యిమ్మనెన్
దప్పక కుండలంబులను దన్వి యుదంకుని జూచి యిట్లనెన్. 201

గీ. "పతి యొసంగు మన్న నివి తప్పక యొసఁగుదు,నాతఁ డిమ్మన్నయట్లుగా నానవాలు
తె" మ్మనంగ నుదంకుండు తెగువ నేఁగి,రాజతోఁ జెప్పె నీమాట లాజనపతి. 202

మ. "ఇది క్షేమం బని నొక్కి చెప్పనగునే? ఇం కన్యమార్గంబు నె
య్యదియున్ లే "దని చెప్పినా ననుము విప్రా! నీమనోభీష్టమా
మదయంతీసతి కుండలంబు లొసఁగున్ మాన్యంబుగాఁ బో "మ్మనన్
ముదమొప్పారఁగ నాతఁ డేఁగి యనియెన్ పూఁబోఁడితో నట్లులే. 203

ఉ. ఆమె నమస్కరించి ముని "కార్య! యొసంగెదఁ గుండలద్వయం
బేమఱి కీవు తీసికొని యేఁగుము వీని నపేక్ష చేసి సు
త్రామసురాదినాగులు సదా హరియింపఁగఁ జూచుచుండు నీ
వేమఱి భూమి నుంచుటయు నెంగిలి తాఁకఁగ నుంచ రా దెటన్. 204

గీ. భక్తి నర్చించి వీనిఁ దాల్పంగ నెవ్వఁ,డైన నాఁకలిదప్పుల నరయ రింక
వారు పొందరు విషబాధ వహ్ని బాధ,భూతగణ బాధయుఁ బిశాచముల బెడంద.205

క. సరిపడి చక్కగ వెలయును,ధరియించినవారివయసు తమిఁ బట్టి సదా
కురియును సువర్ణధారలు,గురుపత్నీప్రీతి కలుగుఁ గొనిపో మ్మివిగో." 206

క. అని భక్తిఁ దీసియిచ్చెను,ననువమకుండలయుగంబు నాతండును దీ
వన లిచ్చి యామె కరిగెను,జననాథుం డుండుకడకుఁ జయ్యన పలికెన్. 207

ఉ. "నీవును నీదుపత్నియును నిర్మల చిత్తులు నిస్తులంబులౌ
పావనకుండలంబు లిటు భక్తి నొసంగితి రెంత త్యాగులో!
మీవలనన్ కృతార్థత యమేయము కల్గెను నాకుఁ జెప్పుమో
భూవర! యర్థ మీవు పువుఁబోఁడికిఁ జెప్పుమటన్న మాటకున్." 208

ఉ. "భూసురసేవ రాజులకుఁ బొల్పగుధర్మము దాని నెంతయున్
జేసియు భూసురోత్తమునిచేత నె శాపముఁ గాంచి యిట్టులై
పాసితి రూప మెల్ల యఘపంక్తిని బాయఁగ నేమియైన నా
భూసురసేవ మించి కనఁబోము మఱొక్కయుపాయ మేమియున్. 209

గీ. దుష్కరము విప్రసేవ యేకోరవంత, దోషమున్న సహింపరు తో శపింతు
రైన గత్యంతరము లేదు దానివలనఁ,గలుగు లాభము నీవు కుండలము లిమ్ము."210

క. అని దాని కర్థ మని చె,ప్పిన భూపతివాక్యజాలవివరణమునకున్
కని యానంద ముదంకుఁడు,కను మే లని ముట్టి యతనికాయము ప్రీతిన్. 211

ఉ. జ్ఞాన మొసంగి గౌతముని సత్కృప యాతని కగ్గలంబుగాఁ
బూనిచి రాజు వీడ్కొనుచుఁ బొల్పగుకుండలముల్ గ్రహించి యా
మానివరేణ్యగౌతమశమప్రథితాశ్రమసన్నిధిన్ ఫలా
నూనత నున్నబిల్వమును నొప్పుగఁ జెరి ఫలాభికాంక్షతో. 212

ఆ. రత్నకుండలముల రమణీయకృష్ణాజి,నంబునందుఁ జుట్టి సంబరమున
మూటఁగట్టి చెట్టు మోకునఁ దగిలించి,పండ్లుకోసికొ నెడిపట్టినందు. 213

ఆ. గాలి కూడి మూట గ్రిక్కున నేలపైఁ,బడినయంతలోనె పా మొకండు
వచ్చి కుండలము లపహరించి పాతాళ,లోకమందు క్షణములోనఁ జొచ్చె. 214

క. కడు దుఃఖితుఁడై నయుదం,కుఁడు నిందు్రనిదర్శనంబుకొమరుగఁ గని తి్
వ్వెడుసాధనమున్ గృప నా,తఁడు నొసఁగఁగఁ ది్వ్వి భూమి ధన్యతఁ జనియెన్.

శా. పాతాళంబునకున్ సురక్షితము లౌపా్రికారముల్ కోటలున్
శీతాంశుద్యుతి భానురశ్మిలను వాసిన్ మీఱుకాంతిన్ సదా
పూతంబై సుమనోహరంబునయి యెప్పుంగాంచఁగాఁ జూచి యే
రీతిం జొచ్చెద నెందుఁబోయెదను నేరీ సాయ మెవ్వా రిటన్?" 216

క. అని ద్రైన్యపడునుదంకుని,గని వదనం బెఱుపు నలుపు కాయం బెల్లన్
వనుపడ నల్ల నితోఁకయు,వినుతం బౌనశ్వ మొకటి విన్పించె నిటుల్. 217

సీ. "పావకుండను నేను భవ్యుఁ డౌనీగురు,గురుఁడను నీపయిఁ గరుణపుట్టె
గుర్వాశ్రిమంబునఁ గొమరుగ నీవు నన్,సేవించియున్నట్టిపావనతకు
నై రావతసుతుండె యపహరించెను నీదు,కుండలంబులు వానిఁ గొనునుపాయ
మేను జెప్పెద నాయపానము నూఁదుము,వడయు కింక జగుప్స త్వారిత" మనఁగ

గీ. నాతఁ డట్లొనరింపఁగా నాక్షణంబె,కప్పెఁ బాతాళమెల్ల నొకానొకయతి
భీకరం బైనధూమంబు బెగడు గుడిచి,యహివరులు కుండలంబుల నంతఁ దెచ్చి.218

క. ముని కొసఁగిరి తమతప్పిద,మును గృప క్షమియింప మిగుల మొ్రక్కుచు వారిన్
గనికరమున దీవనలిడి,మని యగ్నికి మొ్రక్కి ప్రీతిపూర్వ మతండున్. 219

గీ. వీడుకో లీయఁ బాతాళబిలము వెడలి,కుండలంబులు గొనివచ్చి గురునిపత్ని
యగునహల్యచేతులఁ బెట్టి యామె యామె,భర్త దీవెనలంగని వరగె ఖ్యాతి. 220

—:: కృష్ణుఁడు నిజపురమున కేఁగుట ::—

గీ. ఆయుదంకుని వీడ్కొని యరిగెఁ గృష్ణుఁ,డమితహర్షమునన్ స్వీయ మైనపురము
రైవతకయాత్రి నుత్సాహరతి నెసంగు,పా్రజ లలంకృతిచేసి పురంబు మిగుల. 221

మ. ఎదురై కృష్ణునిఁ గౌఁగిలించుకొని యెన్నే భంగులన్ గొల్చి స
మ్మోదముం జూపి రతండు వారలను సంపూర్ణంబుగాఁ దన్పి వా
క్సుధ మొ్రక్కున్ వసుదేవదేవకులకున్ సొంపారఁగాఁ గౌఁగిటన్
గదియించెన్ బలరాము నన్యులను యోగ్యం బైనభంగిన్ గనెన్. 222

గీ. ఎవ్వారెవ్వరి కేమని యెట్లు మొక్కు,మునిరో పాండవు లారీతి నతఁ డొనర్చెఁ
బిదప సంక్షేపముగఁ జెప్పెఁ బ్రియపడి వసు,దేవుఁ డడుగ భారతరణతీవ్రకథను.

గీ. వినుచు నభిమన్యు నుత్తమవీరమృతిని,దేవకీవసు దేవులు పావనాత్మ
యాసుభద్రియు నుత్తరయధికదుఃఖ,ముంద నూరార్చె శ్రీకృష్ణుఁ డందఱిఁ గడు.224

శా. వేదవ్యాసుఁడు వచ్చి యచ్చటికి సద్విద్యావిబోధంబునన్
ఖేదంబుం బెడపాపి యందఱిని జకిన్ బాండవుల్ చేయుస
మ్మోదపత్న్యయ మశ్వమేధము కనన్ బొండంచుఁ బ్రేరేఁచి య
య్యాదోనాథు లఁటే యటన్నఁ జనెఁ దా నంతర్హితుండై వెసన్. 225

గీ. వార లుపశాంతి గాంచి యొప్పంగఁ బిదప,సర్వబంధుప్రియుఁడు పార్థసారథి యఁటె
యర్హావర్తన సర్వప్రియంబు గాఁగఁ,గడుపుచుండె దినంబులు కడుముదమున. 226

—:: పాండవులయశ్వమేధయాగోన్ముఖత ::—

ఉ. తమ్ములఁ జూచి ధర్మజుఁడు తా మిఁకఁ జేయఁగ నశ్వమేధమున్
నెమ్మని బూననొను గడు నిర్మలచిత్తుఁడు వ్యాసమౌని స్వ
ర్ణ మ్మెటు తెచ్చుటో తెలిపె రమ్యహిమాచలయాత్రిచేసి మో
దమ్మునఁ దెచ్చుకొంద మట దాఁచినస్వర్ణము బ్రాహ్మణోత్తముల్. 227

శ. అన భీమాదులు నర్జునుఁ,డును ధృతరాష్ట్రుండు విదురుఁడున్ గుంతియు మే
లన సైన్యంబుల సిద్ధం,బొనరింపఁగ నాజ్ఞ చేసి యొప్పారంగన్. 228

చ. విదురు యుయుత్సులన్ నగరు వీక్షణచేయఁగ రక్ష చేయఁగా
ముదమునఁ గోరి నిల్పి సురపూజలు తత్పితృపూజ లాచరిం
చి దయను దానముల్ నెఱపి శ్రేష్ఠత నర్చితమైనయగ్నిఁ ద
ద్వీదుఁ డగుధౌమ్యునిం గొలిచి పెక్కుప్రదక్షిణవందనంబులన్. 229

చ. తెల్లనిలేపనంబులను దెల్లనిభూషణసంచయంబులన్
తెల్లనిపూలదండలను దెల్లనివస్త్రములన్ ధరించియున్
దెల్లనియాతపత్రముల దీధితిఁ జక్కఁగ నొప్పుచుండ సం
పుల్లశశిప్రకాశుఁ డయి పొల్పెసఁగం గని ధర్మజుం డటన్. 230

గీ. షోడశశ్వేతహయము లస్తోకముగను,బూన్చినరథంబు నెక్కి సంపూజ్యభూసు
రామితామోఘహృదయపూర్వాశిషములు,పుణ్యగానరవంబులు పుష్కలముగ.

శ. మంగళతూర్యరవంబు లె,సంగన్ బుధనుతులు పెక్కు చనుదేరఁగఁ ద
మ్మింగమి రాజచయం బు, ప్పొంగన్ సైన్యములు చేరి యొప్పుగఁ గొలువన్.

క. ధౌమ్యాదివిప్రవరులను,సౌమ్యులఁ గొని ధర్మజుండు చని చని చేరెన్
రమ్యహిమాలయసన్నిధి,సమ్యక్స్థలమందు విడిసె సైన్యముతోడన్. 233

మ. ఉదయార్కప్రభ లీనుచక్కనిజడల్ వ్యోమవిశాలంబు న
భ్యుదయంబుం గనుమేను కాంతియుతమై యొప్పారుదండంబు నీ
లదుకూలంబు మృగాజినం బెసఁగ లీలన్ జ్ఞానవిజ్ఞానసం
పద కో కొల్ల లొసంగుదైవ మగుశ్రీవాసుండు ప్రత్యక్షమై. 234

ఉ. కంటికి తెప్పలోలెఁ దముఁ గాచుచు నుండుమహానుభావు ము
క్కంటిదయావిశేషుఁ గని గ్రిక్కున మ్రొక్కెడిపాండవాళిఁ గీ
గంటను జూచి "యందఱును గాలగళుం గొలువంగనుంట ము
క్కంటికిఁ బ్రీతి గాఁగఁ బడకల్ పశుశయ్యల నేటిరాత్రికిన్. 235

గీ. వూన నే నుపవాసము వూన నే "న,టన్న నాపాండుసుతు లటు లైదుగురును
దర్భశయ్యల నుండ నెంతయును నొప్పి,రమలపంచాగ్నిహోత్రంబులట్టులు కదు. 236

చ. ధరణిసురప్రకాండులు ముదంబుగ వేదములన్ బఠింప ను
స్థిరబాహుళాశిషంబులను జెల్వుగ నీయఁగ నంచితంబుగా
జరపిరి రాత్రి పాండవులు జాగరణంబునఁ గల్యమైనఁ జే
సిరి కడుఁ గాల్యముల్ పిదపఁ జెప్పినవ్యాసునివాక్యవర్ధతిన్. 237

సీ. ధౌమ్యాదిపౌరోహితప్రకాండులు నడ,పించినట్టులు పాండవేయు లవుడు
పార్వతీపతిని సద్భక్తిపూర్వంబుగా,నొకస్థండిలంబున నొప్పుమీఱి
నావహించిరి కడు నర్చించి రత్యంత,గంధపుష్పాదులఁ గడుముదమునఁ
బిదప నాతనికి నై వేద్యంబు లర్పించి,ప్రమథాధిపతుల కావగిదిఁ జేసి

గీ. ధనదునకు మాణిభద్రునకును నితరుల,కును సమర్పించి పూజలఁ గొని యనుమతి
మంత్రములు చదువుచుండంగ మహితమునులు,చేరి నిధి గలయట్టియాచేరువకును.

ఆ. భూతతృప్తిఁ జేసి భుజబలాఢ్యులఁ బెక్కు,త్రివ్వుకాండ్రి భూమిఁ ద్రివ్వఁ బంచె
వారు త్రివ్వ బయలుపడె నిధుల్ కన్నుల,నమ్మవీలు లేనినవనిధు లటు. 239

ఆ. ధర్మజుండు వానిఁ దగఁ బూజచేసి కై,కొనియె మ్రొక్కి మానికుంజరునకు
నభిమతార్థసిద్ధి యైనంత దీవించి, యేఁగె వ్యాసముని యథేచ్ఛ నంత. 240

చ. శకటములన్ ఖరాళివయి సామజతండముపై హయాళిపై
సకలసువర్ణమున్ గొని ప్రశస్తముగాఁ గన కెట్టిదోషమున్
ప్రకటముగా సమస్తమగు భాగ్యము నెంతయుఁగొన్నఁగాని యిం
చుకయు లయిఁపనట్టినిధి సొంపుగధర్మజుఁ డెత్తఁజేసినన్. 241

సీ. ఇంతలో శ్రీకృష్ణుఁ డెంచి ధర్మజువాక్య, మశ్వమేధాధ్వర మగుతటి యని
బలభద్రసాత్యకిపరిభృతులు కృతవర్మ, సాంబుండు పరిద్యుమ్న చారుదేష్ణు
లాదిగా నెల్లరు యాదవనాథులు, దేవకీవసుదేవ భావముఁ గొని
తీసికొని సుభద్ర దేదీవ్యమానను, గరినగరింబున కరుగుదెంచె

గీ. విదురుఁడున్ యుయుత్సుండురు నెదురుగఁ జని,వరమభక్తి తోడ్కొనివచ్చి రంత
నెల్ల రెల్లరు సముచిత మిది యనంగఁ, బలుకరించుకొనంగను వందనముల. 242

ఆ. ఇష్టగోష్ఠి జరపి యెల్లరిష్టేసుంబు, లడిగి తెలిసి తెలిపి యతిశయమగు
ప్రీతిఁ జేసుకొనిరి విడిదల కింతలో, నుత్తరకును నొప్పు లుదయమయ్యె. 243

చ. కృష్ణముగ నొప్పు లౌచు నధికం బగుదుందుభు కేమి లేక స
కృష్ణముగ నుత్తరాసతికిఁ గల్గెను పుత్త్రిఁ డటంచు విన్పడెన్
సముచితభంగి నెల్లరును సంతసముందుచు నుండ నింతలోఁ
బ్రియదలయార్తనాదమును బాలుఁ డజీవుఁ డటంచు విన్పడెన్. 244

గీ. పరిమద మెల్ల దుఃఖభుగాఁ బరిణమించె, క్షణములోననె యచ్యుతుసన్నిధిఁ గని
దేవ! రక్షింపు మనుచుఁ గుంతీసుభద్ర, లేడ్చి రెల్లరు నేడ్చి రెంతేని యపుడు.

ఉ. ఎల్లతి నూఱడించి శిశు విప్పుడె జీవము నందు నేడ్వకుం
డుల్లము పొక్క నంచును యదూద్వహుఁ డంబుదభీకరధ్వనిన్
దెల్ల మొనర్చి కుంతియును దేవులు వెంటను రాఁగఁ జొచ్చె సం
ధిల్లఁగ నెంతయో కృప సతీమణి యుత్తర యున్నయుంటిలో. 246

సీ. ధవళంబు లైనట్టి పరిమలకుసుమముల్, శితసర్వపంబులు శ్రేష్ఠమైన
లాజలు శుద్ధజలంబుల బంగారు, కుండలు మంగళకోటివస్తు
సంతతుల్ మణియును శస్త్రపల్లవముఖ్య, భూతనాశపదార్థములు నితాంత
చతురవృద్ధాంగనాచయము చికిత్సక, పరిచారికా హితపరిమదమయము

గీ. నై నయాసూతికాగృహమందుఁ జొచ్చెఁ, గానిపించెను నుత్తరాకాంత కతని
నంత దౌపది దుఃఖితస్వాంతయైన, విరటుపుత్త్రిక యిట్లని విన్నవించె. 247

సీ. "శరణాగతత్రాణపరుఁడవు నీ వని, జగము లన్నియు నిన్ను సంస్తుతించు
సంజీవితుం జేసి సరగున బిడ్డను, నాప్రాణముల్ నిల్పు నలిననాభ!
పతిని గోల్పోయినపాపాత్మురాలను, పుత్త్రవిహీనఁ గాఁబోవనీయ
కోముకుంద! జనార్దనా! మాధవ!" యటంచుఁ, జచ్చినబిడ్డ హస్తములఁ బట్టి

గీ. చూపి గోవిందునికి బిడ్డఁ జూచి "వత్స!, తాత లోకాళి కెల్ల నీతాత వచ్చె
మొక్కుమీ పుత్త్రి! మహనీయుపుత్త్రుఁడవయి,యిట్లధర్మము చేయంగ నేల? తగునె?"

క. అని "కృష్ణ! దేవదేవా!, యనితరభక్తిన్ జరింతు మయ్యా! వంశం
బును నిల్పు శరణు శర"ణని, వనితామణి యేడ్వ జాలిపడి కృష్ణుండున్. 249

ఉ. "బాలునిఁ బాన్పుఁ జేర్పుఁ" డని భామినులం దగ హెచ్చరించి యీ
లీలఁ బ్రతిజ్ఞ చేసె హరిః "లేశముకూడ నసత్యదోష మీ
భీలతఁ బాఱిపోవుటయు భీకరయుద్ధమునుండి లేనిచో
నేలవమైన నాయెడల నిప్పుడె బాలుఁడు లేచుఁగావుతన్. 250

చ. నిరతము నేను బ్రాహ్మణుల నిస్తులభక్తిని గొల్తునేని యే
తరుణమునన్ స్వధర్మమును దప్పక నిల్పినవాఁడనేని భీ
కరు లగుకంసముఖ్యులను ఖండనచేయుట ధర్మమేని యు
త్తరకొడు కీక్షణంబునన నే తాల్చును గావుత! మేనఁ బ్రాణముల్. 251

మ. పలుకుల్ వేయును నేల సత్యమును నిల్పంగంటినా యెన్నఁడున్
విలసిల్లంగని బ్రహ్మచర్యమున నేవేళన్ మహాధర్మని
స్తులనిష్ఠం గనువాఁడనేని యిదె తేజోరాశి యీనుత్తరా
లలనాపుత్త్రుఁడు జీవమున్ గనుత! యేలా యింక సందేహముల్?" 252

క. అనుసరి కాబాలునియా, తనువునఁ బ్రాణములు చేరఁ దగునంగంబుల్
కనఁగాఁ గదలిక బాలుఁడు, కనులన్ గడు విచ్చి చూడఁగాఁగ నొరులన్. 253

ఉ. అంతట నెల్లరున్ బరమహర్షసముద్రమునందుఁ దేలి యా
త్యంతముఁ గృష్ణుదేవునిదయామయతన్ స్తుతియించుచుండఁగా
నెంతయుఁ బ్రీతి యుత్తరయుఁ గృష్ణునికిం గడుమ్రొక్కి బిడ్డతో
సంతసమంది యాతఁడు నొసంగెను బిడ్డకు రత్నభూషలన్. 254

క. కులమునకుఁ బరిక్షీణత, కలిగినయెడ నుద్భవించుఁ గావున నితనిన్
బిలువఁగఁ బరీక్షితుం డని, చెలఁగు నితం డనుచుఁ బలికె శ్రీకృష్ణుండున్. 255

సీ. తదనంతరంబు సోదరులతో ధర్మజుం, డెత్తించుకొనివచ్చి హేమచయము
పురము ప్రవేశింపఁబోవుచున్నాఁ డని, విని యుయుత్సుండును విదురుఁడు పుర
మింకను వైభవం బెసలారునట్లుగాఁ, గృష్ణనియుక్తులై హిత మెసంగ
బహువిధాలంకారపరియుక్త మొనరించి, యలికించి కస్తూరియంబువులను

గీ. నెన్నో కలయంపులను జల్లి యెల్ల యెడల, కప్పురపుముగ్గులందంబుగా నెసంగ
రత్నతోరణములు కడురమ్యము లగు, ముత్తియపుఁదోరణంబు లపూర్వముగను.

గీ. స్వర్ణమయ మైనపూర్ణకుంభములు మఱియు, పలురకంబులమరకతప్రకరసంయు
తంబు కదళికాస్తంభయుతంబు గాఁగ, వర్ణనీయముగాఁ బురవరముఁ జేసి. 257

గీ. చందు్రనుదయంబునన్ వార్ధిచయమునట్లు,పొంగిపోవఁ బ్రిజానీకములు కడు నెదు
రేఁగి కృష్ణాదు లెంతయు స్వాగతంబు,లిచ్చి రాధర్మజాదుల కింపు మీఱఁ. 258

సీ. కాంచనరాసులఁ గమనీయముగ సుర,క్షితముగాఁ దగుచోటఁ జేర్చి ధర్మ
జాదులు లోపలి కరుదెంచి యుత్తర,కొడుకును గంట యాకొడుకు కృష్ణ
ద్వైవంబుకతమునఁ దగఁ బునర్జీవితుఁ,డగుటయు విని సహాసాధికముగ
శ్రీకృష్ణకృపఁ బ్రిశంసించిరి పిమ్మట,నానందులై యుండ నంద ఱిచట

గీ. వ్యాసభగవానుఁ డేతెంచి త్వరిత మింక,నఖిలదుష్కృతహర మైనయశ్వమేధ
యాగమును బూనుఁ డాలస్య మగుట మేలు,కా దనంగ ధర్మజుఁడును గని ముకుందు.

ఉ. "తల్లియుఁ దండ్రియున్ గురుఁడు ద్రైవము మిత్రుఁడు మంత్రిపుంగవుం
డెల్లయు నీవె మాకుఁ బరమేశ్వర!నీవు కృపన్ వహించి సం
ధిల్లఁగఁ జేయుచుందు జగతీవలయంబునకున్ శుభాళి మ
మ్మెల్లరి నాజ్ఞచేసి కృతు వింక నొనర్పఁగఁజేయు మోపభూ!" 260

చ. అన విని కృష్ణుఁ డిట్లనియె"నంతటిమాట యనంగనేల తొ
ల్తను హయమేధమున్ జరుప ధర్మమటన్నది నేనెకాదె యిం
కను నను నాజ్ఞయిమ్మనఁగఁ గాదు ప్రియంబున నాజ్ఞయిమ్ము నే
నొనరుపఁదగ్గయాపనిని నొక్కఁడ నేను నీదుతమ్ములన్." 261

సీ. అన నంద ఱానందమందిరి వ్యాసుఁడు,ధర్మజుప్రార్థనఁ దగ వచించెఁ
ద్రైత్రిపూర్ణమిని నశ్వంబు యజించుట,తగునని మతీయును దానివెంటఁ
బార్థుఁ డేఁగందగు వాయునందనుఁడును,నకులుండు పురరక్షణం బొనర్ప్ర
సహదేవుఁ డింటిలో సర్వకార్యములు ని,ర్వర్తింపఁ దగునని పల్కె యజ్ఞ

గీ. కరణముల నన్ని మేల్మిబంగారమునను,నిపుణముగఁ జేయఁ జేసియు నిస్తులమగు
నశ్వమును దెచ్చి చూపించె నపుడు ధర్మ,రాజు మెచ్చెను గడు మునిరాజు చూచి.

గీ. వ్యాసమునియభిమతమును బట్టి యెల్లఁ,దీర్చి ధర్మజుఁ డాయాగదీక్షఁ బూని
యర్జునున్ దానితోఁ గూడ నరుగ నాజ్ఞ,చేసె నాతండు సర్వసంసిద్ధుఁ డయ్యె. 263

ఉ. వేదవిధాన మెంతయును బెంపుగ వ్యాసమహామునీంద్రిపు
ణోదయబుత్విజావళి మహోత్తమభంగిని ధర్మజున్ శుభా
పాదనదీక్ష నిల్పి హయవర్యముఁ బూజలఁ గొల్వఁజేసి యా
హ్లాదముగా యథేచ్ఛ ముది యవ్వలి కేఁగఁ ద్యజింపఁజేసినన్. 264

సీ. వేదశాస్త్రాదికవిధివిహితంబుగా,హయరక్షణార్థమై యర్జునుండు
ధర్మజునాజ్ఞను దలదాల్చి గాండీవ,శస్త్రాస్త్రములఁ గొని చనఁ జనఁ జన
బహుగతులను మొక్కువారును మఱిమఱి,స్తుతు లొనర్చెడునట్టిసుజను లైరి
పరరాజు లెందఱో వరహయం బంతట,భూవ్రాదక్షిణమును బొలుపుమీఱఁ

గీ. జేసి యుత్తరదిశ కేఁగఁ జెల్వుమీఱఁ,దిరుగఁగఁ దిగర్త దేశంబు పరిసరముల
సూర్యవర్మయు నాతనిసోదరుండు,కేతువర్మయు నెదిరింపఁ గీడిఁ బలికె. 265

ఉ. "భారతయుద్ధమందు ధరపైఁ గల క్షత్రియు లీల్గినారు త
చ్ఛూరులపుత్త్రు లెవ్వ రతిశూరత వచ్చినఁ జంప కంచు నిం
పారఁగఁ జెప్పె ధర్మజుఁడు నాటఁ దొలంగుఁడు బాలు రార!మీ
తో రణ మే" ట్లటన్న రణభూర్వ్యహతన్ గని వారు దాఁకినన్. 266

ఆ. క్షణమునందు పార్థశాతబాణంబుల,రుచి యెఱింగి శరణు రోయ వారి
నాదరించి ముందు కటు చను నర్జునుఁ, దాఁకెను భగదత్తుతనయుఁ డవల. 267

ఆ. అతని నొవ్వఁ జేసి యాయువుఁ గొనక ధ,ర్మజుని హెచ్చరికను మరలఁ దెలిపి
ప్రీతుఁజేసి యతనిఁ బిలిచె యజ్ఞమునకుఁ,జైత్రపౌర్ణమికిని జేరఁ బురికి. 268

సీ. సింధుదేశమునకుఁ జెచ్చెర నశ్వము,చన సైంధవునియోధచయముఁ బొత్త్రి
చయము సైన్యముతోడ సమరంబునకు రాఁగ,వారిని నుఱుమాడుపార్థకడకు
దుశ్శల చనుదెంచి దుఃఖంబుతో మొక్కి,పొత్త్రిభిక్షను బెట్టఁ బ్రార్థనంబు
చేయ నర్జునుఁడును జెంది జాలిని భవ,త్సుతుఁ డేడి? యనిన నానుదతి పలికె

గీ. "తండ్రి నీచేత మున్ను యుద్ధంబునందె,చచ్చె నని విన్న వాఁడు నీవచ్చు టెఱిఁగి
యిపుడు వీడెను ప్రాణంబు లెంతయేని,భీతి" నని యేడ్చె నెంతయు బిగ్గఱగను.269

ఆ. ఆమె నూఱడించి యర్జునుం డెంతయు,నభయమిచ్చి పంపె నామె మనుమ
నిన్ సమస్తసైన్యనిచయంబు గొని యింటి,కేఁగెఁ బిదప నశ్వ మేఁగి యేఁగి. 270

చ. పొలుపుగఁ జేరె నంత మణిపూరుపురంబునుపాంతయందుఁ జా
రులవలనన్ సమస్తము నెఱుఁగఁగఁజాలినబభ్రువాహనుం
డలఘుబలోన్నతుం డయి ప్రియంబునఁ దండ్రికి నేఁగి మొక్కఁగాఁ
దలఁపక మెచ్చ కాతనిని దక్కువచేసిన ఖేదమూర్తియై. 271

సీ. చనుచుండ నాతనిజనని యులూపి పు,త్త్రుని జూచి "నీతండ్రి కనియె నిన్ను
క్షత్రియోచితమహాశౌర్యంబుఁ జూపమిఁ,దక్కువగాఁ జూచెఁ దనయ!నీవు
నర్హంబుగాఁ బోరు మాతనితో" నన్న,బభ్రువాహనుఁడు "నంబా!రణంబు
జనకునితోఁ జేయఁ జన దని వచ్చితి,నాతనినోడింపఁ జేతకాక

గీ. కా"దనుచు నేఁగి యుద్ధముఖంబునందు, నిలిచి యెదిరించి యర్జును నిరుపమాన
బాణముల నేయఁ దీవ్రమై బవర మొప్పె, నుభయ లుభయులలచేఁ గూలి రొక్కమాఱె.

ఆ. కొంతవడికి లేచి కొడుకైన బభ్రివా, హనుఁడు తండ్రికొఱకు నఱచి యేడ్చె
నంత సంతసింప నాతం డులూపి సం, జీవనమణిఁ గ్రిడి లేవఁజేసె. 273

క. కడు నక్కజవడి చూచెను, గొడుకు నులూపిని నిదేమొకో యని యడుగన్
వడఁతి వచించెను బ్రియమున, నుడివెద నొకవిషయ మీవు నొవ్వక వినుమీ. 274

సీ. ఒకనాఁడు నేను వేడుకమీఱి సఖులతో, గంగానదిని మునుగంగ నేఁగ
వసువు లచ్చట భక్తివశులయి స్నాతులై, నిజరూపమునఁ దోఁచి నెగడుగంగఁ
గాంచి "నీకొడుకును గవ్వడి ముందుంచు, కొని శిఖండిని జంపి కొనె దురితము
వాని కిచ్చెదము శాపం బన గంగయు, నంగీకరించె నే నంత నేఁగి

గీ. చెప్పితిని నాదుతండ్రికిఁ జెప్పఁగానె, యాతఁ డేఁగి రయంబున నావసువులఁ
బెక్కుగతులను బ్రార్థించి ప్రీతినందఁ, జేయ వారలు శాంతిసంస్థితి వహించి. 275

సీ. అర్జునుం డతనిసుపుత్త్రిఁ డైన బభ్రి, వాహనునిచేతఁ గూలుచో నాహవమునఁ
బాప మీఁగు" నటంచును బల్కి యేఁగి, రిది వచించెను మాతండ్రి పిదప నాకు.

క. ఆదోషముఁ బాపఁగ దా, మోదరసఖు నరుని గూల్పఁ బోరున నేనే
మేదురవత్సలతన్ సుతు, మీఁదికిఁ బంపితిని ఫలము మీ రెఱిఁగినదే." 277

చ. అన విని యర్జునుండును బ్రియంబున నింతమహోపకారమున్
దనకు నులూపి చేయుటకతంబున ధన్యతఁగాంచి యాత్మపు
త్త్రిని జననీసమేతముగఁ దోరపువేడుకఁ జైత్రిపూర్ణమిన్
జనపతియశ్వమేధసవనంబునకున్ జనుదేరఁ బిల్చుచున్. 278

మ. చనె నయ్యర్జునుఁ డశ్వరాజము చనన్ శౌర్యంబు మీఱంగఁ జో
చ్చెను యజ్ఞాశ్వము నంత రాజగృహమున్ శ్రీమంతుఁడై దాని నే
లును రాజొక్కఁడు మేఘసంధి యనఁ బొల్పొంగాంచి యాతండు న
ర్జునుతోఁ బోరెను నోడె నంతటను మ్లేచ్ఛుల్ గొంద లేతేరఁగన్. 279

ఉ. వారల గెల్చె నర్జునుఁడు వారువ మంతటఁ జేది దేశమున్
జేరెను జేదిభూపతియుఁ జేసి రణంబును నోడ నిట్టులే
వారువ మెన్ని దేశములవారలనో యటు లోడఁ జేసె న
వ్వీరుఁడు నర్జునుండు బలవీరుల నందఱిఁ బిల్చె నాఁటికిన్. 280

చ. శమమును జూపి యజ్ఞనుఁడు చంపక రాజుల సాంత్వనంబులన్
సముచితభంగిఁ బిల్చె నటు చైత్రిపుఁబున్నమకున్ మహోధరా
రమణుఁడు చేయుయజ్ఞముఁ గరంబును జూడఁగ నంతటన్ మహా
శ్వము కరిపట్టణంబు వయిపై గమియించె సమంచితంబుగన్. 281

క. విని యాశుభవార్తను గనుఁ, గొని భీముని ధర్మజుండు కొనసాఁగింపన్
వినుతబహుయజ్ఞకృతులను, వినుతంబుగ నెల్లపనుల వేగము ప్రీతిన్. 282

క. జనపతులును మునిపతులును, జనుదెంచినవారు విడియ స్వర్ణమయంబుల్
ఘనమందిరములఁ బెక్కిటి, ననుపముగఁ గట్టియుంచి రద్భుతభంగిన్. 283

ఉ. వంపెను బ్రాహ్మణోత్తములఁ బల్వుర నల్దెస రాజిలోకమున్
బెంపగుసత్తపశ్చరణ వెల్గుమహీసురు లెల్లరిన్ గృపా
సంపద మీఱి ధర్మజునిజన్నముఁ జూడఁగ నీయ దీవెనల్
సొంపుగ రండటంచుఁ బరిశుద్ధవచస్సులఁ బిల్వ నెంతయున్. 284

చ. గురువులు కూడి శిష్యులను కోట్లకొలందులసేనతోడుతన్
ధరణిధవుల్ ప్రియంబునను దత్పరతం జనుదెంచి యుండఁగా
సురుచిరభక్తి నెల్లరికి సుందరసుందిరజాల మిచ్చి సం
బరమున గౌరవించెను విభాసితచిత్తుఁడు భీముఁ డందఱిన్. 285

చ. మునిజనవిప్రసంతతిని మోదముతో స్వయమేఁగి భక్తితో
ననుపకుకందమూలములు నద్భుతముల్ ఫలముల్ సహస్రధా
వినయముతోడ నిచ్చి కడువేఁడుకొనెన్ గొనఁగా నొసంగు వం
దనములు వచ్చినందులకు ధన్యతఁ దాఁ గన హేతుభూతులై. 286

చ. సలలితయజ్ఞవాటమును జక్కనిశిల్పముతోడఁ గట్టి యిం
పులు గులుకంగ నెల్లెడలఁ బొందుఁగ సుందరమందిరంబులన్
నిలిపినశిల్పవర్యులకు నిత్యముదంబుగ రత్నకాంచనం
బుల నొసఁగెన్ యుధిష్ఠిరుఁడు పొందిక మెచ్చి తదీయశిల్పమున్. 287

చ. అమృతము మించుపాలను బ్రియంబుగ వర్షముగా నొసంగును
త్తమమగుగోగణంబులు శతంబులు వేలును గోట్లు బ్రాహ్మణో
త్తములకు నన్నరాసులును దక్కినసర్వపదార్థరాసులన్
విమలమహాద్యవాహినులు వేధయుఁ జాలఁడు లెక్కపెట్టఁగన్. 288

సీ. ఒకలక్షభూసురనికరంబు భుజియింపఁ, బరమసంతృప్తి సంభ్రమము లేక
యొకమాఱు మోయుచు నొప్పునచ్చటిదివ్య, భేరీరవం బది వినఁబడె నెడ
తెఱపియే లేకుండ దివ్యాతిదివ్య మా, ధర్మజు నశ్వమేధం బనంగ
బహుకోట్లయాదవరాజవంశ్యుల నాభీమ, సేనాదు లతుల మర్చించి నిల్వ

గీ. సీరి సాత్యకి మున్నగువారితోడ, వచ్చె నారాయణుఁడు వారి కిచ్చె నెల్ల
యర్చనలు భీమసేనుండు నతఁడు ధర్మ, రాజునుం జూచి యిట్లనె రమ్యభంగి. 289

ఉ. "వచ్చెను ద్వారకాపురికి పార్థుఁడు సత్వర మేఁగుదెంచు నీ
యచ్చపు సన్నిధానమున" కంచును బంపెను వార్త యాపయిన్
"మెచ్చి యనేకభూవతులు మిక్కిలి ప్రీతిగ నీకు వేగమే
వచ్చుచున్నవారు మఱి వత్సయు శ్రీమణిపూరరాజునై. 290

ఆ. పరగునట్టి బభ్రువాహనుం డరుదెంచు, నీపదాంబుజముల నిలువ శిరము
వారి వారివారి వానిని నీ వతి, ప్రీతిఁ జూపి యాదరింపు మన్న!" 291

ఆ. అనుచు నీకుఁ జెప్పుమనె నన్న ధర్మజుఁ, డమితమైనప్రీతి నంది "కృష్ణ!
సవ్యసాచి యగును సర్వలక్షణపూర్ణుఁ, డతఁడు గుడువ నిడుమ లక్కజంబు. 292

క. ఏసాముద్రికలక్షణ, మాసర్వశుభాంకుఁ డంద నయ్యెనొ కష్టం
బోసర్వజ్ఞ! వచింపుము, దోసము నా కెట్టియెడలఁ దోఁప దతనిలో." 293

క. అన విని కృష్ణుఁడు పలికెను, "విను ధర్మజ! చూడ నెల్లవిధముల శుభల
క్షణములె వానికిఁ గానీ, తనువున కధికములు క్రీడి తాల్చుచిఱుదొడల్." 294

గీ. అంద ఆశ్చర్యపడిరి ముకుందుఁ డంది, యున్నసాముద్రికజ్ఞాన మెన్ని పిదప
నెల్లి వచ్చుచునున్నవాఁ డింద్రతనయుఁ, డన్నవార్తాహరుని మెచ్చి యంత నృపుఁడు

గీ. ఆభరణనూత్నవస్త్రసమంచిత మగు, కనక మొసఁగెను ధన్యతఁగాంచ నతఁడు
పలుకుకొను చర్జునునిశుభంబులను వారు, కడపి రేయిని మఱునాఁడు కడుముదమున.

క. ఎదురెదురుచూడఁ దొడఁగిరి, ముదమున నర్జునునిరాక మోహనహాయమున్
మొదటఁ గనవలయు మన మను, హృదయంబుల నెల్లవార లింపెసఁగంగన్. 297

మ. సవనాశ్వంబును జూడ నందఱికి నాశ్చర్యంబు సంతోషమ
య్యె విశేషంబుగఁ బార్థచరితం బెల్లన్ ప్రజల్ వేయినో
ళ్ల వరిష్ఠంబుగ సంస్తుతింప విని యాహ్లాదంబుతో వచ్చెఁ బా
ర్థివసంతానజయంబు గాంచినమహాధీరుండు పార్థుం డటన్. 298

సీ. ధర్మజుండును వాయుతనయుండు కవలును, బలదేవకృష్ణాదిభవ్యయశులు
పార్థు నెదురొక్కని బహువిధంబుల నభి, నందించి రానందమందె నతఁడు
బభ్రువాహనుఁ డంతఁ బరివారసహితుఁడై, చిత్రాంగద యులూపి చెంతనుండ
వచ్చి మ్రొక్కిన గాఢపరిరంభణంబుల, నంద ఱాతని మెచ్చి రనుపమముగ

గీ. మతియుఁ జిత్రాంగద యులూపి మహితులైన,కుంతిగాంధారులకు మ్రొక్కి కూర్మిమూఁటి
వార లాశీర్వదింపఁగాఁ బరగి ప్రీతి, ద్రౌపదిని సుభద్రను గూడి తనరి రంత. 299

సీ. ఉచితస్థలంబుల నొప్పి యాయందఱు, నరయంగ నశ్వమేధాధ్వరంబు
సాత్యవతేయుండు సర్వసభ్యులు వినఁ, బలికె ధర్మజుతోడఁ బ్రస్ఫుటముగ
"యాజ్ఞికుల్ శుభవేళ యయ్యె నన్ వాక్యంబు, పలుకుచున్నా రదె పరమపుణ్య
కరమైన యీ మహాక్రతువున నగుసర్వ, శుభములు నీవిఁకఁ జొరఁదగు యజ

గీ. నంబున" కటన్న మిగుల నానందమునను, ధర్మజుఁ డొనర్చెఁ దత్క్రియాతతని శిక్ష
ఉత్తమోత్తమయాజ్ఞికు లొనరుకతన,నొక్కపొరపాటు లేకది యొప్పె ఘనత. 300

సీ. ఋత్విజులా బ్రహ్మ కెనయైనవారలు, నిరతావధానంబు నెగడువారు
వేదోక్తమార్గంబు విడువక సవనముల్, చక్క నయింపఁగాఁ జాలువారు
సభలో సదస్యులా సర్వాంగసహితు లు, పాధ్యాయు లాగమపండితులును
వ్రతతత్పరులు మహావ్యాసంగనిపుణులు,నగ్నిహోత్రిని బోలునట్టివారు

గీ. వివిధభోజ్యపదార్థసద్విభవమునను, బహుళధనధాన్యనూతనవస్త్రములను
స్వర్ణరత్న మహాదానసంతతులను, దృప్తి నొందని నరుఁడు లే డెందు నందు. 301

గీ. యజ్ఞమున కేఁగుదెంచినయట్టిమునివ, రేణ్యులకు మ్రొక్కగంధర్వగణ్యుల బహు
గానములు నప్సరస్త్రీలు కాంచి మ్రొక్కి,సిద్ధులకుఁ జేయునృత్యముల్ చెన్నుమీఱె.

ఉ. ఘోడశచక్రివర్తులు యశోవిభవుల్ తొలిచేసియున్నవై
యీడొకయింత లేని బహుళేస్సితదాయకయజ్ఞముల్ మహా
మేడిత కీర్తి నిల్చె భువిమీఁదను ధర్మజుయజ్ఞ మెంతయో
యీడయి వాని కొక్కపిస రెక్కువయే యనిపించె మిక్కిలిన్.

చ. ఇరువదియొక్కయూపముల నింపెసఁగంగ నొనర్చి దారుసం
భరితములన్ శుభంబుగను స్వర్ణమయంబులు యూపజాలముల్
వెరవరు లైనయాజకులు ప్రీతిగ నిల్పిరి శాస్త్రపద్ధతిన్
పరగెను మూఁడువందలయి భవ్యపశూత్కర మందు నెంతయున్. 304

గీ. జంతుసంతతి పక్షులు జలచరములు,విధియుతంబుగఁ బశువులై వెలసె నిందు
శ్రేష్ఠయూపమున హయంబు చెలఁగ దాని,చుట్టు వీనిని నిల్ప దక్షుఁడు వరవడి.305

చ. అనుపమ వేదధర్మనియమానుసరంబుగ బుత్విగాళి పా
వనముగఁ జేసి సర్వపశువర్గవిశంసన మావయిన్ బ్రియం
బున దృషదాత్మజాతకరమూలమునన్ హయమాంస మీయఁజే
సిన సురపుంగవావళికిఁ జెంతనె నిల్చిన ధర్మజాదులన్. 306

గీ. హయవపాహోమగంధంబు ననుభవించి,పొంది రానందము; మిగిలిపోయినట్టి
కృతుహయావయవములను గ్రమముకాఁగ,యాజకులు వేల్చి రాకృతు వంత మయ్యె.

గీ. వ్యాసుఁ డుచ్చైస్వనంబునఁ బార్థివుఁ డగు,ధర్మజుని కాశిషంబీయఁ దక్కినట్టి
మునులుకూడను దీవించి ముదమొసంగ,ధర్మజుఁడు ప్రీతితోడ సదస్యులకును. 308

గీ. కోటివేల్నిష్కము లొసంగి కూర్మి మీఱి,వసుధ యంతయు నొసఁగెను వ్యాసునకును
దక్షిణగ నాతఁడు గ్రహించి దాని వెలగ,నిమ్మనియె స్వర్ణమును రాజ్య మేల ననియె.

గీ. "బ్రహ్మధన మది మా కేల వలదు మీరె,యేలుఁ" డన ధర్మజుఁడును మునీంద్రుఁ డనియె
"నమ్మెదను భూమి కొనుము స్వర్ణాళిచేత,నిందుఁ దప్పేమి లే" దనఁ గృష్ణుఁ డనియె.

గీ. "సర్వధర్మవిదుండు వ్యాసప్రభుండు,చెప్పినటు చేయు" మనియెఁ బ్రసిద్ధిని విని
ధర్మజుఁడు రాసిపోసి యెంతయు సువర్ణ,మిచ్చె భగవానుఁ డగువ్యాసబుషివరునకు.

క. అది గొని యాతఁడు దానిని,ముదమున విప్రాళి కెల్ల మోయఁగలిగినం
త దయన్ బంచినపిమ్మట,ముదమున ధర్మజుఁడు బ్రాహ్మమూర్తుల కెల్లన్. 312

గీ. కనకమయయజ్ఞవాటప్రకాశమాన,వేదికాయూపవితతియు వివిధవస్తు
సముదయంబును వారి కొసంగె భక్తి,నన్యజాతులవారికి నట్టె యిచ్చె. 313

చ. పొగడుచు నాయుధిష్ఠిరుని బోయిరి పొంగుచు స్వర్ణ రాశితో
మిగుల జనంబు లెల్లరును మేదిని నన్యమరుత్తుఁ డీతఁ డన్
ద్విగుణయశం బొసంగుచును వెంటనె వ్యాసుఁడు స్వర్ణ భాగమున్
సుగుణకుఁ గుంతి కీయఁ గడుసొంపుగ నామె యొనర్చె ధర్మముల్. 314

ఉ. అంత యుధిష్ఠిరుండు నిఖలావనిపాలురు బంధుమిత్ర్ర ల
త్యంతము వంబుతో నవబృథాఖ్య నొసంగెడుస్నానకృత్వమున్
శాంతము మీఱఁ జేసి కలుషంబుల నీఁగి పవిత్రగాత్రుఁడై
యొంతయు నొప్పి వ్యాసున కనేకనమస్కృతు లాచరించినన్. 315

గీ. అతఁడు దీవించి శిష్యసంతతులతోడ,నేఁగెను నదృశ్యుఁడై; యట కేఁగుదెంచి
నట్టిరాజుల కెల్లరి కధిక మాబ,హూకృతుల నిచ్చె ధర్మజుఁ డొప్పెసంగ. 316

గీ. అఖలరాజన్యహృదయంబు లందు మైత్రి,శాంతి నెలకొల్పి పంపెఁ గృష్ణబలరామ
సాత్యకివ్రభృతులకుఁ బ్రశస్తపూజ,చేసి యందఱి మెప్పించె శ్రేష్ఠభంగి. 317

-: సక్తుపస్థుని కథ :-

మ. సుమవృష్టిన్ గురియంగ దేవతలు శశ్వన్మంగళధ్వానముల్
క్రమతన్ హెచ్చుగ వందిమాగధులు స్తోత్రం బెల్ల గావింప మ
ధ్యమునం జొచ్చిన ముంగి యిట్లనియె "నీయజ్ఞంబు యజ్ఞంబె పూ
ర్వము విపోత్తము పావనక్రతుమహోవర్యంబుముం దెన్నగన్ ?" 318

మ. వరమాశ్చర్యము నంది యందఱును నావంకం గడుంజూచి "యె
వ్వ రతం డోనకులంబ! చెప్పు" మనఁగా వాకుచ్చె నీరీతిఁ దొం
దరపా టింతయు లేక స్పష్టముగ "నీధాత్రిన్ విరాజిల్లుగా
స్థిరకీర్తిన్ వరమోత్తమం బగుకురుక్షేత్రంబు నత్యంతమున్. 319

ఆ. అందు నొక్కవిప్రుఁ డలరారుచుండెను, ద్వేషరాగహీనదివ్యసుగుణ
వంతుఁ డుంఛవృత్తి వసియించుచుండెను,పత్ని సుతుఁడు వానిభార్య కొలువ. 320

ఆ. నలువు రొక్కమనసు కలవారుగాఁ దప, శ్శ్రీలతోడ నుండఁ జెలువుమెఱయఁ
గఱువు కాటకంబు కల్గె ననావృష్టి, కారణంబు గాఁగఁ గాలగతిని. 321

చ. కడచుటయున్ దినంబు లతికష్టము లయ్యెను సెంతవారి కే
యొడిదొడుకుల్ ఘటిల్ల కపు డొప్పగ బ్రాహ్మణుఁడున్ గుటుంబమున్
పడి వరిచేల నున్నతృణవారపుధాన్యపుగింజ లేరి య
ప్పుడె కొనివత్తు రింట సరిపో వవి యొక్కరికిన్ రవంతయున్. 322

గీ. దినము లిటు లేఁగఁగా నొక్కదినము వార,లుదయ మారంభమయి సంజ కదియు లోన
లబ్ధమయినట్టివానిఁ బేలా లొనర్చి, పిండి చేయఁగఁ గుంచెడుపిండి యయ్యె. 323

గీ. వార లాపేలపిండిని పంచుకొనిరి,శుచిగఁ బిమ్మట నది తినఁజూచుచుండ
నతిథిగా వచ్చె నొకభూసురాగ్రగణ్యుఁ,డతని నెంతయుఁ బూజించి యాగృహస్థు.

క. తనపేలపిండిభాగం,బును నాతని కొసఁగి ప్రీతి భుజియింపు మనన్
దిన నాతఁ డొక్కపక్కకుఁ,గన నయ్యది రాకపోవఁగా క్షణమాత్రిన్. 325

ఆ. అతనిపత్ని యిచ్చి యామెభాగము పతి,"కిదియు నతిథి కిపుడె యి" మ్మన నతఁ
"డెట్లు పుచ్చుకొందు? మృగములు పక్షులు,సైత మాలిపట్ల జాలి చూపు." 326

క. అన నామె తనదుధర్మం,బున చేయుచునుంటిఁ గానఁ బుచ్చుకొను మనన్
కొని యాతఁ డతిథి కిచ్చెను,మన మలరఁగ నతఁడు తినియె మహితబుభుక్షన్. 327

ఆ. ఇదియుఁ జాల దనఁగ నిచ్చెఁ బుత్త్రుఁడు తన,పాలు పేలపిండి భాగ్య మనుచు
నదియుఁ దిన్నపిదప నాఁకలి తీఱమి,కతిథి కిచ్చెఁ గోడ లామెవంతు. 328

చ. అదియు భుచించి యాయతిథి యవ్వాడు చూపెను స్వస్వరూపమున్
"మది యమధర్మరాజు నని మాన్య! యెఱుంగుము నన్ను మిమ్ము మీ
హృదయములం గనుంగొనఁగ నిట్లు పరీక్ష యొనర్చినాఁడ మీ
సదమలమా చరిత్రమది సన్నుతిపాత్రము ముజ్జగంబులన్. 329

చ. ధరణిని నెంతవారికి క్షుధన్ గెలువంగ నసాధ్యమాను నే
వెరవున నెంతవారును వివేకము పర్జిను గోలుపోవుచుం
దురు గెలువంగ లేకది మదుల్ మఱి తృష్ణను నిండియుండఁగాఁ
గరుణ నశించు నెవ్వరికిఁ గాదు జయింపఁగ మోహపాశమున్. 330

ఉ. ఇన్నిటి నీవు గెల్చితి మహీసుర! నీ కెవఁ డీడు? స్వార్జితం
బన్నది ధర్మమార్గమున నందిన దీనికి శ్రేష్ఠ మందుఁ బా
తోన్నతిఁ జూచి కాలమున నొప్పగఁ జేసినదానపుణ్య మే
నెన్నఁగఁజాల దేవతలు నిందుఁడు ప్రీతి వహించి రెంతయున్. 331

ఉ. వచ్చె విమాన మయ్యదియె వారె సురల్ దివినుండి పుష్పసం
పచ్చయవర్ష మున్ గురియువా రెవ రీనిను పోలువార లో
సచ్చరితా!" యనంగ నె పరిశస్త విమానము బ్రహ్మపంపునన్
వచ్చె యముండు బ్రాహ్మణుని భార్యను బుత్తుని గోడలిన్ గృపన్. 332

గీ. ఎక్కుఁ" డని ప్రోత్సహించిన నెక్కి రంత, వారు దివ్యవిమానంబు బ్రహ్మసభకుఁ
బోయె నది నేను బరికింపఁ బ్రియము మీఱి, నచటఁ బొరలాడితిని క్షణ మందువలన.

గీ. సక్తువును గంధమును మహాచరితుఁ డతిథి, పాదములు పట్టి కడిగిన భవ్యజలము
సోఁక నొకపక్క దేహము సురుచిరముగ, మస్తకంబును బంగారుమయము నయ్యె.

ఉ. అప్పటినుండి యెంతయును నాశఁ జరించుచునుంటిఁ జూడఁగా
నెప్పటికైన నీతనువు నీవలిపక్క-యు స్వర్ణమా నటం
చిప్పటికైన యజ్ఞముల నెల్లస్థలంబులఁ బుణ్యభూములన్
గొప్పమునీశ్వరాశ్రమనికుంజములన్ శ్రమ వ్యర్థమాటచే. 335

ఉ. ధర్మజునశ్వమేధమునఁ దప్పక నేను గృతార్థనౌదు నా
కర్మము పండు నంచు నధికం బగునాశను వచ్చియుంటి నా
కర్మముగాక యెవ్వరి నిఁకన్ నిరసింతు" నటంచు మాయమై
ధార్మికలోక మెంతయు ముదంబును నచ్చెరు వందఁ బోయినన్. 336

చ. నకులము వాక్యసంచయమునన్ గలయర్థము గుహ్య మందుచే
నకుటిలబుద్ధిఁ జూడఁగ బయల్పడుఁ జక్కనియంతరార్థ మిం
చుక; పశుహింసచే జగము చోద్యముగాఁ గనఁ జేయునధ్వర
ప్రకరముకన్న శ్రేష్ఠము తపఃపరమైనరహస్యయజ్ఞ మే. 337

గీ. కృతయుగంబున నిందు్రఁడు క్రతు వొనర్పఁ,బశువిశసనంబు తప్పని పలుక మునులు
వారికిని సురలకు గొప్పవాదు గాఁగ,సురలు పలికిరి పశుహింస సురుచిర మని. 338

చ. కృతయుగమందు యజ్ఞమునఁ గేవలమున్ గడుఁ బ్రీతవడ్డబీ
జతతి యజింపనౌ ననిరి సన్మును లచ్చటి కేఁగుదెంచె న
త్తరి వసురాజు వాని నెది ధర్మము పల్కుమనంగ నెల్లరున్
సురలవయిన్ మమత్వమున శుద్ధమగున్ బశుహింస యంచనన్. 339

గీ. కనలి మును లాతని "నధర్మకలిత!పతన,మందు" మని శాపమిచ్చిన నాక్షణంబె
పతనమందె నుపరిచరవసువు కాన,హింస లేనట్టియజ్ఞమే యెక్కుడు కడు. 340

చ. తొలుత నగస్త్యుఁ డొక్కపరి ధూర్వహుఁడై కడు ద్వాదశాబ్దముల్
చెలఁగెడు నధ్వరం బొకటి చేయఁగ హింసను వీడి బోధియై
జలదము లీయకుండునటు చయ్యన వర్ష మొకించుకైన నా
జ్ఞల నిడె నిందు్రఁ డంతటను సంయము లీవిషయంబు చెప్పినన్. 341

చ. కనలి యగస్త్యుఁ డిట్లు పలుకంగనె హింసను వీడి నేను జే
సినక్రతువున్ గడింప కిటు చేరిన విఘ్నము తత్క్షణంబె యా
తని దొలఁగించి యిందు్రనిగఁ దాల్చెద నిందు్రపదం బటంచు నా
మునివరుఁ డంతటన్ శపథమున్ గొన నిందు్రఁడు భీతిఁ జెందుచున్. 342

క. గురు వగుబృహస్పతిం గొని,యరుదెంచె క్షమింపు మనుచు నడుగ నగస్త్యున్
కరము క్షమించిన వెంటనె, కురిసెను వర్ష ములు పృజలకోర్కులు తీరన్. 343

ఉ. కావున నెంత చూచిననుగాని యహింసను జేయుయజ్ఞ మే
పావన మౌను ధర్ముగఁ బ్రాప్తము లౌనటువంటిదివ్యముల్
ధీవరులై వ్యయించి పరితృప్తిఁ దపోమయ మౌచుఁ జాలసం
భావనఁ జేయుయజ్ఞమె పర్వ్రతులు యజ్ఞములందు శ్రేష్ఠమై. 344

—: నకులము పూర్వకథ :—

ఉ. అంతటిధర్మయుక్తముగ నాడినమానకులంబు చూడఁగా
నంతటి దెట్టు లయ్యె నని యూఁగద!సంశయ మెల్ల చెప్పెదన్
వింతలు కోటు లీజగతి వెన్క నొకప్పుడు మానిచందు్రఁ డ
త్యంతము కీర్తి గన్నజమదగ్ని యొనర్పఁగఁ బ్రైతృకం బొగిన్. 345

గీ. హోమధేనువుకడ కేఁగి యొప్పిదముగఁ,జారునూతనకలశంబు చక్క నిండఁ
బాలు పిదికెను క్రోధదైవతము వాని, శాంతిఁ బరికింపఁ దలఁచి యాశ్చర్యముగను.

క. కలిగించి పరిమాదం బను,నలఘుభ్రమ నొలుకఁబోసె నాపా లెల్లన్
కలఁగక యలుగక ముని ని,శ్చలమానసుఁ డైనఁ జూచి చాల ముదమునన్. 347

గీ. "భృగుకులము వారి కెల్లను పెద్ద కోప,మెప్పు డను మాట యెంతయుఁ దప్పు గాఁగఁ
జూపితివి శాంత మెంతో మెచ్చితిని గాని,భయముగును నెంచ నీదు శాపము" ననంగ.

గీ. ఉండె శాంతిని మునిపుంగవుండు చనియెఁ,గ్రోధదైవము; పితృదేవకోటి తోఁచి
"మా కొనర్పఁగఁ బోయిన మంచివనికి,విఘ్నమైన శాంతించుట వెట్టితనము. 349

క. కోపము చూపఁగ వలసినఁ,గోపమె చూపింపవలయుఁ గూడదు శాంతం
బేపగిదిని నీశాంతము,మాపట్లన్ దోహమయ్యె మహితం బగుటన్. 350

గీ. ముంగిపై పుట్టు" మని కోపమున శపింప,వారు "క్షమియింపుఁ డీతప్పు పరమతపము
చేయువారికిఁ గ్రోధింపఁ జెల్ల దనుచు,నూఱకుంటిని క్షమియింపుఁ డొప్పగ" నన.

ఉ. వారలు శాంతి నంది "మునివర్య!జనింతువు ముంగిపై విద
గ్ధోరుసమాజముం గని మహోత్తమధర్మము కీడటంచు నిం
పారఁగ వార లొప్పుకొనునట్టులు పల్కిన శాపమోక్షమై
తీరును బొ"మ్మ్మటంచును నదృశ్యత గాంచిరి వార లంతటన్. 352

క. జమదగ్ని ముంగిగాఁ బ్రభ,వము గాంచి యిటుల్ మనోజవచనంబులచే
నమితబుధు లొప్పుకొన ధ,ర్మముఁ బలికియు విగతశాపమాన్యుం డయ్యెన్. 353

క. అన నెల్లరు సంతోషం,బును గనిరి ధరిత్రి ధర్మము తలంపంగా
జను లెఱుఁగన్ వశమె? తపో,ధనులే యిటులగుచునుండఁ దర్కింపంగన్. 354

నిర్వచనాంధ్ర

శ్రీ మహాభారతము

ఆశ్రమవాసపర్వము

మంతంబు పరంపరాగతమునై చెన్నారు సామ్రాజ్యమున్
ధీమంతుండు యుధిష్ఠిరుండు కని సందీపింప గీర్తిద్యుతుల్
ప్రామాణ్యంబుగ నధ్వరప్రథిత కార్యవ్యగ్రుఁడై సుప్రజా
స్తోమం బాత్మ సహోదరుల్ గొలువ సంతోషించి యేలున్ ధరన్.

చ. నిరతముఁ గన్నతండ్రినటు నిస్తులభక్తిని గౌరవంబునన్
గరమును గొల్చి పాండవులు కాంతు రనుజ్ఞను నేమిచేయఁగా
దొరకొనినన్ సదా ముదముతో ధృతరాష్ట్రునిఁ జేరి సన్నిధిన్
గరము యుయుత్సుఁడున్ దెలియఁగా నడుగున్ బ్రియముల్ విశేషముల్. 2

గీ. విదురుఁడును వానిచెప్పినవిధముగానె,నడచుకొను నంద ఱిట్టు లానందమునను
దనను బెద్దగఁ గొలువఁగఁ దానుగూడ ,నాదరము వత్సలత చూపు నందఱియెడ. 3

ఉ. కోరి యిదే విధంబునను గుంతియు ద్రౌపది యాసుభద్రగాం
ధారిని జేరి కొల్తురు ముదంబున; నాధృతరాష్ట్రుఁడున్ సదా
సారతటాకముల్ గుడులు చక్కఁగఁ గట్టఁగఁజేయుచుండె; నె
వ్వారయినన్ సరే మొదట వందనముల్ ధృతరాష్ట్రసన్నిధిన్. 4

గీ. చేసి ధర్మజుసన్నిధిఁ జేయఁగనుచె,యతని కధికప్రియం బని యాజ్ఞచేయు
మరల మరలను; పుత్త్రులు మాటుమణఁగి,రన్న బెంగను రానీయ రతని కెవరు. 5

గీ. లోన నేమనుకొన్ననుగాని భీమ,సేనుఁడును ధృతరాష్ట్రుని సేమమడిగి
యాతఁ డేమి యొనర్చిన నడ్డుపెట్ట, కుండుఁగ వలును నట్టులే యుందు ప్రియత. 6

చ. తనకొడు కేలునప్పు డెటు తాఁ గనె భోగము లెట్లు త్యాగముల్
కని యొనరించె నంత కధికంబుగఁ జెల్లఁగఁజేయ నిప్పుడున్
ఘను లగుపాండవేయు లతగానికిఁ బత్నికిఁ గూడ వారు వీరిపైఁ
గనఁబడఁజేయుచుందు రధికం బగువత్సలతన్ ప్రియంబుగన్. 7

ఉ. 'ఆయువు శ్రీయు వైరిజయ మందుము వత్స!యితోధికంబుగాఁ
జేయుము దానధర్మములు శిష్టజనంబుల' కంచు నిత్యమున్
బాయనివేడ్కఁ బల్కుదురు పాండుసుతాగ్రణితోడ వారు సం
దీయరు పాండుపుత్త్రులు స్మరింపఁగ వారికి స్వీయపుత్త్రులన్. 8

గీ. పంచదశవత్సరంబు లీపగిదిఁ గడవ,నొక్కనాఁ డెల్ల వారల నొనరఁ బిలిచి
పలికె ధృతరాష్ట్రుఁ డిట్టులు పంచపాండ,వులు వినంగను గన్నీరు నొలుకుచుండ. 9

ఉ. "నాయసమర్థతంగద!వినాశము నందెను గౌరవాన్వయం
బాయదునాథుఁడున్ మఱి మహాత్ముఁడు ద్రోణుఁడు వ్యాసదేవగాం
గేయులు మౌను లెల్లరు నొకేయొకమాటగఁ జెప్పినారు నా
కాయెను దుర్గతుల్ విననియట్టిఖలుండను గాన నక్కటా! 10

ఆ. ఐనదేదొ యైన దందులకై దుర,పిల్లసుతులు గనుట వీరమరణ
మిఱుదు మీర లంద ఱింతయాదరమును,జూపఁగనుట నైతి సుచరితుఁడను. 11

చ. కనను రవంత లోప మిటు గాదిలిపుత్త్రినికంటె మిన్నగాఁ
గనుచు యుధిష్ఠిరుం డొసఁగ గౌరమున్ సుఖమున్ సమస్తమున్
వనమునఁ బూర్వభూపతులపద్ధతి నేఁగి తపంబుచేసి యీ
జనమము సార్థకంబుగను జయ్యన చేసికొనం దలంచెదన్. 12

క. వీరస్వర్గమె లేదా,సారతపఃపరత ముక్తిసామ్రాజ్యంబున్
నేరిమిఁ గనుటయొ క్షత్త్రియ,వీరునిధర్మంబు పలుక వేయును నేలా. 13

ఉ. ధర్మజ! నీవు రాజవును తండ్రివి దైవము సర్వమాట నా
ధర్మము నీయనుజ్ఞఁ గొని తత్పరతన్ వని కేఁగి సత్తపో
ధర్మము నూఁది యెప్పుడును తప్పక నీకు హితంబు కోరుచున్
కర్మసమాప్తిదాఁక గడుఁ గట్టి మనంబు వసించు టందుచే. 14

గీ. దయదలంచి నన్నంపుము తనయ! నీవు, దేవి గాంధారితో" నన దీనుఁ డగుచు
"నీవె రాజవు నేను నీసేవకుఁడను, నీవు వని కేఁగ నీతోడ నేను వత్తు. 15

ఉ. ఒప్పుగ రాజ్యభారము యుయుత్సున కిచ్చెదఁ గాదు కూడ దన్
చొప్పు దలంచితేని యిట సొంపుగ నుండుము నీవు రాజవై
యెప్పుడు సత్కృపన్ గనుచు నెంతయు మాపయి యాజ్ఞలీయఁగాఁ
దప్పక చేయుచుందు" మన "ధర్మమొకో యిది ధర్మనందనా! 16

మ. చిరకాలం బొనరించినాఁడవుకదా సేవల్ సమస్తంబు మా
కరయన్ దృప్తి ఘటిల్లె మంచమునసే యీచావు మాన్యంబొకో?
వరరాజన్య కులోచితంబె?" యనుచున్ బత్నీశరీరంబు స
త్వరమే యూతగ మూర్ఛిలెన్ నృపుఁడు వంతంగాంచఁ గాంతేయులున్. 17

మ. "మదమాతంగసహస్రసత్త్వుఁడు జగన్మాన్యుండునై సర్వసం
పదలం గన్నవిచిత్రవీర్యసుతుఁ డబ్బంగిన్ మహాక్రోధభీ
తిదభీమభ్రమ నుక్కుఁగంబమును నెంతే చూర్ణచూర్ణంబుగాఁ
గదియన్ గౌఁగిటఁజేర్చి చేసిన మహాఖ్యాతుం డితండే కదా! 18

గీ. విధివశంబున నేఁ డిట్లు ప్రియశరీర, మూఁతగాఁగొని పడిపోవు టూదవెను గద!
కటకటా! యెంతవారి కేగతి యొసఁగునో, యీవిధాత యెఱుంగఁగా నౌనె జగతి?"

గీ. అని విచారించి ధర్మజుఁ డాక్షణంబె, శీతలోపచారంబులు చేయఁ జేయఁ
దెలివి గాంచెను ధృతరాష్ట్రుఁ డలరి యీయ, ధిష్ఠిరుని కౌఁగిటం గ్రిచ్చి తెలిపె నిట్లు.

చ. "వల దన కింక నాకు వనవాసము తప్పదు పల్కు వత్స! న
న్నలజడిపెట్ట నంచు నటులాడనిచో భుజియింపనొల్లఁ జం
చలములు జీవితంబు" లని చాల వచించుచు నున్నవేళ ని
మ్మలఁ జనుదెంచె వ్యాసముని మోదముతో నటకున్ రయంబునన్. 21

సీ. "ధృతరాష్ట్ర గాంధారి నేఁగని మ్మడవికిఁ, బూర్వరాజన్యులు పోయి రట్లు
ఇన్నాళ్లు చేసితి వెన్నెయో సేవలు, వీరు సంతోషించినారు మిగుల
రణమరణంబో విరాగయోగమరణ, మో రాజులకుఁ గడు యుక్త మంతె
కాని వృద్ధత రోగకలితుఁడై బెంగల, మంచంబుపైఁ జావు మంచి దగునె?

గీ. శాంతపక్వమనస్కుఁడై జ్ఞానబుద్ధి, నడుగుచున్నాఁడు ధృతరాష్ట్రుఁ డంతె కాని
నీపయిని గోపమునఁ గాదు నే నెఱుఁగుదు, నతఁడు కోరిన ది"మ్మని యరిగె నతఁడు.

గీ. అంత గాంధారి ధృతరాష్ట్రుఁ డరిగి లోని, కనుసరింపఁగ విదురాదు లాచరించి
దివసకృత్యముల్ కొల్చి భూదేవులఁ గడు, నడపి రాహారతంత్రంబు నయము గాఁగ.

గీ. అంత ధృతరాష్ట్రుఁ డొంతయుఁ గుంతి, పెద్దకొడు నేకాంతముగఁ బిల్చి కూర్మిమీఱ
"వత్స! సప్తాంగరాజ్యనిర్వహణ మతుల, ధర్మయుతముగ నడపు నెంతయు శ్రమంబు.

ఉ. నాకును దోఁచినట్టి యొకనాలుగుముక్కలు చెప్పువాఁడ ను
శ్లోకము నీచరిత్రమయి లోకము లింకను సంస్తుతింపఁగాఁ
జేకొని యాచరింపు మివి శ్రీకరముల్ మహితానుభూతి బో
ధాకరముల్ నృపాలురకు నంచితలాభవిధాయకంబులున్. 25

మ. అమితం బౌభయభక్తియుక్తులను విద్యావృద్ధులం గొల్వు మ
ర్థములన్ వారల కిమ్ము వారి వగుబోధల్ చేర్పుమీ వీనులన్
క్రమభంగిన్ దగ నాచరింపు మటు లన్నా!యిందియవాతదో
షములన్ గాంచక పొందుమీ శుభములన్ సర్వంబు సంతోషివై. 26

చ. త్రికరణశుద్ధులున్ విశదదీవ్యుతుల్ స్వకులానుసారధా
ర్మికగుణవర్తనుల్ బుధులు మేదిని మంత్రులు గాఁగ నిల్పుమీ
సకలవిధంబులన్ బురముఁ జక్కఁగ రక్షణచేయుచున్ సదా
యకుటిలబుద్ధి దండన సమగ్రవిధంబునఁ జేయఁగా నగున్. 27

క. సముచితశుచులును బుధులును,ప్రముదితు లగువారిచేత వ్యవహారంబుల్
సుమహితముగఁ దీర్పందగు,నమితఫలప్రదము గోవ్య మగు మంత్రింబే. 28

ఆ. బలము దైవబలము పరగెడిరాజుతో,మచ్చరంబు వలదు మహితభంగిఁ
జెలిమి చేయనగును జేరు లాభము కడు, నుభయతారకమయి యొప్పు నదియు. 29

క. ధరణీసురధరణీజన,కరుణాతిశయంబు మేలు కలిగించు నిటన్
వరయజ్ఞఫలముకన్నను,ధరణీప్రజతుష్టిఫలమె తగ నెక్కుడగున్." 30

క. అని పెక్కుగతులఁ జెప్పిన,విని ధర్మజుఁ డలరి యనియె: "భీష్మ్రుం డేఁగెన్
వనజాక్షుఁ డరిగె నింటికి,వినిపించితి వెంతదయయొ ప్రియపుత్త్రునిపై". 31

గీ. అపుడు ధృతరాష్ట్రుఁ డాతని నాదరించి,"వత్స!పురజనములయాజ్ఞఁ బడయవలయు
వారిదర్శన మగునటు లేఱుపఱుపు",మునఁగఁ దత్క్షణ మాధర్మతనయుఁ డరిగి. 32

గీ. అఖిలవర్ణములఁ బ్రీజాళి నాదరమున,వేడ్కమీఱఁగ నట సమావేశపఱచె
రమణ గాంధారితో ధృతరాష్ట్రుఁ డివలి,కేఁగుదెంచి వారలతోడ నిట్టు లనియె. 33

ఉ. "కారవకోటి మీరలు నొకానొక దేహమె యొక్కయాత్మగాఁ
గూరిమి మీఱ నుండి రిదిగో మము వృద్ధులఁ జీకువారలన్
మీర లనుగ్రహించిన వనిన్ దపమున్ గడుఁ జేయఁగోరియు
న్నారము మాదుతప్పుల మనంబుల నెంచక యాజ్ఞ సేయుఁడీ!. 34

ఉ. శంతనుఁ డేలెఁ దొల్లి మిము చక్కఁగ శాంతనవుండు తోడుగా
నంత విచిత్రవీర్యుఁడును నాపయిఁ దమ్ముఁడు పాండుభూధవుం
డెంతయు నేలె మిమ్ములను నిప్పుడు ధర్మజుఁ డేలు లోక మ
శ్శాంతము సంస్తుతింప దివి రాజిలె నీభువిపై నవంగనో. 35

గీ. అట్టివీరికిఁ గీ డెంచి యాత్మపుత్త్రు,లీల్గి రనిలోన నింతకు నేనె మూల
మగుట క్షమియింపుఁడీ నన్ను నన్నలార!,ఇం డనుజ్ఞను వనవాస మే నొనర్ప. 36

ఆ. ఉన్న లేకయున్న నొక్కింత నాపైని,జాలి వృద్ధ కృపణ సతి సుతవి
తానరహిత యీమె దయఁగని పౌరజ,నంబులార!సమ్మతంబు నిండు." 37

చ. అన విని యందఱుస్ గనుల నశ్రువు లెంతయుఁ బొఱిఁగాఁ గనం
గని రమితంబు దుఃఖమును గద్గదనిస్వనముల్ చెలంగ నే
డ్పును వినఁయ్యెఁ బూపుచును బుణ్య యుధిష్ఠిరు వారికిన్ వచిం
చెను ధృతరాష్ట్రుఁ డిట్లు "నృపశేఖరు నిచ్చితి మీకు ధర్మజున్. 38

ఉ. తమ్మును నల్వురుం గొలువఁ దన్ను వెలుంగు నితండు చూడ
ర్గమ్మును నేలుసిందుఁనఁ కాంచు మిముస్ దనబిడ్డలట్లు చే
తమ్ములు పల్లవింప మహితమ్ముగ మీకును గొల్వుఁ డాతఁడే
మమ్ముల మాకుమారులయమానుషముల్ మది విస్మరింపుఁడీ. 39

మ. ఇదె గాంధారియు నేను జేయుచును నెన్నే వందనవ్రాతములో
మదులన్ మీ కృప గోరుచుంటిమి మహామాన్యుండు వ్యాసుండు శ్రీ
ష్ణ దయాధర్మవిభాసి ధర్మజుఁ డనుజ్ఞన్ బ్రీతితో నిచ్చి స
మ్మోదముం గూర్చిరి మీదయానుమతిఁ జూపుం డేము ప్రార్థింపఁగన్. 40

గీ. పోయివత్తము పంపుఁడీ పుణ్యులార!, అనుమతి యనుగ్రహింపుఁడీ యార్యులార!
పరమపావనధర్మ లాపౌరులార!" అనిన నేడ్చిరి ప్రజలు దుఃఖాత్మలగుచు. 41

గీ. అశ్రుజలములు నుత్త రీయములతోడఁ,దుడుచుకొని వారు తమలోన నుడువుకొనుచు
శంబు వను నొక్కవిపుని సరసభాషుఁ,బలుకు మనఁ బల్కెను తదభిప్రాయ మతఁడు.

శా. "మీవంశంబులరాజు లెల్లరును మామేలే సదా చూచినా
రేవంకన్ గన రెవ్వరున్ మతియుఁ దండ్రి! నీవు పుత్త్రుల్ సదా
యేనేళన్ మముఁ గాచినారు పొరపా టేమాత్రమున్ లేకయే
శ్రీవిష్ణుం డగువ్యాసునాజ్ఞ మెయి వర్తింపందగున్ నీ వింకన్. 43

క. నీతప్పలేదు మతియును, నీతనయులతప్పు లేదు నిందింపంగా
ధాత విధించినవిధ మగు, నీతనయులు వీరమృతిని నెగడొంది రటుల్. 44

మ. పని లేదింక విషాదముందఁగను భూపా!నీకు మా కెందు మా
ఘనపుణ్యంబునఁ బొండుపుత్త్రుఁడు మహాకారుణ్యవారాశి ధ
ర్మనిధానుండును దూరదర్శి వ్రితసమ్మాన్యుండు రాజయ్యె మా
కును నీ వింక విచార మీఁగి పరమున్ గొమ్మోట్లు ధర్మం బటుల్."

క. అన విని ధృతరాష్ట్రుఁడు నె,మ్మనమున సంతోషమంది మఱునాఁడు ప్రియం
బునఁ బిలిచి విదురు"పత్నా!,జనియించెను జేయ మృతులశాద్ధక్రియలన్. 46

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 39

గీ. కోర్కె కావున మానితిఁ గొన్ననాళ్లు,నావర్తియాణంబుఁ గని జననాథుఁ డైన
ధర్మజునితోడఁ జెప్పి యేతత్క్రియలకు,సుముఖు నొనరింపు" మని పంపె విమలబుద్ధి.

ఉ. తమ్ములతోడ నుండఁగను ధర్మజుఁ జూచి వచించె నెల్ల శీ
ఘ్రిమ్మున వానితోడ విదురప్రథితుం డవు డందు నుండి కో
ధమ్మును జూప భీముఁడు ముదమ్మున శాంతుని జేసె నాతనిన్
తమ్ముఁడు నర్జునుం డపుడు ధర్మజుఁ డిట్లయెన్ ప్రియంబుగా. 48

మ. "విదురా!తొల్లిటియగ్నిమంబులకు మాభీముం డెదో కోధపున్
మది చూపించెను దానికేమి వినుమీ మా కెల్ల నాతండి చె
ప్పెద నింకన్ బరదైవమే యగును గావింపంగని మ్మాతఁ డె
య్యది తాఁ గోరిన నట్లు తీర్పుము సమస్తాశల్ నితాంతంబుగన్." 49

చ. అన విని యాతఁ డేఁగి తెలియంగను జెప్పె సమస్త మాపయిన్
గవలున భీముఁ డాడినవి గాండివి వానిని మందలించుటల్
విని ధృతరాష్ట్రుఁ డర్జునుని విజ్ఞు యుధిష్ఠిరు మెచ్చి యెంతయున్
దనమనముందు నేయభిమతంబు వెలుంగునొ దాని నింపుగన్. 50

ఆ. తీర్చుకొనఁ దలంచి తిథిఁ జూచి కార్తిక,పౌర్ణమాసి నెల్ల బ్రాహ్మణులను
బిలువఁ బంచి చేసెఁ బితృకార్యములు శ్రద్ధ,మతియు శ్రాద్ధవిధులు మహితభంగి.51

సీ. రత్నకాంచనధరారమణీయవస్త్రభూ,షణగవాశ్వంబుల సన్నుతముగ
ధర్మజుం డంపఁగా ధరణీసుర శ్రేష్ఠు,లకు దానము లొనర్చె లక్ష్య మొనరఁ
బదునై దుమాఱులు బహుళదానవ్యస,నంబు తీరఁగను బూర్ణంబు గాఁగ
విని సంతసించి యావికి ధర్మజుం డింక,నగ్రిహారములు బ్రాహ్మణుల కీయ

గీ. నింకఁ గబురంప ధృతరాష్ట్రుఁ డిచ్చె నట్లె,యన్నివిధములఁ గృతకృత్యుఁ డైనయట్టి
యతఁడు ధృతరాష్ట్రుఁ డంతఁ బాడ్యమియుదయమె,ఋత్విజులఁ గూడి చేయుచు నిష్టి యొకటి

ఉ. పాండుసుతావళిన్ సకలబంధువులం బిలువంగ నంపి శ
స్పండువు గాఁగ నెల్లరును వచ్చినపిమ్మట భృత్య లందఱిన్
దండిగఁ జేసి తృప్తులను దానములన్ బహుమానరాజితో
ద్దండమనంబునం దలఁప కుండి వనోచితవస్త్రభూషలన్. 53

గీ. తాను దాల్చి గాంధారిని దాల్పఁజేసి,యక్షతసుగంధపుష్పాది నాగృహంబుఁ
బూజ గావించి కలవస్తువులను వీడిచి,కదిసి నడవ గాంధారియుఁ గష్టముగను. 54

గీ. అగ్ను లుపకరణంబులు నలరఁ జేతు,లందు యాజకు లరుదేర ముందు వెనుకఁ
గుంతి మొదలైనకారవకాంత లధిక,బాష్పనయనవై వెను వెంట బయలుదేఱి. 55

మ. చనుచుండెన్ ధృతరాష్ట్రుఁ డంతట నటన్ జాలన్ విషాదంబుగాం
చినయాధర్మజుఁ డేడ్చి నేలఁబడి మూర్ఛిల్లెన్ సమస్తప్రజల్
ఘని రత్యంతవిషాద మర్జునుఁడు నగ్నిభ్రాత లేవంగనె
త్తెను దుఃఖాంబుధి మగ్నులైరి పరమార్తిం గాంచిన ట్లెల్లరున్. 56

గీ. ధర్మజుఁడె కామ భీమపార్థనకులసహ, దేవులు యుయుత్సుఁడు కృపుఁడు నీవిధమున
సంజయుండును ధౌమ్యాదిసకలవిప్ర, లేడు పే కాని యొండేమి యెఱుఁగరైరి. 57

గీ. కుంతి పాంచాలియు సుభద్ర కుమిలిపోవ, నుత్తర యులూపి మతియును నువిద లెల్ల
రేడ్చి రాపౌరజనములు నేగుదెంచి, స్త్రీలు పురుషులు బాలు రేడ్చిరి కరంబు. 58

ఆ. అంత నిర్గమించి యాధృతరాష్ట్రుఁడు, నగరిద్వార మూఁగి నయమెసంగ
నాఁపి యెల్ల వారి నరుగుఁ డింద్లకు నని, హెచ్చరించినంతనే విదురుఁడు. 59

క. వనమున కేగఁగఁ దలఁచిన, తనదృఢనిశ్చయము తెలుపఁ దత్క్షణ మట్లే
తననిశ్చయమును సంజయుఁ, డును తెలిపిన విని యుయుత్సుఁడున్ మతి కృపుఁడున్.

ఆ. తెలిపినంతట విని ధృతరాష్ట్రుఁడె యు, యుత్సు, మతియుఁ గృపుని వలదు మగుడుఁ డనుచుఁ
బలికి కుంతి నాఁడువారిని మగుడంగఁ, గోర వారు మ్రొక్కి కుమిలి నిలువ. 61

ఉ. కుంతి సుతాగ్రిణిం గని "వృకోదరు నర్జునుఁ జిన్నితమ్ములన్
గాంతను ద్రౌపదిం గనుము కారుణికత్వముతోడ నేను నే
కాంతము నత్తమామ లనఁగాఁదగువృద్ధుల నిర్వ్యరన్ వనిన్
స్వాంతములందు మెచ్చఁ బరిచర్య లొనర్చి తరింతు నెంతయున్. 62

ఆ. ఆఁడుదాన నగుట నంది చాపల్యంబుఁ, గర్ణుఁ గాంచి విడిచి గంగయందు
దాఁచి సత్య మింతదాఁక పాపము నంది, యున్నదాన దాని కొప్పుఁ దపము. 63

గీ. కాదు కూడ దని యేమియుఁ గాదు పలుక, తిరుగు లేనినిర్ణయమును దీసికొంటి"
ననినఁ బాండవులును వారియాండ్రు పరిజ, నంబు కన్నీరు నించి దుఃఖంబుఁ గనిరి.

క. తనమాట కడ్డుపలుకకుఁ, డని యెల్లరిఁ గనినమాడి యాపయిఁ బ్రీతిన్
గని ధర్మజు నిట్లనియెను, "గనియుంటిని వత్స! సౌఖ్యగతు లన్ని యిఁకన్. 65

క. జననము సఫలం బగుటకుఁ, జని చేసి తపంబు దానసన్మక్తిఁ గనం
జనునన్ను నాఁప మీ కగు, ఘనదురితం బట్టితోడు కలుగునె నాకున్? 66

గీ. మంచియవకాశ మిది నాకు మరలి పొండు, భక్తి నాపైని కలదేని పలుకకుఁ డింక"
ననుచు శతవిధములఁ జెప్పి యూఁపి వారి, నచ్చఁ జెప్పెను వారును నతులొనర్చి. 67

ఆ. మనసు ఱాయి చేసికొని యాఁగి రెట్టులో, ధర్మజుండు మ్రొక్కి తల్లి కంత
నొప్పగించి యామె నోడుకన్నీటితోఁ, బెద్దతండ్రి కేఁగె వెనుకకుఁ గడు. 68

చ. పరిజనులన్ సహోదరుల భామినులన్ గొని యింటి కేఁగి యా
ధరణిధవుండు ధర్మజుఁడు తత్పరుఁడై విధి నిర్వహించుటన్
జరపుచునుండెఁ గాలము: వ్రిశస్తముగా ధృతరాష్ట్రుఁ డవయిన్
గరమును ధైర్యముం గనుచు గంగదరిన్ వసియించె నాఁటికిన్. 69

గీ. ఉదయవేళ గంగానది యుత్తరించి,చని కురుక్షేత్రి ముందుఁ బ్రిశస్తమైన
యొక్కపుణ్యాశ్రిమంబు డాయుచును నందు,వెలయువృక్షమునీడను బొలియు నిసుక.

క. ధృతరాష్ట్రుఁడు విదురునితో,సతితోడను గుంతితోడ సంజయుతోడన్
స్థితమతి నాసీనుండయి,కుతుకంబున శాంతి కొంత కొనుచుండంగన్. 71

సీ. శతయూపరాజర్షి సమ్యగాశ్రిమ మది,యతఁడు కేకయవంశవితతయశుఁడు
రాజర్షియై యుండి రాజిల్ల నచ్చటం,గురురాజు వచ్చుటకును ముదంబు
నంది వారిని దనయాశ్రిమంబునకును,గొని యేఁగి యర్ఘ్యాదులను నొసంగి
పూజించి యట నుండిపొం డని ప్రార్థింప,నంగీకరించి వా రందఱు నటఁ

గీ. బర్ణశాలలయందు సువ్రితవరులయి,వల్కలాజినధారులై పరమతపము
చేయఁదొడఁగిరి; వృద్ధవిధేయు లగుచు,విదురసంజయులును గుంతి వేడ్కఁ గొలువ.

మ. ధృతరాష్ట్రుండును పత్ని మానసమునం దేకోర్కె లేకుండి వి
శ్రితభంగిన్ దప మాచరింపఁగఁ గృశుల్ శుష్కాస్థిచర్మ్మల్ మహా
వ్రితనిష్ఠాత్మ్మలుగాఁ దపస్వులును నౌరా!యెంత ధీరాత్మ్మలో
స్తుతచారిత్రులో యన్న యబ్బురము తోఁచున్ వారలం జూడఁగన్. 73

సీ. ఒకనాఁడు నారదుఁ డొప్పగ ధృతరాష్ట్రుఁ,గనుఁగొను వేడుక కందళింపఁ
బనివడి దేవలపర్వతమాంజాయ,నులతోడ వచ్చినఁ గొలిచి రంద
ఱాతని నాతఁడు నంది సంతోషంబుఁ,నీరీతిఁ బలికె "నోయా'నృపర్షి!
ఈయాశ్రిమము మహాశ్రేయస్కరము పవి,త్రింబును శతయూపు తాత యీస

గీ. హస్రిచిత్యుఁడు శతచిత్యునందు రాజ్య,భారమిడి తపము చేసి యీపట్టునందె
యిందుస్రి నెచ్చెలియయ్యెను నిచ్చె పెక్కు,రంది రనుపమదివము పేరంది రిందు. 74

ఉ. వారలయట్లు నీవును దినంబును గందువ వచ్చుఁ దోడి గాం
ధారియుఁ గుంతి చేరు సురధామమునం గలభర్త నెంతయున్
జేరును ధర్మ్మపుంగవుని శ్రేష్ఠముగా విదురుండు సంజయుం
డారయ స్వర్గముం గను విహారమొనర్చును బుణ్యరాశియై. 75

మ. వినఁగా నే నొకనాఁడు దేవపతి విన్పించెన్ బ్రసంగంబు వ
చ్చినయంతన్ ధృతరాష్ట్రుఁ డిచ్చటఁ దవ ర్శ్రేష్ఠత్వముం గాంచి పొం
దును మూఁడేండ్లకు నాకుబేరుచెలిమిన్ దో రాఁగ గాంధారియం
చును గానన్ ధృతరాష్ట్రుఁ డుండఁదగు నిచ్చో సర్వ సంతృప్తుఁడై. 76

క. అని నారదుండు నితరులఁ,గొనిచనియె యథేచ్ఛఁ; బొండెఁ గురుకులవృద్ధుం
డనుపమ మగునానందము,ఘనతపమున దినము లల్లె కడపుచునుండెన్. 77

ఉ. అచ్చట పాండవుల్ సుతులు నందఱు నిత్యముఁ గుంతి నెంచుచున్
రచ్చలఁ జెప్పుకొంచు ధృతరాష్ట్రునిమాటలు పత్నితోడ నాఁ
డెచ్చటనున్నవాఁడొ యెటు లేమి ఘటిల్లెనొ యంచు బెంగలన్
ముచ్చటఁ జూడఁగోరి దినముం దలపోసి పరీయాణ మౌటకున్. 78

సీ. తుద కొక్కనాఁడు పోవుద మింక నని యుధిష్ఠిరుఁడు సన్నద్ధుఁడై సరభసముగఁ
గృపుని యుయుత్సుని గురు ధౌమ్యు రప్పించి,పురరక్షణకు నిలుపుం డటంచుఁ
గోరి తమ్ములు కడుఁ గూడి సైన్యములతో,వైభవం బెసఁగంగ వచ్చియుండ
ద్రౌపదీపరిభృతులఁ దగ నందలంబుల,నెక్కించి తగువారు నెగడి నడవ

తే. మెఱయుచుండఁగ మణులతో మిక్కుటముగ,పోడశాశ్వంబు లెంతయు సొంపుమీఱు
రథవరము నెక్కి యాధర్మరాజు బయలు,వెడలె పౌరులుకూడను వెంట రాఁగ. 79

తే. వెడలి శతయూపరాజర్షి విశుద్ధాశ్రి,సుంబునుం జేరి దిగి వాహనంబు లెల్ల
నందఱును గాలినడకనే యరిగి కనిరి,భవ్యధృతరాష్ట్రునాశ్రమవర మచటను. 80

ఉ. తెంపుగ ముందు కేఁగి సహదేవుఁడు కుంతిని జూచి యేఁడ్చెఁ దా
నింపుగ బిడ్డఁ గాఁగిటను నెంతయు నేర్పున జేర్చెఁ గుంతియున్
బెంపుగఁ బాండవుల్ సతులు వేగిరమే చని మ్రొక్కి తల్లి కం
దంపునయంబునన్ బితకుఁ దల్లికి మ్రొక్కిరి సంభ్రమంబుగన్. 81

ఉ. పాండవు లేఁగుదెంచి రని భవ్యమునీంద్రులు వచ్చి చూచి క
న్పండువు గాఁగఁ బ్రీతిఁ దమపర్ణకుటి సంజయుఁ బిల్చి కోరి రె
వ్వం డెవఁడో వచింపు మని భక్తి నతండును వేలఁ జూపుచున్
వెండియుఁ జెప్పి వారి వగుపేళ్ల నిటుల్ సరసంబుగాఁ ద్వరన్. 82

ఉ. "బంగరుఛాయవాఁడు మఱి పల్చని దేహమువాఁడు నెత్తుము
క్కుంగవవాఁడు మిక్కిలియుఁ గోమల మూచు విశాల మైనఱ
న్నుంగవ నొప్పువాఁడును గనుంగొన సింహము రేఖవాఁడు చూ
చుం గనుపండువౌనటులు చూడుఁ డితండు యుధిష్ఠిరుం డగున్. 83

క. ఎఱుపెక్కియున్నమూఁపులు, నుఱియును బలుపెక్కి యున్న బాహుద్వయమున్
వఱలఁగ విశాలవక్షము, మెఱుఁగెక్కినయాతఁడేసుమీ భీముఁ డగున్. 84

ఆ. చూచునెడల మిగుల సుందరశ్యామమౌ, తనువు మదగజంబుననువు నడక
కనులు పద్మము లటు కనుపట్టు నీతఁడే, యర్జునుండు పార్థుఁ డందు రితని. 85

క. మదనాకారులు వారలు, సుదతీమణి కుంతిపర్శ్వఁ జూడుము వారే
విదితయశస్వులు యమకులు, ముదమును రూపంబు గన్నమూర్తులు వారే. 86

గీ. నల్లగల్వలసీలిమ నవ్వు మేను, పద్మసన్నిభనేత్రముల్ పరిఢవిల్ల
చారుగౌరవమూర్తి పాంచాలి యామె, పంచపాండవులకు ధర్మపత్ని కనఁగ. 87

గీ. ఆమెపర్శ్వను నరుణిమ నలరుమేను, పద్మవర్యమనోజ్ఞ మౌవదన మొప్ప
నుజ్జ్వలాకృతిఁ దాల్చినయువిద యామె, కృష్ణుభగిని సుభద్ర నారీతిలకము. 88

గీ. కనకగౌరమధూకాభ గన్నవార, లురగపాండ్యతనూజాత లుజ్జ్వలాంగ
లరుగొ వారే యులూపి చితాంగద లనఁ, బరగువార లాయర్జునుభార్యలగుచు.

మ. అదె యిందీవరకాంతి మించురమణీయం బైన దేహంబునొ
ప్పిద మాకర్ణవ కన్నకాంత యగు నాభీమాంగనారత్న మ
ల్లదె సంపెంగతనుద్యుతిం గలది యాలావణ్యవారాశి చి
న్నది యానాసహదేవుభార్య కనుఁగొన్నన్ మేటి యందంబునన్. 90

క. ఆచక్కనున్నయామెయె, మేచక నవకువలయాభ మిన్న వనితలన్
చూచు నిటే యాసుందరి, యే చుమ నకులపర్శిద్ధు నింతి కనుఁగొనన్. 91

ఆ. వారిపర్శ్వ లేక పావటల్ ధాతవ, స్త్రములు గట్టియున్నతరుణులెనుము
కారవులసతులు నదేరకముగ నున్న, యింతి యుత్తర గల దీపెడఁ గన." 92

చ. అరుచురు జూపి చెప్పె విని రందఱు సంతస మొప్పఁ జాలఁ గూ
ర్మిని ధృతరాష్ట్రిధర్మజుల మేదురభాషణ మొప్పె నింతలోఁ
గనఁబడె దూరమందు జటిగా మలినాంగదిగంబరుండునై
వనమున నున్నయావిదురవర్యుఁడు విజ్ఞుఁ డతీంద్రియుండునై. 93

ఉ. ఒక్కఁడె ధర్మజుండు చని "యో విదురా! యిదె వచ్చినాఁడ నన్
మక్కువఁ జూడు ధర్మజుఁడ మాఱు వచింపకయుంట ధర్మమే?
యక్కట!" యంచు వెన్దవిలె నాతఁడు లోనికిఁ జెట్టుమాటి కిం
పెక్కఁగ నేఁగి నేలపయి నించుక తా నుపవిష్టుఁడై త్వరన్. 94

గీ. యోగ మవలంనంబుగ నుండ నేఁగి, ధర్మజుఁడు సన్నిధికిఁ జూడఁ దన్నుగోరె
నింతలో దేహమును వీడి కాంతిపుంజ, మగుచు ధర్మజుఁ గలిసె నాహా! విదురుఁడు.

చ. అతనిశవంబుఁ జూచి "యిఁక నగ్నికి దీనిని నాహుతించెదన్
క్షితిపయిఁ బేర్చి నేఁ జితిని శీఘ్రి" మటంచు యుధిష్ఠిరుండు ని
శ్చితమతి గాఁగ మోఁకొనె నిటు చెన్నుగ మిన్నన "యోగిదేహ మే
గతిని దహింపరా" దని యిఁకన్ వెనుదిర్గె యుధిష్ఠిరుం డటన్. 96

గీ. అందఱికిఁ జెప్పె నీవిషయంబు వచ్చి, యద్భుతరసంబు వెలివిరియంగ మునులఁ
బంపి నాఁటికి నెల్లరు బహువిధముల, విదురుఁ దలఁచుచుఁ గడపిరి విష్ణు యోగి. 97

చ. మునిజనమాననీయుఁ డయి పుణ్యుఁడు నౌధృతరాష్ట్రసన్నిధిన్
దినములు మాసమున్ గడు యుధిష్ఠిరుఁడున్ బరివారముండె స్త్రీ
జనసహితుండునై యనుజసంయుతుఁడై వనిఁ గందమూలభో
జనము లొనర్చుచున్ మునులసంతతితోడుత నిష్టగోష్ఠిలో. 98

సీ. ఒకనాఁడు మునిచందు ర్లుచితంబుగా వచ్చి, ధృతరాష్ట్రచుట్టును దీరి కూరు
చున్నపాండవులతో నుల్లాసమున నున్న, వేళను జనుదెంచె వినుతయశుఁడు
సాత్యవతేయుండు సర్వసదస్యులు, మొక్కినఁ గూర్చుండి ముద మెసంగ
నందఱుఁ గూర్చుండ నాజ్ఞఁ నొసఁగి ధృత, రాష్ట్రునిసేయుంబు రమణ నడిగి

గీ. పల్కె వారలతో నిట్లు, "పరమపురుషుఁ,డైన విదురుఁడు మాండవ్యుఁ డనుమునీంద్రు
శాపమునఁ బుట్టి నట్టి విశ్వప్రసిద్ధ, ధర్మదేవత యాతఁడే ధర్మజుండు." 99

క. అని తెలుపఁగ ధృతరాష్ట్రుఁడు, విని సంతస మంది "నీవు విశ్వహితుఁడవై
నను మెచ్చి పరిజ్ఞానము, మనమున నిర్మలత నిచ్చి మనుపుచు నుంటన్. 100

క. రాగద్వేషము లన్నిటి,నీఁగితి ధర్మజుఁడు ధర్ముఁడే యని తెలియున్
నేఁ గోర నన్య మేమియు, యోగీశ్వర! నీదుదయయె యోగముకాదే! 101

క. అనఁ "గోరుకొనుము వరమును,ననుగ్రహించెద నటన్న నాతఁడు ప్రీతిన్
మనమునఁ గలయొకసందియ,మును దీర్పఁగఁ గోరువాఁడ మునిగణమాన్యా!. 102

గీ. పరమభీకరణరంగవరమరణము,గన్నవీరులు సుతులు నేగతిని గనిరొ
యెచట నున్నారొ తెలుపు మహీయసకృప,దాన సంతృప్తి చెందెద నే నటన్న. 103

గీ. కోరె గాంధారి రణమృతవీరులైన,తనయులను వారితనయులఁ దాఁ గనుఁగొనఁ
గుంతికోరెను దనదువృత్తాంత మెల్ల,చెప్పి కర్ణునిఁ జూడంగ నొప్పిదముగ. 104

శా. వేదవ్యాసుఁడు పల్కుఁ గుంతిఁ గని "మద్విజ్ఞాత మెల్లన్ సతీ!
ఖేదంబందఁగఁ దావులే దమలతన్ క్రేణించు నీగాథ స
మ్మోదం బిచ్చును దేవతావిభులకున్ పొల్పారునే దోషముల్?
ప్రాదుర్భావము లెల్లఁ బూర్వజననప్రారబ్ధసంభూతముల్. 105

ఉ. భారతవీరు లందఱును భవ్యసురాళిమహావతారులే
వారలకై వగల్ కనుట వ్యర్థము; చెప్పెద నాలకింపుఁడీ
కోరి మహత్త్వమున్ గనఁగఁ గోమలభారతభూమిఁ బుట్టఁగాఁ
జారుమనోరథంబు గని సంభవమందిరి దేవతల్ భువిన్. 106

శా. చూడంగా ధృతరాష్ట్రుఁ డెన్న ధృతరాష్ట్రుం డన్నగంధర్వుఁడౌఁ
గాఁ డన్యుం డటు పాండుభూపతి మరుద్గణ్యప్రభూతుండునౌ
నీఁడే లేనియుధిష్ఠిరుం డగును జుమ్మీ ధర్మదైవం బిఁకన్
కాఁడే భీముఁడు వాయు వర్జునుఁడు నిక్కం బౌనరుం డెన్నఁగన్. 107

గీ. ఎలమి నారాయణుండె శ్రీకృష్ణుఁ డనఁగఁ,గవలు తలపోయ నాశ్వినుల్ కలి సుయోధ
నుండు గాంధారభూపాలకుండు ద్వాప,రంబు రక్కసు లెన్నఁ గౌరవులు మఱియు.

గీ. కర్ణుఁ డయ్యెను సూర్యుండు కాంచెఁ జంద్రిఁ,డర్జునకుమారుఁ డభిమన్యునాకృతి యిల
ననలుఁ డయ్యె ధృష్టద్యుమ్నుఁ డనిలునంశ,గాంచెను శిఖండి వసువె గంగాసుతుండు.

ఆ. అమరగురుఁడు ద్రోణుఁ డయ్యెను ధాత్రి రు,ద్రాంశజుండు నిట్లె యందఱైరి
సురలయంశమో యసురులయాయంశమో.కలిగి భూమిపైని గన యశంబు. 110

ఆ. వనట దక్కఁ కూడఁ జనుదెంచు గంగాత,టమున కందు నిశ్చయముగఁ గందు
రణమృతుల నటన్న రంజిల్లి యందఱు.చనిరి గంగదరికి సగభసమున. 111

ఉ. ఆమఱునాఁడు సూర్యునుదయం బగులోనని పాండవేయులున్
భామినులున్ మునుల్ మఱియుఁ బౌరులు నందఱుఁ గాలకృత్యముల్
క్షేమముగ గాఁగఁ దీర్చి యటఁ జేరిరి మానులు వచ్చి రెల్లరు
ద్దామకుతూహలంబునను దా ధృతరాష్ట్రుఁడు పల్మి యుండఁగన్. 112

శా. గంగాస్నాన మొనర్చి వ్యాసుఁడు జగత్కల్యాణసంధాత యు
ప్పొంగన్ జూచి నదీజలంబులను సంపూర్ణంబుగాఁ జూపె ర
క్తిం గాంచంగను పేక్షకుల్ రణమృతిన్ గేళిన్ దివిం జేరి స
త్సంగంబొప్ప విరోధమున్ మఱచి మోదం బందునవ్వారలన్. 113

చ. కనఁబడి రాసుయోధనుఁడు గాదిలితమ్ములు పుత్త్రివర్గముల్
కనఁబడి రుత్త రాసుతుఁడు కమ్రిముగా మఱి పాండుపౌత్త్రిలున్
కనఁబడి రర్కజుం డితర కాంతలపుత్త్రిలు బాహ్లికాదులున్
కనఁబడి రంత యుద్ధమృతి గన్నమహామహు లందఱున్ గడున్. 114

గీ. దివ్యరూపంబులం గని తేజరిల్లు,నెల్ల వారలఁ జూడంగ నిచ్చగించు
నాంబికేయుని కానాఁటి కాదరమున,వ్యాసుఁ డిచ్చెను బరమదివ్యంబు దృష్టి. 115

క. తనకనుదోయికి బంధిం,చినపట్టము తొలఁగఁదీసి శీఘ్రిము చూచెన్
వనితామణి గాంధారియు,మనమును దృష్టియును మోదమగ్నము కాఁగన్. 116

గీ. పాడ గంధర్వ లచ్చర లాడఁ బొగడ,వందిమాగధు లానందమంది చుట్టు
భీష్మ్ముఁడును ద్రోణుఁడును మహావీరు లితరు,లమితమోదంబునే గూర్చి రందఱికును.

ఉ. వారును వీరు నాఁటికి విభాసిలి రెంతయు నిష్టగోష్ఠి వి
స్తారమమత్వబాంధవవిషాదమనోముదముల్ చెలంగ నె
వ్వారును బల్క వర్ణనము పల్మఱు చేయఁగ లేనియట్లు లిం
పారిరి; చచ్చినట్టివ్రిజ వచ్చి కనంబడ నెంతమోదమో! 118

గీ. అంత మఱునాఁటియుదయంబునందు మృతులు,గంగలో మున్ని తమదులోకముల కేఁగు
నప్పుడు పరస్పరామంత్రిణాదికంబు,జరపువేళను బలికె వ్యాసప్రిభుండు. 119

గీ. "విధవలై యున్నవారలు విభులఁ గూడి,వారివారిలోకంబులఁ జేరవచ్చు
నట్టివారలు దిగి గంగయందు స్నాన,మాచరింపుఁ" డనంగ రయంబు మీఱి. 120

ఉ. వీరమృతిన్ దివిం గనినవీరులభార్యలు వచ్చి భర్తలన్
జేరి ప్రియంబుగాఁ దనువిశేషములన్ ద్యజియించి దివ్యమా
సారశరీరముల్ గని ప్రిశస్తవిభూషణరాజి నొప్పి పెం
పారిరి చూచువారలకు నద్భుతదృశ్యముగా నపూర్వమై. 121

చ. తగుఁ బ్రియసంగమోత్సవకథావర మన్నయశంబు దీని కౌ
నగణితసత్ఫలంబు వరనాదిక మింపుగ నాచరింప దూ
రగు లగుబంధుసంగమము రమ్యముగా నగు నాయువ్రిజం
బగవడ దిందు నందు సుఖమూను బరాశరపుత్రిసత్కృపన్. 122

గీ. అంత ధృతరాష్ట్రినాశ్రిమప్రిాంతమునకుఁ,దరలి రందఱు "పంపుము ధర్మజు నిఁక
రాజ్యభారముఁ దీర్పఁగాఁ బూజ్యుఁ డింకు,వచ్చి నెలనాళ్లు దాఁచె" నన్ వ్యాసుపలుకు.

చ. విని ధృతరాష్ట్రిఁ డంతటను బిల్చి యుధిష్ఠిరుఁ బ్రీతి మీఱఁగాఁ
"జని విపులోర్వి యేలు సుఖసంగతిఁ దృప్తిని గాంచియున్నమా
కును గలలోప మేమి?" యనఁ గుంతికొమారుఁడు "పంపి యందఱిన్
నినుఁ గొలువంగలాఁడ నిట నిర్మలచిత్తత సమ్మతింపుమీ". 124

ఆ. "అట్లు గాదు మీర లరుగుఁ డే నుండెదఁ,బెద్దవారిసేవ పిన్నవారి
కధికలాభకారి" యని సహదేవుండు,పలుకఁ గుంతి "వత్స!పలుకకు మటు. 125

గీ. మాకు వ్రితభంగమౌను వ్రిమాదముగద!,దాన నాచిట్టితండ్రి!నిత్యంబు నిన్ను
ముద్దులాడుచుఁ గూర్చున్న ముక్తి భంగ,మగు శుభం బగు పోయి ర మ్మన్న!"యన్న.

క. ధృతరాష్ట్రుఁడు గాంధారియు,హితవుగ ధర్మజుఁడు మరలి యేఁగఁగ నంగీ
కృతి యిచ్చునట్లు చేసిరి,మతి ధైర్యము మాని యంత మహనీయుండై. 127

గీ. ధర్మజుఁడు తమ్ములు సుభద్ర ద్రౌపదియును,నెల్లరును వృద్ధులకు మ్రొక్కి చల్లనైన
దీవనలు కాంచి యెంతయుఁ బావను లయి,చేరిరి పురంబు పురజనచిత్త మలర. 128

క. దినములు పుచ్చుచు నుండిరి,వినుతయశస్వులు నితాంతవినయజ్ఞులునై
యనుపమపాండుకుమారులు,చనె దివసము లొక్కనాఁడు సముచితరీతిన్. 129

సీ. నారాయణస్మరణం బొనర్చుచు వీణ,మీటుచు భక్తి నివ్మీలితాక్షుఁ
డగుచు నారదమౌని యరుదేరఁ బాండవుల్,భయభక్తియుక్తుల వందనాదిఁ
దన్ని రాసీనుఁడై దయ వారిఁ గూర్చుండ,నియమించి యెంతయు నిర్మలుఁ డయి
"వచ్చినాఁడను దపోవనమునుండి నితాంత,తీర్థయాత్రి లొనర్చి దేవసములు

గీ. మిమ్ముఁ జూడఁ దలంపూని నెమ్మి వినుఁడు,జాహ్నవీతీరమునులు విస్పష్టముగను
జెప్పి రాధృతరాష్ట్రుని చిత్రచరిత,నేను దెలుపుదు మీకు విజ్ఞానులార!. 130

ఉ. పూని కఠోరమౌ నియమపుంజము నట్టడవిన్ సమాహిత
జ్ఞానులు వారు గంగదరి స్నానమొనర్చి జపంబొనర్చుచున్
కానఁగ నాశ్రమమ్ము నధికప్రియతన్ జనుదెంచుచుండఁగాఁ
గాననవహ్ని సర్వమును గాఢముగా దహియింపఁ జొచ్చినన్. 131

ఆ. పరమవృద్ధు లగుట బహుకృశంబులు శరీ,రంబు లగుట వారు రయము మీఱి
నేఁగలేక పిలిచి యెంతయు సంజయు,"వత్స!వేగ నీవు పాతిపొమ్ము. 132

చ. అనకు మిఁకెట్టిమాట యెదురాడకు మేము వహించి యోగమున్
వినుతయశస్సునన్ తనువు వీడి గడింతుము పుణ్యలోకముల్
వినయియెడన్ మహోగ్రు మగు వెళ్లము వె"ళ్లని గెంటి సంజయున్
కనిరి సమాహితాత్మలఁ బ్రకాశముగా మహితాత్మయోగమున్. 133

గీ. ఎక్కి సంజయుఁ డంతట హిమగిరిఁ గను,చుండ దావాగ్ని మింగె నయ్యుత్తమ మగు
కుంతిధృతరాష్ట్రిగాంధారి వింత గాఁగ",ననిన హాహారవంబు లత్యంత మయ్యె. 134

గీ. ధర్మజుఁడు తమ్ములుఁ గడు రోదన మొనర్ప,నాఁడువారలు విని యేడ్చి రధికముగను
పౌరు లెల్లరు విని పొంద దారుణంపు,దుఃఖమును రోదనధ్వని తోడ నిండె. 135

గీ. "ఎంతబ్రితుకు బ్రితికిన నీయిలను నెంత,వారలకుఁ గూడ నంత్య మేపగిది నగునొ
చెప్ప నెవ్వరివశ మీను?చీ బ్రితుకులు!,అంత ధృతరాష్ట్రునకుఁ గటా వింత మృతియ?.

గీ. పాండవేయుల లోకైక బాహుబలుల,శౌర్యరాసులఁ గన్నట్టి జననికి నిటు
దారుణం బగుమరణమా? తల్లడిల్ల,కెట్టు లుందు" మటంచును నేడ్చిరి ప్రజ. 137

చ. పలికెను నారదుండు కని పాండుతనూజుల నన్యపౌరులన్
"దలఁకఁగనేల మీకు? నది దారుణ మేమియుఁ గాదు చెప్పెదన్
తెలిసియె పూర్వ మూదినమె ధీనిధి యౌధృతరాష్ట్రుఁ డెంతయున్
గొలిచి ప్రశాంతి యగ్నులను గోనలలోపల వీడి వానినిన్. 138

గీ. చేసి యుదాసనంబు నిష్టికిని బ్రీతి,యాజకజనంబుఁ బంపివేయంగ నగ్ని
హోత్రములు ప్రజ్వలించి యాయున్నతవన,దహనమొనరించి వై చె ముదంబుమీఱి. 139

గీ. అల్లె కుంతీమహాదేవి యాచరించి,తాను విడిచినయగ్నిచే దహనముఁ గన
అల్లె గాంధారియును మువ్వు రాత్మవహ్ని,దగ్ధులై ముక్తి నంది రెంతయుఁ బ్రశస్తి, 140

ఉ. కావున వారికోసమయి గాఢముగా విలపింపఁ దప్పగున్
నీ వీఁక ధర్మనందన!మనీషులఁ దమ్ముల నాండ్రఁ గూడుచున్
పావన మౌతిలోదకము భవ్యముగా నొసఁగంగ ధర్మమా
ధీవర!జాహ్నవీసలిలతీరముఁ జేరుఁడు సత్వరంబుగన్." 141

క. అన విని దుఃఖము మ్రింగుచుఁ,జని రెల్లరు గంగదరికి స్నానాదులు చే
సినపిమ్మట నెల్లరు భ,క్తిని శ్రద్ధఁ దిలోదకములఁ దీర్చిన యంతన్. 142

ఉ. కాంచనగోతురంగములు కమ్రగజాదులు భూములున్ మణుల్
కొంచక గోచయంబులను గోట్లకొలంది ధనంబులన్ గడున్
సంచుల నించి ధాన్యములు సర్వవిధంబుల దానముల్ సము
ద్యంచితభూసురాగ్రిణుల కంత నొసంగిరి దానధారలన్. 143

గీ. కోట్లకొలఁదిగ భూసురుల్ కోర్కి మీఱి,భోజనము చేసి తృప్తిని బొందిరి కడు
ధర్మజుఁడు శ్రాద్ధ మొనరింప ద్వాదశదిన,మందు నారదుఁ డుండి యాయన్ని నడపె. 144

చ. మునిజనసంయుతుండు సురముఖ్యమునీంద్రుఁడు వారి కిచ్చి దీ
వనలు యథేచ్ఛ మేఁగె నిఁక బొండవులున్ సరిపుచ్చుకొంచు న
వ్వనటను బూర్వపట్టులనె వర్తనచేయుచు రాజ్యపాలనం
బును నొనరించి రీపగిదిఁ బొల్పుగఁ గాలము సాఁగె నెంతయున్. 145

గీ. భారతరణంబుతర్వాత పదునెనిమిది,యేండ్లు జరిగినపిదపనే యీగతి ధృత
రాష్ట్రుఁడును గుంతి గాంధారి రమ్యభంగి,నాత్మవహ్నిదగ్ధత ముక్తి నందఁ గనిరి.146

నిర్వచనాంధ్ర
శ్రీ మహాభారతము
మౌసలపర్వము

రమణీయభారతవిశిష్టరణంబున ధర్మరాజు వి
స్తారయశంబు మీఱఁగఁ బ్రశస్తజయంబును గాంచి రాజ్యపున్
భారము పూని ముప్పదికిఁ బైనయి దేండ్లు గతించెఁ బిమ్మటన్
దారుణమై హృదావళివిదారకసంఘటనల్ వినంబడెన్. 1

గీ. వాయుదేవుఁడు వీచెడువట్టులందు,గులక ఱాళ్లవర్షంబులు కురియుచుండె
సూర్యచంద్రులు నుదయించుచో మహోగ్ర,తీక్ష్ణరశ్మిల నుదయింతు తీవ్రభంగి. 2

గీ. మేఘములు లేక వర్షముల్ మిక్కుటముగ,నశనిపాతసమేతంబు లయి కురియును
నెల్ల యెడల నులాఁపాత మిలఁ గనఁబడు,సూర్యచంద్రులకుం దోఁచుఁ జుట్టు గుడులు. 3

గీ. గాలి స్తంభించుఁ గుతకుత గలిగి వ్రజలు,తల్లడిల్లంగ నెంతయు దారుణముగ
నిట్టియుత్పాతములు కల్గె నెన్ని యేని,వరుసగా దినదినము నాకరిపురమున. 4

గీ ఒక్కబలరామకృష్ణులు తక్కఁ దక్క,యాదవులు మానిలోకశాపాగ్నికతనఁ
బోరుచుఁ బరస్పరంబు నీధారుణిపయిఁ,గూలి రని ధర్మరాజునకును దెలిసెను. 5

క. మిక్కిలిదుఃఖముతోడుత,నక్కుంతీసుతుఁడు పిలిచి యనుజులఁ దెలిపెన్
గ్రక్కున విషాదవార్త్తను,నక్కట!యని పొక్క విన్నయందఱు కూడన్. 6

ఉ. యాదవు లిట్లు నాశనము నందుటకున్ గత మే మనంగ దుఃఖ
మోదధి మున్గ నెల్లరును; నొక్కదినంబునఁ గృష్ణుఁ జూడఁగా
నేదుర మైనజ్ఞానమును మిక్కిలి యైనతపంబు గల్గి ని
ష్ఖేదులు గణ్యనారదవిశిష్టమునీంద్రులు వచ్చుచుండఁగా. 7

ఉ. దారిని వారిఁ జూచి మహితం బగుగర్వము కర్మ మెంతయున్
గారణ మూట వృష్ణిసుతకాండము సాంబుని కంగనాకృతిన్
దీరిచి మౌనిచంద్రులకుఁ దెంపునఁ జూపి "మునీంద్రులార!యీ
నారికిఁ బుత్త్రుఁడే కలుగునా? మఱి పుత్త్రికయా? వచింపుఁడీ." 8

క. అని వేళాకోళము చే,సిన వారును నాగ్రహించి "సిద్ధం బిది క
ల్లును నీతనిగర్భంబున,ఘనముసలము దారుణంబుగా నది యాపై. 9

ఉ. చేయును సర్వయాదవవినాశము రామకృష్ణులున్
బాయుదు రాత్మదేహములు వార్ధిని మున్గుఁ బురంబు కృష్ణుఁ డే
ఛాయనొ భూమి శయ్యయయి శ్రాంతిని గాంచెడి వేళలన్ జరా
హేయనికృష్టభూత మది యెంతయు మింగఁగఁ జచ్చు నమ్మఁడీ. 10

క. దీని కిఁక దిరుగు లే"దని,మౌనిజనుల్ చనిరి కృష్ణమాన్యుఁడు విని" యి
ద్దాని కిఁక దిరుగు లే" దని,యూనజు లిఖితం బటంచునం దెనుపేక్షన్. 11

ఆ. సాంబుకడుపునుండి జనియించె ముసలంబు,నుఱుదినంబు చూచి మహితభీతి
పరుగులెత్తి యాదవప్రజ వసుదేవు,తోడఁ జెప్ప నతఁడు తోఁప కేమి. 12

చ. పొడిపొడి చేసి దాని నొకబుట్టెడు బుట్టెడు నెత్తి గంగలో
వడివడిఁ బోయుఁ డన్న విని వార లటే యొనరించి రాపయిన్
గడుఁ దెలివైనవార లిది కాదు మరల్పఁగ మౌనిశాప మె
క్కుడు ధృతరాష్ట్రపత్ని దగుఘోరపుశాపము నంచు నెంచఁగన్. 13

ఉ. ఆతఁడే గాల మెంతయును నౌట సమీపము ద్వారకన్ మహో
త్పాతము లెన్ని యో కలిగెఁ బల్వారు మిక్కిలి భీతిఁ జెందఁగన్
రాతురులన్ బ్రజల్ కనిరి ప్రస్ఫుటభంగిని నెట్టినై మహా
భీతిని నించుకన్నవను బెత్తముఁ దాల్చి యముండు తోఁచుటన్. 14

సీ. మధురాతిమధుర మామాటలు నేర్పిన,చిలుకలు పల్కఁ గూబలవిధమున
దినముల రాత్రులఁ గన నెల్ల చోట్ల మేఁకలు గూయు నకట! నక్కలవిధమున
ముద్దులు గులికెడు మొదవుల కిప్పుడు,నుదయించుచుండె గాడిదశిశువులు
ఆఁడుముంగులు కను నకట!మూషికములఁ,గుక్కలు పిల్లులకూనలఁగను

గీ. రామకృష్ణులు దక్క సర్వప్రజలను,విప్రజనముల బాధింతు వేయిగతుల
రాత్రి పగలును గులమును క్రమము లేక,యింతులు రమింతు స్వేచ్ఛగా నెవరినైన.

ఆ. అగ్నియందు నేయి యాహుతి సేయంగ,మంట లడుగునకును మరలుచుండు
ధూమ్య మైనయట్టిదుర్గంధము భరింప,రాని దగుచు వెడలు దానినుండి. 16

ఉ. అన్నము గూర లేవయిన నప్పుడె వండిన వార్చి దింపినన్
కన్నుల నమ్మ లేనటులుగాఁ బురుగులో శతముల్ సహస్రముల్
క్రిన్నన పుట్టు వేయి పలుకన్ వలెనే యిటు సర్వమున్ కటా!
విన్నవి కన్నవే? మిగులవింతలు తోఁచెను పెక్కు లెల్లెడన్. 17

గీ. మునులశాపంబు గాంధారి మున్ను పుత్త్ర,శోకమున శపించుట యివిసుమ్ము కార
ణమ్ము లుత్పాతములకు నాశమ్ము తప్ప,దింక యాదవులకు నని కృష్ణుఁ డెంచి.

క. మఱుసటిదినమే యాదవ,వరనాశం బగుటఁ దెలిసి వారిధితీరం
బరయఁగఁజేరుట మేలని,పురిఁ జాఁటఁగఁ బంచె జేపు పోవుద మనుచున్. 19

గీ. "జేపు జాతక కావున గోపకులము,లెల్ల వారిధి మున్గఁగాఁ జెల్లు నేఁగ"
ననుచుఁ జాటింప సిద్ధమై రందఱుఁ గడు,రాత్రి కలగని రొక్కఁ చే రకము గాఁగ.20

ఉ. నల్లనిమేను కోరలను నల్లనిదౌడలు కల్గి భీతిమై
నల్లన నొక్కఁకాంత రయ మారఁగ గేహము లెల్లఁ జొచ్చి భీ
తిల్లఁగ నీడ్చికొంచుఁ జనెఁ దెల్లము గాఁగను నెల్ల కాంతలన్
గొల్లున నేడ్చుచుండఁగను గోటివిధంబులఁ జూచి యెల్లరున్. 21

గీ. వహ్నిదత్తంబు నబ్జనాభంబు నైన,కృష్ణుచక్రము చనియెను నెగసి దివికి
దానితోడను గరుడకేతనముఁ జనియె,అట్లె బలరాము కేతన మదియు నరిగె. 22

గీ. సకలవిఖ్యాతసుగ్రీవశైబ్యములును, పయి వలాహక మేఘపుష్పంబు లనఁగ
నొప్పురథ్యంబులను బూను నుత్తమ మగు,కృష్ణురథమును నప్పుడే యెగసె దివికి.23

చ. త్వరపడి తీర్థయాత్ర లిఁకఁ దత్క్షణమే యొనరింపుఁ డంచు నం
బరమునను౦డి విన్పడియె నద్భుతకంఠరవంబు లప్పు డం
దఱుఁ గొని వస్తువుల్ ధనము ధాన్యము భూషలు నన్నభక్ష్యముల్
కరులను నశ్వముల్ రథములం గొని యేఁగిరి యాదవాన్వయుల్. 24

గీ. తోలుకొని దారుకుండు నేదోరథమును,రాఁగఁ గృష్ణుండు దానిపై నేఁగె; సీరి
కాలినడకన వికృతి యేగతిని గనక,యేఁగె; నాందోళికలఁ గాంత లేఁగి రంత. 25

క. అంతట వారలు వార్నిధి,చెంతను జేరఁగన తాను జేసెదఁ దప మం
చెంతయుఁ జన నుద్ధవుని కొ,కింతయు బదులీయఁ డయ్యెఁ గృష్ణుం డకటా!. 26

చ. అతఁడు నమస్కరించి చన నావెనుకన్ బలరాముఁ జేఁగి యా
యతవనసీమ శాంతమున నంచితవృక్షమునీడ నుండి మో
హితుఁ డిసుమంత గాక మహితేంద్రియనిగ్రహ చిద్విలాసుఁడై
వ్రతమున బుద్ధివైభవము వర్ధిలఁ బూనె మహాత్మయోగమున్. 27

గీ. విప్రజనులకు భోజనప్రీతిఁ దీర్చి,వండి వార్చినయన్నాదివస్తువులను
మతిమఱచి యాదవులు పెట్టి రతిశయమగు,ప్రీతిఁ గోఁతులకును మఱి నాతులకును.

గీ. గీతవాద్యవితానంబు ప్రీతిగూర్చి,వారినిధిఁ బూజసేసిరి వారు పిదప
వండి తెచ్చినయాపిండివంట లట్టి,వస్తువులను నైవేద్యంబు వా రొసఁగిరి. 29

ఉ. ఆపయి వార లెల్లరును నాసవముల్ మదమద్యముల్ తమిన్
జూపుచుఁ గ్రోలి నంజుకొని చూడ్కులతో నుపదంశకంబులన్
శాపము సోఁక గంతు లిడి సాత్యకియున్ గృతవర్మ మున్నుగాఁ
జేపడ మత్తు తాగిరి యదుసింహులు నొండొరు నిందచేయఁగా. 30

గీ. నరకె సాత్యకి కృతవర్మశిరముఁ బిదపఁ,గవిసె భోజులమ్మీఁద నాఁగక రయమున
నంధకులు భోజులనుగూడి యపుడు వానిఁ, జుట్టుముట్టిరి కృష్ణుండు చూచెఁ గాని. 31

ఆ. కాలవేగి గానఁ గాంచియుండె నుపేక్ష,నుభయబలము లంత యుద్ధ మాచ
రించె యోధులకును నువ్వెత్తుగా నట, మొలచియున్నతుంగ సలలితమగు. 32

ఆ. ఆయుధంబు లయ్యె నది వార్ధిలోఁ బడ్డ,ముసలపుఁబొడివల్ల మొలిచెఁ గాన
మౌనిశాపశక్తి మారణాయుధ మయ్యె,నదియె దైవఘటన యద్భుతంబు. 33

చ. మునిజనశాపమూలమున ముందును వెనుకను మంచిచెడ్డలన్
గనక సమస్తయాదవులు గ్రిక్కునఁ బోరిరి చచ్చి రొక్కటన్
కని యిటఁ గృష్ణుఁ డామిగులఁగాంచినవారలఁగూడఁ దుంగచేఁ
గొని హతమార్చె నిట్టు లటఁ గూలినవారిని జూచుచుండఁగన్. 34

క. దారుకుఁడు బభ్రుఁ డిరువురు,మారణహోమమునఁ బడక మాధవుకడకున్
జేరి పద పోద మిఁక నా,సీరిని వెదుకంగ ననఁగ శ్రీకృష్ణుండున్. 35

చ. కొని చని వారి నొక్కయెడఁ గోన నొకానొకవృక్షమూలమం
దునఁ గలయన్నఁ జూచెను యదుప్రభు వంతట "నేఁగి యర్జునుం
గొని యరుదెమ్ము పో"మ్మనుచు గొబ్బున దారుకుఁ బంపి బభ్రునిన్
"వనితల నేన్గులం గొనుచు ద్వారకఁ జేరు" మటంచుఁ బంపినన్. 36

ఆ. బోయ యొకఁడు బభ్రు నేయ నాతుంగచేఁ,బడియెఁ గృష్ణుముందె బభ్రుఁ డంత
నన్నతోడఁ జెప్పి" యాఁగు మిచ్చట నేను,వచ్చుదాఁక" ననుచు వనితలఁ గొని. 37

ఉ. తిన్నగ నింటి కేఁగి వసుదేవుని జూచి సమస్తవృత్తమున్
విన్నప మాచరించి"మహనీయ!సమస్తకురుక్షయంబు నే
మున్నె కనుంగొనంగలిగి మువ్వ ఘటిల్లుట యాదవాన్వయం
బిన్నట నాశమూట కనులారఁగఁ గాంచితి దైవచేష్టచే. 38

గీ. వగవఁ బనిలేదు వగచి లాభంబు లేదు,జరుగవలసిన దెల్లను జరిగి తీరు
గాన నరుదెంచు నిచటికిఁ గవ్వడి యిఁకఁ,జేయవలసినరక్షణ చేయఁగలఁడు. 39

క. నే నింక నగ్రిజుం గనఁ,బో నాజ్ఞ యొసంగు"మన్నఁ బుయిలోడి యతం
డానారాయణు వీడ్కొనఁ,గా నాతఁడు పోయె నన్న గలతావునకున్. 40

చ. పరివిమలయోగ మంది బలభద్రుఁడు వీడి శరీరమున్ గడున్
సువిదితమై సహస్రఫణసుందరమై తెలుపారు మేనితో
నవిరళకాంతిపుంజముల నద్భుత మైనయనంతరూపమున్
చవిమెయిఁ గాంచి యంబరముచక్కని బోవుటఁ జూచెఁ గృష్ణుఁడున్. 41

చ. వరుణుఁడు నాగముఖ్యులును వాని నెమర్కొని మోఁప్పఁగేల స
త్వరముగ సేవచేయ సురవాహిని యెల్ల మహానదుల్ మనో
హర మగురూపముల్ గొని పరియంబునఁ గొల్వఁగ నాదిశేషునుం
దర మగురూపమున్ గలిసె ధన్యత యీమహనీయరూపమున్. 42

ఉ. అంతయుఁ జూచి కృష్ణుఁ డిఁక నచ్చట నుండక పోయి పోయి వి
శ్రాంతిగ నేల శయ్యగఁ బ్రశస్తసమాధి వహించి స్వీయని
ష్క్రాంతి కెదో నిమిత్తమును జక్కఁగఁ జూచుచు నుండె నంతలో
వింతగ నేఁగుదెంచె జర వేయివిధంబుల భీతి నందుచున్. 43

చ. కనుఁగొని వేటకానిని నొకానొకహీనుని మాయపన్ని యా
తని కొకయేణ మట్లు హరితన్వు కనంబడఁజేసి వానిచే
తను విషదిగ్ధబాణము నతంద్రిత నేయఁగఁజేయఁగాఁ జనం
గని యది కృష్ణుపాదమును గాఁడి చనెన్ రభసంబుతోడుతన్. 44

చ. పరుగునఁ బోయె లుబ్ధకుఁడు బాణము తీయఁగఁ బోయి చూచె శ్రీ
హరిని నిజాస్త్రపీడితుని హా యని గూలెను నేలమీఁద నే
హరిణ మటంచు నేసితిని నక్కట! శ్రీహరి యం చెఱుంగ నా
దురితము చెప్పఁగాఁ దరమె దూష్యుఁడ మృత్యువె మేలు నాకిఁకన్." 45

చ. అని పలవింవాని గని యాహరి "లుబ్ధక!తప్పు లేదు నే
నొనరుచుకొన్నరీతి యిది యుమ్మలికం బది యేల పో"మ్మటం
చును హరి దేహమున్ విడిచి సుందరసత్యశివంబు నైనయా
ఘనమగువిష్ణురూపమును గాంచెను సర్వశుభంకరంబుగన్. 46

గీ. దేవముని సిద్ధరుద్ర లాదిత్యవసువు,లును మరుత్తులు విశ్వముఖులు మతియును
సంద్రుఁడును మున్నుగా హరి నెల్లవారు,సంస్తుతించిరి భక్తిప్రశస్తు లగుచు. 47

ఉ. ఆగమసూక్తులన్ నలువ యాహరి నెంతయు సంస్తుతించె శో
భాగురుఁ డెంతయో యలరి పల్కె నిటుల్ హరి "సంతసించితిన్
మీగురుకీర్తనంబులకు మేలు ఘటిల్లుత!మీకు మత్కృపా
యోగముచేత నిల్వుఁడు నియుక్తవిధుల్ తగ నాచరించుచున్." 48

క. అని మృదుమధురాలాపం,బును జేసి యనుగ్రహింపఁ బోయిరి వారున్
మనముల స్మరించుకొంచును,ఘనవిష్ణుకృపాసమగ్రగాంభీర్యంబున్. 49

చ. చని చని దారుకుండు కరిసత్వర మేఁగి వచించెఁ బొండునా
దనులకు సర్వమున్ దరలె ధర్మజునాజ్ఞను కీడి వెఁటనే
చని కనె ద్వారకాపురిని జందుఁడు లేనినిశీథ మెట్టులుం
డునొ పతి చచ్చినన్ సతి యెటుల్ కననొ నటు లున్నయాపురిన్. 50

చ. సకలదిశల్ కనంబడె విషాదపరీతములై యతండు ద్వా
రక నగరిం జొరం గని మురారిసతుల్ పదునాఱువేలుఁ గ
ప్పుకొని మొగంబు గుడ్డలను బోరన నేడ్చుచుఁ జేరవచ్చి రం
తకుమును రుక్మిణీప్రభృతి దారలు నట్టులె యేడ్చి రిట్టులన్. 51

క. "దిక్కయి భువనంబులకును,దిక్కయి బ్రహ్మకును మఱియు దిక్కయి నీకున్
దిక్కయి మాకును జనె హరి,దిక్కెవ్వరు నీకు మాకుఁ దెలియఁగ వీటిన్?". 52

క. తనుఁ దా నూరార్చుకొనం,గనుచును వనితలను గొంతగాఁ గొంత యెటో
మనముల ధైర్యం బూనుఁం,డనుచును వసుదేవుకడకు నరిగె నరుండున్. 53

చ. అపరిమితంబు నైనవగ నాతఁడు నర్జునుఁ గౌఁగిలించుకొం
చపుడు సమస్తమున్ దెలిపి యాదవనాశము విప్రశాప మున్
నెపమును గృష్ణుఁ డెంతయును నెన్మది వచ్చి వచించు టిట్లు "బా
ధపడకు దైవనిర్ణయము తప్పక యౌఁగద!యెల్ల యప్పుడున్. 54

ఉ. వచ్చును పార్థుఁ డిచ్చటికి వచ్చి సమస్తము నిర్వహించెడిన్
పచ్చనిచెట్టునీడను తపంబొనరించుచు నన్న యుండె నే
నచ్చటి కేఁగెదన్ దపము నట్టు లొనర్చెద నీవు నన్నిఁటన్
బుచ్చుము పోయివత్తు విను ముం దిఁక ద్వారక వార్ధిలోపలన్. 55

చ. మునుఁగును పోవనిమ్ము ననుఁ బుణ్యుఁడు పార్థుఁడు చెప్పినట్లుగాఁ
జని యొనరింపు మాతఁ డనఁ జక్రిని నే నన నొక్కచేఁదా
వినయవివేకవంతుఁ డతివీరుఁడు విజ్ఞుఁడు సర్వయాదవుల్
చనుటను వారికిన్ మతియుఁ జచ్చినపిమ్మట నీకు నాతఁడే. 56

క. పరలోకక్రియ లెల్లను,జరుపంగలఁ డమితమైన శ్రద్ధను వనటన్
దొరఁగు మటంచును జనియెను,నర!నీదే భార మింక నన్ బ్రోపు" మనన్. 57

క. తనదుఃఖము దిగమ్రింగఁగఁ,గనుచును ఫల్గునుఁడు "సరియె కా దిట నుండన్
మన మిందరివిస్థంబున,కును జనుచే ల" గ్గటంచుఁ గుదురుకొనంగన్. 58

ఉ. పౌరుల నెల్లరిన్ మఱియు బ్రాహ్మణు లాదిసమస్తవర్ణులన్
ధీరుల మంత్రిలం బిలిచి తీర్చి సభన్ గడు నానుధర్మ న
వ్వారిని జూచి యిట్లనియెఁ బార్థుఁడు మిక్కిలి గద్గదంబు గం
భీరవ మైన దుఃఖమును నాఁపుకొనంగనుచున్ వివేకియై. 59

క. "ఈదినమున కేడవదగు,నాదినమున వార్ధి ముంచు నఖిలపురంబున్
పోదము మన మిట నుండక,మా దిందివ్రస్థపురము మహితము గాఁగన్. 60

క. మునుపటివిధముగ మీ రట,ఘనుఁ డావజ్రిండు నేలఁ గడపఁగవచ్చున్
మనముల ధర్మజునకు మా,కును మీ రెడఁ గలుగుర క్తి గోచరమె కదా! 61

ఆ. శకటవాహనముల సమకూర్పుఁ డనుకూల,భంగి ముఖ్యమైన వస్తువులను
మూటములై కట్టి వాటంబుగా బండ్ల,కెత్తుఁ డాలసింప నింక వలదు. 62

ఉ. స్త్రీలును బాలురున్ మఱియు వృద్ధులు కష్టము లందకుండఁగా
లీలగ నందలంబులను లెక్కకు మిక్కిలి సంఘటించి యే
పే లలి నేఁగ సిద్ధపడుఁడీ గతకార్యము క్రిమ్మరింపఁగాఁ
జాలము కాని ధర్మజుఁడు చక్కఁగ మీ కిడు రక్షణం బటన్. 63

ఆ. కష్టదశలయందుఁ గడుధైర్య మావశ్య,కంబు గాన దుఃఖగతిని విడిచి
అన్ని సిద్ధపఱుపుఁ" డని వారి భాసించి,రాత్రి పుచ్చె నచట నాత్రిమునను. 64

చ. తెల తెలవాఱువేళ వసుదేవునియంతిపురంబునుండి వి
హ్వాలములు నేడ్పుబొబ్బలు మహాజన బాధకమై యెసంగె నం
దులఁ బడి యుండె నెంతో మహితుం డగునావసుదేవుదేహ మి
మ్మలఁ గడు మోగ మూని తనువున్ ద్యజియించె నతండు రాత్రియే. 65

చ. విని యురుదెంచి యర్జునుఁడు వెంటనె యెల్లరిఁ బిల్వ నంపి యా
ఘనునికు నర్హమైనగతిఁ గ్రిక్కున యానము నేర్పఱించి యా
తనిశవమున్ బొనర్చె విహితంబుగ స్నాతము చందనాగురు
వ్రినియుత చర్చితంబు వ్రిసవపరిణిపాతము భూషితంబుగన్. 66

గీ. దేవకీరోహిణులు భద్ర్ దేని మదిర,యనెడి నల్లురు వసుదేవునాండు్ర నుచిత
యానములఁ దత్తదుచితకర్మాళియైన,పిదప సహగమనంబునఁ బొదలఁ బ్రిక్క. 67

గీ. బంధుజనులును మఱియును వారిముందు,నుజ్జ్వలాగ్నులు కొని విపు్ర లొగి నడవఁగ
జరగె శవయాత్ర్ యొక్కశ్మశానవాటి,చందనాగురు కాష్ఠావ్రిచయయుతముగ. 68

గీ. చేసి సొద యందు శవమును జేర్చి మిగుల,విధియుతంబుగ పితృమేధవిధము నడపి
యర్జునుఁడు దీప్త మొనరించె నగ్ని యఖిల,జనులకనులను గన్నీరు జాలువాఱ. 69

చ. నలువురు సాధ్వులున్ దమమనంబుల నుత్తమభక్తియుక్తితో
బలుమఱులన్ బ్రదక్షిణము భవ్యముగా నొనరించి దీపితా
గ్నుల నుఱుకన్ ఘృతంబులను గొంచక చల్లఁగ మంత్రియుక్తి వ
హ్నుల క్షణమాత్ర దగ్ధలయి యొప్పిరి దేవతలై దివిం గనన్. 70

గీ. పిదప నర్జునుఁ డెంతయు విడిచె వారి,కెల్లరకుఁ దర్పణంబులు హితమతి యయి
మఱియు మృతులైనయాదవమాన్యజనుల, దేహవితతిసి దహియించి దివ్యముగను. 71

గీ. వారి కిచ్చెఁ దిలోదకప్రతతి పిదప,మిగిలియున్నట్టివారల మేదురదయ
నూఱడిల్లఁగఁ జేసియు నోర్మిమూఱి,నిండ్లకును బంపి వెదకంగ కృష్ణు నడవి. 72

క. కతిపయజనములతోడను,మతి యెల్లను గృష్ణుఁ జూచుమమతను నిండన్
వితతవనాంతరమున నం,చితమతియై సంచరించె శ్రీకృష్ణుఁ గనన్. 73

ఉ. ఎవ్వరుఁ గృష్ణుజాడ యొకయింతయుఁ బల్కఁగఁ జాలరైరి దా
నెవ్వగ నర్జునుం డిఁక వనిం దిరుగాడఁగ బోయ యొక్కఁడే
మవ్వముగాఁగఁ జూపెదను మాధవు నంచును వారితోడుతన్
దవ్వుల కేఁగి చూపె నొకతావునఁ గృష్ణుని దేహయష్టినిన్. 74

చ. కని కనుఁగొన్నయంతటనె కవ్వడి మిక్కిలి మూర్ఛమున్గి నే
లను బడిపోయెఁ దేరి మిగులన్ వగనంది శవంబుఁ గౌఁగిటం
జొనిపి మహీనురుల్ తెలుపఁ జూచి గ్రహించి ముసీందుశాపమున్
మనమున నెంచి పాదమున మార్గణవుం గుఱుతున్ గ్రహించుచున్. 75

ఆ. విప్రజనులె తేర్పఁ విడిచి విషాదంబు,నిద్రిపోవుచెన్న నెగడుకృష్ణు
దేహ మచట నుంచి "తిరిగితి మీవని,జేపె ముంచు వార్ధి యీపురమును. 76

ఆ. అయ్యో బ్రోద్దుగుంకు నట్టివేళ రయంబు,కృష్ణు సంస్కరించి యేఁగ మేలు
కాదె?" యనఁగఁ దోడఁ గలవిప్ర లందఱు, మే లనంగఁ గ్రీడి మిగుల భక్తి. 77

చ. వనిఁ గలకాష్ఠముల్ కడిపి వానివయిన్ హరిదేహ ముంచి య
గ్నిని దరికొల్పి మంత్రిముల నిర్మల విప్రులు చెప్పుచుండ న
ర్జునుఁ డొనరించె నగ్నికృతి సుందరకృష్ణునిదేహ మంతలో
ననుపమ మౌసువాసనల నంతటఁ జిమ్ముచు మండె నెంతయున్. 78

చ. కని బలరాముదేహమును గ్రక్కున నట్టులె దానినిన్ రయం
బున దహియించి తీర్చుకొనెఁ బూతఋణంబును నర్జునుండు వి
వినిచయ మంత మంత్రిముల భాసురభంగిఁ బఠించుచుండఁగాఁ
జనియెను ద్వారకాపురికిఁ జయ్యన నర్జునుఁ డాక్షణంబునన్. 79

గీ. ఎవ్వారికిఁ దెలియనీయక యీవిషయము, రాత్రి యెల్లపనుల్ తీర్చి రవి యుదయము
నకు మునుపె యెల్లరిని వ్రియూణంబు చేసి, ద్వారవతి నుండి పంపించివై చేఁ గ్రీడి. 80

ఆ. వజ్రిముఖ్యయాదవసమాజము నిటు, తా నె పెద్దదిక్కు గానఁ బంపి
వెనుక నరద మెక్కి వెడలె నర్జునుఁడు వి, షాదభరితుఁ డగుచు మేదురముగ. 81

ఉ. దాఁచెనో లేదొ కవ్వడియు ద్వారక యంతయు మున్నె వార్ధిలో
దాఁటినవారు వెన్దిరిగి తత్పరతం గని తెచ్చిపోయి రా
మెటి కిరీటి యూఅడిల మిక్కిలి పల్క గమింపఁజేసె మో
మోటమి లేక వేగముగ ముందునకున్ దృఢచిత్తుఁడై కడున్. 82

ఉ. పంచవటం బనంగఁ జెలువంబు గడించిన చోట నర్జునుం
డంచితభంగి నెల్లరిని నాఁపఁగఁ జోరులు చుట్టుముట్టి రా
యంచలఁ బోలుకాంతలను నన్నివిధంబులఁ గొల్లఁగొట్టఁగాఁ
గాంచి నరుం డదల్చెఁ గడుఁ గాని భయంబును గాంచ రెవ్వరున్. 83

గీ. పరగఁ జేసి మహాస్త్రములు వారిఁ జంపఁ, దలఁచుకోడి స్ఫురింపక తగినమంత్ర
తతి తలంపఁగ నిది యగు దైవఘటన, యెంతవా రెంతవా రౌదు రింతలోన. 84

ఉ. కాలము మాఱి పోవుటకుఁ గాంచి విషాదము సంభ్రమంబు వ్యా
లోలత నర్జునుండు నెటులో తనగాండివపుంగొనస్ గడున్
లీలఁగ బాహువిక్రమబలీయతఁ గాచెను కృష్ణునాండ్రినున్
మేలుగ సీరిభార్యలను మించుతలోదరు లొక్క కొందటిన్. 85

గీ. తోఁచినట్టులు దొంగలు దోఁచుకొనిరి, తక్కువారలను గజాశ్వతతుల విడిచి
దొంగ లేఁగినపిమ్మట దుఃఖపడుచు, వారి నందఱి నడపించి పార్థుఁ డంత. 86

క. చేరి కురుక్షేత్రము న, చ్చేరువఁ గలవారు చేరఁ జెప్పి సమస్తం
బారసి ధర్మజుహృదయము, నేరిమి గావించె నిట్లు నిర్మలహృదుఁడై. 87

సీ. కృతవర్మపుత్త్రుని గ్రీడి చూచి "కుమార!, నీవును నీతల్లి నీయనుజులు
మృత్తికావతపుర మేఁగి పాలింపుఁడు, బహుసంపదలఁ బొల్చుపట్టణ మది"
యని వాని నభిషిక్తుఁగను జేసి పరిజనం, బులతోడఁ బంపెను బొలుపుమీఱ
సాత్యకితనయు నాచందంబునను నిల్పె, ధర సరస్వతి యనుపురమునందు

గీ. మఱి యొసంగె నింద్రప్రస్థపురము వజ్రి, నకు గజాశ్వాదికంబును సకలవస్తు
వితతి మువ్వురకును బంచి ప్రీతి బంధు, తతిని విభజించి పంపె నంచితవిధమున. 88

గీ. వజ్రిన కొసంగె నకూరిభార్యలను త, దీయపుత్త్రుల రక్షింపఁ దెగువ వార
లతనికడ నుండనొల్లక యరిగి రెటకొ, ఊరకొ నె నర్జునుండు సీతీ రెఱింగి. 89

ఉ. అంతట నర్జునుండు హరియాండు రిను యాదవకాంత లున్నయా
పొంతకుఁ జేరి నెమ్మదిగఁ బోయినసంగతి కృష్ణుఁడున్ ఘన
స్వాంతుఁడు సీరియున్ మఱియు వారలతన్వులు సంస్కరించుటల్
సుంతయు లేమి కాలము త్రిశుద్ధిగ ద్వారకలో వచింపఁగన్. 90

ఆ. పొ రిద్దుపొడుచులోన భూమిసురసమేత,సకలజనులఁ బంపరమయ మగుట
నీవిషాదవార్త యిపుడు చెప్పఁగ నయ్యె, నపుడు చెప్పఁ గార్య మడ్డు ననుచు. 91

ఉ. తన్ను క్షమింపుఁ డంచు వివిధంబుగ మొక్కఁగఁ జూచి వార" లో
యన్న!రవంత తప్పు గలదా?విధిచేఁతకు నొవ్వ లాభ మే
మున్నది? డైవసంఘటన నొందఁ దుఃఖము ముందుసంగతిన్
గన్నఁగదా వివేక" మని గాఢదురంతవిషాదవేదనన్. 92

గీ. రుక్మిణీజాంబవతులు సరోరుహాక్షు,లింకకొందఱు కోరి రెంతేని త్వరగ
ననుమరణ మంద సత్యభామాదు లరిగి,తప మొనర్పఁగఁ దొడఁగిరి ధన్య లగుచు. 93

మ. చితి కల్పింపఁగ విప్రసత్తములు నౌచిత్యంపుసంత్రింబులన్
ఋతుకం బొప్పఁ బఠించుచున్ లవము సంకోచంబు లేకుండఁగా
నతివల్ రుక్మిణి మున్నుగాఁ బరమభక్త్యానందచిన్మూర్తు లం
గతివేగంబునఁ జొచ్చి దగ్ధలయి దేహత్యాగముల్ సేయఁగన్. 94

గీ. పుష్పవర్షంబు కురిసె నాపూర్వుఁబోండ్లు,చనిరి దివ్యవిమానంబులను ననుమర
ణంబు వలనను గల్గుపుణ్యంబు కూడఁ,జేరి రెంతయుఁ బ్రీతి నాశ్రీహరి నట. 95

గీ. మనసు మనసున లేమి క్షోభంబు మనకుఁ,బరమమునివర్యుఁ డైనట్టివ్యాసుఁ జేర
నని తలంచి నరుం డేఁగి యమరవాహి,నీతటంబునఁ గడుఁ దపోనిష్ఠ నున్న. 96

గీ. వ్యాసభగవానుఁ జేరి సాష్టాంగవంద,నము లొనర్పఁగఁ గని యతం డమలహృదిని
సర్వ మెఱిఁగియు విని చెప్ప సవ్యసాచి, వలికె నిట్లని వాత్సల్యపరివృతుఁ డయి. 97

చ. "మునిజనశాపమున్ మఱియు మున్ ధృతరాష్ట్రనివత్నిశాపమున్
తనమనమం దెఱింగి హరి దాని నటే జరుగంగ నిచ్చుటల్
వనజదళాక్షుఁ డెంచుటయె వర్తిలితీరున దేల యూఁపఁగా
ననుకొని లేనిచో నతని కడ్డొక టున్నదె సర్వసృష్టిలో? 98

ఉ. నీకు జయంబు లిచ్చినది నిక్కముగా నతఁడే యపారమౌ
నాకృప ముందు శత్రువుల నాతఁడె చంపి నిమిత్తమాత్రుఁగా
నీకు యశం బొసంగఁగను నెమ్మది నెంచి యొసంగె నివ్వు డీ
వాకృపఁ గోలుపోవుటను నందితి వెల్లపరాభవంబులన్. 99

ఆ. కాలమన్న హరియె కాలానుకూల్యంబె, హరికటాక్షవీక్షణాధికతయె
కమలభవుఁడునైనఁ గాలవిపర్యయ, మైనయెడలను గొఱగానివాఁడె. 100

మ. ధరణీభారముఁ బాపఁ గంఱణము తాఁ దాల్చెన్ గరంబందు శ్రీ
హరి కానన్ ధరణిన్ జనించి యది యత్యంతంబుఁ దాఁ దీర్చి స
త్కరుణన్ భక్తులఁ బోషించి స్వీయపదము న్గాంచెన్ విశిష్టంబుగా
నరయన్ జ్ఞానులు శోకమందుదురొకో యావిష్ణుపెన్గ్లిలకున్? 101

మ. హరికిన్ దోడయి భూమిభార ముడుపన్ హ్లాదంబుగా నెంతయున్
ధరణిన్ బై దివి నీకు ఖ్యాతి నిడి యస్త్రవ్రాత మేఁగెన్ నిరం
తరదైవాజ్ఞ విధిజ్ఞ! నీచరిత మత్యంతంబు సంస్తుత్యతన్
బరగెన్ ఖేదము మోదమున్ విడిచి సంభావింపు మాత్మస్థితిన్. 102

చ. బలమున మూఁడులోకములు పట్టి కరంబుల బంతులాడు ని
మ్మల మహనీయబుద్ధిబలముం గని విశ్వయశంబు గాంచు ని
ట్టులె సుకరంబు సర్వమగుడున్ గను మర్త్యుఁడు మంచికాలమం
దలవియె మాఱుచో నదియె నాతనికిన్ దృణమున్ గదల్పఁగన్? 103

చ. సదమలకాలమూల మగు సర్వము కావునఁ బార్థ! మీ కిఁకన్
ముదమును ఖేదమున్ వలదు పొందెద రెంతయు నుత్తమస్థితిన్
మదులను జిక్కఁబట్టి బుధమార్గమునన్ వ్యజియించి చింతలన్
విదితవికారభూతములు నింద్యము లీతనువున్ త్యజింపుఁడీ." 104

క. అన విని యర్జునుఁ డెంతయు, మనమునఁ గలవగలు తీఱి మహితాత్మండై
చనియెను గరిపురమునకును, ననుజులకుం దెలుప సర్వ మగువృత్తంబున్. 105

శ్రీరస్తు.

శ్రీ

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

నిర్వచనాంధ్ర

శ్రీ మహాభారతము

మహాప్రస్థానపర్వము

కృష్ణుం డవతారమున్ విడిచి తాఁ జేరెన్ నిజస్థాన మా
వైకుంఠం బని సీరి యంతకితమే ప్రఖ్యాతశేషాహియై
కైకొంటన్ నిజరూపమున్ దెలిపి యొక్కండైన శేషింప క
స్తోకశ్రీయదువంశజుల్ భయదమృత్యుస్థానమున్ జేరుటల్. 1

మ. తమలోఁ దామె మదించి పోరి పడుటల్ ఛాత్రిన్ యథాన్యాయసూ
త్రిమునన్ దానె యదూద్వహప్రజకుఁ గర్మల్ చేయుటల్ పోయి శా
తమనస్కుండయి సత్పథోవ్రితుని వేదవ్యాసు దర్శించు టు
త్తముఁ డాతండు కృపాపరాయణత బోధంజేసి యూఱార్చుటల్. 2

ఉ. అంతయుఁ బూసగుచ్చినటు లన్నలు దమ్ములకున్ వచించె వి
క్రాంతిసమస్తముం జనుట కవ్వడి తెల్పె యుధిష్ఠిరుం డనెన్
"వింతగదా! తలంపఁగను విశ్రుతకాలమహత్త్వ మీట వే
దాంతవిరాగమే కృతులత్యాగమె యీను శరణ్య మాకయన్. 3

ఉ. భూతగణంబు లెల్లఁ దలపోయఁగఁ గాలనితాంతపక్వముల్
చేతమునం దిఁకన్ త్వరితసిద్ధి గడించుట మే లటంచు నో
భ్రాతృజనంబులార! శతభంగులఁ దోఁచుచు నున్న" దన్న నా
భ్రాతలు నట్టిభావమునె వ్యక్తముచేసిరి చిత్రమానటుల్. 4

ఉ. ఓపక కాలయాపన యుయుత్సుని బిల్చి యుధిష్ఠిరుండు" నీ
వోపి వహించి నాయకత యుత్తమభంగిని రాజ్యతంత్రముల్
లోపము లేక చూడనగు లుప్తము గానటు ధర్మ" మంచు సం
స్థాపితుఁ జేసె రాజుగఁ బ్రశస్తుఁ బరీక్షితు నుత్తరాసుతున్. 5

గీ. అటు యుయుత్సుసంరక్షితుఁ డయి యతండు, చేయఁగా రాజ్యమును నభిషిక్తుఁజేసి
భద్రగుణయుక్త యీనాసుభద్రఁ జూచి, యిట్టు లనియె యుధిష్ఠిరుఁ డెలమి మీఱి.

సీ. "మనరాజ్య మెల్ల నీతనయునితనయుని,కొసఁగినాఁడ నతండు పొసఁగ నేలఁ
జూచుభారము నీది సుమ్ము వజ్రినకు నిఁ,దరిపరిస్థనిఖ్యాతరాజ్య మేల
నిచ్చితి బాధ్యత యీరెండుకులములు,నభివృద్ధి పొందంగ నగును నీదె
ధైర్య మెంతయుఁ బూని తగురీతి నడపించి,నిల్పభారము పెద్ద నీదె సుమ్ము

సీ. ధర్మ మిది" యని నొక్కి యెంతయు వచించి,యీమె తమతోడ రాకుండు నట్లొనర్చె
వినుతగుణశీలుఁ డాధర్మవిభుఁడు కొంత,యూఱట వహించి భవితవ్య మూహచేసి. 7

క. భారతరణమున నీల్గిన,వారికి మౌసలరణాగ్ని భస్మీకృతులా
వారలయాత్మలశాంతికి,నేరిమి ధర్మజుఁడు చేసె నెఱి దానంబుల్. 8

క. తనచేతితోడఁ దానే,నినుతులు ధౌమ్యాదిబహుళవిప్రుల కిచ్చెన్
ధనకనకవస్తు వాహన,జననుతదానములు వారు చాల సుఖింపన్. 9

చ. కృప సకలంబు నిచ్చెను బరీక్షితభూపతి కింక నన్యముల్
కృపునకు నొప్పగించి "కొను మీతని శిష్యుని గాఁగఁ దీర్చి ది
ద్ది పరమమూన్యనిన్ మిగుల ధీనిధి నస్త్రవిదున్ బొనర్చి నీ
కృపకును నాస్పదుండగు మహీతలనాథుని జేయు మెంతయున్". 10

క. అని పౌరజానపదులను,వినయంబున సెలవొసంగ వేడుకొని యెటో
ఘనదుఃఖంబున వా రే,మనకుండు టనుజ్ఞ గాఁగ నాతఁడు తలఁచెన్. 11

చ. కలియుగచిహ్నముల్ కనులఁ గాంచినయాసహదేవుఁ డన్నతోఁ
బలుకఁగ ధర్మజుండు విని భ్రాంతి సమస్తము నందు వీడి త
మ్ములు సతి తాను వల్కలవిభూషితవేషము లూని కాంచనం
బులను నగల్ త్యజించి కడుముఖ్యవిధుల్ నెఱి వేర్చి యగ్నులన్. 12

చ. పదిలముగా జలంబులను భక్తిని వీడి మనోరథంబె య
న్నది లవమైనలేక యె వినమ్రిత ధైర్యము జ్ఞాన మార్గలం
బదియునుఁ గాఁగ గేహముల భవ్యత వీడి త్వరన్ గమించి రొ
ప్పిదముగఁ బంచపాండవులు వెన్కను ద్రౌపది యొక్కయక్క రాన్. 13

ఉ. పౌరజనంబు లందఱును బాలురు వృద్ధులు స్త్రీలు నెల్లరున్
జేరిరి వెన్క నందఱను జేరెఁ బరీక్షితుఁడున్ యుయుత్సుఁడున్
దారలు దాసికాజనము దవ్వుగఁ బట్టణ మేఁగుచుండె వి
స్తారయశోధనుండు నగుధర్మతనూభవుఁ డంచితంబుగన్. 14

చ. ఎవరిని జూడఁ డెవ్వరిని నేఁగుఁ డనండు విచార మందఁ డా
పవిదిని బోవుచుండఁగను బౌరులు తక్కినవారు మెల్లగాఁ
బ్రివిమలవందనంబులను వచ్చినదారిని బట్టి యిండ్లపైఁ
జవులను వెన్క కేఁగిరి ప్రజల్ నృపుఁడున్ మఱియున్ దలోదరుల్.

గీ. తిరిగి వచ్చినప్రజలతోఁ గరిపురంబు, మరల శోభిల్లెఁ గృపుఁడు ధౌమ్యపరిభృతులు
సాంత్వనంబులఁ దేర్చి ప్రజలును స్వీయ, కార్యముల వ్యగ్రుల నొనర్పఁగాఁ గ్రమముగ.

చ. చని చని పాండవేయులును సాధ్వియు వెన్కను సారమేయమున్
గనుఁగొని జాహ్నవిన్ హృదుల గాఢముగా వ్రితమూని ప్రీతితో
మని యుపవాసులై విపులమార్గముఁ దూరుపుఁ బట్టి యోగముం
గొని చని తూర్పుసంద్రిమును గూరిమి చేరినయంతలోపలన్. 17

క. పొడచూపి యగ్ని దేవుఁడు, కడువత్సలతన్ గిరీటి గాండీవంబున్
బడవైపించెను వార్నిధిఁ, బుడమిం బనియయ్యెఁ గానఁ బొంద వరుణునిన్. 18

ఉ. "దేవహితంబుకోసమయి దీనిని మున్ వరుణున్ గరంబు సం
భావనఁ గోరి తెచ్చితిని బార్థ! యొసంగితి నీకు నేను నీ
పావనగాండివంబుపని భవ్యముగాఁ బరిపూర్తి యీట నీ
వే వరుణున్ స్మరించి యిడుమీ" యని యట్లొనరింపఁ జేయుచున్. 19

క. అంతర్ధానుం డయ్యెను,వింతగఁ బాండవులు యోగవిభవముతోడన్
సంతసముగ దిశలెల్లను,శాంతిన్ గమియించి మేరుసన్నిధి కేఁగన్. 20

చ. నడవఁగ లేక ద్రౌపది యనంతర మొక్కపదంబుకూడ నె
న్నఁ డెఱుఁగనట్టియోగము క్షణంబునఁ బాయఁగ నేలపైఁ బడెన్
పడి మృతి నందె ధర్మజునివంకకుఁ జూచిన భీముసేనుఁ డీ
పడుకత మేమి యీమె పతివత్నికదా? యన నాతఁ డిట్లనెన్. 21

క. "మనయైదుగురందున నీ,వనితకు నర్జునునివట్ల బహుగౌరవ మం
దున ధర్మగ్లానియు నీ,వసితామరణంబు కలిగె వాయుతనూజా!" 22

చ. మమత నశించినట్టిమతిమంతుఁడు కావున ధర్మజుండు శాం
తమున వికారహీనత ముదంబున ముందున కేఁగుచుండఁగాఁ
గ్రిమమున నేలపైఁ బడుచుఁ గాంచె మృతిన్ సహదేవుఁ డంతలో
సముచితవర్తనుం డితనిచావున కేమికతంబు చెప్పుమా." 23

క. అని భీముఁడు ధర్మజు నడి,గెను నాతఁడు పల్కె నిట్లు "కేవల మితఁడున్
వినయము కలవాఁడని యను,కొనవలదు తలంచుఁ బ్రాజ్ఞకోటి నితండే. 24

క. మిక్కిలిపాల్గొం డని యా,యొక్కయహంకృతిని సీతఁ డొందె మరణ"మం
చెక్కనిమనమున శాతం,డక్కటికము లేక ముందు కరుగుచునుండెన్. 25

క. తదనంతరంబు నకులుం,డదెమాదిరి పడిన నడిగె నాధర్మజునిన్
విదితమొనర్పఁగఁ గారణ,మెదియో యని భీమసేనుఁ డిట్లనె నతఁడున్. 26

గీ. "అన్నిసుగుణంబు లీతని కున్న వైనఁ,దన్ను మించినయందగాఁ డెన్నఁ డెచటఁ
బుట్ట లేదనుగర్వంబు పో దితనికిఁ,గానఁ బడె నీతఁ" డనుచు వేగముగఁ బోవ. 27

ఆ. కొంతదూర మేఁగి కూలె నర్జునుఁ డంత,నేమి యిది యటంచు భీముఁ డడుగఁ
బలికె ధర్మజుండు పరిస్ఫుటంబుగ నిట్లు,"ఏమి చెప్పవాఁడ? భీమసేన! 28

ఉ. ఒప్పగ నెల్లకొరవుల నొక్కదినంబునఁ గూల్తు నంచుఁ దా
గొప్పగఁ జెప్పికొన్నతఁడు కూల్పఁగఁజాలకపోయెఁగానఁ దాఁ
జెప్పిన దాచరింపమిని జెందినపాప మొనర్చె నిట్లు పై
నెప్పుడు నిందచేయు నితఁ డీధరఁ గల్గినయెల్లధన్యులన్." 29

క. అని ముందు కేఁగుచుండ న,వనిఁ బడి భీముండు "చెప్ప పాపము నేనే
మొనరించితినో" యన ని,ట్లనె నాతఁడు "భీమసేన! అదియును వినుమీ. 30

క, అతిమాత్రభోజనుండవు,సతతము రజ్జువులు బల్కుసాహసుఁడవు నీ
గతియిట్లగుటకు హేతువు,మృతిగను యోగమున" ననుచు నేఁగుచు నుండెన్. 31

గీ. భీమసేనుఁడు వెంటనే విడిచెఁ దనువు,సారమేయముమాత్ర మాశ్చర్యకరము
వెంట నేఁగుచునుండె దేవేంద్రుఁ డంత,రథమునను వచ్చి నిల్చె ధర్మజునిమ్రోల.32

గీ. ధర్మజుఁడు మ్రొక్కి నిలిచె శాంతముగ నిందుఁ,"డిదిగో!నీకోసమయి వచ్చె నీవిమాన
వరము ర మ్మధిష్ఠింపుము స్వర్గమునకుఁ,బోద" మన్నను ధర్మజుఁ డాదరమున. 33

గీ. "తమ్ములును ద్రౌపదియును మోదమ్ము గాఁగఁ,గూడ రాకుండ నెట్లు లెక్కదు"ననంగ
"వార లట నున్నవా రీశరీరమునను,నీవు రానగు" నన్న నాదేవవరుని. 34

క. కని చూపి సారమేయం,బును "నిది నావెనక్కవచ్చుఁ బురము మొదలుగా
నను వీడ కుండు నే దీ,నిని వీడుట దోషమగుట నెమ్మదిఁ దోఁచున్. 35

గీ. కుక్క ముం దెక్కఁ బిదప నే నెక్కఁగలను,నీవిమానముఁ గావునఁ బావనాత్మ!
దీని నెక్కింపు" మన్నఁ "జీ!చీ!నికృష్ట,జంతువున కేడ నుత్తమస్వర్గసుఖము? 36

ఆ. విడువుమయ్య దీని విడిచిన దోషము,లే" దటన్న నిందు మోదమునను
జూచి పలికె ధర్మజుండు "దోషంబగు,నాశ్రితాళి విడువ" నన నతండు. 37

ఆ. "కుక్కతనువు ముట్టుకొన్న దోషంబగు,ననిరి పెద్ద లెపుడు వినఁగ లేదె?
వ్రితముఁ బూని మడిగ వఱలక నీచపుఁ,గుక్కవయిని నింత యుక్కటికమ? 38

ఆ. ఆలి విడిచినాఁడ వాతమ్ములను వీడి,నాఁడ వీపు చీ శునకము కొఱకు
స్వ్రర్గసుఖము వీడఁ జాలుట యేమంత,తెలివి? కాన నీవు తెలిసికొనుము. 39

శ. శునకము విడువుము నాతోఁ,జనుదె మ్మాలస్య మేల?చయ్యన" ననఁగా
విని యిందు్రని కిట్లనియెను,జనమాన్యుఁడు ధర్మసుతుఁడు సముచితభంగిన్. 40

శ. "నీకన్నధర్మ మెట్టులు,నా కెఱుఁగఁగ నౌను? నీవు నా కేశుఁడవున్
లోకమువాఁడను నేనా?,నీకా?వచియింప నెంతనేర్చినవాఁడన్. 41

ఉ. పెద్దలతోడ వాద మది పిన్నల కెంతయు దోషమందు రే
నద్ది యెఱుంగుదున్ మఱియు నాడఁగ యుక్తమునైనవాక్యముల్
పెద్దలయొద్దఁ బల్కఁజను విన్నప మట్లొనరింతు నంతియే
యెద్ది హితంబొ నీవెఱుఁగవే మహనీయ సురాధినాథుఁడా!. 42

ఉ. చచ్చినభార్యకోసమయి చచ్చినతమ్ములకోస మేడ్వ కీ
పిచ్చి యిదేల కుక్కయి వీడు మటందువు న్యాయమౌనొకో?
చచ్చినవారు రా రని విషాదము మానితిఁ బ్రేమ లేక కా
దిచ్చిఱుకుక్కఁ జూడు మిటు లెంతయు నన్గని యూశ్రియించెనో? 43

గీ. ఆశ్రితుల వీడుదోష మీయవనియందు, నధికమౌను మిత్రద్రోహ మాఁడుదాని
వధము విపార్థచౌర్యము బహువిధముల, నిచ్చుదురితము కన్నను నేల వేయి? 44

గీ. అట్టు లుంచి స్వ్రర్గముమాట యనకు దేవ!, ఆశ్రయించినసార మేయంబు విడిచి
వేయుటయె ధర్మ మని నీదివికిని నీకు, వేయినతు లిండె యుండెద విడువుము నను."

చ. అనుదృఢనిశ్చయంబు గలయాతనిముందటఁ దోఁచె ధర్మ్మఁ "డెం
దును నిను బోలుపుణ్యులు మృదుస్మితులున్ దయగన్నవార లిం
దును మఱి యందు నుందురొకొ? తోఁచితి నే నఱు సారమేయపున్
దనువును గాంచి నీదయినధర్మగుణంబు పరీక్ష చేయఁగన్. 46

క. తొలుతన్ ద్వ్రైతవనంబున, జలములు కోరంగ వచ్చి చచ్చిననీభా
తలలోన నకులుఁ గోరుచుఁ, దెలియఁగఁ జేసితివి నీదు తెలివి నయంబున్." 47

క. అని మెచ్చి యభినుతించినఁ, జనుదెంచిరి దేవమునులు సాధ్యులు సిద్ధుల్
వినుత మరుదశ్వివసువులు, కని యభినందించి రతని గాఢము గాఁగన్. 48

గీ. అంత నందఱు ధర్మ్మజు నమరవిభుని, చక్రనివిమానవరమును నెక్కఁజేసి
యతఁడు పోనీయఁ దామును నంబరమునఁ, దమవిమానములం దేఁగి రమరపురికి.

ఉ. నారదుఁ డందు ధర్మజు ననంతవిధంబుల సంస్తుతించె నె
వ్వారును సత్తపంబునను భవ్యచరిత్రను దానధర్మవి
స్తారత బొందితోడుతను స్వర్గముఁ గాంచినవారు లే రెటన్
లేరని చాఁటె ధర్మజునిలీలను దేవత లాదరింపఁగన్. 50

చ. "అనుజులఁ జూపుఁడీ యతివ నాయెలనాఁగను ద్రౌపదీసతిన్
గనులను జూడనిం డిఁకను గాంచక వారల నుండఁజాల" న
న్నను విని నవ్వి యిందుఁ డనె "నాకమునందును నుండికూడ నీ
మనుజమమత్వమున్ విడువ మానఁగలేవుటయా యుధిష్ఠిరా! 51

క. నీపుణ్యము ముందటి వా, రేపుణ్యము చేసినారు? హీనమమత్వం
బేపగిదిఁ గాంతు విం?" దనఁ, జూపింపక తప్ప దనియె శుభముగ నతఁడున్. 52

చ. "ఇది యొకకోర్కెయా? యటులె యెల్లరు సోదరులన్ సతీమణిన్
విదితరణంబునన్ తనువు వీడిన వీరుల నెల్లవారి నిం
పొదవఁగఁ జూపెదన్ సుఖత నొప్ప" మనంగను నిందుఁ జూచి "మం
చిది" యని ధర్మజుం డలరెఁ జిత్తము తత్తఱమందఁ జూడఁగన్. 53

నిర్వచనాంధ్ర

శ్రీ మహాభారతము

స్వర్గారోహణ పర్వము

మన్మంజుల సద్గుణోత్తరుఁడు సంసిద్ధుండు శ్రీధర్మజుం
డామాడిక్కిన్ నిజసోదరావళిని భార్యం జూడ నర్థించె నిం
దేమాత్రంబును దప్పలేదుగద! యీనె యిద్ది లోలత్వమున్?
సామాన్యుండె యతండు? తీర్చెదను వాంఛన్ శీఘ్రమే యన్మదిన్. 1

గీ. ఇంద్రుఁ డొక్కని బిలిచి "నీ వీమహాత్ముఁ, దీసికొనిపోయి యాతనిత్రిప్పి కొఱకు
సోదరుల బంధుజనులను సుదతి ద్రౌప, దీలతాంగిని జూపించి తెమ్ము మరల." 2

క. అని యాజ్ఞ సేయ నాతఁడు, వినయంబును భయము భక్తి విశదపడంగాఁ
గొనియేఁగె ధర్మరాజును, వెనుకను జన నారదాదివివిధమహర్షుల్. 3

చ. తొలుదొలుతన్ గనుంగొనియె దుష్టు సుయోధను నున్నతాసనున్
విలసితపద్మసన్నిభసువిస్ఫుట నిర్మలకాంతిసంయుతున్
చెలువుగ వీరలక్ష్మియును జెన్నెసలారఁగ దేవతాంగనల్
తలపఁగఁ జూడ నమ్మఁగను ధాతకుఁగూడ నశక్య మౌనటుల్. 4

ఆ. ధర్మరా "జదేమి? తమ్ములఁ జూపింపు, మనఁగ నీదురాత్మ్ గనువఱుపఁగ
ధర్మమౌనె మీకుఁ? దగ నన్నుఁ బోనిండు, నన్ను విడువుఁ" డన్న నారదుండు. 5

క. పక్కున నవ్వుచు "ధర్మజ!, నిక్కం బిది స్వర్గ మిందు నిలిచిననీకిం
యక్కను ద్వేషము కూడదు, చక్కగ నలవఱచుకొనుము సమభావంబున్. 6

[redacted]మరమునందు నిల్పి తనక్షత్రియధర్మము తొక్కి వీరమా
[redacted]ను నితండు దేవతలగౌరవమున్ గడియింపఁ జాలుటన్
[redacted]ఁ గాంచె నెంచకుము వెన్కటివీనిమహాపరాధముల్
[redacted]తవిజ్ఞు లీగతిని జూపుదురే చిరకాలశత్రుతన్?" 7

చ. అన విని ధర్మజుండు "మహిమాన్విత! నారద! కోటిచెప్పు మీ
తనిఁ గననొల్ల వంశము వృథా నశియింపఁగఁజేసినాఁడు మా
నిని ద్రుపదాత్మజాతను ననిందితఁ గష్టపడంగఁజేసె నా
యనుజుల సాధ్వీ గర్ణుని గృపాన్వితబుద్ధిని జూపవే త్వరన్." 8

ఉ. లేరొకొ వారు స్వర్గమున? లేనియెడన్ నరకంబులోన ను
న్నారె? తలంప నా కదియె నాకము తుచ్ఛసుయోధనుండు పెం
పారెడినాకమే యగు భయంకరమౌ నిరయంబు చూడ మా
వార లెవారు లేని దిది స్వర్గమొ కాక రసాతలంబొకో?" 9

చ. అనునెడ దేవమానులు ప్రియంబున నొండొక దేవదూతతో
నని రిటు: "చూపు మీతనికి నందఱీ దమ్ముల బంధువర్గమున్
కనుఁగొనఁ గోరుచుండె నెది కావలె నన్నను దానిఁ జూపుఁ డం
చును సురనాథుఁ డాజ్ఞయిడె సొంపుగఁ గావున నట్లు చేయుమీ." 10

మ. అన నాతండు యుధిష్ఠిరుం గని ప్రియంబందన్ నిజభ్రాతలన్
గనుఁగోనై యని యాయుధిష్ఠిరుఁడు దుర్గంధంబుతో నిండి కే
శనికాయంబును నస్థిసంచయము మాంసవ్రాతకీటాకరం
బును భీతావహ మైన దారిఁ బడి కొంపోయెన్ గడున్ దవ్వుగన్. 11

ఆ. పరుష మగుచు మశకపరివృతమై శీత, చంచువులను వాయసములు మెలఁగు
దారిఁ బోవఁ బోవ దారుణంబుగఁ గ్రిఁగు, నూనెలట్లు నీరు కానబడఁగ. 12

ఆ. చూడ ముట్ట మిగులఁ బీడను గల్గింపఁ, బరగఁ జుట్టును నసిపత్రివనము
వైతరణి యనంగ వఱిలుభీకరనది, కానిపించె భయము కడలుకొనఁగ. 13

సీ. ఆచుట్టుపక్కల యాతనల్ కనుపావ, కర్మ్మలు కొల్లలుగాఁగ నుండ
గోలపెట్టుచునుండఁ గుయ్యో మొఱ్ఱో యని, యమయాతనలు సైఁపనట్టివారిఁ
గాంచి ధర్మ్మజుఁ డింకఁ గడుభీకరంబైన, దృశ్యంబు లెన్నియో తేటపడఁగ
నిది కూడ నౌనొకో బృందారకాధీన?, మీదుఃఖములఁ జూడ నెట్లు లోర్తు?

గీ. వెనుకకును బోదు నను ధర్మ్మవిదునిఁ జూచి, యచట యాతవలం బడునట్టివారు
"పరమపావన! నీమేనిపయియనిలము,సోఁక మాబాధ తఱుగఁగాఁ జొచ్చె నివు

గీ. సుఖమురుచి యిప్పు డిప్పుడే చూడఁగనుచు,నున్న వారము మాపయిఁ గన్న
నిల్చిపొమ్మిండె నతు లివే నీకుఁ గోటి, దయ వహింపుము మాపయి ధ

క. అనునార్తధ్వనులను విని, కని జాలి యపార మైనకారుణ్యంబున్
"నను నెఱుఁగనిండు మీలో,నను నెవరెవరో వచించి నాపయిఁ బ్రీ

మ. అనుమాటల్ విని "నేను గర్ణుఁడను" "నేనా! భీమసేనుండ" "న
ర్జునుఁడన్" "నే నకులుండ" "నే నతనికిన్ సొంపారుదున్ భార్యనై"
"నను మాన్యాత్మ్మలు దాపిదీ యనుచుఁ గానంగందు" రన్నన్ వినం
గని దుఃఖించెను ధర్మజుం డకట! మీకా యిందునుం దుర్దశల్? 17

ఉ. ఈనరకంబు మీ కెటుల నేర్పడియెన్ బహుపుణ్యవంతులై
దానము ధర్మముల్ జరపి దక్షిణ లిచ్చి కృతూత్కరంబునన్
మానితసత్యనిష్ఠులయి మన్నజనంబులు సర్వపాపదీ
క్షానిధి యీసు యోధనునికా? దివి సర్వసుఖంబు లక్కటా! 18

మ. కలయో మాయయొ మన్మనఃకలితదుఃఖభ్రాంతియో కర్మమో
చలనంబందిన బుద్ధివిభ్రమమొ యాశ్చర్యంబు నే నేమియున్
బలుకంజాలకయుంటి దేవపతి సంభావ్యుండు కాఁడా? మహా
త్మ్మలకున్ దోహియ? విజ్ఞతారహితుఁడా? దుష్టుండ? కష్టుండొకో? 19

క. అలుకం గని యిందునివయి, "తొలఁగి చనుము చాలు నిందరీదూతా! నే నిం
దులనే యుండెద నావా, రలతో నిఁక జాలు దేవరాజకృపాదుల్." 20

చ. అన విని దేవదూత చని యాయమరాధిపుతోడఁ జెప్పినన్
విని యతఁ డాత్మణంబున నె విశ్వహితైషుల దేవమానులన్
గొని చనుదెంచె ధర్మ్మఁడును గూరిమిపుత్త్రునిపై ననుగ్రహం
బున నట కేఁగుదెంచె వసువుల్ మఱి రుద్రులు వచ్చి రట్టులే. 21

గీ. గరుడగంధర్వభుజగలోకపసిద్ధు, లటులె సిద్ధులు సాధ్యులు నట్లె యక్ష
రాజులును గిన్నరుల్ మఱి రమ్యయశులు, వచ్చిరి స్తుతించి రాధర్మవరతనూజు. 22

చ. అమరవిభుండు పల్కె నిటు లంచితధర్మతనూజుతోడఁ "బు
ణ్యము కడుమూర్తిదాల్చిన దనన్ జెలువారెడునిన్ను స్వర్గలో
కమునకు గౌరవంబుగ సుఖంబుగఁ దోఁకొనిపోవ వచ్చినా
రము మముఁ జూడు మిందఱిను రమ్యయశోధన! వీడి కోపమున్. 23

క. నృపుఁడై నయాతఁ డెంతటి, సుపథమహోవర్తియైనఁ జూడకపోవం
డెపు డిట్టులు నరకంబును, గృప నీవిషయంబు చెప్పవే వేదంబుల్? 24

ఉ. పాపము పుణ్యమున్ గలిసి వర్తిలుచుండు మనుష్యులందు నా
పాప మెసంగు మర్త్యుల కపారము లౌనిరయంబు దుఃఖముల్
పాపము క్షీణమౌ ననుభవంబునఁ బిమ్మటఁ బుణ్యసౌఖ్యముల్
చేపడ స్వర్గమందున వసించుఁ జిరంబు నరుండు ప్రీతితో. 25

ఉ. సుంతయె పుణ్య మున్నసునుజుండు గడించును దొల్త స్వర్గ వి
శ్రాంతి సుఖంబు లాపయిని శాశ్వత మౌనరకంబునం బడున్
వంతలు దుస్థితుల్ పడసి పాపము సర్వము పోవుదాఁక న
త్యంతము తొల్త దుఃఖపడి యవ్యయసౌఖ్యము పుణ్యుఁ డందెడిన్. 26

గీ. అల్పకాలనరకము నీ కగుట వినుము, శాశ్వతానందకరి మగుస్వర్గ మగుట;
కల్గె కర్ణుఁడు నర్జునుఁ డాదియైన, వార లెల్లరు నింక దేవత లగుదురు. 27

ఉ. నీ వొనరించియున్న మహనీయము లైనకృతూత్కరంబుచేఁ
బావనలోకసౌఖ్యము లవారిగ నందఁగలాఁడ వింక సం
భావన నిన్ స్తుతింపఁగను వచ్చినసిద్ధుల సాధ్యులన్ మహా
భావుల వీరిఁ జూడు" మని వల్కఁగ మ్రొక్కె నతండు వారికిన్. 28

క. "ఆకాశగంగ యిదె సు, శ్లోకా! యవగాహనంబు సొంపుగఁ గను మిం
దాకాంక్ష దివ్యసుఖతతి, నీ కగు" నని యిందుఁడన్న నిమిషములోనన్. 29

ఉ. ధర్ముఁడుకూడ నాతనికిఁ దన్నెఱుఁగంగను జెప్పి "వత్స! నీ
ధర్మనితాంతనిష్ఠ దివిధంబుల నేను బరీక్ష చేసితిన్
నిర్మలబుద్ధివై మిగుల నెగ్గితి వెల్ల పరీక్షలందు స
త్కర్మము లాచరించితి వఖండముగా నినుఁ బోలఁ డెవ్వఁడున్. 30

గీ. కనఁగ రాజ్యాంతమున నరకంబు ధ్రువము, కాన నిందుఁడు నేనును గన్పడితిని
మదియుఁ గర్ణార్జునాదులయానరకము, మీ మొనర్చిన వెడమాయ మిగుల వినుము.

గీ. ఇందుఁడు వచించినట్లు వా రెల్లరు నిఁక, దివ్యలోకసుఖాళి సందీప్తు లైరి
చూడఁగందువు కనుమిఁక సురనదీపఁ, వాహసంవాహనంబు నృపాలవర్య!" 32

క. అనఁ బిమ్మట నందఱు నా, తని మున్నఁగఁజేసి రధికతాత్పర్యమునన్
వినుతాకాశపుగంగను, ననుపమమహనీయరూప మాతం డందెన్. 33

ఉ. మానుషదేహజంబు లగుమచ్చరమున్ పగ వైరభావమున్
దో నశియింప నుజ్జ్వలతనుం డయి యాతఁడు దేవభావసం
ధానముతోడఁ బావకువిధంబున నొప్పె సకల్మషుండునై
మేను కరంబు లొప్ప ననిమేషమహాస్థితి నాతఁ డందుటన్. 34

క. నరనారాయణరూప, స్థిరులయి దేదీప్యమాన దేహంబులతోఁ
బరగెడువారలఁ గాంచెను, నరు నర్జునుఁగా నెఱిఁగి మనంబునఁ బొంగెన్. 35

గీ. ద్వాదశాదిత్యులకుఁ బ్రక్కఁ దనరువానిఁ,గని త్రయోదశాదిత్యుండె యనఁగ నొప్పుఁ
గర్ణుఁ గనుఁగొని యానందకలితుఁ డయ్యెఁ, గనె మరుద్గణమధ్య భీముని మహాత్మ్ము.

గీ. అశ్వినీదేవతలయి యత్యంతకాంతి, నలువారలఁ గవలను నరసి పొంగెఁ;
గన మహాలక్ష్మి ద్రౌపదిగను జనించి, పొలిచి యున్న కాంతను గాంచి పొంగిపోయె.

గీ. వరగుపంచగంధర్వుల వరుసఁ జూపి, వీరె ద్రౌపదిపుత్త్రులై వెలసి రనుచుఁ
జూప నిందుఁడు కనె ధర్మజుఁడు ప్రియముగ, మిగుల నాశ్చర్యమును జిఱునగవు గనుచు.

గీ. తనరు ధృతరాష్ట్రుఁ డన్నగంధర్వుఁ డితఁడె,పుట్టె ధృతరాష్ట్రుఁడై నేఁడు పొందెఁ బూర్వ
తనువు స్థానము నని చూపెఁ దక్కినట్టి, వారి నెల్లరి నట్లె చూవం దొడంగె. 39

గీ. చందురినంశను జన్మించి సముచితగతిఁ, జందురిఁ జేరిన యభిమన్యు సంతసమునఁ
బూడు మని చూపె నింద్రుండు చూపెఁ బొండు, రాజుఁ గుంతి మాద్రులఁగూడురమ్యయశుని.

గీ. చూడు వసువులపక్క భీష్ముని మహాత్ము, దేవగురుపక్క ద్రోణు నిట్లే వరిష్ఠు
లైనవారల నెల్లరఁ గానఁ బఱిచి, చెప్పె ధర్మజునకు దేవశేఖరుండు. 41

సీ. వరమరహస్యంబు పరికింపఁ బిద్యుమ్నుఁ, డయ్యె లీనంబు మహాత్ముఁడైన
యట్టిసనత్కుమారాఖ్యమునీందురినం; దందెఁ గుబేరలోకానుభవము
ధృతరాష్ట్రుఁడును సతి; యిందురిభవనమునఁ, బత్నులతో నిల్చెఁ బొండురాజు
మహితచందురిని నభిమన్యుండు కలిసెను, సురగురు ద్రోణుఁడు చొచ్చెఁ బీతి

గీ. ద్వాపరం బయి వెలసె గాంధారరాజు, కలిసె దుర్యోధనుండును గలిని తుదకు
నతనితమ్ములు యాతుధానాళిఁ గలిసి, రధికనారకదుఃఖంబు లనుభవించి. 42

గీ. సూర్యుఁ గర్ణుఁడు చేరె వసువుల భీష్ముఁ, డందె లీనత; విశ్వదేవాళిఁ గలిసి
రావిరాటుండు మున్నగు నట్టివారు, హుతవహుఁ గని ధృష్టద్యుమ్నుఁ డొందె లయము.

గీ. ధర్మజుని దేహమును జొచ్చి తనరియున్న, విదురుఁడు నతండు ధర్మునిహృదయమునను
జొచ్చిరి బలరాముండును సొంపలరఁగఁ, గలిసెను ననంతుమూర్తిని నలఘుగతిని.

గీ. వృష్ణిభోజాంధకులు చేరిరి ప్రియ మెసఁగ, గుహ్యకగణంబు; కృష్ణునికోమలాంగు
లైరి యచ్చరలేమ లాహ్లాదమెసఁగఁ, జేరి నారాయణునుపాంతచారిణు లయి. 45

గీ. రుక్మిణీదేవి లక్ష్మిఁ జేరుకొని విష్ణు, సన్నిధిన్ నిల్చెఁ దక్కిన సతులు కృష్ణు
మహిషులును జేరి రామహామాన్యయందు, నామియంశజలే వార లగుటకతన. 46

గీ. అట్లె రణమరణంబుఁ గన్నట్టివార, లితరు లందిరి దేవతాతతిని రాక్ష
సావళిని యక్షగుహ్యకపావనులను, మఱియు గంధర్వులను గడు మహిమ మెఱయ.

—: ఫ ల శ్రు తి :—

క. కురుపాండవవిషయిక మగు, పరమపవిత్రేతిహాసవర్యము శుభసం
భరితము ముక్తిప్రదమును, సరస ముదాత్తంబు వ్యాససంయమికృతమున్. 48

క. నలువిధములపురుషార్థం, బులఁగూరిచి యింతపూర్ణముగ స్పష్టముగా
సలలితరసబంధురముగ, వెలువడినపురాణ మేది విశ్వమునందున్ ? 49

గీ. ధర్మమైనను లౌక్యవిధానమైనఁ, దత్త్వమైనను నీతిబోధంబైయైన
సరసశృంగారమైన సుందరపవిత్ర, భారతమున లేనిదె లేదు వసుధ నెందు. 50

గీ. శాశ్వతయశంబు నిహవరసంపదలును, ముక్తిఁ బడయంగఁ గోరినపురుషవరులు
పరమపావనభారతనిరుపమాన,మధురపీయూషరుచులను మరగవలయు. 51

ఆ. రసికుఁడైనవాఁడు రమ్యభారతమునే, చదువుఁ జదువు మరలఁ జదువుఁ జదువు
వీనులార మరల వినువినువినువినువాయువాయుమరలవాయువాయు. 52

ఆ. భారతంబు చదువ భారతంబును విన్న, భారతంబు వాయుభాగ్య మందఁ
దత్క్షణంబు మిగుల దగ్ధంబు కానట్టి, పాపసంచయంబె వసుధ లేదు. 53

ఆ. భారతంబువలనఁ బడయ లేనిశుభంబె, యిందు నందు మఱియు నెందు లేదు
భారతంబువలనఁ బడయఁ జాలనిముక్తి, లేన లేదు లేదు లేన లేదు. 54

చ. పరమపవిత్రభారతము భాసిలు నంచిత మౌ జయాఖ్యతో
దురితలతాలవిత్రమయి దుర్భరకష్టనికృష్టతాపసం
హరణజలాబ్ధియై దశదిశాంధతమఃపటలంబుఁ జీల్చునుం
దరరవితేజమై శతవిధంబులఁ గూర్చుచు జన్మధన్యతల్. 55

ఉ. భారతసంహితాంతరవిభాసితభావము వాసుదేవవి
స్తారపవిత్రపాదజలజస్థితసర్వశరణ్య భావమౌ
పారవిహీనసంసరణవార్ధిఁ దరింపఁగ భవ్యమోక్షవి
స్ఫారత సవ్యయత్వమున వర్తిలుచే పరమాత్మభావనన్. 56

—: భారత కథా కథనము :—

సీ. లోమహర్షణుఁ డను నామధేయుండును, సాత్యవతేయ శిష్యవరుఁడు
పండితాగ్రణి సూతవర్యునిపుత్త్రుండు, నుగ్రశ్రవుం డనునుత్తమకథ
కుఁడు శ్రద్ధ విని దీని గురుతరం బగువ్యాస, కరుణాకటాక్షసంభరితుఁ డగుట
నై మిశారణ్యపుణ్యక్షేత్రమున శౌన, కాది మహర్షు లత్యంతదీక్ష

గీ. ద్వాదశాబ్దంబు లొనరించు భవ్యసత్ర, యాగమున కేఁగ వారును నాదరించి
యఖిలపాపఘ్నమును సర్వసుఖకరంబు, హృద్య మగుకథఁ గోరఁగా నీతఁ డనియె.

ఆ. "భారతంబుకంటెఁ బరమపావనమును, హృద్యము సరసంబు నెందు లేదు
పలుక భారతంబె పలుకంగ వలయును, విన్న భారతంబె వినవలయును. 58

సీ. సత్యదర్శి మునీంద్రసార్వభౌముఁడు భవ్య, సకలవిజ్ఞానసంస్తవమనీషి
విధినిషేధవివేకవిపులసముద్రుండు, సర్వజ్ఞుఁ డాత్మజ్ఞు చక్రవర్తి
శౌచశాంతిదయాపరిశస్తుండు నిందియ, సర్వనిగ్రహుఁడును సాంఖ్యవిదుఁడు
యోగివరేణ్యుం డయోగ్యనిరాసక, పరిధితుండు సర్వపరిపంచవిదుఁడు

గీ. పరమధర్మోపదేష్ట యపారబోధ, మయుఁడు వాగమృతజలాబ్ధి మహితనిత్య
వస్తువేది వేదమయుఁడు పరమహంస, వ్యాసభగవానుఁడు త్రిలోకవంద్యగుణుఁడు.

సీ. ధన్యాతిధన్యవేదవ్యాసభగవానుఁ, డష్టాదశపురాణ సృష్టవంబు
నీతిధర్మాదికనిఖలశాస్త్రార్థముల్, తనరారునఖిల మీతత్త్వములును
ఆచతుర్వేదవేదాంతార్థసంచయ, మాచతుర్వ్యూహవర్ణానుబంధ
బంధురసత్కథావర మేతిహాసంబు, లాచతుర్యుగమహీపాళికథలు

గీ. పరమవర్ణాశ్రమాచారపద్ధతములు, దేవదేవేంద్రపద్మజభూవరేణ్య
భూసురార్చితశ్రీకృష్ణపుణ్యకథలు, భరతవీరవరేణ్యులవైభవంబు. 60

క. తనవాగ్దర్పణమునఁ గడుఁ, గనిపింపఁగ భాసమానగతి స్పష్టముగా
వినుతింప శతవిధంబులఁ, గనువారును విన్నవారు కలకాలంబున్. 61

సీ. ధార్మికవరులు ధర్మశాస్త్రం బని, వేదాంత మని తత్త్వవిజ్ఞనంబు
నీతిజ్ఞవర్యులు నీతిశాస్త్రం బని, కవివర్య లుత్తమకావ్య మనియు
లక్షణంబుల కెల్ల లక్ష్యమహాగ్రంథ, మని లక్ష్యలక్షణఘనవిదులును
ఇతిహాసికవర్య లత్యంతము మహేతి, హాసం బటంచు మహాపురాణ

గీ. విదులు పరికించి మిగుల వివిధపురాణ, సముదయం బని ముక్తి శాస్త్రం బటంచుఁ
బల్కఁగ ముముక్షులోకము బహుముఖముల, భువనహితముగ భారతమును రచించె. 62

క. పరమపవిత్రపరాశర, వరమునితనయుండు భువనవంద్యుండును శ్రీ
హరిసన్నిభుండు లోకో, ద్ధరణకు భారతము వ్రాసెఁదత్త్వజ్ఞుండై. 63

సీ. భారతంబున నూఱుపర్వముల్ విలసిల్లుఁ, 1 పౌష్య 2 పౌలోమ పర్వద్వయంబు
3 నాస్తిక 4 మాదివంశావతారము 5 సంభవము 6 జతుగృహదాహపర్వ మవల
7 హైడింబ 8 బకవధ లల 9 చైత్రరథము 10 పాంచాలీస్వయంవర 11 సద్వివాహ
మును బయి 12 విదురాగమన 13 మర్ధరాజ్యలాభము 14 తీర్థయాత్ర 15 సుభద్రతోడి

గీ. యర్జునునిపెండ్లియు 16 హరణహారిక పయి, 17 ఖాండవదహనము 18 మయునాగమనము 19 సభ
20 మంత్రమును 21 జరాసంధునిమరణముఁ బయి, 22 దిగ్విజయ 23 రాజసూయప్రదీక్ష మఱియు.

సీ. 24అర్ఘ్యాభిహరణంబు నాకారణమునను, 25శిశుపాలవధ 26ద్యూతచేష్ట పిదప
నరయ 27ననుద్యూత 28మారణ్య 29కిమ్మీర, వధ 30లిందకీలమ్ముపయి గమనము
31కైరాతవర్ణము 32ఘనధర్మజునితీర్థ,యాత్ర 33జటాసురహరణము పయి
34యక్షయుద్ధంబును 35నాజగరంబును, 36పూతమార్కండేయమునికథయును

గీ. 37ద్రౌపదీసత్యభామల ధన్యగోష్ఠి, 38ఘోషయాత్ర 39సుయోధనుభీషణమగు
దీక్ష బ్రాయోపవేశంబు 40దివ్యమైన, వీహియునుదోర్ణికథ 41ద్రౌపదీహరణము.

గీ. 42అమలకుండలహరణము 43నారణేయ, పర్వము 44విరాటపర్వము 45పాపకీచ
కాధమవధయుఁ బిదప 46గోగ్రహణకథయు, 47నుత్తరావివాహశుభమహోత్తమకథ.

సీ. 48సదమలోద్యోగంబు 49సంజయయానంబు, 50కురువృద్ధ కన్నజాగరణము పయి
51సానత్సుజాతము 52యానసంధియుఁ 53గృష్ణ,యానంబు 54సైన్యనిర్యాత్ర 55యాయు
లూకాభిగమనంబు 56లోకవీరులయందు, సమరథాతిరథులసంఖ్య గనుట
57కర్ణభీష్మవివాదగాథ 58యంబకథ 59జం,బూషండగాథయు 60భూమికథయు

గీ. 61భీష్మునభిషేకపర్వము 62విశ్వసంస్తు, తభగవద్గీత 63మతియు శాంతనవుపాటు
64సరగ ద్రోణాభిషేక 65సంశప్తకవధ, 66లంత నభిమన్యువధ తదనంతరంబు. 67

సీ. 67ఘోరప్రతిజ్ఞయుఁ 68కౌరజయద్రథ,వధయు 69ఘటోత్కచవధయు 70ద్రోణ
వధయు 71నారాయణబాణప్రయోగంబు, 72కర్ణవధయు 73శల్యగాథ 74హ్రదము
దరియుట పిదప 75గదాయుద్ధమును వర, 76సారస్వతంబును 77సౌప్తికమును
78ఐషీకమును మఱి 79యంబుప్రదానంబు, 80స్త్రీపర్వమును 81శ్రాద్ధసేవ మఱియు

గీ. 82రాజ్యపట్టాభిషేక 83చార్వాకనిగ్ర,హంబులు 84గృహవిభాగంబు 85లవల శాంతి
86రాజధర్మములును 87నాపదలను ధర్మ,ములును 88మోక్షధర్మంబుఁ బొలుచు మిగుల.

గీ. 89ఆనుశాసనికంబును 90నాపగేయ, స్వర్గయాత్రయు 91హయమేధసవనము 92నను
గీత 93యాశ్రమవాసంబు 94ఖ్యాతపుత్ర, దర్శనంబును 95నారదాద్యములరాక.

గీ. 96మూసలము 97మహాప్రస్థానమహితపర్వ,మవలఁ 98గలుగుస్వర్గారోహణాఖ్య నొప్పు
పర్వమును 99హరివంశంబు 100భావిఁ దెలుపు,నది భవిష్యపర్వంబు నొప్పిదముఁ గూర్చు.

గీ. వీనియందున ముఖ్య మీవానిని గొని, పదియు నెన్మిదిపర్వముల్ పరగఁజేసి
రివలివారు సంక్షేపించి హితకరముగ, నవియె యిప్పుడు వాడుక నలరుచుండు. 71

సీ. అమితంబు లైనయాఖ్యానముల్ శాఖలై, వేదార్థసార మన్ వెలుఁగునీడ
లలరంగఁ గడుఁ బురుషార్థంబు లనుసువా, సనఁ గలపువ్వులు వినుతికెక్క
నానాగుణంబుల నానావిధంబులఁ, గృష్ణార్జునోదాత్తకృషిఫలములు
నిహవరసుఖముల నెన్నేని యొసఁగంగ, ద్వైపాయనోద్యానధరణియందు

గీ. భారతం బనుమహనీయపారిజాత, వృక్ష మలరారె లోకముముక్షువులకు
రసికకవులకు భక్తులౌపర్జిలకు బహు, ముఖశుభంబు లొసంగుచుఁ బూర్ణముగను.

ఉ. భారతభవ్యసౌధమును వ్యాసమహాకవి జ్ఞానశిల్పియై
సారరసంబు సౌరభము శాంతి విలాసము సర్వశోభలున్
కూరిచి కూర్చె లోకములకున్ బ్రియం బరుదెంచినన్ శుభా
కారము మాఱి దించుకయుఁ గల్గదు చెక్కుచెదర్పు దీనికిన్. 73

ఉ. ఈమహనీయభారతము నెల్లెడఁ జెప్పఁగ దేవలోకమం
దామహనీయు నారదమహర్షిని దేవలుఁ డన్న వాని ని
ష్టే మహితంబుగాఁ బలుక నేర్పఱిచెన్ బితృలోకమందు శో
భామతిమంతు శ్రీశుకునిఁ బంపెను రాక్షసయక్షలోకముల్. 74

గీ. గరుడగంధర్వులకు బోధపఱుప దీని, నాగలోకమున సుమంతు యోగభూమి
భరతధాత్రిని వచియింపఁ బంపె శిష్య, మునివరేణ్యు వైశంపాయనుని మహాత్ము.

గీ. అతఁడు చెప్పఁగ నే వింటిఁ గృతయుగమున, దేవదానవరణమట్లు లావిధమునఁ
దేత శ్రీరామరావణఖ్యాతరణము, గతిని గురుపాండవరణంబు కలిగె మిగుల. 76

గీ. ద్వాపరాంతంబునందునఁ బదునెనిమిది, దినము లయ్యెను యుద్ధంబు దీనిలోనఁ
బదిదినంబులు భీష్ముఁడు పంచదివస, ములు గురుం డగుద్రోణుండు పోరినారు. 77

గీ. రెండుదినములు పోరెఁ గర్ణుండు శల్యుఁ, డొక్కపూటఁ గదారణ మొక్కపూటఁ
జరగె నక్షౌహిణులు పాండుసంతతికిని, నేడు పదునొకండును కౌరవేశ్వరునకు. 78

గీ. సైన్యసంచయ మీరుహాసంగరంబు, నాశమంతకపంచక మల్లలాడు
నట్లు జరగెను, భృగురాముఁ డాహవమున,శత్రిరాజులఁ జంపి వింశతిపయి మఱి. 79

క. ఒకమాఱు వారిరక్తము, నొకయైదుసుడుంగు లచట నొప్పఁగఁ జేసెన్
వికలత యెఱుఁగక జనకుని, కకటా! తర్పణము లిచ్చె నాయసత్రిమునన్. 80

క. దానశమ మండె నాతఁడు, కానశమంతము లనంగఁ గనె నవి ఖ్యాతిన్
సేనకు నక్షౌహిణి యను, నానామము కలుగు హేతు వది కనుఁగొనఁగన్. 81

చ. ఇరువదియొక్కవేయి పయి నెన్మిదివందలడెబ్బదైనసుం
దరరథముల్ కరుల్ పరఁగఁ దాదృశసంఖ్యను బై హయంబు లి
ట్లురువదియైదువేలు పయి నాఱు శతంబులు లక్షవేలు పై
బరగుచు వేలుతొమ్మిదియు వందలుమూఁడును నేఁబదుండ్రినా. 82

ఆ. భటులు కూడు సైన్యవాహిని నందు ర,క్షౌహిణి యన నిట్టి వలరి పదియు
నెన్మిది యనిసేయ నెసఁగెఁ గురుక్షేత్ర, మని శమంతపంచకాఖ్యను గని. 83

క. కురుపాండవేయసోదర, వరమరణం బగుట నిదియుఁ బావన మయ్యెన్
కర మిట జనమేజయభూ, వరుఁ డతిశయదీర్ఘసత్త్రివర మొనరించెన్. 84

గీ. సరమ యను దేవశునిపుత్త్రివరుఁడు సార,మేయుఁ డనువాఁడు తిరుగంగ నాయుపాంత
మందు జనమేజయునితమ్ము లప్పుడు శ్రుత, సేనభీమసేనులు నుగ్రసేనుఁడు కని. 85

ఆ. చావఁగొట్ట నతఁడు జననియొద్దకు నేఁగి, మొఱ్ఱిపెట్ట నామె ముద్దుఁగొడుకుఁ
గొని చని కని నృపునిజనమేజయుని కెల్లఁ, జెప్పి పలికెఁ గోపచిత్తవృత్తి. 86

ఆ. "ఒడలికొఱ్ఱివ్వుచేత యుక్త మయుక్త మున్, బుద్ధిలేక సాధుపురుషులకును
పేదవారలకును బీడ గావించుదు, ర్మతుల కగు నిరంతరంబు భయము." 87

క. అని యంతర్హితమయ్యెను, దనయునితోఁ జూచె దాని ధరణీపతి యూ
వెనుకన్ క్రతుపూర్తిని నా, జనపతి నగరంబు సొచ్చి చనఁజన దినముల్. 88

ఉ. దేవశునీవచస్సులకుఁ దీవ్రభయంబును గాంచి యాత్మలో
భావనచేసి శాంతికము పౌష్టికమున్ గ్రియ లెల్లఁ జేయ భూ
దేవుఁ బురోహితుం గొని సుధీమణి యాతఁడు చెప్పినట్లు శాం
త్యావహయజ్ఞయాగములు దానచయంబు లొనర్చె నెన్నియో. 89

క. సోమశ్రీవుఁడసు నుత్తమ, నామపురోహితునివీక్షణంబున సౌఖ్య
శ్రీమహితుఁడు జనమేజయుఁ, డీమహిఁ బాలించుచుండె నెలమి తలిర్పన్. 90

-: పౌష్యరాజకథ : ఉదంకుఁడు జనమేజయుని సర్పయాగముచేయు మని ప్రేరేపించుట :-

ఉ. వచ్చె నుదంకుఁ డన్నమునివర్యుఁ డొకానొకనాఁడు వచ్చి యే
పొచ్చెము లేసిరాజునకు బోధయొనర్చెను సర్పయాగమున్
ముచ్చట మీఱఁ జేయు మని పూర్వము తక్షకుఁ డన్నవాఁడు తాఁ
దెచ్చెడికుండలంబుల నదృశ్యముగా హరియించి యుండుటన్. 91

చ. గురుకులమం దుదంకమని కోరి యొనర్చి సపర్య లెల్ల స
ద్గురులకు నేర్చి శాస్త్రములు కోవిదుఁడై కని జ్ఞానసంపదన్
గురుసతికోర్కి తీర్చి తనకుం గలభక్తిని జూపఁ బౌష్యుఁ డన్
వరనృపుదేవిఁ జేరి గురుపత్నికిఁ గోరెను గుండలంబులన్. 92

ఉ. ఆమె యొసంగి వాని కవి "యార్యమహాశయ! తక్షకుం డనం
బాము హరింపఁ గోరు నివి పాపము మాయయు వాని సొమ్మొక
న్యాభ్రమి నినుం గొనున్ మిగుల శ్రద్ధగ వీనిని దీసికొంచు నో
భూమిసురా! చనంజనును" బొమ్మనఁ బౌష్యుఁడు "విప్రసత్తమా! 93

క. విందారగించి మాయిం, టుం దదనంతరము పోవుటయె హిత మన్నన్
"సందేహమేల? యట్లే, పొందుగఁ గుడిచెద" నటంచు భోజనవేళన్. 94

మ. కని కేశంబును నన్నమందు ముని యుగ్రంబైనకోపంబుతోఁ
"గను మంధత్వ" మటంచు శాపమిడినన్ "గానిమ్ము నీ వోమునీ!
యనపత్యత్వము నందు" మంచుఁ బ్రతిశాపాగ్నిన్ బయిన్వైవఁగా
"జనపాలా! తొలఁగింపు శాప" మని యాసన్మాని ప్రార్థింపఁగన్. 95

క. పలికెను బౌష్యుఁ డుదంకుని, సలలిత మగుమోముఁ జూచి "సంయమివర్యా!
పలుకు భవత్కులజులకును, గులిశసమం బగును గతినఘోరతలందున్. 96

క. నెమ్మది యున్ననొ నవనీ, తమ్మును నుమపేశలత్వతాదృశ్యమునునొ
నిమ్మహి నృపులకు వ్యతిరే, కమ్మది శాపంబు త్రిప్పఁగాఁ జాలఁ గృపన్. 97

క. నీ విచ్చినశాపంబును, దేవా! కిమ్మఱుపు" మన్న ధీనిధి యతఁ "డో
భూవర! శాపవిముక్తిని, నీ వందుదు వచిర" మనుచు నెమ్మది నేఁగెన్. 98

ఉ. పోవు చుదంకుఁ డొక్కనదిపొంత శుచిస్థలమందు నుంచి త
త్పావనకుండలద్వయిని వార్చుచు నుండఁగ సంధ్య నగ్నవే
షావిలుఁ డైనతక్షకుఁడు నాయుగమున్ త్వరలో హరించి పో
బోవ నుదంకుఁ డాతనిని బొందుగఁ బట్టుకొనన్ క్షణంబులో. 99

గీ. నగ్నవేషము విడిచి రత్నమయకుండ, లద్వ్యయంబును విడువక లాలసుఁడయి
తక్షకుండయి యేఁగెఁ బాతాళమునకు, భూవివర మార్గమునఁ జూడ భూసురుండు.

క. ఉరగజగంబున కరిగెను, సురుచిరమునిచంద్రుఁ డెల్లఁ జూచి యొనర్చెన్
వరనాగలోకనాయక, వరులకు భయభక్తియుక్తి భవ్యస్తుతులన్. 101

క. కొని వచ్చి యిచ్చె భక్తిని, మునివరునకుఁ గుండలములు మునివర్యుండున్
కొని యేఁగి యిచ్చి గురుసతి, కిని నీఁగెను గురుఋణంబు కృతకృత్యతకున్. 102

క. అట్టియుదంకమహాముని, గట్టిగఁ బ్రేఁచె రాజకంఠీరవునా
కట్టిడి సర్పకులముఁ దుది, ముట్టింపఁగ మునులకైనఁ బోవునె యలుకల్? 103

ఉ. "నా కపకార మాయహి యొనర్చుట మాట యటుండనిమ్ము సు
శ్లోక మహాకృతువ్రజవిలోలుని సంతతదానధర్మదీ
క్షాకమనీయశీలుని జగత్ప్రథితున్ భరతాన్వయాయర
క్షాకరునిన్ బరీక్షితుఁ బ్రశస్తు భవజ్జనకున్ వధింపఁడే? 104

ఉ. ఒక్కఁ డొనర్ప దోష మిటు లొప్పునె తత్కులనాశనంబు నే
నిక్కడఁ జేయు టంచు నన కేలన యెక్కడఁ జూచినన్ గటా!
యెక్కఁడె హేతువౌఁగద! బహుప్రజ సర్వవినాశమందఁగాఁ
బెక్కులు పల్క లేల జరపింపుము తప్పక సర్పయాగమున్." 105

క. అన విని యడిగిరి సూతుని, మునిజనులు "వచింపు నాగముఖ్యులు మడియన్
జనమేజయుయాగంబునఁ, గనఁగాఁ గారణము మాకుఁ గరుణ" నటన్నన్. 106

ఆ. "నాగమాతశాపమౌఁ గారణంబు స, ర్పంబు లగ్నిఁ బడఁగ రాజమౌళి
పరగఁజేయుక్రతువు వారించె నాస్తికుఁ,డనుమునీందుఁ డదియు వినుఁడు మీరు.

-: పౌ లో మ క థ :-

గీ. భృగుసతి పులోమ గర్భిణి యింటనుండి, యగ్ని సంధించుచుండె నాయవసరమున
నామెభర్త గృహంబున లేమి యొక్క, రాక్షసుండు పులోముండు రయ మెసంగ,

ఆ. వచ్చి యగ్ని నడిగె "వచియింపుము పులోమ, యెచటఁ గల" దటన్న "నిచట నిదియె"
యని యతండు చూప నామె నారాక్షసుఁ, డవహరించి పాఱె నవల వేగ. 109

గీ. ఆమెగర్భంబునుండి మహోత్కుఁడైన, చ్యవనుఁడు చ్యుతుండునై పడె శతరవిప్ర
కాశమానతఁ దత్క్షణంతి కడు దహించె, నిలువునన్ నీఱుగాఁ బులోము లఘుబుద్ధి.

చ. భృగుకులవర్ధనుం గొడుకుఁ బ్రీతిమెయిం గొని యాపులోమ చె
న్నగుతమయాశ్రమంబు దరియంగని చూచెను మున్ను తన్ను దు
ష్టగుణనిధానుఁ డౌనసుర సత్వరముం గొనిపోవువేళఁ గ
న్నుఁగవను బాఱునశ్రువులు నూతనమౌ నది గాఁగఁ బాఱుటల్. 111

గీ. దానికి వధూసర యనంగఁ దనరెఁ బేరు, భృగుమహర్షి యే తెంచి తా నింతలోన
జరిగిన దెఱింగి తనభార్య నెఱుఁగఁజెప్పి, నట్టియగ్నిని శపియించె నలుకమెయిని. 112

గీ. "సర్వభక్షకుఁడవు కమ్ము శాశ్వత"మని, యగ్నికోపింప కనియె మహామునిఁ గని
"యందనోవ కసత్యదోషాఘ మేను, సత్యము వచింప ధర్మమా శాపమిడఁగ? 113

క. తిట్టినఁ గొట్టిన మొట్టిన, నెట్టి విధంబునను విప్ర లెవ్వఁడు పూజ్యుల్
తొట్టి యెనరింప నెగ్గును, కట్టఁడి వారలకుఁ గాంచుఁ గడు నిరయంబునన్. 114

గీ. శక్తి యున్నను నేఁ బ్రతిశాప మీయ", నని చనియెఁ గాని యువశాంతి నందకాతఁ
డతని తేజోమయం బగునట్టిరూప, మునుపరంహరించుకొనిన మునులు భీతి. 115

గీ. బ్రహ్మకడ కేగి చెప్పిరి బ్రహ్మ వచ్చి, వర మొసంగెను వహ్నికిఁ "బరమపూజ్య
తయె ఘటిల్లును నీ కెట్టితరుణములను", నని యతం డూఱడిల్లెను మునులు మెచ్చ.

క. కలిగె సుకన్యాచ్యవనుల, కలఘుయశుం డైనపరిమతి యతనికిఁ గనియెన్
విలసిలి ఘృతాచి యచ్చర,సలలితగుణుఁ డైనరురునిఁ జక్కనివానిన్. 117

గీ. ధన్యవిశ్వావసుండు గంధర్వరాజు,మేనకం గూడి పుట్టించె మిగుల మిగుల
సుందరంబైనచక్కనిచుక్క నొకతె,స్థూలకేశమహాముని చూచి పెంచె. 118

క. ఆకన్నియ పరిమదాజన,లోకమునన్ మిన్నయగుట లోకఖ్యాతిన్
గైకొనెఁ బరిమద్వారాఖ్యను,నాకన్నియ వలచె రురుఁడు నతిశయభంగిన్. 119

ఆ ఆమె రురుని వలచె; నట్లుండ నొకనాఁడు,పాము కఱచి యామె వాలె నేల
దుఃఖజలధి మునిఁగెఁ దోడ్తోడ లోకంబు,బంధుజనులమాట పలుకవలెనె? 120

చ. రురుఁ డొనరించుచున్ మిగుల రోదనమున్ సురలోకవాసులన్
పరమమునీంద్రులన్ సపరివారము గోరెను బోవఁగాఁ బరి
ద్వర; నొకదేవదూత పరియతన్ బలికెన్ "భృగువంశ్యవర్య! యె
వ్వరితర మయ్య! యీమెను గృపామతిఁ బోవఁగఁ గాని చెప్పెదన్. 121

క. నీయాయువునం దర్ధం,బీయమ కొసఁగినను బ్రతుకు నీమె"యనంగా
నాయువునం దర్ధము రురుఁ,డాయమ కీయంగ లేచె నామె పరియముగన్. 122

చ. పరిణయమయ్యె నారురుఁడు భామిని యైనపరిమద్వరన్ నిరం
తర మనుకూలభావములఁ దత్పరతన్ గని రెల్ల భోగముల్
సరసను భార్యయున్నఁ దొలిసర్పముపైఁ గడుఁ గోపమూని యా
రురుఁడు వధింపఁగాఁ దొడఁగె రోషమునన్ గనఁబడ్డసర్పమున్. 123

చ. కని యొకడుండుభంబు నతగాఁడు వధింపఁగఁబోవఁ జిత్రమౌ
ముని యయి తోఁచె సర్ప మిటు పూర్వచరిత్రను జెప్పఁజొచ్చె "నే
మునిని సహస్రపాదుఁడను మున్ బరిహాసముకోసమై తృణం
బును గడుఁ బేని పాముగను బొందుగ వైచితి నొక్కమానిపై. 124

గీ. అదరిపడి యాతఁ డత్యంత మలుకఁ జెంది, నిర్విషభుజంగమంబవై నిలువు మనుచు
శాపమిచ్చెను నే వాని చరణములను, బడి క్షమింపఁగఁ గోర నీపగిదిఁ బలికె.

గీ. "శాపమును గ్రిమ్మరింపఁగా శక్తి లేదు, శాపమోక్షంబు చెప్పఁగాఁ జాలుదు విను
భృగుకులపవిత్రుఁ డైనమునీశ్వరుండు, రురుని గని పొందఁగలవు నీరూప"మనియె.

క. ఇది నాసంగతి యగుఁ జె, ప్పెద విను మొకమాట పరమవిప్రునితోనే
యుదయించును జ్ఞానము దయ, సదమలశాంతియును భూతసర్వసమతియున్. 127

క. ధరణీదేవు లహింసా, పరులు కనంజాల రెట్టివట్టుల హింసన్
పరమపవిత్రభృగూత్తమ, సురుచిరవంశ్యుఁడవు కరుణచూపు మహాలపై. 128

క. పరమపవిత్రిబార్హ్మణ, వరుఁ డగునాస్తికమునియె వారించెను మున్
ధరణీపతి జనమేజయ, నరపాలుని సర్పయాగనయసర్పచ్ఛృతిన్. 129

క. అని రురుని సర్పహింసా, మనమును మార్పంగఁగనియె మహనీయుం డా
మునిచంద్రిఁ” డన్న నాస్తి, కునిచరితము చెప్పుమనియెఁ గులపతి సూతున్. 130

-: ఆ స్తి క క థ :-

మ. ఘనిమౌనివ్రిజ శేఖరుం డగుజర త్కారుండు సంసారమ
న్నను వ్యామోహము కాంచ కించుకయు మానంబున్ విరాగంబు ని
ష్ఠను నిత్యంబు తపంబుఁ బూని కడపున్ సత్యవ్రితాత్ముండు వా
నిని బ్రోరేఁచిరి పెండ్లియాడ విబుధుల్ తీర్పన్ బిత్యాణం బిఁకన్. 131

క. పితరులబుణమును దీర్పని, సుతుఁ డేలని యతఁడు తలఁచెఁ జొరఁగ గృహస్థా
శ్రితపావనాశ్రిమంబును, సతికొఱకై వెదకఁదొడఁగెఁ జాలినదానిన్. 132

గీ. చిక్కి శల్యావశిష్టతఁ జిరతపమున, వార్ధకం బెవ్వడో వయిఁబడియె యుండెఁ
దల సమస్తము నరసె నాతండు “పెండ్లి,కూఁతు నెవ రిత్తురో తనకున్ సమాన.

క. తనపేరే తనపేరుగఁ, గనునది” యని వెదకుచుండఁగా నీవిషయం
బును వినెను జరత్కారువు,ననుజుఁడు వాసుకి కరంబు నానందమునన్. 133

ఆ. “పెద్దవయసు వచ్చెఁ బెండ్లి కాలేదు మా, చెల్లి కనుచు నేను జింత మునుఁగ
పెద్దవయసు కల్గు వరుఁడు కోరుచు నుంట, వధువు నింక నాకు వలయు నేమి?” 134

క. అని కొనిపోయెను జెల్లిని, మునిపాలికి నతఁడు చాల ముదముం గని యా
మెను బెండ్లియాడి గర్భం,బును నిలిపెను పిదప నేఁగెఁ బొలఁతి విడుచుచున్. 135

ఆ. ఆమెకన్నకొడుకె యాస్తికుఁ డనువాఁడు, చ్యవనుకొడుకు వ్రిమతిసరస నుండి
చదివె నెల్ల వేదశాస్త్రంబులును జాల, సాత్త్వికుండు పరమశాంతమతియు. 136

-: ప రీ క్షి త్తు శా ప క థ :-

చ. పెరుగుచునుండె నాతఁ డతివిశ్రితియై యొనరించుచున్ దపం
బరుదుగ; రాజ్యమేలెడు మహాధర యెల్లఁ బరీక్షితుండు సుం
దరవరధర్మనిష్ఠను సదా ముదమందఁ బ్రిజాళియెల్ల న
బ్బురముగ వేఁటలాడి వనమున్ గడుమధ్యను జొచ్చి యాతఁడున్. 137

గీ. పెక్కుమృగములఁ జంపి తా నొక్కనాఁడు, ధరణిపతి వేఁటుతప్పినవరమృగంబు
వెంటఁ బాఱిన నడవిలో విశ్రితుఁ డగు, నాశమీకమహాముని యాశ్రిమంబు. 138

గీ.. చొచ్చి మౌనవ్రతంబున హెచ్చుతపము, చేయుచుండెడిమునితోడ "నోయి మౌని!
వేఁటువడి నాదుశరమున విహ్వలతను, బాటివచ్చినమృగ మది చేరె నెందు ?"139

క. అని యడుగ మౌని పలుకమిఁ, గినిసి సమీపమునఁ జచ్చి కిందను గలపా
మును దీసి వింటికోపున, మునిమెడలో వైచిపోయె బుద్ధికలంకన్. 140

ఉ. అంతట నాశమీకమునియాత్మజుఁ డై తనరారుశృంగి య
త్యంతము భక్తిఁ జూడఁ బిత నచ్చటికిం జనుదెంచి చూచి "యా
శాంతుని మాపునం దెవఁడు చచ్చినపామును వైచె?" నన్న డా
ప్రాంతమునం గలట్టికృశుఁ డన్నమునీందుఁడు చెప్పె నంతయున్ 141

చ. అది విని "యాపరీక్షితుని కంత మదంబ ? మహాత్ముఁడై సదా
యెద భగవంతు నిల్పి యిహ మేమియు నొల్లని పుణ్యమూర్తికి
య్యదియ బహూకరించు?" టని యత్యధికం బగుకోప మంది "యి
య్యది మొద లేడునాళ్ల నృపుఁ డందుత ! తక్షకసంహతిన్ మృతిన్." 142

క. అని తండ్రిని బోధించినఁ, గనుల నతఁడు తెఱచి సుతునిఁ గటకటపడఁగాఁ
గనుటకు హేతువు నడుగఁగ, జనకునకును జెప్పె శృంగి సత్యబంతన్. 143

శా. "అయ్యో ! వత్స ! మహాత్మవిప్రులకు న్యాయంబౌనె కోపంబు ? వ
మ్మయ్యెన్ సర్వతపంబులున్ జపములున్ హా! శాంతమున్ వీడ ము
ప్పయ్యెంగాదె పరీక్షితుండు మరణం బందంగ రాజ్యంబు నే
మయ్యా! నీవు వహించువాఁడవొకొ యూహంజేసితే ? నెమ్మదిన్. 144

గీ. రాజరక్షితమై యున్న రాజ్యమందు, నీకు నాకుఁ దపంబులు నెగ్గుఁ గాని
సాగునె యరాజకం బైనక్షమఁ దపస్సు ?, వేదధర్మంబులకు రక్ష పృథ్వి నెవఁడు?

శా. సామాన్యుండొకొ యీపరీక్షితుఁడు? రాజశ్రేష్ఠుఁ డాతండె యీ
భూమిన్ బాలనచేయుచుండెఁగద సంపూర్ణవ్రజాసమ్మతం
బౌమాడ్కిన్ బహుధర్మసంయుతుఁడునై యత్యంతమున్ శాపమున్
నామాటన్ విని త్రిప్పు మన్న!" యనినన్ పల్కెన్ సుతుం డిట్టులన్. 146

గీ. "తండ్రి! క్షమియింపు మెవ్వరితరము దీనిఁ, ద్రిప్ప నాకు నశక్యంబు తీవ్ర" మన్న
నాశమీకుండు పిలిచి శిష్యప్రవరుని, గౌరముఖుఁ డున్నవాని నీగతిఁ బలికెను. 147

చ. "వరుగున నేఁగి సర్వమును బల్క పరీక్షితుతోడ నింక నే
కరణినొ కాచుకొమ్మనుము గట్టివిషోరగవైద్యవేత్తలన్
బరిసరమందె యుంచుకొని వారము నొక్కటి నెట్ట నెట్టులో
మరణము దాఁటుఁ దక్షకుని మందిరమున్ దరిచేర నీకుమీ. 148

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No

గీ. అంటి" నని చెప్ప మన్నను నాతఁ డరిగి, తండ్రియోగ్యత తనయునితీండ్రిశాప
మెల్ల నెఱిఁగించి వచ్చిన నించుకయును, గోపపడఁ నృపాలుండు శాపగతికి. 149

గీ. అప్రమాదంబుగాఁ దనయాత్మరక్ష, యందు దీక్ష వహించి హర్మ్యంబు నొకటి
నొక్కస్తంభముమీఁద మహోత్తమగతిఁ, గట్టఁగాఁజేసి యందుండెఁ గాచుకొనుచు.

గీ. మంత్రితంత్రిప్రవీణుల మహితవిషమ, హావిదుల విషవైద్యుల నందుఁ బెట్టు
కొనియె రాత్రిందివంబులు తననుగాచు, కొనుమహావీరభృత్యమంత్రినికరమును. 151

గీ. విప్రశాపప్రచోదితవిషధరుండు, తక్షకుఁడు బయల్దేఱెను తత్క్షణంబు
దారిలోఁ గాశ్యపుం డనుధరణిసురుని, సన్నిధిని జేరె విప్రవేషంబుతోడ. 152

ఆ. చేరి పలుకరించి "చెప్ప మెయ్యెడ కేమి, పనినిమిత్త?" మన్నఁ బలికెఁ గాశ్య
పుండు "విప్రశాప మూలంబునఁ బరీక్షి, తుండు చచ్చుఁ దక్షకుండు కఱవ. 153

గీ. ఏడుదినములలోపల నెవ్వఁడైన, వచ్చి విషవైద్యవేత్త భూవిభునిఁ బ్రోవ
నక్షయధనమ్ము లిచ్చెద మనుచుఁ జాఱె, మంత్రిచయ మందుచే నాకు మనసు కలిగె.

ఆ. ఎట్టివిషమునైన నిట్టె మంత్రించి పా,యఁగను జేయుప్రతిభ యలరు నాకు"
ననిన వృద్ధుఁ డనియె "నాతక్షకుఁడ నేనె, నావిషంబుఁ బాప నీ వెఱుఁగవు. 155

గీ. భస్మమొనరింతు నీవృక్షవరము నిచటఁ, జూడు" మని తక్షకుండును జూచుచుండఁ
గఱచె మిక్కిలి పెద్దవృక్షంబు నొక్క, దానిఁ దద్విషవహ్నిని దగ్ధమయ్యె. 156

గీ. భస్మమును బ్రోగుచేసి యాబ్రాహ్మణుండు, కాశ్యపుఁడు మంత్రితంత్రినికాయమునను
జేసె నెప్పటివృక్షమై చెలఁగ దాని, నంది తక్షకుఁ డాశ్చర్య మపరిమితము. 157

గీ. "గొప్పవిషవైద్యుఁడవె కాని ఘోరవిష్ర, శాపదగ్ధుని బ్రతికింపఁజాలవునుమ
నృపుఁ డొసంగెడిధనమున కెక్కు డేనొ,సంగెదను దీసికొనిపొ మ్మనంగ నతఁడు. 158

ఆ. అరసి దివ్యదృష్టి నాపరీక్షితుఁ బోవఁ, గాదు సాధ్యమనుచుఁ గడు నెఱింగి
తక్షకుం డొసఁగిన ధనములు గైకొని, పోయెఁ దిరిగి కాశ్యపుండు వేగ. 159

మ. జనసంచారము లేనికాననమునన్ సద్బ్రాహ్మణుం డొక్కఁ డిం
ధనసంపాప్తికి నేఁగి దైవికముగాఁ దద్వృక్షమే యెక్కి త
ద్వనజోపేతముగాఁగ దగ్ధుఁడయి యాపై జీవముం గాంచె న
వ్వనజశ్రేష్ఠముతోడ నాతఁ డిది చెప్పన్ వ్యాప్తమయ్యెన్ భువిన్. 160

సీ. తక్షకుం డంతటఁ దగునాగపుత్త్రులఁ, బిలిచి మీరందఱు వేగముగను
విప్రవేషంబుల వివిధఫలంబుల, వివిధపుష్పంబులఁ బెట్టుకొని ప
లాశపర్ణపుటంబులన్ బరీక్షితుపాలి, కేతెండు మీవెంట నేఁగుదెంతు
నని యదృశ్యుండయి యరిగె వారలతోడ, వారు వేదంబులవదము క్రియము

గీ. చదువుచును నేఁగ వారికి స్వాగతమిడి, విపఱిభక్త పరీక్షిత్తు వేయిగతులఁ
గొలిచివారల వా రిచ్చుసలలితబహు, మతులఁ బూవులఁ బండ్లను స్తుతమతిఁ గొని.

మ. ఇనుఁ డస్తంగతుఁడౌ నిఁకన్ మన మెటో యీనాఁడు దాఁటంగ వి
పుఱిసాపంబును దాఁటినఁ జ్లె యనుచున్ బుష్పంబులన్ బండ్లఁ బం
చెను దోనున్నయమాత్యవర్యులకుఁ దోఁచెన్ తీవఱిమై యెంతయున్
గొనఁగా నొక్కఫలంబు కాంక్ష యకటా! కోర్కుల్ పఱిమాదంబులౌ. 162

ఆ. ఒక్కపండు వఱిచ్చె నక్కయుండెను దాన, నల్లకిఱిగ నొక్క నాగుబాము
పండు వఱిచ్చినంత బహువిషాగ్నులతోడఁ, బాము తక్షుకుఁ డయి వానిఁ గఱచి. 163

ఆ. మాయమయ్యె నంత శ్మాపాలుఁ డిలపయిఁ, జచ్చిపడియె మంఱిజనులు వరుగు
లెత్తి విడువ సౌధ మింతలోననె విష, వహ్ని దగ్ధమయ్యె భస్మమయ్యె. 164

చ. పిదపఁ బురోహితుల్ విబుధవిపుఱిలు తత్పరలోకసతిక్రియల్
ముదమునఁ దత్పరీక్షితుని పుత్తుఱినిచే జనమేజయాఖ్యచే
విదితము చేయఁజేసిరి సవిస్తృతిఁ బిమ్మట రాజ్యమందు నె
మ్మది జనమేజయున్ నిలిపి మక్కువతో నభిషిక్తుఁ జేసినన్. 165

చ. విలసిల రాజ్యలక్ష్మిఁ గడుఁ బెంచెను ధర్మపథంబుఁబట్టి బి
డ్డలగతిఁ జూచె భూవఱిజల డంబము దర్పము లేక యొప్పి వి
పుఱిలకు ననేకదానములు పొందుగఁ దృప్తిగ నిచ్చుఁ జేయుచున్
బలుగతులన్ గఱితూత్కరముఁ బావనుఁ డాజనమేజయుం డటన్. 166

ఆ. కాశిరాజపుత్రిఁ గమనీయగుణగణ, రాశియౌ వపుష్ట రాణి గాఁగ
నలరు నతఁడు సర్పయాగం బొనర్పంగ, నిర్ణయించుకొనియె నిశ్చితమతి. 167

సీ. చండభార్గవుండు సమకూరె హోతగా, వెలసె నధ్వర్యువై పింగళుండు
బఱిహ్మ యయ్యెను శార్ఙ్గరవుఁడు నుద్గాతగాఁ, గొత్తుఁ డలరె వ్యాసకొత్తుకులును
మాండవ్యకౌండిన్యశాండిల్యదేవల, కాశికమైత్రేయకాలఘటులు
మున్నగునెందఱో మునులు సదస్యులై, యుండ యాజ్ఞికు లగ్ని నొప్పుమీఱి

గీ. వేల్వఁదొడఁగిరి మహనీయవిపఱిమంత్ర, శక్తివివశాత్ములై మహాసర్పరాజు
లెందఱో వేనవేలుగ నందుఁబడిరి, భస్మమై దేహములును రూపములు వాయ. 168

మ. అతిభీతుం డయి తక్షకుండు శరణం బందెన్ సురేందుఱిన్ మహా
మతి నాతం డభయం బొసంగెఁ గరుణన్ మన్నించి; పూర్వంబు ర
క్షితులై యుందురు వాసుకిప్రముఖు లన్ క్షేమపఱిసంగంబు నం
చితభంగిన్ వినియుండె బఱిహ్మకడ నౌచిత్యంబు పాటించుచున్. 169

గీ. ఇచట నిట్లుండ వాసుకి యచట నన్ని, సర్పములు చచ్చుచుండుట సవనమునను
విని రయంబున నేగి చెల్లిని గనుఁగొని, కోరెఁ బంప నాస్తికుని వారిఁ బోవ.

క. కరము జరత్కారువు సుత,వరు నాస్తికుని నితాంతవత్సలతన్ స
త్కరుణమెయి నాగముఖ్యులఁ, బరిరక్షింపంగఁ బంపె వాసుకితోడన్. 170

సీ. వేదవేదాంగసద్విద్వానవద్యులౌ, విప్రవితానము వెంటను గొని
చని ప్రీతితోడను జనమేజయుని గాంచి, నభలోన నిట్లని సంస్తుతించె
"క్షత్రియభూషణా జనమేజయన్నృపాల!, ధర్మజు నాభాగు దశరథు రఘు
నీ వన్నిటంబోలు నిరుపమానుండవు, రాజర్షివై ధర్మరతుఁడ వగుచు

గీ. ధాత్రి నేలుచు నున్నావు తగ నొనర్చి, యజ్ఞములఁ దృప్తిగూర్చితి వవనిసురుల
నలునియజ్ఞము యమునియజ్ఞమును గృష్ణు,యజ్ఞమును బోలు నృప! నీదుయజ్ఞ మిలను.

గీ. సర్వవిధముల శ్రేష్ఠులై సదృశంబుఁ, గన్నవారలు నీయాజకపరిముఖులు
అరయ ద్వైపాయనమహర్షి యాత్మశిష్య, సహితుఁడు సదస్యుఁడయ్మె నీజన్నమునను.

క. సాక్షాద్విష్ణుఁడ వని నిన్, వీక్షింపఁగఁ దోఁచు నగ్ని వేయివిధములన్
సాక్షాత్కరించి నీశుభ, వక్షమున కొసంగుచుండె భవ్యఫలంబుల్. 173

ఉ. ఎంతటివాఁడవోకద! మహీపతి!" యంచు ననేకరీతులన్
స్వాతము రంజిలం బలికి సర్పమఖంబును నాఁపి వేయఁగా
సంతస మావరంబుఁ గొని సభ్యులు హర్షముఁ జూప నెంతయున్
వంతదొలంగఁ జేసెఁ దనవారికి స్వీయనితాంతశక్తిచే. 174

గీ. అట్టి యాస్తికుఁ గుర్తించి రందఱు నిఁక, తక్షకాది మహోహులు తప్పి మున్ను
రాజు నాస్తికుఁ గీర్తించి రీజగమునఁ,జదువ విన నీకథ నఘంబు సమయు వేగ. 175

ఉ. పెద్దలమాటలన్ వినుచుఁ బ్రీతిని సర్పమఖంబు నాఁపి తా
నద్భుతంబుఁ బాయఁగ మహాధికదక్షిణ లిచ్చి విప్రులన్
ముద్దుగఁ బంపి మౌనులకు మ్రొక్కి గడించికరంబు దీవెనల్
పెద్దగ వ్యాసమౌని పదవీథిని జేర్చి శిరంబు భక్తితో. 176

క. తనపూర్వులచరితంబును, వినిపింపు మటంచుఁ జాల వేఁడుకమీఱన్
జనమేజయుఁ డర్థించెను, ననుపమవిద్వత్సమాజ మాకర్ణింపన్. 177

గీ. మునివరేణ్యు వైశంపాయనుని గనుఁగొని, భారతము జనమేజయభాగ్యనిధికిఁ
జెప్పు మని యాజ్ఞ చేసి వేంచేసినంత, సర్వసభ్యులు విన నతిశ్రద్ధఁ జూప. 178

క. జనమేజయభూపాలుం, డనుపమముగ భక్తిఁ గొల్చి యావైశంపా
యనునిన్ భారతకథ, వినిపింపు మనంగ నతఁడు ప్రీతి యెలర్పన్. 179

సీ. ధర్మాత్ముఁడైనవేదవ్యాసునకు మ్రొక్కి, విద్వజ్జనంబుల విశ్రుతాను
మతియు ననుగ్రహమహిత వాంఛ యెసంగ, ధర్మార్థపురుషార్థతతికి సాధ
నంబై మహాఘవినాశకంబై కడు, నిత్యాభ్యుదయ మిచ్చునిధియును నయి
యాయుష్య మారోగ్య మైశ్వర్యమును ముక్తిఁ, గరతలంబున నిల్పఁగలుగుదాని

గీ. శ్రీకరంబగు భారతశ్రేష్ఠకథను, బలికి యానందవార్నిధి వారి ముంచె
వ్యాసరచితమహోత్తమభారతమును, వ్రాసినాఁడను భక్తి నిర్వచనముగను. 180

శా. శ్రీదంబై మహనీయమై యెసఁగు నీ శ్రీభారతామ్నాయమున్
వేదవ్యాసకవిత్రయపరిథితసద్విద్వత్కవీశానస
త్పాదాబ్జంబుల వ్రాలి వ్రాసినకవిన్ భవ్యున్ ననున్ నిత్యమున్
శ్రీదేవీయుతుఁడైన శ్రీహరి కృపాశ్రీవార్ధి నోలార్చుతన్ ! 181



గీ. గణయతిప్రాసలందు నక్షరములందు, న్యూనతాధిక్యములు కల్గెనేని యట్టి
దోషములు నన్యదోషముల్ భాషయందుఁ,గరుణ క్షమియింపు శ్రీకృష్ణ!శరణు శరణు.

శ్రీ కృ ష్ణా ర్ప ణ మ స్తు.

నిర్వచనాంధ్ర మహాభారతము

స ర్వ ము స ం పూ ర్ణ ము.

శ్రీ శ్రీ శ్రీ

సవరణ పట్టిక

పుట	పంక్తి	ఉండవలసినది
2	16	కొఱకయి
3	28, 29	భార్గ, తృ .... దిగిప్పన్
5	13	నిర్మలత
7	17	పర్గిప
12	30	నుండుచే
15	17	వీవఁగా లలిన్ యు
21	21	డఖిలాశిర్గితార్థకల్పక
22	10	ధానసమంచి
25	20	నారాయణాఖ్యు
40	12	చూడ జాగర్గిత వలయున్
43	9	రాజు వైన్యుఁడును
50	6, 7	3, 4 పాదము లిట్లుండవలయును: పాదకవాదము నిజమా? మాదగుప్రీతికిని జెప్పు మహనీయ! యనన్.
58	4	ధరణీపతి
78	6	గోర సం
102	1	లోనను
122	16, 17	లయ, వేళ
124	129	విషయ
135	2	నాశమగును
,,	28	డెందంబు
145	9	భూతంబులకును
148	20	జంప
149	1	నీల్గుదు కెల్లరు
153	21	కూర్గిరుఁడైన
157	16	శాంతి
,,	21	వేదములను

పుట	పంక్తి	ఉండవలసినది
158	7	యతనిని
,,	20	యజ్ఞం, బెంతయు
160	1	గాల
161	5	సుస్థితిన్
168	1	దోఁచుకొనిన
179	12	బియ్యది
183	1	జీన మందు నదృశ్య
,,	19	బొనర్చుటయె
190	1	చందన
217	22	నాబ్గిహ్మ
222	4	నేకాంతికభక్తి
229	18	గల్గదు దాహము శుత్తోకితయున్
245	19	నందుఁ గుందు
304	20	మహితవరముల నొసంగ
312	4	సనత్కుమార
313	10	షడ్వింశకత్వంబు
328	1	328
,,	30	అనంతఫలము
351	1	అశ్వమేధపర్వము
384	24	స్నానకృత్యము
388	18	మనోజ్ఞ
391	25	పెద్దకొడుకు
393	7	తమ్ములు
408	21	పలవించువాని
410	22	ఘనునకు

మహతి ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B150
పుస్తకం పేరు	విర్యచాంద్రమహాభారతము03
తారీఖు	31 December 2025
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	453 no
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	CT, BCT
లేని పేజీలు	no
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
స్కాన్ చేసినది	Gayathri
పరీక్ష చేసినది	saranya
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good